రామరాజ భూషణ

వసుచరిత్రము

చెన్నపట్టణము, 1906

Record no. 711

Rāmarāja Bhūṣaṇa

Vasucaritramu


Cennapaṭṭaṇamu, 1906

Record no. 711

రామరాజ భూషణ.
వసుచరిత్రము / పమ్మి అరుణాచలంశెట్టి.- చెన్నపట్టణము : శ్రీవెంకటేశ్వరముద్రాక్షరశాల, 1906.
320 p. ;26 cm
Record no. 711

Rāmarāja Bhūṣaṇa.
Vasucaritramu / Pammi Aruṇācalaṃśeṭṭi.- Cennapaṭṭaṇamu : Śrīveṅkaṭēśvaramudrākṣaraśāla, 1906.
320 p. ;26 cm
Record no. 711

70,857



శ్రీరస్తు.

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః.

భట్టుమూర్తియను నామాంతరము గలిగి
నరసభూపాలీయమను కావ్యాలంకార సంగ్రహము మొదలగు గ్రంథముల
రచించి ప్రఖ్యాతినొందిన
శ్రీరామచంద్రచరణారవిందవందనపవననందన ప్రసాదసమాసాదిత
సంస్కృతాంధ్రభాషాసామ్రాజ్య సర్వంకష చతుర్విధకవితా
నిర్వాహక సాహిత్యరసపోషణ రామరాజభూషణ మహాకవిచేత
రచింపఁబడినదియు
ప్రతిపద్య రసాస్వదంబును కావ్యరత్నంబునునగు

వసుచరిత్రము.

పూర్వకవికృతవ్యాఖ్యాద్వయానుసారంబుగ రచియింపఁబడిన
ప్రతిపదటీకారూపంబగు వ్యాఖ్యానంబుతోడ
పండితులచే చక్కఁగాతప్పులుసవరించి

పమ్మి* అరుణాచలంశెట్టివారి
స్వకీయ,
శ్రీవెంకటేశ్వరముద్రాక్షరశాలయందు
ముద్రింపించి ప్రచురింపంబడియె.

చెన్నపట్టణము.

1906

శ్రీరస్తు.

ఈగ్రంథవ్యాఖ్యానమున నుదహరింపఁబడిన కోశనామములు.

అమరము.	భర్తృహరి.	ప్రతాపరుద్రీయము.
అమరశేషము.	వైజయంతి.	*నరసరాజీయము.
నానార్థరత్నమాల.	*కవికర్ణరసాయనము.	స్కాందపురాణము,
మేదిని.	*కళాపూర్ణోదయము.	అధ్యాత్మరామాయణము.
విశ్వము.	*సాంబనిఘంటువు.	*చాటుధేష్ణచరిత్రము,
నన్నయభట్టీయము.	*విజయవిలాసము.	కాలావృతము.
సిద్ధాంతకౌముది.	సారస్వతవ్యాకరణము.	*వజ్రపంజరశతకము.
*అప్పకవీయము.	రఘువంశము,	*ఆముక్తమాల్యద.
అవర్ణ్యాకారిక.	*అనంతునిఛందము.	చంద్రాలోకము.
రత్నపరీక్ష.	హలాయుధము,	శ్రీమహాభారతము.
భారతచంపు.	కళాశాస్త్రము-	*సారంగధరచరిత్రము.
భోజచరిత్రము.	*కొక్కోకము.	*పారిజాతాపహరణము.
భోజరాజీయము.	భరతసూత్రము.	*దేవీవిజయము.
సాముద్రికశాస్త్రము.	*శృంగారనైషధము.	*రాఘవపాండవీయము.
సంగీతశాస్త్రము.	*రామాభ్యుదయము.	*మనుచరిత్రము.
*ఆంధ్రనామసంగ్రహము.	ద్విరూపకోశము.	కుమారసంభవము.
*ఆంధ్రనామశేషము.	శ్రీభాగవతము.	*వసుచేలోపాఖ్యాన
అలంకారశాస్త్రము.	విశ్వప్రకాశిక.	*భాస్కరరామాయణము.
మాఘకావ్యము.	శివసూక్తిమాల.	*లీలాసుందరీపరిణయము.
*ఆంధ్రభాషాభూషణము.	మనుస్మృతి,	అచ్చతెనుంగుకబ్బము.
*ఆంధ్రభారతము.		

మఱియుం గొన్నికోశములు.

* ఈనక్షత్రపుగురుతును ముందుగలవి తెనుఁగుగ్రంథములు.

ఈగ్రంథమున నేర్పఱుపఁబడిన సంకేతాక్షరములు.

నిఘంటువ్యాదులకు ముందు	*	అమరకోశము	అ॥
శార్దూలవృత్తము	శా॥	నానార్థరత్నమాలకోశము	నా॥
మత్తేభవృత్తము	మ॥	మేదినీకోశము	మే॥
ఉత్పలమాలావృత్తము	ఉ	విశ్వనిఘంటువు	వి॥
చంపకమాలావృత్తము	చ॥	నన్నయభట్టీయము అన	న॥
కందపద్యము	క॥	ఆంధ్రశబ్దానుశాసనము.	
తేటగీతి	తే॥	అప్పకవీయము	అప్ప॥
ఆటవెలది	ఆ॥	వ్యాఖ్యానపుమూల	*॥
సీసపద్యము	సీ॥	పదములకు ముందు	

శ్రీహయగ్రీవాయనమః.

వసుచరిత్ర * సవ్యాఖ్యానము.

అవతారిక * ప్రథమాశ్వాసము.

శ్రీభూపుత్త్రివివాహవేళ నిజమంజీరాగ్రరత్నస్థలీ । లాభివ్యక్తవరాంఘ్రిరేణు
భవకన్యాలీలఁ గాంచుచున్నదిగ దా భావింపశుభక్రమాకలనచే దద్రత్నముం గప్పు శ్రీ
తాభూమాపతి ప్రోవుతన్ దిరుమలేంద్రుశ్రీమహారాయనిన్॥ ౧॥

టీక॥ శ్రీ-లక్ష్మీస్వరూపురాలైన - భూపుత్త్రి - పుడమికూతురగు సీతాదేవి, వివాహవేళన్-పెండ్లికాలమందు, అనగా వరుడును దానును ఒకచోటఁగూర్చున్నసమయమందనుట॥ నిజ, స్వకీయమైన- మంజీర- కాలియందెయొక్క- అగ్రరత్న- శ్రేష్ఠమైననాయకమణియందలి- స్వలీలా- స్వకీయమైనవిలాసముయొక్క- అభివ్యక్తిన్-ప్రతిబింబమును- వర-పెనిమిటియైనరాముని యొక్క- అంఘ్రిరేణుభవ, పాదరేణువలనఁబుట్టిన- కన్యాలీలయుంచున్, కన్యయొక్క-విలాసమని - మదిం-భావింపన్ మనస్సునందు తానూహింపగా- ఇక్కడ శ్రీరామపాదరేణువువలన అహల్యపాషాణరూపమువిడిచి స్త్రీరూపముఁ బొందినందున మంజీరాగ్రరత్నమును పాషాణజాతియేగనుక తత్పాదరేణుస్పర్శముచేత స్త్రీరూపముఁ బొందెనో యేమియని యూహించెనని భావము-శుభక్రమాకలనచేన్-శుభ- వివాహకాలమందలి, క్రమ - పాదవిన్యాసము యొక్క - ఆకలనచేన్-చేయుంచుటచేత-తద్రత్నముం గప్పు, ఆరత్నమునుకప్పిపెట్టిన సీతాభూమాపతి, సీతాంగనపుభర్తయైన శ్రీరాముడు, తిరుమలేంద్ర శ్రీమహారాయనిన్- తిరుమలదేవరాయశ్రేష్ఠుని-ప్రోవుతన్ - రక్షించుఁ గాక యని నృపతికాశీర్వచనము- ఇందులో శుభక్రమాకలనచే నన్నచోట క్రముపాదవిక్షేపే అనునదిధాతువు. అనగా వివాహసమయమునందు సీతాదేవి సిగ్గుచేత తలవంచుకొని పాదములవంకనే జూచుచుండగా కాలియందె యొక్క-నాయకమణియందు ప్రతిఫలించిన తనరూపమును తానేచూచి పాషాణమును వనితగాజేసిన శ్రీరాముని పాదరేణువువలన ఈరత్నరూపమైన పాషాణమును స్త్రీత్వమును వహించెనాయని భ్రమింపగా శ్రీరాముడు సన్నికల్లు త్రొక్కించునెపమున ఆరత్నమునుకప్పి యాభ్రాంతిని పోగొట్టెనని తాత్పర్యము. ఇచట తనయందె యుందలి తనప్రతిబింబమును సవతిగాదలచి కాంతునియందు ప్రణయకలహముగలుగగా దానిపోగొట్టెననునర్థము వ్యంగ్యము- ఈపద్యమునందు గ్రంథాదిని జేయవలసిన త్రివిధమంగళములలో ఆశీరూపమంగళము ప్రతిపాదితంబన్నా (ఆశీర్నమస్క్రియావస్తు నిర్దేశోవాపితన్ముఖం) అనిలక్షణము- పద్యాదియందు మగణప్రయోగము, శ్రీపదము మాభూమిస్త్రీ గురుశ్రీయం వితనుత ఇత్యాదిలక్షణము. తాభావింపననుచోభ్రాంతి ప్రతిపాదనముచే భ్రాంతిమదలంకారము - శార్దూలవిక్రీడితవృత్తలక్షణము, సారాచారవిశారదాయినమసన్ శార్దూలవిక్రీడితాః కారంబై మసజమ్ములిమ్ముగసతాగ్రప్రాప్తిమైజెప్పగున్॥

సీ॥ సకలలోకాభివంద్యకళాకలాపంబు, దొరయునెమ్మోముచందురునితోడ।
బహుదివ్యఫలపరిపాకసౌభాగ్యంబు, నెరతుకెమ్మోవి మానికముతోడ।
నవవయశ్శ్రీనిధానంబులై తగునురోభవసుధాపూర్ణకుంభములతోడ।
నమ్మానసుమమాలికాభిరూప్యముదాల్పు, లలితభుజాకల్పలతలతోడ।
సదరిజనకాద్రిసీమ రామాభిధాన, హారికిహీనగుణ పోత్రహరశరాసి।
గిరిమథలయుత్నముననొచుసిరియుశేష, రాజ్యమాలోసంగ దిరుమలరాయమణికి॥ ౭॥

టీక॥ ఈపద్యగీతిలోకర్తృపదముసిరియనిచెప్పుటచేత సీతాదేవియందు లక్ష్మీత్వారోపణముచేసి యర్థద్వయముగలుగఁ జెప్పినాడు యెట్లనగా, సకలలోక, సమస్తజనులచేత- అభివంద్య-మిక్కిలికొనియాడఁదగిన, కలా-లావణ్యమనెడు-కలాపంబు- భూషణము,దొరయు,పొందుచున్న, నెమ్మోము- చక్కనిముఖమనెడు. చందురునితోడన్- చందురునితోగూడ అనిసీతాపరమైనయర్థము, సమస్తభువనములకుఁ గొనియాడదగిన షోడశకళలనుబొందుచున్నచంద్రునితోడ అనిలక్ష్మీపరమైనయర్థము, బహు- అధికమైన-దివ్యఫల-కల్పవృక్షఫలములయొక్క- పరిపాకసౌభాగ్యంబు-పరిణామమాధుర్యమును-నెఱపు-ప్రకటముచే

యుమున్న- కెమ్మోవి-ఎఱ్ఱనిమోవి యధరమనెడు- మానికముతోడక్- మాణిక్యముతోడ అఁ:సీతాపరమైనయర్థము- అనేకులైన దేవతలకువాంఛితార్థసిద్ధినిగలుగజేయునట్టి చింతామణితోడ అనిలక్ష్మీపరమైనయర్థము,నవ- నూతనమైన-వయః(శ్రీ- యౌవనలక్ష్మికి- నిధానంబులైతగు- నివాసములైయొప్పుచున్న-నురోభవ-కుచములనెడు- సుధాపూర్ణకుంభములతోడ- అమృతపూర్ణ కలశములతోగూడ అనిసీతాపరమైనయర్థము. అభినవయౌవన సమృద్ధియనెడు ధనమునకు నివాసస్థానములై యొప్పుచున్న అమృతకలశములతోడ అనిలక్ష్మీపరమైనయర్థము - అమృతపానముచేసినవారు ఎల్లప్పుడు యౌవనముగలవారైయుండురనిభావము- ఇక్కడనమృతకుంభములబహుత్వము పంచమాశ్వాసములోను సుపర్వగణికామణి స్ఫురణతోసుధారమ్యపాత్రపాలికలతోననుపద్యమునందును చెప్పబడియె. ఇందులసంప్రదాయము విచార్యము. అమ్లాన-వాడని-సుమమాలికా-పుష్పదండలయొక్క- అభిరూప్యము-చక్కదనమును-తాల్చు-వహించునట్టి-లలిత- మనోజ్ఞమైనభుజా-బాహువులనెడు-కల్పలతలతోడక్-కల్పవృక్షపుతీగెలతోగూడ అనిసీతాపరమైన అర్థము-ఎప్పటికివాడని పుష్పములను వహించునట్టి కల్పవృక్షములతోగూడ అనిలక్ష్మీపరమైనయర్థము. అడరి-ప్రకాశించి-జనకాబ్ధిసీమక్ - జనకమహారాజనెడుసముద్రప్రదేశమునందు- రామాభిధానహరకక్- రాముడనుపేరుగలవిష్ణువునకు- అహీన-అధికసారసమేతమైన-గుణ- నారిచేత-పొ్రిత-కూర్పబడిన- హరశరాస- శివధనుస్సనెడు_ గిరి-మందరగిరియొక్క- మథనయత్నమునక్- భంజనమనెడుతరుచుటయొక్క ప్రయత్నముచేత అఁ:సీతాపరమైనయర్థము- సర్పశ్రేష్ఠుడైనవాసుకిచేతగూర్పబడిన మందరగిరియొక్క తరుచుటచేత అనిలక్ష్మీపరమైనయర్థము- తోచు-సంప్రాప్తమైన-సిరి-సీతాదేవియనెడులక్ష్మి- తిరుమలరాయమణికిక్- తిరుమలరాయశ్రేష్ఠునకు- అశేషరాజ్యములు- సమస్తరాజ్యములను- ఒసంగుక్-ఇచ్చుగాక అంఆశీర్వచనము - ఈపద్యమునందు శ్లేషసంకీర్ణరూపకాలంకారము, సీసపద్యలక్షణము అనిమిషపలిషట్క-ముఖ్యైనినయుగమగునంఘ్రి దాసననిరుచోట్లయతుల్పనుసతి నాల్గడుగులపైకొననొకగీతియునమర్చికొన సీసమగుక్.గీ.

మ॥ సకలామోదకతాళవృత్తగతులక్ సంగతసాహిత్యనా । మకవిద్యాయుగళంబు
పల్కుఁజెలికింబాలింద్లజోడైసిరుల్ । ప్రకటింపన్నఖరేఖలందునలఘుప్రస్తారము
ల్సేయుస। ర్వకలాకాంతుఁడుప్రోచుదిర్మలమహారాయక్షమావల్లభుక్॥ ౩॥

టీక॥ ఈపద్యములో కుచపరముగాను అర్థద్వయము గలుగజెప్పినాడు- ఏలాగనిన-సకలామోదక- సర్వామోదకరమైన- తాళవృత్తగతులక్- తాళఫలవర్తులత్వముచేతను అని కుచపరమైనయర్థము- సకలామోదక - ఇక్కడసకలశబ్దమునకుకళాసహితులు అనగా విద్వాంసులనియర్థము విద్వజ్జనానందకరమైన - తాళవృత్తగతులక్ - ధ్రువాదితాళమార్గములచేతను శార్దూలాదివృత్తరీతులచేతను అని సంగీతసాహిత్యవిద్యాపరమైనయర్థము. క్రమాలంకారము- సంగీతసాహిత్యనామకవిద్యాయుగళంబు - సంగీతమనెడి సాహిత్యమనెడి విద్యాద్వయము - పల్కు-జెలికిం బాలింద్లజోడై-సరస్వతీదేవికి స్తనద్వంద్వమై - సిరుల్ప్రకటింపక్- కాంతిసంపదలనుప్రకాశింపజేయుచుండగాను, సిరుల్ అనుచో ద్వితీయార్థమునందు ప్రథమ- అందుక్- ఆస్తనద్వంద్వమందనియు అవిద్యాయుగళమందనియునర్థము - నఖరేఖలు - నఖక్షతములను- అలఘుప్రస్తారముల్సేయు- అధికమైన తరతరములుగలవానినిగా జేయుచున్నఅనికాని- లేక- అలఘు అనగా గురువు అవిబాలచంద్రాకృతిగలవిగనుక బాలచంద్రసదృశాంకముకల వానినిగా జేయుచున్న అనికానికుచపరమైనయర్థము. నఖరేఖలనగా - నఖశబ్దముచేత తదాశ్రయమైనయంగుళిలక్షితమగుచున్నది - రేఖలనగాలేఖలు- అంగుళిలేఖలు అనగా వ్రేలితోవ్రాయువ్రాతలు- అట్టివ్రాతలను అలఘుప్రస్తారముల్సేయు- గురుప్రస్తారములు గలవానినిగాజేయుచున్న అని విద్యాపరమైనయర్థము- ప్రస్తారమనగా గురులఘువిన్యాసము ఛందశ్శాస్త్రప్రసిద్ధము - సర్వకలా, సమస్తవిద్యలచేతను-కాంతుడు- ఒప్పుచున్నవాడనిఅయినలేక-సర్వకలా-సరస్వతీదేవికి- కాంతుడు, పెనిమిటియైనవాడని అయినచెప్పవచ్చును-అట్టిబ్రహ్మ- తిర్మలమహారాయక్షమావల్లభుక్- తిరుమలమహారాయ భూమీశ్వరుని- ప్రోచుక్- రక్షించుగాక అని ఆశీర్వచనము, ఇందునుబూర్వోక్తరూపమే యలంకారము- వృత్తలక్షణము - స్నమయదూరావిలసత్రయోదశయతిన్మత్తేభవిక్రీడితా,హ్వాయమయ్యెన్సభరంబులున్నమయవవ్రాతంబులక్ గూడినక్.

మ॥ రమణీయాక్షసరాకృతింబొలుచువర్ణశ్రేణివీణానులా । పముచేతంగరిగించియందునిజబింబంబొప్పుశచ్ఛామృతత్వ
మునాత్మప్రతిపాదకత్వమునువద్వర్ణాళియందెల్లబూ। ర్ణముగావించినవాణితిర్మలమహారాయోక్తిబొల్చుంగృపక్॥ ౪॥

టీక॥ రమణీయ-సుందరమగు-అక్షసరాకృతిక్-స్ఫటికాక్షమాలికారూపముచేతను-పొలుచు- ప్రకాశించుచున్న- వర్ణశ్రేణి-అక్షరపఙ్క్తి- వీణానులాపముచేతంగరగించి-వీణయొక్క-పలుకుబడిచేత నీరుగాగరగించి - అందుక్ - కరిగినీరైన

అక్షరపఙ్క్తియందు-నిజబింబంబొప్పను- తననీడకనుపడగానుఅచ్ఛామృతత్వమును- స్వచ్ఛమైనబ్రహ్మస్వరూపమును అనియర్థము-నిర్మలోదకత్వమును- అనిభావము- ఆత్మప్రతిపాదకత్వమును-అనగాబ్రహ్మప్రతిపాదకత్వమును అనియర్థము-బింబప్రతిపాదకత్వమును అనిభావము- తద్వర్ణాళియందెల్లక్- అక్షరశ్రేణియందంతట, పూర్ణముగావించినవాణి- నిండించినసరస్వతీదేవి- తిర్మలమహారాయోక్తిక్- తిరుమలమహారాయునియొక్క-వాక్కునందుకృపక్- దయచేతను-పొల్చుక్- ప్రకాశించుగాకయని- ఆశీర్వచనము, ఇందలంకారమతిశయోక్తిపొల్చుక్ అనికేవలతద్ధర్మార్థకము ఆశీరర్థమునప్రయోగింపఁబడియె.

శా॥ ఆమందాకినిమౌళిబూనినను నర్ధాంగీకృతంజేసితా । నామేల్మేలనియార్యహాస్య
ప్రణతుండైతత్పదాంభోజయో। గామర్షంబునగంగయున్మొరయఁజూడాభోగ
సమ్యక్క్రియా। సామర్థ్యంబునవేడుశంభుడుగృతిస్వామిక్ గృపంబ్రోవుతక్॥ ౫॥

టీక॥ మందాకిని-యనఁగా అరువదిసంవత్సరముల యీడుకలిగినముసలిదానికిని ఆకాశగంగకునుపేరుగనుక ఆముసలిదానినెత్తినెక్కించుకొని - ఆర్య- అనగా పదియారుసంవత్సరములయువతికిని, పార్వతికినిపేరుగనుక పదియారుసంవత్సరములవయస్సుగలభార్యనైనను, అర్ధాంగీకారముచేయబడినదానిగాజేసితివి- అవునవునుబాగుబాగుయని అపహసించగానుయనియర్థము॥ శివునకు ఆకాశగంగ జటాజూటవాసియనియును పార్వతీదేవి అర్ధదేహముగాజేయబడినదనియునుభావము-ప్రణతుండై- నమస్కరించినవాడై-తత్-సవతియైన ఆపార్వతియొక్క, పదాంభోజయోః- పాదములనుపోకుట వల్లనైన- అమర్షంబునక్- కోపముచేతను-గంగయున్మొరయుక్ - జటాజూటమందలి గంగయును మొరపెట్టగాను అనియర్థము, శివుడు శిరస్సువంచి పార్వతీదేవిపాదములకు నమస్కరింపగాను గంగకదలచారిధ్వనిచేసినదనిభావము॥ చూడాభోగమనగా జటాపటలము, దానియొక్క, సమ్యక్క్రియా- అనగాశిరస్సువంచినప్పుడు క్రిందికిజారినగంగవల్ల చెదరగాను మరలచక్కపరచుకొనుట- దానియందలి- సామర్థ్యంబునను- నేర్పుచేతను అనగా చక్కపరచుకొనుట యనువ్యాజముచేతనుట- వేడు, గంగనుహోదార్చుటకైప్రార్థించెడు - శంభుడు - సాంబమూర్తి - కృతిస్వామిక్- కృతిపతియైన తిరుమలదేవరాయలను-కృపక్-దయచేతను-ప్రోవుతక్-రక్షించుగాకయని ఆశీర్వచనము.

సీ॥ ఘనఘనాఘనలక్ష్మి నెనయుకొప్పిరుగడ, నిరుగడదరుణాబ్జకృతవతంస।
ముఱుచిత్రకాగ్నిశిఖోన్మేషమిరువంక, నిరువంకకుండలిస్ఫురితకర్ణ।
ముడివోనిమిషక్కలీనెడుపేరులిరుదెస,నిరుదెసఁగమలబంధురకరంబు।
నెఱిమించుచిఱుతవన్నియచేలమొరుమేన, నిరుమేనరతిమనోహరవిభూతి।
తే-గీ॥ యమరననోన్యవేషభేదాసహిష్ణు, భావవిభవంబుదెలుపుచుఁబరమమైత్రి।
మగనిసామేననిలిచినయగతనూజ, ప్రేధనజయమిచ్చుఁదిరుమలరాయమణికి॥ ౬॥

టీక॥ ఈపద్యమందునాలుగుపెద్దచరణములయందు అర్థద్వయమునకు అభేదాధ్యవసాయముచేసిపార్వతీపరమేశ్వరులకురూపైక్యము ప్రతిపాదించినాడు ఎట్లనిన ()ఇరుగడక్- రెండువైపులయందును- ఘనఘనా ఘనలక్ష్మి నెనయుకొప్పు- అనగాశివునివైపున- ఘన-అధికమైన- ఘనాఘన- వర్షించుచున్న మేఘముయొక్క- లక్ష్మిని- సంపదను- ఎనయుపొందుచున్నట్టి ఆకాశము అదేకొప్పను శివుడు వ్యోమకేశుడౌటప్రసిద్ధము. పార్వతివైపున- అధికమైనవర్షాకాల మేఘకాంతివంటి కాంతినిపొందుచున్నకొప్పును, అబ్జశబ్దముచంద్రునియందును కమలమందును వర్తింపుచున్నది. ఇరుగడక్- రెండువైపులను- తరుణాబ్జకృతవతంసము- అనగాశివునివైపునతరుణాబ్జ- బాలచంద్రునిచేతను- కృత-చేయబడిన- వతంసము-శిరోభూషణమును పార్వతివైపున నూతనకమలముచేతజేయబడినశిరోభూషణమును, ఇరువంకక్- ఉభయపార్శ్వములయందును- ఉరుచిత్రకాగ్నిశిఖోన్మేషము- అనగా శివునిపార్శ్వమందు- ఉరుచిత్రక - అధికాశ్చర్యకరమైన - అగ్నిశిఖా- ఫాలనేత్రాగ్నిజ్వాలికయొక్క-- ఉన్మేషము- వికాసమును. పార్వతీదేవిపార్శ్వమందు - ఉరు - అధికమైన - చిత్రక - తిలకరూపమైన- అగ్నిశిఖా- కుంకుమయొక్క- ఉన్మేషము- వికాసమును- ఇరువంకక్- ఉభయపార్శ్వములయందును - కుండలిస్ఫురితకర్ణము- అనగాశివునిపార్శ్వమందు- కుండలి- శేషాహిచేతను- స్ఫురిత- ప్రకాశింపబడుచున్న, కర్ణము- చెవియును-పార్వతీపార్శ్వమందు- రత్నకుండలములుగలదై ప్రకాశించుచున్నచెవియును- మిసుక్కలనగాపలుకులును కాంతియును- ఇరుదెసను-రెండుదిక్కుల - శివునిదిక్కున ఉపెవోనిమిసుక్కలనగావేదములు - వానియొనెడు ఉత్పాదించుచుండునవి బ్రహ్మయొక్క-ముఖములుగనుక, అవేపేరులును- అనగాబ్రహ్మకపాలమాలికలనుట, పార్వతిదిక్కున- ఉడిగిపోనికాంతులనుపుట్టించు

నవి రత్నములుగనుక రత్నహారములును, కమలమనగా లేడియు పద్మమును ఇరు.దెసల౯ రెండువైపులను, కమలబంధుర కరంబు అనగా శివునివిషయమున- కమల- లేడిచేతను- బంధుర - సుందరమైనచున్న, కరంబు-హస్తము- పార్వతివిషయమునపద్మముచేత సుందరమైనచున్న హస్తమును - ఇరుమేనల౯ - శరీరద్వయమందును అనగా శివునిశరీరమందు చిత్రవర్ణములుగల వస్త్రమును- విభూతియనగా భస్మమును ఐశ్వర్యమును, ఇరుమేనల౯ - శరీరద్వయమునందును రతిమనోహరవిభూతియనగా- శివునిశరీరమందు, రతిమనోహర, మన్మథునియొక్క, విభూతి - భస్మమును, పార్వతిశరీరమందును మన్మథైశ్వర్యమును- అమర౯- ఒప్పుచుండగా, అన్యోన్య, పరస్పరసంబంధియగు - వేషభేద- భేదముగల వేషమందలి, అసహిష్ణుభావ- సహింపనితాత్పర్యముయొక్క, విభవంబు- వైభవమును- తెలుపుచు౯ - తెలియజేయుచు అనగా దంపతులకిద్దరికిని ఒక్కవేషముగా నేయుడవలెనన్న తాత్పర్యము తెలియజేయుచున్నట్లుగా - పరమమైత్రి౯ - ఉత్కృష్టమైనస్నేహముచేతను, మగనిసామేనసిచ్చిన- పెనిమిటియొక్క అర్థశరీరముదుపాదుకొనియున్న, అగతనూజ - పర్వతపుత్రియైనపార్వతి, తిరుమలరాయమణికి౯ - తిరుమలరాయశ్రేష్ఠునికి - ప్రధనజయమిచ్చు౯ - యుద్ధములయందలి జయమునిచ్చుగాక యని ఆశీర్వచనము - ఇచట నలంకారము శ్లేషము-ఇమగడనిత్యాదులయందు సంస్కృతమునందువలెనేకవద్భావమైయుంగునది.

శా॥ దంతాఘట్టితరాజతాచలచలద్గౌరీస్వయంగ్రాహముం । గంతుద్వేషికిఁగూర్చినైల
జకంఠద్గంగాఘురాచాంతిప । స్వాంతామోదమునున్నగానిడికుమారాగ్రేసరు డై
పిత్ర । స్వాంతంబుల్వెలయింపఁజాలునిభరాడ్వక్త్రుం బ్రశంసించెదన్॥ ౭॥

టీక॥ స్వయంగ్రాహమనగా-తనకుతానే పతిప్రయత్నములేక పతినికౌగిలించుకొనుట - దంతమను సంజ్ఞగలకొమ్ముచేతను అఘట్టిత- అంతటఘట్టనచేయబడిన, రాజతాచల - వెండికొండయనగా కైలాసపర్వతమందు - చలత్- భయకంపితురాలౌచున్న- గౌరీ- పార్వతియొక్క, స్వయంగ్రాహము౯-స్వయంకృతాలింగనమును-కంతుద్వేషికిగూర్చిమన్మథవిరోధియైన శివునకుసంఘటిల్లజేసి-శైలజకు౯- పార్వతికి- తత్ - ఆశివశిరోవర్తినియైన-గంగా - గంగయొక్క,ఘుర- ప్రవాహముయొక్క, ఆచాంతిని - ఆచమనముచేతను - అస్వాంతామోదము - అతిశయితసంతోషమును- మున్నుగానిడి - ముందుగానేకలుగజేసి- ఇక్కడమున్నుగానిడియనిచెప్పనేలయనగా - గర్భధారణపోషణములుచేయుటవల్లను తండ్రికంటె తల్లి అధికురాలుగనుక ఆమెకుసవతియైనశివశిరోగంగను తుండాగ్రముచేత నిశ్శేషముగాపీల్చివైచి తల్లినిముందుగాసంతోషింపజేసినాడనియు గజముఖుడు గనుక గజములుముందుగా ఉదకపానముజేసి తరువాత సంతోషముచేత వప్రక్రీడసేయుట ప్రసిద్ధమైనందున నందుగాను గంగాప్రవాహజలపానముజేసి అటువెనుక కైలాసమందు వప్రక్రీడసల్పినాడనియు తెలియవలెను, కుమారాగ్రేసరుడై,కుమారులలోపల శ్రేష్ఠుడైయనియర్థము- కుమారస్వామికగ్రజుడనిభావము- పితృస్వాంతంబుల్వెలయింపజాలు, పితృశబ్దవాచ్యులైన తల్లిదండ్రులయొక్కమనస్సులను ఉల్లసిల్లజేయజాలిన - ఇభరాడ్వక్త్రు౯ - గజముఖుడైనవిఘ్నేశ్వరుని- ప్రశంసించెదన్ మిక్కిలిస్తోత్రముసేయుచున్నానని వాచికనమస్క్రియారూపమంగళము అలంకారము త్రైశి.

సీ॥ తరుణార్కకబళనోద్ధతిఁజూపెనెవ్వాడు, రుచులదేహఫలమోహరుచులచేత ।
నకలంకరామముద్రికఁబూనెనెవ్వాఁడు,శయముచేహృత్కుశేశయముచేత।
మున్నీరుపల్వలంబుగదాఁటెనెవ్వాడు, జవముచేగుణగణౌఘమ్ముచేత ।
నక్షశిక్షాప్రౌఢినలరారెనెవ్వాఁడు, రణముచే నియమధారణముచేత ।

తే॥ ధరణినెవ్వాడు దానవద్విరదదళన, విహృతిదనకేసరికిశోరవృత్తిదెలిపె।
నతనిమతాకవ్యభవ్యవాగమృతఘటన, మంజులస్వాంతుహనుమంతుమదిదలంతు॥

టీక॥ఎవ్వాడు-ఎవడు-రుచులచే౯- దేహకాంతులచేతను- ఫలమోహరుచులచేత౯-ఫలమనుభ్రాంతివల్లబుట్టినసరసహాలచేతను- తరుణార్కకబళనోద్ధతిజూపెను - తరుణార్క, బాలసూర్యునియొక్క, కబళన- మ్రింగుటయందలి తిరస్కరించుటయందలి, ఉద్ధతి౯- ఎగరిపాటును- చూపె౯- కనుపరచెనో- ఎవ్వాడు ఎవ్వడు - శయముచే౯ - హస్తముచేతను- హృత్కుశేశయముచేత౯, హృదయకమలముచేతను, ముద్రిక, అనగావుంగరమును, స్వరూపమును గనుక- అకలంక- నిష్కళంకమైన- రామముద్రిక౯ - రామాంగుళీయకమును, రామస్వరూపమును - పూనెను - వహించెనో, అనగా హస్తముచేతను అంగుళీయకమును హృదయముచేత స్వరూపమును పూనినాడని క్రమాలంకారము- ఎవ్వాడు, మొదటజవముచే౯ వేగముచేతను-గుణగణౌఘమ్ముచే౯- గుణసమూహముయొక్క బుజాభావముచేతను-మున్నీరు౯-సముద్రము

ను-పల్వలంబుగదాటె౯- చవుటిపడియన్నమాత్రముగాదాటెనో- ఇక్కడగుణగణౌఘమ్ముచేతననియు చెప్పటవలన సురసనుజయించుట మొదలయినయుపాయసాధనములచేతఁ గూడననిభావము. ఎవ్వాఁడు- రణముచే౯-యుద్ధముచేతను-నియమధారణముచేత౯- బ్రహ్మచర్యాదినియమములయొక్క ధారణముచేతను, అక్షశిక్షాప్రౌఢినలరారె౯-అక్షశబ్దము రావణపుత్రునియందునింద్రియములయందువర్తించుచున్నదిగనుక- అక్షాసురునిశిక్షాప్రౌఢిచేతను ఇంద్రియనిగ్రహమందలి ప్రౌఢిమచేతనువొప్పినవాఁడుమైనో ఇక్కడక్రమాలంకారము. అక్షశబ్దమింద్రియవాచకమయినందునకు॥ ని, అక్షమింద్రియే॥ అని అ॥ ఎవ్వాఁడు- ధరణిక౯-భూమియందు-దానవద్విరదములనఁగా, దానవాద్విరదా ఇవ దానవద్విరదాః॥ అని- స॥ ఉపమితంవ్యాఘ్రాదిభిః॥ అనెడుపాణినీయసూత్రముచేత-ఉపమితసమాసముచేయఁగారాక్షసశ్రేష్ఠులనియర్థము. ఇందుకు॥ని॥ స్యురుత్తరపదేవ్యాఘ్రపుంగవర్షభకుంజరాః॥సింహశార్దూలనాగాద్యాః పుంసిశ్రేష్ఠార్థగోచరాః అని-అ. దానవద్విరదములనఁగా మదవద్గజములును-ఇందుకు॥ని॥ మదోదానం॥అని-అ॥దానవద్విరద- దైత్యశ్రేష్ఠులనెడు- దానవద్విరద-మదవద్గజములయొక్క-దళన, భేదనమందలి-విహృతిక౯.విహారముచేత-తనకేసరికిశోరవృత్తిఁదెలిపె౯-తనయొక్క-సింహకిశోరవ్యాపారమునుగనుపరిచెనోయనియర్థము- కేసరియనెడువానరునికిఁగుమారుడనిభావము.అతనిక౯-అట్టిసద్గుణవిశిష్టుఁడును-మతాకవ్య-నాచేత రచింపబడెడుకావ్యమందు-భవ్యవాక్-శుభవాక్కులనెడి-అమృత-అమృతముయొక్క--ఘటన-పొందించుటయందు-మంజుల-ఒప్పుచున్నట్టి-స్వాంతుక౯-మానసముగలిగినవాఁడునునగు, హనుమంతుక౯- హనుమద్దేవుని-మదిఁదలంతుక౯-మనస్సునందుధ్యానముజేయుచున్నాను..

సీ. భువిఁగవితాకన్యఁబుట్టించెనెవ్వాఁడుమబడినాగమములెల్లనడపెనెవ్వఁ । డేనునీవనుమాటలెనయించెనెవ్వాఁడుకోమలపదలీలగూర్చెనెవ్వఁ । డనఘతులాకోటినలరించెనెవ్వాఁడు నిఖిలగుణంబులు నేర్పెనెవ్వఁ । డినకరసంప్రాప్తి నెసగించెనెవ్వాఁడురహిసించెనర్థగౌరవమునెవ్వఁ॥ తే॥దట్టివాణీగురుత్వమహత్త్వఖనుల । ఘనులఁబ్రాచేతసవ్యాసకాళిదాసదండిభవభూతిమాఘుసత్కవిమయూర। భారవులభారవులనాత్మఁబ్రస్తుతింతు॥ ౯

ఈపద్యమందువాల్మీకిమొదలుగాగలసంస్కృతమహాకవులను గవితయనెడుకన్యకకుజననాద్యవస్థాసంపాదకులనుగావెర్పరిచియర్థద్వయమునకునభేదాధ్యవసాయముచేసిచెప్పినాడు-ఎట్లన్నను-ఎవ్వాఁడు- ఎవ్వడు-భువి౯-భూమియందు-కవితాకన్యక౯-కవితయనెడుకన్యకను-పుట్టించెక౯-జనింపజేసెనో-అనఁగావాల్మీకియని తెలియవలెను-భువియనెడుపదముప్రథమాంతమైనతద్భవము-ఇందుకుశబ్దానుశాసనసూత్రముభూదివోస్తుకౌయత్తత్-భూదివ్ శబ్దములకుసంస్కృతసప్తమ్యేకవచనమ్మఁదుగల-భువి-దివి-యనురూపములాంధ్రమందుప్రాతిపదికముగానుండునసిసూత్రార్థము-బడిక౯-వెంబడిగా,ఎవ్వఁడు- ఆగమములెల్లనడిపెక౯-వేదములనెల్లవిభజించిప్రవర్తింపజేసెనోఅనికవితాపక్షమైనయర్థముఅనఁగావ్యాసులనితెలియవలయు-అగమోక్తధర్మములజరిగించెనోయనికన్యాపరమైనయర్థాంతరము-ఎవ్వాడు-ఏనునీవనుమాటలుత్వమేవాహంనసంశయః॥అనికాళిదాసునిగూర్చిసరస్వతీదేవిచెప్పెనుగనుకసరస్వతినైననేనేనీవనుమాటలను- ఎనయించెక౯-వ్యాపింపజేసెనోయనియర్థ-నేను నీవనువవిమొదలుగాగలమాటలనుబాల్యమందునేర్పినాడనియర్థాంతరము-ఎవ్వఁడు- కోమల-లలితమైన-పదలీలక౯-శబ్దవిలాసమును,కూర్చెక౯-ఘటింపజేసెనోయనియర్థము॥ శ్లో॥దండినఃపదలాలిత్యమన్నాడుగనుకదండియని తెలియవలయు-కోమల-మృదువైన-పదలీలక౯-పాదక్రియను అనగానడుగులు పెట్టినడుచుటను-కూర్చెక౯-ఘటింపజేసెనోయనియర్థాంతరము॥ని॥ లీలావిలాసక్రియయోః॥అని అ॥ ఎవ్వాడు-అనఘ-పవిత్రమైనతులా-త్రాసుయొక్క-కోటిక౯- ఒకప్రదేశమందు-అలరించె౯-కవితారూపసరస్వతినొప్పునట్లుచేసెనోయనియు॥శ్లో॥అహోమేసౌభాగ్యంమమచభవభూతేశ్చభణితిం తులాయామారోప్యప్రతిఫలతితస్యాంలఘుతని॥ గిరాందేవీసద్యశ్శ్రుతికలితకల్హారకలికా కళాయామాధుర్యంతుపతిపరిపూర్త్యైభగవతీ॥ అన్నాడుగావునకవితారూపసరస్వతినిదులయందుఁదూచినవాడుభవభూతియని గ్రహింపవలయును.అనఘమైన-తులాకోటిక౯-పాదభూషణమును అలంకరించెననియర్థాంతరము॥ని॥పాదాంగదంతులాకోటిః॥అని-అ॥ఎవ్వడు నిఖిలగుణంబులు- శ్లేషాదిసమస్తగుణములను-నేర్పెక౯-తెలియజేసెనోయనియు॥శ్లో॥దండినఃపదలాలిత్యంభారవేరర్థగౌరవమ్।ఉపమాకాళిదాసస్యమాఘేసంతిత్రయోగుణాః॥ అన్నాడుగనుకనీగుణత్రయముగలవాడుమాఘుడని తెలియవలెనుకన్యకుసమస్తసుగుణములఁదెలిపెనోయనియర్థాంతరం-ఎవ్వాడ ఇనసూర్యునియొక్క-కర-కిరణములయొక్క-సంప్రాప్తిక౯-పొందుటను-ఎసగించె౯- ప్రకటింపజేసెనోయనియు.అనగామయూరుడని తెలియవలయు

యు-అనఁగాభాగవియని తెలియవలెను-వివాహానంతరమందుధవాతిశయమ్మునుబొందించెనోయనియు. స్థాం.అట్టిఅటువంటివాణీకవితారూపసతిస్వామియొక్క-గురుత్వజనకత్వాపయుక్తమైన.మహత్వ-శ్రేష్ఠతకు ఖనులౌ-ఆధారభూతులైన-ఘనులౌ-శ్రేష్ఠులైన-భారివులౌ-భా-కాంతియందు-రివులౌ-సూర్యులైన-ప్రాచేతస-వాల్మీకిని వ్యాస వ్యాసుని-కాళిదాస-కాళిదాసునిదండి-దండిని,భవభూతి భవభూతిని-మాఘసత్కవి-మాఘుడనెడుకవిశ్రేష్ఠుని- మయూర-మయూరుని-భారవులౌ-భారవిని-ఆప్తులౌ-అంతరంగమందు-ప్రస్తుతింతుఁ-స్తోత్రము సేయుచున్నాను- అవతారికవితాకన్యబుట్టించెనన్నవిపద్యతమున జెప్పఁబడినకార్యములకువాల్మీక్యాదిభారవిపర్యంతమహాకవులుక్రమముగాగర్తలనిక్రమాలంకారమున్గ్రహింపవలయు. ఇదలంకారము. శ్లేషసంకీర్ణరూపకము.

మ॥ మహిమున్వాగనుశాసనుండుసృజియింపంగుండలీంద్రుండుదన్మహనీయస్థితిమూలమై
నిలువశ్రీనాథుండుప్రోవన్మహా। మహులైసోమఁడుభాస్కరుండువెలయింపన్
బొంపువాటించునీబహుళాంధ్రోక్తిమయప్రపంచమునదత్పూర్వకల్పవ్యయూహించెదన్॥౧౦.

ఈపద్యమందునన్నయభట్టాద్యాంధ్రకవులనువర్ణించినాఁడు- ప్రపంచమనగావిస్తరమునువిశ్వమునుగనుకబహుళాంధ్రోక్తిమయప్రపంచమనెడుప్రపంచముచేతవనియర్థముచేసియాంధ్రోక్తిమయప్రపంచపరముగానునర్థద్వయంబును జేయవలసినది-మహిన్-భూమియందు-మున్-ముందు-వాగనుశాసకుండు- శబ్దానుశాసనుడైవనన్నయభట్టును-సరస్వతీశాసనుడైనబ్రహ్మయును-సృజియింపన్-నన్నయభట్టుపుట్టింపఁగాననియాంధ్రప్రబంధవిస్తారపరమయినయు. బ్రహ్మదేవుడు పుట్టింపగాననిప్రపంచపరమైనయర్థాం- కుండలీంద్రుండు-కుండలేశ్వరుఁజేసికుండలములుధరించినతిక్కనసోమయాజిశ్రేష్ఠుడును-శేషాహియును.తత్-ఆయాంధ్రప్రబంధవిస్తారముయొక్క-మహనీయ-ఒప్పిదమయిన-స్థితి-ఉనికికి- మూలమై-ఆధారమయి-నిలువన్-నిలిచియుండగాననియర్థ. ఆవిశ్వముయొక్క-యునికికినాధారమైనిలువగాననియర్థాంత-శ్రీనాథుండు- శ్రీనాథుడనుకవి-ప్రోవన్-పోషింపగాననియ.విష్ణువుసంరక్షింపగాననియర్థాం-మహామహులై-మహాతేజోవంతులై-సోముడు-నాచనసోముఁడును-భాస్కరుండు-హుళిక్కి-భాస్కరుఁడునుపరిద్ధులుకవులును. వెలయింపన్-ప్రకాశింపజేయగాననియర్థ- చంద్రసూర్యులుప్రకాశింపజేయగాననియర్థాం-పొంపువాటించు-చక్కనైనదున్న-ఈబహుళాంధ్రోక్తిమయప్రపంచమునన్- ఈయధికమైనయాంధ్రప్రబంధవిస్తారమనెడువిశ్వముచేత-తత్- అపూర్వోక్తకవులయొక్క- ప్రాగల్భ్యమ్ము-ప్రౌఢిమను- ఊహించెదన్-భావించుచున్నాను॥ ని॥ ప్రపంచస్సంచయేప్రోక్తోవిస్తరేచప్రతారణే॥ అనివిశ్వనిఘంటువు.

శా॥ భావంబెక్కడలేకవృత్తనియమాపాయంబుఁజింతింపకం । దేవతిఁజాంచిపరార్థవంచనలచేదీపించిమాఖ్యాఖాళిసం
భావింపంగుకవిప్రణీతకృతసామాన్యాకృతింబూనిస్వైరైవస్వైల్పచరింపఁదానికిలకింపంబోరుధీరోత్తముల్॥

ఈపద్యమందుఁగుకవినిందనముచేయువాడైకుకవిప్రణీతకృతిసామాన్యాకృతింబూనిస్వైరైవస్వైల్పచరింపవనిజెప్పుటచేతసామాన్యయనగావేశ్యవినుకఁగుత్సితకవిచేతఁజెప్పబడినప్రబంధపరముగానువేశ్యాస్త్రీపరముగానునర్థద్వయముగలుగజెప్పినాడు- అదియెట్లనగాభావరబెక్కడలేక-భావమనగావ్యంగ్యార్థమును-చిత్తమును-వ్యంగ్యమెక్కడవిచారించినను లేకయనికుత్సితకవిప్రబంధపరమైనయ.చిత్తమెవనియందును లేకయనిసామాన్యాపరమైనయ.వృత్తనియమాపాయంబుఁజింతింపక-వృత్తములనగాశార్దూలమత్తేభవిక్రీడితాదివృత్తములునువృత్తిర్వేవృత్తం॥ అనిక్తప్రత్యయమునవృత్తమనగావృత్తియును-అనఁగావ్యాపారము- వృత్త-శార్దూలాదివృత్తములయొక్క-నియమ-లక్షణముయొక్క-అపాయంబున్-హానిని చింతింపక-విచారింపకయనియు-వ్యాపారనియమముయొక్క-హానినివిచారింపకయనియర్థాం-ఎంచేవతిఁజాంచి ఎక్కడనోయపండితులయొద్దచదువబడినదైయనియర్థ-ఎల్లెడలవ్యభిచరించినదైయనియర్థాం-పరార్థవంచనచేన్-పరకవులయుక్తినిదొంగలించుటచేతదీపించిప్రకాశించినదైయనియర్థ-పరద్రవ్యములనపహరించుటచేతఁబ్రకాశించినదై యనియర్థాం.మాఖ్యాఖాళిసంభావింపన్- తెలిసి తెలియనివారియొక్క-శ్రేణిమెచ్చగాననియ.మూర్ఖులైనఅళియనగాఁజెలికత్తియమెచ్చగాననియర్థాం.కుకవిప్రణీతకృతి-కుకవికుత్సితకవిచేత-ప్రణీత-చెప్పబడిన-కృతి ప్రబంధము-సామాన్యాకృతింబూని- విత్తమాత్రోపాధేస్సకలభ్రుషాభిలాషిణీసామాన్యావనితా- అనులక్షణలక్షితమైనవేశ్యయొక్క- స్వరూపమునువహించి- భోగముదానిబోలినదైయనుట- స్వైరైవస్వైల్పచరింపన్-స్వైస్వైమెసవులుగనుపఁటపగా-దానిన్- ఆకుకవిప్రణీతకృతిని-ధీరోత్తములు-పండితశ్రేష్ఠులు, తిలకింపంబోరు-విమర్శించిచూడరనియ. దానిన్-ఆవేశ్యను-ధీరోత్తములు-క్రోధాదులచేతదిరస్కరింపఁబడిని యంతఃకరణముగలధయిర్యశాలులు-తిలకింపంబోరు-కన్నెత్తిచూడరనియర్థాంతరము.

వ॥ అనియిష్టదేవతావందనంబును సుకవికవితాభినందనంబును గుకవినిందనంబునుంగావించినాతనాధునాతనాఖిలమహా
కవిజనానుగ్రహంబునఁ బురాతనపుణ్యశ్లోకరాజర్షికర్ణనాకర్ణనోత్కంఠిత సకలజనసేవ్యంబగు నొక్కమహాకా
వ్యంబురసోచితవస్తుకల్పనాకల్పకల్పంబుగా నొనరింపంబూనియున్నసమయంబున. ౧౧

అని,ఇట్లని,ఇష్టదేవతావందనంబును-ఇష్టదేవతలనుగుఱించినవనమస్కారమును,సుకవికవితాభినందనంబున, సుకవి-సత్కవీశ్వరులయొక్క,కవితా-కవిత్వముయొక్క,అభినందనంబును-స్తోత్రమును, కుకవినిందనంబును-కుత్సితకవులదూషణమును కావించి-చేసి,సనాతన-ప్రాచీనులయినవారును,అధునాతన-నవీనులైనవారునునగు, అఖిలమహాకవిజన-సకలమహాకవులయొక్క,అనుగ్రహంబులన్-అంగీకారముచేత, పురాతన-ప్రాచీనులైన,పుణ్యశ్లోక-పుణ్యకీర్తనమైనకీర్తిగలిగిన, రాజర్షిన్-రాజర్షియొక్క,వర్ణన వర్ణనముయొక్క,ఆకర్ణన-వినుటయందు,ఉత్కంఠిత- సంజాతోత్కంఠులైన.సకలజన-సమస్తజనులచేత, సేవ్యంబగు-సేవింపదగిన,ఒక్క-మహాకావ్యంబున్-ఒకమహాప్రబంధమును,రసోచిత-శృంగారాదిరసములకుదగియుండెడు,వస్తు-ఇతివృత్తముయొక్క-శబ్దచమత్కారముయొక్క,కల్పనా-రచనయనెడు,ఆకల్ప- అలంకారముచేత,కల్పంబుగాన్-యోగ్యమౌనట్లుగా,ఒనరింపంబూని- నిర్మింపుటకుసిద్ధపడి, ఉన్నసమయంబునన్- ఉన్నకాలమందు, దీనికిముందరిపద్యముతోనన్వయము. ప్రఖ్యాతప్రకారేణరచనారసరంజనీయం యదస్వాచార్యాః.

సీ॥ వసుమతీభారధూర్వహతనెవ్వనియుర్వరావరాహాంకమర్థమువహించు। కరగతచక్రవిక్రమశక్తినెవ్వాని
రామానుజత్వంబు రమణకెక్కు । జీర్ణకర్ణాటలక్ష్మీపునస్సృష్టినెవ్వానిలోకేశ్వరత్వముపొసంగుఁ।
జటులశార్వరమగ్నసర్వవర్ణోద్ధారపటిమనెవ్వానిరాజభావమెసఁగు॥ తే॥ అతఁడువీరప్రతాపరాజాధిరాజు।
రాజపరమేశ్వరాష్టదిగ్రాజదళనభయంకరబిరుదసన్నుతజయాభి। రామగుణహారితిరుమలరాయశౌరి॥

ఇందు తిరుమలదేవరాయనికిఁద్రిమూర్త్యాత్మకత్వముఁబ్రతిపాదించి యర్థద్వయమునకునభేదాధ్యవసాయమునుచేసిచెప్పినాఁడు,ఎట్లన్నను.వసుమతీభార-భూభారముయొక్క-ధూర్వహతన్-ధారవాహముచేత,అనఁగాభరించుటచేత.ఎవ్వని-ఏరాజుయొక్క,ఉర్వరావరాహాంకము-భూవరాహరూపమయినబిరుదు, అర్థమువహించున్- సార్థకత్వమునుదాల్చునోయనియర్థము.ఏరాజుయొక్క-భూవరాహమనెడుపేరు సార్థకత్వమునువహించునోయనియర్థాం. రెండర్థములకునభేదాధ్యవసాయము- అంకమనఁగాలాంఛనమునకునునామమునకును పేరు. కరగత-హస్తగతమయినదైన,చక్ర-రాష్ట్రములుగలిగిన,విక్రమశక్తిన్-పరాక్రమశక్తిచేత,ఎవ్వాని-ఏరాజుయొక్క, రామానుజత్వంబు- రామదేవరాయలసోదరత్వము,రమణకెక్కున్-వన్నెకెక్కునోయనియ.కరగత-హస్తగతమైన,చక్ర- సుదర్శనముయొక్క,విక్రమశక్తిన్-పరాక్రమశక్తిచేత, ఎవ్వని-ఏరాజుయొక్క,రామానుజత్వంబు-బలరామసహోదరత, అనఁగాకృష్ణమూర్తియాట. రమణకెక్కునోయనియర్థాం॥ని॥ చక్రంరాష్ట్రేచక్రంసుదర్శనమని అ॥ ఈరెండుచరణములయందును- రాజునకుభూవరాహనామమును కృష్ణరూపమునుగలుగఁజెప్పినాఁడుగనుక నామరూపములుచెప్పఁబడినవిష్ణువనిగ్రహింపవలయును, జీర్ణ-శిథిలమయిపోయిన-కర్ణాటలక్ష్మి-కర్ణాటరాజ్యలక్ష్మియొక్క,పునస్సృష్టిన్-తిరిగికలిగించుటవల్ల,ఎవ్వాని ఏరాజుయొక్క, లోకేశ్వరత్వము-జనేశ్వరత్వము,పొసంగున్-ఒప్పుచుండునోయనియ. ఇక్కడలోకశబ్దముజనపరము॥ ని॥ లోకస్తుభువనేజనే॥ అని- అ. జీర్ణకర్ణుఁడనగావృద్ధశ్రవఃపదపర్యాయముచేతసింద్రుఁడు-అతనినుండి,అటు-దుర్వాసశ్శాపమువలనఁజలించిన-లక్ష్మి- రాజ్యలక్ష్మియొక్క,పునస్సృష్టి-పునరుద్ధరణముచేత,ఏరాజుయొక్క-లోకేశ్వరత్వమనఁగాబ్రహ్మత్వము. పొసంగున్- ఒప్పుచుండునోయనియర్థాం. ఈయర్థముకవిహృదయముగాదనియును-వసుమతీభారధూర్వహతయనెడుపదమువలె- జీర్ణకర్ణాటలక్ష్మీపునస్సృష్టియనెడుపదము శ్లిష్టముగాదనియును రాజునుసృష్టిమాత్రముచేతనేసృష్టికర్తలైనబ్రహ్మగాఁజెప్పినాఁడనియుగ్రహింపవలయును. శార్వరశబ్దముఘాతుకులయందునఁధతమస్సునందునువర్తించును- వర్ణములనగాబ్రాహ్మణాదివర్ణములును శుక్లపీతాదివర్ణములును॥ ని॥ శార్వరంత్వంధతమసేఘాతుకేఽప్యభిలింగకం॥ వర్ణోద్విజాదౌశుక్లాదౌ॥ అని-అ॥ చటుల-క్రూరులయిన. శార్వర-ఘాతుకులయందు. మగ్న-మునిగిపోయిన,సర్వవర్ణ-బ్రాహ్మణాదివర్ణములయొక్క,ఉద్ధారపటిమన్- ఉద్ధరించుటయందలిసామర్థ్యముచేత, ఎవ్వని-ఏరాజుయొక్క, రాజభావమెసఁగున్- ప్రభుత్వముప్రకాశించునోయనియ. చటుల-గాఢమైన,శార్వర-కటికచీకటియందు, మగ్న-లీనమయిన.సర్వవర్ణ-శుక్లపీతాదివర్ణములయొక్క,ఉద్ధారపటిమన్-ఏర్పాటుగాదెలుపుటయందలి సామర్థ్యముచేత, ఏరాజుయొక్క,రాజభావము-చంద్రత్వము, ప్రకాశించునోయనియర్థాం॥ని॥ రాజాప్రభౌనృపేచంద్రే॥ అని అ. చంద్రు [illegible] వలననీశ్వరత్వముప్రతిపాదించినాఁడు.శ్లో॥ పృథివీసలిలంతేజోవాయురా

రాకాశమేవచ। సూర్యచంద్రమసౌ సోమయాజీ చేత్యష్టమూర్తయః॥ అని ప్రమాణము, ఇదివఱకు రాజునకు త్రిమూర్త్యాత్మకత్వము జెప్పినాఁడు. అతఁడు-ఆ రాజు. వీరప్రతాప-రాజాధిరాజ-రాజపరమేశ్వర- అష్టదిగ్రాజకులనుభయంకర-అనునట్టి, బిరుదు-బిరుదులచేత, సన్నుత స్తోత్రము చేయఁబడిన, జయ-జయముచేత- అభిరామ-ఒప్పుచున్న- గుణ-గుణములచేత- హరి-మనోహరుఁడైన, తిరుమలరాయశౌరి-తిరుమలదేవరాయఁడే రాజాగ్రణియయ్యె. ఇదియును ముందరిపద్యముతో నన్వయము.

వ॥ వెండియుఁ బ్రచండరుచిపిచండిలమార్తాండమండలపాండిత్య భూషితభుజార్గళనిర్గళప్రతాప దీపితప్రకాశకౌశికీభూతకదనభూతలభీతాభీతవిమతక్ష్మాధీశ్వరుండును, విశ్వవిశ్వంభరావినుత శాశ్వతైశ్వర్యధుర్యతామహేశ్వరుండును, నంభోధివసనసంభాసమానకుంభినీవలయసంభరణ దీక్షాసమారంభసుభగంభావుక గంభీరభేరీభాంకరణ దంభశుంభదంభోధరగర్జాసమజ్జృంభణ సంభావితాత్మీయపట్టాభిషేక సమయసముత్తంభితశాతకుంభకుంభనిగుంభితాంభోవర్షవిద్రావిత తోయదనృపోపద్రవతాప భద్రవద్రసానిత్యరసార్ద్రితాను సంధాయకదైనందిన దానధారాప్రవాహుండును, నసమసమరసముత్సాహసాహసహసితసితవాహుండును, నభంగభువనమంగళసర్వస్వమరకతదండ పుండరీకాగ్రవర్ణనీయసువర్ణకలశకర్ణికాధిష్ఠిత రాజ్యలక్ష్మీగతస్నోపధానాడంబరసంబోధకాంబురుహబంధుబింబానుబింబవైభవుండును, త్రైలోక్యవినుతచాళుక్యనారాయణాంకసంకల్పితాశేషపోషణప్రాభవుండును, కృపాణకృష్ణనిర్మథ్యమానరణార్ణవ సముత్పన్న విజయలక్ష్మీనిక్షిప్తనిరుపమనిరీక్షణనర్మకరమకరపతాకాలోకనమాత్రసంపాదితకంపస్వేదభీరూభవన్నానావజీర సేనామానభేదనుండును- శ్రీరామచంద్రచరణకమలయుగళాభివాదనుండును, నాత్రేయగోత్రపావనుండును, నఖిలకర్ణాటరాజ్యపునర్జీవనుండును, శ్రీరంగరాజరత్నాకరపూర్ణచంద్రుండును, నగుదిరుమలరాయదేవేంద్రుండు, నిస్తంద్రవిభవసాంద్రుండై యొక్కనాఁడు వజ్రకీలితద్వారబంధబంధురలక్ష్మీవిలాసంబు జననసమయజలాంతర్లక్ష్యమాణ జలజసదనాసమాగమన సంపదసొంపుసంపాదింపసాభోగయవనికాభ్యంతర సద్యస్సముద్యతయంత్ర పాంచాలికాసంచారంబులు జిలుగుదరంగలమరుంగు దొరంగివచ్చునచ్చరమెఱుంగుబోండ్ల తెఱంగు లెఱుంగింపఁజంద్రకాంతభిత్తిబింబితచంద్రాననావదనంబులుదరంగభక్తిబహూకృతనవేందుబింబంబులయందంబుపొందుపఱుపఁ బ్రభిన్నస్ఫటికోపల సంస్థాపితసోపాన పార్శ్వకరికరాకార రేఖావిశేషంబులు సప్రతిచ్ఛాయసంజాయమానసంక్రందనవేదండ శుండాదండప్రచారంబులం బచరింపఁగలశవారాశి చెలువునంబొలుపలరు విమరపట్టాంబరవితానవిద్యోతమాన మహాస్థానభవనరాజంబునం జెలిదీవిరీవిగ విలసిల్లు రత్నమయసింహాసనంబున సుఖాసీనుండై సామంతమకుటఘట్టనజాతజాతరూపరేణుపరంపరఁ బీతాంబరత్వంబు వహించిన మిత్రవర్గంబులతో సారూప్యదేదీప్యమాన భక్తోత్పలాలనపరాయణుండగు నాదినారాయణు కరణిసిరులనిగవొందుచు॥ ౧౪

టీ॥ వెండియుఁ-మఱియును, ప్రచండ- మిక్కిలితీక్ష్ణమైన, రుచి- తేజస్సుచేత- పిచండిల-పరిపూర్ణమైన, మార్తాండమండల- సూర్యమండలమువలె, పాండిత్య-సామర్థ్యముచేత, భూషిత-అలంకరింపఁబడిన-అనఁగా సూర్యమండలమువలెనముజ్జ్వలమైన, భుజార్గళ-తలుపునకడ్డము వేయుగడియమానులవంటి భుజములయొక్క, నిరర్గళ-అడ్డములేని, ప్రతాప-పరాక్రమముయొక్క, దీపిత- తేజరిల్లుచున్న, వర్తమానార్థమందు క్తప్రత్యయము, ప్రకాశ- ప్రకాశముచేత, కౌశికీభూత-గడ్లగూబవలెనంధులయినవారును, ఇంద్రులయినవారును॥ ని॥ మహేంద్రగుగ్గులూలూకవ్యాళగ్రాహిషు కౌశికః॥ అని-అ॥ కదనభూతల-యుద్ధభూమియందు, భీత- భయపడినవారును, అభీత-భయపడనివారునునగు, విమతక్ష్మాధీశ్వరుండును-శత్రురాజులుగలవాఁడును, ఇక్కడ దక్రమాలంకారము. అనఁగానీరాజుయొక్క మిక్కిలితీక్ష్ణమైనభుజపరాక్రమముచేత యుద్ధమందుభయపడి పారిపోయినశత్రురాజులు గుడ్లగూబలవలెఁ గొండగుహలయందుఁ జొచ్చిరనియు, భయపడక నిలిచి మృతినొందినవారలింద్రులవలె స్వర్గభోగములననుభవించిరనియుం దాత్పర్యము. విశ్వ-సమస్తమయిన- విశ్వంభరా- భూమిచేత, అనఁగా భూమియందలిజనులచేత, వినుత-స్తోత్రము జేయఁబడిన, శాశ్వత-స్థిరమయిన, ఐశ్వర్య-ఐశ్వర్యముయొక్క, ధుర్యతా-ధురంధరత్వమందు, మహేశ్వరుండును-శివుఁడైనవాఁడును, అంభోధి-సముద్రమనెడి, వసన- వస్త్రము జేత, సంభాసమాన-మిక్కిలిప్రకాశించుచున్న, కుంభినీవలయ-భూమండలముయొక్క, సంభరణ-భరించుటయందలి, దీక్షా- దీక్షయనెడు, శుభారంభ- శుభకార్యారంభమందు, సుభగంభావుక-మనోహరమగుచున్న, అనియర్థము. అంభోధివసనసంభాసమాన-సముద్రమనెడువస్త్రముచేతమిక్కిలిప్రకాశించుచున్న, కుంభినీ-భూదేవియొక్క, వలయసంభరణదీక్షాశుభారంభ- కంకణధారణదీక్షాశుభారంభమందు, సుభగంభావుకము మనోహరమని ప్రకారాంతము. ఇక్కడఁ గుంభినికి దర్శితస్త్రీలింగవ్యమయిన లౌకికనాయికయని భేదాధ్యవసాయము, అసుభగంసుభగం సుభగంభవతీతి సుభగంభావుకమని సమాసము. ఇట్టిదియును, గంభీర-గంభీరనాదముగలిగిన, భేరీ

భాంకరణ- భేరీభాంకారమనెడి- దంభ- మిషగలిగిన- శుంభత్- ప్రకాశించుచున్న- అంభోధరగర్జా- మేఘధ్వనియొక్క-సముజ్జృంభణ-విజృంభణముచేత-సంభావిత- బహుమానింపఁబడిన, ఆత్మీయ- తనదైన పట్టాభిషేకసమయ- పట్టాభిషేకకాలమందు-సముత్తంభిత- మిక్కిలి నిలుపఁబడుచున్న-శాతకుంభ-సువర్ణవికారమునైన॥ ని॥ తపనీయం శాతకుంభం॥ అని-అ॥ కుంభ-కలశములనుండి నిగుంభిత- వెడలింపఁబడుచున్న-అంభః- ఉదకమనెడి-వర్ష-వృష్టిచేత- విద్రావిత-పోగొట్టఁబడిన॥ ని॥ ద్రుద్రావో ద్రావితసంద్రావవిద్రావాః॥ అని-అ॥ తోయదనృప నిచప్రభవులని- ఉపద్రవ-బాధయనెడు- తాప-తాపముగల- భద్రవత్-భద్రవతియైన-రసా- భూమికి-నిత్య- ఎడతెగకుండునట్లు-రసార్ద్రితా- ఉదకముచేఁ దడిసియుండుటను- అనుసంధాయక-పొందఁజేయుచున్న-దైనందిన ప్రతిదినమందలి-దాన-ధానధారాప్రవాహుండును- దానోదకధారాప్రవాహముగలవాఁడును. ఈ చెప్పుటచేత భూమికిఁ దాపనివారణరూపఫలమును భద్రప్రాప్తియనఁగా నిష్టావాప్తిరూపఫలమును సిద్ధించెననియును రాజుయొక్క పట్టాభిషేకకాలమందే సకలోపద్రవనివారణమాయెననియును పట్టాభిషేకానంతరమందు నిత్యము నుదకపూర్వకముగ దానములిచ్చుచున్నాఁడనియును భావము. అసమ-సమానరహితమైన-సమర-యుద్ధమందలి-సముత్సాహ- మిక్కుటమైనయుల్లాసముచేతను సాహస- తెగువచేతను-హసిత-పరిహసింపఁబడిన సితవాహుండును- శ్వేతవాహనుఁడయినయర్జునుఁడుగలవాఁడును- అభంగ- భంగములేనిదియు-భువనమంగళసర్వస్వ-జగన్మంగళమునకుయాథార్థమైనదియు- మరకతదండ, మరకతరత్నమయమైనకాడగలిగినదియునగు- పుండరీక- శ్వేతచ్ఛత్రమనెడి-అభంగ-తరంగప్రసారములేనిదియు భువనమంగళసర్వస్వ-సలిలమంగళమునకుయాథార్థమైనదియు-మరకతదండ-మరకతమణిమయలెపచ్చనయినమృణాళముగలిగినదియు॥ ని॥ భంగస్తరంగ ఊర్మిర్వా డభేదజయ విపర్యాసో॥ భువనం విష్టపే లోకే సలిలే పి వియత్యపి॥ అని-వి॥ మకరనక్షత్రాజ్జాతం మరకతం-మకరవక్త్రమునవల్లరత్నములు పుట్టుననిప్రసిద్ధి॥ శ్లో॥ ప్రసహ్యమణిముద్ధరేన్మకరవక్త్రదంష్ట్రాంతరాత్-అని భర్తృహరి॥ ఈశబ్దమువలెవర్ణవ్యత్యయాసిద్ధములయినశబ్దములనేకములుగలవు-కశ్యపః-పశ్యకః- హింసికా-సింహికా- ఇత్యాదులు-పుండరీక-తెల్లదామరయొక్క- అగ్ర-కొనయందలి, వర్ణనీయ-స్తోత్రము చేయఁదగిన- సువర్ణకలశ-శ్వేతచ్ఛత్రాగ్రమందలి బంగారుకలశమనెడి-కర్ణికా- దిమ్మెయందు-అధిష్ఠిత-నివసించిన-రాజ్యలక్ష్మీ-రాష్ట్రసంపదయొక్క- రత్నోపధాన-పద్మరాగమణిమయమైనయొరుగుడుబిళ్లయొక్క-ఆడంబర-విజృంభణమునకు-సంబోధక- తెలిపెడిపఱుచునట్టి-అనఁగానొరుగుడుబిళ్లయొక్క విలాసమునుగనుపఱుచుచున్నట్టి-అంబురుహబంధుబింబ-సూర్యబింబముయొక్క- అనుబింబ-ప్రతిఫలించుటయొక్క- వైభవుండును-వైభవముగలవాఁడును, అనఁగానీరాజుయొక్క- శ్వేతచ్ఛత్రసువర్ణకలశమందు-సూర్యబింబము ప్రతిఫలింపఁగా నట్లుండుననిపనా శ్వేతచ్ఛత్రమనెడి శ్వేతపద్మమునందునివసించియుండు రాజ్యలక్ష్మీయొక్క కెంపులుగూర్చిన యొరుగుడుబిళ్లయోయనునట్లుండుననితాత్పర్యము॥ ని॥ పుండరీకం సితాంభోజే సితచ్ఛత్రే పి భేషజే॥ అని-వి॥ త్రైలోక్య-మూఁడులోకములవారిచేత-వినుత స్తోత్రముచేయఁబడిన-చాళుక్యనారాయణాంక-చాళుక్యనారాయణబిరుదనెడినామముచేత- సంకల్పిత-సంకల్పింపఁబడిన- అశేషపోషణప్రాభవుండును-సమస్తజనపోషణమందుసామర్థ్యముగలవాఁడును- నారాయణమూర్తి సర్వప్రపంచపోషకుఁడౌట ప్రసిద్ధము. కృపాణ-ఖడ్గమనెడు-కృష్ణ-కృష్ణనామముగలవిష్ణువుచేత-నిర్మథ్యమాన- లెస్సగా మథింపఁబడుచున్న- రణార్ణవ-యుద్ధమనెడుసముద్రమువలన-సముత్పన్న-ఉత్పన్నమైన- విజయలక్ష్మీ - విజయసమృద్ధియనెడుసంపదచేత- నిక్షిప్త ప్రసరింపఁజేయఁబడిన-నిరీక్షణ-చూపులయొక్క- నర్మకర-పరిహాసమును జేయుచున్న-నిరీక్షణములోయన్నట్టులుగానున్న-మకరపతాక- చిత్రితమకరాకారములుగల టెక్కెములయొక్క- అనఁగా వైరిరాజులయొక్క- ఆలోకనమాత్ర-చూచుటమాత్రముచేత- సంపాదిత-సంపాదింపఁబడిన- కంపపడఁకును- స్వేద-చెమటయును గలిగిన-భీరూభవత్-భయశీలురగుచున్న-నానా- సమస్తమైన-వజీర-మేష్కరప్రధానులయొక్క- సేనా-సైన్యములయొక్క-మాన-గర్వమును- భేదనుండును-పోగొట్టినవాఁడును-మకరపతాకలు విజయలక్ష్మీనిరీక్షణములవంటివిగనుక తదాలోకనముచేత వజీరసైనికులు కంపస్వేదరూపశృంగారానుభావములు గలవారైరనుట, కంపస్వేదములు శృంగారభయానకరససాధారణములుగనుక భీరూభవద్వజీరసేనలయొక్క భయానకరసకార్యములయినకంపస్వేదములను శృంగారరసకార్యములయినకంపస్వేదములనుగా నధ్యవసించినాఁడు, శ్రీరామచంద్ర-శ్రీరామస్వామియొక్క, చరణకమలయుగళ-పాదకమలద్వంద్వమునుగూర్చి- అభివాదన-నమస్కారములుగలవాఁడును. ఆత్రేయగోత్రపావనుఁడును-ఆత్రేయగోత్రమును బవిత్రము చేసినవాఁడును, అనఁగా తద్గోత్రజుఁడనుట. అఖిలకర్ణాటరాజ్యపునర్జీవనుండును- అఖిల-సమస్తమైన కర్ణాటరాజ్య-కర్ణాటరాజ్యముయొక్క-పునర్జీవనుండును-మరల నాశ్రయించుటగలవాఁడును, శ్రీరంగరాజరత్నాకర-శ్రీరంగరాజనెడుసముద్రమునకు-పూర్ణచంద్రుండును- రాకాసుధాకరుండును, అగు-అయినట్టి- తిరుమలరా

కేంద్రుండు-తిరుమలరాయ శ్రేష్ఠుఁడు ఇంతపర్యంతము జోడుగా సంత్యనియము మాలు కొప్పినాఁడు, సిస్త్రవిభవసాంద్రుండై-నిశ్చలమైన యైశ్వర్యము చేత సంపూర్ణుఁడై, ఒక్క-నాఁడు ఒకదినమందు-ఇక్కడనుంచియు రాజుయొక్క-సభావంటపము శ్రీరసముద్రము గాను సింహాసనమును శ్వేతద్వీపముగాను రాజు నాదినారాయణమూర్తిని గాను వర్ణించుచున్నాఁడు ఎట్లనిన-వజ్రకీలిత-వజ్రమణులు దాపిన- ద్వారబంధ-ద్వారబంధమందు- అనంగాలక్ష్మీకల్పమయాంక- బంధుర- సుందరమైయున్న లక్ష్మీవిలాసంబు-లక్ష్మీప్రతిమ యొక్క-విలసనము. జననసమయ జన్మించుసమయమందు-జలాంతర్లక్ష్యమాణ-ఉదకములోపలఁ గనుపడుచున్న-జలజసదనా-లక్ష్మీదేవియొక్క-సమాగమనసంపద-వచ్చుటయొక్క వైభవముయొక్క, సొంపు-శృంగారమును, సంపాదింపఁజేయుచు, సాభోగపరిపూర్ణతతోఁ గూడిన. అనంగా విశాలమైన-యవనికా తెరయొక్క-అభ్యంతర-లోపలినుంచి-సద్యః అప్పుడే-సముద్యత బయలు వెడలి రాఁజూచుచున్న, యంత్రపాంచాలికా కీలుబొమ్మలయొక్క-సంచారంబులు ప్రచారములు॥ ని॥ పాంచాలికాయంత్రికాస్యాద్వస్త్రదంతాదిభిః కృతా॥ అని-అలఘుతరంగలమరంగ దోరంగివచ్చు సాంద్రమైలయినట్టులలయొక్క-మహుగును విడిచి వచ్చుచున్న- అప్సరసఁ అప్సరసస్త్రీలయొక్క-తెఱంగు నెఱుఁగింపఁ విధములను దెలియఁజేయుచుండగా-తరంగలనుటకు, క॥ అలికములలకములనఁగా బులకిలలకలనఁదరంగములునాఁగఁదరం కలుతరగలనఁగహంసంబులు హంసలనఁగఁగృహుఁ బోలుచు ముకుందా॥ అనియుదారణము. చంద్రకాంత చంద్రకాంతమణినిర్మితములైన-భిత్తిగోడలయందు-బింబిత ప్రతిఫలించిన-చంద్రాననా వదనంబులు చంద్రునివంటి ముఖములుగల స్త్రీలయొక్క-వదనములు- తరంగభక్తి తరంగముల యొక్క-రచనచేత-జహాళాకృతి అనేకములుగాఁ జేయఁబడిన-నవ నూతనమైన. ఇందుబింబంబులు చంద్రబింబముల యొక్క-అందంబులు చక్కఁదనములను-పొందుపఱుపఁ చక్క-చేయుచుండఁగా-అభినవ మిక్కిలి నూతనములయిన-స్ఫటికోపల స్ఫటికమణుల చేత-సంస్థాపిత స్థాపింపఁబడిన-సోపానపార్శ్వ మెట్లప్రక్కలయందలి-కరికరాకార గజతుండాకృతులు గాఁదీర్చబడిన. రేఖావిశేషంబులు రేఖాభేదములు. సప్రతిచ్ఛాయ ప్రతిబింబముతోఁ గూడుకొనునట్టులు గా-సంజాయమాన జన్మించుచున్న-సంక్రందన వేదండ ఐరావతము యొక్క శుండాదండ తుండముయొక్క-ప్రచారంబులఁ విధములను- పచరింపఁ కల్పించుచుండఁగా-కలశవారాశి చెలువుఁ బోలు పలరు క్షీరసముద్రమువలె నొప్పుచున్న. విమల, స్వచ్ఛమైన, పట్టాంబర పట్టువస్త్రము చేత నిర్మించిన-వితాన మేలుకట్టు చేత॥ శ్లో॥ అస్త్రీవితానముల్లోచః అని-అ॥ విద్యోతమాన మిక్కిలి యొప్పఁబ్రకాశించుచుండెడు-మహాస్థానభవనరాజంబునఁ ఘనమైనయాస్థానమంటపశ్రేష్ఠమందు. తెలిదీపితీనిపలరు శ్వేతద్వీపమువలెనొప్పుచున్న శ్రీవినియమపదమన్యదేశ్యము. అమూల్యమణిమయసింహాసనంబునఁ అమూల్య విలువలేనట్టి మణిమయము రత్నమయములుగూర్చిన సింహాసనంబునఁ సింహాసనమందు. సుఖాసీనుఁడై హాయిగా గూర్చున్నవాఁడై- సామంత సమానప్రతిపత్తిగల రాజులయొక్క, మకుట- కిరీటములయొక్క- ఘట్టన- ఒరయికలచేతను-జాత- బుట్టిన-జాతరూపరేణు- బంగారపురజముయొక్క॥ శ్లో॥ చామీకరంజాతరూపం అని అ॥ పరంపరఁ వరుసల చేత. పీతాంబరత్వంబు వహించిన పచ్చనివస్త్రములుగలుగుటను ధాల్చినవిష్ణుసారూప్యము వహించిన-మిత్రివర్గంబులోఁ స్నేహితులసమూహముతో. అనఁగా సామంతరాజులకిరీటములు రాపాడి రాలిన బంగారపు రజము చేతఁ గ్రమ్ముచున్న స్నేహితులవస్త్రములన్నియు బంగారువస్త్రములవలెనుండెనని భావము. సారూప్యసమానరూపము చేత- దేదీప్యమాన మిక్కిలి ప్రకాశించుచున్న-భక్త-ఏకాంతులయొక్క- ఉపలాలన మన్ననయందు- పరాయణుఁడగు ఆసక్తుఁడైన- ఆదినారాయణుకరణిఁ శ్వేతద్వీపనివాసుఁడయిన యాదినారాయణమూర్తివలె- సిరులనిరవొందుచుఁ సకలయిశ్వర్యములచేత నొప్పుచున్నవాఁడై అఁ ముందరికన్వయము.

సీ॥ కటకేంద్రుఁడంపిన గంధసింధురములాత్మస్వామిమాఱుహ స్తములు మొగుడ।
హయనాథుఁడంపిన హయులు కైజా మోరలార్చుచుఁ బటికిజో హారుసేయ।
నావాడపతిపంపినయమూల్యకటకములోకతఁ పేరుగఁ బరాక్రముఁ గెఁనగఁ।
పాండ్యేశుఁడంపిన భర్మంబు బధిపతి ప్రతిగా నిజాంకముద్రలు వహింప।

తే॥ శౌర్యకీర్తులతో వచ్చు సకలదిక్కు। రేంద్ర రాజ్యేందిరల మాడ్కి నిగుడుబోండ్లు।
చటులమాణిక్యమయదండ చామరము। రములు వీవంగఁ బేరోలగమునఁనుండి.

టీ॥ కటకేంద్రుఁడు కటకపురిరాజు- అనఁగా గజపతి. అంపిన పంపించిన-గంధసింధురములు మదపు టేనుఁగులు. ఆత్మస్వామిమారు తమరాజు ప్రత్యామ్నాయముగా- హస్తములు మొగుపఁ చేతులు జోడించియొక్కఁగా నియతిగా ము. మండముడవగా నసిభావము॥ ని॥ హస్తోనక్షత్రభేదే స్యాత్కరేభకరయోరపి॥ అని-అ॥ హయనాథుఁడంపిన- అశ్వపతిపంపిన,

హయులు-గుఱ్ఱములు. కైజా మోరలార్చుచుఁ-కైజామోరలనగా- కళ్ళెము వెనుక బిగించిపెట్టిన మూతులు, వానిసల్లార్చుచు. పటికిఁ-తమరాజునకుఁ బ్రతిగా వనుట. జోహారు సేయఁ- దండములు పెట్టఁగా, నావాడపతిపంపిన-నావాడదేశాధిపతి పంపించిన అక్షణ నావాడయనగా దేశవిశేషపు గుఱ్ఱాల గాదిపదము. అమూల్యకటకములఁ-విలువలేనట్టిగంపపెండెరములు. కర్తపేరుగఁ-తమరాజు పేరుగా, పదాగ్రములఁబెనఁగఁ- పాదాగ్రంబులయందుఁ బెనుచుకొనఁగా, పాండ్యేశుఁడంపిన-పాండ్యదేశాధిపతి పంపిన, భర్మంబులు-సువర్ణంబులు, అధిపతిప్రతిగాఁ, తమరాజునకు బదులుగా-ఇక్కడప్రతియనునది దేశ్యపదము గానియుపసర్గగాదు ప్రతిమాటలేటికఁ పలుకువచ్యా యనిశబ్దానుశాసన ప్రయోగము, నిజ-తనయొక్క, అంకముద్రలు వహింపఁ తిరుమలరాయఁడు వరాహధ్వజుఁడు గనక లాంఛనమైనవరాహముద్రలతో ముద్రింపగానని యర్థం. ఉష్ట్రములచే ముద్రలువహించుట దాస్యలక్షణము- నామముద్రలు వహింపఁగా నని భావము. శౌర్యకీర్తులతో వచ్చు- వారివారి ప్రతాపకీర్తులతోఁ గూడవచ్చిన, సకలదిక్కురేంద్ర రాజ్యేందిరల మాడ్కిఁ- సమస్తదిక్కులయందుండు రాజుయొక్క-రాజ్యలక్ష్ములో యన్నట్టులుగా, నిగుడుబోండ్లు-స్త్రీలు, చటుల-ప్రకాశములయిన, మాణిక్యమయ- పద్మరాగమణి వికారములయిన. దండ- కాఁడల చేత, చారు-సుందరములయిన, చామరములఁ- వెల్లచౌరీల చేత, వీవంగఁ- విసురుచుండఁగా, ఇక్కడప్రతాపము తెల్లనిదియుఁ గీర్తి తెల్లనిదియుంగనుకఁ బ్రతాపమునకు బద్మరాగమణిదండములకును గీర్తికిని చామరములకును రాజ్యలక్ష్ములకు చామరగ్రాహిణులయిన స్త్రీలకును నుపమానోపమేయభావము. పేరోలగమునసుండి- పెద్దకొలువునందున్నవాఁడై దీనికిముందరిపద్యముతోనన్వయము.

మ॥ ననుశ్రీరామపదారవిందభజనానందుఁ జగత్ప్రాణనం। దనకారుణ్యకటాక్షలబ్ధకవితాధారాసుధారాశిసం।
జనితైకైకదినప్రబంధఘటికా సద్యశ్శతగ్రంధక। ల్పనసంగీతకళారహస్యనిధిఁబి ల్వించిపల్కెంగృపన్॥ ౧౬॥

టీక॥ శ్రీరామ- శ్రీరాముని యొక్క, పదారవింద- పాదపద్మములయొక్క, భజన- సేవయందలి, ఆనందుఁ-సంతోషము గలవాఁడనయిన, జగత్ప్రాణనందన- వాయుపుత్రుఁడైన హనుమద్దేవునియొక్క- జగత్ప్రాణశబ్దము సాభిప్రాయముగా నఁబరికరాలంకారము॥ ని॥ సాభిప్రాయేవిశేష్యేతుభవేత్పరికరాహ్వయః॥ అనిలక్షణము-జగత్తులకుఁ బ్రాణభూతుడుగనుక నధికమాహాత్మ్యముగలవాఁడని యభిప్రాయము, కారుణ్యకటాక్ష- కృపావీక్షణము చేత-లబ్ధ పొందఁబడిన, కవితాధారా-కవిత్వధారయనెడు- సుధారాశి- అమృతరాశివల్ల- సంజనిత- ఉద్భవించుచున్న-ఏకైకదినప్రబంధ-ఒక్కొక్క-దినమునకు నొక్కొక్క ప్రబంధము యొక్కయును, ఘటికా సద్యశ్శతగ్రంధ- ఒకగడియకు నొకశతకము యొక్కయును, కల్పనఁ-కల్పించుటగలిగిన వాఁడనయిన, సంగీతకళా- సంగీతవిద్యయొక్క, రహస్య- మర్మములకు, నిధిఁ స్థానభూతుఁడనయిన, ననుఁ-నన్ను, పిల్వించి-పిలుపించి, కృపఁ దయారసము చేత, పల్కెఁ-సంభాషించెను. ఆసంభాషించినక్రమము ముందరి పద్యములో జెప్పుచున్నాడు.

శా॥ శ్రీరామక్షితిపన్మదగ్రజుజయశ్రీలోలు నానాకళా। పారీణుఁ బహుసంస్కృతాంధ్రకృతులం బల్మారు మెప్పించితి।
తారుణ్యంబునరత్నహారహయవేదండాగ్రహారాదిస। త్కారంబందితి రామభూషణకవీ ధన్యుండవీవన్నిటన్॥ ౧౭॥

టీ॥ నానాకళాపారీణుఁ-సమస్తమైనవిద్యలయందు దరిముట్టినవాఁడును, జయశ్రీలోలుఁ-జయలక్ష్మి యందాసక్తుఁడైనవాఁడును, మదగ్రజుఁ-నాయన్నయైనవాఁడును నగు, శ్రీరామక్షితిపుఁ-సంపద్యుక్తుఁడైన రామదేవరాయలను, బహుసంస్కృతాంధ్రకృతులఁ-అనేకములయిన సంస్కృతాంధ్రభాషా కావ్యముల చేత, పల్మారు మెప్పించి-మాటిమాటికి మెప్పించి, తత్తారుణ్యంబునఁ-ఆతనిదయ చేత, రత్నహార-మణిహారములును, హయ-గుఱ్ఱములును, వేదండ- ఏనుఁగులును, అగ్రహార-అగ్రహారములును, ఆది- మొదలుగాఁగల, సత్కారంబు- బహుమానమును. అందితి- పొందితివి, రామభూషణకవీ-రామభూషణనామధేయము గలకవీ. ఈవు-నీవు. అన్నిటఁ- సమస్తవిధముల చేత, ధన్యుండవు, కృతార్థుండవు, వేదండమన్నచోట-వేదస్వామవేదః అండోజననకారణంయస్యేతి వేదండః-సామవేదమే జననకారణము గాఁగలిగినదిగనుక వేదండమనువిగ్రహము, ఈశబ్దము శకంధ్వాదిగణాంతఃపాతిగనుక సవర్ణదీర్ఘము రాక పరరూపము వచ్చినది, శకంధ్వాదులయందు స్వరవ్యంజనములు రెండును విశ్రమము అగును గానఁ దకారవిశ్రమము చెప్పినాడు.

గీ॥ తరుతటాకాదిసంతతుల్ ధరణి నెచట। నిలిపిరచట నెయుండు వానికీర్తియు।
ఖంబున నెవిశ్వవిఖ్యాతి గానఁగృతియొ। సంతతి వతంస మదిమాకు సంఘటింపు॥ ౧౮॥

టీ॥ తరుతటాకాదిసంతతులు-తరు-వృక్షవనప్రతిష్ఠయును-తటాక- చెరువుప్రతిష్ఠించుటయును- ఆది- మొదలుగాఁగలిగిన సంతతులు-సంతానములు-ధరణిఁ-భూమియందు-ఎచటనిలిపిరి- ఎక్కడ ప్రతిష్ఠసేయుచున్నారో, అచటనెయుండుఁ-అక్కడనేయుండును, సప్తసంతానములనఁగా, వనము-తటాకము-ధననిక్షేపము-అగ్రహారము- దేవాలయము-కుమారుఁడు- కృతి-

అనుటనే-ప్రమాణము॥ క॥ తనయుఁడు శౌర్యము గావ్యం। బనిధానము గుడి వనంబు భిూదేవస్థా। పనమును నవనిర్మోణము। జనుశాస్త్రములందు సప్తసంతతులనఁగ॥ అప్ప॥ ఇందుఁ గృతి గాక తక్కిన సంతానములు ప్రతిష్ఠ సేసినచోట నే యుండునని యును గృతి మాత్రము సర్వత్ర వ్యాపించునని యును తాత్పర్యము, వానికి నితక్క-నయాసంతానములకును. కృతిముఖంబున నె- కృతి మూలముచేత నే. విశ్వవిఖ్యాతిగానక్- ప్రపంచమునందుఁ బ్రసిద్ధి గలుగునట్లుగనుక-కృతియె- ప్రబంధమె- సంతతివతంసము-సంతానములలో శ్రేష్ఠమైనది. అదిమాకు సంఘటింపు- కాఁబట్టి యాకృతి మాకు ఘటించుసట్లొనర్పుము. అనగా- ప్రబంధము చెప్పి యది మాకు గృతి యిమ్మనుట.

ఉ॥ కేవలకల్పనాకథలు కృత్రిమరత్నములాద్యసత్కథ । ల్వావిరిపుట్టురత్నములు వారితసత్క-వికల్పనావిభూ।
షావహపూర్వవృత్తములు సానలఁదీరిన జాతిరత్నముల్ । గావునమిశ్రకథగానొనరింపుము నేర్పు పెంపునన్॥౧౯॥

టీ॥ కేవలకల్పనాకథలు-పురాణాదులయందుఁ జెప్పఁబడక కేవలము కవిచేతఁ గల్పింపఁబడిన కథలు, కృత్రిమరత్నములు-గాజుపచ్చలు ముమ్మాయిముత్యములు మొదలయినవానివంటివి. ఆద్యసత్కథలు-పూర్వరాజచరిత్రలు. వావిరిపుట్టురత్నములు-పుట్టినవిపుట్టినట్లుగానే యుండువజ్రములు మొదలయినవానివంటివి. అవారిత-నివారింపఁబడని. సత్క-వికల్పనా-శ్రేష్ఠులైన కవియొక్క-రచనయనెడు. విభూషా-అలంకారమును-వహ- వహించిన-పూర్వవృత్తములు-పూర్వులయొక్క-కథలు. సానలఁదీరిన జాతిరత్నములు-వజ్రపుసానలఁదీర్పఁబడిన యుత్తమరత్నములవంటివి- కావునన్- కాబట్టి- నేర్పుపెంపునన్-నిపుణత్వాతిశయము చేత-ఇట్టిమిశ్రకథగానొనరింపుము- ఈలాటిమిశ్రకథగానుండునట్లు రచియింపుము. అనఁగాఁగవికల్పనాచమత్కృతి యును బూర్వరాజవృత్తాంతమును గూడి యుండినట్లు లోకకృతి రచింపుమనుట. ఉత్పలమాలాలక్షణము॥ భానుసమానుఁడా భరలగంబులతోఁ దవిశ్రమ । స్థానమునందు బద్మజయుతంబుగనుత్పలమాల చెల్వగున్॥

వ॥ అని సబహుమానంబుగాఁ దాంబూలజాంబూనదాంబరాగ్రహారాది ప్రధానంబుల నాదరించుటయు
నేను నానందకందళితాంతరంగుఁడనై కృతిపతి వంశావతారంబభివర్ణించెద॥ ౨౦॥

టీ॥ అని-ఇట్లు పలికి- సబహుమానంబుగాన్- బహుమానపూర్వకముగా. తాంబూల-కర్పూరతాంబూలమును జాంబూనద-సువర్ణమును. అంబర- చీనాంబరములును అగ్రహార- సర్వాగ్రహారములును. ఆది- మొదలుగాఁగలవానియొక్క-ప్రదానంబులన్-ఈవులచేత. ఆదరించుటయున్- మన్ననసేయఁగా, వీనున్-నేనును. ఆనంద-సంతోషముచేత. కందళిత-పల్లవించుచున్న. అంతరంగుండనై-అంతఃకరణముగలవాఁడనై. కృతిపతి కృతీశ్వరుఁడయిన తిరుమలదేవరాయలయొక్క-వంశావతారంబు-వంశావతారమును. అభివర్ణించెదన్-వర్ణించుచున్నాను. అనియెట్లనగా.

సీ॥ జనకనేత్రఫలంబ యినపాలుపాసఁడు వరవృద్ధిఁగాంచునైజాత్మకుండు।
శ్యామాభిరాముఁడై యమరురేఖాశాలిరహిఁగళల్వ్యాను సర్వజ్ఞమౌళి।
కువలయానందంబుఁ గూర్చుచల్లనిరాజుతమమెల్లనడఁచున త్పథవిహారి।
వసువులు గురియుదివ్యవదాన్యతిలకుండు లచ్చితోఁ బుట్టిన లక్షణాఢ్యుఁ॥
గీ॥ డంబుజాసనుఁడన విధుఁ డనఁగ సోము।
డన నెగడి హంససంగతి నదరసురలఁ।
బ్రోవ దాక్షాయణీప్రేమఁ బూననేర్పు।
జాణ చంద్రుండు కాంతిని స్తంద్రుఁడలరు॥ ౨౧.

టీక॥ జనకనేత్రఫలంబయిన-తండ్రికి నేత్రసాఫల్యకరుఁడైన. పాలుపాసఁడు-పాలుద్రావు చిన్నవాఁడనియర్థము. జనకుడైనయత్రిమునియొక్క-నేత్రమువలనఁ బుట్టినవాఁడనియును క్షీరసముద్రునికుమారుఁడనియును భావము. ఫలంబయినయన్నచోట-ఐకారమునకు నయిఁయను నాదేశము వచ్చినది. వాంఛురవుర్వక్రతమా అని॥ని॥ వక్రతమములనఁగా నైకారౌకారములు ఐకారమునకు-అయియనియును- ఔకారమునకు అవుఅనియును నాదేశంబులు వికల్పంబుగానగునని సూత్రార్థము. వరవృద్ధిఁగాంచు-శ్రేష్ఠమైన యభివృద్ధిని బొందుచున్న, నైజాత్మకుండును-దీర్ఘాయుష్మంతుఁడనియర్థము. శుక్లపక్షమందభివృద్ధి నొందుచున్నవాఁడనియును, జైవాతృకనామముగలవాఁడనియును భావము॥ ని॥ జైవాతృకః కృశేచంద్రే దీర్ఘాయుష్యే రసే॥ అని వి॥ శ్యామాభిరాముఁడై-శ్యామలనఁగా యౌవనమధ్యస్థలయిన స్త్రీలు, వారికిమనోహరుఁడై, అమరు- ఒప్పుచుండెడు. రేఖాశాలి-హాలకులి కాదిభాగ్యరేఖలచేత నొప్పుచున్నవాఁడనిర్థ. శామయనఁగా రాత్రి-రాత్రియందభిరాముఁడనయును-రేఖాకారముచేనొప్పువాఁ

డనియును భావము॥ ని॥ శ్యామా తు మహిళాసుజే। అప్రసూతాంగనాయాం చ తథా శోమలతౌ పథ। త్రివృతా శారిబాసుచ్ఛ దానిశా కృష్ణా ప్రియంగుషు అని వి. రహిన్-ఒప్పిదముగా. కళలు-విద్యలు అనఁ పహించినట్టి-సర్వజ్ఞమౌళి-సర్వజ్ఞశ్రేష్ఠుఁడనియర్థము. షోడశకళలను ధరించినవాఁడనియును సర్వజ్ఞనామముగల శివునకు శిరోభూషణమైనవాఁడనియును భావము-కువలయానందంబుఁ-భూవలయమునకు సంతోషమును ఘటింపఁజేసెడు. చల్లనిరాజు చల్లనిప్రభువని యు. కలువలకు వికాసము పుట్టింపఁజేయువాఁడనియును శైత్యగుణము గలవాఁడనియు. రాజనామము గలవాఁడనియును భావము. తమమెల్లనడఁచు-తమమనఁగాఁ దమోగుణమును నంధకారమును. ఆ మోగుణమునంతయుఁ బోఁగొట్టునట్టి- సత్పథవిహారి-సచ్ఛబ్దము శ్రేష్ఠార్థకమందును నక్షత్రములయందును వర్తించును గనుక సన్మార్గప్రవర్తకుఁడనియు. అంధకారమునంతయుఁ బోఁగొట్టువాఁడనియును నక్షత్రమార్గమందు-అనఁగా నాకాశమందుఁ బ్రవర్తించువాఁడనియును భా. వసువులు గురియు-వసువులనఁగా ధనమును-కిరణములును-గనుక ధనముల వెదజల్లునట్టి, దివ్యవదాన్యతిలకుఁడు-శ్రేష్ఠులైన దాతలలో భూషణమైనవాఁడని యర్థ. కిరణములను బ్రసరింపఁజేయువాఁడనియును-దివ్యులనగా దేవతలు॥ శ్లో॥ ప్రథమం పిబతే వహ్నిర్ద్వితీయం పిబతే రవిః అను రీతిగా దేవతలకుఁ గళాప్రదానము చేత దాతృశ్రేష్ఠుఁడైనవాఁడనియును భావ॥ని॥ దేవభేదేన రేరశ్మౌ వసూరత్నే ధనే వసు॥ అని వి॥ లచ్చితోఁ బుట్టిన-ఆగర్భశ్రీమంతుఁడైన, లక్షణాఢ్యుఁడు-విశాలఫాలత్వాది శుభలక్షణసంపన్నుఁడనియు. లక్ష్మీదేవికిఁ దోఁబుట్టినవాఁడనియును మృగలాంఛనుఁడనియును భావ. అంబుజాసనుఁడనన్-బ్రహ్మయనునట్లుగాననియు. కమలములను దిరస్కరించువాఁడని భావ. విధుఁడనగన్-విష్ణువనునట్లుగానసియు. విధునామముగలవాఁడని భావ. సోముండనన్-శివుఁడనునట్లుగానని యు. సోమనామము గలవాఁడని భా. నెగడి-ప్రకాశించి-హంససంగతినదరన్, హంసవాహనసంగతిచేఁ బ్రకాశించుటకునని యు. సూర్యసంగమము చేతఁ బ్రకాశించుటకని భావ॥ ని॥ రవౌశ్వేతచ్ఛదే హంసః॥ అని అ॥ సురలఁబ్రోవన్-దేవతలరక్షించుటకునని యు. అమృతకళాదానము చేత దేవసంరక్షణము సేయుటకని భావము, సురలనెడు పదమునకు స్త్రీత్వబహుత్వములు వచ్చుటకు॥ వ॥ స్త్రీత్వబహుత్వే సురాదేరసమాసే అని॥ వ॥ దాక్షాయణీప్రేమఁబూనన్-పార్వతియందుఁ బ్రీతివహించుటకనియు. అశ్విన్యాదినక్షత్రములయందుఁ బ్రీతి వహించుటకని భావము చంద్రునికి రోహిణియందుఁ బ్రేమాతిశయము గనుక నిచ్చట రోహిణియందని చెప్పినవిశేషవ॥ని॥ దాక్షాయణీ వ్యపర్ణాయాం తు రోహిణ్యాం తారకాసు చ॥ అని-వి॥ నేర్పుజాణ-నేర్చిన చతురుఁడును, కాంతిని స్తంద్రుఁడు-కాంతియందు నిశ్చలుఁడైనవాఁడునయిన, చంద్రుండు- చంద్రుఁడు, అలరున్-ఒప్పుచుండును.

చ॥ అతనికిఁ గల్గెసౌమ్యుఁడు గుణార్జవరమ్యుఁడు తండవార్యదో।ర్ద్యుతదివిజారిభైరవుఁ బురూరవుఁ గాంచెజిరాయువాయువా।
కృతికి జనించె నాసుకృతికిం గలిగెన్నహుషుండకల్మషుం । డతనికిఁ బుట్టె శౌర్యవదభియాతియయాతి దదన్వయంబునన్॥ ౨౨.

టీ॥ అతనికిన్-ఆచంద్రునికి, గుణార్జవరమ్యుఁడు-గుణ-సుగుణములయొక్క-, ఆర్జవ-ఋజుభావము చేత- అనగా దిన్నదనము చేత-రమ్యుఁడు-సుందరుఁడైన-సౌమ్యుఁడు-అనగా మనోజ్ఞుఁడైన బుధుడు, ఇక్క-డశ్లిష్టవిశేషణము॥ని॥ సౌమ్యేబుధే మనోజ్ఞే స్యాదనుగ్రసోమదైవతే॥ అని, వి॥ కల్గెన్-సంభవించెను, అతండు-ఆబుధుఁడు, అవార్యదోర్ద్యుతదివిజారిభైరవున్-అవార్య-నివారింపశక్యముగాని, దోర్ద్యుత భుజపరాక్రమముగల, దివిజారి-రాక్షసులకు-భైరవున్-భయంకరుఁడయిన, పురూరవున్- పురూరవుని, కాంచెన్-కనియెను, చిరాయువు-దీర్ఘాయుష్మంతుఁడైన, ఆయువు-ఆయువనెడి రాజు-ఆకృతిన్- కుశలుఁడైన యాపురూరవునికి జనించెన్-జన్మించెను-ఆసుకృతికిన్-పుణ్యాత్ముఁడయిన యాయాయువునకు, అకల్మషుండు-కల్మషరహితుఁడయిన, నహుషుండు-నహుషుఁడనెడి రాజు, కలిగెన్-పుట్టెను అతనికిన్-ఆనహుషునికి, శౌర్యదభియాతి-శౌర్యమత్- నశించుచున్న-అభియాతి-శత్రువులుగల, యయాతి-యయాతియనెడు రాజు-పుట్టెన్-జనియించెను-తదన్వయంబునన్-ఆయయాతియొక్క వంశమందు ముందరి పద్యమునకు.

శా॥ ద్వీపప్రోద్భవసూక్త పంచమమహావేదంబు దీపించె నే। భూపాలోత్తము పేర భారతియు నేపుణ్యాత్ము వంశస్తవం।
బాపాదించి కృతార్థయయ్యె వతడాశాంతక్షమాపాలన। వ్యాపారాధికతుండు వొల్చు భరతుండాత్రేయగోత్రేయుఁడై॥

టీ॥ ద్వీప-ఏటినడిదీవియందు-ప్రోద్భవ-ఉద్భవించిన వ్యాసుల చేత, సూక్త-లెస్సగా జెప్పఁబడిన, పంచమమహావేదంబు-శ్లో॥ భారతః పంచమో వేదః॥ అని చెప్పియున్నది గనుక నయిదవ వేదమయిన భారతము. ఏభూపాలోత్తము పేరన్-ఏరాజశ్రేష్ఠుని పేరిట-దీపించెన్-ప్రకాశించెనో. భరతమధికృత్య గ్రంథః భారతః॥ అనగా భరతుని సధికరించి చేయఁబడిన గ్రంథము భారతము. భారతియున్-సరస్వతీదేవియును, ఏపుణ్యాత్ము వంశస్తవంబు ఆపాదించి కృతార్థయయ్యెన్. ఏధర్మాత్మునియొక్క-వంశస్తవము ప్రతిపాదించి కృతార్థురాలాయెనో- అనఁగా భరతుని వంశస్తవరూపమైన ధన్యత్వము పొందెనో యనియు, భారతస్య పుణ్యోనానుదేవిభారత్యాః కృతార్థత్వం గో వర్ణితే ఇత్యుల్లాసాలంకారః॥ శ్లో॥ ఏకస్య గుణదోషాభ్యామన్యస్య గుణదోషయోః।

ఇతిలక్షణమ్ప్రత్యర్థయనగా నవ్యర్థయనియు భరతవంశ స్తవాపాదనముచేత భారతియని యన్వర్థనామముగలదనియును గ్రహింపవలయును. భరతస్యేయం భారతీ. సరస్వత్యాం భారతీతి నామప్రసిద్ధమ్. తస్యయోగతో న్వర్థప్రకల్పనాన్నిరుక్త్యలంకారః॥ శ్లో॥ నిరుక్తిర్యోగతో నామ్నామన్యార్థస్య ప్రకల్పనమితిలక్షణమ్, అతండు. ఆశాంతక్షమా-దిక్కులంతమగు గాగలభూమియొక్క-పాలన-పరిపాలనరూపమైన-వ్యాపార-వ్యాపారమందు-అభిరతుండు-ఆసక్తుడయిన, భరతుండు-భరతుండను రాజు- అత్రేయగోత్రేయుడై అత్రేయగోత్రమందు జన్మించినవాడై, పౌష్కల్-ప్రకాశించును. అనగా నై జెప్పబడిన యయాతియొక్క-వంశమందు భరతుడను రాజు సార్వభౌముడై ప్రసిద్ధినొందెనని తాత్పర్యము. ద్వీపశబ్దమునకు-ద్విర్గతా అపః అత్రేతిద్వీపః-ద్వీరంతరుపసర్గేభ్యో పఈత్ అనెడు పాణినీయసూత్రముచేత ద్విశబ్దమునకు బెంటరంబయినయప్శబ్దమునొక్క-యకారము ఈకునిగా రాజేశమువచ్చినది-నిత్యసమాసమందు స్వరవ్యంజనములు రెండును జెల్లును గనుక నీశబ్దమందలివకారమునకు విశ్రమము జెప్పినాడు- ఇది యఖండయతియని యనిత్యసమాసయతియనియుం జెప్పంబడుచున్నది.

ఉ॥ అభరతాన్వయంబున రణాధ్వరయూపభుజుల్ మహాధరీ।
త్రిభుజులు దృశ్యందిరియు దీప్తినమాఖ్యులు విశ్రుతాఖ్యులు।
ర్వీభరణప్రవీణులు వివేకధురీణులు దానదీక్షితా।
గ్రాహితులు సుధీయుతులు దారదయాహృదయుల్ శుభోదయుల్॥ ౨౮॥

టీ॥ ఆభరతాన్వయంబునన్-ఆభరతునియొక్క-వంశమందు, రణాధ్వరయూపభుజులు-రణ-యుద్ధమనెడి- అధ్వర-యజ్ఞమందు, యూప-యూపస్తంభములయిన-భుజులు-స్కంధములుగలవారును. మహాధరిత్రీజులు-ధరిత్రీజులనగా భూమిననుభవించురాజులు గనుక మహారాజులయినవారును- విశ్రుతాఖ్యులు-ప్రసిద్ధమైన నామధేయములుగలవారును- ఉర్వీభరణప్రవీణులు, భూభరణమందు నిపుణులయినవారును, వివేకధురీణులు-వివేకధురంధరులైనవారును- దానదీక్షిత దానమే దీక్షగాగలవారిలో- అగ్రాధిహితులు-అగ్రగణ్యులైనవారును-సుధీయుతులు- యోగ్యమైనబుద్ధిగలవారును- ఉదార-అతిశయమైనదయా-దయతోగూడిన-హృదయులు-మానసములుగలవారును- సుభ-శుభకరమైన-ఉదయులు-అభ్యుదయములుగలవారును నగు- యుధిష్ఠిరముఖ్యులు-ధర్మరాజాదులు- ఉద్భవించిరి-సంభవించినవారయిరి.

క॥ అసంతతి వైభవజిత। వాసవుడగు తాతపిన్న వసుధాధిపుడు।
ద్భాసిల్లె గీర్తిమయము। క్తాసౌధసువర్ణకలశీ తవిభావసుడై॥ ౨౯॥

టీ॥ ఆసంతతిన్-ఆధర్మరాజాదులయొక్క-వంశమందు॥ని॥ సంతతిర్గోత్రజననకులాన్యభిజనాన్వయా॥ అని అ॥ వైభవ-విభవముచేత-జిత జయింపబడిన-వాసవుడగు-ఇంద్రుడుగల- తాతపిన్నవసుధాధిపుడు- తాతపిన్నయను రాజు కీర్తిమయ-కీర్తిరూపమైన- అనగా-కీర్తియయినట్టి ముక్తాసౌధ-ముత్యాలమేడయందు-సువర్ణకలశిత-బంగారుకలశముగా జేయబడిన- విభావసుడై-సూర్యునిగలవాడై, ఉద్భాసిల్లెన్-మిక్కిలియు బ్రకాశించెను అనగా ధర్మరాజాదులవారిసంతతిలో దాతపిన్నయనెడు రాజు సూర్యమండలపర్యంతము వ్యాపించిన శుభ్రమయినకీర్తిగలవాడై ప్రకాశించెననుట.

ఉ॥ అసుగుణాబ్ధికిం బ్రశమితాఖిలదోషుడు చక్రపాలనా। భ్యాసుడు సోమదేవుడన నద్భుతశీలుడు గల్గె నాకళా।
భ్యాసికి నుద్భవించె దురహంకృతిమత్పరవాహినీశసం।త్రాసద బాణలాఘవుడు రాఘవుడాజికృతప్రమోదుడై॥ ౩౦॥

టీ॥ అసుగుణాబ్ధికిన్-అసుగుణసముద్రుడనెడు సముద్రునికి-ప్రశమితాఖిలదోషుడు-నిరసింపబడినసమస్తములయిన రాత్రులుగలవాడనియర్థం. పోగొట్టబడినసమస్తపాపములుగలవాడనిభావము॥ని॥ దోషస్స్యాద్దూషణే పాపేదోషా రాత్రాభుజేపి చ॥ అనిఏ. చక్రపాలనాభ్యాసుడు-చక్రవాకపరిపాలనమందభ్యాసముగలవాడనియు. రాష్ట్రపరిపాలనమందభ్యాసముగలవాడనిభా. సోమదేవుడను నద్భుతశీలుడు-దేవుడనగా దేవతయును రాజును, చంద్రుడనువిరుద్ధగుణవిశిష్టుడనియు. సోముండనెడు నద్భుతసద్వృత్తిగలరాజనిభావ. గల్గెన్-సంభవించెను॥ని॥ దేవస్సురేఘనే రాజ్ఞి అని. వి॥ ఇక్కడ సముద్రునివలన బుట్టి రాత్రినిరాసకత్వాదివిరుద్ధగుణములతోగూడిన చంద్రుడయినాడు గనుక నద్భుతశీలుడని చెప్పబడినాడు. ఆకళాభ్యాసికిన్-కళలనగా షోడశకళలును-విద్యలును, ఆచంద్రునికనియు. ఆరాజునకనిభావ. దురహంకృతిమత్- దురహంకారయుక్తులైన, పరుడనగా నుత్కృష్టుడును-శత్రువును, పర-ఉల్లోలకల్లోలమాలికలచేత నుత్కృష్టమైన, వాహినీశ-వాహినీయనగా నదియును- సేనయును- నదీనాథుండయిన సముద్రునికి, సంత్రాసద-భయప్రదమౌచున్న, బాణలాఘవుడు- శరలాఘవముగలిగిన, రాఘవుడు-శ్రీరామస్వామియనియు. దురహంకారయుక్తులైన శత్రుసేనాధిపతులకు భయప్రదమౌచున్న బాణలాఘవముగల రాఘవుడను రాజనిభావము. అజి

అజమహారాజుకుమారుండగు దశరథునియందు, కృత-చేయబడిన, ప్రమోదుడై సంతోషముగలవాడయినాడనియర్థము. యుద్ధరంగమందు జేయబడిన సంతోషముగలవాడయినాడనిభావము. ఉద్భవించెన్ జన్మించెను. ఇక్కడ చంద్రునికి జన్మించిన చంద్రోదేశవంశసంభవుడయిన రాముండును, నద్భుతశీలుండేయని తెలియవలయును. కారణమైన చంద్రునకు గార్యమైన రామునకును సారూప్యము సిద్ధించెను గనుక సమాలంకారప్రభేదము॥ శ్లో॥ సారూప్యే కార్యస్యకారణేన సమంవిదుః అనిలక్షణము.

క॥ అవిభునకు నజునిపరిభావకుడై పిన్నశౌరి పగిదిం బాడమెఱం
గావహమునకువిన్నశౌరికి మావల్లభుడతండు బుక్క- మహీధవుం గాంచెన్॥ ౩౧॥

టీ॥ అవిభునకున్-ఆరాఘువరాజునకు, అజునపరిభావకుడై శౌర్యమున జేసి నజునిదిరస్కరించినవాడైయని రాజపరమైనయర్థము. అజునామునులనగా వేయుమద్దిచెట్లు- వానిని జెకలించినవాడని బాలకృష్ణపరమైనయర్థం- వంశాపహుడు-వంశోద్ధారకుడనియు. వేణువునుధరించినవాడనియర్థం. రమావల్లభుడు- రాజ్యలక్ష్మీవల్లభుడనియర్థ. లక్ష్మీవల్లభుడనియర్థం. ఈపద్యమందును నర్థద్వయమునకభేదాధ్యవసాయము. అటువంటి, పిన్నశౌరియను రాజు- పిన్నశౌరిపగిదిబాడమెఱన్-బాలకృష్ణునివలె జనించెను. ఇక్కడ ధర్మసామ్యవాచకసామ్యములచేతఁ బిన్నశౌరితోఁ బిన్నశౌరిసమానుడనిఁ దాత్పర్యము. అతడు-అపిన్నశౌరి బుక్క-మహీధవుంగాంచెన్- బుక్కరాజును గనియెను.

సీ॥ తనభవ్యధామంబు తరభవ్యధామంబు కరణిమిత్రస్నేహకరము గాఁగఁ దనధర్మగుణము లుద్దనధర్మగుణములట్ల కలిత
శ్రుతిమార్గగతులనెసఁగఁ దనమహాహవదీక్ష తనమహాహవదీక్ష పగిది నానావనీపకులఁబెంప। దనయంబకంబులు దన
యంబకములట్ల పరభీరువిముఖతఁ బరిఢవిల్లఁగ బరగుగరీవాద్రిజడలుత జగతకవ వ।కూటకిటిగూఢచరణది కోకటికర
టి। కుటిలతాసహ భూసౌఖ్య ఘటన భూరి। భుజబలవిహారియార్వీటి బుక్కశౌరి॥ ౩౨॥

టీ॥ ధామమనఁగా బ్రతాపమును గృహమును॥ని॥ గృహదేహత్విట్ప్రభావాధామాని అని అ॥ తన-తనయొక్క-భవ్యధామంబు-శుభకరమైన ప్రతాపము, తరభవ్యధామంబు కరణిన్ తనయొక్క-శుభకరమైన గృహమువలె, మిత్రస్నేహకరముగాగన్-మిత్రుడనగా సూర్యుడును-మిత్రుడనగా బంధువును॥ని॥ మిత్రంసుహృదిమిత్రోర్కః॥ అనివి॥ సూర్యప్రకాశకరమగుచుండగానని ప్రతాపపరమైనయ. బంధుజనవికాసకరమగుచుండగానని గృహపరమైనయ. ధర్మమనగా ధనుస్సును-న్యాయమును-గుణమనగా నారియును-గుణమును॥ శ్లో॥ ధర్మః పుణ్యేయమేన్యాయేస్వభావాచారయోః క్రతౌ। ఉపమాయామహింసాయాం చాపే॥ అనివి, మౌర్వ్యాం ద్రవ్యాశ్రితే సత్వశుక్లసంధ్యాగ్నికే గుణః॥ అని అ॥ తన ధర్మగుణములు-తనయొక్క చాపశింజినులు తనధర్మగుణములట్ల తనయొక్క న్యాయగుణములవలె, శ్రుతియనగా గర్ణమును వేదమును॥ని॥ వేదేశ్రవణేచ శ్రుతిః॥ అని అ॥ అతులిత-సమానరహితములునట్టులుగా శ్రుతిమార్గగతులన్-శ్రవణమార్గప్రవర్తనములచేత- ఎసంగన్-ఒప్పుచుండగానని ధనుర్గుణపరమైనయ. వేదమార్గప్రవర్తనములచేత నొప్పుచుండగానని న్యాయగుణపరమైనయ. ఆహవమనగా యుద్ధము. హవమనగా యజ్ఞము॥ శ్లో॥ అజ్ఞాహ్వాధ్వరాహవాః॥ అని అ॥ తనమహాహవదీక్ష-తనయొక్క-యధికమైనయుద్ధదీక్ష-తనమహాహవదీక్ష పగిదిన్- తనయొక్క-యుత్కృష్టమైనయజ్ఞదీక్షవలె-అవనీపకులనగా రాజులు-వనీపకులనగా యాచకులు- పెంపు అనగా క్షయమును, వృద్ధియును, నానా-సమస్తమైన, అవనీపకుల-రాజులను-పెంపక్-నాశనమునొందించుచుండగానని యుద్ధదీక్షాపరమయినయ. సమస్తమైనయాచకులను వృద్ధిబొందింపగానని యజ్ఞదీక్షాపరమయినయ. అంబకములనగా బాణములును నేత్రములును॥ని॥ అంబకం నేత్రశరయోః ఇతికోశః. తనయంబకంబులు. తనయొక్క-బాణములు తనయంబకముల్లట్ల-తననేత్రములవలెనే- పరులనగా శత్రువులును, అన్యులును, భీరువనగా భయశీలుడును స్త్రీభేదమును- పరభీరు-శత్రువులలో భయపడువాండ్రవల్లనుంచి-విముఖతన్-తిరుగుటచేత, పరిఢవిల్లన్-ఒప్పుచుండగానని బాణపరమయినయ. పరస్త్రీపరాఙ్ముఖత్వముచేతనొప్పుచుండగానని నేత్రపరమయినయ. ఇక్కడను పమానోపమేయములు ప్రకృతములే గనుక సముచ్చయోపమాలంకారము. కఠిన-కర్కశములయిన, అద్రి-పర్వతములయొక్కయు, జడమన్దఁగా మాంద్యమును, జలమును-డలకభేదము-జడ-మాంద్యములోనని యర్థము. ఉదకములోననిభావము. లుఠత్- పొరలుచున్నదైన, జరఠకమఠ-ముదికూర్మముయొక్కయు, కూటకిటి-కపటవరాహముయొక్కయు, గూఢచరణుండనగా గూఢప్రచారుడును బన్నగుడును, గూఢప్రచారుడయిన శేషాహియొక్కయు-దిక్కోటికరటి-దిగ్భాగములఁబడియుండెడు యేనుగులయొక్కయు, కుటిలత కుటిలత్వమును, అనగా క్రూరభావమును- అసహ-సహింపని-భూ-భూదేవికి- సౌఖ్య సుఖభావమును ఘటన-పొందించునట్టి, భూరి అధికమయిన-భుజబల-బాహుబలముచేత, విహారి-విహరించునట్టి- అర్వీటిబుక్కశౌరి- అర్వీడను రాజధానికధిపతియయినబుక్కరాజు- పరగును-ఒప్పును. అనగా గులపర్వతములు మొదలయినవాని పరిస్పందములేక యావ

ద్భూభారము నిబుక్కరాజు తనబాహుబలముచేతనే భరించియుండెనని భావము.

క॥ ఆబుక్కనృపతికతులభు। జాబందీకృతమదాంధశత్రురమావే
ణీబంధవిలసదసిధా। రాబంధురుఁడయినరాము రాజు జనించెన్॥ ౨౯॥

టీక॥ ఆబుక్కనృపతికిన్ - ఆబుక్కరాజునకు - అతుల - సమానరహితమయిన - భుజా - బాహుబలముచేత - బందీకృత - కారవయ్యంబడిన - మదాంధ - మదముచేతఁ గన్నుగానకయున్న - శత్రు - శత్రురాజులయొక్క, రమా - రాజ్యలక్ష్మియొక్క, వేణీబంధ - జడయే - మోయఁజుట్టుబుగా, విలసత్ - ప్రకాశించుచున్న, అసిధారా - ఖడ్గధారచేత - బంధురుఁడయిన - సుందరుఁడయిన, రామురాజు - రామరాజనెడు కుమారుఁడు - జనించెన్ - పుట్టెను.

సీ॥ ఏరాజుభూరితేజోరుణాలోకంబు లోకంబుతమమునిరాకరించు। నేదన్యబాహాధరాధరాభోగంబు భోగంబుసవరిం
చు భూమిసతికి। నేభవ్యునభిరూప రూపానుభావంబు భావంబుగరగించు భామినులకు। నేభవ్యశుభకీర్తి శోభావి
హారంబుహారంబుదశదిశాయువతిమున॥ గీ॥ కతఁడుమతిమంతుఁడతికాంతుఁడరికృతాంతుఁ। డనుపమస్వాంతుఁడాశ్రితవ
నవసంతుఁ। డనఘతరకందనోలిమహాపురీని। శాంతుఁడగు రామమేదినీకాంతుఁడలరు॥ ౩౦

టీక॥ ఏరాజు - ఏప్రభువుయొక్క, భూరి - అధికమయిన, తేజః - ప్రతాపమనెడు, అరుణ - సూర్యునియొక్క, ఆలోకంబు - ప్రకాశము, లోకంబు - లోకముయొక్క, తమము - చీకటిని, నిరాకరించున్ - నిరసించునోయని యర్థము. శోకమును బోగొట్టునోయని భావము॥ శ్లో॥ అరుణోభాస్కరేపిస్యాద్వర్ణభేదేనతుస్త్రిషు॥ అని అ॥ శ్లో॥ రాహుశాద్ధ్వాంతగేహేశోకేతమశ్శబ్దాభిధీయతే॥ అని వి॥ ఏధన్య - యేకృతార్థునియొక్క, బాహా - భుజమనెడు, ధరాధర - శేషునియొక్క, ఆభోగంబు - పరిపూర్ణత్వము, భూమిసతికిన్ - భూకాంతకు, భోగంబుసవరించున్ - సుఖమును గలుగఁజేయునో, ఏపుణ్యు - యేపుణ్యాత్మునియొక్క, అభిరూప - మనోహరమయిన, రూప - చక్కఁదనముయొక్క, అనుభావంబు - ప్రభావము, భామినులకున్ - స్త్రీలకు, భావంబు - మనస్సును, గరగించున్ - ద్రవింపఁజేయునో, ఏభవ్యు - యేయోగ్యునియొక్క, శుభ - శుభకరమయిన, కీర్తి - యశస్సుయొక్క, శోభావిహారంబు - కాంతిప్రచారము, దశదిశాయువతులకున్ - దశదిక్కులనెడుయువతీసమూహమునకు, హారంబు - ముత్యాలహారమువలెనుండునో, అతఁడు - అట్టియినవాఁడును - మతిమంతుఁడు - బుద్ధిమంతుఁడయినవాఁడును, అతికాంతుఁడు - మిక్కిలి కాంతగుణముగలవాఁడును. అరికృతాంతుఁడు - శత్రువులకు యమప్రాయుఁడయినవాఁడును, అనుపమస్వాంతుఁడు - ఉపమానరహితమయినమనస్సుగలవాఁడును, ఆశ్రితవనవసంతుఁడు - ఆశ్రితులనెడువనములకు వసంతర్తువంటివాఁడును, అనఘతర - నిష్కల్మషమయిన, కందనోలిమహాపురీ కందనోలనెడుమహాపట్టణమే, నిశాంతుఁడు - నివాసము గాఁగలవాఁడును, అగు - అయిన, రామమేదినీకాంతుఁడు - రామభూమీశ్వరుఁడు, అలరున్ - ఒప్పుచుండును,

శా॥ ఆరామక్షితిభర్తకుం బ్రథితసత్యాలాపధర్మోద్భవ
శ్రీరమ్యుండగుతిమ్మరాజు బలలక్ష్మీధామభీమప్రథా
పారీణుండగుకొండశౌరివిజయప్రఖ్యాతచారిత్రుఁడౌ
శ్రీరంగేంద్రుఁడుమొగ్గిరైందవకులక్షేమంకరాకారులై॥ ౩౧॥

టీ॥ ఆరామక్షితిభర్తకున్ - ఆరామరాజునకు - ప్రథిత - ప్రసిద్ధమయిన - సత్యాలాప - సత్యవాక్యములుగల - ధర్మోద్భవ - ధర్మరాజుయొక్క, శ్రీ - కాంతిచేత, రమ్యుండగు ఒప్పుచున్నవాఁడయిన, అనఁగా ధర్మరాజయిన, తిమ్మరాజు - తిమ్మరాజను అనియర్థము ప్రసిద్ధమయిన సత్యవాక్యరూపధర్మములవలనఁ బుట్టిన - సంపదచేత నొప్పుచున్నవాఁడని భావము, బలలక్ష్మీ - బలసమృద్ధికి - ధామ - స్థానభూతుఁడయిన, భీమ - భీమునియొక్క, ప్రథా - ప్రసిద్ధియందు - పారీణుండగు - దరిముట్టినవాఁడయిన, అనఁగా భీముఁడయిన, కొండశౌరి - కొండలరాయఁడను అనియర్థము. బలసమృద్ధికి స్థానభూతులయినవారలకు భయంకరమయిన ప్రసిద్ధియందు దరిముట్టినవాఁడని భావము. విజయ - అర్జునునియొక్క - ప్రఖ్యాతి - ప్రసిద్ధమైన, చారిత్రుఁడౌ, చరిత్రలుగలిగిన, అనఁగా నర్జునుఁడయిన, శ్రీరంగేంద్రుఁడు అనియర్థము॥ విజయప్రతిపాదకములయిన ప్రసిద్ధచరిత్రలుగలవాఁడనిభావ. ఐందవకుల - చంద్రసంబంధమైనవంశమునకు, క్షేమంకర - క్షేమకరములయిన, ఆకారులై రూపములుగలవారై ఇదిధర్మభీమార్జునులకును నీ ముగ్గురురాజులకును సామ్యానువిశేషణము. కలిగిరి - సంభవించిరి.

శా॥ ఆరాజత్రితయంబులోనసమబాణారాతివిష్ఠాతదో
స్సారుండాత్తసుభద్రుఁడర్జునగుణశ్లాఘ్యుండునైపొల్చునా॥

శ్రీరంగేంద్రుఁడశేషరాజ్యపదవీసింహాసనాక్షీణల॥
క్ష్మీరాజన్నిజసంతతిప్రథితుఁడై మించెన్ ధరామండలిన్॥ ౩౨॥

టీ॥ ఆరాజత్రితయంబులోన్ - పైఁజెప్పఁబడినముగ్గురురాజులలోపల, ఇదినిర్ధారణషష్ఠి॥ శ్లో॥ లోపలనిర్ధారణోత్థషష్ఠీ॥ అని-న॥ అసమబాణ, మన్మథునికి - అరాతి - శత్రుఁడగుననరుద్రునిచేత - విష్ఠాత - ఎఱుఁగఁబడిన - దోస్సారుండు - భుజబలముగలవాఁడు అనియర్థము. అసమ - సమానరహితములయిన - బాణ - బాణములుగలిగిన. అరాతి - శత్రువులచేత, విష్ఠాత - ఎఱుఁగఁబడిన. దోస్సారుండు - భుజబలముగలవాఁడనిభావ. ఆత్త - పొందఁబడిన సుభద్రుఁడు - సుభద్రగలవాఁడును అనియర్థము. పొందఁబడినమంచిశుభగుణములుగలవాఁడనిభా. అర్జునగుణశ్లాఘ్యుండు - అర్జునునియొక్క - గుణములచేతఁ గొనియాడఁదగినవాఁడును అనఁగా నర్జునుఁడనియు, నిర్మలమయినగుణములచేతఁ గొనియాడఁదగినవాఁడనిభా. ఐ అయినవాఁడై. పొల్చు - ప్రకాశించుచున్న - ఆ శ్రీరంగేంద్రుఁడు, అశ్రీరంగరాజు, అశేష - సమస్తమైన - రాజ్య - రాజ్యములయొక్క - పదవీ - వైభవముతోఁగూడిన - సింహాసన - సింహాసనసంబంధమయిన - అక్షీణ - అక్షీణముగాని - లక్ష్మీ - సంపదచేత - రాజత్ - ప్రకాశించుచున్న - నిజసంతతి - స్వకీయమైనసంతతిచేత, అనఁగా బరీక్షిత్తు మొదలయినవారిచేత, ప్రథితుఁడు - ప్రసిద్ధుఁడయియనియు. తనసంతతిచేతననిభావ. అక్కడ ధర్మభీమార్జునులలో నర్జునునిసంతతి రాజ్యసింహాసనాధిపత్యమునకు సంకురమయి నిలిచినట్లు ముగ్గురురాజులలో శ్రీరంగరాజుసంతతిమాత్రమే రాజరికమునకు నిలిచినదని తాత్పర్యము. ధరామండలిన్ - భూమండలమందు - మించెన్ - అతిశయించెను॥

శా॥ క్షోణీవిశ్రుతనిత్యదాననిధియై సొంపొందుశ్రీరంగరా।
ట్పాణింబాయనిసత్కృపాణియదనం బ్రత్యర్థిదానైకపా।
రీణంబౌటను చేసదీయకరతాదృక్ఖడ్గవిద్ధాహిత।
శ్రేణుల్మున్నుగఁగర్ణఖేచరవతీశ్రేణీప్రౌఢిఁబాటింపఁగన్॥ ౩౩॥

టీ॥ క్షోణీ - భూమియందు - విశ్రుత - ప్రసిద్ధమయిన. నిత్య - ఎడతెగని - దాననిధియై - దానమునకుస్థానమయి - సొంపొందు - చక్కనౌచున్న - శ్రీరంగరాట్ - శ్రీరంగరాజుయొక్క - పాణిన్ - హస్తమును - పాయని - ఎడబాయకయుండునట్టి - సత్కృపాణి - శ్రేష్ఠమయినఖడ్గము. అదనన్ - సమయమందు. ప్రత్యర్థి - ప్రతియాచకవిషయమయిన - దాన - త్యాగమందు - ఏక - ముఖ్యముగా. పారీణంబౌట. సమర్థమయినదౌట. అదుదే - ఆశ్చర్యము, అనఁగా నాశ్చర్యముకాదనియర్థము ప్రత్యర్థి - శత్రువులయొక్క - దాన ఛేదనమందు, పారీణమయినదనిభావము॥ ని॥ అభియాతిపరారాతిప్రత్యర్థిపరిపంథినః॥ అని అ॥ ని॥ దానంగజమదేత్యాగే పాలనచ్ఛేదశుద్ధిషు॥ అని-వి॥ ఇక్కడ స్త్రీలింగమయినకృపాణీశబ్దమునకు విశేషణంబయిన ప్రత్యర్థిదానైకపారీణంబన్నపదము నపుంసకమయినందునకు॥ సూ॥ ఉభయవిధమమహతీనామ్॥ అని-న॥ అదను అన్నపదము కారాంతముగనుక॥ సూ॥ కేషాంచిదుదంతానాంనేతివిభక్తావునోలుక్స్యాత్ - అనువన్నయభట్టీయసూత్రముచేత సప్తమీవిభక్తిపరముగుచుండగా ఉన్నకులోపము వచ్చినది, తదీయకర - ఆశ్రీరంగరాజుహస్తమందలి, తాదృక్ఖడ్గ ఆలాటిఖడ్గముచేత విద్ధ - వేధింపఁబడిన. అహితశ్రేణుల్మున్నుగన్ - శత్రుసమూహములుగూడ, కర్ణఖేచరవతీశ్రేణీప్రౌఢిఁబాటింపఁగన్ - కర్ణునివలెను ఖేచరునివలెను వితరణమహిమను వహించెననియు, కర్ణునివలెనర్థమును ఖేచరునివలె ప్రాణమును నిచ్చినవాఁడనిభావము, ఖేచరుఁడనువాఁడు సర్పనగరమందొకనాగకుమారుని మారుగాఁ దాను గరుత్మంతునకాహారమయి ప్రాణత్యాగము సేయుట పురాణప్రసిద్ధము - నిత్యదాననిధియైన రాజుహస్తము నెడబాయని ఖడ్గము దానపారీణమౌటయేమి వింత గాన గరమునఁదలి యాఖడ్గముచేత విద్ధులయిన శత్రువులును వితరణమహిమను బూనినారనియు, ఇక్కడఁ బాణిస్థితకృపాణవితరణగుణము హితశ్రేణులయందు నుల్లసితమగుచున్నదని చెప్పినాఁడుగనుక నుల్లాసాలంకారము॥ శ్లో॥ ఏకస్యగుణదోషాభ్యాముల్లాసోన్యస్యతౌయది॥ అనిలక్షణము.

సీ॥ వెసవిభీషణరాజ్యవిముఖులై సర్వభూపాలయంబుచేకొని నిలుపఁడేని।
సవనశాలాంతరస్థాణునైరి మరించు తటినిజాగరణంబుదాల్పఁడేని।
త్రుపదయూనభోగసక్తశిష్టవీఁగితాఁ జరణమగ్రజుచెసఁబూపఁడేని।
నలరారుసిరిదనయదుమున్ గూర్చి కట్టిగసిగిచేయిపూటికోలఁడేని।
తే॥ రమణఁబ్రతిసేయఁజాల్చుశ్రీరంగశౌరి। భయదరిపుప్రహరనిర్భయవిహారి।
యార్యజనతాకరిరాదార్యవిభవ। ధారయైయుండు శ్రీరంగశౌరికెవ్వరేతల॥

టీ॥ ఇందు శ్రీరంగశాయియనఁగా శ్రీరంగనాయకస్వామి - శ్రీరంగశౌరికిననఁగా నిక్కడఁ జెప్పఁబడిన శ్రీరంగరాజునకు నాను

సామ్యమున్నను గుణసామ్యము లేనందున సమానుడు గాడని చెప్పినాడు, ఏలాగన్నగా, వెసక్ - శీఘ్రముగా - విభీషణ రాజ్యా - భయంకరులయిన శత్రువుల యొక్క - దేశములకు, విమ్ముక్తుడయి యెదిరించి పోజాలనివాడయి, సహస్ర సూనులయందు జేకొని - సవ స్వతంత్ర భూపాలురయి మునసాగాదన జీవనము నడుదగిన భూమి గ్రహించి నిలువ చేసెను. అద్దులోకాలమ్మును దెత్తుచుండి సోయనట్టు గాపామె నేసి అని యు, విభీషణ రాజ్యమవగా లంక, దానికి దూరే యున్నవాడనియు, సహస్ర భూపాలయుమున గా సహస్రాపావ్రత మాటల్లు బుట్టి శరా వేరియొక్క - వలయుము, దానిబరిగ్రహించినికి చియు న్నాడనియు అనగా భుభయగా జేరీ మధ్యస్థుడయి యున్నాడనియు భావ. సహస్రాచతత్ భూపాలయుం చలించియు ను, సవ్యోన్నగ్గావిశేషాపృ వత్రీ సమ్మాభూమికా లెడి, సామ్యావిలయు, సహస్ర భూపాలయిలనియు నుభయత్ర విచారి పవలయును॥ ని॥ సహస్రశైవాంత రాగోగ్యసోధ వేష ప్రపతలే అం-వి॥ సప్త సాలాంతరస్థాయి స్థైర్య - సాలమన గాగోట, ఏడు కోటలలోపల నున్నవాడయి నిదురించుతఱిని నిద్రించునిశాసమయమందు - జాగరణంబు నలుపదేశ్ - కన్నుమూయక నిద్ర వేగించుచుండి కోపమానేసి అని యు - సప్త ప్రాకారమధ్యగతుడనియు దేవుడుగాన కన్నుమూయకయున్నాడనియు భావ, నిగ్రహమునకు కమూయ నేడు యున నుజెప్ప వచ్చును, నిదురించుతఱిన గా జాతుర్వాస్యయందు జాగ్రదవస్థమైన యోగనిద్ర ను బొందినవాని వైన నిజెప్ప వచ్చును, యోగనిద జాగ్రతస్థ నున్నందుకు॥ శ్లో॥ నిద్రా జాగ్రతరే వయస్యనిగవస్త్రీ మావసంతోత్సవ॥ శ్లో॥ నిద్రామున్ద్రా నిఖిలజగతీగత వేజాగరూకాయమను నవిప్రమాణములు - శ్రుతిదూర - వేదబాహ్యములయిన భోగ సుఖమందని, సక్తశిక్ ఆసక్తి చేత - నిట్టవీగి - గర్వించి - తొక్ - త్రాన - చరణమగ్రజుడు దేసజూపడేని - అన్వయముగుట చేబూజ్యుండయిన యింద్రుని దిక్కు - సా ళ్ళ సాపపడుండక పోయినట్టి మానేసినియునియు, ఇక్కడని ంద్రావరజశబ్దార్థమున సంధించి చెప్పినాడు - శ్రుతిదూర - చెవులులేని శేషాహియొక్క - భోగ - శరీరము యొక్క, సక్తతక్ - సంపర్కము చేత, అనగా శేషతల్పమందు బవళించుట చేత నిట్టవీగి వాడనియు నుదూర్పు దిక్కున బాదములు చాపిపడుకొనట్టి నస్సుగా పవళించియున్నాడనియును భా॥ ని॥ భోగస్సుఖే ఫణేచాహేస్సరీరఫణయోస్సరి అని - అ అలరారు, ఒప్పుచున్న సిరి - ధనమును - తనయడుగున గూర్చి తనక్రింద దాచిపెట్టుకొని, గట్టిగక్ - దృఢము గాను - ఈగి చేయు - దానమిచ్చుటకు దెయ్యి, మూటికొన జేసిక్ ముడిచిపెట్టుకొనియుండ కపోమెనేసి అనియు, సిరియనగా లక్ష్మి - ఆమె పాదసేవ ఘటింపజేసినాడనియును గుడిచెయ్యి తలక్రింద బెట్టుకొన్నాడనియును భావ, భయద - భయంకరులయిన - రిపు - శత్రువుల యొక్క - పుర - పట్టణములను - హారి - హరించువాడును, నిర్భయ - భయరహితమూనట్టులుగా - విహారి - విహరించువాడును. ఆర్య పూజ్యుల యొక్క, సత్కార పూజను. కారిచేయువాడును. ఔదార్య విభవధారి - వితరణవిభవము ననుభవించినవాడును. ఐ - అమున వాడయి, మించు - అతిశయించుచున్న, శ్రీరంగశౌరికిక్ - శ్రీరంగరాజునకు - ఎవ్వడుక్ - యెవ్వడును, శ్రీరంగశౌరి - శ్రీరంగనాయక స్వామి. రమణక్ - యుక్తమౌనట్లుగా, ప్రతిసేయవచ్చుక్ - ఈడుచేయవచ్చును. అనగా రాజయిన యీ శ్రీరంగశౌరి భయంకర శత్రుపట్టణములను హరించువాడుగనుక నితనికి భయపడిన భయంకరశత్రు రాజపిముఖుడయిన శ్రీరంగసౌరి సమానుడు గాడనియు భయరహితమూనట్లు గా విహరించు శ్రీరంగశౌరికి నేడు కోటలలోపలనుండియు భయముచేత కన్నుమూయక యుండునట్టి శ్రీరంగశౌరి సమానుడు కాడనియు, పూజ్యులయినవారి యొక్క పూజసేయునట్టి యీరంగసౌరికి బూజ్యుడయినయన్న నవమానించిన శ్రీరంగశౌరి సమానుడు కాడనియు వితరణవిభవము ననుభవించిన యీరంగశౌరికి ధనము దాచిపెట్టుకొనియున్నట్టి చెయ్యిముడుచుకొన్న శ్రీరంగశౌరి సమానుడు కాడనియు నుదాత్పర్యము.

క॥ ఆమను జేంద్రునకుం బురం । ధ్రీమణియగు తిమ్మమాంబ శ్రీరామునకున్
భూమిజ సుత్రామునకుం బు । లోమజయును బలెను జగంబులోను నుతికెక్కెన్॥ ౩౫॥

టీక॥ ఆమనుజేంద్రునకున్ - ఆరంగరాజునకు, పురంధ్రీమణియై - భార్యారత్నమయి, తిమ్మమాంబ - తిమ్మమ్మయును వారు శ్రీరామునకున్ - శ్రీరామస్వామికి. భూమిజ - సీతాదేవియును. సుత్రామునకున్ దేవేంద్రునకు. పులోమజయును బలెక్ - శచీదేవివలె॥ ని॥ పులోమజా శచీంద్రాణీ అని - అ॥ జగంబులోను తికెక్కెన్ - జగత్ప్రసిద్ధికెక్కి యుండెను.

సీ॥ ధరయేయు పాంసుల తలచూపరాకుండదనకూర్మి తానిన ప్పునమంటె।
గమలయేనిశ్చల రమణుపేరెదకు మోపైనిల్చియాతని సేరమణుపతిలె।
సతియేయుచండిక సతుండబట్టుకూతురైజగడాలుపచరించి నగముచేసె।
వాణియేమితసూక్తి వదలదుతలవాకిలిని తెరువుమాటమో చెవసరజేసె।
సీ॥ ఇనుడు భూకాంత శ్రీకాంత హరునికాంత।

నజునికాంతలను నిరసించి యాసిరంగ।
పార్థివుని కాంత తిమ్మాంబ పతికి కుశల।
కీర్తి బలవృద్ధి నిర్మలస్ఫూర్తులొసగు॥ ౩౬॥

టీక॥ పాంసులయనగా జారిణి - అవిగానిదియు పాంసుల, అనగా బతివ్రత - ధర - భూకాంత. ఏయు పాంసుల - యేపతివ్రత. అనగా కాదనుట. ఏమన్నను, తలచూపరాకుండక్ - తలయెత్తుకొని తిరుగగూడకుండునట్లు. తనకూర్మి తోడక్ - తన ప్రాణేశ్వరుని. అప్పురనెయుంచెక్ అప్పులతో నేమణిగిపోవునట్లు చేసెను. అనియర్థము. పాంసువనగా బరాగము - అదిగలది పాంసుల అవిగానిదియు పాంసులగనుక భూమియే పరాగరహితురాలు - అనగా బరాగసహితురాలనియును దలకాసరాకుండునట్లుగా దన్నుధరించిన కూర్మరాజును నీటముంగియుండునట్లు చేసినదనియును భావము॥ ని॥ కూర్మియైనదన్న చోట కూర్మశబ్దము మీద జేష్టచేదించి పడిపడిగనుక గూర్మమని చెప్పవలసినందుకు కూర్మి తాదేపసి చెప్పినాడు. కమలయేనిశ్చల - శ్రీకాంతయేనిశ్చలురాలు - అనగా నిశ్చలురాలు కాదనుట. అదేమన్నను, రమణుపేరెదను మోపైనిల్చి - పెనిమిటి నైన విష్ణురూపాతియొక్క - అల్లమ్ముపదబలుల గునట్లుగా ద్రొక్కి పట్టినదై, అతని పేరడుగు పడిలెక్ - ఆయన పేరడగిపోవునట్లుగా జేసెననియర్థము. లక్ష్మియేనిశ్చలురాలు - అనగా జంచలురాలే యనియును పెనిమిటి వక్షస్థలమందు నిలిచియాయన యొక్క పేరును అనగా హరమును గ్రిందపడేచినదనియును భావము. లక్ష్మీనారాయణాది నామములయందు దన పేరు ముందుగా బలుకబడుచున్నదిగనుక యాయన నామమును గ్రిందపడేచినదని ప్రకారాంతము. సతి - అనగా హరునికాంత. ఏయుచండిక - యేటి సాధ్వి - అనగా సాధ్వి కాదనుట, ఏమన్నను. సతిక్ - నాథుడయిన హరుని. నట్టుకూతురై - రాతికబుట్టినదై - అనగా గఠినురాలయి. జగడాలు పచరించి - జగడాలాడి - నగము చేసెక్ - కృశించి - సగము గునట్లుగా జేసెనని యర్థము. చండికానామముగలదియును హిమవంతునికి గూతురైనదనియును జగడాలుపచరించియనగా బ్రకాశమానమయిన కాంతిగలుగ జేసి పతిని అర్ధనారీశ్వరునిగా జేసినదనియును భావము. వాణి అనగా నజునికాంత. ఏమితసూక్తి ఏమితభాషిణి - అనగా బహుభాషిణియనుట. వదలదు తలవాకిలి - బయటవాకిట నేనిలుచును. నిజేశు మాటమో చెవసరజేసెక్ - తన పెనిమిటిని నిందపాలామెననునట్లులుగా జేసెననియర్థము. వాగ్రూపిణిగనుక సరస్వతి యేమితసూక్తి యనగా సకలోక్తి స్వరూపురాలనియును నోరెడబాయదనియును నిజేశ్వరుని వాణీవహుండనగా జేసెననగా వాణీయుక్తముఖుని గా జేసెననియును భావము. అతుచుక్ - ఇట్లు పలుకుచు. భూకాంతక్ - భూదేవిని. శ్రీకాంతక్ - లక్ష్మీదేవిని. హరునికాంతక్ - పార్వతీదేవిని, అజునికాంతక్ - సరస్వతీదేవిని - నిరసించి - తిరస్కరించి. ఆసిరంగపార్థివుని కాంత - ఆ శ్రీరంగరాజు యొక్క భార్యయైన. తిమ్మాంబ - తిమ్మమ్మ - పతికిక్ - పెనిమిటికి - కుశల - క్షేమమును - కీర్తిక్ - కీర్తిని - బలవృద్ధిబలసంపత్తిని - నిర్మలస్ఫూర్తులు - మాలిన్యరహితమైన స్ఫూర్తులను ఒసంగుక్ కలుగజేయునని క్రమాలం.

శా॥ చేతోజాత సమానమూర్తి యగు నా శ్రీరంగ ధాత్రీధవుం।
డా తిమ్మాంబకయందు గోనవిభుం దిమ్మాధీశు రామప్రభున్।
భూతాశేషవిపక్షు శ్రీతిరుమలేంద్రున్ వేంకటాఖ్యావని।
ఖ్యాతుం గాంచె సురద్రుపంచకమునంభోధి రాజుంబలెన్॥ ౩౭॥

టీక॥ చేతోజాతసమానమూర్తి యగు - మన్మథునికి సమానమయిన యాకృతిగలవాడయిన. ఆ శ్రీరంగధాత్రీధవుండు ఆ శ్రీరంగరాజు, ఆతిమ్మాంబికయందుక్ - భార్యారత్నమయిన తిమ్మమ్మయందు, కోనవిభుక్ - కోనమరాజును, తిమ్మాధీశుక్ - తిమ్మరాజును, రామప్రభుక్ - రామరాజును - భూతాశేషవిపక్షుక్ - కంపింపజేయబడిన సమస్త శత్రువులు గలిగిన, తిరుమలేంద్రుక్ - సంపద్యుక్తుడయిన తిరుమలదేవరాయలను, వేంకటాఖ్యావనిఖ్యాతుక్ - వేంకటరాయడను ప్రసిద్ధిగలవానిని, సురద్రుపంచకముక్ - కల్పవృక్షపంచకమును, అంభోధిరాజుం బలెక్ - ఆక్షీరసముద్రుడు వలెనే, కాంచెక్ - కనెను.

క॥ అందగ్రజుండు రాజకు।
రందరుడన వెలసె గోనరాజు నిజభుజా।
సందీపితాసి భిదుర।
స్పందన నిపాతిత మహావిపక్ష క్షితిభృత్॥ ౩౮॥

టీ॥ అందుక్ - ఆకుమారులయందు, అగ్రజుండు - పెద్దవాడయిన. కోనరాజు - కోనమరాజు నతకుమారుడు, నిజ, స్వకీయమయిన, భుజా - బాహువులందు - సందీపిత - మిక్కిలి ప్రకాశించుచున్న - అసి - ఖడ్గమనెడి - భిదుర - వజ్రాయుధము యొ

కు- స్పంద-చలనమాత్రముచేత, నిపాతిత, కొట్టిపడవేయఁబడిన-మహత్-అధికమయిన. విపక్ష- శత్రువులయొక్క, ఉత్కర-సమూహములనెడు. మహత్-అధికమయిన, అవి-కులపర్వతములయొక్క॥ ని॥ అవిక్షైలేరవౌమేషౌ॥ అని. వి॥ షట్కోత్కరుఁడై-ఉత్కు-లుగమిగలవాఁడయి, రాజపురందరుఁడనఁ-రాజులలోనింద్రుఁడనునట్టులుగా-వెలసెన్-ప్రకాశించెను.

శా॥ శ్రీరంగాధిపుకోనభూవిభుకీర్తిఃస్వచ్ఛతుండాంకతే
జోరాజద్ద్విజరాజుతీవ్రగతిచేసూర్యాతిగుండయినభం
బారోహించిపవిఁహసించుచునహీనారాతులంజించిత
త్సారాహర్నిశగుప్తవాసవసుధన్ సాధించుజిత్రంబుగన్॥ ౩౯॥

టీక॥ శ్రీరంగాధిపుకోనభూవిభుని. శ్రీరంగరాజుకుమారుఁడయిన కోనమరాజుయొక్క, కీర్తి-కీర్తియనెడు. స్వచ్ఛ తెల్లనైన, తుండ-ముఖమే, అంక-చిహ్నముగాఁగల, తేజః-ప్రతాపమనెడు-రాజత్-ప్రకాశించుచున్న ద్విజరాజు, గరుత్మంతుఁడు. తీవ్రగతిచే సూర్యాతిగుండయి- తీవ్రమనగాత్యుష్ణము సత్యంతమనుగనుక నత్యుష్ణగతిచేత సూర్యునిదిరస్కరించువాఁడయియనియు. అత్యంతగతిచేత సూర్యమండలమును దాటినవాఁడయియనియు నర్థము॥ ని॥ తీవ్రమత్యుష్ణకటుకనితాంతేష్వన్యవన్మతమ్॥ అని-అ॥ నభంబారోహించి-ఆకాశముకెక్కిపోయి, పవిన్ హసించుచున్-వజ్రాయుధమునువిరసరించుచునియును వజ్రాయుధమును లక్ష్యముసేయకయనియునర్థము. అహీన-అధికులయిన- అరాతులన్-శత్రువులను-జించి-చీకాకులు చేసియనియును, అహీన-అమృతరక్షకసర్పశ్రేష్ఠులనెడు, అరాతులంజించియనియునర్థము. తత్, ఆయధికులయిన శత్రువులయొక్క, సార-బలముచేత. అహర్నిశ-దివారాత్రములును-గుప్త-రక్షింపఁబడుచున్న- వాసవసుధన్- నివాసభూమినియనియును-తత్-ఆసర్పశ్రేష్ఠులయొక్క-సార-బలముచేత- అహర్నిశ గుప్తమయిన-వాసవ. ఇంద్రునియొక్క-సుధన్- అమృతమునసయునర్థము. చిత్రంబుగన్-ఆశ్చర్యమానట్లుగా, సాధించున్-స్వవశముగాఁజేసికొనును, అనఁగా రంగరాజుపెద్దకుమారుఁడయిన కోనమరాజు సూర్యునిమించిన వేడిమిగల ప్రతాపముచేత బలవంతులయినశత్రువులసంహరించి వారివారి నివాసభూములనన్నిటినిదనవశముచేసికొన్నాఁడనిభావము.

క॥ ఆతనితమ్ముఁడుతిమ్మ
క్ష్మాతలపతివొగడఁగనిరొ ఘనుఁడనఁగీర్తి
వ్రాతవినూతనకైతక
జాతద్యోతనకృపాణి చపలాన్వితుఁడై॥ ౪౦॥

టీక॥ ఆతనితమ్ముఁడు- ఆకోనమరాజుతమ్ముఁడయిన, తిమ్మక్ష్మాతలపతి- తిమ్మరాజు-కీర్తివ్రాత- కీర్తిసముదాయమనెడు-వినూతన-మిక్కిలినూతనమయిన-కైతక. కేతకీపుష్పములయొక్క, జాత-సమూహమునకు- ద్యోతన-సూచకమయిన-కృపాణి-ఖడ్గమనెడు-చపలా- మెఱుపుతోడ-అన్వితుఁడయి- కూడుకొన్నవాఁడయి-ఘనుఁడనన్- మేఘుఁడనునట్టులుగాననియర్థము. మహాత్ముఁడనునట్టు గాననిభావము. పొగడుగనిరొన్ స్తోత్రముఁజెందెను-అనఁగా మెఱుపు మెఱయఁగానే మొగిలిచెట్లుపూతవెత్తుచున్నవని తెలియఁబడునట్లీతిమ్మరాజుయొక్క ఖడ్గప్రభావముచేతమిగులఁగీర్తిగలుగఁబోవుచున్నదని తెలియఁబడునట్టులుగాఁ బరాక్రమముచేతస్తుతిచేయఁబడెననిభావము॥ ని॥ తటిత్సౌదామినీవిద్యుచ్చంచలాచపలాపిచ॥ అ-అ॥ ఇక్కడ మేఘవాచకమయినశబ్దమునకు ముఖ్యార్థము రావలసినను॥ సూ॥ వివక్షాతః ప్రవృత్తశ్చ ప్రత్యయస్స్యాచ్చితత్వాదిత్॥ అనుసర్థణవచనముచేత మహద్వ్యక్తుచేసి ఘనుఁడనిచెప్పినాడు॥

సీ॥ ధాత్రీశ్వరులుగాని ధాత్రీశ్వరులుగారు గురుడువాగనుభూతి భూతిగతుల
మానవేంద్రులుగాని మానవేంద్రులుగారు పోల్క-నయాభోగ భోగకళల
రాజహంసలుగాని రాజహంసలుగారు సరిసల్కళాసార సారరుచుల
నరపుంగవులుగాని నరపుంగవులుగారు తరమెన్నవరధర్మ ధర్మభృతుల
తే॥ జగతినీమేటికనినృపుల్ వొగడనెగడె
నేబిరుదరాయరాహుత్తాహితవధూధ
వంగబిరుదాంకశృంఖల సమరవిజయ
కాహళుఁడుతిమ్మవిభుఁడాజి దోహళుండు॥ ౪౧॥

టీక॥ జగతిన్- భూమియందు, ఈమేటికిన్- ఈరాజశ్రేష్ఠునికి. వాగనుభూతి- వాక్-విద్యయొక్కయు, భూతి-ఐశ్వర్యముయొక్కయు, గతులన్-మార్గములచేతననియర్థము. ఇక్కడవాగ్దేవీపరిపాలనముచేతనుభస్మముచేతనుననియర్థాంతరమునుగ్రహించి యభేదాధ్యవసాయముఁజెప్పవచ్చును. గురుడు-ఈఁడు. ధాత్రీశ్వరులుగాని- ధాతయునీశ్వరుఁడునుగాని. అనఁగాబ్రహ్మరుద్రులుగాని, ఇక్కడక్రమాలంకారము. నాల్గుపాదములయందునీలాగేయని తెలియవలెను. ధాత్రీశ్వరులుగారు-భూమీశ్వరులుకారు, నయాభోగ- నీతిపరిపూర్ణతయొక్కయును భోగములయొక్కయు, కళలన్-విశదభావములచేత, పోల్క-పోలిక. మానవేంద్రులుగాని- మనువునింద్రుడునుగాని, మానవేంద్రులుగారు- నరేంద్రులుగారు, సత్కళాసార-శ్రేష్ఠమయిన-చతుష్షష్టికళాసారముచేతననియర్థము. షోడశకళలచేతననిభావము- సారరుచులన్-బలమైన తేజస్సుచేతను. సరి-సాటి, రాజహంసలుగాని- చంద్రసూర్యులుగాని. రాజహంసలుగారు- రాజశ్రేష్ఠులుగారు. ఇక్కడసూర్యవాచకమైన హంసశబ్దమునకు జ్యోధానమావశ్యకముకావున సుకారయుక్తమైనపాఠమే సాధువనిగ్రహింపవలయును. వరధర్మ-శ్రేష్ఠమయినధనుస్సుయొక్కయు, ధర్మ- న్యాయముయొక్కయు, భృతులన్- భరణములచేత, తరమెన్నన్-సామ్యమెంచిచూడఁగా. నర-అర్జునుఁడును. పుంగవులుగాని-ధర్మదేవతయయినవృషభముగాని. నరపుంగవులుగారు-రాజులుగారు. ఇక్కడపశువాచకమైనపుంగవశబ్దముమీఁదమహద్వ్యక్తుచేసి ద్విత్వవిధించినాడు- ఈవిషయము (౪౦)వ పద్యమందు ఘనుఁడన్నచోటస్పష్టీకృతంబయియున్నది-అని- ఇట్లు, నృపుల్వొగడన్- రాజులస్తోత్రముసేయగా, బిరుదరాయరాహుత- అనునదియు, అహితవధూభుజంగ-అనునదియునగు. బిరుదాంక-బిరుదావళులచేత, శృంఖలిత-నిండింపఁబడిన, సమర-యుద్ధమందలి, విజయకాహళుఁడు-విజయప్రయుక్తమయినకాహళులుగలిగినవాఁడును. ఆజి-యుద్ధమందు, దోహళుండు- వికాసముగలిగినవాఁడునునగు. ఏతిమ్మవిభుండు-యీతిమ్మరాజు, నెగడెన్- వర్ధిల్లెను-అతిప్రకాశించెనో ఈమొత్తుగీతియందలియక్షరములనకును-ముందరివచనపు మొదలనున్నతచ్చబ్దమునకును నన్వయము.

వ॥ తత్క్రమంబున.

టీక॥ అతిమ్మరాజుయొక్కయనంతరమందు॥ ౪౨॥

తే, గీ॥ రవికులంబలరింపశ్రీరాముఁడైన ! శౌరితనరెండుకన్నులుసరిమొకాఁగఁ
దలఁచిసోమాన్వయముపవిత్రంబుసేయ। నవనిశ్రీరంగవిభురాముఁడైజనించె॥ ౪౩॥

టీక॥ రవికులంబలరింపన్- సూర్యవంశమును బ్రకాశింపఁజేయుకొఱకు. శ్రీరాముఁడయిన శౌరి- శ్రీరామవతారమునొందినవిష్ణుమూర్తి, తనరెండుకన్నులుసరిమొకాఁగఁదలచి- తనయొక్క-రెండుకన్నులనుసమానముగానెంచి, ఇక్కడవిష్ణుమూర్తియొక్క-కన్నులు సూర్యచంద్రులనిభావము. సోమాన్వయముపవిత్రంబుసేయన్- చంద్రవంశముఁబవిత్రముచేయుటకు అవనిన్-భూమియందు. శ్రీరంగవిభురాముఁడై-శ్రీరంగరాజకుమారుఁడైన రామరాజయి. జనించెన్ జన్మించెను.

సీ॥ పట్టాభిషేకవిపర్యయంబునఁబ్రోలు వెడలిప్రియానుజుల్వెంటఁగొలువఁ
జిత్రకూటాభిఖ్యఁజెలఁగుపెన్గొండసాంద్రహరిద్విపేంద్రనాదవనిఁజెంది
ఖలజనస్థానవాసులఁబల్వురవధించిమహిమసలకఖరస్మయమడంచి
హరివీరభటమహోద్ధతిఁబ్ధిగంధింపదురమునఁగదిసిశత్రద్రోహిఁదునిమి
తే॥ యరఘుతరపార్థివేందిరనధిగమించి
సాధుకర్ణాటవిభవసంస్థాపనంబు
పూనిశరణాగతులనెల్లఁబ్రోచెరాముఁ
డతఁడునిజచరితంబురామాయణముగ॥ ౪౪॥

టీక॥ రాముఁడతఁడు- రాముఁడయినయారాజు, నిజ-స్వకీయమయిన, చరితంబుచరిత్రము. రామాయణముగన్-రామాయణకథయగునట్లుగా- అభేదాధ్యవసాయముచేతననుట. ఇక్కడరామునిచరిత్రము రామాయణముకావలసినదేయని యాయర్థము గ్రహింపవలయును. పట్టాభిషేకవిపర్యయంబునన్- పట్టాభిషేకముయొక్క-వ్యత్యయమందు రామస్వామికిపక్షే రామరాజునకుపట్టాభిషేకము- విఘ్నమయినదనిచెప్పుచున్నాఁడు, ప్రోలువెడలి-పట్టణమునబయలువెళ్ళి, ప్రియానుజుల్వెంటఁగొలువన్- ప్రియులయినయనుజులు- అనఁగా రఘునలరాయఁడు వెంకటరాయఁడునను తమ్ములువెంబడిగొలిచిరాఁగా. అని రామపక్షపరమయినయర్థము, ప్రియమగుఁగాభార్యయైన సీతయును నను జుఁడైనలక్ష్మణుఁడును వెం

గొలిచి రాఁగా నని శ్రీరామపరముయిన యర్థాంతరము. అభిఖ్య యనఁగా నామము. ప్రభయును, చిత్ర-విచిత్రము లయిన, కూట-శృంగముల యొక్క, అభిఖ్యన్-ప్రభ చేత-చెలఁగ-విలసిల్లుచున్న, కెన్నొందన్-కెన్నొందరున్న, సాంద్ర-దట్టమైన, హరి-గుజ్జు గులును, ద్విపేంద్రన్- మదవు లేఁ గులును గలిగిన, అశవన్- ఆదమఱియ సాను పట్టణమును, కెంది ఆక్రమించి యని యర్థాంతరం. చిత్రకూటాభిఖ్యన్, చిత్రకూట మనెడు పేరుచేత, చెలఁగు- ఒప్పుచున్న- కెన్నొందన్- మహాపర్వతమందు, సాంద్ర- నిబిడమయిన, హరి-సింహములయొక్కయు, ద్విపేంద్ర- గజశ్రేష్ఠములయొక్కయు. నాదధ్వనులు గలిగిన, వనిన్- అరణ్యమును, చెంది-ప్రవేశించి యని యర్థాంతరము॥ ని॥ అభిఖ్యానామశోభయోః అని-అ॥ ఖల-పాపాత్ములయిన, జనస్థానవాసులన్- జనపదనివాసులను. పర్యురవధించి అనేకులను సంహరించి, మహిమన్-ప్రభావము చేత, సకల-సలనఁడను, ఖర- క్రూరుని యొక్క, స్వను మడంచి-గర్వము నడంచి యని యర్థము, ఖల పాపాత్ములయిన, జనస్థానవాసులన్- జనస్థానమందున్న రాక్షసులను, పర్యురవధించి-అనేకులను సంహరించి. మహిమన్- భూమియందు, మసలక- జాగుసేయక, ఖర- ఖరాసురుని యొక్క, స్వను మడంచి-గర్వనాశము చేసి యని యర్థాంతరము. హరి-గజ్జిగులయొక్కయు, వీరభట శూరులయిన భటులయొక్కయు. మహోద్ధతిన్ అధికమైన యౌద్ధత్యము చేత. అబ్ధి లంఘించన్- సముద్రము దాటు చున్నట్లుగా. దురమునఁ గదిసి- యుద్ధమందుఁ బారసించి. శత్రుద్రోహిం దుని మి-పూర్వమందుఁ జెప్పఁబడిన సకల సముద్రశోషిణిని వధించి యని యర్థము. హరివీరభట- కపివీరులయొక్క, మహోద్ధతిన్ అధికౌద్ధత్యము చేత. అబ్ధి లంఘించన్ సముద్రము దాఁటఁగా, దురమునఁ గదిసి యుద్ధమునఁ బారసించి. శత్రుద్రోహిం దనిమి ప్రసిద్ధుఁ డయిన రావణుని వధించి యని యర్థాంతరము. అనఘుశర! నిష్కల్మషమైన, సాధిమ వేందిరను! రాజలక్ష్మిని అధిగమించి పొందియని యర్థము. అనఘుశర! నిష్పాపుఁ డయిన, సాధిమ వేందిరను! పృథివీకిఁ గోమహా తేజమైన లక్ష్మిని అనఁగా సీతాదేవిని. అధిగమించి! కలుసుకొని యని యర్థాంతరము. సాధు! తనసై నరకనాటవిభవసంస్థాపనంబు! కర్ణాటరాజ్యవైభవసంస్థాపనము. పూని! వహించి యని యర్థము. సాధు! యోగ్యులయినవారియొక్క, కర్ణాట! కర్ణగోచరమైన, విభవసంస్థాపనంబు పూని! వైభవముయొక్క-సంస్థాపనమును వహించి యని యర్థాంతరము. శరణాగతుల నెల్లఁ బోషిన్! శరణమనఁగా గృహమును రక్షణమును. గృహమున గూర్చివచ్చినవారి నందఱిని రక్షించె నని యర్థము. రక్షణమును గూర్చి వచ్చిన విభీషణాదులను సంరక్షించె నని యర్థాంతరము ॥ ని॥ శరణం గృహరక్షిత్రోః అని విశ్వము॥

మ. హరిశౌర్యుండగు రామభూవిభుని తీవ్రాటోపవద్వాహినీ।
శరవేగంబున నాత్మమూలబలముల్ జారం దళాడంబరం।
బఱగంగొమ్మలు వోవ లావరి నిజామాదుల్వజీరుల్వజీర్।
తురుమత్తప్ప నుఁ గానలో ముసలిమానన్ల్గా వితర్కింపఁగన్ ॥౪౫॥

టీక॥ హరిశౌర్యుండగు-సింహముయొక్క పరాక్రమమువంటి పరాక్రమము గల-రామభూవభుని-రామరాజుయొక్క తీవ్ర-అత్యంతమయిన, ఆటోపవత్-యుద్ధశ్వరతోఁ గూడిన, వాహినీ-నదియొక్క, శరవేగంబున్ - బాణవేగము చేతనని యర్థము, తీవ్రాటోపవత్, అత్యంతాడంబరముతోఁ గూడిన-వాహినీ-నదీయొక్క, శరవేగంబున్ జలవేగము చేతనని యర్థాంతరము, ఆత్మమూలబలములు, తమకునమ్మికమయిన మూలబలములు, జారన్-పలాయనమయిపోఁగా నని యర్థము, తమయొక్క వ్రేళ్ళు పెఱికి కొట్టుకొనిపోఁగా నని వృక్షపరమయిన యర్థాంతరము, దళాడంబరంబు గన్-దళమనఁగా దాఁటు వయును బత్రమును దాని యొక్క-విజృంభణము నశింపఁగా నని యర్థము- ఆకులయొక్క-విజృంభణము నశింపగా నని యర్థాంతరము॥ని॥ దళో౽ స్త్రీభటే భేదే॥ అని-వి॥ దళం పర్ణాం ఛదః పుమాన్॥ అని అ॥ కొమ్మలు వోవన్॥ పుత్రపౌత్రాదులు హతులు కాఁగా నని యర్థము శాఖలు విరిగిపడిపోఁగా నని యర్థాంతరము. ఇంతవరకు నర్థద్వయము నకు నభేదాధ్యవసాయము, లావరి-బలము చెడి, నిజామాదుల్వజీరులు-నిజాము మొదలయిన ప్రభువులుఁ ప్రధానులును- కానలోన్-అరణ్యమందు, ముసలిమానన్లగా వితర్కింపఁగన్- ముదిమానులో యని యూహించునట్టులుగా, నమ్రత్వమున్-వంకఁబడుటను- భజియింతురు, అంగీకరింతురు- ఇక్కడ నుభయసాధారణ్యము- అర్థద్వయమునకు నభేదాధ్యవసాయము.

సీ॥ ఎదలమైఁ బొదలు పద్యెదలు జారఁగఁ బారు బిబ్బీలకు ముసుంగులబ్బఁ జేసె।
ఘనభేరికాధ్వనుల్వనిగుండియలు వ్రీలఁ బ్రాలుముల్కలకు గోలీలు సేసెఁ।
నుడుగని విభ్రాంతి దడగాళ్ళవడనిల్చుఖానులు డాఁగ జీకటులు సేసెఁ।
గడలేని కాంతిశకతనేగు వముర్వి జడధులెల్లను గాలి నడలు సేసె।

గీ॥ వడముశిరముఁ జాల్ల కెయ్యది సమగ్ర! సైన్యధూళిధూళి వకీత శైవను సపాద।
కుతుపకాప్తి-నిజామాదివసుధాకలులు! తండ్రినృపమాత్రుఁడే రామధరణివిభుఁడు॥ ౪౬॥

టీక॥ ఎదలన్మైఁ బొదలు-వక్షస్థ్సలముల యందు కొప్పొందెడు-పద్యెదలు- పైటచెఱఁగులు- జారన్-జారిపోవునట్టుల గాఁ-పారు-పరుగిడునట్టి, బిబ్బీలకున్-నిజాము మొదలయిన తురకస్త్రీలకు, ముసుంగులబ్బఁ జేసెన్-ముసుఁగులు గలుగునట్టులుగాఁ జేసెను, ఘనభేరికాధ్వనులు విని-ఘనమైన భేరులయొక్క-ఢంకాశబ్దములు విని, గుండియల్ వ్రీలన్- గుండెలు పగులఁగా-బ్రాలు-క్రీవృద్ధములైన, ముల్కలకు తురకలకు, గోలీలు సేసెన్- గోలీలేర్పఱిచెను, ఉడుగని విభ్రాంతిన్-తీరకయుండెడు భయవిభ్రాంతిచేత, తడగాళ్లు వడన్-కాళ్లు తడబడఁగా- నిల్చు-కదలలేక నిలిచిన, ఖానులు మ్లేచ్ఛప్రభువులు, డాఁగన్, దాగుటకు- చీఁకటులు చేసెన్-చీఁకట్లు గల్పించెను, కడలేని కాంతిశకత నేగు-తుదిముట్టని భయపలాయనము చేతఁ బోవుచున్న- తమకున్-తమకు ఉర్విన్-భూమియందు-జడధులెల్లను-సముద్రము లన్నిటిని, కాలినడల చేసెన్-నడిచి పోఁ దగినలోతుగలవానిఁ గాఁ జేసెను- అనుటన్-ఇట్లనుటచే, ఎవ్వని, ఏ రాజుయొక్క, సమగ్ర-సంపూర్ణమయిన, సైన్య- సేనాసమూహము చేత, ధుత-ఎగరఁగొట్టఁబడిన, ధూళి-పరాగమును- చకితులయిచను-భయపడిపోవుచుండెను, సపాదకుతుపశాహి నిజామాది- సపాదులు మొదలయిన, కుతులపతులు- ప్రభువులు, శిరములఁ దాల్తురు-శిరసావహింతురో యని యర్థము. ధూళిశిరస్సులమీఁద బడునని భావము. అతడు-అట్టివాఁడైన, రామధరణివిభుఁడు- రామరాజు, నృపమాత్రుఁడే- ఆదయు రాజులవంటివాఁడా, అనఁగా కాఁడనుట. సేనాపరాగములు తమ్ము వ్యాపించుచుండగా శత్రురాజులు పలాయితులైరని భావము.

శా॥ విశ్వామిత్రునిఁ గొల్చి రాముఁడతఁ డుర్విం జెందెఁ గళ్యాణము!
న్విశ్వామిత్రులు గొల్వ రాముఁ డితఁ డుర్విం జెందెఁ గళ్యాణమున్।
శశ్వత్కీర్తులు రాములయ్యొరువురున్ సాధింపఁ గళ్యాణలా।
భైశ్వర్యంబులు ధర్మనిర్మథనధర్మాలంబసవ్యక్తముల్॥ ౪౭॥

టీక॥ విశ్వామిత్రునిఁ గొల్చి-విశ్వమునకు మిత్రుఁడయినవానిఁ గొల్చి యని యర్థము, విశ్వామిత్రమహామునిని సేవించి యని భావము, రాముఁ డతఁడు-ఆదశరథపుత్రుఁడయిన రాముఁడు- ఉర్విం జెందెఁ గళ్యాణమున్-భూమియందుఁ గళ్యాణమును బొందెను, విశ్వామిత్రులు గొల్వన్- విశ్వామిత్ర మహామును లేతన్నుఁ గొల్వఁగా, రాముఁ డితఁడు- ఈ రామరాజు, ఉర్విం జెందెఁ గళ్యాణమున్-భూమియందుఁ గళ్యాణమును బొందెనని యర్థము. కల్యాణప్రాప్తి, యిక్కడ సమానధర్మము. విశ్వ-సమస్తమయిన అమిత్రులు-శత్రువులు, గొల్వన్, సేవింపఁగా, ఉర్వియందుఁ గల్యాణమనెడు పట్టణమును బొందినాఁడని భావము, శశ్వత్కీర్తులు- ప్రకాశించుచున్నకీర్తి గలిగిన, రాములయ్యొరువురున్-ఆయిద్దఱు రాములును, సాధింప-సాధించిన, కల్యాణలాభైశ్వర్యంబులు-కల్యాణప్రాప్తిరూపవైభవములు, ధర్మమనఁగా న్యాయమును జాపమును గనుక, ధర్మనిర్మథన-న్యాయవిధ్వంసము చేతను ధర్మాలంబన-న్యాయాలంబనము చేతను-వ్యక్తములు- ప్రకటములయినవి యని యర్థము, చాపఖండన చాపావలంబనము చేతఁ బ్రకటములయినవి యని భావము, అనఁగా ధర్మనిర్మథనవ్యాపారమువలనఁ గల్యాణలాభమును బొందిన రామునికంటె ధర్మావలంబన వ్యాపారము చేతఁ గల్యాణమును బొందిన రామప్రభుం డుత్తముఁడని చమత్కారము గ్రహింపవలయును,

సీ॥ ప్రబలావతేశవిగ్రహజాయమానాగ్రహముడించి బహుధావనాప్తిఁ గాంచుఁ।
బురమెల్లఁ బ్రత్యగ్రభూతిపాలుగఁ జేసి యచలాసనాధ్యాసి నైక్యశించు।
రతినిభ రామానుగత మై త్రిశక్తి సిక కల్యానకాంతి యుడఁడు।
సరవిద్రాక్షాయామసంసిద్ధిసారె సారెకుఁ గుండలి స్థానమఁటు।
తే॥ మానకనిజాముఁడపవర్గమార్గవృత్తి! పెరయుపరబుద్ధినెవ్వాని పేరుదలఁచి!
యతఁడు శ్రీరాముఁడఖిలసన్నుతికిఁ దగఁడె! సేతుకాశీతలాంతరఖ్యాతయశుఁడు॥౪౮॥

టీక॥ మానక-విడువక, నిజాముఁడు-నిజాముసాహేబు, పరబుద్ధిన్-శత్రుబుద్ధి చేతనని యర్థము. పరబ్రహ్మబుద్ధి చేతనని యర్థాంతరము, ఎవ్వానిపేరు దలఁచి- ఏ రామరాజునామము నెంచి యని యర్థము, ఏ శ్రీరాముల పేరుదలఁచి యని యర్థాంతరము, ప్రబల-అత్యుత్కృష్టమయిన, అవశేప-కర్మము చేతనైన, విగ్రహ- విరోధమువల్ల- జాయమాన-పుట్టుచున్న, ఆగ్రహము-కోపమును- డించి-విడిచిపెట్టి-బహుధా- పలుమారు, ధావనాప్తిఁ గాంచున్-పలాయనమును బొందునో యని యర్థము, ప్రబలమయినమైన, అవశేప వ్యక్తిగల, విగ్రహ-దేహమువలన, జాయమాన-పుట్టుచున్న- ఆగ్రహముక్ - అభిమానము

న్నుడించి-పరిత్యజించి, బహుధా - పలువిధములుగా, వశాత్రిఁగాంచుక్ - అరణ్యము [illegible] యథార్థాంతరము, పురమెల్లక్-పట్టణమంతయును, ప్రత్యగ్ర-నూతనమయిన, భూతి పాలుగఁజేసి- బూడిదపాలుచేసి, అచలాసనాభ్యాసి నై- కొండలలోనుండునలవాటుగలవాఁడయి, కృశింపక్-క్షీణింపవా యని యర్థము, పురమెల్లక్- దేహమంతయు, ప్రత్యగ్ర భూతి పాలుగఁజేసి- నూతనభస్మము పాలుజేసి, అకఁగానొంటినంటఁ బూసికొనుటచేసి యని, అచలాసనాభ్యాసి నైనట్లు చుక్- అచల-నిత్య ఆసన-పద్మాసనము మొదలయినవానియందలి, అభ్యాసి-యందు-పరిచయము గలవాఁడై, కృశించుక్- క్షీణించునోయని యథార్థాంతరము॥ ని॥ పురంపురీశరీరేచ॥ అని-వి॥ ఇథ రామ- ఇథ రాంఅ నెడువానియందు, అనుగత-పొందఁబడిన, మైత్రిపయుక్-స్నేహముమీఁదనుండెడు, రతిక్ ఆసక్తిని, రోసి-మానుకొని-కలనయినక్- స్వప్నమందయినను. కల్యాణ కాంతుడుండఁదుకల్యాణమనుపట్టణముమీఁదికాంక్ష మనస్సునబెట్టక యుండునోయని యు. రతినిభ చకలి-దనమందురతీదేవితో సమానలయిన-రామా-స్త్రీలయందు- అనుగత-పొందఁబడిన- మైత్రిపైరోసి- స్నేహముమీఁదవిరక్తిఁజెంది. కలనైనక్-స్వప్నమందైనను- కల్యాణకాంతుఁడుండఁడు-కాంచనాభిలాష జేయకుండునోయనియథార్థాంతరము. ని॥ వేధాద్వేధాభమంచక్రే కాంతాసు కనకేషుచ। తాసుతేష్వప్యనాసక్తః॥ అనుచొప్పున గాంతాశకనకాశమానినాడని భావము. సరవిజయుక్తమౌనట్లుగా ప్రాణాయామసంసిద్ధికై-ప్రాణధైర్య్యముకొఱకు- అనగాజావుదప్పించుకొనుకొఱకు, సారెసారెకుక్- మాటిమాటికి-కుండలిస్థానముంటుక్-సర్పములకుస్థానమయినపట్టణమైనెకుడనియర్థము. ఇక్కడఁబుట్టెడుకొనవానినిబూరి గరచినవానిని బారిపోవు వానిని యుద్ధమందు జంపరని సంప్రదాయము. ప్రాణాయామమనెడు యోగాంగ సిద్ధికొఱకుఁ గుంభకావిష్టమానసుండగుచు కుండలినీశక్తికి స్థానమయిన మూలాధార మంటువలి యథార్థాంతరము. (భుజంగాకార రూపేణమూలాధారంసమాస్థితం। శక్తిఃకుండలీనామబిసితంతునిభాశుభా) ఇత్యాదియుచటప్రమాణము. అపవర్గమార్గవృత్తి బెరయుఁ బగఱమసఁగాఁబుత్రపౌత్రాదికమును. అపగతమయినపుత్రపౌత్రాదికముయొక్క- మార్గమందలివృత్తినిబొందునోయని యర్థము. అపవర్గమనఁగా మోక్షము- మోక్షమార్గవృత్తినిబొందునోయనియర్థాంతరము. అతఁడు-అనఁగానిజామఁడుపరబుద్ధిచేతనెవరిపేరుఁదలఁచినైనఁజెప్పినప్రకారముగాఁబ్రవర్తించునోయతఁడైన. శ్రీరాముడు- శ్రీ- సంపద్యుక్తుఁడయిన, రాముఁడు- రావుప్రభుడనియర్థము శ్రీ- లక్ష్మియుక్తుడైన, రాముడు- శ్రీరాముడనియర్థాంతరము. అఖిలసన్నుతికిఁదగఁడె-సకలమైనవారియొక్క-స్తోత్రమునకుఁదగఁడుగాదా- అనఁగాకాదగు సేయనుట. అతఁడుమతేరయునెట్టివాఁడనఁగా, సేతుకాశీతలాంతరఖ్యాతయశుఁడు-సేతుకాశీతలమధ్యభూమిఁబ్రసిద్ధమయినకీర్తిగలవాఁడనియర్థము

చ॥ అరిజయకీర్తి సాంద్రుండగు నయ్యౌభళరామనరేంద్రసోదరుం।
దిరుమలదేవరాయలకు దెంపదరంబశరదీయహేతికాం।
కరియతిలోహితాయతగాఁదమనాత్మసహృదయంతరంబులం।
దరలకదాల్చువారలకుఁ దాన్నసుకీర్తశేయనైఖోల్॥౨౯॥

టీక॥ అరిజయ-శత్రుజయమువలని, కీర్తి-యశస్సుచేత, సాంద్రుఁడగు-సమగ్రుడైన, అయ్యౌభళరామనరేంద్రసోదరుఁ డగు రామన్నృపతితమ్ముఁడైన, తిరుమలదేవరాయుఁడుక్, తిరుమలదేవరాయలను, నుతింపఁదరంబస్తోత్రముచేయశక్యము- అనఁగా శక్యముకాదనుట, అదెట్లనిన. తదీయ- ఆతిరుమలరాయనిసంబంధమైన. హేతి-ఖడ్గమనెడు. శాంకరి-శాంకరీనామకశక్తి, అతిలోహితాయతంగాక్-మిక్కిలిరక్తముతోఁగూడినమూర్తిగలదానిగా. తరక్-తమ్ము ఆత్మహృదంతరంబుల-స్వకీయ చిత్తస్థలాంతరములయందు, తరలక చాల్చువారలకుక్- చలింపక ధరించినవారికి. సురిరజేయు వైఖరిలో-దేవతా స్త్రీలకువరించఁదగిన వైఖరులను, తాన్చుక్-ఘటనచేయుచును- అసిఖడ్గసరమైనదర్థము. అనఁగా వారినివాతముగావించిస్వర్గమందనెయున్న స్త్రీసాక్తికలుగఁజేయునని తాత్పర్యము. ఉనయథా [illegible] నిశ్చయాంతరక్తిమతోఁగూడిన దేహముకలదానిని గాద [illegible] హృదయాంతరములయందు ధ్యానముచేసినిలిపినవారికి దేవతాస్త్రీశశికిరణ [illegible] ద్యవనితక్తిపవమయిన [illegible] శాంకరినరుణకాంతముగలదానిగాను నాను చెర్చకాంతిచేతనుండు [illegible] నవకతికమయిన [illegible] ధ్యానము చేసినవారికి స్త్రీవశీకరణసిద్ధియగుననియాగమరహస్యము.

క॥ అరాయనచికిజగతి [illegible] కృపశక్తి నవసాంధ్రాగ్రదాడై।
నారాయణశౌరికథవృద్దికిఁదిరాయనవెంకటప [illegible] ॥౩౦॥

టీక॥ జగతి-భూమికి, [illegible]

[illegible] శౌరికథ [illegible] రాయనసట్టు [illegible] వెంకట [illegible] తృహారిరక్షకుఁడుక్-వెంకటరాయ [illegible]

సీ॥ నిరతంబుదుర్మార్గనిరతుతొతురకలనతులసన్మార్గసంగతులఁజేసె।
ననియతమోహాంధులౌపారసీకులస్వస్త్రీసుఖైకనిశ్చలులఁజేసె।
నతినిర్దయాత్ములౌయవనులధూతసంతానతృప్తిప్రదాత్ములఁజేసె।
ద్విజపక్షపాతంబుదెగడుపాశ్చాత్యులద్విజపక్షపాతభావితులఁజేసె।
తే॥ వసుదుఁగడమెచ్చిజయలక్ష్మియాజిరంగకాతరతబరీదకేతనఘటితభద్ర।
కలశమెదురుగఁబూనివేపుదునఁజెందె। నతఁడుసామాన్యుఁడే వెంకటాద్రివిభుఁడు॥౩౧॥

టీక॥ నిరతంబుక్-ఎల్లప్పుడును- దుర్మార్గనిరతులౌ-దుర్మార్గమందాసక్తులౌచున్న- తురకలక్-తురకలను- అతులసన్మార్గసంగతులఁజేసెక్-అతుల- సమానరహితమయిన, సన్మార్గ- సజ్జనమార్గముతోడ, సంగతులఁజేసెక్-కూడుకొన్నవారినిగాఁజేసెననియర్థము. సన్మార్గమనఁగానక్షత్రమార్గమగునాకాశము- ఆకాశసంగతులఁజేసెననియర్థాంతరము. అనియత-నియతములేని. మోహ- కాముకత్వముచేత, అంధులౌ- కన్నుగానకయున్న- పారసీకులక్-మ్లేచ్ఛులను. స్వస్త్రీ-స్వకీయభార్యలవలని, సుఖ-భోగమందు. ఏక-ముఖ్యముగానట్టులుగా, నిశ్చలులఁజేసెక్- చలించనివారినిగాఁజేసెననియర్థము. స్వర్గస్త్రీసుఖాసక్తులనుగాఁజేసెననియర్థాంతరము. అతినిర్దయాత్ములౌ- అత్యంతనిర్దయత్వముచేతగతినులయిన. యవనులక్-యవనదేశపుతురకలను, భూతసంతానతృప్తిప్రదాత్ములఁజేసెక్- ప్రాణికోటికిఁదృప్తిపదమైన- అనఁగాఁదినఁదగినదైతనివిఁ జెందించునట్టిదేహముగలవారినిగాఁజేసెననియథార్థాంతరము. ఇక్కడనాత్మక్ శబ్దముదేహపరము॥ ని॥ ఆత్మాయత్నోధృతిర్బుద్ధిస్స్వభావోబ్రహ్మవర్ష్మచ॥ అని-అ॥ ద్విజపక్షపాతంబుఁదెగడు-బ్రాహ్మణపక్షపాతమునునిందించునట్టి- పాశ్చాత్యులక్-పశ్చిమదేశస్థులయినతురకలక్. ద్విజపక్షపాతభావితులఁజేసెక్. అనఁగా బ్రాహ్మణపక్షపాతమందుచిత్తముగలవారిఁగఁజేసెననియర్థము. ద్విజ-కంకగృధ్రాదిపక్షులయొక్క, పక్షపాత- పక్షవిక్షేపముచేత- భావితులఁజేసెక్- పొందఁబడినవారినిగాఁజేసెననియర్థాంతరము॥ ని॥ ఉద్భ్రాంతప్రాప్తంవిన్నంవిత్తంభావితమాసాదితంచభూతంచ॥ అని-అ॥ అనుచుక్-ఈలాగుపలుకుచు-కడుమెచ్చి-మిక్కిలియు శ్లాఘించి, జయలక్ష్మి- జయలక్ష్మియనెడునాయిక- ఆజిరంగ-యుద్ధరంగమందు- కాతర-భయశీలుఁడయిన-బరీద-బరీదుకోటనబాబుయొక్క, కేతనఘటిత- ధ్వజమందునిలుపఁబడిన- భద్రకలశము- సువర్ణకలశమనెడు పూర్ణకలశము. ఎదురుగఁబూని- యెదురుగఁబట్టుకొనివచ్చి, ఏఘనునిజెందెను ఏమహానుభావునిఁబొందెనో, అతఁడు-అట్టివాఁడయిన, వెంకటాద్రివిభుఁడు. వెంకటరాయఁడు, సామాన్యుఁడే- సాధారణరాజులవంటివాఁడా- అనఁగాకాదనుట. అత్రజయశ్రియః శ్లాఘాసంబంధేపి సంబంధోక్తేరతిశయోక్తిః సాపగన్సాగేత్యాది పద్యస్థశ్లేషోత్థాపితేతి సంకరః. అత్రాదధిగోజితత్వస్యాగన్యస్యాపి యవనత్వాః వెంకటరాజప్రాప్తికథవరూపభంగ్యాంతరేణ కథనాత్పర్యాయోక్తిరలంకారః. పర్యాయోక్తం తుగమ్యస్యవచోభంగ్యంతరాశ్రయమితి లక్షణాత్- అత్రజయలక్ష్మ్యాః దివాభిసారికాత్వం వ్యజ్యతే॥

మ॥ కడిమిన్వేంకటరాయశౌరి నమరంగా తేకశౌర్యాహితం।
బడరంగాతమిదాటు వేళనిజకాంతాత్రప్రవాహప్రిఁగా।
ల్పడదప్పక్ జడుఁడైనిజామఁడుడుపాలంబంబునందాటెదరు।
కొ [illegible] జయ్యడపరేభరాజ్యమువోహాంబునక్॥౩౨॥

టీక॥ కడిమిక్- పౌరుషముచేత, వెంకటరాయశౌరి నమరంగా తేక- సూర్యవంశసంజాతుఁడయిన వెంకటరాయలనెడి [illegible] అత్యాహితంబువరక్-మహాభయము ప్రదేశంపఁగా-గొతముదాటువేళక్- పారిపోవుచుఁగోదావరినిదాటుసమయమందు. నిజ-స్వకీయమయిన-కాంతా-భార్యయొక్క, అశ్రు-శోకబాష్పములవల్లనైన, ప్రవాహ-మైనీటిపళ్లయొక్క, [illegible] [illegible]

పరేఖానామముగలచంద్రరేఖను సేవించుచుని తాత్పర్యము. నెలవొనుత్రనాఁ డుతురకుండము చంద్రరేఖనాకామాప్రసిద్ధము అత్రతురుష్క కశిల్పాకచంద్రరేఖాదర్శనంచ్రలి అశేషాగొరాపకార్యకి గోదావరీతరణసాహసేష్టుబాహో యద్యాహేతుత్వే ననంభావనాత్ హేతూత్ప్రేక్షా ఉపపశబ్దగం స్లేషోత్థాపితా॥ క్రాంతాత్రుపూరస్యగోదావరీప్రవాహేతథానదర్శనం భేదిసంబంధోక్త్యాతిశయో క్తి॥

ఉ॥ ఏకసపాదలక్షమిత మింద్రజుదోర్చరిత్రప్రబంధము
స్తోకమెయందుఁజాపజిత ధూర్జటి వేంకటశౌరికార్యదీ
ప్రాకృతికర్ణభీష్మజయ శక్తిననేకసపాదలక్షసం
ఖ్యాకమనీయభూరివిభ వాప్తవహించుచుదంచితోన్నతిక్॥ ౨౩॥

టీక॥ ఇంద్రజు-ఇంద్రకుమారుఁడైనయర్జునునియొక్క, దోశ్చరిత్రప్రబంధము-భుజపరాక్రమచరిత్రమయినప్రబంధము, అనఁగాభారతము. ఏకసపాదలక్షమితము, పాదసహితమయినలక్షయనెడునిబంధనముగలది, అస్తోకము- అధికమైనది అనఁగాగొంచెము, అందుక- అనివచించుచు, చాపజితధూర్జటి- అర్జునునితె, చాప- ధనుస్సుచేత, జితజయింపబడిన, ధూర్జటి-శివుడుగలిగిన- అనియర్థము. ధూర్జటియనెడుపరరాజుగలవాడనిభావము. వేంకటశౌరి- వేంకటరాయడు, శౌర్యదీప్తా-పరాక్రమదీప్తయంతు, కృతి-కుశలుఁడైనవాఁడయి, కర్ణభీష్మజయశక్తిక- అర్జునునివలెఁగర్ణునిభీష్మునిజయించుటయందలిసామర్థ్యాదులచేత, అనేక- మితములేని, సపాదలక్ష- పాదసహితములయినలక్షలయనెడి, సంఖ్యా సంఖ్యచేత, కమనీయ-ఒప్పుచున్న, భూరి అతిశయమయిన, విభవాప్తి పరాక్రమప్రబంధవిభవప్రాప్తిని, ఉదంచితోన్నతిక్-మిక్కిలియునొప్పుచున్న, యౌన్నత్యముచేత, వహించుచు-పొందించుకొనును. అనియర్థము. అనేకములైనసపాదులయొక్క లక్షలకొలదియగు కాంచనవిభవముయొక్క ప్రాప్తినిబొందించుకొనునని భావము. అనఁగా అర్జునునికంటెనితఁడుపరాక్రమచరిత్రమంద్ధీకుఁడని ఫలితార్థము. ఇక్కడభూరిశబ్దముకాంచనవాచకము॥ ని॥ భూరిఃప్రాజసువర్ణయోః॥ అనివిశ్వము.

ఉ॥ ఆయమజుఁడు వ్యదుగ్ధమానదంతమవాశకరిదంతకాంతిరే
ఖాయతకీర్తుఁడై గొలువగాతమిసీటనరాతిభూతికో
తేయకరక్తముల్గడిగిశ్రీరమణీపరమూర్తిఁడాముభూ
నాయకుఁడొప్పినేలెభువనస్తవనీయజయాభిరాముఁడై॥ ౨౪॥

టీక॥ ఆయమజులు-మైనజెప్పఁబడినతమ్ములు, అనఁగాఁదిరుమలరాయఁడు వేంకటరాయఁడుననువారు-విశుద్ధ-స్వచ్ఛమయిన, హరిదంత-దిగంతములయందలి, మహాకరిదంత- మహాగజదంతములయొక్క- కాంతిరేఖా-కాంతిశ్రేణివలె- ఆయత- విస్తారమయిన- కీర్తుఁడై-యశస్సుగలవారై, కొలువఁగ-సేవింపఁగా- గౌతమీతటిక- గోదావరీజలమందు అరాతి- శత్రుశ్రేణిను-భూతి-ఖండించిన-కౌక్షేయక-ఖడ్గముయొక్క- రక్తముల్గడిగి-నెత్తురులనుగడిగివైచి, అనఁగాగండనోలుమొదలుకొని గోదావరిపర్యంతము తనఖడ్గముచేత శత్రుసంహారముచేసి గోదావరిలోఁగ త్తిగడిగినాఁడనిభావము॥ ని॥ కౌక్షేయకోమండలాగ్రేకరపాలకృపాణవత్॥ అని అ॥ శ్రీరమణీవరమూర్తిఁడ-లక్ష్మీకాంతకునామధేయుఁడైననారాయణునివంటిస్వరూపముగలరామభూనాయకుఁడు- రామభూమీశ్వరుఁడు. భువన-లోకములచేత, స్తవనీయ స్తోత్రము చేయఁదగిన. జయ-శత్రుజయముచేత, అభిరాముఁడై-ఒప్పుచున్నవాఁడై. ఉర్విక-భూమిని- ఏలెక- పరిపాలించెను.

క॥ ఆరామశౌరిపిమ్మట శ్రీరామరశౌభివీరతిరుమలరాయఁ
డారామసేతుహిమవ త్తారవనీరమణుఁడై జగంబుభరించెన్॥ ౨౫॥

టీక॥ ఆరామశౌరిపిమ్మట-ఆరామదేవరాయనియనంతరమందు, శ్రీరామరశౌభి-విజ్ఞాంపులకుఁగల్పవృక్షమంతటివాఁడయిన. అనఁగాకల్పవృక్షమువలెఁగోరినపదార్థములనెల్ల నిచ్చువాఁడనిభావము. వీరతిరుమలరాయఁడు-శూరుఁడైన తిరుమలదేవరాయఁడు. ఆరామసేతుహిమవత్తారవనీరమణుఁడయి-రామసేతువుమొదలుకొనిహిమవత్పర్వతపర్యంతమైనభూమండలాధిపతియై, జగంబుభరించెన్-జగత్తునుభరించినవాఁడాయెను.

సీ॥ కావుకావనువారిఁగరిసితంకపయోధరపటాంతరంబునిచేరఁగనీదు
విప్రతాగ్రరదనుతైవేళ్లుఁడికొటువారి మోముచెర్చి శిరంబుమూరుకొనదు
పదములఁబొట్టిలంబచుతులెత్తైకూఁడనివారి క్రమవృత్తిపెనఁగనీదు

చలచాపలముఁబట్టుకట్టుఁడువారిఁదత్తరంబునఁగుగ్రిచ్చియొత్తుకొనదు॥
తే॥ కాంచనోర్విజయశ్రీలఁజెందదో ప్ర
తాపబాలార్కులనుజూడదయాచుఁడొరి
నౌరతిరుమలరాయబాహాసిపుత్రి
యఖిలలోకాద్భుతక్రీడనతిశయిల్లి॥ ౨౬॥

టీక॥ ఈపద్యమందుఁ దిరుమలరాయనియొక్క బాహాసిని ఖఙ్గపతియైన పుత్రికనుగానధ్యవసించియర్థద్వయమును గలుగఁజెప్పినాఁడు. ఎట్లనిన. కావుకావనువారిక- రక్షించురక్షించుమనువారిని. కరిసి- సమీపించి-తుంగ-ఉన్నతములైన. పయోధర-మేఘములకు. పద-స్థానమైనయాకాశముయొక్క- అంతరంబు-మధ్యప్రదేశమును. చేరంగనీదు-ప్రవేశించునట్లుగాఁ జేయదు. అనఁగానట్టివారిదిహతముచేసి యూర్ధ్వలోకగతులనుగాఁ జేయదనిఖడ్గపరమైనయర్థము. కావుకావురనిపోరుపెట్టి యేడ్చెడు శిశువులను దగ్గిరఁబోయి యున్నతకుచమధ్యప్రదేశమందుఁ జేర్చుకొనదని పుత్రికాపరమైనయర్థాంతరము. ఇక్కడఁబయోధరశబ్దముస్తనపరము॥ ని॥ స్త్రీస్తనాబ్దౌపయోధరౌ॥ అని అ॥ విప్రత- తెరవఁబడిన, అగ్రరదనులై- ముందరిపండ్లుగలవారై. వేళ్లుకొటువారిక- వేళ్లునోటఁగఱచుకొన్నవారిని. మోముఁజేర్చి మొగముకాఁడితాకించి, శిరంబుమూరుకొనదు-శిరస్సునుఛిన్నముగాఁజేయుదనియర్థము. విప్రతాగ్రరదనులై- రాఁబడినముందరిపండ్లుగలవారై, వేళ్లుఁడికొటువారిక- వేళ్లుగుడుచుకొనుబాలకులను-మోముఁజేర్చి-ముఖమునంచి. శిరంబుమూరుకొనదు- మూర్ధాఘ్రాణముసేయదని యర్థాంతరము. పదములఁబొట్టిలంబరువులెత్తైడువారిక- కాళ్ళుతడఁబడఁగాఁబారిపోవువారిని, అనుక్రమవృత్తి వెన్నాడిచనదు-అనుక్రమైనక్రమముగలవృత్తిచేత- వెంటఁదరుముకొనిపోదని యర్థము. తప్పటడుగులుపెట్టి నడచుచున్నట్టి చిన్నవాండ్రననురాగయుక్తమైన వృత్తిచేత వెంబడించిపోదనియర్థాంతరము. చల అనేకవిధములైన- చాపలములక్-చిత్తచాంచల్యముచేత. కట్టుఁడువారిక- కట్టలపైనెక్కుఁబోవువారిని. తత్తరంబునఁగ్రుచ్చియొత్తుకొనదు- త్వరపాటుచేతఁగ్రుచ్చివేయదనియర్థము, బాలచాపల్యముచేతఁబాముకట్టలమీదికిబోవుచున్నబాలురనుగ్రిచ్చి కౌఁగలించుకొనదనియర్థాంతరము. శుభోదయముమీఁదక-శుభకరమైన యభ్యుదయమునతిశయించునట్టులుగానని యర్థము. జననమతిశయించునట్టులుగాననియర్థాంతరము, కాంచనోర్విజయశ్రీలక-విజయసమృద్ధులను బొందదేదాయనియర్థము. విజయలక్ష్ములనుబాలికలను కనలేదాయనియర్థాంతరము. ఎంచఁదో ప్రతాపబాలార్కులను-బాలసూర్యులవంటి ప్రతాపములనతిశయింపఁజేయలేదాయనియర్థము. ప్రతాపములనెడు బాలసూర్యులను-అనఁగాబాలురను. పెంచలేదాయని యర్థాంతరము. ఔర- భళా- తిరుమలరాయబాహాసిపుత్రి-తిరుమలదేవరాయని బాహువునందలియసియనెడు, అనఁగా ఖడ్గమనెడుపుత్రిక. అఖిలలోకాద్భుతక్రీడనతిశయిల్లి-సమస్తలోకములకు నాశ్చర్యకరమైన విహారముచేత నతిశయించును, అనఁగాతిరుమలదేవరాయనిబాహువునందలిఖడ్గమనెడుపుత్రవిజయశ్రీలనెడుకొమార్తెలను ప్రతాపములనెడుబాలసూర్యులవంటికొమాళ్లను గనిపెంచిన బిడ్డలతల్లియయ్యుండి యమను శైశవాల్గుదరణములయందును నభేదాధ్యవసాయముచేతఁ బ్రాప్తమైన బిడ్డలతల్లులయందుఁ గనుపడని చరిత్రచేతను నద్భుతక్రీడయనియావిర్భూతముచేసినాఁడు. కావుకావనుచోఁగ్రహణపరమైన యర్థమందుమధ్యముపురుషైకవచనముగను కమువర్ణకమురావలసినది సూ॥ పరేణాదావికల్పోహిమువర్ణస్యప్రార్థనార్థకే-అనుసద్విరణవచనములమొదటికావుపదముమీఁదహల్లుపరముగుచుండఁగా వైకల్పికమువర్ణకమురాకున్నను- రెండవకావుపదముకద్రుపరముగుచుండఁగా నిత్యము గారావలసినదిగనుకనిక్కడద్యుతసంసారపరవోమువ్ర ప్రాప్తముగుచున్నదని శకింపఁగూడదు. ఎందువలననిన సూ॥ తజ్జాన మాఁచతేశ్వాగమ్యాద్వైతంకుచూర్వధాభవతి అను. నా॥ సూత్రోక్తక్రమంబున నాదధిభావనాలుగువిధములుగలది. అందుని దిగావ్యాక్తి-ఈగ్రావ్యాక్తిపరియోగము తత్తత్స్వభావవర్ణనయందు యుక్తమని యథర్వణాచార్యాభిమతము. ఇక్కడగాంధికీస్వభావవర్ణనయందే కెప్పనాడుగనుకదోషములేదు.

ఉ॥ కీరికీనవాఁకఁబేదనము కేవలగంధములద్రిక్రోటికిం
గరులుడుస్స్వకారప్రకట ఖర్వారువ్యూశ్వేతచ్ఛత్రమునకు
విరసులఁబొందవాల్లనిచేష్ట- భుజంబెదరాతృరంధ్రికి
తిరుమలదేవరాయఁక క్షితిమండలరమణీయనాథువే॥ ౨౭॥

టీక॥ కీరికీఁ-ఆదికరావాహాముకు. అనవాయనవవ త్తితెల్లబడుత- అనియర్థము. ఓపటిగాదిరునుటయనిభావము...

లకిపో త్రికిరికిటికి॥ అని-అ॥ అద్రికోటికిజ్-కులపర్వతములకు- కేవలగండయుగ- అన్నియును బ్రాణసంకటము లేయని యర్థము. గండశిలలని భావము. కరులకుజ్-దిగ్గజములకు- దుస్సహా- సహింపశక్యముగాని. ప్రకట స్ఫుటతరఖకుళాళ్ళు అరంగాగజ్జియని యర్థము. కందూతియని భావము. చక్రికిజ్-శేషాహికి- శ్వేతపు మేను-అరంగాటాళ్లివికచివ దేహమనియర్థము. ధవళదేహమని భావము॥ ని॥ చక్రీజాలికభిత్తిర- కమలాలాజాహాసాభకే॥అని-మే- కాబట్టి. ఈవిరములబొందవాళ్లనని- ఈరాతగొట్టుబాండ్రిను బొండవాళ్లనని.ధరాత్రరంధ్రి- భూకాంత. రమణీమనోభవుజ్-స్త్రీజనమన్మథుడైన శ్రీతిరుమలదేవరాయజగతీరమణుజ్-సంపద్యుక్తుడై తిరుమలదేవరాయప్రభువును. వేడుకజ్-వేడుకచేత-భజించెజ్-సేవించెను.

సీ॥ బహుమహీధరకూటపటలిపాలుగఁ జేసె గంధాంధసింధురఘటల నెల్ల।
శాఖిశాఖాశిఖాచయములఁదగిలించె నమితకోదండదండముల నెల్ల।
శరధికుటుంబిని ఝరుల వెంబడిఁ బంచె రామాకుచాగ్రహారముల నెల్ల।
దుర్దమకర్దమస్తోమంబులోఁ ద్రైచె విజయమంగళశంఖవితతి నెల్ల।
తే॥ దగవరిగ దాని జాముసుద్దండజయప। టిష్ఠ తిరుమలరాయధాటికి జలించి।
పఱచునెడ శత్రుమతి చిరియుమఱువదయ్యె। దత్తదుచితప్రవేశసంధానయుక్తి॥౫౮॥

టీక॥ గంధాంధ - గర్వాంధములైన- సింధురఘటలనెల్లజ్ - గజఘటలనన్నిటిని - ఘటయనగా బంద్రెండేనుగుల గుంపు- బహుమహీధరకూట - అనేకములైన పర్వత శిఖరములయొక్క - పటలిపాలుగజేసెజ్ - సమూహములపాలగునట్లులుగా జేసెను - అమితకోదండ దండలనెల్లజ్ - మితములేనివింటిబద్దలనన్నిటిని - శాఖి - వృక్షములయొక్క - శాఖా- కొమ్మలయొక్క, శిఖా- అగ్రములయొక్క, చయములజ్- సమూహములయందు, తగిలించెను-సక్తములుగాఁజేసెను, రామా-భార్యలయొక్క, కుచ-స్తనములయందలి, అగ్ర- శ్రేష్ఠములయిన, హారములనెల్లజ్- ముత్యాలహారములనన్నిటిని. శరధి-సముద్రునియొక్క-కుటుంబిని- భార్యలయిననదులయొక్క, ఝరుల వెంబడిజ్- ప్రవాహముల వెంబడి, పంచెజ్-పంపెను, విజయ జయప్రయుక్తములయిన, మంగళ-శుభకరములైన, శంఖ- శంఖములయొక్క, వితతినెల్లజ్-సమూహమునంతయు, దుర్దమ-సహింపఁగూడని, కర్దమస్తోమంబులోజ్- బురదరొంపిలో, ద్రైచెజ్-పడవైచెను. నిజాముతు-నిజాంఛాసుఁడు, తగవరిగదా-మర్యాదగలవాడుగదా- ఏమనిన, ఉద్దండ- పరాక్రమప్రయుక్తమైన, జయ-విజయమందు, పటిష్ఠ- సమర్థుఁడైన, తిరుమలరాయ-తిరుమలదేవరాయలయొక్క, ధాటికిఁజలించి- దాటికిఁజంచలించినవాఁడై॥ ధాటీలక్షణము॥ శత్రుసేనావమర్దాయసద్యస్సుభటఘాటకైః। విజిగీషాప్రవృత్తిర్యాసాధాటీతినిలిద్యతే। పఱచునెడజ్-పారిపోవునప్పుడు, శత్రుమతిచిరియు-తనసామర్థ్యము మతిజిపోయినను, తత్తత్-వానివానియొక్క, ఉచితప్రవేశ- తగినట్లుగాప్రవేశించుటయొక్క, సంధాన-కూర్పుటయందలి, యుక్తిజ్- ఉపాయమును, మఱువఁదయ్యెజ్- విస్మృతినొందఁడాయెను, అనఁగా దిరుమలదేవరాయని దాడికినిలువలేక పారిపోవునప్పుడేనఁగులను బర్వతశిఖరములకైపారదోలి, వింటిబద్దలు చెట్లకొమ్మలకుదగిలించి భార్యలయొక్క ముత్యాలహారములుబురదలోవైచిపోగానదివేలాగుననుండెననిన వానివానిజన్మస్థానములయందు వానివానిని బ్రవేశపెట్టుట యుచితమని విచారించి ప్రవేశపెట్టినాడనునట్లుగానుండెనట. ఏనుగులు పర్వతములయందు జన్మించుటయును వింటిబద్దలు వృక్షశాఖలచేతఁజేయఁబడుటయును ముత్యములు జలధియందుఁబుట్టుటయును లోకంబునఁబ్రసిద్ధంబకదా.

చ॥ తిరుమలరాయశేఖరుని ధీరచమూభటరాజిభీ।
కరయవనేశ్వరప్రహిత ఖానబలంబులఁజక్కుసేయుని।
ద్ధరఁ బెనుగొండకొండలును దద్విపచర్మకపాలమాలికా।
పరికరభూషితంబులయి యవ్విధిఁ గాంచె గిరీశభావముజ్॥౫౯॥

టీ॥ తిరుమలరాయశేఖరుని-తిరుమలదేవరాయశ్రేష్ఠునియొక్క, ధీర-ధైర్యయుక్తమైన-చమూభటరాజి- సేనాభటసమూహము-అజి-యుద్ధమందు-భీకర- భయంకరమైన-యవనేశ్వరప్రహిత- యవనేశ్వరులచేఁ బంపఁబడిన్ ప్రభువులచే బంపబడినట్టి ఖానబలంబుజ్-తురకలఫౌజులను-చక్కు-సేయుజ్-ఖండింపఁగా- ఇద్ధరజ్-ఈభూమియందు- పెనుగొండకొండలు- పెనుగొండసంబంధమైనకొండలు-మదద్విప- మదపుటేనుఁగులయొక్క, చర్మ చర్మములును- కపాలమాలికా-కపాలమాలికలును నునట్టి-పరికర-అలంకారసామగ్రిచేత- భూషితంబులయి- అలంకరింపఁబడినవియై గిరీశభావముజ్- గిరీశుఁడనగా శివుఁడు దనశావమునని యర్థము. పర్వతరాజత్వమువని భావము॥ ని॥ గిరిశో గిరిశో వ్యాఘ్రః అని-అ॥ [illegible]

ను-మదద్విపచర్మకపాలమాలికా పరికరభూషితత్వము గిరీశునకును బెనుగొండలకును సమానధర్మము. అనఁగా దిరుమలదేవరాయనిసేనాభటులు తురకలయొక్క-ఏనుఁగులబలములను సంహరింపఁగా బెనుగొండలపైనేనుగులయొక్క చర్మములును దలలొక్కపుఱ్ఱెలును బడియుండుటచేత నాకొండలు గజచర్మకపాలమాలికాధరుఁడైన రుద్రునివలెనుండెనని తాత్పర్యము.

సీ॥ కప్పువాటింపదు గగనమధ్యంబుపై నుబ్బొంగు పృథులపయోధరముల।
నలఁతనొందదు వినిర్మలసుధాధామకో పరిసమారోహవైభవమునందు।
నడఁబాటుఁబూనదు సత్తమరసజ్ఞాస్థాన వాటిఁ బాటిలు నాట్యపాటవమున।
శ్రమమునొందదశేష కమలాకరాభోగతరణకేళిమహోద్యమమునందు।
తే॥ నసుపమాకల్పపరిపూర్తి నతిశయిల్లు। ననిశని స్తంద్రగతిఁ బొల్చు నఖిలభువన।
గర్భగౌరవమేరీతిఁ గాంచెనొక్కొ। వీరతిరుమలరాయభూవిభుని కీర్తి॥౬౦॥

టీక॥ ఈపద్యమందుఁ దిరుమలదేవరాయని కీర్తియందలి స్త్రీలింగసార్వస్యముచేత నాకానొక గర్భిణీస్త్రీత్వారోపణము చేసి యర్థద్వయమునకు నభేదాధ్యవసాయముగాఁ జెప్పినాఁడు. ఎట్లనఁగా, వీరతిరుమలరాయభూవిభుని కీర్తి- వీరుఁడైన తిరుమలరాయనికీర్తియనెడు స్త్రీ, అఖిలభువన- సమస్తప్రపంచమనెడి, గర్భ-గర్భముయొక్క, గౌరవముజ్-భారమును, ఏరీతిఁగాంచెనొక్కొ-ఎట్లుపొందినదో గాని, గగనమధ్యంబుపైజ్- ఆకాశమధ్యమందు, ఉబ్బొంగు- అభివృద్ధియగు, పృథుల విస్తారమయిన పయోధరములజ్- మేఘములచేత, కప్పువాటింపదు- నల్లబడదు కీర్తిపరమైనయర్థము. కీర్తి నిరుపాధికస్వచ్ఛవస్తువగుటచే సంపర్కదోషముచేత సోపాధికముగా నేరదని భావము, గగనమధ్యంబుపైజ్- గగనమువలె సూక్ష్మమైన మధ్యప్రదేశముమీఁద, ఉబ్బొంగు పొంగుచున్న, పృథులపయోధరములజ్- పీనస్తనచూచుకములయందు ఇక్కడ తృతీయాసప్తమ్యర్థములగుండుద్వితీయ వచ్చినందుకు॥ న॥ అన్యస్యాపి ద్వితీయాదేశశ్చేచ్ఛాన్యా॥ అని-న॥ కప్పువాటింపదు- నైల్యమును వహింపదని గర్భిణీస్త్రీపరమయిన యర్థాంతరము. గర్భిణి సూక్ష్మమధ్యత్వము నాశ్చర్యమేయని తెలియవలయును. వినిర్మల-మిక్కిలియు స్వచ్ఛమయిన, సుధాధాముక-చంద్రునియొక్క, ఉపరి-మీఁదికి, సమారోహ- వ్యాపించుటయొక్క, వైభవమునందుజ్. వేడుకయందు, అలఁతనొందదు-వెనుకదీయదని కీర్తిపరమైనయర్థము. వినిర్మల-మిక్కిలియు తెల్లనైన, సుధాధామక-సున్నపుగచ్చు చేసిన సౌధములయొక్క, ఉపరి-మీఁదికి, సమారోహ-ఎక్కుటయొక్క, వైభవమునందుజ్- విలాసమందు. అలఁతనొందదు-ఆయాసమును బొందదని గర్భిణీపరమయినయర్థాంతరము. ఉత్తమ-సత్పురుషులయొక్క, రసజ్ఞా జిహ్వయనెడు, ఆస్థానవాటిజ్-ఆస్థానప్రదేశమునందు. పాటిలు బ్రవర్తించుచున్న-నాట్యపాటవమునజ్-నటించు నేర్పునందు- అనఁగా గొనియాడఁబడుటయందనుట. నడఁబాటుఁబూనదు విపర్యాసమును వహింపదనియర్థము॥ని॥ రసజ్ఞా రసనా జిహ్వా। అని-అ ఉత్తమ- శ్రేష్ఠులయిన. రసజ్ఞ- శృంగారాదిరసములగు తెలిసినవారియొక్క. ఆస్థానవాటిఁబాటిలు-సభాస్థలియందు బ్రవర్తించుచున్న. నాట్యపాటవమునజ్-తాండవనైపుణ్యమందు. నడఁబాటుఁబూనదు- శ్రమచేతఁ దడఁబడదని యర్థాంతరము. అశేష- సమస్తమయిన. కమలాకర- కమలమనఁగా నుదకము-దానికి నాకరములగు సముద్రములయొక్క, ఆభోగ- పరిపూర్ణతయొక్క. తరణకేళి-దాటుటయను క్రీడయొక్క మహోద్యమమునందుజ్-అధిక ప్రయత్నమునందు. శ్రమమునొందదు కష్టముఁజెందదని యర్థము. అశేష సమస్తమయిన. కమలాకర-సరోవరములయొక్క. అభోగ- పరిపూర్ణతయొక్క. తరణకేళి- జలక్రీడావిహారముయొక్క, మహోద్యమమునందుజ్ అధికప్రయత్నమునందు. శ్రమమునొందదు-ప్రయాసపడదనియర్థాంతరము॥ ని॥ కబలంకమలం జలమ్॥ అని-అ॥ అనుపమ- సమానరహితమయిన. ఆకల్పపరిపూర్తిజ్- కల్పపర్యంతపరిపూర్ణతచేత. అతిశయిల్లు- అతిశయించునట్టిదనియర్థము. ఆకల్పమనఁగా నలంకారమని స్త్రీభరణమాల్యాద్యలంకారపరిపూర్తిచేత నతిశయించునని యర్థాంతరము॥ ని॥ ఆకల్పవేషౌ నైపథ్యమ్॥ అని-అ॥ అనిశ-ఎల్లప్పుడును. నిస్తంద్రగతిఁ బొల్చును- నిరుపద్రవగతిచేతఁ బ్రకాశించునని యర్థము. తొందరలేనిందుకు చేతఁ బ్రకాశించునని యర్థాంతరము. అనఁగా వీరతిరుమలరాయని కీర్తికాంత యఖిలభువనగర్భభారమును వహించి గర్భిణియైయుండియు సమస్తకములందు నైల్యమును వహింపక సౌధారోహణము మొదలయిన గర్భిణీవ్యతిరిక్తధర్మములచేతఁ బ్రవర్తించెను గనుక నాగౌరవము నెట్లు పొందెనో యనుట. తిరుమలదేవరాయని కీర్తి మేఘమండలమునావరించి చంద్రమండలము నతిక్రమించినదియు సత్పురుషులచేతఁ బొగడఁబడుచున్నదియును సముద్రములనుదాటిపోయినదియును బ్రహ్మకల్పపర్యంతము నిలిచియుండునదియును సార్వకాలమందు నిరుపద్రవగతిచేతఁ బ్రకాశించునదియు నైనదని తాత్పర్యము.

మ॥ ధరనవ్యాలనరేంద్రరాయరుబద్ధముకు ప్రాప్తకల్యాణకో సేయునా।

స్థిరయుల్లాసకీర్తియానాయిటు శ్రీనారాయణ ।
దురపహాస్యా ప్రసినశాసనాతురమణ్యా ॥
స్థిరకృత్తి పృథుశాశ్వతంబులగుదు శ్రీగనదేవ్యంబునీ॥

టీ॥ ఇదువణిజులవర్ణించినాడు॥ చెలిపులిగూడమహానుపమి- చెలి,మిత్రుడైనహరియొక్క- పులిగూడు-భిక్షాన్నమును మా నుపమి-విముఖింపలేనట్టి-శ్రీమునక్ దుబేరుని-కాదని- నిందించి ఇకర-పశ్రీదశబ్దముసాభిప్రాయము- పురీకిరాటముల్-పురీ-అధిష్ఠా నపురమందలి కిరాటముల్-కోమట్లు- మణీవిపణి-మణిపిపణి- విత్తమ్మధూయిమ్మనులైనయాంగడివీధులయందలి- తపనీయరాశి- సువర్ణరాసులయొక్క-పేశలరుచి-సిద్ధపుకాంతిచేతను-కోటికోటివిలసద్ధ్వజకోటిక్- కోటికోటి-ప్రతికోటిధనముదును-విలస త్-ప్రకాశించుచున్న-ధ్వజకోటిక్-పగడబసమూహముచేతను- మిత్రునకు-యోజ్వలవసుజేయుక్- మిత్రుని-స్నేహితుడైనసూ ర్యుని-అత్యు అక్షయములేని-ఉజ్వల-ప్రకాశమానమైన-వసు ధనముగలవానిగాను- చేయుక్-చేయుటకును-మిత్రకసు- సంప దకైనఘనావరోధముల్- అతనిధనసంపదకువచ్చిన ప్రజలవిరోధమునుపోగొట్టుటకును-నేర్తురు- సమర్థులౌదు రనియర్థము- అనగానిష్టావ్యాప్తపరిహారరూపఫలద్వయసంపాదకులౌదురనుట. సువర్ణరాసులయొక్కసిద్ధమైనకాంతిచే తను-అత్యుజ్జ్వలవసుజేయుననగానతడు ధనవంతుని జేయును.- రశ్మికిప్రాప్తమైనఘనావరోధముననగా మేఘావరోధనము ను-కోటికోటివిలసద్ధ్వజకోటిచేత ననగాధ్వజపటజనితవాయువులచేతబోగొట్టనేర్తురనిభావ॥ అనగానాపట్టణమం దుంకోమట్లుసూర్యమండలమేఘమండలములపర్యంతమును వ్యాపించియుండు సువర్ణరాసులును ధనరాసులునుగలిగి కుబే రునిదిరస్కరించుచున్నారని తాత్పర్యము- అత్రకిరాటానాంకుబేరాపేక్షయావిశేష గుణాదాధిక్యతిరేకాలంకారః॥

మ॥ బలిచూడామణునందువిష్ణుపదజుల్పాటించుధాన్యంపుది। ప్పలుచంద్రామృతసాం
ద్రసేకమునబైపైమోసులెత్తంగత। తల్లమాంకూరముమేయుచున్నవెలచింకల్నా
రివారింపవా। రలదోబుట్టువుగంగపద్మముఖరిగ్భృంగనాదార్భటిన్॥ ౯౯॥

టీ॥ బలిచూడామణులు-బలవంతులలోశ్రేష్ఠులైనవారనియర్థము,శూద్రులువిష్ణుపదజులగనుకబలిచక్రవర్తిశిరోభాగ మువిష్ణుపాదాక్రాంతమైయుండుట దానికిచూడామణులనిప్రకారాంతరము, విష్ణుపదజుల్-శూద్రులు-అందుక్- ఆపట్టణమం దు-ఇదితత్రార్థకమైనపదము. సాశ్రయాన్తాశ్రయాపి స్వాత్త్రార్థగతశంకవమియనియర్థవ్యము- పాటించు- రచింపబడిన- ధాన్యంపుదిప్పలు-ధాన్యరాసులు. చంద్రామృతసాంద్రసేకమునక్- చంద్రసంబంధియైనయమృతముయొక్కదట్టమైనతడుపు టవల్లను-పైపైరిమోసులెత్తంగక్-పైపైమొలకలెత్తగాను-తల్లమాంకూరముమేయుచున్న-తత్కలమాంకూరము- అవరి యొక్కపైరును- మేయుచున్న-మేసెడి- నెలచింకక్-చంద్రునిలోనున్నజింకను- వారలతోబుట్టువు- ఆశూద్రులకుతోడబుట్టిన దైన-అనగాశూద్రులును గంగయునువిష్ణుపాదమందుపుట్టిరిగనుకవారలతోబుట్టువనిచెప్పినారు. గంగ-అక్- పద్మముఖ రిగ్భృంగనాదార్భటిక్-పద్మముఖ-పద్మములనెడుముఖమువలననుండి-నిర్గత్-బయలువెళ్ళుచున్న- భృంగనాద-తుమ్మెద లయొక్కఝంకారమనెడు-ఆర్భటిక్-రంతుచేతను-సారెక్-మాటిమాటికి- నివారించుక్-మేయకుండచేయును. అనగానాప ట్టణమందుండుశూద్రులుపండించుధాన్యపురాసులుచంద్రమండలమునంటియున్నవనిఫలితార్థము.

చ॥ పరబలభంగచంగములభంగురతుంగమతంగజంబుల। వ్వారిబరికీర్ణకణపుటపూ
రితఘూర్ణితదానలాహరిక్। విరియగవోవుమేఘములునింగిదొలంగితదంఘ్రియూల
ముల్।శరణమునందటోలునవిశంబుపదంబుమదంబుపేరిటన్॥ ౧౦౦.

టీ॥ పరబలభంగచంగములు-పరబల-శత్రుసైన్యములయొక్క, భంగ-భంగక్రియయందు-చంగములు-సమర్థములైనవి యు, అభంగుర-జయవిపర్యాయములేనివినైన తుంగ- అత్యున్నతములైన-మతంగజంబులు-ఏనుగులు, అప్పురిక్- ఆపట్టణమందు- వ్యాకీర్ణ అంతటవ్యాప్తమైన-కర్ణపుటపూరిత- కర్ణద్వయముచేతనింతింపబడిన- ఘూర్ణితర- అప్పుడిక్కైన- అల-వాయు వులయొక్క,ఆవారిక్ప్రసారముచేత-విరియగక్ - విచ్చిపోవునట్లుగా-తోలక్-పారగొట్టగాను- మేఘములు-మొయిళ్ళు-నిదిరు

దొరంగి-ఆకాశమును విడిచి, తదంఘ్రిమూలములన్- ఆయేనుగులయొక్క పాదమూలములను- శరణమునందఁబోలుజ్- శరణు జొచ్చియుండఁబోలును-ఏలాగనిన-అనిశంబు-నిరంతరమును- పదంబుమదః బుఁ పేరిటజ్- పాదములవలనఁ బుట్టు మదము- జైపవం నశరణమునందఁబోలునని సంబంధము. ఏనుగులకుఁ గపోలద్వయాదులైన యేడుమిడిస్థానములయందుఁ దెనిమిదిమదములు పుట్టుచున్న వనియు నందు పాదములయందు మేఘమను మదము పుట్టుచున్నదనియు బ్రమాణము. శ్లో॥ దానం కపోలయోస్సిద్ధూరత్రఁ ష్కైష్వన్ని త్యోస్తు సాగరః। కరాగ్రే శీకరస్సిక్త్వా స్తనాగ్రే మేహనేనుకః॥ హృదయే కుమార సలిలం మేఘస్తు చరణ ప్రజే। సప్తజ్ఞయా ష్వమదా హ్యా తేజాయుంతో భద్రదంతి నామమనియమరశేషము॥ అనగా నా పట్టణమందలి యేనుగులు మేఘమంతలపర్యంతమైన పొడవు గలిగియున్నవనిఫలితార్థము.

మహాస్రగ్ధర॥ పరధూభృత్ప్రాప్తి సక్ధింబడు రవిహరులం బ్రౌఢిఁ బాటింప వెండుజ్ । సరిగా
దద్ధిక్కృతుల్ సైఁ తకరవిహారిత్వై చాయుఁటజ్ రానఁ దంచుం। జరణోద్యద్ధూళి
దద్వ్యాసతవగు హరియుజ్ సప్తి గా బాధధారా । స్ఫురణం బెవింతయుంచుం
బుసహరులున గుంబూణజాధారా సమృద్ధిజ్॥ ౧౦౮॥

టీక॥ ఈ పద్యములో నధిష్ఠానపురనుందలి యశ్వములను వర్ణించినాఁడు హేలాగనిన-రరిహరులు- [illegible] బంధులైన గుఱ్ఱములు- పరభూభృత్ప్రాప్తిని- శత్రురాజప్రాప్తికలన భయపడి, అబ్ధింబడు-సముద్రములో బడునట్టి- [illegible] నుఁజ్-సూర్యాశ్వములను ప్రౌఢిజ్-ప్రౌఢిమచేతను-సరిగాజ్- తమకు సమానమౌనట్టుగా- వెండుజ్-ఏసమయము [illegible] పాటింపవు- తలపవు, అనఁగా సూర్యాశ్వములప్రాప్తిచేతను సముద్రములో మునుగుచున్నవని భావము, తద్ధిక్కృతుల్ సైఁ పక- తనగుఱ్ఱములయొక్క-యవమానములను సహింపక-రవి-సూర్యుడు-హరిన్నై-తానుగుఱ్ఱమై- చాయజ్ రాను-పోలికకు రాజాడగాను, రణోద్యద్ధూళి- గొరిసెలచే నెగురుచున్నపరాగముచేతను- అడంచుజ్-అణచివైచును అనియర్థము, సూర్యుఁడు హరియనెడు నామముగలవాఁడనియును లేక సంజ్ఞాదేవినూరడించుకొరకు నశ్వమై వాఁడనియును మధ్యాహ్నసమయమందు నీటక్రిందికివచ్చి జలపానార్థమై వచ్చుగుఱ్ఱములయొక్క-ఖురమూళిచేత నాచ్ఛాదితుఁడౌచున్నాఁడనియును భావము, తద్వ్యాసతదగు- సవితృమండలమధ్యవర్తినారాయణయనియుః ఏదిగను నాసూర్యునియందలి నివాసముచేతనొప్పుచున్న, హరియుజ్-విష్ణుదేవుడును, సప్తిగాజ్- సూర్యేతరసాకారమును సహింపక తానుగుఱ్ఱముగాగాను, పాదధారాస్ఫురణం బెవిందయంచుజ్- ధారయనగా ఆస్కందితము-దౌరితకము-రేచితము-వల్గితము ప్లుతము అనెడుగతిభేదములకు పేరు. ఆస్కందితం దౌరితకం రేచితం వల్గితం ప్లుతం గతయోమూః పంచధారాయనియమరము. పూర్ణతలేక పొటిక పాలయిరధారాస్ఫురణమేమియాశ్చర్యమనియంచునిచట చాడశబ్దము చతుర్థాంశవాచకము. పాదరశ్మ్యంఘ్రితుర్యాంశాయనియమరము. పూర్ణ ధారాసమృద్ధిజ్- సంపూర్ణమైనధారాసమృద్ధిచేతను-నగజ్- పరిహాసముచేయునని యర్థము - విష్ణుదేవుఁడు హయగ్రీవమూర్తియై నాఁడనియును బాదమందు గంగాజలధారాస్ఫురణముగలవాఁడనియును భావము. అనగా నధిష్ఠానపురమందలి గుఱ్ఱములు సూర్యాశ్వములు మొదలైనవానిని దిరస్కరించిన వేగముగలవనిఫలితార్థము. అత్ర సూర్యాశ్వానాం సముద్రపతనం ప్రతిశ్లేషానుగృహీతపరరాజప్రాప్తిశ్లేషహేత్వవర్ణనాద్ధేతూత్ప్రేక్షా తథా సూర్యనారాయణయోరశ్వభావాలంబనం ప్రతినిజాశ్వపరిభవాసహత్వసూర్యమండలనివాసయోస్సశ్లేషహేత్వవర్ణనాద్ధేతూత్ప్రేక్షా ద్వయం- అనయోరంగాంగిభావేన సంకరః, మహాస్రగ్ధరాలక్షణము. ఆసదుద్యత్క్రిః లలితగుణగణాలంకృతాంగా సతానస్థవరాగంబుల్మహాస్రగ్ధరకువసుమునిస్థానవిశ్రాంతి మెప్పుజ్॥

మ॥ అలఘుస్యందనకోటివీటిమణిరథ్యావాటికాహాటకా। కలితక్షోణులనేగుచోఁ జటు
లచక్రక్షుణ్ణతక్షోదముల్। కలయంబర్విసుపర్వలోకనదిలో గాంగేయపంకంబుజో।
బ్బిలజేయందఱు వైజనించియచటన్ బెంపొందు హెంబామరల్॥ ౧౦౭

టీక॥ అలఘుస్యందనకోటి- అధికమైన రథసమూహము-వీటి- పట్టణముయొక్క-, మణి-రత్నమయములైన, రథ్యావాటికా- రథ్యయనగా రథములకు హితమైన మార్గము దానియొక్క-శ్రేణియందలి, హాటకకలితక్షోణులన్, సువర్ణమయములయినకట్టడపు నేలలయందు ఏగుచోజ్ - పోవుచున్నసమయమందు, చటులచక్రక్షుణ్ణతక్షోదముల్- చటుల-చంచలములయిన, చక్ర- బండికల్లులచేతను, క్షుణ్ణ- నలిగిన, తక్షోదముల్- ఆబంగారపుచూర్ణములు, కలయంబర్వి- అంతటగలయు భ్రాకి, సుపర్వలోకనదిలోం- దేవతానదియయినయాకాశగంగలో, గాంగేయపంకంబుజొబ్బిలజేయజ్ - బంగారుబురదగాఁ బెయుగున్నట్లు చేయగా, తపనీయంకాతకుంభం గాంగేయంభర్మకర్బురమనియమరము, తరువైజనించి-అటపుట్టినట్టి

చి, అచటజ్- ఆయాకాశగంగయందు, హెంబామరల్- బంగారపుకమలములు, పెంపొందుజ్- వృద్ధిఁ బొందుచుండును, ఈవరథములకు రథలిశక మౌలు సువర్ణమయములగు వీథులయందు పోవుచుండగా చక్రముల చేత నాధూళులు బడేగజ్ గంగోదకమెగర కుయుండబలిబంగారపుపంకమును దొంటిపసిఁ డిగా నందుబుట్టు బొండామరలు పూర్వముకంటె విశేషించి తనుకుగా బుట్టుచుండునని తాత్పర్యము, అత్ర రథ్యాగాఁగాహాకాశగంగాసధివ్యాప్త్యసంబంధేపి సంబంధోక్తేరతిశయోక్తిరలంకారః॥

క॥ అప్పురినాట్యశాలల। జొన్నఁగుమురజములరవళిచే నటియుంచుజ్।
గన్నియలకన్నమున్నుగ। బన్నఁగఘుక్తతులు దృష్టిపాత్రములగుదుజ్॥ ౧౦౩॥

టీక॥ అప్పురిజ్- ఆయధిష్ఠానపురసంబంధులయిన, నాట్యశాలల- నాటకశాలలయందు, జొన్నఁగు- ఒప్పిదమౌచున్న, మురజములరవళిచేజ్- మృదంగములయొక్క-నాదముచేతను, కన్నియలకన్నమున్నగజ్- నాట్యము చేయుచుండగా లసికనైపవచు లకంటె ముందు గానే, పన్నగఘుక్తతులు-పన్నగభుక్ నెమళులయొక్క-, తతులు-సమూహములు, దృష్టిపాత్రములగుదుజ్-దర్శనయోగ్యములౌచును, దృష్టి సదృశములైన చిహ్నములతోఁ గూడిన ఱెక్కలుగలవౌమననియర్థద్వయము, నటియుంచుజ్-నాట్యము సేయును, నెమలియీకలమీదగన్నులవంటి పొడబుగలిగియుండుట ప్రకటము. మృదంగధ్వనియందు మేఘధ్వనిభ్రాంతిజనియించి నెమళ్ళు నటియించిన వనిభావము. ఇందు గన్నియనువదికంటె పంచమికి బ్రత్యామ్నాయము సుని యెఱుంగునది. అత్ర మురజరవే ఘనఘోషజనితభ్రాంతి ప్రతీత్యా భ్రాంతిమదలంకారః ॥ సచ నటనరూపకార్యసిద్ధ్యంగతయా గుణీభూతః॥

ఉ॥ చందనగంధులిందుమణిసౌధతలంబుగ నొక్కిసల్పగా। నందలిదివ్యచిత్రములయం
దొకరైఁ యనిమేషభామినుల్। కందళితాద్భుతస్ఫురణగన్గొని తన్నటనాంతగీతని।
ష్యందనజీవచిత్రములసందడి నేగుదురప్పురంబునజ్॥ ౧౦౪

టీక॥ అప్పురంబునజ్-ఆయధిష్ఠానపురమందు, చందనగంధులు- స్త్రీలయందు, ఇందుమణిసౌధతలంబులజ్-చంద్రకాంతమణినిర్మితములైన మేడలయందు, గొండ్లిసల్పగాజ్- నాట్యము సేయగాను, అందలిదివ్యచిత్రములయందొకరై- ఆమేడలయందలిదివ్యములైన చిత్రప్రతిమలయందు దామునొకచిత్రప్రతిమలవలెనేయున్నారై, అనిమేషభామినుల్- రెప్పపాటుతేసిదేవతాస్త్రీలు, ఇక్కడదేవతాస్త్రీలు రెప్పపాటులేనివారు గనుక రెప్పపాటులేని చిత్తరవుబొమ్మలలో గలసి యేర్పడరాకయుండిరనియాశయము. కందళితాద్భుతస్ఫురణజ్- కందళిత- చిగిర్చుచున్న, అద్భుతస్ఫురణజ్-ఆశ్చర్యస్ఫూర్తిచేతను, కన్గొని-ఆయాటనుజూచి, తన్నటనాంతగీత- తన్నటనాంత- ఆనాట్యావసానమందలి, గీత- గానామృతముయొక్క-, నిష్యంద ప్రసరణముచేతను, సజీవ-ప్రాణయుక్తములయిన, చిత్రముల- చిత్తరవుబొమ్మలయొక్క-, సందడిని- నడుమను, ఏగుదురు- పోదురు, అనగా నాపట్టణము దలిమేడలు స్వర్గమునంటియున్నవనియు నక్కడనున్న స్త్రీలయొక్క నాట్యము స్వర్గస్త్రీలకు సహితమువింతమై కనబడుచున్నదనియు నానాట్యమందు జరుగు గానరసమందచేతనములను సచేతనములుగాఁ జేయు సామర్థ్యముగలిగియున్నదనియు తాత్పర్యము . గానరసముచే శిలలుకరగుటకవిసమయము అత్రాప్సరసాం చిత్రాపేక్షయా విశేషానుపలంభవర్ణనాత్ సామాన్యాలంకారః సామాన్యం యది సాదృశ్యాద్విశేషో నోపలక్ష్యత ఇతిలక్షణాత్॥

చ॥ ఒనరుబురాధిరాజమున నుజ్వలవజ్రకలాపగోపురా। గ్రనిహిత హేమకుంభములు
గాంగహిరణ్మయకంజముంజు మం। దనరగ నిక్కి దిక్కరులతండము తుండము సాదు
నంటును। చిన వెలిబొమ్మలో యనగజిత్రితసాంద్రమృగేంద్రరూపముల్॥ ౧౦౫

టీ॥ పురాధిరాజమునజ్- అధిష్ఠాననగరశ్రేష్ఠమునందు, ఉజ్వల కుంభములు. ఉజ్వల-ప్రకాశమానములైన, వజ్ర-వజ్రములయొక్క-, కలాప- సముదాయముతోఁ గూడిన, గోపుర- బహిర్ద్వారములయొక్క-, అగ్ర- అగ్రభాగములయందును, నిహిత-ఉనుపబడిన, హేమకుంభములు- బంగారపుకలశములు, గాంగహిరణ్మయకంజమంజిమజ్- గాంగ-ఆకాశగంగాసంబంధులయిన, హిరణ్మయకంజ- సువర్ణకమలములయొక్క-, మంజిమజ్ - సౌందర్యముచేతను, అనగా సువర్ణకమలములవలెను, తనరగజ్-ఒప్పుచుండగాను, నిక్కి- మైకెనుబికి-దిక్కరులతండము- దిగ్గజములయొక్క-సమూహము, తుండము సాచునంచుజ్- తుండములు చాచిపట్టబోవునని , ఏనుగులు తుండములతో గమలములు బట్టి తుంచివైచు సంప్రదాయము గలదు గనుక సువర్ణకమలభ్రాంతిచేతబట్టి తుంచబోవునని తాత్పర్యము . ఉంచిన వెలిబొమ్మలో యనగజ్ - నిలిపిన బెదురుజంత్రపురూపములో యన్నట్లుగా, చిత్రితసాంద్రమృగేంద్రరూపముల్- చిత్రించినట్టివైన సింహరూపములు, ఒనరుజ్ ఒప్పుచుండును, అనగా గోపురాగ్రసువర్ణకలశములు గోపురస్థాపితములయిన వజ్రమణులయొక్క- తెల్లనికాంతులుచేత స్వచ్ఛమైనయాకాశగంగాజలము

లవై ప్రకాశించుసువర్ణకలశములవలెను దేవనదియు కలశములు గ్రహములను మించియుండెనని తాత్పర్యము. అత్రగోత్రాగ్రనిహితసువర్ణకలశానాం ఆకాశగంగామలత్వేనోత్ప్రేక్షా. సామ్యరూపోత్ప్రేక్షాలంకారః - తత్రసింహాగ్రపతిమస్తోపరిస్వర్గద్విజకరప్రసారణనిమిత్తఫలకత్వేనోత్ప్రేక్షా. సాధ్యలోత్ప్రేక్షా॥

సీ॥ ఘనులఁ గొండలపాలుగా జేసినకొఱంత ద్విజరాజునైనను గుందించుకొనుచు । కువలయంబుదివంబుగూల్చునాదికిబం
ధుజీవమూహోదిగా జేయునిసడి । కల్యాణగోత్రంబు గరిమవంచినదూఱు సరసులనింకించు పరుసదనము। దానికల్వ
సులక్ష్మిబూనజేయనిట్టు తమ్ములబంకాప్తి నార్చునగడు। నలువవారించుకొనిమొదవన్నుగరసతుల। సెజ్జికురులును
ముగ్ధమోములు నిడుదకన్ను! అలతిమోవులు బిగిగుబ్బలరిదినాభు।అలరులొడలును మృదుపదంబులనొనర్చి॥ ౧౦౬

టీక॥ ఘనులఁ గొండలపాలుగా జేసినకొఱంత — ఘనులనగా మహాత్ములను మేఘములను, మహాత్ములైనవారిని కొండపాలు సేసి నలతపడవయని యర్థము, మేఘములను బర్వతములయందు వ్యాపింపజేసి నాడని భావము. ద్విజరాజునైనను గుందించుకొనుచు — ద్విజరాజనగా బ్రాహ్మణోత్తముడును జంద్రుడును, బ్రాహ్మణోత్తముని నెల్లకాలమును విచారపడజేసిన వాడనియు యర్థము, చంద్రుని బ్రతిపక్షమందు మనుగ్ర్శింపజేసి నాడని భావము, కువలయంబుదివంబుగూల్చునాదికి — కువలయమనగా భూవలయమును గలువయును, భూవలయమును బ్రతిదినమును గూలిపోవునట్లు చేసిన యపవాదమనియర్థము, కలువలను దివాభాగమందు ముకుళింపజేసినాడని భావము. బంధుజీవమూహోదిగా జేయునిసడి — బంధుజీవమనగా బంధుజనజీవము మంకెనపువ్వును, బంధుజనులజీవము సంతోషము గలవానిగా జేయకపోయిన నిందయనియర్థము. మంకెనపువ్వును బరిమళహీనముగా జేసినాడని భావము. కల్యాణగోత్రంబు గరిమవంచినదూఱు - కల్యాణగోత్రమనగా మంగళకరమైనవంశమును గాంచనాచలమును, మంగళకరమైనవంశముయొక్క గౌరవముపోగొట్టిన దూషణమని యర్థము. కనకాచలముయొక్క యౌన్నత్యమును వహించిపిడుకువిల్లుగా జేసినాడని భావము. సరసులనింకించుపరుసదనము - సరసులనగా రసజ్ఞులును సరోవరములును- రసజ్ఞులైనవారిని దగ్గుపరిచిన పరుషత్వమనియర్థము. సరోవరముల నెండకాలమందు నింకిపోవునట్టు చేసినాడని భావము. దానికల్వసులక్ష్మిబూనజేయనిట్టు - దానియనగా దాతయును ఏనుగును, కలనగా హస్తమును గజతుండమును, వసులక్ష్మియనగా ధనసంపదయును కాంతిసంపదయును, దాతయొక్క హస్తమును ధనసంపదను వహింపజేయకపోయిన రద్దియనియర్థము. ఏనుగుతుండము కాంతిసంపదను వహింపజేసినవాడుగాడని భావము. తమ్ములబంకాప్తి నార్చునగడు - తమ్ములనగా సోదరులను దామరలును, పంకమనగా బాపమును బురదయును, సోదరులను బాపమును బొందించినరవ్వయనియర్థము. తామరలను బురదపాలుజేసినాడని భావము. నలువ- బ్రహ్మదేవుడు- తన్నుగరసతుల- ఆయనిష్టానపుర స్త్రీలయొక్క, సెజ్జికురులు- చక్కనితలవెంట్రుకలను- ముగ్ధమోములు- మనోహరములైనముఖములును- నిడుదకన్నులు సొగసులైనకన్నులును అలతిమోవులు- సన్నని పెదవులను, బిగిగుబ్బలు- బటువైనకుచములను- అరిదినాభులు- వింతైననాభులును - అలరులొడలును ఒప్పయిన తొడలును, మృదుపదంబులను- కోమలములైన పాదములను- ఒనర్చి - సృజించి-వారించికొని మేను- నివారించుకొని మేను- ఘనులఁగొండలపాలుగా జేసిన కొఱంతయనునది మొదలుకొని తమ్ములబంకాప్తి నార్చునగడు అనుపర్యంతమును సంప్రాప్తమైన యపవాదములను బోగొట్టుకొనెనని యర్థము. మేఘాదులను శిరోజములు మొదలైన యవయవములనుగా సృజించి నాడని భావము. ఆశీర్షపాదాంతవర్ణనము. మానవామాళితో వర్ణ్యాదేవాశ్చరణతస్స్మృతా యనిక విశేషయుందు అంగనాపట్టణపుస్త్రీలు, మేఘములవంటినల్లనితలవెంట్రుకలను - చంద్రునివంటిమనోహరములైన ముఖములును, కలువరేకులవంటిసొగసైనకనులును- మంకెనపువ్వువంటియెఱ్ఱనిపెదవులును, బంగారుకొండలవంటిబటువైనచన్నులును, సరోవరములవంటిలోతుగలనాభులును- ఏనుగుతుండమువంటిచక్కనితొడలును, తామరపువ్వులవంటిమృదువైనపాదములును గలవారని ఫలితార్థము. అత్ర శ్లేషమహిమ్నా మహాపురుషత్వాదినాధ్యవసితమేఘాదినాం పురవనితాచికురాదీనాం తాదాత్మ్యప్రతీత్యా రూపకంవ్యజ్యతే । మేఘాదీనాంచికురాదీనాంచాత్ర మేతాన్వయాన్యథా సంభావ్యాలంకారః॥ లోకేహికశ్చిత్ చిరేణ దుష్కృతశతంకృత్వా తేనాపి సుకృతవశేనవివేకంప్రాప్యసత్కర్మాకలనేనప్రసిలోభవతి తథాత్రాపి విధాతా... తత్ప్రత్యయాంచి శ్లిష్ట॥

మ॥ పురిపూఁదోటలతావిమిన్నలమువేల్పుల్మెచ్చితద్భూజతాస్వరసంతానముఁ దివిందెచ్చిపెంపొసంగంతానముల్నిర్మ
ర్ఘణిసేర్మలవారిపూరపరిపోష బాదియుండన్నపూతరులక్ష్మిపరిపూర్తిగాఁగాన నరసెన దకల్పశాఖప్రథన్‌॥ ౧౦౭.

టీక॥ పురి అనగా అధిష్ఠానపురమందలి, పూఁదోటల- పూవుఁదోటలయొక్క- తావి- పరిమళము- మిన్నంటగా ఆకాశముదాక

వ్యాపింపగా, వేల్పుల్మెచ్చి- దేవతలు పరిమళమును మెచ్చి- తద్భూజతాస్వరసంతానముల్- తద్భూజ- ఆపూఁదోటలయొక్క, తాస్వరసంతానములు- ప్రకాశవన్తములైన పిలకలను- దివి దెచ్చి- స్వర్గమందు నాటించి పెంపుసేయగాను- అసంతానముల్- అపిలకలు- దివ్య- - పోషణంబుచేయుచున్- నిర్మలనిర్ఘరిణిచే ఆకాశగంగయొక్క, నిర్మల-స్వచ్ఛమైన- వారిపూర- జల సమృద్ధిచేతను- పరిపోషణంబుచేయుచున్- ఉక్కువిపోషణముచేతనుయును, తన్నవతరులక్ష్మిపరిపూర్తిగానక - అనుమొదటిచెట్ల యొక్క శోభాసమృద్ధిని పొందజాలక- కల్పశాఖప్రథన్- వానికంటెకొంచెము తక్కువైనవియై సుప్రసిద్ధిచెందెను- ఎనగాక్- ప్రకాశించెనుయని యర్థము, కల్పప్రశస్త్యయనుపదము తీర్యమువమిడించుచున్నది. దేవతరుసంచకమునకును గల్పతరువ్యవహారము గలదుగనుక సంతానములకు కల్పశాఖప్రథనగా ప్రసిద్ధమైనకల్పవృక్షవ్యవహారముచేత నెగడెనని భావము. అనగా బట్టణోద్యానములందలి వృక్షములు స్వర్గమందుండు కల్పవృక్షములకంటె నతిశయించియున్నవని తాత్పర్యము. పూఁదోటయనుచో బూవుతోటయనియు డగా బ్రాంతాదిగణపరితమగుగనుక దోలియచ్చుమీది తకారములకు లోపమువచ్చి యాదేశమునకును గాగమమును దానికిబిందుద్వాదేశమును రాగా బూఁదోటయనురూపము- అత్ర దేవవృక్షాణాం యోగేనకల్పశాఖత్వవర్ణనాస్నిహోక్తిరలంకారః లక్షణంతూక్తం॥

సీ॥ పొన్నపూఁబోడిసేఁపోదివిత్తే నలినీ యడిపోడమెబల్లి విద్మైబోదుకవలజే! చెలువమూటతి నేలకలువహ్వాలదియుగ
ప్పంగరాదెమిన్నలబావికడది। మొగడతమ్ముల వెలమూసిచేసతిమూయదగదెమానసభూనిధానములవి। త
రుణిపూరెమ్మమెత్తనదేలయని హేమశిఖరిదాపుది బయున్నెయదగునె। యనుదురసవర్మసరసోక్తులాడునట్టి।
జట్టికాండ్రయథోచితసరసవచనరచన దేల్చుచువివిధభ్రమము వరలవిగులువిలుతుగూపువ్వకలావికలసీటి॥ ౧౦౮.

టీక॥ ఈపద్యమందు లోనధిష్ఠానపురమందు బువ్వులమ్ముమనుచులతో బువ్వులు గొనవచ్చినకోడెకాండ్రుపలికెడివర్మగర్భిత నర్మవాక్యములకు వారీతినే ప్రత్యుత్తరములిచ్చుచు బువ్వులమ్ముటవర్ణించినాడు. పొన్నపూఁబోడిసేఁపోదివిత్తే నలినీ యడిపోడమెబల్లి విద్మైబోదుకవలజే-ఇక్కడబోన్నపూఁబోడిఉపమానము నాభియుపమేయము బల్లివియుపమానము జఘనము పమేయము ఉపమానపదములచేత నేయుపమేయములను గ్రహింపవలెను. నాభిహాదిలోగనపు కుండ బోదుపుకొన్నావే వేయనివర్మము- పొన్నపువ్వులు బాపకదెయుడిలో దాచినావేమనినర్మగర్భితమైననర్మము. ఇదిజట్టికాండ్రప్రశ్నము. అది అనాభిజఘనముమీద- బోడమేను- బోదుకవలదాయనివర్మము. అపొన్నపువ్వులుబైవద్వీపాన్తరమందుమీదనుద్భవిల్లెనుగనుక నక్షరూపమైనది దానిదాచవలదాయనిబాహ్యాము. ఇదిపువ్వులావికలప్రత్యుత్తరము- అంతటనీలాగునవే వర్మనర్మములును ప్రశ్నోత్తరములనెఱుగువది. చెలువమూటతి నేలకలువహ్వాలు- చిన్నదానా నాకల్లకలువలచాలుకప్పిపెట్టితివేమీయనివర్మము- నూగారుకప్పిపెట్టితివేమీయనివర్మము- అదియుగప్పంగరాదెమిన్నలబావికడది ఆకలువచాలుమిన్నబావికడది, అనగాఆకాశగంగదాపుదికప్పిపెట్టనగదాయనివర్మము మిన్నవనగా- నదుముబావియనగా- నాభి- అనూగారునడుముపయినున్ననాభి, దాపుదిగనుకగప్పిపెట్టనగదాయనివర్మము. మొగడతమ్ముల వెలమూసిచేసతి - ఓచిన్నదానా తామరమొగ్గల నేలమూసిపెట్టితివేయనివర్మము- గుబ్బచన్నులనేలమూసిపెట్టితివేయనివర్మము. మూయదగదెమానసభూనిధానములవి- అవి- ఆతామరమొగ్గలు, మానసభూనిధానములు- మానససరోవరనిక్షేపములు- మూయదగదె - మూసిపెట్టగూడదాయనివర్మము. ఆగుబ్బచన్నులు- మానసభూనిధానములు- మానసభూమియనగావక్షస్థలము. తన్నిక్షేపములు లేక మానసభూమన్మథునకు నిక్షేపములుగనుక మూసిపెట్టగూడదాయనివర్మము. తరుణిపూరెమ్మమెత్తనదేల- లేతవయస్సుగలయోచిన్నదానా పూరెమ్మనేలమెత్తవేయనివర్మము- బాహువులనేలమెత్తవేయనివర్మము అది అపువ్వుశాఖ హేమశిఖరిదాపుది- మేరుపర్వతమందగ్గరది- బయున్నెయదగునె బయలుపరుపవచ్చునాయనివర్మము, ఆబాహువు స్తనసమీపమందున్నదిబయలుపరుపవచ్చునాయనివర్మము- అనుచుక్- ఈలాగునరసవర్మసరసోక్తులాడునట్టి ప్రీతిరసగర్భితములైనసరసవాక్యములుపలికెడి-జట్టికాండ్రక్- పువ్వులుగొనవచ్చినకోడెకాండ్రను, జట్టియనగా వెల- వెలజట్టివిలువరోయనిశబ్దము. యథోచితసరసవచనరచనదేల్చుచును- వారికిదగినసరసవాక్యములయొక్క రచనచేతను సంతోషింపజేయుచును, వివిధవిభ్రమములతోక్- నానావిధమైనవిలాసములొప్పగాను, వీటక్- ఆయధిష్ఠానపురమందు- పువ్వులావికలు- పువ్వులమ్ముజవ్వనులు, విరులవిలుతురు- పువ్వులమ్ముచునుందురు. అత్ర వాధ్యాదీనాం విషయాణాం నిగరణేనసేవరూపకాతిశయోక్తిరలంకారః రూపకాతిశయోక్తిస్స్యాన్నిగీర్యాధ్యవసానతఇతిలక్షణం॥

మ॥ అమరుండప్పురిచెంతగాంతకనకత్పాంబరోలంబతు। క్తిమతీవాహినిసారసారణులు
గత్తోంబారకోదాతపస్వ్యమామునాకుఁ గునబంధకేయుదిసవారత్వేటిత్కల్లోనష్టభాగము

లాసింపగదప్సరోలలాములందీధ్యాతికి విడంబించుచుక్॥ ౧౦౯.

టీక॥ తత్పురి సెంతక్-ఆయధిష్ఠానపురసమీపమందు-కాంత్-వాహిని కాంతి మనోహరమవుటైన-కనత్ క్షమూనాగాక మలముంతే- ఆలంబ- అవలంబితముగాగల- రోలంబ- తుమ్మెదలుగలిగిన, ఇందిందిరశ్యామకీకోరోలంబో బంభరశ్చసమయని యమరము. ఈవిశేషణమంతః శుక్తిమతీనదికిని ఆకాశగంగకును సాధారణవిశేషణము, శుక్తిమతీవాహిని- శుక్తిమతి యనుపేరు గలనది-సారసారణులు- సారసా, గోష్పదగు- సాగరణులు- కాలువలు కారణీ నాల్పసరిత్ యనివిశ్వము. తత్- దారకో దారన స్యము-తత్-ఆపట్టణసంబంధియయిన-కేదారక- పరివల్లి సందళి- ఈనారి- గంధిగము-సస్యము- పండుడలును-ముక్తాఫలము బండజేసుక్- మూపుకారులందుండు పంపునట్లుచేయుచుండగాను- దివిజాళుల్- స్వర్గసంబంధులు- అనగా దేవతలు- వీటిసత్రాన్నభాగములాశించక్- సత్రమనగా యజ్ఞము ఆపట్టణమునందలి యజ్ఞాన్నభాగము-అనగా హవిర్భాగములకొరకై వచ్చియుండుటచేతను, తత్సురాలయ నదీఖ్యాతిన్నిడ- బింబుచుక్- హవిర్భాగములనిమిత్తమై వచ్చి దేవతలెల్లప్పుడునా పట్టణ మందేయుండుటచేత బట్టణమునకుసురాలయమనుగానుండు సుమనుగనుక శుక్తిమతినదిని సురాలయనదీఖ్యాతిని విడంబించుచు- అనగా స్వర్గంగాఖ్యాతి చేసత్రకాశించుచును. అమరుక్ - ఒప్పుచుండును - అనగా యాపట్టణప్రాంతమందు శుక్తిమతియనునది. బంగారు కమలములుగలిగియుండుటచేతను యజ్ఞాన్నభాగములకొరకు దేవతలువచ్చియెప్పుడునుండుటచేత బట్టణముస్వర్గమువలెనె యుండుననుక నాసినదీప్రవహించుటచేతను స్వర్గనదివలెనెయొప్పుచుండునని తాత్పర్యము. అత్రశుక్తిమత్యాస్సురాలయన దీఖ్యాతిన్నిడ- బించుచునిత్య సేవసామ్య నిర్వర్ణనా నాడుపమాలంకారః.

శా॥ పీటక్పిటగుజోటులేచివరదక్ వేమారుక్రీడింపద। త్పాటీరాంకసపంకశంఖగత
ముక్తాశ్రేణీయుత్యాసనం। బాటించుక్మృగనాభిపంకయుతభామాకంబుకంఠా
ప్తినె। నాటక్మినుకులుగల్గువారికగుజన్మస్థానసౌఖ్యోన్నతుల్॥ ౧౧౦॥

టీక॥ పీటస్మిటగుజోటులు- జోటులనగా స్త్రీలయొక్క బహువచనము-పీటక్- ఆయధిష్ఠానపురమందు-మీటగు-మిన్నయైన, జోటులు-స్త్రీలు- ఏచివరదక్- శుక్తిమతినదీప్రవాహమందు, వేమారుక్రీడింపక్- పలుమారును జలక్రీడలాడుచుండుటచేతను, తత్పాటీరశ్రేణి- తత్- అప్పుర స్త్రీలకుచకుంభములయందైన-పాటీర- శ్రీచందనమైన- అంక- చిహ్నముగాగల సపంక- బురదతోగూడుకొన్నవైనల్లనయిన-శంకనదిగర్భస్థలములైనశంఖములను- గత- పొందిన-అనగా నాశంఖములయందుబుట్టిన- ముక్తాశ్రేణీ- ముక్తికసమూహము- అత్యాసనక్ - ఆసంస్కారము చేతను- మృగనాభిపంకయుతభామాకంబుకంఠాప్తిని- కంబుగ్రీవయన గామూడురేఖలుగలకంఠము- కంబుగ్రీవాత్రిరేఖాసాయని యమరము. మృగనాభిపంకయుత - కస్తూరికాపంకముతోగూడు కొన్న, భామాకంబుకంఠ-స్త్రీలయొక్క రేఖాత్రయయుక్తకంఠములయొక్క, ఆప్తిని-ప్రాప్తిని- పాటించుక్-పొందును- అనగా జందనపరిమళముతో గూడినకర్దమమంటినమూడుచుట్లుగలశంఖములయందుముందుండెనుగనుక నాసంస్కారముచేత నా శంఖములకు బ్రతిబింబియయినకస్తూరికాకర్దమయుక్తరేఖాత్రయసహితకాంతాకంఠప్రదేశములను బొందుచున్నవనుట, ఏనాటన్మినుకులుగల్గువారికగుజన్మస్థానసౌఖ్యోన్నతుల్-మినుకులనగాధనములు- అవిగలిగినవారికి,ఏనాటక్ ఏదేశమందును- జన్మస్థానసౌఖ్యోన్నతులుగలుగునని యర్థము. మినుకులనగా కాంతులనుమ - ముత్యాలుకాంతులుగలవనిభావము- శుక్తిమతీనదీగర్భగతశంఖజనితముక్తాఫలములుపురకాంతాకంఠదేశములయందు హారములైప్రకాశించుచునని ఫలితార్థము. శంఖములయందు ముత్యములుపుట్టుటరత్నశాస్త్రప్రసిద్ధము- అత్రముక్తాఫలానాగరికవనితాకంఠప్రాప్తిం ప్రతిశంఖోత్పత్తివాసనాయా హేతుత్వేన వర్ణనాద్ధేతూత్ప్రేక్షా - ఏనాటనిత్యాదీనాం సామాన్యేన ప్రకృతార్థస్యసనర్థనాదర్థాంతరన్యాసశ్చ.

ఉ॥ చెన్నగునన్నదీపులినసీమలదాగిలిమూతలాడుచుక్।
వెన్నెలరేలగప్పురపువిప్పటనంటులనీడనీగురా।
కన్నెలగోయునన్నలకుగన్నులుమూయుదదీయవాసన।
ల్మన్ననగాంచికప్రపుదుమారముఁ రేపు సమీరడింభముల్॥౧౧౧॥

టీక॥ చెన్నగు-చక్కనైనదనన్ని- అన్నదీపులినసీమలక్- అశుక్తిమతీనదియొక్క యిసుకదిన్నెలయందు, దాగిలిమూతలాడుచుక్ - దాగిలిమూతలనగాజిన్నపడుచులాడునాట, అదియేలాటిదనిననొక కెఱఁచుఱవుండి మూసికొని పట్టిగా మూసిపట్టినంగడమపడుచులు పోయియొక్క చెక్కకనో దాగియున్నవిడిదిపట్టగా శాలవదోయి వెదకి దాగినవారిందరిలో నెవతెనే నిదాకివచ్చి దాకబడినయది కన్నులుమూయుంచుకొనిఱామనాటగనుక నప్పటియాటయాడుచును- వెన్నెలరేలక్- వెన్నెలగలరాత్రు

లయందు, కప్పురపువిప్పటనంటుల- గొప్పవయినకర్పూరపుటరటిచెట్లయొక్క, నీడను-నీడయందు, ఈగు-దాగియుండుక్పుట్టి, రాకన్నెక్-రాచకన్నెయలను, రోయుచు-వెతకునట్టి, అన్నలకుక్-స్త్రీలకు, కప్రపుదుమారము రేపుసమీరడింభముల్-కర్పూరధూళినెగరగొట్టుచున్నమందమారుతములను పిల్లలు- ఇక్కడసమీరడింభములనుడింభములని రూపకాలంకారము, తదీయ- ఆ దాగియున్నకన్నెలవయిన, వాసనల్- దేహవాసనలను, మన్ననగాంచి- మన్ననచేతగ్రహించి, కన్నులుమూయక్-కన్నులుకప్పును, అనగానాదాగియున్నకన్నెలవాసనలుగాంచియేవొచ్చు నాస్త్రీలకు సహాయముగావెతకవచ్చిన స్త్రీలకు దుమచేత రేపబడినకర్పూరపుదుమారముచేత గన్నులుకనబడకుండజేయునని తాత్పర్యము, అత్రసమీరడింభానాంకన్యాదేహగంధప్రాప్త్యాకన్యాసేత్సయావిశేషానుపలంభప్రతీత్యాసామాన్యాలజాకురోర్వ్యాంగ్యం సచనేత్రనిమీలనరూపస్యవాచ్యస్యాంగభూతః॥

చ॥ వలనగునమ్మహాతటినివారినివారితకేళిసల్పకాం। తలచనుమిట్టలందొరలుగుదట్టపు
దట్టుపునుంగువాసనల్। చిలుకుచువీటిరాజనవుజేలకుదిద్దినకాల్వవెంటరా। దళము
గనానియప్పురుగుతావులెసల్పుదదీయధాన్యముల్॥ ౧౧౨॥

టీక॥ వలనగు-యుక్తమైన. అమ్మహాతటినివారిని- ఆమహానదియొక్క యుదకమందు, అవారితకేళిసల్ప. అనివారితమానట్టుగాజలక్రీడలాడుచుండు, కాంతల- స్త్రీలయొక్క, చనుమిట్టలందొరగు- మిట్టచన్నులనువదలుచున్న, దట్టపు-దట్టమయిన, తట్టుపునుంగు- తట్టుపునుగు, వాసనల్ చిలుకుచుక్- పరిమళములు వెదచల్లుచును, వీటిరాజనవుచేలకుదిద్దినకాల్వవెంటరాక్- ఆపట్టణసంబంధియైనరాజనవువరిచేలకుబారునట్లుతీర్చినకాలువవెంబడితాగాను, చేనుశబ్దమునువర్ణమునకుబహువచనము పరముగాగుత్రచిన్నులోపచ్చయనుసూత్రముచేతలోపము. దళముగనాని - బలముగానాతట్టునుగ్రహించి, తదీయధాన్యముల్- ఆరాజనవుధాన్యములు, అప్పురుగుతావులెపల్పుక్- ఆపునుగువాసనలనే పరిమళింపజేయును, అనగాబునుగువాసనవెలయించుననుట. అత్రధాన్యానాంగంధాసంబంధేపిసంబంధోక్తేరతిశయోక్తిః.

చ॥ పగడపుజిట్టలక్మనికిపట్టుగగట్టినపట్టుజీవుపుల్। జిగిబిగిమించుచంచుపులజించిన
చోరసపూరముఁ. అజె। న్నగురసదాడిగుంపులుపురాంతికసీమలశాలిపాలికా। జ
గదభినంద్యగానరససంగతిగన్నులనీరుగన్గతిక్॥ ౧౧౩

టీక॥ పగడపుజిట్టలక్-శుక్తిమతీతీరమందునున్నపగడపుతీగెలచిట్టిపొదలను, మనికిపట్టుగగట్టిన-నివాసభూమిగాగ్రహించిన, పట్టుజీవుపుల్ పట్టుజీవుపులనుపక్షివిశేషములు, జిగిబిగిమించు-జిగి- కాంతిచేతను, బిగి- కాఠిన్యముచేతను, మించు అతిశయించుచున్న, చంచుపులక్- ముక్కులచేతను, చించినచోక్- బ్రద్దలుచేసినయెడల, రసపూరముఁ రక్-రససమూహముఁ గుచునుండగా, రసదాడిగుంపులు- తెల్లదెవరుగుంపులు, పురాంతికసీమలక్- పట్టణసమీపప్రదేశములయందలి, శాలిపాలికాజగదభినంద్యగానరససంగతిక్-శాలిపాలికా- వరిచేలుకాపాడుపడుచులయొక్క, జగదభినంద్య- జగజ్జనులచేతగొనియాడదగిన, గానరస-సంగీతరసముయొక్క, సంగతిక్- అనుభవముచేతను, కనులనీరుగన్గతిక్- కన్నులనానందబాష్పములువహించినట్లుగా, చెన్నగుక్- ఒప్పుచుండును, ఇక్కడ జెవరులయందుగన్నులు అనగా గణుపులుగలవుగనుక బక్షివిశేషములయొక్క చంచూస్ఫుటనముచేతగన్నులయందైనరసపూరోదయమునురసదాడిగుంపులయందునానందబాష్పములుగాను త్ప్రేక్షించినాడు, మఱియు గానరసప్రభావముచేత మోళ్ళుచిగిరించుటశాళ్ళుకరగుట ఇత్యాదులుకవిసమయసిద్ధములైయునవి గనుకనచేతనములైనయిక్షుకాండములయందానందబాష్పోదయముయుక్తమేయనియెఱుంగునది. అత్రోత్ప్రేక్షాలంకారః.

క॥ ఆరాజధానికధిపతి। యొయిరాజిలువసునృపాలుడతడసిధారా। ధారా
ధరధారాజల। ధారాహతరాజహంసపద్మోదయుడై॥

టీక॥ ఆరాజధానికిక్-ఆయధిష్ఠానపురమునకు, అధిపతియై-ప్రభువై, వసునృపాలుడు-వసురాజు, రాజిలుక్ ప్రకాశించును, నేలాగనిన, అతడు ఆవసురాజు, అసిధారాజపద్మోదయుడై. అసిధారా-ఖడ్గధారయనెడు, ధారాధర-మేఘముయొక్క, ధారాజలధార-అంచనెడుపుదకధారముచేతను, ఆహత-కొట్టబడిన, రాజహంసపద్మోదయుడై- రాజహంస-రాజశ్రేష్ఠులయొక్క, పద్మా-సంపదయొక్క, ఉదయ- అభ్యుదయమునెడు, రాజహంస- రాజహంసలయొక్క, పద్మ-కమలములయొక్కయు, ఉదయుడై- అభ్యుదయముగలవాడై ప్రకాశించుననిసంబంధము, అనగా మేఘముయొక్క ధారారూపజలధారముతా జహంసలయొక్కయుగమలములయొక్కయు వభ్యుదయము నేలాగుహరించునో యాలాగుననే వసురాజుయొక్క ఖడ్గధారరాజశ్రేష్ఠులయొక్క సంపదభ్యుదయమును హరించుననిభావము - వర్షజలధారలు రాజహంసలకు బద్మములకును నిషము

ఘోటలోక ప్రసిద్ధము. అత్ర ఖడ్గాదీనాం తేషూ విరూపేణరూపణా ద్రూపలంకారః నవ భాజహాం సేత్యత్ర శ్లిష్టః.

సీ॥ తనయశోవిశదముక్తాసౌధపాళికినంబుదాయనము వాతాయనముగ। దనశౌర్యశిఖిశిఖాతతికి జాంబూనదభూధరంబుపరంజిపూడెగాగ। దనబలోద్ధతరజోదంభకుంభినికిఘ్రారాగ్రికాంబులుగర్భరత్నములుగ। దనదానధారాళ్యావనధికిమిన్నేఱుకల్లోలధుతవారికణముగాగ। దనవిమూతనసుగుణసంతానవల్లిసముదయంబునకలబుజసభవాండభాండ ములఖండఫలపరంపరలుగాగ। వరలుభవ్యవిభావిభావసువసుడు॥

టీక॥ భవ్యవిభావిభావసుడు- భవ్య- సుందరమైన, విభా- తేజమునందు, విభావసుడు- సూర్యుడయిన, వసుడు- వసురాజు, తన- తనయొక్క- యశోవిశదముక్తాసౌధపాళికిక్- యశః- కీర్తియనెడు, విశద- స్వచ్ఛమయిన, ముక్తాసౌధపాళికిక్- ముత్యాలమేడలయొక్క- సమూహమునకు- అంబుదాయనము- ఆకాశము, వాతాయనముగక్ - గవాక్షమై యుండగాను, అనగాగగనముకంటె కీర్తియతిశయితమైనదని భావము. ఉత్తరత్ర యీలాగుననే గ్రహించునది. తన- తనయొక్క, శౌర్యశిఖిశిఖాతతికిక్- శౌర్య- ప్రతాపమనెడు, శిఖిశిఖాతతికిక్- అగ్నిజ్వాలసమూహమునకు జాంబూనదభూధరంబు- కాంచనాచలము, అపరంజిపూడెగాగక్- బంగారుపూడెయై యుండగాను- తన- తనయొక్క, బలోద్ధతరజోదంభకుంభినికిక్- బల- సైన్యపదఘట్టనముచే ఉద్ధత- ఎగిరిన- రజః- పరాగమనెడు- దంభకుంభినికిక్- కృత్రిమభూమికి- పత తాగదంభ- పరాగమనువ్యాజముగలభూమికనియును జెప్పనగు - తారాగ్రహంబులు- నక్షత్రములును సూర్యాదిగ్రహములును, గర్భరత్నములుగక్- గర్భస్థములైనరత్నములౌచునుండగా- భూమిరత్నగర్భయగుట ప్రసిద్ధము. తన- తనయొక్క- దానధారాళ్యావనధికిక్- దానధారాజలమనెడుసముద్రమునకును, మిన్నేఱు ఆకాశగంగ- కల్లోలధుతవారికణముగాగక్- కల్లోల- ఉద్ధతమహాత్తరంగముచేత, ధుత- ఎగరగొట్టబడిన, వారికణముగాగక్- ఉదకబిందువౌచునుండగాను- తన- తనయొక్క- విమూతన... తయంబునకుక్- విమూతవ అపూర్వమైన- సుగుణసంతాన- సుగుణసమూహమనెడు, సంతానవల్లిసముదయంబునకుక్- కల్పలతాసమూహమునకు- అంబుజసంభవాండభాండములు- బ్రహ్మాండభాండములు, అఖండఫలపరంపరలుగాగక్- అఖండ- సంపూర్ణములైన, ఫలపరంపరలుగాగక్- ఫలములయొక్క దొంతరలౌచునుండగాను - వరలుక్- ప్రకాశించును- అత్ర శ్లేషానుప్రాణితానాం పరంపరితరూపకాణాం సంసృష్టిః.

చ॥ మసలక యెల్లకాలమును మారుతపారణధార్యమాణనై। యసమశిలోచ్చయంబులనసంతతపంబొనర్చి తా। వసుమతినైతదీయగుణవాసనగంధవతీప్రతీతియుం। బొసగగ జెల్పెరత్నపరిపూర్ణమహాకటకాభిరామ్యముక్॥ ౧౧౮॥

టీక॥ అనంత- అనగా భూదేవి- భూర్యామిరచలానంతాయనియమరము. మసలక- జాగుసేయక, ఎల్లకాలమును నిరంతరమును, మారుతపారణధార్యమాణనై మారుతపారణ- వాయుభక్షణముచేతను ధార్యమాణనై- ప్రాణధారణము సేయుచున్నదై, అసమశిలోచ్చయంబులను- అసమ- విషమాకారములైన, అనగా దుర్గమములైన- శిలోచ్చయంబులక్- పర్వతములయందు- అనంతతపంబొనర్చి- అంతములేనితపస్సుచేసి- అనగా జిరకాలము తపస్సుచేసియనియర్థము. మారుతపారణమనగా వాయువే యాహారముగాగలది సర్పముగనుక శేషుడు అతనిచేత ధరింపబడుచున్నదనియు, విషమసంఖ్యాకల- అనగా సప్తసంఖ్యగలకులపర్వతములయందు నిలచియున్నదనియు భావ. తా వసుమతినై - అనగా వసురాజుగలదైయని యర్థము- వసుమతి నామముగలదై యనిభావము, తదీయగుణవాసనక్- ఇక్కడగుణప్రకాశమును వాసనగానధ్యవసించినాడు. ఆ వసురాజుయొక్క- గుణవాసనచేతను- గంధవతీప్రతీతియుక్- గంధవతియనెడుప్రసిద్ధియును, పొసగగక్- ఒప్పుచుండగానని యర్థము. గంధవతీప్రథిసియునిభావము. రత్నపరిపూర్ణమహాకటకాభిరామ్యముక్- కటకశబ్దముచే హస్తకంకణము అయుందును బపర్వతసానువులయందునువర్తించును. కటకంవలయే సానౌ రాజధానీనితంబయోః. అనివిశ్వముగనుక రత్నములచేత బరిపూర్ణమైనకంకణసౌభాగ్యమును- తెల్పెక్- ప్రకటింపజేసెననియర్థము, రత్నకటకమనగా రత్నసానువైనమేరుపర్వతముచేతజేయబడిన సౌభాగ్యమును దెల్పెననిభావము. అత్ర ధరన్యా సలవృగనివాసస్యతపక్షస్యాత్వేనాధ్యవసానస్యవసుమతీత్వప్రాప్తి హేతుత్వేనోపన్యాసాత్ హేతూత్ప్రేక్షా. సా చ శ్లేషానుప్రాణితా రూపకాతిశయోక్తిసంకీర్ణా॥

సీ॥ మించినరాజుబక్కినడంపలోనైనభినవస్థితి బెంపనతడెనేర్చు। దేటచూచినదీప్రదీప్తిబాపజవాళికక్షిసాఫల్యమీనతడెనేర్చు। సింధులింకప్రతాపశిఖిబూనవిశ్రాణితాంబులనినింపనతడెనేర్చు। సమిదున్ముఖునితేజమును... బాదంబులంటినన్గాయింపనతడెనేర్చు। మండలము...

ల్పనతడెనేర్చు। నాజగద్బంధుకుడనురాజనామ। మిసిసచతురాస్యకౌశలంబెన్నదరిది॥ ౧౧౯॥

టీ॥ ఈపద్యములో వసురాజుశబ్దశ్లేషచేత మూర్యునిగా నధ్యవసించియర్థద్వయమునుగలుగజెప్పిరి. ఏలాగనిన- మించినరాజుబక్కినడంపలోనైనభినవస్థితి బెంపనతడెనేర్చుక్- రాజనగానొకానొకరాజును జంద్రుడును- గర్వించి తన్నెదుర్కొంచినరాజుయొక్క బక్కినిఅణగింపుటకును లోకువయయ్యెగా అతకంతకువృద్ధిబొందించుటకును అతడేనేర్చునని రాజపరమైనయర్థము. తనకంటె మీఱినచంద్రునియొక్క కాంతినడపవణగింపుటకును దర్శమందు దనతో గూడినవెనుకదనకిరణ ప్రాప్తిచేత గళాయుక్తునిగా జేయుటకును అతడే నేర్చునని సూర్యపరమైనయర్థము. సూర్యకిరణములే చంద్రునియందు సుధామయములవుచున్నవని శాస్త్రము. తేటచూచినదీప్రదీప్తిబాపజవాళికక్షిసాఫల్యమీనతడెనేర్చుక్ - ఎవరించిచూచినవారికి తీక్ష్ణమైనప్రతాపముగనుపడుటకును తదితరజనులకు బ్రసన్నభావముజేసనేత్రానందముసేయుటకును అతడేనేర్చునని రాజపరమైనయర్థము. తనమీదదృష్టినిలిపినవారికితీక్ష్ణకాంతినిగనుపడుటకును సకలపదార్థప్రకాశముచేత జనులకునేత్రసాఫల్యముగలుగజేయుటకును అతడేనేర్చునని సూర్యపరమైనయర్థాంతరము. సింధులింకప్రతాపశిఖిబూనవిశ్రాణితాంబులవినింపనతడెనేర్చుక్- సింధుశబ్దముసముద్రముయందును నదులయందునువర్తించును, సింధుస్సుద్రేనద్యాంచ అనియమరముగనుక సముద్రము ఇంకిపోవునట్టుగా బ్రతాపముగనబరుచుటకును దానోదకముచేతవానసముద్రములను మఱలనిండించుటకును అతడేనేర్చునని రాజపరమైనయర్థము. ఇక్కడవిశ్రాణితశబ్దమునకు భావార్థకమందుక్తప్రత్యయముగనుక దానమనియర్థము. నదులింకునట్లుగానె డగాయుటకును మరలమేఘజనితజలధారలచేత నింకిపోయినవానిని నిండించుటకును అతడేనేర్చునని సూర్యపరమైనయర్థాంతరము. ఇక్కడవిశ్రాణితశబ్దమునకు కర్మార్థమందుక్తప్రత్యయము, సూర్యకిరణముచేత మేఘము పుట్టుచున్నదని శ్రుతిప్రమాణము. సమిదున్ముఖునితేజమునుపుల బాదంబులంటినవేలయుంపనతడెనేర్చుక్- సంగరోన్ముఖుడైనవానిప్రతాపమణగింపుటకును కాళ్ళమీదబడినవానిని గాపుగాచుటకును అతడేనేర్చునని రాజపరమైన యర్థము. సమిదున్ముఖుడనగా కట్టెలకెదురెక్కువాడు అగ్నిహోత్రుడు అతని తేజస్సును పగటివేళబోగొట్టుటకును స్వకిరణప్రాప్తినొందగానే రాత్రివేళ ప్రకాశింపసేయుటకును అతడేనేర్చునని సూర్యపరమైనయర్థాంతరము. పాదారశ్మ్యంఘ్రితుర్యాంశాః అనియమరము, మండలముదాల్చక్- దేశమునువహించుటకనియర్థము. మండలాకారమునువహించుటకనియర్థాంతరము. మండలంపరిధౌ కోశే దేశేద్వాదశరాజను। క్లీబేథనివహే బింబేత్రిషు అనిమేదిని. హరిదేసమైత్రినిలుపక్- హరియనగా నింద్రుడును శ్రీకృష్ణుడును, మైత్రియనగా స్నేహమును, మిత్రస్యసూర్యస్యాపత్యం స్త్రీ మైత్రీ అనెడువ్యుత్పత్తిచేత సూర్యపుత్రియైన కాళిందియందును, ఇంద్రునియందు స్నేహము నిలుపుటకనియర్థము. శ్రీకృష్ణునియందు కాళిందీకన్యను సమర్పించుటకనియర్థాంతరము. అలఘుసన్మార్గగతిదెల్పక్- శిష్టాచారప్రవర్తనము దెలియజేయుటకని యర్థము. గగనగతి దెలియజేయుటకనియర్థాంతరము, అతడెనేర్చుక్ - ఆరాజేనేర్చుననియర్థము. ఆసూర్యుడేనేర్చుననియర్థాంతరము. ఆజగద్బాంధునకుక్- జగజ్జనులకు ఆప్తుడైన యారాజుకనియర్థము. జగద్బంధుడనగా సూర్యుడును గనుక నిక్కడ స్వారస్యముగ్రహింపవలెను, వసురాజనామమిడిన- వసురాజనగా వసువనెడురాజును వసువులనగా రశ్ములు వానికిరాజు సూర్యుడుగనుక వసురాజని పేరుపెట్టిన, చతురాస్యకౌశలంబు- బ్రహ్మదేవునినిపుణత్వము- ఎన్నదరిది- ఎంచుటకుశక్యముగానిది, ఇక్కడ చతురాస్యశబ్దమునకు చతురములయిన యాననములు గలవాడనియభిప్రాయము గర్భితముగనుక బరికరాంకురాలంకారము- అత్ర శబ్దశక్తిమూలధ్వనిః శ్లేషో వా॥

మ॥ జననాథాగ్రణియొక్కనాడు హిమవజ్జాతుండు గోలాహలా। ఖ్యనగాధీశుడు ప్రాలిశుక్తిమతినాగక్ వేగలేగవ్వమీటినసూటిక్ బాటప్రేలిగోట నెగమీటెంగుం దీతాహార్యశా। సనగర్వాగ్రహుడై బలారితనతో సఖ్యంబు వాటింపగక్॥

టీ॥ జననాథాగ్రణి- రాజశ్రేష్ఠుడైనయీవసురాజు- ఒక్కనాడు- ఒకదినమందు హిమవజ్జాతుండు- హిమవంతునివలనను ద్భవించిన- కోలాహలాఖ్యనగాధీశుడు- కోలాహలుడనెడుపేరుగలపర్వతశ్రేష్ఠుడు- ప్రాలి- పైబడి- శుక్తిమతినాగక్- శుక్తిమతియనదిని డగ్గింపగా, వేగక్- శీఘ్రముగా- లేగవ్వమీటినసూటిక్- చిన్నగవ్వనెగమీటినట్టుగా, బాటప్రేలిగోటక్- కాలిబొటనవ్రేలిగోటిచేత, ఎగమీటెక్- ఎగురునట్లుగామీటివేసెను - ఏలాగనిన- బలారి, దేవేంద్రుడు- తం దితతమొక్క- పోయిన, ఆహార్యశాసన పర్వతశిక్షకలబట్టిన, గర్వాగ్రహుడై గర్వశౌర్యములుగలవాడై, తనతో సఖ్యంబువాటింపగక్- తనతో స్నేహము సేయునట్లుగా, ఎగమీటెనని సంబంధము, ఇంద్రుడు తానువజ్రాయుధముచే ఛేదిసినపర్వతశిక్ష వసురాజుయొక్క కాలిగోటిచే నీగొబడెనుగనుక దనయొక్క పర్వతశాసన గర్వశౌర్యములను విడిచి వసురాజుతో స్నేహముజేసెనని తాత్పర్యము॥

తే॥ ప్రబలకోలాహలాహార్యపతనరుద్ధ। విపులశుక్తిమతీమగ్నవిపులకతని।
చరణనఖరేక సంవర్తసమయజలధి। నుద్ధరించినకిటిదంష్ట్రయొఱపు దెలిపె॥ ౧౧౯॥

టీక॥ ప్రబల-బలిష్ఠమును, కోలాహలాహార్య- కోలాహలపర్వతముయొక్క, పతన-పడుటచేత-రుద్ధ- అడ్డగింపఁబడిన, విపుల విస్తీర్ణమైన, శుక్తిమతీ శుక్తిమతియందు-మగ్న-మునింగియున్న- విపులకన్-భూమికి- విపులాగోత్రాధాత్రీ అని అమరము. అతని-ఆవసురాజుయొక్క- చరణనఖరేఖ- రేఖాకృతిగలపాదనఖము - సంవర్తసమయజలధిం. ప్రళయకాలసముద్రము నుండి, ఉద్ధరించిన- పైకిరప్పించిన- కిటిదంష్ట్ర- యజ్ఞవరాహమూర్తికోరయొక్క, ఒఱపు దెలిపెను- రీతినిగనబఱిచెను. ఇక్కడ-ప్రళయకాలసముద్రమునకును శుక్తిమతీనదికిని, వరాహదంష్ట్రకును వసురాజ పాదనఖమునకును. ఉపమానోపమేయభావమనివిచారింపవలెను, అత్రోపమాలంకారః॥

చ॥ బలరిపుమిత్రుఁడైనయలపార్థివతల్లజుపాదపల్లవో। జ్జ్వలనఖరేకదండనగషండవి
ఖండనచండిమంబు తా। పలముగనభ్యసించెనొకొ వజ్రము రాజశిరోవిభాగభా। గల
ఘుకిరీటవజ్రకలికాకృతినిచ్చలు నాశ్రయించుచున్॥ ౧౨౦॥

టీ॥ వజ్రము-వజ్రాయుధము- వజ్రోస్త్రీ హీరకే పవౌ అని అమరము. రాజ-సామంతులగు రాజులయొక్క, శిరోవిభాగ-శిరః ప్రదేశములను- భాక్-పొందిన- అలఘు- అతిశయితములైన- కిరీట- కిరీటములయందలి- వజ్రకలికాకృతిన్- మొగ్గలుగాదీర్పఁబడినవజ్రమణిస్వరూపముచేత-నిచ్చలు నాశ్రయించుచున్- నిరంతరమును ఆశ్రయించినదై, బలరిపుమిత్రుఁడైన- దేవేంద్రునకుస్నేహితుఁడగు యన- అలపార్థివతల్లజు- రాజశ్రేష్ఠుఁడగునయావసురాజుయొక్క, పాదపల్లవ-చిగురుటాకువంటిపాదమందు- ఉజ్జ్వల ప్రకాశించుచున్న-నఖరేఖ- రేఖాకృతిగలనఖముయొక్క, దండన్- దగ్గఱను-నగషండ- పర్వతసమూహములయొక్క, విఖండన-ఛేదమందలి-చండిమంబు- తీక్ష్ణత్వమును- తావలముగను- స్థిరమగునట్టుగా- అభ్యసించెనొకొ- నేర్చికొనెనోయనుట, అనగా వసురాజుయొక్క పాదనఖము పర్వతభేదనము జేసినదిగనుక వజ్రాయుధము ఆసామర్థ్యమును తమకులభించుకొఱకు సామంత రాజమకుటసంఘటితవజ్రకలికారూపముచేత నాశ్రయించి యాతనిపాదనఖసన్నిధానమందు పర్వతసమూహభేదనపాండిత్యమును నేర్చుకొన్నదని తాత్పర్యము. ఇట్లు చెప్పుటచేత వసురాజు కాలిగోటిచేత ప్రబలమైనపర్వతము నెగమీటినబలముగలవాఁడనియును సామంతరాజులచే నిరంతరము పాదప్రణామము చేయఁబడుచున్నవాఁడనియును దెలియఁబడుచున్నది.

చ॥ ఘనుఁడత డేగుదెంచి సరిగద్దియనుండ నగారిశైలఖం। డనకథ చారణాళి వొగడన్ నిజసన్నుతికోసరించునే।
ర్పున తలవంచి పీఠతటరూఢమణిం బొటవ్రేలమీటున। య్యనఘుఁడు కొండమీటినమహాద్భుతకృత్యము దెల్పకైవడిన్॥

టీ॥ ఘనుఁడు-గుణాధికుఁడైన, అతఁడు-ఆవసురాజు ఏగుదెంచి-వచ్చినవాఁడై, సరిగద్దియనుండన్- సమాసనముమీఁదఁగూర్చుండఁగా, నగారి- పర్వతద్వేషమైనయింద్రుఁడు, శైలఖండనకథ- తానుపర్వతములను ఖండించినకథను, చారణాళివొగడన్, స్తోత్రపాఠకసమూహము స్తోత్రముసేయఁగా - నిజసన్నుతికోసరించునేర్పునన్ - ఆత్మస్తుతినిసహింపనియట్లు, అనగా అవినయముచేతననుట. తలవంచి పీఠతట- గద్దెపీటయొక్క-దరియందు, రూఢ- స్థాపింపఁబడిన, మణిన్- ఒకానొకరత్నమును, బొటవ్రేలమీటున్ - కాలిబొటనవ్రేలితో మీటును, ఏమితాత్పర్యముచేతననిన. అయ్యనఘుఁడు-నిష్కల్మషుఁడైనయావసురాజు, కొండమీటిన - కోలాహలపర్వతమును గాలిబొటనవ్రేలి గోటితో నెగమీటిన - మహాద్భుతకృత్యము - అత్యాశ్చర్యకరమైనకార్యమును-తెల్పకైవడిన్- తెలియఁజేయునట్టుగానే- పీఠతటరూఢమణినిబొటనవ్రేలమీటుననిసంబంధము. అనగా వసురాజు దివ్యవిమానారూఢుఁడై స్వర్గమునకుఁబోయి దేవేంద్రునితోఁగూడ నర్ధాసనముమీఁదఁగూర్చున్నసమయమందు దేవేంద్రుఁడు పర్వతభేదనముచేసినమహిమను చారణులు స్తోత్రము సేయఁగా ఆత్మస్తుతికి జంకినవానివలె దలవంచికొని బొటనవ్రేలితో పీఠపార్శ్వగతరత్నమును మీటుచుండుట యేలాగుననుండెననగా నీవసురాజు బొటనవ్రేలిగోటిచేత పర్వతమును మీటివేసినాఁడు ఇట్టివాని సన్నిధానమందు నేను వజ్రాయుధముచేత పర్వతభంజనముచేసినకథ యేమిగొప్పయని పొగడుచున్నారని తెలియఁజేసినట్టుగానుండెననుట. అత్రలజ్జానుభావేపాదనఖకృతపీఠోల్లేఖనే వసురాజకృతపర్వతోత్పాటనకృత్యనివేదనత్వోత్ప్రేక్షణాదుత్ప్రేక్షా॥

మ॥ అనఘుండిమ్మెయిపదోపకంఠమునప్రాణాధారముంబూనుదీ। ర్చినితాంతానతశృంగ
మైనిభృతమైదిక్కెదియక్కొండయుం। డినగొన్నాళ్ళకు గేళిశైలముగఁబాటించెన్మ
హీజానిమన్ననఁదచ్ఛైలశిరంబుపైమృదుపదన్యాసంబుగావించుచున్॥ ౧౨౨॥

టీక॥ అనఘు-కల్మషరహితుఁడైన- శక్తిమత్-శక్తియుక్తమైన-పద- పాదముయొక్క, ఉపకంఠమునన్- సమీపమందు అనగా ఘనముపదోపకంఠమునన్- స్థానమైనట్టియయొక్కసమీపమందనిభావము. ప్రాణాధారముంబూనురీతిన్- ప్రాణాధారమును బూనురీతిగానే- నితాంత అత్యంతము- ఆనత- వంపఁబడిన- శృంగమై- శిఖరములుగలదై, నిభృతమై- నిశ్చలమైనదై, దిక్కెదిరి కక్క-చెడి- అక్కొండయుండిన్- ఆకోలాహలపర్వతముండగా, కొన్నాళ్ళకున్- కొన్నిదినములమీఁద- మహీజాని- వసురాజు- మన్ననన్- ఆదరముచేత- తచ్ఛైలశిరంబుపైని- ఆపర్వతశిరోభాగముమీఁదను- మృదుపదన్యాసంబుగావించుచున్- మృదుపదన్యాసము చేయుచును- కేళిశైలముగఁబాటించెన్ - క్రీడాపర్వతముగానంగీకరించెను. ఇందు నితాంతానతశృంగత్వనిభృతత్వాన్యగతికత్వములు ప్రాణాధారలక్షణములని తెలియవలెను. అత్రాప్యుత్ప్రేక్షాలంకారః॥

ఉ॥ ఆనగలోకపాలకుమహామహనీయభుజోపగూహన। శ్రీనిరవొందుచుంబుడమిచేడి
యగోత్రములూఁదడిల్లసం। తానసమృద్ధిచే శుభవితానము కానకమయ్యెనేకసం।
తానముగన్నదైవతవతంసపురింబురణించినవ్విధిన్॥ ౧౨౩॥

టీక॥ ఆనగలోకపాలకు ఆవసురాజుయొక్క, మహాత్ అధికమైన- మహనీయ ఒప్పుచున్న- భుజోపగూహనశ్రీన్- భుజాలింగనసంపత్తిచేత- ఇరవొందుచున్- అప్పుడును- పుడమిచేడియ-భూకాంత- గోత్రములూఁదడిల్లన్- వంశములు ఊఁదడిల్లగానయన్నమాట- కులపర్వతములు ధారణాశ్రమమును బాసి విశ్రాంతినొందగానని భావము. సంతానసమృద్ధిచేన్- సంతానపరంపరచేతననియర్థము, సప్తసంతానసమృద్ధిచేతననిభావము. ఏకసంతానముగన్న - ఒక్కకొడుకుకొడుకు గాఁడన్నసామెతగానొకచే సంతతిగలిగినదళి పంధ్యస్థైం, దైవతవతంసపురిన్ - ఇంద్రపట్టణమైనస్వర్గమును, పురణించినవ్విధిన్- పరిహాసము చేయుచును, శుభవితానముకానకమయ్యెన్- శుభసముదాయమునకాస్పదమాయెననియర్థము, స్వర్గమందు సంతానవృక్షమొక్కటియేయున్నదనిభావము. సంతానః కల్పకో దేవ్యాప్యత్యే సురద్రుమే అని విశ్వము.

క॥ ఆగతినభిమతభోగ। శ్రీగలభువికొసగవల్లసితపత్రలతా।
సౌగంధ్యమునవకళికా। సౌగంధ్యముచైత్రలక్ష్మిసైరంధ్రిక్రియన్॥ ౧౨౪॥

టీక॥ ఆగతిన్-పూర్వోక్తప్రకారముగా, అభిమతభోగశ్రీగల-అభీష్టసుఖసంపత్తిగలిగిన- భువికి-భూకాంతకు- చైత్రలక్ష్మి- వసంతలక్ష్మి- సైరంధ్రిక్రియన్ - సైరంధ్రియనగా పాతివ్రత్యహానిలేకుండ పరగృహమందు స్వాధీనురాలై యుండి రాజకన్యలకు మకరికాపత్రరచనాది కృత్యంబులాచరించునట్టి స్త్రీకి పేరుగనుక అట్టిసైరంధ్రివలెనే - సైరంధ్రీ పరవేశ్మస్థా స్వవశా శిల్పకారికా అని అమరము. ఉల్లసిత-సంజాతవికాసమైన- పత్రలతా- తీగెలుగావ్రాయఁబడుమకరికాపత్రరచనలయొక్క, సౌగంధ్యము- సంబంధసహితత్వమునని యర్థము- ఆకులయొక్కయు తీగెలయొక్కయు సంబంధసహితత్వమునని భావము. సౌగంధ్యశబ్దమునకు ఇక్కడగంధమనగాసంబంధము. సంబంధసహితమైనదిసగంధము - సగంధభావము సౌగంధ్యమని విచారించవలెను. గంధోగంధక ఆమోదేలేశేసంబంధగర్వయోః అని విశ్వము. నవకళికా- క్రొంజేమగా వికసించిన మొగ్గలయొక్క, సౌగంధ్యము- సౌరభ్యమును- ఒసగెన్ ఇచ్చినదాయెను. అనగాభూమియందువసంతఋతువుప్రవేశించి వృక్షలతాదులను చిగిరింపజేసిపుష్పింపజేసెనని తాత్పర్యము. శ్రీగలయన్నచోట ప్రథమావిభక్తియైన శ్రీశబ్దమునకుం జెబరమందున్న ఆను నేనుబదము మొదటికకారమునకు గకారాదేశమువచ్చినదిగనుక ప్రాసముగా సెప్పినాఁడు.

సీ॥ లలనాజనాపాంగవలనావసదనంగతులనాధికాభంగదోఃప్రసంగ। మలసానిలవిలోలదళసాసవరసాలఫల
సాదరశుకాలపనవిశాల। మలినీగరుదనీకమలినీకృతధునీకమలినీసుఖితకోకకులవధూక। మతికాంతసలతాం
తలతికాంతరనితాంతరతికాంతరణతాంతసుతనుకాంత। మకృతకామోదకురువకావికలవకుళ। ముకుళసక
లవనాంతప్రమోదచలిత। కలితకలకంఠకులకంఠకాకలీక। భాసురమువొల్చుమధుమాసవాసరంబు॥ ౧౨౫॥

టీ॥ లలనాజన-స్త్రీజనముయొక్క, అపాంగ- క్రేగంటిచూపులయొక్క, వలన- చలనమందు- అవసత్-నివసించిన-అనంగ-మన్మథునితోటి-తులన- సమానధర్మముగల-అధిక- కాముకులయొక్క, కమనః కామనోభికః అని అమరము- అభంగ- అంతరాయములేని- దోఃప్రసంగము- ఆలింగనప్రచారముగలిగినట్టియు, అలస-మందగతిగల- అనిల- వాయువుచేత- అవగామలయమారుతముచేత, విలోల- మిక్కిలిచలించుచున్న- దళ - చిగురుటాకులుగలిగినట్టియు - సాసవ- ఆసవమనగా మకరందముతోఁగూడుకొన్నట్టియు - రసాల - తియ్యమామిడిచెట్లయొక్క, ఆమ్రశ్చూతోరసాలోసౌ అని అమరము. ఫల- ఫలములయందు-సాదర- ఆదరముతోఁగూడుకొన్న-శుక- చిలుకలయొక్క, ఆలపన- ఆలాపములచేత- విశాలము- విస్తారమైనట్టియు,

అలిసీ- ఆడుతుమ్మెదలయొక్క, గరుత్- రెక్కలయొక్క, అనీక- సమూహముచేత, వాలినీకృత- నల్లనిగాఁజేయఁబడిన, ధునీ- వనీస- బంధము లైన, కమలినీ- తామరతీగెలయందు, సుఖిత- సంజాతసుఖు లైన, కోకకులపధూకము- చక్రవాకస్త్రీలు గలిగినట్టియు, అతికాంత- అత్యంతమనోహరము లైన, నలతాంత- పుష్పసహితము లైన, అతికాంతర- తీగటెండ్లలోపల, నిశాంత ఎదతెగని, రతికాలతరణ- మన్మథయుద్ధమందు, తాంత- అలసిన, సుతనుకాంతము- స్త్రీపురుషులు గలిగినట్టియు, అకృతక- కృత్రిమము గాని అంగాస్వభావసిద్ధ మైన- ఆమోద- పరిమళము గలిగిన- కురువక- గోరంటపువ్వు గలిగినట్టియు- అవికల- విచ్ఛిన్నములు గాని- వకుళ- పొగడచెట్లయొక్క, ముకుళ- మొగ్గలు గలిగినట్టియు- సకల- సమస్తము లైన- వనాంత- వనమధ్యములయందు - ప్రమోద- సంతోషముచేత- చలిత- సంచరించుచున్న- కలిత- ఒప్పుచున్న - కలకంఠ- కోవెలయొక్క, కుల- సమూహముయొక్క, కంఠకాకలీ- కంఠసంబంధ మైన- అవ్యక్త- మధురస్వనిచేత- భాసురము- ప్రకాశించుచున్నట్టి- మధుమాసవాసరంబు- వసంతవాసరము, పొల్పుగ- ప్రకాశించును.

చ॥ ఒనరఁ హిమానకుంతనములూడ్చి తెమల్చినపత్రభంగముల్ సననసియాడుచుం మొగడచన్నులు పల్లవపాణిఁ గప్పనూ।
తనలతికాలతాంగులను దారగతిం జలివాపి లెయ్యావా। నెనుకువ నేర్పె దక్షిణసమీరణుఁడాయ్యెడ దావులంటుచుం ౧౨౬॥

టీక॥ ఒనరఁ ఒప్పిదమౌనట్టుగా, హిమ- మంచు అనెడు హిమానకుంతనములు- మంచువంటి పైసుసుంగులను ఊడ్చి- విడిచి- తెమల్చి- సచలింపఁజేయఁబడిన, పత్రభంగముల్ సనన్- భంగములనఁగా పరంపరలను రచనలును- పణం- పరంపరలనెడు కస్తూరికాపత్రరచనలు చెదరిపోవుచుండఁగాను- అసియాడుచుం- కంపించుచు - మొగడచన్నులు- పూమొగ్గలనెడు లేతచన్నులను- పల్లవ- చిగురుటాకులనెడు- పల్లవపాణి - పల్లవసదృశహస్తములచేత- కప్పు- ఆచ్ఛాదించుచుండెను- నూతనలతికా - నూతనము లైన తీగెలనెడు- లతాంగులఁ- నూతనస్త్రీలను- అనఁగా శోభలను - ఉదారగతిఁ- ఉదారత్వమును అతిశయంబున దాతమూఁదుమను వతిఁజించుచున్నది గనుక అతిశయగతియనెడు ముక్తాహారాదిప్రదానముల చేతను, చలివాపి- చైత్యనివారణము చేసియున్నదియును - కంపమును పోగొట్టియనియును అర్థము. దక్షిణసమీరణుఁడు- దక్షిణవాయువనెడు దక్షిణ నాయకుఁడు, ఒయ్యనఁ- తిన్నగా- తావులంటుచుం- తావులనఁగా పరిమళమును స్థానములును గనుక పరిమళమును అంటుచును నాయికలకు స్థానము లంటుచుననియును అర్థము. నెయ్యము- నెనరు కువనేర్పె - నెనుకువయనఁగా అల్లికయును కలయిక యును గనుక ఇష్ట మైన అల్లిక నేర్పెననియును కలయిక నేర్పెననియును అర్థము, అనఁగా శీతలకాలము వెళ్లిపోయి వసంతకాలము రాఁగానే మలయమారుతము వ్యాపించి నూతనపుతీగెలయందు చిగురుటాకులనున్ను పూమొగ్గలనున్ను ఉత్పాదించి తీగెలు అంతటను అల్లుకొనునట్లుగాఁ జేసెనని తాత్పర్యము.

మ॥ అలరుం గ్రొవ్వు పుజోదు కూర్మి సయిదోడై మాధవశ్రీతపః। ఫలమైయాడు మరుత్కుమా
రుఁ ప్రియ మొప్పం దనె సేదదీర్చి పెం। జెళిపూజొంపపుపొత్తులం బోవి విధాత్రీజాతము
ల్జోలవాఁ। డెలసప్పల్లవడోలనుంచి కలకంఠీ గాఢగీతంబులఁ॥ ౧౨౭.

టీక॥ అలరుం గ్రొవ్వుపజోదు పుష్పాయుధుఁడై మన్మథునియొక్క- కూర్మిసయిదోడై- ముద్దుతమ్ముఁడై మాధవశ్రీ- వసంతలక్ష్మియనెడు- శ్రీ- లక్ష్మీదేవియొక్క, తపఃఫలమై- తపస్సుకు ఫలరూపమై, ఆడు- క్రీడించుచుండెడు, మరుత్కుమారుఁడు వాయుపుత్రుఁడును దేవతయందును. వర్తించును. మరుత్తో పవనావరౌ అని అమరము. మరుత్కుమార- కుమారవాయువనెడు దేవతాకుమారుని- ప్రియ మొప్పఁగ- ప్రేమాతిశయ మొప్పఁగాను- తేనె సేదదీర్చి- పువ్వుదేనియలచేత జలకమాడించి. పెంజెళిపూజొంపపుపొత్తులంబోవి- విశాలమైన తెల్లనిపువ్వుగుత్తులనెడు పొత్తులలో పొదిగి - లసత్- ఒప్పుచున్న- పల్లవ- చిగురుటాకులనెడు- డోలనుంచి - తొట్లలో పరుండఁబెట్టి- కలకంఠీ వావ - ఆఁడుకోవెలలయొక్క- నాదమనెడు, గీతంబులఁ- పాటలచేత- ధాత్రీజాతముల్- ధాత్రీజాతమనెడు ధాత్రీజాతములు, అనఁగా వృక్షములనెడు పెంపుడుతల్లులయొక్క సమూహములు జోలవాడెఁ జోలపాడెను, ధాత్రీ స్యాదుపమాతాపి క్షితిరప్యామలక్యపి అని విశ్వము.

సీ॥ మునుసుమనోరాగమునువసంతముసూపె గాననేఁ ప్రియ యశోకంపుగొమ్మ। నాకొమ్మ నగుచు నెయ్యమున గ్రొన్న
న తేనె మెలఁగెను సరసాళి మించల్లె। నా సరసాళి సోయగపు పాటలతో డజనిమాధవి ప్రవాళకోటిఁ దుడిచె। నా మాధ
వి పరాగము క్షీరాగము మించఁబరలె, చుకలకంఠి పైఁ బిచి చ్చె! నిట్లు లతికలు హితకోటినెనసి యపుడు। మదనదేవో
త్సవక్రీడ బాదలునసిన। పప్పుబదరాలు లు విరులయోవర్గుల వరలు। సిరులవలరాచజాతరల్సేయుటకు దె॥ ౧౨౮.

టీక॥ మును- ముందుగాను- గాననేఁ దిర- వనలక్ష్మి యనెడు నొకానొకస్త్రీ - అశోకంపుకొమ్మ- అశోకతరుశాఖయనెడు శోకరహితస్త్రీకి- సుమనోరాగమున- మంచిమనోనురాగముచేత - లేఁతకుసుమంబు - పుష్పములయొక్క పుట్టువడిచేతనని యర్థము, పుష్పగర్భిణిత్వముననియని భావము. వసంతము సూపె- రంజకద్రవ్యవిశేషము గనుపరచెను, అనఁగా వసంతము చిలికెనని యర్థము. వసంతకాలధర్మమును గనుపరచెనని భావము. ఆకొమ్మ అశోకపుకొమ్మ- నగుచు- పరిహాసము చేయుచు, నెయ్యమున- చెలిమిచేత, క్రొన్ననతేనె- క్రొత్త పూతేనియ, మెలఁగెను- చిలుకుచున్న, సరసాళిమించల్లె- సరసాళియనెడు సరసాళిమీఁదను- అనఁగా సరసమైన తుమ్మెదయనెడు సరసుఁగా లైన సఖిమీఁదను చల్లెను, ఆసరసాళి- అనఁగా యాతుమ్మెదయనియెడు సరసురాలైనయాసఖియని అర్థము. సోయగపుపాటలతోడ జని- శృంగారయుక్తమైన పాటలు పాడుచు పోయి, మాధవి ప్రవాళకోటిఁ దుడిచె- మాధవియనఁగా బండిగురువిందతీగె- అనియనెడు మాధవీనామము గలయొకానొకస్త్రీయొక్క, ప్రవాళమనఁగా చిగురుటాకు - అనియనెడు వస్త్రమును చేతఁ దుడిచె - అపూదేనియను తుడిచివేసెను, ఆమాధవియనఁగా - బండిగురువిందతీగెయనెడు మాధవీనామము గలయాస్త్రీ, పరాగము - అనఁగా రంజకద్రవ్యవిశేషమును అని యర్థము - పుప్పొడియని భావము. అక్షిరాగము మించ బరలె, చుకలకంఠిపై పిచికార్చె - అనఁగా స్వాభావికమైన నేత్రరక్తిమ మించుచుండఁగా పరుగెత్తి వచ్చుచున్న ఆకుకోవెలమీఁద విదలించెననియును- త్వరితముగా వచ్చుచున్న అవ్యక్తమధురకంఠస్వరము గల స్త్రీమీఁదను గన్నులెట్టబడునట్టుగా విదలించెననియును అర్థము. విచారింపవలెను అభేదాధ్యవసాయమును సేయవలెను- ఇట్లు- ఈప్రకారముగా- లతికలు తీగెలు- హితకోటి నెనసి- ఇష్టసమూహమును గలసుకొని, అపుడు- ఆవసంతర్తువునందు, మదనదేవోత్సవక్రీడబాదలు నసిన - మన్మథదేవతాసంబంధమైన ఉత్సవక్రీడచేత నొప్పుచుండునని- వరుఁడు బదరాలును - పురుషులును స్త్రీలును విరులయోవరులఁ- పుష్పవస్త్రములయందు, వలులు సిరుల- ప్రకాశింపుచుండెడు సంపదలచేత, వలరాచజాతరల్సేయుట దె- మన్మథోత్సవములు సేయుట ఆశ్చర్యము, అనఁగా ఆశ్చర్యము గాదనుట.

మ॥ అరిగాబంచమమేపఁగించి సతలాలవ్వేళ హిందోళవై। ఖరినూతంబికజాతమాత్మరథభంగవ్యాకులంబైనసీధరనా
లంబితవల్లవవ్రతవిధుల్ పాల్పాండదీయధ్వనిఁ। సరిగా గైకొని యాఁక వసంతము మహాసంపూర్ణభావోన్నతిఁ॥

టీక॥ నవలాలు- అనఁగా స్త్రీలు- ఇది దేశ్యపదము గనుక హ్రస్వము రాలేదు. ఇందుకు దీర్ఘాన్తానాం హ్రస్వస్స్యాస్సచ దేశ్యపదేనవైకపదేన్ అని అప్పకవీయాను శాసనసూత్రము. అవ్వేళఁ- ఆవసంతాదియందు- అరిగాబంచము మేపఁగించి- కోవెలలకు ప్రతికూలమౌనట్టుగా పంచమస్వరమును విసర్జించియని యర్థము. అరియనఁగా ఋషభస్వరమునకు సంజ్ఞ గనుక ఋషభస్వర రహితమౌనట్టుగానని భావము. శ్లో॥ ప్రథమశ్రవణాచ్ఛబ్దశ్శ్రూయతే హ్రస్వమాత్రకః। సాశ్రుతిస్సంపరిజ్ఞేయా స్వరావయవలక్షణా। శ్రుతిభ్యస్స్యుస్స్వరా షడ్జర్షభగాంధారమధ్యమాః। పంచమో ధైవతశ్చాథ నిషాద ఇతి సప్త తే। తేషాం సంజ్ఞాస్సరిగమపధనీతి స్వరా మతాః॥ హిందోళ వైఖరీ సూపఁ - హిందోళమనఁగా హిందోళ రాగము, అది ఋషభపంచమస్వరములు రెండును గాక కడమ అయిదుస్వరములు గూడుకొన్న ఔడవరాగమనియును - శిశిర ర్తువసంత ర్తువులయొక్క- సంధికాలమందు గానము చేయ్యబడునదియనియును- సంగీతశాస్త్రప్రసిద్ధము గనుక అట్టిహిందోళరాగముయొక్క వైఖరిని గనుపరచఁగాను అనఁగా నారాగమును పాడఁగాననుట. శ్లో॥ శిశిరస్య వసంతస్య సంధౌ హిందోళరాగకః। అయమౌడవః పంచభిః ప్రోక్తస్స్వరైః షడ్జ్భిస్తుషాడవః। సంపూర్ణస్సప్తభిర్జ్ఞేయ ఏవం రాగస్త్రిధా మతాః- అనియును॥ ఇత్యాదులు సంగీతశాస్త్రమందు చెప్పబడియున్నవి. పికజాతము - కోకిలసమూహము, ఆత్మ వర-స్వీయమైన పంచమస్వరముయొక్క, భంగ- తిరస్కారముచే కల్గసంభవించిన, వ్యాకులంబై- విచారము గలదై, సీధరఁ- వనభూమియందు- అలంబిత- అవలంబింపబడిన, పల్లవ- చిగురుటాకులు గల - వ్రత- నియమముయొక్క, విధుల్- విధానములను- తాల్పఁ వహించఁగాను, అనఁగా పణబక్షణము చేసి తపస్సు చేయ్యఁగాననుట. తదీయధ్వనిఁ- ఆకోకిలసమూహముయొక్క-స్వరమును, అనఁగా పంచమస్వరమును-వసంతము-వసంతరాగము- మహాసంపూర్ణభావోన్నతిఁ- మహత్తయిన సంపూర్ణభావాతిశయముచేత సరిగా కోకిలలకనుకూలమౌనట్టుగా యర్థము. ఋషభగహితమౌనట్టుగానని భావము. గైకొనియెఁ- అంగీకరించెనని యర్థము. వసంతర్తుప్రవేశము కాఁగానే స్త్రీలు ఋషభపంచమములతో గూడ సప్తస్వరసహితమై సంపూర్ణసంజ్ఞగల వసంతరాగమును బాడిరనియర్థము.

చ॥ కరఘాతంబులకోర్వలేక హిమసంఘాతంబు శీతత్విమా। ధరదుర్గంబు భరింపఁగా నజ
గరలంపప్రపదాస్తోకళీ। కరవోషాడుతిశాలిజుట్టుకొనిఁ గ్వెట్టి గట్టించువం। చరవిం
దాప్ర పదీచికేగెప్రబలుంజై మాని దాక్షిణ్యమంఁ॥ ౧౩౦.

టీక॥ కరఘాతంబులకోర్వలేక- సూర్యకిరణఘాతములను సహింపలేనయని యర్థము, కిరణముల వేడిమికి తాళలేమియని భావ-

ము, హిమసంఘాతంబు- మంచుయొక్క గుంపు, శీతతుహినాధరదుర్గ ఋథరింపగన్- హిమవత్పర్వతదుర్గముల నవలంబి చగానని యర్థము, స్వకీయస్థానమగుటచే శీతతుహినాధరదుర్గమును శీతసంఘాతమాత్రమునం జేసి విడువనేరదయ్యెను. అలజగ త్త్రయప్రపంచ- జగత్త్రయమునకుఁ దరినిష్పన్నట్టియు. అస్తోకరభికర- అధికభయమును బుట్టించునట్టియు, దోష- పాపముయొక్క, ఆకృతి- స్వరూపముచేత, శాలి- ఒప్పుచున్నట్టి, హిమసంఘాతమని యర్థము. జగత్త్రయములనుఁ జలిచేత వణఁకించునదియు నిశ్శేష యుక్తమై యుండునదియు - దోషా యతిశాలియనఁగా రాత్రియొక్క దైర్ఘ్యముచేత నొప్పుచుండునదియు భావము. శీతకా లము రాత్రిపెద్దదిగా నుండుట ప్రకటమే కదా. చుట్టుకొని- ఇట్టి హిమసంఘాతమును చుట్టువేసుకొనిన, గల్వట్టి అవరణమున టి- ధట్టించుచు- వర్తించుచు కాకయని- అరవిందాప్తుఁడు- కమలములకుఁ బుష్టైన సూర్యుఁడు- మానిదాక్షిణ్యమున్- మోహటము వదలియనియర్థము- దక్షిణస్థితత్వము మానియనిభావము- ప్రబలంబై బలాధికుఁడై ఉదీచికేగ- ఉత్తరపుదిక్కునకుఁ బోయెను. మంచువలన నరవిందములు చెడిపోవుచున్నవిగనుక సూర్యుఁడరవిందపుష్టైరంబున మంచును శిక్షింపఁబోవుటయుక్తమను సభిప్రా యముగూడ గ్రహించవలసినది.

మ॥ చివురులఁ గైదువుల్ వెల్పు చైత్రమునఁ బక్షిణధ్వజోత్తాసవైభవంబై తెమ్మెర తేరితో గదలి రాఁ బత్యగ్రసాలాగ్రహాస్య
విటంకంబుల ప్రాకి వల్లీవనజాస్యల్ వల్లిఁ బుష్పల్లవహస్తంబుల భావిభావుకఫలోల్లాసంబుతో గ్రొవ్విరుల్॥

టీక॥ చివులగ్గైదువవేల్పు- అనఁగా మన్మథుఁడనెడి దేవుఁడు- చైత్రమున- చైత్రమాసమునందు అక్షీణ- తక్కువగాని ధ్వ జోత్తైప- మీనధ్వజారోహణము నెడు పట్టాభిషేకారోహణ వైభవముగలవాఁడై - తెమ్మెరతేరితోఁ గదలిరాన్ - మలయ మారుతరథము నెడు రథముమీఁద నెక్కి రాఁగా- ప్రత్యగ్ర- నూతనములైన- సాలాగ్ర- వృక్షాగ్రములనెడు- హర్మ్యవిటంకం బులఁ ప్రాకి- సౌధాగ్రములపైనెక్కి- వల్లీవనజాస్యలు- తీగలనెడు స్త్రీలు- ఉత్ఫుల్ల వికసించిన పల్లవ- చిగురుటాకులనెడు- హ స్తములచేత, భావి- ముందు రాఁగలిగిన, భావుక- భవ్యమైన, ఫలోల్లాసంబుతోఁ- పక్వములైన ఫల్లాసమనెడు ఫలోల్లా సముతోడను, గ్రొవ్విరుల్- క్రొత్తగా వికసించిన పుష్పములను, చల్లిరి చల్లినవారైరి, లోకములో నాకాలాక దేవునికిసంవత్సరో త్సవము జరిగించునెడల నాదేవుఁడు ధ్వజారోహణ వైభవమునంగీకరించి క్రమముగా రథారూఢుఁడై వచ్చుచుండఁగా పురస్త్రీలు ఆరథముమీఁదను సౌధములనుండి పువ్వులు మొదలైనవి చల్లెదరు సంప్రదాయముగనుక దానిని సూచించి చెప్పినారు॥

మ॥ మహిళామండలమంజులభ్రమరకావర్దంబు శ్యామామయూ। ర్ముహురుస్సీలితపత్ర
భేదనిపుణంబుం బద్మినీకంకణ। గ్రహణాపాదియునై సగంధవిటపప్రాప్తిన్ విజృంభి
చుచున్ విహరించెన్ మధుమత్తగంధవహము వ్యోకవనాంతంబునన్॥ ౧౩౪

టీక॥ మహిళా- ప్రేంకణవృత్తిగలయొక్క, శ్యామాతుమహిళాహ్వయా- లతాగోవిందనీఘంటు రాత్రియంగుశలినీఘ ళిఅని అమరము. మండల- సమూహమందు, మంజుల- మనోహరములైన, భ్రమరక- తుమ్మెదలయొక్క, ఆమర్దంబు- సమ్మర్ద ముగలిగినదియుననియర్థము, మహిళామండల- స్త్రీసమూహముయొక్క, మంజుల- కోమలములైన, భ్రమరక- ముంగురుల యొక్క, ఆమర్దము- పీడనముగలదని యర్థాంతరము, అలకాచూర్ణకుంతలాః- తేలాలేభ్రమరకాయని అమరము, శ్యా యొక్క, లతావిశేషముయొక్క, ముహురుర్ముహురున్మీలిత- మాటిమాటికి వికాసముపొందుచుండెడు, పత్ర- ఆకులయొక్క, భే ద- భేదనమందు, నిపుణంబున్- సమర్థమైనదియును అనియర్థము, శ్యామా- యౌవనమధ్యస్థురాలియొక్క, ముహుర్ముహు రున్మీలిత- మాటిమాటికి రచింపఁబడుచుండెడు- పత్ర- మకరికాపత్రములయొక్క, భేద- భిన్నపరచుటయందు, నిపుణంబున్- సమర్థమైనదని యర్థాంతరము, పద్మిని- పద్మలతాసంబంధమైన, కంకణ- జలబిందువులయొక్క, గ్రహణ- గ్రహించుటను, ఆ పాదియున్- ఆపాదనసేయుచున్నదనియర్థము, పద్మినీ- పద్మినీ జాతిస్త్రీయొక్క, కంకణగ్రహణాపాదియును- యొక్కడ పాదియున్- ఆపాదనసేయుచున్నదని యర్థాంతరము, ఇట్టివై కంకణశబ్దముచేత హస్తముపలక్షితమౌచున్నదిగనుక హస్తగ్రహణాపాదము సేయుచున్నదని యర్థాంతరము, ఇట్టిదై సగంధపరిమళయుక్తమైన, విటప- తరువిస్తారముయొక్క, ప్రాప్తిన్- పొందికచేత, విజృంభించుచున్- గర్వించుచు అని య సగంధపరిమళయుక్తమైన విటపాప్తి- ప్రాప్తిన్- సాంగత్య ర్థము, విస్తారోవిటపాస్త్రియామ్ అనియమరము, సగంధ- గర్వసహితుండైన, విటప- విటునియొక్క, ప్రాప్తిన్- సాంగత్య ముచేత, విజృంభించుచున్- విఱ్ఱవీఁగుచును అనియర్థాంతరము, మధు- మధుమాసమందు, మత్త- ప్రవృద్ధమైన, గంధవహము- వా యువు అనియర్థము, మద్యముచేత మదించినదని యర్థాంతరము- గర్వోగంధక ఆమోదలేశసంబంధగర్వయోః - అని విశ్వము. అవ్వేళన్- ఆకాలమందు, వనాంతరంబునన్- వనమధ్యమందు, విహరించెన్- సంచరించెను,

సీ॥ ఏపారుపొదరిండ్ల నాపాటలాశోకదీపార్చిగనకకలాపమరసె। సాలావళులు దాటి యేలాలతావారబాలా

తిపరాగపటముల్ త్రెంచి। నానామధుపనవ్యగానామృతము మెచ్చి సూనాసవము లెల్ల జూఱ నిచ్చె। ఝంకారధీ
రధీరహుంకారశుకభటాహంకారముల్ ఫలాహాని యొనర్చె। నంచు నాగంధవహుని ధౌర్త్యములు దెలుపు
లీల విరిసినవిరులు రాలినరజంబు లొలికినరసంబు లురిలినఫలములు ధీపు। మోలనిడి పలికిరుద్యానపాలురపుడు॥

టీక॥ ఏపారు- అతిశయించుచున్న, పొదరిండ్లను- లతాగృహములనెడు గృహములయందు, ఆపాటలాశోకదీపార్చిన్- ఆ పాటల- అంతటనేఱ్ఱనైన, అశోక- రక్తాశోకవృక్షమనెడి, దీపార్చి- దీపజ్వాలికచేతను, కనకకలాపమరసె- కనకమనఁగా సం పంగియనుసబంగారమును బంగారుపేళ్ళన్నియు సంపంగికి పేళ్లును, సంపంగివృక్షములనెడు కనకస్తోమమును గనుఁగొని సాలావళులు దాటి, సాలమనఁగా వృక్షము ప్రాగారమును, అనోకహః కుటస్సాలః అనియమరము, ప్రాకారో వరణస్సాలః అనియమరము॥ వృక్షసమూహములనెడు ప్రాకారసమూహములు దాటి. ఏలాలతా- ఏలకితీగలనెడు, వారబాలా- వేశ్యాం గనలయొక్క, తతి- సమూహముయొక్క, పరాగ- పుష్పరేణువనెడు, పటములు- వస్త్రములను, త్రెంచి- విడిపించెను, మధుపనవ్య గానము- తుమ్మెలయందును మధ్యపాయులయందును వర్తించుచు, నానా- సమస్తములైన, మధుప- తుమ్మెదలనెడు మధ్యపాయుల యొక్క, నవ్య- నూతనమైన, గానామృతము మెచ్చి- అమృతప్రాయమైనసంగీతమును మెచ్చి, సూనాసవము లెల్ల జూఱనిచ్చె- సూ నాసవమనఁగా పూదేనెయును యిప్పపువ్వుమొదలైనపువ్వులచేత జేయఁబడినమద్యంబును పూదేనియలనెడు యిప్పపూసారా యి మొదలయినవాటిని- చూఱనిచ్చెను, ఝంకారహత- ఝంకారఝంక లేనట్టి, ధీర- సమర్థమైన, హుంకార- హుంః అనెడు అనుకరణశబ్ద ములతోఁ గూడుకొన్న, శుక- చిలుకలనెడు, భట- భటులయొక్క, అహంకారముల- గర్వములచేతను, ఫల- పండ్లయొక్క, అ హతి- పతనమనెడు, ఫలాహతి- వస్తులాభభంగమును జేసెను, అనుచుచును- అనిపలుకుచును, ఆగంధవహుని- గంధవహుఁడనఁగా వాయువును గర్వస్థుఁడును ఆవాయువనెడి గర్వగ్రస్తుని యొక్క, ధౌర్త్యములు దెలుపులీలన్ - దుండములు తెలియ జేసినట్టుగా నె, విరిసినవిరులు, ఊడిపడినపువ్వులును, రాలినరజంబులు- రాలినపుప్పొడులును, ఒలికినరసంబులు- క్రుమ్మరిల్లినపూదేనియలు ను, ఉరిలినఫలములును- వ్రక్కిపడినఫలములును, అనిక్రమాలంకారము॥ ఆధిపుమ్రోలనిడి- వసురాజుముందరనుంచి, ఉద్యాన పాలురు- వనపాలకులును, అప్పుడు- ఆసమయమందు, పలికిరి- ఒకవాక్యమును బలికిరి, ఉద్యానపాలురన్నచోట॥ ఋజసోలశసో ల్లాం తాల్లాం తాత్తురురోతయోః క్రమేణ స్తః అనిశబ్దానుశాసనసూత్రము॥

క॥ స్వామీ యేమనిపొగడెద। మామనికిన్మనికియైనయారామమునం। గామనిశితా
స్త్రములుదళుకొత్తుఁ గోమలతరలతలుఁ జిగురుకొమ్మలచేవల్॥ ౧౩౫

టీక॥ స్వామీ- యేలినవాఁడా, ఆమనికిన్- వసంతమునకు, మనికియైన- నివాసస్థానమైన, ఆరామమునన్- ఉద్యానవనమందు, కోమలతరలతలు, ఇక్కడ లతాశబ్దమువలన తజ్జన్యములైనపుష్పములు లక్షితములగుచున్నవి, కోమలతర- అత్యంతసుకుమార ములైన, లతలు- తీగెలయందుండు పుష్పములు, కామనిశితాస్త్రములు- మన్మథకఠోరబాణములు, చిగురుకొమ్మలచేవల్- లేత కొమ్మలయందే సారములు కాబట్టి, యేమనిపొగడెదము- యేమనిగొనియాడఁగలము, అవగాగొనియాడజాలననుట, అత్యంతసు కుమారములైనపుష్పములు మన్మథకఠోరబాణములని చెప్పుటయును, చిగురుకొమ్మలందే చేవలని చెప్పుటయును విరోధము, ఉద్దీ పనములనియును దినదినప్రవర్ధమానములనియును పరిహారము.

తే॥ నాథచివురులు రంజిల్లె ననలు మొలిచె। నలరె విరులెల్ల పూపలు దలలు సూపె।
బసిమిసిరఁ గొన్న దిందియల్ పలసె నవశ। లాటువులు సాంద్రరుచుల ఫలంబులెసఁగె॥

టీక॥ నాథ- స్వామి- చివురులు రంజిల్లె- చిగురుటాకులు రక్తిమచేత నొప్పెను, ననలు మొలిచె- మొగ్గలు పొటమరించెను, అ లరె విరులెల్ల- పుష్పములన్ని వికసించెను, పూపలు దలలు సూపె- మొటిమెలు పొడసూపెను, బిందియల్- లేతపిందెలు, పసిమిన్- ప సరుచాయచేత, యితవొందె- అమరెను, నవశలాటువులు- నూతనములైనకాయలు, బలసె- బలిష్ఠములాయెను, ఫలంబులు- పం డ్లు, సాంద్ర- దట్టమైనరుచుల అతియాదనముల చేతను, లేక అరుణపీతాదివర్ణములచేతననియైన జెప్పవచ్చును, ఎసగె- ప్రకాశించె ను, అనఁగా నీ చెప్పబడినవియన్నియు గలిగియున్నవని తాత్పర్యము.

మ॥ కేళివనాళినీ మొదలుకొనిన దాక్షట చెప్ప నేల భూ। పాలక నీలకంఠములు పాయక మోయు
లతాంతవాసనా। జాలము నోదు విట్టసురసాలము వీడక నివచ్చుచట్పదీ। మాలికదో
లునబ్బురపుమబ్బులు ముబ్బులు గుబ్బతిల్లఁగన్॥ ౧౩౬

టీక॥ భూపాలక- వసుమహారాజ, కేళివనాళిన్- కేళికావనశ్రేణియందు, తావసంతసమయమున. శుకి- ఆమదిరిటక

లయొక్క,నినదార్భటితశబ్దాంతరమును, చెప్పనేలఁ- చెప్పనక్కఱలేదు, అనగావిరామములేకయేయున్నదనియు.వసంతర్తువు గనుకనిప్పుడుచిలుకలయొక్క-కోలాహలధ్వనులుగలిగియుండుట చిత్రముగాదనియుభావము. యింకనేమనిన- లతాంతవు ద్యానవనపుష్పములయొక్క, వాసనాజాలము- పరిమళసముదాయము, సోడుముట్టఁ- మిన్నంటికపాలములకెక్కఁగాను సురసాలమువీడ్కొని - కల్పవృక్షమునువిడిచిపెట్టి, వచ్చు-వచ్చుచున్న, ఇక్కడకల్పవృక్షపుష్పవాసనలకంటె నుద్యానవనపుష్పవాసనలుశ్రేష్ఠమనిభావము ॥ షట్పదీమాలిక - ఆతుమ్మెదలయొక్క-సమూహమందు, తోఁచ - తోఁచబడుచున్న, అబ్బురపుమబ్బుల-అపూర్వమేఘములయొక్క, ఉబ్బులు-ఉబ్బుణములు, గుబ్బతిల్లఁగ - అతిశయించుచుండగాను, నీలకంఠములునర్తకులై నందుధ్వనిజేయవలసినదెమయ్యెను-ని॥ మయూరోబర్హిణోబర్హీనీలకంఠోభుజంగభుక్॥ అని- అ. పాయక్రమోయుక్॥ ఎడతెగకకేకారవములుసేయుచుండును, అనగాషట్పదీమాలికయందలిమేఘభ్రాంతిచేత నీలకంఠములెడతెగకధ్వనిచేయువనుట.

క॥ మహనీయమధుఝరీసం।గ్రహమునగాలువలుపఅపిగనిమలుగరజం।బుహారహమునెఱపివారుఁగ। సహకారములయ్యేసచటిసహకారంబుల్॥ టీక॥మహనీయ-విస్తారమైన- మధు-పుష్పరసములయొక్క, ఝరీ-ప్రవాహముయొక్క,సంగ్రహమునఁగ।సంపాదనముచేత,కాలువలుపఅపి।కాలువలుగాబారించి,గనిమలుగఁగ- కట్టలుగా-రజంబు-పుప్పొడిని- అహరహముఁగ-ప్రతిదినమును-నెఱపి-సవరించి-మాకుఁగ- అలగాదోటపనిచేయునట్టిమాకు- అచటిసహకారంబులు। ఆవనమందలితియ్యమామిడిచెట్లు-సహకారములయ్యెఁగ-తోటపనిచేయునట్టివియాయెను.

మ॥ బలుకప్రంపుటనంటికప్పురపుదిప్పల్ గప్పియొప్పెంగుజాల్। గలగొజ్జంగులనీరుసజ్జికవుకేళాకూళికిఁగడిగ్గిత। జ్జలసూత్రంబులుప్రాకితుంపురులుగాఁజాఱఁగనిదాఘాంశునా। వళివీడ్కొన్నతమంబుగాంచివనిలోవర్తించుచుంచోయనఁగ॥

టీక॥ బలు-బలిష్ఠమైన-కప్రంపుటనంటి-కర్పూరపనటులసంబంధముతైన- కప్పురపుదిప్పల్ గప్పి-కర్పూరపుదిన్నెలనుముంచి-ఒప్పెంగు-ప్రకాశించుచునుండెడు జాల్గల- ప్రవాహముగలిగిన- జాలు అపచోజా- అనునక్షరముపదంత్యముగా నెఱుంగునది- గొజ్జంగులనీరు-గొజ్జంగిపూవులనీరు-సజ్జికవు-సిద్ధపఱుపబడిన - కేళాకూళికిఁదిగ్గి.ఔతుఖానాలోనికిదిగి- తజ్జలసూత్రంబులు ప్రాకి-అజలయంత్రములవ్యాపించి అనగానాయాతుఖానాలోనుండెడుకారంజాలలోనికిఱెక్కి, తుంపురులుగాఁజాఱఁగ-శీకరములుగాజాఱును ఏలాగుననగా-నిదాఘాంశు-సూర్యునియొక్క, ఆవళిఅజాపడిస్పి,వీడ్కొన్న- తప్పించుకొన్న, తమంబుగాంచి-వనమందలిచీకటినిజూచి వనిలోఁగ ఉద్యానవనములో-వర్తించు-ప్రవర్తించుచున్నవి. చోయనఁగ హిమమాయనునట్లుగాజారుననిసంబంధము తఈ చెప్పుటచేతనావనమందుగర్పూరపనటులునుగొజ్జంగిపూవొందలునుసతికముగాఁగనియును జలయంత్రములనేకములుగానున్నవనియువృక్షవిస్తారములుసూర్యకిరణములజేరనియ్యకనీడలచేతజీకట్లుకప్పించుచున్నవనియునుభావము.

శా॥ఆయారమ్ములబాల్సికొమ్మలబెడంగాపల్లవశ్రేణిరం। గాయాతావులమించుపూబరపులాహాయెన్నగాశక్యమే। యాయుద్యానముసాటిచైత్రరథమెట్లౌనాయతశ్రీయుతం। బైయొక్కొక్కటసగంబచైత్రరథమైయందున్విజృంభింపఁగ॥

టీక॥ ఆయారమ్ముపబాల్ప-ఆపొదరిండ్లయందుప్రకాశించునట్టి, కొమ్మల-శాఖలయొక్క-యు-స్త్రీలయొక్కయు-బెడగు-చక్కదనంబును, ఆపల్లవశ్రేణి ఆచిగురుటాకులపఙ్క్తియొక్కయు- విటశ్రేణియొక్కయు,శ్లో॥పల్లవఃకిసలయేషిద్గే, అని-వి-రంగు-సొగసును,ఆయాతావులమించుపూబరపులు- ఆయాపరిమళములచేతనతిశయించుచున్నపుష్పవిస్తారములును- ఆయాస్థలములయందతిశయించుచున్నపుష్పశయ్యలును- ఆహా-ఆశ్చర్యము, ఎన్నగాశక్యమె- గణించుటకుశక్యమా- అనగాశక్యముగాదనుట అయుద్యానముసాటిచైత్రరథమెట్లౌను చైత్రరథమనగాగుబేరవనము. శ్లో॥ అస్యోద్యానంచైత్రరథమ్॥ అని- అ.ఆయుద్యానవనమునకునుసమానమగు కుబేరవనమేరీతిగానగుచున్నదియనగాసమానముగాదనుట- ఎందువలననగా. ఆయత-విస్తారమైన,శ్రీ-సమృద్ధితోడ-యుత-మై కూడుకొన్నదై,ఒక్కొక్కటనగంబ- ఒక్కొక్కటసగమే-చైత్రరథమై- కుబేరవనమేయనియర్థము,శోభాయుక్తమైనదియుకైత్రునికినవగావసంతునికిరథమైనయదియునని భావము - అందున్విజృంభింపఁగ- అవనమందుప్రకాశించుచుండగా- ఆయుద్యానవనమునకుసాటిచైత్రరథమెట్లౌనని సంబంధము.

సీ॥ఇమ్మైనవిశాలమ్ముత్తవపొదలుండ బూజవికలువేతెఫూనవలదు। తెప్పతైనెత్తావికుప్పతైపుప్పొళ్ళురులగంధవాహభ్రాంతిజిలుకవలదు। సారమైహిమజలాసారమైపూదేనె నెఱయనుగేళాకూళి నింపవలదు। ముత్తమైమారుతాయత్తగంబూరమెగయువితానముల్ బిగియవలదు॥ తే॥స్వామియారామశుభవైభవములుసూడ। నెపుడువిచ్చేయుదురొయుంచునెమనమసూడు। సహజసౌభాగ్యములుగూర్పుచైతుడతడు। కూర్మిభవదీయవనపాలకుండుగాఁడె॥

టీక॥ ఇమ్మైవిశాలముత్తవపై - మరుహజారమ్మెత్తె-మన్మథునికిగొలువుకూటముతై, పొదలుండఁగ - పొదరిండ్లుండగా-పూజవికలువేతెఫూనవలదు- పుష్పచప్పరములుప్రత్యేకముగా నిర్మాణముచేయునక్కఱలేదు. తెప్పతై- తెప్పలుతెప్పలై,నెత్తావికుప్పతై- పరిమళరాసులై-పుప్పొళ్లు- పుష్పపరాగములు-ఉపలఁగ - రాలుచుండగా - గంధవాహ-బుక్కాపొడి- త్రోవఁగ-మార్గమందు-చిలుకవలదు-చల్లనక్కఱలేదు-సారమై-బలమై- హిమజలాసారమై- మంచునానవలెనున్నదై-పూదేనె-మకరందము-నెఱయఁగ-వ్యాపించుచుండగా- కేళాకూళింపవలదు-ఔతుఖానాలోనిట్లునింపనక్కఱలేదు-ముత్తమై- గాలితోమారుతాయత్తమై-వాయువశమై,గంబూరమెగయఁగ-పచ్చకర్పూరమెగురుచుండగా- వితానముల్ బిగియవలదు- మేలుకట్లుకట్టనక్కఱలేదు.స్వామి-దేవరా- ఆరామ-ఉద్యానవనసంబంధమైన- శుభవైభవములుసూడఁగ- శుభసంపదలనుజూత్తగించుకొఱకు ఎప్పుడువిచ్చేయుదురోయంచుఁగ- ఎప్పుడువిజయముచేయుదురోయని-సహజ-స్వభావసిద్ధములైన, సౌభాగ్యములు-శృంగారములను-కూర్పు ఘటనపఱిచెడు- చైత్రుడు-వసంతుడు- ఎదురుసూచుఁగ- ఎదురెదురుచూచుచుండును-ఏమనిన- అతడు-అవసంతుడు-కూర్మిఁగ- మైత్రిచేత-భవదీయవనపాలకుండుగాఁడె- దేవరవారియొక్కతోటమాలికాఁడాయనియర్థము. వసంతుడువనములనుపాలించువాడనిభావము. అనగాప్రభువులువనవిహారార్థమైవత్తురని వనపాలకులుద్యానవనమందుబూలపందిళ్లువేసిమార్గమందుమెత్తగానుండుకొఱకు గంధపొడిచల్లి యాతుఖానాలలో నీళ్ళునింపిపైనమేలుకట్లుకట్టిసిద్ధపఱుపవలయునదిమర్యాదగనుక నిదియేమియుచేయనక్కఱలేకనే వసంతుడునుదేవరవారివనపాలకుడైయందునీనికిమాదగాచైసెప్పబడినపొదరిండ్లు మొదలైనవానిసిద్ధపఱిచితమరాకడ కెదురుచూచుచున్నాడనితాత్పర్యము. ఉద్యానవననిందరమ్యముగానున్నదిగనుకవనవిహారార్థముగా దేవరవారువిజయముచేయదగినదనివనపాలకులువిజ్ఞాపనముచేసిరనిఫలితార్థము.

క॥అనివనపాలురుదెలిపిన।జనపాలునకనఘపూగసాలావళినూ।తనపాళీఘునకేళీ।వనపాళీదర్శనోత్సవంబిగిరించెఁగ॥

టీక॥ అని-ఈలాగని-వనపాలురుదెలిపినఁగ-వనపాలకులువిన్నపముసేయగా-జనపాలునకుఁగ- రాజునకు- అనఘ-నిష్కల్మషమైన,పూగసాల-పోకచెట్లయొక్క-ఆవళి-పఙ్క్తులయొక్క-నూతన-నవినమైన-పాళీ-సమూహముతోఁగూడిన-ఘన-అధికమైన-కేళీవనపాళి క్రీడావనప్రదేశముయొక్క-దర్శన- చూచుటయందలి- ఉత్సవంబు-వేడుక-ఇగిరించెఁగ- అంకురించెను. అనగావసురాజేంద్రుడుద్యానవనవిహారోత్సుకుండయ్యెనని తాత్పర్యము.

తే॥ నృపుడలవనీపతులనవనీపకులనా। నర్పియచ్చోనిజారామనవవసంత।
సమయసౌభాగ్యములుచూడజనుమనోర। థంబునరథంబుదెమ్మనదడయకపుడు॥

టీక॥ నృపుడు-వసురాజు-అలవనీపతులఁగ-ఆవనపాలకులననియర్థము. యాచకులననియర్థాంతరము, అవనీపకులనొనర్చి-అనేకగ్రామములనగ్రహారములనునిచ్చి దేశాధిపతులనుజేసియనియర్థము, యాచకులుగానివారిని గాజేసి యనియర్థాంతరము ని॥వనీపకోయాచనకః అని-అ.అచ్చోఁగ-ఆసమయమందు-నిజారామ-స్వకీయమైనయుద్యానవనమందలి-నవ- నూతనమైన-వసంతసమయ-వసంతఋతుసంబంధమైన-సౌభాగ్యములు-వైభవములను- చూడజను-చూడబోవునట్టి మనోరథంబునఁగ- అభిలాషచేత-రథంబుదెమ్మనఁగ- రథమందెమ్మనియాజ్ఞాపింపగా- తడయక- జాగుసేయక-అప్పుడు- ఆసమయమందు- దీనికిముందరిపద్యముతో నన్వయము.

సీ॥జతగూర్చితారవజ్రాలజమ్మికమ్మి గ్రమ్మినమణిరథాంగములగములు। నీలాబ్దపుష్పిపూనినపక్రముఖములదగుపచ్చపనినిగనిగనినొగలు। ముత్యాలబవిరెకెంపులచట్టముదడంపుధట్టంబుమాడిగెంబట్లుపఱుపు। పగడాలకంబాలజిగిమించుపుష్యరాగపులోవవైడూర్యఘంటికలును॥ తే॥దళితళినిమానికంబులకతిశయముననుజ। యాంకకేతనమునుగల్గునరదమొకటి। మనసుతోననమెలగుసామ్రాణికాశ్వ। రత్నములబన్నితెచ్చెసారథియొకండు॥ * *

టీక॥ జతగూర్చి-జోడించి-తారవజ్రాల-తారశబ్దముముత్యములుమొదలైనవానియొక్క- సంశుద్ధియందువర్తించుచున్నది, శ్లో॥ తారోపానరభిస్మృక్తావిశుద్ధోశుద్ధమౌక్తికే॥అని-మే, వజ్రాలన్నందుదు- ని॥ విక్ర్పత్రోవ్వచిచ్చలంపోషూరీఘ్నశ్ఛేతఅభిమన్యభవేత్॥న.అనుసూత్రమువేతను, శ్లో॥ప్రాయుశోవైకృతపఠేలోపోదీర్ఘశ్చమోర్ష్మతః॥ అనునథఫ్వోసవచనమందలి ప్రాయశ్శబ్దగ్రహణమువలనగొన్నియెడలదత్సమశబ్దమువర్ణకమునకులోపంబును దత్పూర్వవర్ణమందలి కారమునకుదీర్ఘంబునువచ్చునని వేద్యముగనుకనిచటవజ్రాలనిప్రయోగించినాడు-పరిశుద్ధములైనవజ్రములచేత-కమ్మిన-నిర్మించిన-కమ్మిఁగ- కట్టుచేత,క్రమ్మిన-పొదిగిన-మణిరథాంగములగములు-పద్మరాగమణిమయములైనచక్రములయొక్క సమూహములును-నీలాబ్దపుష్పిపూ[illegible]

లను। కలకలధ్వనులని అనియర్థము - ఉద్ధూతకేతన ధైవతాయువుయొక్క-కోలాహలములను అనియర్థాంతరము. ఉన్నత రాజ రాజభజనకౌతూహలంబులును। రాజాధిరాజులయొక్క-సేవాకౌతూహలములను అనియర్థము. రాజరాజన గాకుబేరుడు- అతని సేవాకౌతూహలములను అనియర్థాంతరము, ని॥ రాజరాజోధనాధిపః॥ అని, అ. ఉగ్రసేనాగణకలకలంబులును- ఉగ్రమైన సేనాసమూహామండలికలకలములను అనియర్థము. ఉగ్రుడన గారుద్రుడు- అతని సేనారూపమైన ప్రథమగుణములయొక్క-కలకలములను అనియర్థాంతరము. ... ... *

అవధరించుచుక్-చిత్తగించుచును- ఆనందనోద్యాన రాజంబు జేరంజనుసమయంబునక్- ఆనందకరమైనయుద్యానవనశ్రేష్ఠము నుసమీపించిపోవుచున్న సమయమునందనియర్థము. ఆనందనోద్యానమును సమీపించిపోవుచున్న సమయమందనియర్థాంతరము. ఇచట నందనోద్యానమన గానింద్రునియుద్యానవనమునకు బేరు- ఎట్లన గా-ని॥ నందనంవనమ్॥ అని-అ. దీనికిముందరిపద్యముతోనన్వయము.

సీ॥ నృపమౌళిభవసువర్ణపరాగములుసువర్ణపరాగములనభిన్నతవహించె। కమనీయతపనీయకదళికాపవనంబుకదళికాపవనంబుకలిసిమెలగె। లలితమాగధశ్లోకకలకంఠగానంబుకలకంఠగానంబునలమికొనియె। దతవాదకసమీరహతకిన్నరీరుతుల్ కిన్నరీరుతులునేకీభవించె॥ తే॥ నపుడుసేరంగవచ్చినయవనిజాని। కవనిజానీకమచటసాష్టాంగమెలగె। గెళ్లివనబహీరంగణాక్షీణమధుర। మధురసఝరానుబింబసంభావనమున॥

టీక॥ నృప. రాజులయొక్క- మౌళిభవ-కిరీటములరాపిడివలన రాలిన-సువర్ణపరాగములు-బంగారురాపొడులును-సువర్ణపరాగములు-బంగారుపేర్మిసంపెగలంజెల్లునుగనుక సువర్ణమనగా సంపంగి-సంపంగిచెట్లయొక్క-పుప్పొడులును అభిన్నతవహించెక్- వేఱులేకపోవుటనువహించెను, కదళియనగా ధ్వజమునుగదళీవృక్షమును, ని॥ కదళీవైజయంత్యాం చరంభాయాం చహరిణాంతరే॥ అని, వి, కమనీయ-సుందరమైన-తపనీయ- సువర్ణవికారము నైన-కదళీకా-ధ్వజసంబంధమైన- పవనంబు- వాయువును- కదళికాపవనంబు-కదళీవృక్షసంబంధమైనవాయువును - కలిసిమెలగెక్-కలుసుకొనిప్రవర్తించెను-కలకంఠమనగా మధురధ్వనిగలకంఠంబునుగోయిలయును- లలిత-ఒప్పుచున్న- మాగధశ్లోక, గానరూపముగాస్తుతిసేయుమాగధజనముయొక్క, కలకంఠగానంబు-మధురధ్వనిగలకంఠములచేతబాడెడుసంగీతంబును- కలకంఠ-కోయిలలయొక్క--గానంబు, పంచమస్వరగానములును- అలమికొనిమెక్-మిళితమాయెను,శ్లో॥ రాజ్ఞః పురజనః స్యాపి మంగళాచారశంసినః। మాగధ్యైర్మాగధికాగీతైర్మాగధాఇత్యుదీరితాః॥ అని మాగధలక్షణము,తతవాదక-వీణలువాయించువారియొక్క--ని॥ తతంవీణాదికంవాద్యమ్॥ అని- అ. సమీరహతకిన్నరీరుతులు- వాయువుచేతగొట్టబడుచున్నతీగెలుగలకిన్నరీసంజ్ఞగలవీణలయొక్క-నాదములును, కిన్నరీరుతులు-కిన్నరపక్షికాంతానినాదములును ఏకీభవించెక్-ఒకటియాయెను, అపుడు- ఆసమయమందు-చేరంగవచ్చిన- సమీపింపవచ్చిన-అవనిజానికిక్-వసురాజునకు, అవనిజవృక్షములయొక్క- అనీకము-సమూహము-అచటక్-ఆప్రదేశమున-కేళివన- ఉద్యానవనముయొక్క,బహిరంగణ- బైటిముంగిలియందలి-అక్షీణ-తక్కువగాని-మధుర-తియ్యదనముగల- మధురస- మకరందముయొక్క,ఝర- ప్రవాహమందయిన అనుబింబసంభావనమునక్- ప్రతిబింబము నెపమిషచేత-సాష్టాంగమెరగెక్- సాష్టాంగముగువల్లు గానమస్కరించెను- అనగావనబాహ్యప్రదేశమందలిమకరందప్రవాహమందువనతరుసమూహము ప్రతిఫలింపగా నేలాగుననుండెననిన-వచ్చినవసురాజునకువనవృక్షములన్నియునమస్కరించినట్లులుగానుండెననుట.

క॥ కులపతియును వేత్రధరులొ। త్తిలిసాంగుభళాయనంగ దేరుడిగిమహీ।
శులనిపిబలములచటనె। నిలిపియుపవనంబుసొచ్చినిజహితయుతుడై॥

టీక॥ కులపతియుక్-వంశకర్తయైనవసురాజును, వేత్రధరులు- వెండిబెత్తములవారు-ఒత్తిలి- ఒకవైపునకునోరసిల్లి,సాంగుభళాయనంగ- సాంగుభళాయనిహెచ్చరికసేయగా, తేరుడిగి-రథముపైనుండిదిగి- మహీశులననిపి- తనతోగూడవచ్చిన రాజులనుబంపించి-బలములచటనే నిలిపి సేనలవారి నావనబాహ్యమందునిలిపి, ఉపవనంబుసొచ్చి- ఉద్యానవనములో బ్రవేశించి-నిజహితహితుడై-తనయిష్టసఖునితోగూడుకొన్నవాడై దీనికిముందరిపద్యముతోనన్వయము.

తే॥ ఘనతరఫలానతాఖండకదళికలును। గీరరాజీకృతసజీవతోరణములు।
బొంగునెలమావిగురుజులభంగనవఫలావళులుగాంచెన్నృపుడువనాగ్రసీమ॥

టీక॥ ఘనతర. అధికతరములైన-ఫల-పండ్లుగలలచేత- ఆనత-వంగియున్న- అఖండ-సంపూర్ణములైన-కదళికలును- అరటిచెట్లును-కీరరాజీ-శుకపఙ్క్తులచేత- కృత-చేయబడిన-సజీవతోరణములుక్ - ప్రాణసహితములైనతోరణములును- పొంగు-ఉల్లసిల్లుచున్న-ఎలమావి- గజ్జుమామిళ్ళయొక్క- గురుజులుక్-జొంపములును- అభంగ-చిలుకలుమొదలైనవానిచేతకొట్ట

బడనివియును-నవ-నూతనమైనవియునగు-ఫలావళులుక్- ఫలసమూహములును-వనాగ్రసీమక్- ఉద్యానవనముముందరను, నృపుడు,వసురాజు-కాంచెక్-జూచెను- అనగా రాజాధిరాజువచ్చునపుడుపట్టణముముందరగానిక్రీడావనముముందరగానిపండ్లగెలలతోనుండెడునరటిచెట్లనుభయపార్శ్వములయందునిలిపిపచ్చనితోరణములుగట్టి మామిడిచిగురుజొంపములు ద్రేలగట్టిభిన్నములుగానిఫలములనాసాదించి యీరీతిగానలంకరించుటయును రాజాయలంకారమునుజూచుచు బ్రవేశించుటయును బ్రసిద్ధముగనుకవనాగ్రసీమయందుస్వతస్సిద్ధములుగానున్నకదళీస్తంభాదులనువసుమహారాజుచూచెనని తాత్పర్యము.

మ॥ అలచైత్రాంచితసత్రశాలికలనిష్టాహారతృప్తింగుతూ। హలముల్గాంచుద్విజావళుల్ శ్రుతిహితావ్యాజానులాపంబుతో।నలఘుశ్రీకరశాఖికాంచలవినిర్యత్కేసరాద్రాక్షతంబులుగాల్చెక్ నరదేవరత్నమకుటీభూషావిశేషంబుగక్॥

టీక॥ అల-ఆ-చైత్ర-వసంతునిచేత-అంచిత-ఒప్పుచున్న-సత్రశాలికలక్-వనప్రదేశములయందనియర్థము, చైత్రాంచిత-చైత్రమాసమందొప్పిదములగుచున్న- సత్రశాలికలక్- యజ్ఞశాలలయందనినైనను- నిరతాన్నదానశాలలయందనినైనను నర్థాంతరము,ని॥ సత్రమాచ్ఛాదనేయజ్ఞేసదాదానేవనేపిచ॥ అని- అ- ఇష్టాహారతృప్తిక్-ఇష్టమైనయాహారమువలనితృప్తిచేత,కుతూహలముల్గాంచు-సంతోషములనుబొందుచున్న - ద్విజావళులు-శుకపికాదులైనపక్షులయొక్క-సముదాయములనియర్థము. బ్రాహ్మణసమూహములనియర్థాంతరము, శ్రుతిహిత-చెవులకింపును-అవ్యాజ-వంచరహితమైన- అనులాపంబుతోక్-ముహుర్భాషణముతోడ-అలఘు-అధికములును-శ్రీకర- శోభాకరములునైన-శాఖికా-కొమ్మలయొక్క-అంచల- అగ్రములవల్లనుంచి-వినిర్యత్-జారుచున్న- కేసరాద్రాక్షతంబులు - ఆర్ద్రాక్షతములవంటియవగాబసపుచేతతడుపబడినయక్షతలవంటి-కేసరములు-కింజల్కములను-నరదేవ-వసురాజుయొక్క--రత్నమకుటీ- మణిమయకిరీటమునకు- భూషావిశేషంబుగక్-అలంకారవిశేషమానట్లులుగా-రాల్చెక్-చల్లెను-అనియర్థము. శ్రుతిహితావ్యాజ-వేదహితమైన- అవ్యాజమైన- అనులాపంబుతోక్-వాక్కుతోడ-అలఘుశ్రీ- అధికశోభాకరములైన-కరశాఖికా- అంగుళులయొక్క,ని॥ అంగుళ్యఃకరశాఖాస్స్యుః అని-అ-అంచల అగ్రములవల్లనుంచి- వినిర్యత్-జారుచున్న- కేసరాద్రాక్షతంబులు- కింజల్కసదృశములైనయార్ద్రాక్షతములను- నరదేవరత్నమకుటీభూషావిశేషమగునట్లులుగాజల్లెనియర్థాంతరము, బ్రాహ్మణాశీర్వాదమంత్రాక్షతములు రాజకిరీటాలంకారమగుటప్రకటంబకదా.

ఉ॥ ఆదరణీయరామకథనాంకశుకోక్తులతోడదీవముంత్రైదువచాలుశోభనపుటారతులెత్తెసదాగతింగిరి। క్రీడవినోదికింజిగురుజొంపపుకెంపులపళ్లెరంబులం। బ్రోదిదనర్చెనగ్గలపుమొగ్గలుముత్తెపుబ్రాంగ్గులీవగక్॥

టీక॥ ఆదరణీయ-మన్నింపదగిన-రామకథనాంక-రామరామయనెడుకథనమేచిహ్నముగాగల- శుకోక్తులతోడక్-చిలుకపలుకులనెడు రామనామాంకములైన-చిలుకపలుకులవంటిపలుకులతోడ- తీవముత్తైదువచాలు- తీగెలనెడుసువాసినులసజ్ఞ-సదాగతిక్-వాయువుచేతనియర్థము - శుభాగమనము చేతనియర్థాంతరము, చిగురుజొంపపుకెంపులపళ్లెరంబులక్-ఎఱ్ఱనిచిగురుటాకులగుత్తులనెడు కెంపులతోజేసినపళ్లెరములయందు- ప్రోదిదనర్చి- పెంపుచేసినొప్పుచున్న అగ్గలపుమొగ్గలు-మిక్కుటమైనతెల్లనిపూమొగ్గలు-ముత్తెపుప్రాంగ్గులీనగక్- ముత్యాలరంగవల్లులనుగల్పించుచుండగా-గిరిక్రీడవినోదికిక్- కోలాహలపర్వతభంజనవినోదియైనవసురాజునకు- శోభనపుటారతులెత్తెక్-మంగళహారతులెత్తెను- అనగానుద్యానవనమందుబుప్పలతలెఱ్ఱనిచిగురుటాకులజొంపములతోడను తెల్లనిపూమొగ్గలతోడను మలయమారుతముచేతగదిలియాడుచుండగా వానిమీదనుండిచిలుకలురామరామయనిపలుకుచుండెనని తాత్పర్యము॥

మ॥ అలరారక్ నెలతాలగట్టినమహీజావాలముల్గొన్నిసత్పలసాంద్రంబులుగొన్నిపల్లవరుచిప్రాగ్భాగపట్టాంబరోజ్జ్వలముల్గొన్నిసమగ్రశారదరజోజాలంబులైమాధవుం। డులుపానించినరౌప్యపాత్రికలునానొప్పెక్నృపాగ్రంబునక్॥

టీక॥ అలరారక్ ఒప్పిసలారగా నెలతాలగట్టిన- చంద్రకాంతమణులతోగట్టిన-మహీజావాలములు-వృక్షములయొక్క పాదులు-కొన్ని-సత్పలసాంద్రంబులు-కొన్ని శ్రేష్ఠములైనఫలములచేతనిండింపబడియున్నవియును, కొన్ని-ఒకకొన్ని-పల్లవరుచిప్రాగ్భార-ఎఱ్ఱనిచిగురుటాకులయొక్క-కాంత్యతిశయముచేతను- పట్టాంబర-ఎఱ్ఱపట్టుబట్టలచేత ఉజ్జ్వలములు- ప్రకాశించుచున్నవియును-కొన్ని-మఱికొన్ని-సమగ్ర- సంపూర్ణమయిన-శారదరజోజాలంబులు- శారదములనగానేడాకులయరటిచెట్లు-వానియొక్క-రజోజాలమనగా గర్పూరసముదాయము- అదిగలవియును-ని॥ సప్తపర్ణోవిశాలత్వక్శారదోవిషమచ్ఛదః॥ అని-అ-వి-అయినవై-మాధవుండు-వసంతుడు,ని॥ మాధవస్తువసంతేస్యాత్॥ అని- వి. ఉలుపానించిన-కానుకలచేతనింపిన, రౌప్యపాత్రికలునాక్-వెండిపళ్లెరములనునట్లులుగా-నృపాగ్రంబునక్- వసురాజుముందట ఒప్పెక్ ఒప్పుచుండెను- రాజుల

ను వెండి శైత్యము లయందు మంచి సుంచి ఫలములను బట్టి లా ష్టాలు నుగర్వా ముననుంచి యెంటగానుక బెట్టుటప్రకటించుటకై డా. చంద్రకాంతముల చేత గట్టిన పాదులను రౌష్య పాత్రికలు గానునందు రాలిన ఫలాదులను గానుకలు గాను జెప్పినాడని తెలియ వలయును. మ॥ కలకంఠార్భటి నొండొరుంబిలుచుచుక్ గాఢచ్ఛదాచ్ఛాదికల్ । వాలయుం గాన వగంధబంధుర రజంబుల్ సిం ధగా జాలకంబులుగా సిందబడగా నికుంజనిలయంబుల్ మీఱి వాయుత్వరం। దలసూపెం బ్రతతీసతీవితతి గోత్రాకాంతు డేతేరగన్॥

టీక॥ గోత్రాకాంతుడే తేరగన్ - భూకాంతుడైన వసురాజుగారును - ప్రతతీ తీగెలనెడు - సతీ స్త్రీలయొక్క, వితతి-స మూహము - కలకంఠార్భటిన్ - కలకంఠములు గాకోవిలలు - వాటియొక్క - నాదము నెడు కలకంఠార్భటి వగా మధురమైన కంఠ నాదము చేత - ఒండొరుంబిలుచుచున్ - ఒకరి నొకరు పిలుచుచు - గాఢ - దృఢమైన - ఛద - ఆకులనెడు - ఆచ్ఛాదికల్ - మేలు ముసుగులు - వాలయుంగా - తొలగిపోగాను - నవగంధబంధుర రజంబుల్ చిందగాన్ - గంధమనగా పరిమళము న్ను - మైపూతకు దీసిన గంధమున్ను - నవ - నూతనమైన - గంధ - పరిమళము చేత బంధుర - మనోహరమౌచున్న - రజంబులు - పుష్పపరాగములనెడు - రజంబులు - అనగా అంగరాగములు - చిందగాన్ - చెదరిపోగాను - జాలకంబులుగా సిందపడగా - జాలకములనగా పూమొగ్గలును - గవాక్షములును - పూమొగ్గలనెడు గవాక్షములు నలిగిపోగాను, ని॥ జాలంగవాక్ష ఆనాయే కోరకే దంభబృందయోః॥ అని, విశ్వము. నికుంజ - పొదరిండ్లనెడు - నిలయంబుల్ - గృహములను - మీఱి - అతిక్రమించి - వాయుత్వరన్ - వాయువుయొక్క - త్వరచేతననియర్థము. వాయువేగమువంటి వేగము చేతననియర్థాంతరము, తలచూపెన్ - పొడజూపెను - అనగా ఉద్యానవనమందు మలయమారుతము వీచుచుండగా పొదలలోపలనున్న తీగెలు - కోవెలలు నాదరించగాను - మైపూతలు తొలగిపోగాను - పుష్పొతులు రాలగాను - పూమొగ్గలుగా సిపడగాను - పొదరిండ్లు దాటి పైకి వచ్చెనని తాత్పర్యము.

ఉ॥ జనపతి దారసిల్లనొక సంపగి తావులకొమ్మ రాగవ । త్ఘనసుమనోభిరామయయి కా
కవహింపగబోలు గాని చో । వనుపమ పంచసాయక కరాంచల చంచల చాపశింజినీ।
జనితకఠోరరఝుంకృతులు సైపకయున్నె పరాంగపాండువై॥

టీక॥ జనపతి దారసిల్లన్ - వసురాజుసమీపమునకు రాగా, ఒక సంపగి తావులకొమ్మ - ఒకానొక సంపగిచెట్టుయొక్క - వాసనలుగల కొమ్మయనెడు సంపగి పుష్పవాసన గల స్త్రీ, ఇది కర్తృపదము. రాగవత్ - అనురాగముగలిగిన - ఘన - అతిశయమైన - సు - లెస్సైన - మనః - మనస్సు చేత - అభిరామయయి - ఒప్పుచున్నదైయనియర్థము - రాగవత్ - గౌరవర్ణముంగల - ఘనసుమనోభిరామయై - ఘనమైన పుష్పముల చేత నొప్పుచున్నదనిభావము - కాకవహింపగబోలున్ - విరహతాపమును వహింపబోలుననియర్థము. సంపంగిపువ్వులయందు గాక గుణము గలదని భావము, కానిచోన్ - లేకపోయినట్టాయెనేని, పరాంగపాండువై - పరాగము వలె పాండువర్ణముగలదై, అనగా విరహతాపము చేత తెల్లబడిన దేహముగలదైయనియర్థము. పుప్పొడిచేత తెల్లగానున్నదని భావము, అనుపమ - ఉపమానరహితమైన - పంచసాయక - మన్మథునియొక్క, కరాంచల - హస్తాగ్రమందు - చంచల - చలించుచున్న - చాప - ధనుస్సుయొక్క, శింజినీ - తుమ్మెదలచాలు చేత గల్పింపబడిన నారివల్ల - జనిత - పుట్టిన - కఠోర - పరుషములైన - ఝుంకృతులు - ఝంకారములను - సైపకయున్నె - సహింపలేకపోవునాయనియర్థము. అనగా విరహతాపమును బొందకయున్నట్టయితే సహించునుగదాయనుట, విరహులు మన్మథచాపశింజినీధ్వనులను సహించలేకపోవుట ప్రసిద్ధమే, సంపంగికిని తుమ్మెదలకును విరోధముగనుక సంపంగికొమ్మ తుమ్మెదలయొక్క ఝంకారమును సహించదనిభావము, మధుపఝంకారములను మన్మథచాపగుణధ్వనులనుగా వర్ణించినాడు, అనగా వసురాజుసమీపమందొక సంపంగిపువ్వులకొమ్మ స్వభావసిద్ధమైన ఉష్ణముగలిగి పుప్పొడిచేత గప్పబడినదై తుమ్మెదలు వ్రాలుట లేక గనుపడెననుట.

చ॥ చలితలతాంత కాంతియను చందురుకావి చెరంగు దాటిస । స్మిళితవయోవిలాసములమీటినవిచ్చుఫలస్తనాగ్రముల్।
వెలువడగప్పె తత్క్షణమ వేల్లితదోహదధూపధూమకుం। తలములు విప్పి దాడిమలతా లలితాంగి నృపాలు చెంగటన్॥

టీక॥ నృపాలు చెంగటన్ - వసురాజుసమీపమందు. దాడిమలతా - దాడిమశాఖయనెడు, లలితాంగి - స్త్రీ - లతాంత కాంతియను - ఎఱ్ఱనిపూవులయొక్క - కాంతియనెడు - చందురుకావి చెరంగు దాటి - చంద్రకావిపైటకొంగును తొలగద్రోసుకొని, సస్మిళిత - సముకూడియున్న, వయోవిలాసములన్ - పక్వదశావిలాసముల చేతననిఫలపరముగనయర్థము. యౌవనవిలాసముల చేతనని స్తనపరముగనయర్థము. మీటినవిచ్చు - మీటితే విచ్చుచున్న ఫల - ఫలములనెడు - గోటమీటితే విచ్చిపోవునట్లుగానున్న ఫలస్తనాగ్రములు - ఫలములవంటి కుచములయొక్క - అగ్రములు - వెలువడన్ - బయలుపడగా - తత్క్షణము - అప్పుడే - వేల్లిత - వక్రమయిన్న, ని॥ అవిద్ధంకుటిలం భుగ్నం వేల్లితం వక్రమిత్యపి॥ అని - అమరము. దోహదమనగా, శ్లో॥ తరుగుల్మలతాదీనామకా

లే కుశలైః కృతం । పుష్పాద్యుత్పాదకం ద్రవ్యం దోహదం స్యాత్తు తత్క్రియా ॥ దోహదమనగా తరుగుల్మలతాదులకు అకాలమందు పుష్పములు మొదలైనవాటిని బుట్టించు ద్రవ్యమునకును అట్లు చేసెడు క్రియకును కూడ పేరు, అట్టి దోహదసంబంధమైన ధూపధూమము - ధూపముయొక్క - ధూమరేఖయనెడు ఇక్కడ దాడిమ్మ చెట్టుకు చేయు దోహదము ధూపములు వేయుటయని తెలియవలయును, కుంతలములు విప్పి - తలవెండ్రుకలు విడదీసి - కప్పెన్ - ఫలస్తనాగ్రములను గప్పెను - వస్త్రరహితసంభవించిన స్తనముల వెండ్రుకల చేత మానసంరక్షణము చేసికొనుట స్త్రీలకు స్వభావమని తెలియవలయును - అనగా వసురాజునకు శేరువపొక దాడిమ్మచెట్టుకొమ్మ యెఱ్ఱనిపువ్వులయొక్క కాంతినతిక్రమించి చిలుకలు మొదలైనవాని చేత బాడువబడి పగిలిన మొనలుగలవై దోహదధూపధూమము చేత గప్పబడిన పక్వఫలములతో గనుపించెనని తాత్పర్యము.

సీ॥ చిగురుగంగేలుసాచెరసాలకల్లరి తేటిచూపులజూచె తిలకలతిక । పికగీతి బాడిచూపె ప్రియాళులత పల్కె కీరభాష
లగణికారశాఖ మఖరక్తి నింపెనింపుగలసంపగికొమ్మ చన్నెగానగియె లేబొన్నతీగ । సురభిశ్వసనంబు నెరపె
సింధుకవల్లి గ్రుచ్చె తావులసోకక్రోవిరెమ్మ తే యాత్మరుచిరోపచారంబులధిపకల్పకంబునకుదత్త దామోద
గరిమ జెనుపు । నంగనాసత్యకలితదోహదవిశేష । సన్నుతాచారములబడిసన్నుకతన॥ .... *

టీక॥ ఈపద్యములో రసాలవల్లర్యాదులయందు స్త్రీలింగమహిమ చేత స్త్రీత్వద్యోతనమగుచున్నదిగనుక వానియొక్క పల్లవస్పర్శాదులు వసురాజునందు చేయబడినకరస్పర్శాదిసచ్చేష్టలుగాను వానివసురాజనెడు కల్పవృక్షమునకు జేయబడినదోహదవిశేషములుగాను జెప్పినాడు, ఏలాగనిన - రసాలవల్లరిమొదలైనవి, అంగనా - స్త్రీల చేత - నిత్య - నిరంతరమును - కలిత - తమకు జేయబడుచుండెడు, దోహదవిశేష - పూర్వోక్తదోహదవిశేషరూపములైన - సన్నుతాచారముల - ప్రసిద్ధాచారములయొక్క, సడిసన్నుకతనన్ - సంజ్ఞ చేత - ఆత్మరుచిరోపచారంబులు - తాముసేయుచున్న మనోహరములైన కరస్పర్శాదిదోహదోపచారములు - అధిపకల్పకంబునకున్ - వసురాజనెడు కల్పవృక్షమునకు - తత్త్రదామోదగరిమ బెరుపన్ - తత్తత్ ఆయాయి, ఆమోద - ఆనందముయొక్క, లేక - పరిమళముయొక్క, గరిమన్ - ఆధిక్యమును - పెనుపన్ - వృద్ధిబొందించునట్టులుగా - రసాలవల్లరి - తియ్యమామిడికొమ్మయనెడు రసాలవల్లరియను పేరుగలనాయిక - చిగురుగంగేలుసాచెన్ - చిగురనెడు చిగురువలెనున్న హస్తమును వసురాజుపైకి జాచెను - అనగా హస్తస్పర్శముచేసెననుట. ఇది కరస్పర్శరూపమైనదోహదము - తియ్యమామిడి హస్తస్పర్శరూపమైనదోహదము చేత బూచుననిగనుక నాసరిచిలి చేత హస్తస్పర్శచేసెననిభావము. సర్వత్రయీలాగున నాయ్యాదోహదపరిచితిగలవృక్షశాఖాంగనలపలన నాయాదోహదమాచరింపబడినదని తెలియవలయును. తిలకమనగా బొట్టుగుచెట్టు - తిలకలతిక - బొట్టుగుమ్మయనెడు తిలకలతికానామకనాయిక - తేటిచూపులజూచెన్ - తుమ్మెదలనెడు తుమ్మెదలవంటిచూపుల చేత జూచెననియర్థము. ఇది వీక్షణరూపమైనదోహదము. ప్రియాళువనగా ప్రేంకణము, ప్రియాళులత - ప్రేంకణపుతీగెయనెడు ప్రియాళులతానామకనాయిక - పికగీతి బాడిచూపెన్ - కోకిలగానమనెడు కోకిలగానమువంటిపాటబాడెననియర్థము. ఇది గానరూపమైనదోహదము - కణికారశాఖ - కొండగోగుకొమ్మయనెడు కణికారశాఖానామకనాయిక - కీరభాషలన్ - చిలుకపలుకులవంటిపలుకుల చేత - పల్కెన్ - భాషించెను - అనియర్థము. ఇది సల్లాపరూపదోహదము. మఖరక్తియనగా శాఖాముఖప్రపగక్తియు - ముఖమిచ్చుటయును, ఇంపుగలసంపగికొమ్మ - సంపగికొమ్మయనెడు సంపగికొమ్మయను పేరుగలనాయిక - మఖరక్తినింపెన్ - శాఖాముఖకుసుమరక్తియనెడు ముఖమిచ్చుటనుగలుగజేసెననియర్థము. ఇది ముఖరాగరూపదోహదము - లేబొన్నతీగ - లేతపొన్నతీగెయనెడు లేబొన్నతీగెయను పేరుగలనాయిక - చన్నెగానగియెన్ - చన్నెయనగా పుష్పకాంతియును సొగసును - పుష్పకాంతియనెడు పుష్పకాంతివంటినవ్వు చేత సొగసుగానవ్వెను, ఇది హాసితరూపదోహదము. శ్వసనమనగా వాయువును నిశ్వాసమును, సింధుకవల్లి - వావిలికొమ్మయనెడు సింధుకవల్లీనామకనాయిక, ని॥ అథసింధుక - సింధువారేంద్రసురసౌ నిర్గుండీంద్రాణికేత్యపి॥ అని, అ - సురభిశ్రీ - పరిమళయుక్తమైన - శ్వసనంబున్ - వాయువనెడు నిశ్వాసమును - నెరపెన్ - పొందించెను, ఇది ముఖవాయురూపదోహదము, తావులనగా వాసనలును - గశాస్థానములును - క్రోవిరెమ్మ - క్రోవికొమ్మయనెడు క్రోవిరెమ్మయను పేరుగలనాయిక - తావులసోకన్ - పరిమళములనెడు కక్షస్థానములంటునట్టులుగా - గ్రుచ్చెన్ - కౌగలించెను - ఇది యాలింగనరూపదోహదము - కల్పకమభీష్టఫలదాయిగనుక సకలదోహదక్రియాయోగ్యమని తెలియవలయును - అయావృక్షములకు జేయదగినదోహదక్రియలకు ప్రమాణము. శ్లో॥ అశోకశ్చరణాఘాతాద్వకుళో ముఖసీధునా । ఆలింగనాత్కురువక సిలకో వీక్షణేనవా॥ కరస్పర్శనమాకందో ముఖరాగేణచంపకః । సల్లాపతఃకర్ణికారస్సింధువారో ముఖానిలాత్ । గీతాత్ప్రియాళుస్సి తరాంచమేరుర్హాసితేన వా॥ అనగా అశోకవృక్షము పాదతాడనము చేతను - పొగడచెట్టు మియుట చేతను - కెంజిరిశ్వాసపిద్దసా

రింటయాలింగనము చేతను- తిలకవృక్షము చూచుటచేతను- మామిడిచెట్టు హస్తస్పర్శము చేతను- సంపెగచెట్టు ముఖరాగము చేతను - గోరంటగోగుచెట్టు సల్లాపము చేతను - వావిలిచెట్టు ముఖవాయువు చేతను - ప్రేంకణపుచెట్టు గానము చేతను - సురపొన్నచెట్టు నృత్యము చేతను- పుష్పించుచున్నవి అనగా నాయావృక్షములాయా దోహదముల చేతనకాలమందును పుష్పించుచున్నవని శాస్త్రప్రసిద్ధము. ... ...

మ॥ చనువొప్పన్ నగి పల్కి పాడి కని యాశ్వాసంబు నొందించి చే | కొని మోవిచ్చి కవుం
గిలించి తరులం గొన్నింటి మన్నించి యం|గనలయ్యో మము నెంత చేసి రనుచుం గం
కేళియుఁ గేసరంబును భూజానికి మ్రొక్కె గుచ్ఛవినతిం బూదేనెకన్నీటితోన్॥

టీక॥ చనువొప్పన్- మన్ననయొప్పునట్లుగా, నగి-నవ్వి- పల్కి-సంభాషించి-పాడి- గానముచేసి-కని-వీక్షించి- ఆశ్వాసంబునొందించి-ఊరటబొందునట్లు చేసి-చేకొని- అంగీకరించి యనియర్థము-కరస్పర్శచేసియనిభావము, మోవిచ్చి- ముఖరక్తిపొసగి-కవుంగిలించి-ఆలింగనము చేసికొని- తరులంగొన్నింటిమన్నించి- పైపద్యములో జెప్పబడిన రసాలాదివృక్షములనేనిమిదింటినిమన్నించి-అనగా పైన జెప్పబడిన హాసనము మొదలుగాగల దోహదక్రియలెనిమిదియు మన్ననచేత జరిగించెడు నర్మచేష్టలనుసరించినవియయినందున నాక్రియల చేత వానిమన్నించినారనుట, అంగనలు-స్త్రీలు- అయ్యో- అక్కటా- మము నెంత చేసిరనుచున్- మమ్ము నెంతయవమానము చేసినారో చూచితివాయని- అనగా దన్నియుమిసినారనుట - అశోకము తన్నిన బూయునదియనియు బొగడ యుమిసిన బూయునదియనియును దెలియవలయును- కంకేళియున్-అశోకమును - కేసరంబును-పొగడయును-గుచ్ఛవినతిన్- పుష్పగుచ్ఛభారమువలని నమ్రత్వమనెడు నమ్రత్వముచేత- పూదేనెకన్నీటితోన్- మకరందమనెడు కన్నీటితోడ, భూజానికి మ్రొక్కెన్-వసురాజునకు నమస్కరించెను-

మ॥ లలితైణాంకశిలాలవాలమునఁ గేళీకూళిలో నీరు పైఁ | జెలువొప్పన్ ధరియించి తోడనె మిళచ్చిక్రోడదంష్ట్రాదళ| త్ఫల
రంధ్రంబులచే వెలార్చి జలసూత్రస్తంభముం బోనియ|గ్గలపుంజాయల గుజ్జునారికెడముం గాంచెన్ విభుండయ్యెడన్॥

టీక॥ లలిత-ఒప్పుచున్న,ఏణాంకశిలా- చంద్రకాంతశిలలచేత రచింపబడిన, ఆలవాలమున-పాదియునట్టి- కేళీకూళిలోన్-కుండులో-అనగా నొతుఖానాలో- నీరు పైజెలువొప్పధరియించి- ఉపరిభాగమునందు గాయలలో నీళ్లు ధరించి- అనగా పైనున్న కాయలలో నీళ్లు గలిగి యనియర్థము,తోడనే- వెంబడిగానే-మిళత్-సమకూడుచున్న,చిక్రోడ-ఉడుతలయొక్క, ని॥ చిక్రోడస్తూలచంతేకః అనియమరశేషము,దంష్ట్రా-కోఱలచేత- దళత్-బద్ధలుచేయబడుచున్న-ఫల- కాయలయొక్క, రంధ్రంబులచేన్- రంధ్రములచేత వెలార్చి-బయలు వెడలించుచున్నదై- జలసూత్రస్తంభముంబోని-జలయంత్రనాళమువలెనున్న- అగ్గలపుంజాయల-దట్టమైన నీడలుగల-గుజ్జునారికెడమున్- గుజ్జుటెంకాయచెట్టును- అయ్యెడన్-ఆవనస్థలియందు- విభుండు-వసురాజు-కాంచెన్-చూచెను,

తే॥ నృపు నెదుట దేనెవాకలో నిబిడవిచలదతనుపత్త్రాళిఫలసాంద్రమగుచు నొక్క|
నగము కైవ్రాలి యేటిలో నాటియున్న|నాటి యున్నతనగరాజునలువు దెలిపె॥

టీక॥ నృపునెదుటన్-వసురాజుముందట తేనెవాకలోన్- పూదేనెకాలువలో-నిబిడ- దట్టమౌనట్లుగా-విచలత్- చరించుచున్న-అతను-గొప్పవైన-పత్త్రాళి- ఆకులచేతను-ఫల-కాయలచేతను- సాంద్రమగుచున్-దట్టమైనదై,ఒక్కనగము- ఒక వృక్షము, కైవ్రాలి-ఒరగబడినదై ఏటిలోన్-శుక్తిమతీనదిలో-నాటియున్న- పాదుకొనియున్న- నాటి-ఆకాలమందలి-ఉన్నతనగరాజు-పొడవుగలిగిన కోలాహలపర్వతశ్రేష్ఠునియొక్క, నలువు దెలిపెన్-చందమును దెలియజేసెను అనగా - శుక్తిమతీప్రవాహస్థితకోలాహలపర్వతస్మృతినుదయింపజేసెననుట. ని॥ శైలవృక్షౌ నగావగౌ అనియమరము.

ఉ॥ ఉన్నతి నన్నగాగ్రమున నున్న యొకానొకకిన్నరద్వయం|బన్నిఖిలోక్తివేదికపు డన్యదురాసదమైన యొక్కయా| స
న్నశుభంబు దిన్ననిప్రసన్నగిరోక్తుల దెల్పి తోనయే| గన్నరదేవపాదపవిభిన్నబృహన్నగకూటపాటికిన్॥

టీక॥ ఉన్నతిన్-సుఖాతిశయముచేత- అన్నగాగ్రమునను న్న- ఆవృక్షాగ్రమునందున్న- ఒకానొకకిన్నరద్వయంబు-ఒక కిన్నరపక్షిమిథునము, అన్నిఖిలోక్తివేదికిన్- సకలజంతువులయొక్క పలుకు దెలిసినయా వసురాజునకు- అపుడు- ఆసమయమందు-అన్యదురాసదమైన- మఱియొకరికి బొందశక్యముగాని, ఒక్కయాసన్నశుభంబున్-ఒక సమీపకాలశుభమును-తిన్ననై- స్పష్టమైన, ప్రసన్నగిరోక్తులన్- ఆదరముతో గూడిన స్వకీయభాషలచేత, తెల్పి- తెలియజెప్పి తోన-వెంటనే- నరదేవ- వసురాజుయొక్క-పాద-పాదమనెడు-పవి- వజ్రాయుధముచేత,భిన్న- భేదింపబడినదియు,బృహత్-మిక్కిలి గొప్పదైనదియునగు, న

గ-కోలాహలపర్వతముయొక్క,కూటపాటికిన్-శిఖరశ్రేణికి, ని॥ కూటోస్త్రీ శిఖరం శృంగమ్ అ-అ ఏగెన్- పోయెను అనగా వసురాజును గోలాహలపర్వతగమనోత్సుకునిగా నొనర్చి నాకిన్నరమిథునంబు పర్వతశిఖరతలమునకరిగెననిభావము.

క॥ ఆలోకాద్భుతవిహగయు|గాలోకప్రీతివలన నతిలోకవయః|కోలాహలకోలాహల| లీలాహలహళిక చెంగలించెఁ బతికిన్॥

టీక॥ ఆ-అట్టి-లోకాద్భుత-లోకాశ్చర్యకరమైన- విహగయుగ- కిన్నరపక్షిమిథునముయొక్క, ఆలోకప్రీతివలనన్-దర్శనమువల్ల బుట్టినమక్కువచేత, పతికిన్-వసురాజునకు, అతిలోక-లోకాతీతమైన-వయః-పక్షులయొక్క, కోలాహల-కలకలధ్వనులుగలిగిన,కోలాహల- కోలాహలపర్వతమందలి-లీలాహలహళిక- లీలావిహారోత్సవము- చెంగలించెన్- ఉద్రేకించెను,కిన్నరపక్షులు భూలోకమునకు నాశ్చర్యకరములైనవియకదా.

—※ ఆశ్వాసాంతము. ※—

మ॥ అవితోర్వీనవఖండ ఖండపరశుజ్యాభోగిసాభోగభో | గవిభాస్వద్భుజ దండదండధరవిత్రౌరూక్షనానావిప|
క్షవిభుక్షేపక కాండ కాండభయకృద్గంభీరభేరీమహా | రవదీర్ణాద్రిపిచండచండబలధౌరంధర్యహార్యగ్రజా॥

టీక॥ అవిత-రక్షింపబడిన-ఉర్వీనవఖండ- భూమియొక్క-భరతఖండము మొదలైన నవఖండములుగలవాడా- ఖండపరశు-శివునియొక్క, ని॥ భూతేశఃఖండపరశుః॥ అని,అ. జ్యా-వింటివారియైన- భోగి-సర్పముయొక్క,అనగా శేషాహియొక్క, సాభోగ-అతిదీర్ఘమైన-భోగ-శరీరమువలె, ని॥ భోగస్సుఖే స్త్ర్యాదిభృతావహేశ్చఫణకాయయోః అని-వి- విభాస్వత్- విలసిల్లుచున్న-భుజదండ-బాహుదండములుగలవాడా- దండధర-యమునియొక్క, విత్రౌ-క్రూరదృష్టివలె రూక్ష- తీక్ష్ణమైన- నానా-సమస్తమైన-విపక్షవిభు-శత్రురాజులను- క్షేపక-చిమ్మునదైనట్టి-కాండ-బాణములుగలవాడా, ని॥ కస్య బ్రహ్మణః అండః కాండః॥ అమవ్యుత్పత్తిచేత గాండమనగా బ్రహ్మాండము, కాండ-బ్రహ్మాండమునకు, భయకృత్-భయంకరమైన, గంభీర-గంభీరమైన, భేరీ-రణభేరియొక్క, మహత్-మహత్తైన-రవ- ధ్వనిచేత,దీర్ణ-బద్దలుచేయబడిన, అద్రిపిచండ-పర్వతోదరములుగలవాడా, ని॥ పిచండముదరేవిద్యాత్పశోరవయవేపిచ॥ అని-వి. చండ-సమర్థమైన-బల-బలముయొక్క, ధౌరంధర్య-ధురంధరత్వమందు-హార్యగ్రజా-బలరాముడైనవాడా-అనిసంబోధనము. ఈపద్యము ముక్తపదగ్రస్తముగా జెప్పంబడియెను.

క॥ శ్రీకర్ణాటేశ్వర విశ్వాకర్షితబిరుదశాసనాంక వితీర్ణ | శ్రీకర్ణ దశదిశాలల|నాకర్ణాభరణసుగుణనవరత్ననిధీ॥

టీక॥ శ్రీ-సంపద్యుక్తమైన,కర్ణాట కర్ణాటరాజ్యమునకు-ఈశ్వర-ప్రభువైనవాడా- విశ్వ-ప్రపంచముచేత- ఆకర్షిత-వినబడిన-బిరుదశాసనాంక- బిరుదులతో గూడిన శాసనచిహ్నములుగలవాడా- వితీర్ణశ్రీ- వితరణసమృద్ధియందు-కర్ణ- కర్ణుడైనవాడా దశదిశా-పదిదిక్కులనెడి- పూర్వాదికచతుర్దిక్కులును నాగ్నేయాదికచతుర్విదిక్కులును నూర్ధ్వాధఃప్రదేశములును గూడనీపదియు దశదిక్కులన బడును- లలనా-స్త్రీలకు-కర్ణాభరణ- కర్ణభూషణములైన- సుగుణ సుగుణములనెడు- నవరత్న-నూతనరత్నములకు- నిధీ-గనియైనవాడా- ఈపద్యము ద్వ్యాప్రాసముగలదిగా జెప్పంబడియెను.

పృథ్వీ॥ కబంధహరధీరతాకర కరాసికృత్తస్ఫుటత్కబంధపరిపంధిసంగ్రథితసూర్యసూర్యర్పిత|
ప్రబంధరసబంధురార్థపదబంధ బంధుస్వధీ నిబంధనయబంధవాగ్నినిభనిత్యతేజోనిధీ॥

టీక॥ కబంధహర-కబంధాసురసంహారకుడైన శ్రీరామునియొక్క-ధీరతా- ధైర్యమునకు-ఆకర-స్థానమైనవాడా-అనగా- శ్రీరామునితోసమానమైనపరాక్రమముగలవాడనిభావము. కరాసి-ఖడ్గముచేత-కృత్త- ఖండితములై, స్ఫుటత్- తెగిన- కబంధ- మొండెములుగల, ని॥ కబంధోస్త్రీ క్రియాయుక్తమపమూర్ధకళేబరమ్॥ అని అ. పరిపంధి-శత్రువులచేత, సంగ్రథిత- భేదింపబడిన-సూర్యమండలముగలవాడా- సూరి- విద్వాంసులచేత- అర్పిత- సమర్పింపబడిన- ప్రబంధ- ప్రబంధములయందలి- రస-శృంగారాదిరసములచేత-బంధుర-సుందరమగుచున్న- అర్థ-అర్థంబును-పదబంధ-పదసందర్భమునుగలవాడా,బంధు- బంధువులయందు-స్వధీనిబంధన-తాననెడుబుద్ధినిబంధనముగలవాడా-అనినైనను- బంధువులకుస్వాధీనుడైనవాడా- అనినైనను అర్థము. అబంధనవాగ్ని-బడబాగ్నితోడ, నిభ-సమానమైన-నిత్య-శాశ్వతమైన- తేజః ప్రతాపమునకు- నిధిస్థానమైనవాడా- ఈవృత్తము ముక్తపదగ్రస్తముగానుద్వ్యాప్రాసముగలదిగాను జెప్పంబడియె. ఈపృథ్వీవృత్తమునకు జ స జ స య వగణములును బంధ్రెండవయక్షరము యతిస్థానమును గానుండవలయును. ఇది పదియేడవఛందంబగు నత్యష్టిఛందంబున బుట్టినవృత్తము.

గద్య॥ ఇతిశ్రీరామచంద్రచరణారవిందవందనపవనానందనప్రసాదసమాసాదితసంస్కృతాంధ్రభాషాసామ్రాజ్యసర్వంకష చతుర్విధకవితానిర్వాహక సాహిత్యరసపోషణ రామరాజభూషణప్రణీతంబైన వసుచరిత్రంబునందు ప్రథమాశ్వాసము.

వసుచరిత్ర - సవ్యాఖ్యానము - ద్వితీయాశ్వాసము.

క॥ శ్రీతిరుమల రాయజయ శ్రీతరుణీ రమణసుగుణశీలయాకాశీతల సేతుధరాతిశరము । రాతత భుజదండయూరు రాయరగండా॥

టీక॥ శ్రీ-సంపద్యుక్తుఁడవైన, తిరుమలరాయ। తిరుమలరాయనామముగలవాఁడా, జయశ్రీతరుణీరమణ। జయలక్ష్మీనాథుఁడవైనవాఁడా, సుగుణ। శుభగుణములచేత, శీల। వర్తనము గలవాఁడా, ఆకాశీతల। కాశీప్రదేశము మొదలుకొని, ఆసేతు-దక్షిణసేతువు వఱకు నుపసర్గమునకు నభివ్యాప్త్యర్థకము, ఆజీవదర్శే భిన్నార్థ్యాసీమార్థే ధాతుయోగజే॥ అని, అ. సేతు। సేతుపర్యంతమైన, ధరాధరామునియొక్క, అతిధురా। అన్యాంతధారముచేత, తత। వ్యాప్తమైన, భుజదండ। బాహుదండముగలవాఁడా, మూరురాయరగండా। మూరురాయరగండా-అశ్వపతి, నరపతి, గజపతులు, వారికిభర్తవైనవాఁడాయని యాథర్థము.

తే॥ అవధరింపుము శౌనకాద్యఖిలసన్మునీంద్రులకు రోమహర్షణియిట్లు పలుకు
సమ్మహీజానివిజవిహారాచలేంద్రదివ్యసౌభాగ్యములు చూడఁదివురుటయును॥

టీక॥ అవధరింపుము। చిత్తగింపుము, శౌనకాద్యఖిలసన్మునీంద్రులకు। శౌనకుఁడు మొదలుగాఁగల సమస్తమునిశ్రేష్ఠులకు, రోమహర్షణి యిట్లు పలుకు। రోమహర్షణపుత్రుఁడైన సూతుఁడు ఈలాగని పలుకును- ఏమనిన, అమ్మహీజాని। ఆవసురాజు, విజవిహారాచలేంద్రదివ్యసౌభాగ్యములు చూడఁదివురుటయును। స్వకీయమైన క్రీడాపర్వతమౌ మన్న కోలాహలాద్రియొక్క-దివ్యమైన వైభవములఁ జూచుటకొఱకు బయలుదేఱుటయును చేయఁగాను.

ఉ॥ ఆమెడనొక్క-నర్మసచివాగ్రణి యిట్లను నో విఖంకతేజో యుతయద్భుతంబొకటిచూచితి నాఁపెదకిఁ గనాదు చే।
చాటు నెదూను మబ్భ ముంజకిరంగ నల్ల దెనల్లనబ్బులో। బాయవుకొన్నమాఁకులు ప్రపాతవృజామ్ము వినాకభూజముల్॥

టీక॥ ఆమెడజ। ఆసమయమందు, ఒక్క-నర్మసచివాగ్రణి ఒకయుత్తమమైన మంత్రిశ్రేష్ఠుఁడు, ఇట్లను। వక్ష్యమాణప్రకారము గాఁబలికెను, ఓయఖండతేజోయుత। అఖండతేజస్సంపన్నుఁడవైన యోరాజాగ్రణీ, అద్భుతంబొకటి చూచితి। నేనొకయాశ్చర్యమునుజూచితిని, చూపెదనునాదు నేఁబాయనె చూడుము। నీకుఁ గనుపఱచుచున్నాను నాయొక్క-చేతి వెంబడిగా నేచూడుము, అభ్రమునఁజక్క-గను। ఆకాశమందు సూటిగాను చూడుమని వెనుకకన్వయము, అల్లదె నల్లనబ్బులో బాయవుకొన్న మాఁకులు। అల్లవిగో నీలమేఘములో గొన్నివృక్షము లెడతెగక యున్నవి, నృప। వసురాజా, అవి। ఆకనుపడెడు వృక్షములు, నాకభూజముల్। కల్పవృక్షములు. అవుజామ్ము। అనుజాఽం.

చ॥ అనవిని నవ్వి సూక్ష్మగతి నారసి యారసికావతంసుఁ డిట్లను మన కేళిశైలమది యల్లదిదన్మణివాశ్మకూటము।
మ్మనికిమహీజముల్పదలుద్రుమాకులటంచు భ్రమించి పల్కి-తై । ననునృప గాదు నీపలుకు నాకనగంబు లెతద్దు భ్రమాఁజళుల్॥

టీక॥ అనవిని। నర్మసచివుఁడీలాగు పలుకఁగావిని, నవ్వి। నవ్వినవాఁడై, సూక్ష్మగతి నారసి। సూక్ష్మమార్గమునుచేత విచారించి. ఆరసికావతంసుఁడు। రసికజనశ్రేష్ఠుఁడైనయావసురాజు, ఇట్లను। ఈలాగని పలికెను-ఏమనియనిన, మనకేళిశైలమది। ఆకనఁబడునదిమనక్రీడాపర్వతము, అల్లది। అదిగో కనుపడునది, తత్। ఆక్రీడాపర్వతసంబంధమైన, మణివాశ్మ। ఇంద్రనీలమణిమయమైన, కూటము శిఖరము, అమ్మనికిమహీజముల్ ఆయింద్రనీలమణిశిఖరమందలి వృక్షములు, పదలుద్రుమాకులటంచు భ్రమించి పల్కితివి। ఆకాశవృక్షములని భ్రమపడి పల్కు-చున్నావు, ఇనను। అయినప్పటికిని, నృపగాదు నీపలుకు। నీమాటయబద్ధము గాదు, ఏమనిన, తద్దు భ్రమావళుల్। మనక్రీడాపర్వతసంబంధమైనయింద్రనీలమయశిఖరములయందలి వృక్షములు, నాకనగంబులె। నీవు చెప్పినట్లుగా నాకనగంబులె, అనగా నాకాశవృక్షములేయని యర్థము. స్వర్గసంబంధమైనకల్పవృక్షములవంటివేయని భావము- నాకశబ్దము ఆకాశమందును స్వర్గమందును వరించుచున్నది, సి॥ ఆకాశే త్రిదివే నాకః॥ అని, అ. ఇందులో సచివుఁడు భ్రమనొందినవాఁడును రాజు భ్రమనివారణముఁజేసినవాఁడును గనుక రాజునకంటె సచివుఁడు కొంచెము తక్కు-వవాఁడైనందున పీఠమర్దుఁడని తెలియవలెను. ఇందునకు శ్లో॥ కించిదూనః పీఠమర్దః అనిలక్షణము.

సీ॥ అవటిసానులు రత్నరుచిరంబులన నేలవాని వంశములెల్లనీనుమణులు। ద్రుమములెల్లను సురాగములెొటుదు దెనిత్య
సురాగములుతదీయాంకురములు। లతలు సంజీవనల్గా వెయ్యత్పటవాని తావులు నతనుసంజీవనములు । రసములెల్ల
నుసిద్ధరసములె ఖ్యంతతప్పక సవంబులును సిద్ధరసములచట। తే॥ నచటిమణిచిత్రభూమంబు నవటనమరు । నమరత
రువులగుమురులునచటిలేవ। లచటిపొందమ్ని గొలకులునభవునింటి। నైనవాఁడంటబలువింటనైనగల వె॥ ... ...

టీక॥ అవటిసానులు। ఆకోలాహలాద్రియందలి చఱులు, రత్నరుచిరంబులననేల । మణులచేతప్రకాశమానము లైనవని వేఱుచెప్పనేల, వంశమనగా సంతతులను వెదురులును, ని॥ వంశో వేణౌ కులే వర్గే పృష్ఠస్యావయవే పి చ॥ అని, వి. వాని। అవటులసంబం

ధమైన-వంశములెల్ల-సంతతులన్నియుఁగూడ-ఈనునుమణుల- రత్నములను త్పాదించును- అని యర్థము. అవటులయందలి వెదుళ్ళు ముత్యములనుబుట్టించుచున్నవని భావము - వెదుళ్ళయందు ముత్యాలు పుట్టుచున్నవనుటకు.——క॥ విదితముగబొంగు వెదురున। గొదవినమౌక్తికము భారకోజ్జ్వలము శుభప్రదము - అని రత్నశాస్త్రము. ద్రుమములెల్లను। అక్క-డివృక్షములన్నియును, సురాగములెొటునదె। దేవతాసంబంధమైనవృక్షములు- అనగాకల్పవృక్షములౌటఆశ్చర్యము- అనగా గాదనుట ఏమనిన, తదీయాంకురములు। ఆవృక్షములయొక్క-చిగుళ్ళుగూడ, నిత్య। నిత్యములైన, సురాగములు। కల్పవృక్షములేయని యర్థము. శోభనరక్తిగలవనిభావము, లతలు సంజీవనల్గా వె। తీఁగెలు సంజీవనీలతలుగావా, అనగా అవుననుట, ఏమనిన, అచ్చట ఆకోలాహలాద్రియందు, వాని తావులును। ఆతీఁగెలయొక్క-వాసనలుగూడ, అతను సంజీవనములు। అధికసంజీవనులనియర్థము, అతను। దేహహేతులై నవారికిని, సంజీవనములు। బ్రతికించునవియని ప్రకారాంతరము- అతనుఁడనగా మన్మథుఁడు గనుక మన్మథోద్దీపకములని భావము, రసములెల్లను-జలములన్నియును, సిద్ధ- ప్రసిద్ధమైన-రసములౌట- మధురసములౌట-ఎంత ఏమిగొప్ప, అచట-అపూర్వమందు తప్పక సవంబులును-ప్రసవవ్యనగా గర్భమోచనము-ఆజలములయొక్క-శిశువులుగూడ- సిద్ధరసములు-ప్రసిద్ధమధురరసములేయని యర్థము, ఆజలములయందలి ప్రసవములనగా పుష్పములు- సిద్ధమైనమకరందముగలవని భావము, శ్లో॥ స్వాదుతోయే చేఘలేపు పుష్పే ప్రసవో గర్భమోచనే॥ అని, అ. కాబట్టి అచటిమణిచిత్రభూమి- అక్క-డి రత్నప్రచురములైన భూములును- అచటి నమరునముతరువులగుమురులు- అక్క-డనొప్పుచుండెడు దేవతావృక్షసమూహములును, అచటితీవలు- అక్క-డితీఁగెలును- అచటిపొందమ్మి గొలకులు- అక్క-డనుండెడు బంగారుతామరలుగల కొలకులును- అనిక్రమాలంకారము. అభవునింటనైన- హరునకుగృహమైన కైలాసపర్వతమందైనను- అచట ఆహరునియొక్క-, బలువింటనైన- గొప్పవిల్లయిన మేరుపర్వతమందైనను, కలవె-ఉన్నవా-అనగా లేవనుట-అనగా కైలాసమేరుపర్వతములకంటె మహిమాతిశయము గలదని భావము.

మ॥ అవిగాదే మనకేళిభూధరము దవ్వాచూతమాయద్రిసం । పదలంచుంగయిదండబూని ధరణీపాలుండు లీలాగిరిం।
గదియం నర్మసఖుండు వల్క- నచటంగల్పద్రుహాలారసో । న్మదనై మానికమానినీ మధురగానస్వానసానందుఁడై॥

టీ॥ అవిగాదే మనకేళిభూధరము-అదే కాదా మనక్రీడాపర్వతము అనగా ఆకనఁబడునట్టిది గాదా మనక్రీడాపర్వతమైన కోలాహలాద్రియనుట, దవ్వా-దూరమా-అనగా దూరముకాదనుట- కాబట్టి- చూతమా యద్రిసంపదలంచున్- ఆపర్వతసంబంధమైన సౌభాగ్యములన్నిటిని జూతమనిపలుకుచు-కైదండబూని- హస్తావలంబనముచేసి- ధరణీపాలుండు-వసురాజు- లీలాగిరింగదియన్-క్రీడాపర్వతమును చేరబోగాను అచటన్-ఆసమీపించినస్థలమందు-కల్పద్రు-కల్పతరుసంబంధమైన-హాలారసము సురాపానముచేత ఉన్మద-మత్తుగొనియున్నవై మానికమానినీ- దేవతాస్త్రీలయొక్క-, మధుర- మనోహరమైన-గానస్వాన- సంగీతనాదముచేత-సానందుఁడై-ఆనందసహితుఁడై-నర్మసఖుండు-ప్రియసఖుండు-పల్కెన్- వక్ష్యమాణప్రకారముగాఁబలికెను.

సీ॥ ఒకచాయనన పాయపికగేయసముదాయ మొకసీమనానామయూరనినద । మొకవంకనకలంకమకరాంకహయహే
షలొకక్రేవవనదేవయువతిగీత। మొకచెంతసురకాంతలకరాంతతతనాద మొకచారినవకారికోదితంబు। లొ
కయోరపటుచారణకుమారఫణితంబు లొకదండనలిమండలికలగాన॥ తే॥ మొక్క-మొగి మ్రోయఁగ దళీగృహాప
వన్ను కిన్నరీబృందబృందసంగీతరీతి। నమరునతి వేలకోలాహలములకలిమి। నధిప యీయద్రి కోలాహలాఖ్యమొక్క॥

టీక॥ ఒకచాయన్-ఒకదిక్కు-న- అనపాయ- ఎడబాటులేని-పిక- కోకిలలయొక్క-, గేయ-గానములయొక్క-, సముదాయము-సంఘంబును-ఒకసీమ- ఒకప్రదేశమందు- నానా-సమస్తమైన-మయూర- నెమళ్ళయొక్క-,నినదము- కేకారవంబును-ఒకవంకన్-ఒకవైపున-అకలంక-తొట్రుపాటులేని- మకరాంకహయ-మన్మథాశ్వములయొక్క-, అనగా చిలుకలయొక్క-, హేషలు-సకిలింపులును-అనగా పలుకులును-ఒకక్రేవ-ఒకపార్శ్వమందు- వనదేవయువతిగీతము-వనదేవతలయొక్క-గానమును-ఒకచెంతన్ ఒకపార్శ్వమందు, సురకాంతల- అప్సరస్త్రీలయొక్క-, కరాంత-హస్తాగ్రములయందలి- తత-వీణాదివాద్యములయొక్క-, నాదము-ధ్వనియును-ఒకచారి ఒకమార్గమందు, నవ-నూతనమైన- శారికా-గోరవంకలయొక్క-,ఉదితంబులు- భాషితములును, ఉక్తం భాషితం॥ అని, అ. ఒకయోరన్-ఒకవైపున-పటు- సమర్థులైన-చారణకుమార- పిన్నవయసుగల చారణులయొక్క-, ఫణితంబులు-స్తుతివాక్యములును-ఒకదండన్-ఒకవైపున-అలిమండలి- తుమ్మెదగుంపులయొక్క-,కలగానము, అవ్యక్తమధురమైనగానంబును, ఒక్క-మొగి మ్రోయ- ఏకరీతిగా ధ్వనించుచుండగా,కదళీగృహ- అరటిచప్పరములయందు-ఉపపన్న కొని న-కిన్నరీబృంద- కిన్నరస్త్రీసమూహముయొక్క-, బృందసంగీతరీతిన్- సమూహాయగానము యొక్క-వైఖరిచేత-అమరు- ఒప్పుచుండెడు-అతివేల-అతిశయమైన-కోలాహలములకలిమిన్-కలకలధ్వనులుగలిగియున్నందున- అధిప-వసుమహారాజా- ఈయ

ద్రి-ఈపర్వతము-కోలాహలాఖ్యముకొఱకు, కోలాహలమనెడుపేరుగలదాయెనోయేమొ.

మ॥ ఘనజాంబూనదరౌప్యరత్నరుచులంగన్పట్టునీకట్టుజ। ట్టినగండోపలమండలంబుగనుగొంటే మేదినీశైలశా। సన
యుష్మచ్చరణావధూతమగునీశైలంబునూరార్పగా। ననుకంపామతి జేరుమేరుముఖగోత్రాధీశులంబోలదే॥ ౧౦॥

టీ॥ ఘన-అధికమైన-జాంబూనద-బంగారముయొక్కయు రౌప్య-వెండియొక్కయు-రత్న-మణులయొక్కయు-రుచులక్-కాంతులచేత-కన్పట్టు కనుపడుచున్న-ఈకట్టుజట్టినగండోపలమండలంబు-ఈకోలాహలపర్వతమును జుట్టుకొనియున్నగండశిలలయొక్కసమూహమును-కనుగొంటే-చూచితివా-మేదినీ-భూమియందు శైలశాసన-ఇంద్రునివలెప్రకాశించుచున్నవసురాజా-ఈసంబోధనముకోలాహలపర్వతభంజనాభిప్రాయగర్భము యుష్మత్-మీయొక్క,చరణ-పాదములచేత-అవధూతమగు-ఎగరగొట్టబడిన, ఈశైలంబును-ఈకోలాహలపర్వతమును-ఊరార్పగాన్-ఊరడించుకొఱకుగాను-అనుకంపామతి-దయామతిచేత-చేరు-వచ్చిప్రవేశించిన-మేరుముఖగోత్రాధీశులంబోలదే-మేరువుమొదలైనపర్వతాధిపతులనుబోలుచున్నవి-చూచితివాయనిసంబంధము-ఇందులోగండోపలములుజాంబూనదరౌప్యరత్నకాంతులచేతజూడబడుచున్నవిగనుకనీకాంతులుగలమేరుకైలాసరోహణాద్రులుమొదలైన పర్వతములోఉన్నట్లుగానేయున్నవనియర్థకము-గండోపలములుమేరుముఖపర్వతరాజములవలెనున్నవనిచెప్పటచేత కోలాహలపర్వతమునకు లోకాతీతమైన మహత్త్వముధ్వనితమౌచున్నది.

ఉ॥ అక్కటనీయుదగ్రచరణాహతికోరువలేకయేగతిన్। సుక్కినొగట్టురాచకొమరుం
డలనాడుకపోతహుంకృతిం। గ్రక్కునమూల్గుచుంబిల ముఖంబునవేడుకగంటెనెత్తు
రుల్। గ్రక్కెడుధాతువుల్చెదరగానరుణాంబుఝరీమిషంబునన్॥ ౧౧॥

టీ॥ అక్కట-అయ్యయో-నీ-నీయొక్క,ఉదగ్ర-ఉత్కటమైన-చరణాహతికి-పాదప్రహారమునకు-ఓరువలేక-సహించలేక-గట్టురాచకొమరుండు-పర్వతాధిపతియైనహిమవంతునికుమారుడు-అనగానీకోలాహలుడు-అలనాడు-తన్నబడినయానమయమందు-ఏగతిన్సుక్కెనో-ఏప్రకారముగాసొమ్మసిల్లెనో తెలియదు-కపోత-గువ్వలయొక్క, హుంకృతిన్-హుంకారమనెడుహుంకారముచేతను-అనగాఆయాసముచేతహుం-అనెడుఅనుకరణధ్వనిచేత-గ్రక్కునమూల్గుచున్-నిల్పులేకమూల్గుచును-బిలముఖంబున-గుహయనెడుముఖముచేత-ధాతువుల్చెదరగా-నాడులుచెదరగానయర్థము. గైరికాదిధాతువులుచెదరగాననిభావము-అరుణ ఎఱ్ఱనైన-అంబు-ఉదకముయొక్క, ఝరీ-ప్రవాహమనెడు మిషంబునన్-వ్యాజముచేత-నేడును,ఇప్పుడును-నెత్తురుల్గ్రక్కెడు నెత్తురుగ్రక్కుచున్నాడు-కంటె-చూచితివా॥

మ॥ ననునువ్వెత్తుగబారమీటితివినానాధైర్యసామగ్రిమ। జ్జనకున్మున్నెతృణీకరించితికృపాస్వాంతంబునన్బ్రోవుమిం।
కనరేంద్రాయనగట్టువేడెడినినుంగంటేతృణగ్రాహినూ। తననీలాశ్మదరీముఖాగ్రవిచలద్వాతూలమంద్రధ్వనిన్॥ ౧౨॥

టీ॥ ననున్-నన్ను-ఉవ్వెత్తుగబారమీటితివి-బొత్తిగానెగిరిపోవునట్లుగొట్టితివి-నానాధైర్యసామగ్రి-నానావిధమైనధైర్యసంపదచేత-మజ్జనకున్-మాతండ్రియైనహిమవంతుని-మున్నెతృణీకరించితివి-మును-తృణప్రాయముగాజేసితివి-కాబట్టి-కృపాస్వాంతంబునన్-దయాసహితమైనమనస్సుచేత-ఇంక-ఇకమీదను-బ్రోవు-రక్షించు-నరేంద్రాయని-వసురాజయని-తృణగ్రాహి-గఱికగఱచుకొన్న-నూతన-నవీనమైన నీలాశ్మ-మహానీలశిలామయమైన-దరీ-గుహయనెడు-ముఖ-ముఖముయొక్క, అగ్ర-చివరను-విచలత్-చరించుచున్న-వాతూల-వాయుసంబంధమైన-మంద్రధ్వనిన్-మందరధ్వనియనెడు హీనస్వరముచేత-గట్టు-ఈకోలాహలాద్రి-వేడెనినన్-నిన్నుప్రార్థించుచున్నదికంటే-చూచితివా-అనగాలోకమందుబలవంతునిచేత అవమానమునుబొందినవాడుభయపడినోటగఱికగఱచుకొని హీనస్వరముచేత కాచిరక్షించుమనివేడుకొనుటప్రసిద్ధము॥

వ॥ మఱియునిక్కులాచలసంతానంబుసంతాన కుసుమవాసనాసమాగతసారంగ సంగీతభంగీతరంగంబులుపాంగంబులుగాబాముపేల్పుగాణేలపాణిపిత మాణిక్యవీణామధుర రాగామృతంబులు గరగిజరగు కురువిందకందళంబుల జలంబుల బదనైనగైరికతలంబులంబొడమిన కారణగుణంబునబగడంబుడంబువిడంబించు నిగనిగనిత్తొగరునిగుడునెగడు నగణితలతావితానంబులవొయ్యారంబుల నువ్వెలలూగునజరగజరాజయానలయు పరివిస్ఫురదరుణకంజమంజుతరమంజీరంబులచెచ్చెరపెరుగునచ్చపుటచ్చరచాయలు మెచ్చులుసేయ పచ్చికలమచ్చికలవిచ్చలవిడి గ్రచ్చుకొనునవనవాంకురము [illegible] కజ.కీ.డిమగడరాచివియానవెగడితొడిబడదడబడ నవనులిడగలదు [illegible]

[illegible]హాంకుచనినదు పడిభవదరుణచరణ నిహతిజకవిచ కటకుబొటకలుయుగుడ ఘిగిరించిన తెలగునబరగు గర్వెంబు తెగలనుగని నమకసామజ సమాజంబులన్నిపరిసి మెరసినవెరవుననారవులు పరిపరికేళిగైరికపరాగంబులనియును రుహాలురుముఖబృంహితంబులనియు రేసిమేసగా దివిసితశరవిండ్లనేసి క్రొవ్వెనంగూసి దాని తదుదరకరకనికరములు జలజలదారంగినేజూచి గుత్తంవునుత్తియంబులనియేరిసారెసారెగిరసగింజలాడంబులందు చంచుమద్ధియలయక్రాంతవ్యగయా పరిశ్రాంతినివారించు పటీరతరువాటికలును పటీరతరువాటికా విటపములనికటకూటకోటీవిటంకంబులనొరయ నెరయను సురభిళరజంబులతో పరిఫుల్లమల్లికాపరాగపూరంబులు పరిత్యుణ్ణకాశ్మీరకేసరసారంబులు పరిమృదితశైలేయసారంబులు బసిమియెసగసగపాలు మేళవించియభ్యంచితకాంచనప్రసవసౌరభసమాగంబునంబువ్వగట్టిగంధవహుండు సవరించినయందంపుగందవొడినెరవలవులువలపులనేనికలతంగలయిలవులపసయింపనింపుసొంపున చెంపుమిగులుగింపురుష చంపకామోదలదుదావులగు సేవంతిపూబొదలును సేవంతిపూబొదలజెనుకునననఘ హిమసలిలములునెలచలపదొనలదొట్టి జలజలనజాలుగొని వెల్లువమైమల్లడిగొనియల్లనల్లన నతిశీతలశిలాతలంబుల మెలగుకస్తూరిమెకంబుల మదభరంబులందొరగుచాభిరత్నంబులిగిరిగనికట్టిన నిగరనులుగరచికొనిపరచియవలగ్నమైన బరిమళించుకట్టి జవ్వాదికలయికలగల నిట్టులనగ్గలంబుకైకదలికర్పూరకదళికలపుప్పొడితిప్పలయొప్పపప్పళించిగ్రక్కునజిక్కనైనయాచొక్కపుకదంబంబులు పూయువిద్యాధరీకదంబంబుల యాటపాటలకుమెచ్చియచ్చటవనదేవతలెత్తు నారతీపళ్లెరంబులకరణిదవరు ధరణికాంతపట్టికలదరణికాంతపట్టికలబట్టును దట్టంపుసెకలపైనెట్టుకొనుననతిచిరప్రసూత చమరీస్తన్యంబులుపొంగిగనుంగొని చెంగటిమునిజనత పోవనసవనభవనంబుల బ్రవర్గ్యాతంభంబులనివిందులకుముందుముందుగాగ్రందుకొనివచ్చు బృందారక సందోహంబులునుంగలిగి నవశతామోదసిద్ధమహిళాకులం బయ్యునవశతామోదసిద్ధమహిళాకులంబై నిశాకరకాంతరాజీవ రాగచ్ఛాయంబయ్యునిశాకరకాంత రాజీవరాగచ్ఛాయంబై మేరుభూరిప్రభాభాసమానంబయ్యును మేరుభూరిప్రభాభాసమానంబై వెలయుచున్నయదివిలోకింపుము॥

మఱియును-ఇక్కులాచలసంతానంబు-కులపర్వతమైన హిమవంతుని సంతానమవుచున్న యాకోలాహలపర్వతము-సంతానకుసుమ-పారిజాతపుష్పములయొక్క, వాసన-పరిమళమునకుకూర్చి-సమాగత-వచ్చిన-సారంగ-తుమ్మెదలయొక్క, సరస-మనోహరమైన సంగీత-గానముయొక్క,భంగీ-రీతియొక్క-తరంగంబులు-పరంపరలు-ఉపాంగంబులుగా-శ్రుతులౌనట్లుగా-పాడు-గానముసేయుచున్న-వేల్పుగాణేల-గానముసేసెడు అచ్చరలయొక్క, పాణిపద్మములచేత-ఈరిత-పలికింపబడుచున్న-మాణిక్యవీణా-పద్మరాగమణివికారమునైనవీణలయొక్క, మధుర-మనోహరమయినగానామృతంబులగరగి-రాణయినగారాగముఅమృతప్రాయముతైన రాగములచేతనీరుగాగరగి-జరుగుప్రవహించుచున్న-కురువిందమనగా కెంపులు॥ సీ॥ సులలితమత్తకోకిలలోచనద్యుతినలరారుకురువిందమనెడుకెంపు। అనిరత్నశాస్త్రము। కురువిందకందళంబులు। మొలకకెంపులసంబంధమయిన। జలంబులు। ఉదకములచేత। పదనయిన। తడిసిబురదమైయున్న। గయిరికతలంబులు। గయిరికధాతుప్రదేశములయందు। బొడమిన కారణగుణంబున। అనగాజెట్టెనకెంపులనీటిచేత। బురుదపదనైనగరకధాతుప్రదేశములయందుబుట్టినహేతువువలన। పగడంబుడంబువిడంబించు। పగడపుకాంతినిబకటముసేయుచున్న। నిగనిగనినిగనిగమెఱయునట్టి। తొగరునిగుడ। రక్తిమయతిశయించగా। నెగడు। వృద్ధిబొందుచున్న। అనగాపగడపుతీగెలవలెనున్న- అగణిత। ఎన్నశక్యముగాని। లతావితానంబులన్। తీగెమొత్తములయందు। ఒయ్యారంబులన్। తిన్నతిన్నగాను। ఒయ్యారంబులవిలాసములచేత। వువ్వెలలూగు। వుయ్యెలలూగునట్టి। అజరగజరాజయానల। నిర్జరాంగనలయొక్క। అనగాదేవతాస్త్రీలయొక్క ఉరి। ఊర్ధ్వభాగమందు। విస్ఫురత్। వ్యాపించునట్టి। చరణకంజ పాదకమలములయందు। మంజుతర। మిక్కిలిమనోహరములౌచున్న। మంజీరంబుల। అందెలయందు। పెచ్చుపెరుగు అతిశయించుచున్న। అచ్చపుటచ్చపు పరిశుద్ధమునయిన మరకతమణులయొక్క। చాయలు। కాంతులు। మెచ్చులుసేయు। మనోరంజనముసేయగా। పచ్చికలమచ్చికల। పచ్చికపట్టులనెడుభ్రమలచేత। విచ్చలవిడిగ్రచ్చుకొని। స్వేచ్ఛగాకదియబడి। మెసవనుంకించు। మేయజూచుచున్న అంకపురంజంక। [illegible] రంగములు। జంకించి। అదలించి। మగుడవిడువనెడ। వెనుకకుతిరుగాదీసెడుసమయమందు। బెగడి। బెదరుకొని। [illegible] బడి। బడిగా। తడబడుసవాగుఱిడ। తప్పటడుగులుపెట్టికొంగా। కందు। కనుబిన। చందురునిమేన। చంద్రునిదేహముపల్ల। చిందు। చిందిపడుచున్న। సుధాబిందుసందోహంబుబొందమిన। అమృతబిందుసమూహముయొక్కసాంగత్యముచేత। డిందుపడి। పూర్వమందశగిపతి। భక్షత్। నీసంబంధమయున। అరుణ। ఎఱ్ఱనయిన। చిరణ। పాదముయొక్క। సహా। దెబ్బచేత। పెకలిన [illegible] కళంకములు। కర్కశమైన రెక్కల। మగుడనిగిరిరించిన తెరంగునంబరగు। తిరుగాయిగురుతు [illegible]

అన్నట్టుగానున్న। రోణ్ణొకులు తెగలనుగని। నల్లనిమబ్బుగుంపులనుజూచి। నమదు। మదయుక్తములయిన సామజపనుగుల యొక్క। సమాజంబులని। సమూహములని। అరసి। విచారించి। మెఱసిన మెరళ నారవులు। అమబ్బుగుంపులయందు మెఱసిన మెరుపుతీగెలయొక్క-కాంతులను- ఉపరి-మీదను- పరికీర్ణ-వ్యాపింపబడిన- అనగా చల్లుకొనబడిన-గైరిక- గైరికధాతుసంబంధమైన-పరాగంబులనియును-జాజులేఖలనియును- ఉనుములు-గర్జితములు- ఉనుమూఖల్బు హితంబులనియు- అధికతరములయిన ఘీంకారములనియును- భ్రాంతినిబొందియనిభావము. రేసి-ఉద్రేకించి- అనగా చెలరేగి- ఏపగాదివిసి- ఏటవాలుగాదీసి- తడవిండ్లవేసి- తడవింటబద్దలచేత బాణములు వేసి- క్రేవ్వంగూసి- ఉత్సాహముచేత క్రేవ్వంకేకవేసి- జూసి- సమీపమునకుబోయి-తవదర-ఆమేఘగర్భములయందలి-కరక-వడగళ్లయొక్క, నికరములు-సమూహములు। ని॥ వర్షోపలస్తుకరకః అనిఅమరము- జలజలదొరగినంజూచి- జలజలరాలగాజూచి- గుత్తంపుముత్తియంబులని- బిగువైనముత్తెములని భ్రమసి-ఏరి- ఏరిబుచ్చుకొని-సారెసారె- మాటిమాటికిని- గిరనగిరజలాడందలంచు- వామనగుంటలాడవలెననితలంచుచున్న- చెంచుముద్దియల- చెంచుకన్నెపడుచులయొక్క, అశ్రాంత- ఎడతెగని-మృగయా- వేటయందలి- పరిశ్రాంతి అయాసమును- నివారించు- పోగొట్టుచున్న-పటీరతరువాటికలును శ్రీచందనతరువులయొక్క సమూహములను- పటీరతరువాటికావిటపములు- శ్రీచందనతరుసమూహములయొక్క విస్తారములు-నికట సమీపమందలి- కూట-శిఖరములయొక్క, కోటి-అంచులయొక్క, విటకంబులను-అగ్రభాగములను-ఒరయ-గాపాడగా- నెఱయు- రాలిన- సురభికిరజంబులతో- పరిమళయుక్తమైనరాపాడితోడ పరిపుల్ల- లెస్సగా వికసించిన-హల్లక-ఎఱ్ఱగలువలయందలి-పరాగపూరంబులు-పుప్పొడులయొక్క మొత్తములను- పరికీర్ణ-మిక్కిలిపరిగిన- కాశ్మీరకుంకుమపువ్వుయొక్క-కేసర-కింజల్కములయొక్క, ఆసారంబులు- ధారాపాతములను-పరివృత- లెస్సగామదిరిపబడిన-శైలేయ- రాతిపువ్వుయొక్క, సారంబులు- స్థిరాంశములును- ఇదిపరిమళయుక్తమైనదని తెలియవలెను- శైలేయగంధీని శిలాతలానిఅనిప్రయోగము- పసిమిమెసగసగపాలు మేళవించి- పచ్చదనమొప్పునట్టుగా నర్ధభాగముగూడగలిపి- అభ్యంచిత-మిక్కిలి-ఒప్పుచున్న కాంచనప్రసవ- సంపంగిపువ్వులయొక్క, సౌరభ - పరిమళముయొక్క, సమాగమంబున - చేరుటచేత-పువ్వగట్టివాసనాయుక్తముచేసి- గంధవహుండు- వాయువనెడుబుక్కావాడు- సవరించి-సిద్ధపరచిన- అందరిపుగందవొడి-యోగ్యమైనగంధపొడియొక్క, వలపుల గావాసనలుఇందుకుప్రయోగము॥ క॥ కుందనపుబుక్కమ్మవలపుం। జెందినచంద్నపు తెల్లచెలువునుబలమై। సుందరియగునః హన్ని మ। యందెలప్రాయంబువిడువనాయితమయ్యెక్॥ అనికవికర్ణరసాయనము। నెఱవలపులు-నిండువాసనలు- వలపులరేని- మన్మథునియొక్క, కలనగల యుద్ధమందుసంప్రాప్తమైన- అలయికలను-బడలికలను-అనగాసురతశ్రమములను-అపనయింపక-పోగొట్టుచుండగా- ఇంపుసొంపునతెంపుమిగులు- ఇష్టముచేతను- విలాసముచేతను నతిశయించుచున్న- కింపురుషచంపకామోదలకు - సంపంగిపువ్వువాసనవంటివాసనగలకింపురుషస్త్రీలకు - తావులగు- నివాసస్థానములైన- సేవంతిపూబొదలును - చేమంతిపువ్వుబొదలును - సేవంతిపూబొదలజీనకు - చేమంతిపువ్వుబొదలవల్లదరియుచున్న- అనఘహిమశలిలములు, నిర్మలములయినమంచునీళ్లు- నెలచలపదొనలదొట్టి- చంద్రకాంతశిలామయములైనకొండదొనలయందునిండి - జలజలనజాలుగొనిజలజలజారునట్టుగాజాలుగట్టి - వెల్లువలై వల్లడిగొని - వరదలైచుట్టుకొని - అల్లనల్లనతిన్నతిన్నగాను- అతిశీతల- మిక్కిలిచల్లనవైన- శిలాతలంబుల - రాతిబండలయందు-మెలగు- ప్రవహించునట్టి- కస్తూరిమృగములయొక్క-మదభరంబులదొరగు-మదాతిరేకముచేతస్రవించునట్టి- నాభీరక్తంబులు- నాభిసంబంధమయిన నెత్తురులు- ఇగిరిగనిగట్టిన- ఎండగడ్డగట్టిన - నిగరములు-గరిచికొని - పెళ్లికలనురగదీసుకొని - పఱచి - ప్రవహించి- అవల - ఆవలను, గమ్మనబరిమళించు - గమ్మనునట్టుగాపరిమళించుచున్న - కట్టజవ్వాజికలయికలగల - కట్టజవ్వాజియొక్క మేళనములవలనగలిగిన- నిగ్గులక- నిగ్గులచేత- అగ్గలంబులై - అతిశయించినవై - కదళి- అక్కడనుంచిసాగి - కర్పూరకదళికల- కర్పూరపరటులయొక్క,పుప్పొడితిప్పల- పుప్పొడిదిన్నెలయొక్క, అనగాకర్పూరపురాసులయొక్క- ఒప్పునఒప్పిదమును- అప్పళించి- అలమికొని, గ్రక్కునజిక్కనైన - అప్పుడేగట్టిపడిన - అచొక్కపుకదంబంబులుపూయుచొక్కమయినయాయను లేపనములు- నలదుకొన్న।విద్యాధరీకదంబంబుల। విద్యాధరస్త్రీసమూహములయొక్క- ఆటపాటలకుమెచ్చి। నృత్తగీతములకుమెచ్చుకొన్నవారై- అచ్చట-ఆస్థలమందు- వనదేవతలెత్తు-వనదేవతలుపట్టిన ఆరతిపళ్లెరంబులకరణి- నివాళిపళ్లెరములో యున్నట్టుగా తనరు- ఒప్పుచున్న- తరణికాంతపట్టికలను- సూర్యకాంతిమణులయొక్క-వట్రనిపలకలును- తరణికాంతపట్టికలబుట్టు- సూర్యకాంతమణిపట్టికలవలనబుట్టిన- దట్టంపుసెకలచే- గట్టమయినకాకలమీద- నెట్టుకొను- వ్యాపించిన- అనతిచిరప్రసూత అతిచిరప్రసూతలుగాని- అనగానూతనముగాననిన- చమరీ-చమరీమృగములయొక్క - స్తన్యంబులు- చనుబాలు- అనగా

స్తన్యములుకుడుకుటచేమంతమచితా ప్రవిమయుచున్నచమపాలవమట- పొంగిపొంగనుగాని పొంగగాజూచి- పెంకటి- అక్కడకేసమీపమందున్న, మునిజనతపోవనపవనభవనంబుల - మునిజనులయొక్క- తపోవనములయొక్కందుండెడు యజ్ఞశాలలయందలి ప్రవర్గ్యారంభంబులని- యజ్ఞాంతమందుపాపితోకేయుబడెడు- ప్రవర్గ్యహోమములయొక్క-ప్రారంభములనుకొని- విందులకు- అనగాహావిర్భాగములకుముందుముందుగాక్రంముకొనివచ్చు - హాకరికిఱుపోకలుఱుందుగానందడిపడుచువచ్చునట్టి- బృందారకసందోహంబులును- దేవతాసమూహములును-కలిగి- కలిగియుండి-సవరత- ప్రవాహమనురతమందలి-ఆమోద-ఆనందములతోగూడిన- సిద్ధమహిళా- సిద్ధాంగనలయొక్క, కులంబయ్యును- సమూహముగలదైనను- అనవరతామోదసిద్ధమహిళాకులంబైఅవిరోధము॥ అనవరత-ఎల్లప్పుడును-ఆమోదసౌరభముచేత-సిద్ధ- సిద్ధమైయుండెడు-మహిళా- ప్రేంకణపుతీగలచేత- శ్యామాతుమహిళాప్రియంగుంలతాగోవిందనీగుప్రియాఅనిఅమరము. అకులంబై-వ్యాప్తమైనదియువనివిరోధపరిహారము- నిశాకరకాంతరాజీవరాగచ్ఛాయంబయ్యు- ననిశాకరకాంతరాజీవరాగచ్ఛాయంబైయనివిరోధము- నిశాకరకాంత, చంద్రకాంతములయొక్క, రాజీ-సమూహంబును- పరాగచ్ఛాయంబయ్యును- శ్రేష్ఠమైనపృథుచ్ఛాయలునుకలదియునుయును-లేక చంద్రకాంతములును పద్మసంబంధిరక్తచ్ఛాయలును గలదనియును- అనిశ- నిరంతరమును-ఆకర - గనులయందు- కాంత-మనోహరములైన-రాజీవరాగ- పద్మరాగమణులయొక్క-చాయంబై- కాంతులుగలదియునుఅనివిరోధపరిహారము- మేరు-మేరుపర్వతమువలె-భూరిప్రభా- కాంచనప్రభలచేత భాసమానంబై ప్రకాశమానమైనదనియు- నమేరు- సురపొన్నవృక్షములయొక్క, భూరిఅధికమైన-ప్రభా- శోభలచేతభాసమానంబై- ప్రకాశమానమైనదనియునువిరోధపరిహారము-భూరిప్రాజ్యసువర్ణయోః- అనివిశ్వము- వెలయుచున్నయది-ప్రకాశించుచున్నది-విలోకింపుము-కటాక్షించిచూడుము॥

క॥ కొలకులపజ్జసజ్జికపుగొజ్జగపూబొదరిండ్లజోరునం। జిలుకుహిమాంబుపూరములశీతకరోపలపట్టికాతటంబులదుముకంబులయి చెగయుభూరితుషారకణంబులెల్లడ। న్వలగొనసిన్నిగంబుహిమవన్నగమందనరారుభూవరా॥ ౧౪॥

భూవరా వసురాజా కొలకులపజ్జ- తామరకొలనులయొక్క- చేరువను సజ్జికపు- విశాలమైన- గొజ్జపూబొదరిండ్ల - గొజ్జంగిపూబొదలయందు- జోరునంజిలుకు- జోరనగురియునట్టి - హిమాంబుపూరములు-మంచునీళ్లధారలు శీతకరోపలపట్టికా- చంద్రకాంతశిలామయములైనపలకలయొక్క, తటంబుల-దరులయందు- దుముకక- వడిగాబడుచుండగా-తటంబెగయు- మీదికెగురుచున్న- భూరి అధికమైన-తుషార- మంచుయొక్క-కణంబులు- తుంపురులు - ఎల్లడన్వలగొనక అతటంబతోట్టి చగా- ఇన్నిగంబు- ఈకోలాహలపర్వతము- హిమవన్నగమక- హిమవత్పర్వతమనునట్టుగా- తనరారు-ఒప్పుచుండును- అనగాతంత్రినిబోలియుండుననిభావము॥

మ॥ అనికేళీసచివుండుదెల్పనిజలీలాహర్మ్యమాసింహాసం। హాననుండకొ-తదీయనిర్ఝరసమీరాందోళితైలాసుగం। ధినికుంజాంతనవేందుకాంతమణివేదింబొందిస్రై విశ్రమిం। చిననందొక్కకలస్వనంబువినవచ్చెక్మాధురీధుర్యమై॥ ౧౫॥

అని-ఇట్లని- కేళీసచివుండుదెల్ప- క్రీడాసహాయుడైనమంత్రివిజ్ఞాపనముసేయగా- నిజ- స్వకీయమైన- లీలాహర్మ్యము-క్రీడాపర్వతమును- ఆసింహాసనుండెక్కి, సింహాసనుడనగా శ్రేష్ఠములైన అంగములతోకూడినవాడు - అట్టివసురాజుయెక్కినవాడై- వరాంగరూపోపేతోయస్సింహసంహననోహిసః- అనిఅమరము- తదీయ- ఆక్రీడాపర్వతసంబంధమైన- నిర్ఝర-సెలయేటిప్రవాహముయొక్క, సమీర- వాయువుచేత అందోళిత- చలింపజేయబడుచున్నయేలా, యేలకితీగలచేతసుగంధి- పరిమళింపుచున్ననికుంజ - పొదరింటియొక్క - అంత- సమీపమందలి - అంతస్తుపాటితిగేవాశే స్వరూపాంఅనివిశ్వము- నవ- నూతనమైన- ఇందుకాంతమణి- చంద్రకాంతమణికల్పితమైన వేదిక అరుగుమీదను పొందినవాడై- సుఖమానట్టుగావిశ్రమించిన- కూర్చుండియుండగాఅందు- ఆపర్వతమందువొక్కకలస్వనంబువొకానొక అవ్యక్తమధురమైన- నాదము మాధురీధుర్యమై మాధుర్యాతిశయమునువహించినదై- వినవచ్చెక- శ్రవణగోచరమాయెను॥

క॥ వీనులవిందైయమృతపు। సోనలపొంకైయమందసుమచలదళిని।
గానముక్రందైయాస్వన।మానందబ్రహ్మమైననధిపతివలెక॥ ౧౬॥

వీనులవిందై-చెవులకుందువై- అమృతపుసోనలపొంకై- అమృతవర్షములతో మైత్రిగలదై - అమంద- అధికమైన- సుమపుష్పములయందు- చలత్-సంచరించుచుండెడు- అళినీ- ఆడుతుమ్మెదలయొక్క, గానము- సంగీతమువంటి-క్రందై-నాదముగలదై అస్వనము-వినబడినయామధురధ్వని- ఆనంద-బ్రహ్మమైననక-ఆనందజనకమైనపరబ్రహ్మముతో సమానమాట- అధిపతివలెక-వసురాజొకవాక్యము-పలికెను-కలస్వనముగానముగనుక ఉద్దీపనవిభావముగా తెలియవలెను॥

శా॥ నాదంబొంతటిసీకటిక్కొనతలఁ బన్న్యాకృతా వ్యాహతా । స్వాదంత్రై వినవచ్చుఁ గిం ప్రియవయస్యా వింటివే
వట్టి దీ నాదంబో కలకంఠనాదములొ యాదు న్యాత్రీమణీ వల్లకీ। నాదంబో వివరింపరాదు పరమానందానుసంధాయకం బై॥ ౧౬॥

టీక॥ వర్తమానసంధ్యా (ఇ) కాలస్తమైనయానందమునకు- సంధానమైన సంఘటనము సేయునట్టిదై। నాదంబొక్కటి వికాసో కధ్వని-దిశలఁ దిక్కులయందును పికాటిల్లె, పూర్ణీభవించెను, నవ్యా- నూతనమైన- అమృత- అమృతమువలె, అవ్యాహత, అవిచ్ఛిన్నమవునట్లుగాను, ఆస్వాద్యంబై, అనుభవయోగ్యమయి। వినవచ్చెడిఁ- వినఁబడుచున్నది, ప్రియవయస్యా- ఇష్టసఖుఁడా, వింటివే। విన్నావా- వట్టిదీ నాదంబో । ఆయుతు ప్పికలయొక్క- నాదమో, కలకంఠనాదము, కోవెలలయొక్క కంఠనాదము, మరు న్యాత్రీమణి, శ్రేష్ఠ స్త్రీయొక్క, వల్లకీ నాదంబో- వీణా నాదమో। వివరింపరాదు- ఏర్పరచ శక్యము గాదు.

శా॥ నానా గాయనగాయనీమణుల గానంబుర్వి వాలింపమో । నానాటఁ నగభేదివీటగలగంధర్వాప్సరోగీతమో। ద్యా
నైపుణ్యములెన్ని యేని విన మో యంత్రైవనంత్రైవమో। దైనాదంబొనగూర్చునేమదికి నిట్లానందసందోహముల్॥ ౧౭॥

టీ॥ ఉర్విన్- భూమియందు। నానావిధములైన। గాయనగాయనీమణుల- సంగీతము పాడెడు- పురుషులలోను స్త్రీలలోను శ్రేష్ఠులైనవారియొక్క, గానంబు సంగీతమును, ఆలింపమో- విన్నవారము గామా- నానాటఁ- నాడునాడు, నగభేదివీటగల- నగభేదిమైనయింద్రునిపట్టణమందున్న అనగాస్వర్గమందున్న గంధర్వ, గంధర్వులయొక్కయు, అప్సరః- అచ్చరలయొక్కయు- గీతవిద్యా- సంగీతవిద్యయొక్క నైపుణ్యములు నేర్పులు, యెన్నియేని వినమో। ఎన్నియైన పట్టికిని విన్నవారము గామా- అందైన, ఇప్పుడు చెప్పఁబడినయా స్వర్గమందైనను। ఇంద్రైన- ఈ భూమియందైనను, వింతై- హితమైనదై। నాదంబు, శబ్దము- మదికి- మనస్సునకు। ఇట్లు యీప్రకారముగా, ఆనందసందోహముల్। సంతోషపరంపరలను- ఒనగూర్చునే, సంఘటించెనా- అనగా లేదనుట.

చ॥ అనవిని కేళికానచివుఁడా స్వనపల్లవ వాలకించిదో । జనవరమల్లకీరవము
సంగతి బాడెదరెవ్వరో వినూ। తనగతిని మ్మహాద్రిపయి దన్న్యముపంచమష
డ్జశయ్యకో యాయ్యా నెలుఁగిచ్చెవింబె ప్రమదాకులకోకిలకేకిలోకముల్॥ ౧౮॥

టీ॥ అనవిని- వసురాజునట్లు పల్కఁగా విన్నవాడై, కేళికానచివుఁడు, క్రీడాసహాయుఁడైనమంత్రి। ఆస్వనపల్లవ వాలకించి- ఆనాదము విన్నగా విని। ఓజనవర। ఓరాజా- ఎవ్వరో - ఎవరోకాని । వల్లకీరవము సంగతి - వీణానాదముతోఁగూడ। పాడెదరు - గానము చేయుచున్నారు । వినూతనగతిన్ - క్రొత్తరీతిగా। ఇమ్మహాద్రిపయి - ఈకోలాహలపర్వతముమీఁద, పాడెదరని వెనుకకన్వయము, తత్, అనగా సంబంధరుయిన, న్యము। న్యములమైన- పంచమషడ్జశయ్యకు పంచమస్వరశయ్యకును షడ్జస్వరశయ్యకును । ప్రమద, సంతోషము చేతగాని। ప్రకుష్ణమయిన మదము చేతగాని । ఆకుల- తొట్రుపడుచున్న, కోకిల- కోవులయొక్కయు, కేకి, నెమళ్లయొక్కయు । లోకముల్, సమూహములు । ఒయ్యనన్। మెంబడిగానే। ఎలుగిచ్చె। ప్రతిధ్వనినిచ్చెను, వింటె- విన్నావా॥ ని॥ షికఃకూజతిపంచమం షడ్జం మయూరో వదతి। అని చెప్పబడియున్నదిగనుక। పంచమశయ్యకుకోవెలలును షడ్జశయ్యకును నెమళ్లును ఎలుఁగిచ్చెనని క్రమాలంకారము. ... ...

క॥ అవవుము శశికాంతదరి । జనితప్రతినాదమయినసంగీతకల । స్వరము
మనమునో కానాక। యను రాగభరంబు బెనుపసఁచనిభ్రుఁడనియెన్॥ ౧౯॥

టీ॥ అనవుడు। నగ్మసచివ డీరీతిబలుకఁగా శశికాంత। చంద్రకాంతశిలామయమయిన। దరి। గుహాలవల్ల। జనిత। ఫుట్టబడిన । ప్రతినాదమయిన। ప్రతిధ్వనిగలిగిన సంగీతకలస్వరము- గానసంబంధమయిన । అవ్యక్తమధురధ్వనిమనమున- మనస్సునందు। ఒకానొక। నొకానొకమైన। అనురాగభరంబు। ప్రేమాతిశయమును। పెనుపన్, వృద్ధిబొందింపగా। అవనిపుడనియెన్। వసురాజోకవాక్యము బలికెను. ... ...

ఉ॥ ఎచ్చటివారొ యీ దరుల నీబలుగోనలనీదగాలిలో । నెచ్చటనున్నవారొ మదికింపులునింపుకలస్వనంబుతో। నిచ్చ
టవొడుచుండగతమెయ్యదియో వివరించి క్రమ్మరన్ । వచ్చెదవేత దాయుతనవాటికి నోవుదమింక నంబుజన్॥ ౨౦॥

టీక॥ ఎచ్చటివారో। ఎక్కడనుండువారో, ఈదరులన్। ఈగుహాలయందును ఈబలుగోనలన్, ప్రబలమయినయీకోనలయందును- ఈవగాలిలో। ఈ నృత్తశ్రేణిలోను- ఎచ్చటనున్నవారో। ఏస్థలమందున్నారో। మదికి- మనస్సునకు। ఇంపులు నింపు। సష్టములసంపాదించుచున్న కలస్వనంబుతో। అవ్యక్తమధురమయిన నాదముతో ఇచ్చటపాడుచుండ। ఈపర్వతమందు గానముసేయుచుండుటకు గత మెయ్యదియో। కారణమేమో వివరించి। విమర్శించి క్రమ్మఱవచ్చెద। వేగతిరుగా వచ్చెదవా తదాయతనవాటికి। అప్పుడావాటికి యోగ్యమనుసన్ ఇప్పుడేపోవుదముదా తామ. ... ...

ఉ॥ అనియనుపక్వవినోదసఖుఁ డచ్చటిపూఁబొదరిండ్లు మూఁచికాం । చనమణికందరా
సదనసంతతులారసి పర్వగోస్త । నీఘనదరకాయమానములు గన్గొనితిన్ననికె
న్నెమూవిగుంఫునిపైనగొన్నునల్లి మల్లబూదిన కోనలు గాంచియొక్కచోన్॥ ౨౧॥

టీక॥ అని। యీలాగనిపల్కి, అనుపన్। పంపగాను, వినోదసఖుఁడు। నర్మసఖుఁడు। అచ్చటి- ఆకోలాహలపర్వతమందలి, పూఁబొదరిండ్లు మూఁచి। లతాగృహములవీక్షించి। కాంచన, సువర్ణమయములయిన, మణి। రత్నమయములైన, కందరా, గుహలనెడు, సదనసంతతులు, గృహసముదాయములు, ఇచ్చటకందరాశబ్దము ఆకారాంతస్త్రీలింగము॥ ని॥ దరీతుకందరోవా స్త్రీ। అని అమరము, ఆరసి- వెదకి- పర్వ, పండిన, గోస్తని। ద్రాక్షలయొక్క, మృద్వీకాగోస్తనీద్రాక్షా, అని అమరము, ఘనతర- గొప్పలయిన, కాయమానములు- పందిళ్ళు, కన్గొని- పరీక్షించి- తిన్ననికె, చక్కనైన, కస్నెమావి- గున్నమామిళ్లయొక్క, గుంఫునన్। సమూహమందు, పెనగొన్న। అల్లిన, మల్లియబు, మల్లెతీగలు, పూవిన। పుష్పించియున్న కోనలు గాంచి । కోనలు చూచి, ఒక్కచోన్। నొకానొక స్థలమందు, ముందరికన్వయము. ... ... *

సీ॥ రేతెల్లనమృతకరీదినంటునన టఁగరగినిర్మలపయోఝరులదొరగి । బనువిడి పెనులోయబడినక్రొన్నెలరాలచరు
లలోనిరుగడదరచుమెరచు। పటికంపుపణఁతులపజ్జగొజ్జగినీటినోటిక్రేవలజలిఁయుసుక వెట్టి। నేడాకుటనటులనేలమావి
గుమురులసురపొన్నకూటాలజుట్టుకొనిన । బండిగురువిందతీగచప్పరములెనసి। మూడిగొనినద్రాక్షపందిళ్ళనడుమగిన్న।
రీనినాదానుకారిశారీకుకాది । ఘోషఘుమఘుమితంబైన కోరగనిరె॥ ... * ౨౨॥

టీ॥ రేతెల్ల- రాత్రులయందు తయు, అమృతమరీచి, చంద్రునియొక్క, నంటున- సంపర్కముచేత, అంటగరగిమొదలు మట్టుపీఁకగా గరగి- నిర్మలపయోజరుల । స్వచ్ఛమయిన జలప్రవాహరూపములచేత , తొరగి , హారణమయి, బలువిడి। విస్తారమౌనట్లుగా, పెనులోయబడిన పెద్దసారియబడిన, క్రొన్నెలరాల చంద్రకాంతశిలలయొక్క, చరులలో, చరియలలో, ఇరుగడ । ఉభయపార్శ్వములయందును, తలుచుమెలుచు । అతిశయముగా ప్రకాశించుచున్న, పటికంపు। స్ఫటికశిలలయొక్క, పణఁకుల। పేటులయొక్క, పజ్జ- చేరువన, గొజ్జగనీటి। గొజ్జగినువ్వు నీరువల్లనైన, ఏటి- ఏటియొక్క, క్రేవల। పార్శ్వములయందు , చలియిసుకవెట్టి । చలియిసుకయనగా కర్పూరము , ఘనసారశ్చంద్రసంజ్ఞస్సితాభ్రోహిమవాలుకా అనియున్నదిగనుక చలియిసుకయనఁ పరము హిమవాలుకానామార్థమని తెలియవలెను, కర్పూరమును గూడ వెట్టునన్నపేడాకుటనటులను, కర్పూరపటులను ఏలమావిగుమురుల । లేతమామిడిచెట్లగుంపులను, సురపొన్నకూటాల । కూటములవంటి సురపొన్నచెట్లను, చుట్టుకొనిన। అల్లుకొన్న, బండిగురువిందతీగచప్పరములెనసి బండిగురువిందతీగలయొక్క చవికెలనుగలసుకొని, ముడిగొనిన। పెనగొన్న, ద్రాక్షపందిళ్ళ । ద్రాక్షపందిళ్ళయొక్క, నడుమ మధ్యభాగమందు। కిన్నరీ। తంత్రికట్టు వాద్యభేదములలో నొకటైన కిన్నరయొక్క, నినాద, నాదమును, అనుకారి । అనుసరించియున్న, శారీశుకాది ఘోష। గోరువంకలు చిలుకలు మొదలైనపక్షులయొక్క కలకలధ్వనులచేత, ఘుమఘుమితంబైన ఘుమఘుమయనెడుశబ్దముగలదిగా జేయఁబడుచున్న, కోనగనిరె ఒకకోనగనుఁగొనెను. ... ... *

లయగ్రాహి॥ ఓరనైత్రాలినన మేరువులపుష్పోదుల సారువుల వెంటసహకారములిదేలా । ధారములజారుహిమవారి
కృతసారిణుల బైబైరవజెంగలువయూరికలలోగా । శ్మీరకృతసేతువులదారిజముచోనచటగూరుకలహంసలగడైరొదలు సేయం।
గిరములు సారెసారెవారలిటు జేరిరని చాగణులజీరవసువీరసఖుఁ డంతన్॥ ౨౩॥

టీక॥ ఓరనైత్రాలి। వారగబడివాలిన, సమేరువుల సురపొన్నలయొక్క పుష్పోదుల, పుష్పరాగములయొక్క। సారువులవెంట , సారువులనగా గుహలకవస్తువులను మీదికెక్కించుటకు గట్టిన సేతువులు । వాటివెంబడిగానున్న సహకార। తియ్యమామిళ్లతోడ, ఇంకత్ కూడుకొన్న ఏలా ఏలకితీగలయొక్క, ఆధారముల- పాదులవల్లనుంచి, జారు। స్రవించుచున్న, హిమవారి, మంచునీటిచేత, కృత, చేయఁబడిన- సారణుల, కాలువలవల్ల, సారణీకాల్వసరిత్, అనివిశ్వము- బైబైవ- పెరిగిన, చెంగలువ- మెట్టచెంగల్వలయొక్క, ఊరికలలో- చాల్వలలోను, కాశ్మీర, కుంకుమపువ్వుచేత, కృత। చేయఁబడిన సేతువుల। కట్టలయొక్క, దారి। మార్గములయందు, ఇమచోన్, చోట్లయందు, అచటఁగూరుక అక్కడనిద్రించుచున్న, కలహంసలు, ధూమ్రవర్ణముగల హంసలు- అంతై వెదరుకొన్నవై, రొదలుసేయన్। క్రేంకారములు సేయగాను- కీరములు- చిలుకలు, సారెసారె మాటిమాటికిని- పురవారలు, అన్యులు, ఇటు చేరిరని। ఇక్కడికి వచ్చినారని - చాగణుల జీరన్ । చాపలముగ పారిన చిల్వగా, వసువీరసఖుఁడు, ఆ వసురాజుయొక్క స్నేహితుఁడు, అంతట- అటుపిమ్మటను.

సీ॥ పగడాలకోణిగలనిగనిగల్వజ్రపుజగతిఁ గ్రేవలనెరజాజు నింప। నీలజాలకజాలనిర్గతాలోకములఖండకాలాగరుధూపకాంతిఁ బెనుప। ముత్యాలనవరంగములరంగునవరంగసీమ విభూతిముంగిళ్ళు నుప। గారుత్మతద్వారచారుప్రభాపూరతోరణంబులహరిత్తుల్ పొసంగ। భర్మపాంచాలికాపాణిపద్మరాగ। రాజినీరాజనోపచారముగ వరల। తరళవైడూర్యవలభిఁ దెరలు నెరప। నిరుపమంబైన దివ్యమందిరముఁ గనియె॥ ౨౭॥

టీక॥ పగడాలకోణిగలనిగనిగల్ - కోణిగెలనగా మంటపములు - పగడాలజాలరుగట్టినమంటపములయొక్క - నిగనిగలచేత నుండునట్టి అరుణకాంతిరేఖలు - జగతియనగా వేదిక॥ గీ॥ జిగిలియనవరుగసంగమ జగతియనగ। దిన్నెయనవేదికాఖ్యలైతమృతనరు॥ అని ఆంధ్రనామసంగ్రహము॥ వజ్రంపుజగతిఁ గ్రేవల - వజ్రమణికల్పితములైన తెల్లని అరుగులయొక్క - పార్శ్వభాగములయందు ప్రతిఫలించి - నెరజాజు నింప, జాజుపట్టైలనెడు భ్రాంతి నుదయింపఁజేయుచుండగాను - నీల ఇంద్రనీలమణిమయములైన - జాలక - గవాక్షములయొక్క - జాల - సమూహమువలన - జ - పుట్టిన - ఆలోకములు - కాంతులు - అఖండ - ఎడతెగని - కాలాగరు కృష్ణాగరువలన - జ - పుట్టిన - ధూపకాంతి అనగా తదాశ్రయమైన ధూమమును - పెనుప - వృద్ధిబొందించగాను, అనగా కృష్ణాగరుధూపధూమమనెడు భ్రాంతి నుదయింపఁజేయుచుండగాననుట - ముత్యాలనవరంగములరంగు - నవరంగములనగా నవరంగపుచవికలనెడుగృహవిశేషములు - ముక్తామయములైన నవరంగములయొక్క - కాంతి - నవ - నూతనమైన - రంగవల్లి - ముత్యాలముగ్గులయొక్క, విభూతి - సంపదను - ముంగిళ్ళ - గృహాంగణములయందు - ఉనుప - ఉండునట్లు చేయుచుండగాను - అనగా ముత్యాలనవరంగపుచవికలయొక్క, కాంతి ముంగిళ్ళయందు వ్యాపించి ముత్యపుముగ్గులనెడు భ్రాంతి నుదయింపఁజేయుచుండగాననుట గారుత్మత - మరకతరత్నమయములైన - ద్వార - వాకిళ్ళయొక్క - చారు - సుందరమైన - ప్రభాపూర - కాంతిసమృద్ధియనెడు - తోరణంబుల - తోరణములయొక్క - హరిత్తులు - పసరుచాయలు - పొసంగ - ఒప్పగాను - అనగా మరకతద్వారకాంతిపూరములు తోరణభ్రాంతి నుదయింపఁజేయుచుండగాననుట భర్మ - సువర్ణవికారములైన - పాంచాలికా - బొమ్మలయొక్క, పాణి - హస్తములయందలి - పద్మరాగ - మాణిక్యములయొక్క, రాజి - పఙ్క్తి, నీరాజనోపచారముగ వరల - నీరాజన - దీపపఙ్క్తియో యనునట్లు ప్రకాశించుచుండగాను అనగా నీరాజనదీపభ్రాంతి నుదయింపఁజేయుచుండగాననుట - తరళ - తెరలబారుచుండెడు - వైడూర్య - వైడూర్యమణిమయములైన - వలభిఁ - స్తంభములమీదనుండెడు కోళ్ళులు - తెరలు నెరప - తెరచీరలను గల్పింపగాను - అనగా వైడూర్యవలభికలయొక్క కాంతులు తెరచీరలనెడు భ్రాంతి నుదయింపఁజేయుచుండగాననుట. గీ॥ పగలు వొందిగానబడెడు బడాలంబు। కన్నుబోతెవెల్లుగల్గినూలు। దిరుగునట్టిమీఁదెర చారు వైడూర్య। రత్నమునకుదీప్రయత్నమునకు॥ అనితరత్నశాస్త్రము - నిరుపమంబైన - ఉపమానరహితమైనయున్న - దివ్యమందిరము - యోగ్యతరమైనగృహమును - కనియె - చూచెను - అనగా ఆగృహసంబంధములయిన రత్నకాంతులే గృహాలంకారములై యొప్ప - ప్రకాశించునట్టి యొకానొక దివ్యమందిరమును జూచెననుట. ... ...

క॥ కనుగొనె మణిమందిరమున। మునుకొని కలధౌతభిత్తిముకురతలబహి।
ర్జనితానుబింబనమ్ములు। వనితారత్నములు మెలగు వలనెఱిఁగింపన్॥

టీక॥ కనుగొని - చూచినవాఁడై, మణిమందిరమున - రత్నమయమైనగృహమునందు, మునుకొని - ముందుగానే - కలధౌత - సువర్ణమయమైన, "కలధౌతంరౌప్యహేమ్నోః" అని అమరము. భిత్తిముకురతల - అద్దమువంటిగోడవల్లనుండి - బహిఃభాగ్యమునందు - జనిత - ఉదయించుచున్న - అనుబింబనమ్ములు - ప్రతిబింబములు - వనితారత్నములు - రత్నములవలె ప్రకాశించునట్టిస్త్రీలు - మెలగు - ప్రవర్తించునట్టి - చలను - జాడను - వెలిగింపన్ - తెలియఁజేయుచుండగా - మందిరముమణిమయమైనదిగనుక తదీయమణిమయమైనకాంచనభిత్తిని ముకురతలమును గా బొల్చినాడు - అనగా అగోడచుట్టును ఇంగారుతుందనంబును మధ్యప్రదేశమందు రత్నఫలకములును గలిగియున్నదని తాత్పర్యము.

చ॥ తరువులపొంతఁ బొంచి వసుధావరమిత్రుఁడు గాంచె నచ్యుతం। దమణిదమోవి నీలకచ దామరసోదరసోదర ప్రభా। తరళవిలోచనం దతనితంబిఁ దటిన్నిభగాత్రవల్లరిం। దరుణశశాంకఫాల నొకతన్విఁ దరంగవళిం దలోదరిన్॥ ౨౯॥

టీక॥ తరువులపొంతఁబొంచి - చెట్లచాటున పొంచియుండి - వసుధావరమిత్రుఁడు - వసురాజుయొక్క - స్నేహితుఁడు - అథమిత్రంసఖాసుహృత్ - అనిమిత్రశబ్దము నిత్యనపుంసకముగుటవలననుమిత్రుఁడని చెప్పవలసినదైనను॥ శ్లో॥ క్వచిదర్థవిశేషేతు క్లీబేప్యర్థయరూపతా అనెడు అథర్వణవచనమువలన మిత్రుఁడని చెప్పినాడు. అచ్యుతం - అమణిమందిరము - అరుణి - కౌమరప్రాయముగలిగినట్టియు - తమః - కాఱుచీకటివలె - నీలి - నల్లనిదెల్లనైన - కచ - తల వెండ్రుకలుగలిగినట్టియు. తామరస - పద్మముతోం

కట, దర - గర్భమునకు - సోదర - సమానమైన, ప్రభన్ - కాంతిగలిగినట్టియు, తరళ - చంచలములైన - విలోచనన్ - నేత్రములుగలిగినట్టియు, నత - విశాలమైన - నితంబ - కటిభాగముగలిగినట్టియు - తటిత్ - మెఱుపుతోడ - నిభ - సమానమైన - గాత్రవల్లరిన్ - తీగవంటి దేహముగలిగినట్టియు, తరుణశశాంక - బాలచంద్రునివంటి - ఫాల - నొసలుగలిగినట్టియు తరంగవళిన్ - తరంగములవంటి కడుపుమడతలుగలిగినట్టియు, తల - అరటాకువంటి - ఉదరిన్ - గర్భముగలిగినట్టియు - ఒకతన్విన్ - ఒకానొకస్త్రీని - కాంచెన్ - చూచెను - ఈపద్యము దురితిసియనెడుగుణము గ్రహించవలెను॥ శ్లో॥ యథార్థక్రమనిర్వాహేరీతిరిత్యభిధీయతే। అని లక్షణము. ఒకదన్వియమునదికర్మధారయసమాసముగనుకను - కర్మధారయసమాసమందు గసడదవాదేశము వికల్పముగా వచ్చునుగనుకను - తదర్థస్ఫూర్తియవర్ణమేయని తెలియవలెను.

మ॥ లలితామోదలతావితానవృతలీలావంద్రశాలాతలో। జ్జ్వలనీలాతతవేదిపై మొగులుఁ గ్రేవన్నిండు క్రొమ్మించు నా। నలరుం దైయత్తరివత్తలోదరియు వీణావాదనప్రౌఢిచే। జెలులం రంజిల జేయుచు నృపసుసేవాపరుండాత్మలోన్॥ ౩౦.

టీక॥ లలితసుందరమైన, ఆమోద - పరిమళముగల - లతా - తీగెలయొక్క, వితాన - సమూహముచేత - వృత - ఆవరింపబడిన, లీలా - విలాసయుక్తమైన - చంద్రశాలాతల - శిరోగృహప్రదేశమందు, "చంద్రశాలాశిరోగృహం" అని అమరము. ఉజ్జ్వల - ప్రకాశించుచున్న - నీల - ఇంద్రనీలమణిమయమైన - ఆతత - విశాలమైన. వేదిపై అరుగుమీద - మొగులుఁ గ్రేవన్నిండు - మేఘసమీపమందతిశయించుచున్న - క్రొమ్మించునాన్ - క్రొత్తమెఱుపోయనునట్లుగా, నలరున్ - ఒప్పిదమై - అత్తరిన్ - ఆసమయమందు - అత్తలోదరియు - ఆస్త్రీయును - వీణావాదనప్రౌఢిచే - వీణవాయించుటయందలి ప్రౌఢియుచేత - చెలులన్ - చెలికత్తియలను, రంజిల జేయుచున్ - సంతోషింపజేయుచుండుటచేత, నృపసంసేవాపరుండు - వసురాజుయొక్క భృత్యకృత్యమునందాసక్తుడైనయానర్మసఖుడు - ఆత్మలోన్ - తనలోను - ముందరిపద్యముతో నన్వయము. ౩౦.

సీ॥ తనకప్పునెరిగొప్పునెపానిగౌరీసమాఖ్యనుంచ జనించినట్టి యార్య। తనచూపులముజూపులనె చూపి సిరుల వెల్లక డజల్లవచ్చిన కమలపాణి। తనపాండిమమునవ్వులనెయుంచి గాంధర్వమువనికిఁ దెచ్చిన హంసయాన। తనయుదర్శ్యతనడుమనె తాల్చి సాంగమై మొనసినయతనుసమ్మోహవిద్య। గావలయుఁ నీ వెలది నీకాంతిగుణక। ళాభిరూప్యంబు లెరిగించియామహేశు। నానగోద్ధారకునిఁ నాప్రజాధినాథు। నాజగన్మోహనుని దెత్తవనుచుఁ జనియె॥

టీక॥ తనకప్పు - తనయొక్క - శరీరనైల్యమును - నెరిగొప్పునెపాని - ఘనమైన కేశపాశమందేవహించి - గౌరీసమాఖ్యనుంచ గౌరియను పేరువహించునట్లుగా - జనించినట్టి సంభవించినట్టి, ఆర్య ఆర్యాదేవి, అనగా పార్వతియనియర్థము. ఆర్యాదాక్షాయణీచైవగిరిజా అని అమరశేషము - గౌరీవర్ణయుక్తురాలుగనుక గౌరియనియును, ఆర్యయనగా కులీనురాలనియును అర్థము గ్రహించవలెను. "మహాకులకులీనార్యసభ్యస్సజ్జనసాధవః" అని అమరము. తనచూపులను - తనయొక్క చపలభావమును, చూపులనె చూపి - వీక్షణములయందె కనుపరచి - సిరులు - సంపదలను ఎల్లకడ - అంతటను - చల్లవచ్చిన - వెదచల్లను నిమిత్తమై వచ్చిన, కమలపాణి - లక్ష్మీదేవియనియును. కమలములవంటి హస్తములుగలదనియును అర్థము. తనపాండిమమును - తనయొక్క - శరీరధావళ్యమును, నవ్వులనెయుంచి - నవ్వులయందేయుంచి - గాంధర్వము - గానమును - అవనికి దెచ్చిన - భూమికిందీసుకొనివచ్చిన - హంసయాన - హంసవాహనముగలసరస్వతియనియును, హంసనడుపులవంటినడుపులుగలదనియును అర్థము. తనయుదర్శ్యతన్ - తనయొక్క - కనుపడకపోవుటను - నడుమనె తాల్చి - మధ్యభాగమందేవహించి - సాంగమై మొనసిన - ఆకారసహితమై యవతరించిన, అతనుసమ్మోహవిద్య - మన్మథునియొక్క సమ్మోహనవిద్యయనియును అతను, అధికమైనసమ్మోహనవిద్యయని అర్థము. నడుమనెయున్నచో॥ సూ॥ కేషాంచిదుదంతానాం నేతవిభక్త్యావృత్తౌ లుక్స్యాత్। అను సూత్రముచేత ఉత్వమునకులోపము వచ్చినది. కావలయునీ వెలది - ఈవెలది అనగా నీకనుపడుచున్న చిన్నపడుచు కావలయు, నైనుదాహరింపబడిన ప్రకారముగానే యుండవలెను. కాబట్టి - దీని - ఈచిన్నదానియొక్క, కాంతి - గౌరవర్ణమును, గుణ - నిశ్చలగుణమును - కళా - సంగీతవిద్యను - అభిరూప్యంబులు - సౌందర్యమును - ఎఱిగించి - తెలియజెప్పి - ఇక్కడ తనకప్పునెరిగొప్పున నెపానిగౌరీసమాఖ్యనుంచజనించినదని చెప్పుటచేత, కాంతికిసార్వకాలికత్వంబును - సిరులవెదచల్లుటకు సర్వవిషయకత్వంబును, గాంధర్వకళకు స్వర్గభూలోకములయందు నుభయత్రప్రకాశకత్వంబున సాంగమై మొనసినదన్నం దున నాభిరూప్యమునకు ప్రశస్త్యము అని తెలియవలెను. ఆమహేశు - అమహేశ్వరుననియర్థము, ఆమహాప్రభువునని భావము - ఆనగోద్ధారకుని - ఆమందరధరుడైననారాయణమూర్తియనియర్థము, ఆగోవర్ధనపర్వతమునెత్తినవానినని భావము, ఆప్రజాధినాథు - బ్రహ్మనని యర్థము. ఆజననాథునని భావము. ఆజగన్మోహనుని - జగత్తును మోహింపజేయునా

యర్థము. జగన్మోహనాకారుఁ డనియభావము, తెల్లవడుచుఁ జరియె। తీసుకొనివచ్చెదననియోచెను. శ్లేషాలంకారము। ఇందులో తనకొప్పునెకొప్పవనెల్లాని యున్నదనగొప్పుఁ గతిమైన్యంబును, తన పాపములమాఫుల నెదూచియున్నందున పితరులకతి చాంచల్యంబును - తన పాండిత్యముననవ్వులనేయుంచియు ఇందుఁ బఢావళ్యంబును - తన యన్యత్వత నముమునె తొచ్చియున్నందున మర్త్య మునకతిసూక్ష్మత్వమును - సిద్ధించినదిగనుక ఇందువల్లనత్యంతసౌందర్యద్యోతనమగుచున్నదని తెలియవలెను.

చ॥ జనవిభుకాంచిపల్కె బలశాసనసన్నిభ నీమపంపునం। బనివినితి వెగుంపునక
పాండురసైకత నిర్ఝరీతటం। బవకదరీపుట బవకనన్నియు నారసియొక్క
చోవినూ। తనలవలీలతావళులతావులతావలమైన తావునన్॥ ౩౩॥

టీక॥ జనవిభోయి - విభుగాంచి - వసురాజును జూచి - పల్కె, పలికెను ఏమనియనిన - బలశాసనసన్నిభ - ఇంద్రసమానుఁడవైన స్వామీ, నీదు పంపునన్ - నీయొక్క - పంపకముచేత - పనివిని - పోయినవాఁడనై, తీవెగుంపునక - పొదరిండ్లే యనిగాక - పాండుర - తెల్లనైన - సైకత - ఇసుకదిన్నెలుగల, నిర్ఝరీ - నదులయొక్క, తటంబవక - దరియనికాక - దరీపుటః బవక - గుహయనికాక, అన్నియు నారసి - సమస్తమును వెదకి, ఒకట - చోటన్ ఒక్క స్థలమందు - వినూతన - ముక్రొలిసుకుమారములైన, లవలీలతావళుల - ఏలకితీగెల గుంపులయొక్క, తావుల - పరిమళములకు - తావలమైన, స్థానమైన - తావునన్ - ప్రదేశమందు - మందరిపద్యమునకన్వయము.

శా॥ నాళీకాకరతీరసారకదళీనారంగపూగావళీ। పాళీవాసితమైనకోనగనియాబల్లోనలో గానభోగ్। లాళీ
ప్రేరకరత్నకోరకమయూఖాలీసమాలీఢమా। కేళీధామముగంటిభూరమణయాకేళీనివాసంబునన్॥ ౩౪॥

టీ॥ నాళీకాకర - పద్మాకరముయొక్క, తీర - దరిచారిదు - సార - యోగ్యమైన - కదళీ - అరటులయొక్కయు, నారంగ - నారింజచెట్లయొక్కయు, పూగ - పోకచెట్లయొక్కయు ఆవళీ - సమూహముయొక్క, పాళీ పోకముచేత - వాసితమైన - పరిమళింపఁజేయఁబడుచున్న, కోనగని, కోనను జూచి - ఆబల్లోనలోన్ - ప్రబలమైన ఆకోనలో, గానలోల - ధ్వని గానరూపమను గానమునందాసక్తి గలిగిన, అళి - తుమ్మెదలకులము - ప్రేరక - ఉల్లాసమును గల్పించుచున్న - రత్నకోరక - మణిమయములైన మొగ్గలయొక్క, మయూఖాళీ - కిరణసమువాయముచే, సమాలీఢమా - వ్యాప్తమైన - కేళీధామము - క్రీడాగృహమును - కంటిన్ - చూచితిని, భూరమణ - వసుమహారాజా - ఆకేళీనివాసంబునన్ - ఆక్రీడాగృహమునందు - మందరిపద్యమునకన్వయము.

సీ॥ పలుదగుబ్బలు ప్రసేవకవృత్తిదగుగుబ్బకాయలకపరంజి చాయలానగ। లలితాంగళీదళంబులసమేళములైనసారె లమ్మై రాగసంపదలిడ। మాణిక్యకంకణాతుతుల్ ప్రాణానుబంధంబుగలతాళగతికనుగ్రహమురీవ। నాలాపభంగియవ్యక్తసంవాదిసమస్వరంబులకు గ్రామంబులనుప॥ తే॥ ప్రచురతానామృతముమూర్ఛనలచేన। చేతనంబులచేతనరీతిదనర। జేతనంబులచేతనభాతినొనర। వీణవాయించునొకయలివేణిగంటి॥ ... ... ౩౫॥

టీక॥ పలుదగుబ్బలు - పట్రువలైనగుబ్బచన్నులు - ప్రసేవకవృత్తిన్ - ప్రసేవకమనగా కలివెంచునెదు. వీణాంగము, దానివ్యాపారముచేతననియర్థము॥ ని॥ కకుభస్తుప్రసేవకః। అ. అమరము, శ్రేష్ఠుడైనసేవకునియొక్క - వ్యాపారముచేతననియర్థాంతరము - తగు - అర్హమవునట్టి - గుబ్బకాయలకున్ - వీణెకువేసినకాయలకు - అపరంజిచాయలానగన్ - అపరంజిబంగారువురంగులనియ్యగాను - ఇదిసాధారణపదము. అవగా వీణకాయలు దుచములవారయుచుండగా కుచములయొక్క - శుద్ధసువర్ణచ్ఛాయలు ఆకాయలమీద ప్రసరించినబంగారురంగు చేసినట్లుగానున్నదనిభావము, లలిత - ఒప్పుచున్న - అంగళీదళంబులు - చిగురాకులవంటి వ్రేళ్ళు, సమేళములైన - మేళముననగా నాయా రాగములకు అనుగుణముగా స్వస్థానముయందుఁ గట్టఁబడిన - సారెలు - అనునట్టివాటియందు - అట్టిమేళముతో గూడికొనియున్నదనియర్థము. గూడియున్నదనియర్థాంతరము - సారెలన్ - వెటకింపడగా, రాగసంపదలిడన్ - అనగారక్తిమయొక్క సమృద్ధులను - లేక - రాగముయొక్క - సంపదలను - కలుగఁజేయుగానని యర్థము. అంగానంగుళులచేత వీణమెట్లమైతీగెలువాయించునప్పుడు అంగుళులు తమయొక్క సహజరక్తిచేత మెట్లను ఎఱ్ఱనైనట్లుచేసినవని గాని - లేక - అంగుళ్యగ్రములచేత తీగెలమీదవాయించగా రాగములుపుట్టుచున్నవి గనుక రాగములుగలుగునట్లుగా చేసినవని గాని భావము. అనురాగములయొక్క సంపదలనియ్యగాననియర్థాంతరము, మాణిక్యకంకణ - హస్తకంకణములయొక్క, రుతుల్ - ధ్వనులు - ప్రాణానుబంధంబుగలతాళగతికి - ప్రాణములనగా॥ శ్లో॥ కాలోమార్గః క్రియాంగాని గ్రహోజాతి కళాలయః। యతిప్రస్తారకశ్చైవ తాళప్రాణాదశస్మృతాః॥ కాలము - మార్గము - క్రియ - అంగము, గ్రహము - జాతి - కళ - లయ యతి - ప్రస్తారము - అనునివిపదియును తాళప్రాణములు, ఆప్రాణములయొక్క - అనుబంధము గలిగిన అనియర్థము. ప్రాణమైత్రిగలిగినదనియర్థాంతరము - తాళగతికిన్ - తాళప్రభావముననకు అనుగ్రహము

లీవన్ - అనుగ్రహముఁ బవగా, గీతముతాళముననుసరించుచున్నట్టిసమగ్రహము - అట్టిసమగ్రహములను కలుగఁజేయుగానని యర్థము॥ శ్లో॥ గీతాదిచేత్స్వతీతస్స్యాత్తాళాతీ తేత్వనాగతః। సమస్సమగ్రహశ్చైవ విషమోవిషమగ్రహః, అనిసంగీతశాస్త్రము॥ ప్రమాదములనిచ్చుచుండగానని యర్థాంతరము, ఆలాపభంగి - రాగసంచారమార్గము, అవ్యక్త, అసంవ్యక్తనామకము లైన॥ శ్లో॥ అసంవ్యక్తాస్సమా స్తేనాసంవ్యక్తావివదుస్స్వరాః అనిసంగీతశాస్త్రప్రమాణకవచము, సంవాది - అమాత్యసంజ్ఞ గలిగిన॥ శ్లో॥ వాదీరాజాస్వర స్తస్యవాదీస్యాద్రమాత్యవత్, అనిసంగీతశాస్త్రము. సమ - సమసంజ్ఞగల - స్వరంబులకున్ - షడ్జ పంచమాదిసప్తస్వరములకనియర్థము॥ శ్లో॥ శ్రుత్యనంతరభావియస్స్వరోనుసరణాత్మకః। స్వతోరంజయతిశ్రోతృచిత్తంసస్వర ఉచ్యతే॥ అనియు॥ స్వయంరంజయతేనాదస్సస్వరఃపరికీర్తితః అనియును, సంగీతశాస్త్రస్వరలక్షణము అవ్యక్త - పరివ్యక్తములుగాని, సంవాది - సవ్యాగ్వాదముఁబుగల - సమ - వైషమ్యరహితములైన - స్వరంబులకున్ - కంఠనాదముగలవానికి - అనగా నేకరీతిగానసుధావముచేత మంచిమాటలాడెడువానికనియర్థాంతరము. గ్రామంబులనుపన్ - గ్రామములనగా స్వరసమూహములు - వానినియ్యగాననియర్థము. శ్లో॥ యథాకుటుంబినస్సర్వేప్యేకీభూతాభవంతిహి। తథాస్వరాణాంసందోహోగ్రామ ఇత్యభిధీయతే. అనిసంగీతశాస్త్రగ్రామలక్షణము, ముఖ్యాన్యాగ్రామములియ్యగాననియర్థాంతరము, ప్రచుర - బహుళములైన - తానామృతములు - తానములనెడు అమృతములచేతను - మూర్ఛనలచే - సప్తస్వరములయొక్క, ఆరోహణావరోహణములచేతను॥ శ్లో॥ క్రమత్స్వరాణాంసప్తానామారోహశ్చావరోహణం। మూర్ఛనేత్యుచ్యతే గ్రామస్థాపతాస్సప్తసప్తచ। అనిసంగీతశాస్త్రమూర్ఛనాలక్షణము, అచేతనంబులు। చేతనరహితములయిన దారుశిలాదులు, చేతనరీతిదనరన్। సచేతనములైన మనుజపశుపక్షిమృగాదులవలెనొప్పగాను, చేతనంబులు। నరపశుపక్షిమృగాదులు, అచేతనభాతినొనర। అచేతనములైన దారుశిలాదులవలెనొప్పగాను, వీణవాయించునొకయలివేణిగంటిన్। వీణవాయించునట్టియొక స్త్రీని జూచితిని, గానమహిమచేత। అచేతనములయిన రాళ్లు కరగుట మొగ్గలు చిగిరించుటయు మనచేతనములైన నరపశుమృగాదులు పరవశతను బొందిని శ్చేష్టితములగుటయుఁగ విసంకేతసిద్ధమని తెలియవలెను. ... ... *

క॥ నరరాజకన్యలు నుగిన్నరరాజకుమారికలు ఘనాధర విద్యాధరపీనా
ధరశోణాధరలును నాతరుణిబోల్పదగరు నరేంద్రా॥ ౩౬॥

టీక॥ నరరాజకన్యకలు। మానవనాథులైనరాజులయొక్క - కొమార్తెలును, కిన్నరరాజకుమారికలు। కిన్నరశ్రేష్ఠులయొక్క - కొమార్తెలును, ఘనాధర। ఫణిశ్రేష్ఠులయొక్కయు, విద్యాధర। విద్యాధరులనెడు దేవయోనులయొక్కయు, పీనాధర। పీనాధరవ్రతీణులైన - శోణాధరలును। అరుణాధరోష్ఠములుగల స్త్రీలును - ఆతరుణిన్ - ఆచిన్నదానిని - బోల్పన్ - పోలికసేయుటకు - తగరు - అర్హులు గారు, నరేంద్రా - వసుమహారాజా యనిసంబోధనము. ఇచ్చటవీనాధరశబ్దము చేవీణనుధరించువారని యర్థము చేయగూడదు. వినాధరులు గొందఱు గానప్రవీణులు గానుండకపోరదు. ... ... *

తే॥ మేటిజమ్మేటియసట ప్రోవ్వించుదుంచు। బాదివిమదనప్రతాపాగ్నిఁబుటము వెట్టి।
తమ్మికద్దియఁ బాకటఁ గ్రొమ్మెఱుఁగిడి। కొమ్మగావింపఁబోలు నెత్తమ్మిచూలి॥ ౩౭॥

టీక। మేటి। శ్రేష్ఠమైన జమ్మేటి జంబూనదియొక్క, అసటన్ - బురదచేత అనగా బంగారపుబురదచేత క్రొమ్మించు - క్రొత్తమెఱుపుయొక్క, మించు - కాంతిని - పొదివి - పొదిగినవాడై మదనప్రతాపాగ్ని మన్మథునియొక్క ప్రతాపమనెడు అగ్నియందు, పుటము వెట్టి - పుటము వేసి - తమ్మికద్దియ తామరపువ్వులోనుండెడు బద్దియనెడు - పాకట - పాగలిమీద, గ్రొమ్మెఱుఁగిడి తమ్మిచూలి - పద్మసంభవుడైనబ్రహ్మ - అట్టి - అటువంటి - కొమ్మగావింపఁబోలు - స్త్రీనిసృష్టిచేసెను అనగా మొదట నే మెఱుపుతీగెయొక్క - కాంతియత్యంత ప్రకాశమానమైనది. దానిబంగారుబురదలో పొదిగిపుటము వేయుటచే తననతిశయకాంతిగలుగుటయును, దానిసువర్ణచ్ఛాయగల తామరబద్దెమీదకమ్మి సాగించి చేయుటచేత ఆస్త్రీయొక్క దేహకాంతి మిక్కిలి బంగారుచాయకంటె నతిశయించియున్నదని తాత్పర్యము. ... ... *

సీ॥ వనితపాదములు ప్రవాళంబులై యందుఁగటియచలాభోగకలనబొదలు। పడతిగుబ్బలుమీరుభద్రకుంభసిరవాణీంద
వల్లభ్యాతిపదలకొనెను। గతికిచెక్కులు చంద్రఖండంబులై పొల్పుకన్నులు తాజీవగణవగాంచు। వెలదిచేసిలివి
వనరంబై తోడుదను వెల్లకాండవడంబనగ చెసగు॥ తే॥ బగడమగురాకుశిలపట్టుపసటుబగరి। కుంభకుచయుమ్మనా
లనలకూనగపురి। వట్టు బుటుబుటు మురుబుగాలాషీపసిడి। సంతసులగూర్చివలుకనబోడింపబోలు॥ ... ౩౮॥

టీక॥ వనితపాదములు - ఆస్త్రీయొక్క పాదములు, ప్రవాళంబులై చిందు - ప్రవాళమనగా పాదమున చిగురాకుమున్నగు

నుక పగడములవంటివియును- చిగురుటాకులవంటివియును యతిశయించుచున్నవని యర్థము. పగడములయందలి రక్తిమయును చిగురుటాకులయందలి మార్దవమును గలిగియున్నవని భావము. ప్రవాళో స్త్రీ కిసలయే విద్రుమే. దేవవిద్రుమే- అని మేదిని- కటి- పిరుదు. అచలాభోగకలనబాధలు - అచలయనగా భూమి, అచలమనగా పర్వతము గనుక, అచలభూమియొక్కయు పర్వతముయొక్కయు ఆభోగ- పరిపూర్ణతయొక్క, కలన- సంపత్తిచేత, బాధ- ఒప్పునని యర్థము. భూమియొక్క విశాలత్వమును పర్వతముయొక్క యౌన్నత్యమును గలిగియున్నదని భావము॥ ని॥ అచలాక్షితి సుధాయాం స్యాత్ దచలశ్శైలకీలయో॥ అని మేదిని- పడతిగుబ్బలు- ఆచిన్నదానియొక్క గుబ్బచన్నులు- భద్రకుంభనిరూఢిక్- భద్రకుంభములనగా సువర్ణకలశములును, భద్రనామకగజశ్రేష్ఠముయొక్క కుంభములును గనుక, సువర్ణకలశములయొక్కయు భద్రగజకుంభములయొక్కయు, నిరూఢిక్- ప్రసిద్ధిని- మీరు- అతిక్రమించునని యర్థము. సువర్ణకలశములయందలి మెరుఁగును భద్రగజకుంభములయందలి సమస్థితియును గలిగియున్నవని భావము. వదనము- ఆస్త్రీయొక్క- ముఖము. అబ్జఖ్యాతివదలకొనఁగు - అబ్జశబ్ద ముఖ్యములనుండును చంద్రునియందును వర్తించును గనుక, అబ్జ- కమలముయొక్కయు చంద్రునియొక్కయు ఖ్యాతి- ప్రసిద్ధిని- వదలక- విడువక- ఒనరుక్- ఒప్పుచుండునని యర్థము. కమలమందలి సౌందర్యపరిమళములును చంద్రునియందలి కాంతి- సన్నతలును గలిగియున్నదని భావము. కలికిచెక్కులు- ఆస్త్రీయొక్క చెక్కిళ్లు, చంద్రఖండంబులై పొల్చుక్- చంద్రఖండములనగా చంద్రశకలములును కర్పూరశకలములును గనుక, చంద్రశకలములవంటివియును- కర్పూరశకలములవంటివియును, అయి- పొల్చుక్- ప్రకాశించునని యర్థము. చంద్రశకలములయందలి నిగనిగమెఱయు కాంతియును - కర్పూరశకలములయందలి పరిమళస్నిగ్ధత్వములను గలిగియున్నవని భావము॥ ని॥ చంద్రః కర్పూరకాంపిల్ల శుభ్రాంశుస్వర్ణవారిషు, అని మేదిని- కన్నులు- ఆస్త్రీలయొక్క కన్నులు రాజీవగణనగాంచుక్- రాజీవశబ్ద ముఖ్యములయందును బెళుకుచేపలయందును వర్తించును, రాజీవ- కమలములయొక్కయు- బెళుకుచేపలయొక్కయు- గణన- ప్రఖ్యాతిని కాంచుక్ పొందునని యర్థము. కమలదళములయందలి విశాలత్వ దైర్ఘ్యములును బెళుకుచేపలయందలి తళుకులును గలిగియున్నవని భావము॥ ని॥ రాజీవంనళినే నాతుణభే దేహరిణేః యోః- అని మేదిని- వెలది- ఆస్త్రీయొక్క, వేనలి- జడ విషధరంబై శోభ- విషధరమనగా జలధరము. అనగా మేఘంబును సర్పమును గనుక మేఘమువంటిదియు, కృష్ణసర్పమువంటిదియును అయికనుపడునని యర్థము. మేఘమందలి నైల్యమును కృష్ణసర్పమందలి పొడవును ఆపోకయును గలిగియున్నదని భావము. తనువెల్లక్- ఆస్త్రీయొక్క శరీరమంతయు- కాంచనంబగనెసగుక్- కాంచనమనగా బంగారమును సంపంగియును గనుక బంగారమునట్లుగాను- సంపంగియునట్లుగాను ఒప్పునని యర్థము. బంగారమువంటి పచ్చనికాంతియును సంపంగిపువ్వులపరిమళమువంటి పరిమళమును గలిగియున్నదని భావము. కాబట్టి- పగడముగురాతును- పగడమును చిగురుటాకును- ఇలచట్టు- భూమిని- పర్వతమును- పసటులుగరికుంభములు క్- కలశములను- గజకుంభములను- తమ్మినల - పద్మమును చంద్రునిని, నెలకూనగపురము, బాలచంద్రునిని కర్పూరమును, అబ్జములు మీలు - కమలములను బెళుకుచేపలను- మొగులుగాలాహి- మేఘమును కృష్ణసర్పమును, పసిడిసంపంగులు- బంగారమును సంపంగిపువ్వులను గూర్చి- జతచేసి, నలువ- బ్రహ్మదేవుఁడు- నిర్మింపబోలుక్- అనగా పైనజెప్పబడిన పాదాద్యవయవములను నిర్మాణము చేయబోలును, ఇందులో ప్రవాళాద్యుపమానపదములకును అర్థద్వయము బోధపడునట్లుగా నీగీతిలో గ్రంథకర్త తానే చెప్పినాఁడు.

తే॥ వదనవనజహృతాంశుసర్వస్వుఁడగుచు । గుందుసింధునిదరహాసకందళమున ।

మనువుమనిపాదములఁ ప్రాలిచనవిధుని । కొమ్మలనసింతిమృదునఖాంకురములమరు॥౪౧॥

టీక॥ వదన- ముఖమనెడు- వనజ- పద్మముచేత- హృత- హరింపబడిన- అంశు- కిరణములనెడు- సర్వస్వుఁడగుచు- యావద్ధనముగలవాఁడై- కుందు- కృశించుచున్న- ఇందుని- చంద్రునిక్- ఇక్కడ పద్మములను జయించిన చంద్రునకు పద్మముచేతనే సర్వధనాపహరణమగుట- యత్యంతదుఃఖకరమని తెలియవలెను, దరహాస- చిఱునవ్వుయొక్క, కందళమునక్- అంకురముచేత- మనువుమని- వృద్ధిబొందించుమని, అనఁగా దరహాసము వెన్నెలవంటిది గనుక దీనిచేత అంశుహీనుఁడైన చంద్రుని కాంతియుక్తునిగా జేయుమని భావము. పాదములఁ ప్రాలి- కాళ్లమీదబడి, చనసలేచిపోకయున్న- విధుని కొమ్మలనక్- చంద్రునిభార్యలైన నక్షత్రములతో యున్నట్లుగా- ఇంతి- ఆస్త్రీయొక్క-, మృదు- కోమలములైన- నఖాంకురములు- మొలకలవంటి గోళ్లు- అమరుక్- ఒప్పును, అనఁగా నా స్త్రీయొక్క ముఖము చంద్రుని జయించి పద్మముతో సమానమైయున్న దనియును- చిఱునవ్వు వెన్నెలవలెనున్నదనియును పాదనఖములు నక్షత్రములవలెనున్నవనియును ఫలితార్థము.

ఉ॥ భామపదద్వయంబు మగుభాయకకొల్చుసరోజరేఖలక్ । శ్రీమెరయక్ భరించి మధుజృంభణచేమొనచూపు పల్లవ

స్తోమము పొందు మార్దవము శోభయు నైకొనబోలు కానిచో । కోమలతారుణత్వములు గోల్పడు నేయుని నాఁడు నాటికిక్॥౪౨॥

టీక॥ భామపదద్వయంబు- ఆస్త్రీయొక్క పాదయుగళము, అమగుభాయకకొల్చు- ఒకఅతిగాఢైన నెడబాయక కొలువు చేయుచున్న- సరోజరేఖలక్- కమలరేఖలను అనియర్థము, అమగులయందుండెడు పద్మరేఖలనని భావము. శ్రీమెరయక్- సంపద ప్రకాశించునట్లుగా వహించియని యర్థము, కాంతి- ప్రకాశించునట్లుగానని భావము. మధుజృంభణచేక్- మధు- మకరందము అతిరేకముచేత, మొనచూపు- ప్రతిఘటించుచున్న- పల్లవస్తోమము, చిగురుసమూహముయొక్క, సౌకుమార్యమును- మృదుత్వమును, శోభయుక్- తేజస్సును, నైకొనబోలుక్- హరించబోలును అనియర్థము. మధుజృంభణచేక్- మధుమాసవిజృంభణముచేత, మొనచూపు- పొడచూపుచున్న, పల్లవస్తోమము- చిగురుజొంపముయొక్క సౌకుమార్యమును, మృదుత్వమును, శోభయుక్ అరుణకాంతిని- నైకొనబోలునని భావము. కానిచోక్- ఆలాగున హరించక పోయినట్లాయెనేని, అవి, ఆపల్లవములు- నానాటికిక్- నాఁడు నాటికి- కోమలతా- మార్దవమును- అరుణత్వములు- రక్తిమను- కోల్పడునే, పోగొట్టుకొనునా యని యర్థము. చిగురుటాకులు నానాటికి ముదిరికఱకుపారిపచ్చబడుచున్నవని భావము, అనగా ఆస్త్రీయొక్క పాదయుగళము తన్నాశ్రయించిన సరోజరేఖలను ఆదరముచేత నంగీకరించి ప్రతిఘటించిన పల్లవస్తోమముయొక్క గర్వపరిహారము చేసెననియాశయము, ఎఱ్ఱతామరలనుబోలి చిగురుటాకులనతిరస్కరించి అత్యంత కోమలత్వారుణత్వములచేత నొప్పుచున్నదని ఫలితార్థము। భాగ్యము గల స్త్రీలకు అరుగులయందు పద్మరేఖలుండునని సాముద్రికశాస్త్రము॥ ని॥ చక్రస్వస్తికశంఖాబ్జధ్వజమీనాతపత్రవత్। యస్యాః పాదతలే రేఖా సాభవేత్ క్షితిపాంగనా। అనిభావము. ... ... *

తే॥ కమలగర్భహిరణ్యకాహళులు దొరయ । నీతలునుమ్రోతలును జూపి నెలమి మకర ।

లీలలొగానిదొనలశరాళి ముంచి । యబలమృదుజంఘికా ప్రకాశౌఘమడరు॥ ౪౩॥

టీక॥ అబల ఆస్త్రీయొక్క, మృదుజంఘికా ప్రకాశౌఘము ఓఘమనగా బృందంబును జలప్రవాహంబును॥ ని॥ ఓఘోవృందేజలస్యచ। బృందే పరంపరాయాంచ। అని మేదిని- మృదు- కోమలమైన- జంఘికా- పిక్కలయొక్క, ప్రకాశౌఘము- ప్రకాశబృందమనెడు జలప్రవాహము, కమలగర్భహిరణ్యకాహళులు దొరయక్ - కమలగర్భములనగా వరిపొట్టలును హిరణ్యకాహళులనగా బంగారుబూరలును, అనగా తుత్తారాలును- దొరయక్- సామ్యమునకు తాలసించి రాగా, ఈతలును- మ్రోతలును జూపి, ఈఁదుటలును మ్రోయుటలును గనుపఱచి- అనగా నీయవగుణముల చేత సామ్యయోగ్యములుగాక పోవుటను దెలియజేసి యనిజంఘాపరమైనయర్థము, ఈఁదులాటలును ధ్వనిసేయుటలును గనుపరచినదని ప్రవాహపరమైనయర్థము. ఎలమిక్- యనిజంఘాపరమైనయర్థము, ఈదులాటలును ధ్వనిసేయుటలును గనుపరచినదని ప్రవాహపరమైనయర్థము. ఎలమిక్- వేడుకచేత, లీలయనగా విలాసంబును క్రియయును- మకరలీలక్- మకరాకృతియొక్క విలాసమును, లోగొని, అపహరించియని జంఘాపరమైనయర్థము. మకరములయొక్క చేష్టలలోగా జేర్చుకొన్నదని ప్రవాహపరమైనయర్థము॥ ని॥ లీలావిలాసక్రియయోః॥ అసిఅమరము. దొనలనగా అంపపొదులును బండలమీది జలాశయములును- శరమనగా బాణంబును ఉదకంబును- దొనలక్- అంపపొదులను, శరాళిముంచి- బాణపరంపరలచేత ముంచియని, జంఘాపరమైనయర్థము- అంపపొదలయందు బాణములు నిండియుంచుట ప్రకటమే కదా- రాతిదొనలను జలసమూహముల చేతనింపించినదని ప్రవాహపరమైనయర్థము. అడరుక్- ప్రకాశించును, అనగా ఆస్త్రీయొక్క జంఘలు వరిపొట్టలను, బంగారుకాహళములను మకరాకృతులను అంపపొదలను తిరస్కరించిన చక్కదనము చేత నొప్పుచుండునని తాత్పర్యము. ... ... *

మ॥ సతియూరుద్యుతి జెందబూని నిజదుశ్చర్మాపనోదక్రియా । రతిబాధోలవపూరితోదరములై రంభేభహస్తంబులు ।

న్నతరిక్ వీజెమతుద్విభూతి గదళెంద్వగ్గోష మాచంచలో । ద్ధతశుండాతతిబాయదయ్యెన దెవోతదై ర్వరమూలంబిలక్॥ ౪౪॥

టీక॥ సతి- ఆస్త్రీయొక్క, ఊరు- తొడలయొక్క, ద్యుతి- శోభను- చెందబూని- పొందవలెనని యత్నము చేసి నిజ- తనయొక్క- దుశ్చర్మ- దుష్టమైన చర్మముయొక్క - అనగా నిక్కడ అరటియందుండు చొప్పమును గజతుండమందు కరకుదనంబును తెల్లబోవలెనని తెలియవలెను, అపనోదక్రియా- పోగొట్టుకొనెడు కార్యమందలి- రతిక్, ఆసక్తిచేత, అనగా తమయందు ఈదోషములుండుటచేత ఊరుసామ్యము సిద్ధించదు గనుక ముందుగా నీదోషముల పోగొట్టుకొనవలెనన్న ఆసక్తిచేతనని భావము, పాధః- ఉదకముయొక్క, లవ- లేశమాత్రముచేత, పూరిత- నిండింపబడిన- ఉదరములై - కడుపులుగలిగినవై, అనగా లోకమందెవరైనను దోషనివృత్తి కొరకుమితాహారులై తపస్సుచేయవలసినది గనుకనివియును జలకణమాత్ర ప్రాశనముచేతను దరపోషణము చేయుచున్నవై యనుట, అరటియందును గజతుండమందును నీరునిండియుండుననిభావము. రంభా - అరటిచెట్టును, ఇభహస్తంబులు- గజతుండములును, ఉన్నతతిక్ - దీక్షచేసియుండగా, మరుద్విభూతిక్- దేవతాసంపత్తిచేతనని యర్థము,

వాయుసంపత్తిచేతననిభావము॥ ని॥ మరుత్పోపవనామరౌ- అ॥ అపరము-కదళిక్- అరటియందు త్వగ్దోషము అనగా దుశ్చర్మ దోషము-వీడక్-వదలిపోయెననియర్థము. గాలిగొట్టినట్టి చూడు మువీడిపోయెననిభావము. ఆచంచల- మొదటినుండి చాంచల్యగుణము గలిగిన-ఉద్ధత ఎగిరిపాటు గలిగిన శుండాలతతిక్- గజతుండసమూహమందు-పాదముద్యోక్- అదుశ్చర్మదోషముదవిపోకపోయెననియర్థము. ఏనుగులయొక్క-తుండములయందుచపలగుణంబును-పైకిమెత్తబడుచుండుటయును గలిగియుండుట ప్రకటమె-ఇలక్- భూమియందు- తత్స్వైరమూలంబు- ఆయరటిచెట్లనుగజతుండములకుసుంకె జేమువిరోధమునకు హేతువు- అచెలో-[అడెనుమా- అనగా కదళిగజహస్తము బుగూడ తపస్సుచేసినందులకు అరట్లులయందలి త్వగ్దోషమునివారణమైతమయుం దలి త్వగ్దోషమునివారణము కాకపోయెను గనుక అసూయచేత గజతుండములు అరట్లను పెల్లగించివేయుచున్నవని యాశయము ఏనుగులు అరటిచెట్లను బెల్లగించితినుట ప్రకటమేగదా। అనగా ఆస్త్రీయొక్క-తొడలు అరటిబోదెలవలెనునువుగలిగి గజతుండములవలె అదోశ గలిగియున్నవనిఫలితార్థము. ... ...

చ॥ అతివనితంబబింబమఖిలావనిభాగమునేలిదీవులం। చితగుచినాక్రమించియరిజృంభణవారణధుర్యమైసువృ। త్తతబరి పూర్ణరాజరమదాల్చికదాగజమస్తకోపరి। స్థితమయికాంచెగాంచిగుణదీపితకాంచనపట్టబంధముల్॥ ౪౬॥

టీక॥ అతివ-ఆస్త్రీయొక్క-, నితంబబింబము-కటిమండలము- అఖిలావనిభాగమునేలి- సమస్తభూవిస్తారమును లోకువపరచుకొనియనియును సర్వభూభాగమును పాలించియనియును అర్థము- దీవులు-ద్వీపములను- అంచితరుచిక్- దుచియనగా సౌందర్యమునుస్పృహయును- ఒప్పుచున్నసౌందర్యముచేతను- ఆక్రమించి తిరస్కరించియనియును సప్తద్వీపములను ఒప్పుచున్నస్పృహచేత నాక్రమించియనియును అర్థము. అరియనగా రథచక్రంబును శత్రువును। అరి-రథచక్రముయొక్క-, జృంభణ-గర్వసమృద్ధియొక్క-, వారణ-బోగొట్టుటయందు-ధుర్యమై- సమర్థమైనదైయనియును-అరి-శత్రువులయొక్క-, గర్వహరణమందు సమర్థమైనదనియును అర్థము-సువృత్తతక్-యోగ్యమైనవర్తులత్వముచేత-పరిపూర్ణరాజరమక్।సంపూర్ణచంద్రమండలసంపదను। తాల్చికదా-వహించినదత్యేకదాయనియును।సువృత్తతక్-సత్ప్రవర్తనముచేత- పరిపూర్ణరాజరమక్।సంపూర్ణరాజలక్ష్మిని-తాల్చికదా।వహించినదవ్యేకదాయనియును అర్థము।గజమస్తకోపరిస్థితమై। గజకుంభములయందధికరించినదైయనియును గజసంఘముపైనెక్కినదైయనియును అర్థము- కాంచిగుణ-బంగారుమొలనూలనెడు-దీపిత- ప్రకాశించుచున్నకాంచ సువర్ణమయమైన-పట్ట- రాజ్యాభిషేకసమయమందునొసటగట్టబడెడు పట్టికయొక్క-, బంధముక్-కట్టుటను-కాంచె-పొందినదాయెను। అనగా ఆస్త్రీయొక్క-కటిప్రదేశము భూవిస్తారమునకంటె విశాలమైనదనియు ద్వీపములకంటె పత్యున్నతమైనదనియు।రథచక్రమునకంటె వర్తులమైనదనియు।సంపూర్ణచంద్రమండలముకంటె వర్తులమైనదనియు। గజకుంభములకంటె వస్థితిగలిగినదనియు। ఉపరిభాగమందు బంగారుమొలనూలుగలిగియొప్పుచున్నదనియును తాత్పర్యము॥

చ॥ కలికిముఖేందుకాంతికరకాంతవయోజలదాంతవేళన। ర్తులకనగండశైలములదోషవళిత్రయశోషరేఖలిం।ప లరగమధ్యసీమబయలైకటిసైకతమొప్పబాల్యమ। న్పంకనదియింకచోయరసె నాభిగభీరజలాశయంబరక్॥ ౪౭॥

టీక॥ కలికి-ఆస్త్రీయొక్క-, ముఖేందు- ముఖమనెడుచంద్రునకు- కాంతికర- లావణ్యమనెడు ప్రకాశమును జేయునట్టి- కాంత-మనోహరమైన-వయః-యౌవనమనెడు జలదాంతవేళ-శరదాగమసమయమునందు-వర్తుల-వర్తులమైన- కుచ-స్తనములనెడు- గండశైలములు- పెద్దరాతిగుండ్లు- తోపక్ - కానవచ్చునట్లుగాను-వళిత్రయ - మూడైనకడుపుమీదిముడతలనెడు శోషరేఖలు-నీళ్లెండిపోవుటవలననేరుపడునట్టి యిసుకరేఖలు।ఇంపలరగక్- చక్కనైకనుపించునట్లుగాను- మధ్యసీమబయలై। నడుమతిసూక్ష్మమైయని స్త్రీపరమైనయర్థము మధ్యప్రదేశము ప్రవాహరహితమై యిసుకదిబ్బమైనయర్థమును- కటి-పిరుదనెడు-సైకతము-ఇసుకదిన్నె-ఒప్పక్-ఒప్పునట్లుగాను- బాల్యమను- బాల్యప్రాయమనెడు-బలునది గొప్పయేఱు- యింకపోక్-యెండిపోవుచుండగా- నాభి పొక్కిలి-గభీర-లోతైన-జలాశయంబనక్-మడుగోయనునట్లుగా- మెఱసె-ప్రకాశించెను। అనగా ఆవనితయొక్క-బాల్యప్రాయముగడచిపోయి యౌవనప్రాయమురాగానే। ముఖకాంతియధికమైయుండెననియు కుచములున్నతములయి కనుపించెననియును-వళులేర్పడియెననియు।నడుమమిక్కిలిసన్నగించెననియును పిరుదుగొప్పదాయెననియును నాభిలోతుగా నుండెననియును తాత్పర్యము। ఇట్లుచెప్పుటచేత ఆస్త్రీయౌవనవంతురాలని సూచనచేయబడుచున్నది। ఈపద్యములో ప్రకృతాప్రకృతములయిన యౌవనశరదాగమములయందు సుప్రకాశనము యథాక్రమముచే చెప్పినాడు।

చ॥ అలికులవేణియాననయౌవనముక్ వలరాచతోటలో। బాలుచునితంబవేదికడబొక్కిలిదగ్గియచెంతనీలసంకలిత నవాంబుయంత్రముగు గానియుడకారసగుంభనంబునం। థిలుబుటమబ్బునేసమునసిబ్బెపున స్తవనూనగుచ్ఛముల్॥ ౪౮॥

టీక॥ అలికులవేణి। తుమ్మెదగుంపువంటిజడగలయాస్త్రీయొక్క-। ఆయుఃనూగారు। నవయౌవనముక్।నూతనయౌవనమను।జలరాచతోటలో। మన్మథోద్యానమందు।పొలుచు।ప్రకాశించునట్టి। నితంబవేదికడక్-పిరుదనెడుఅరుగుదగ్గిర నుపొక్కిలిదిగ్గియచెంత। నాభియనెడు ఒడ్డవబావిసమీపమందుండునట్టి। నీలసంకలిత। ఇంద్రనీలములతోదగూర్చుకొనిన।నవ।నూతనమైన। అంబుయంత్రముగు। నీళ్ళపారెడుతోసెపోపైఅపును॥ దిగ్గియ అనెడుపదము దీర్ఘికాశబ్దమునకుతద్భవమని తెలియవలెను కాని మొదక్। అదిగాకపోయినపక్షమందు-రస। శృంగారరసమనెడు జలధారయొక్క-। గుంభనంబు। గుంభనము।సంధిలక్।ఘటనపడుచుండగా।ఘనస్తనసూనగుచ్ఛముల్। గొప్పతైనకుచములనెడుపువ్వుగుత్తులు। నిమునిల్చి। మధ్యభాగమందునిలువబడి ఫుటమబ్బునే। పైకినుబుకునా। అనగా ఉబకకనేపోవునటు॥ అనగా ఆస్త్రీయొక్క-యవ్వనము మన్మథోద్యానమువలెసర్వజనమనోరంజకమైయున్నదనియు। పిరుదుఅరుగువలెనున్నదనియు। నాభియొద్దునబావివలెనున్నదనియు। నూగారునీలమణులుచెక్కినజలయంత్రమువలెనున్నదనియు।కుచములుపువ్వుగుత్తులవలెనున్నవనియు తాత్పర్యము. ... ⁂

మ॥ ఘననాభీగుహనెంతనాతుపొగలేగానానితానాయనం। గునిమెప్పించిదదాత్మతంబారయుగన్గోజాలకుజ్జృంభిత। స్తనయుగ్మంబతనుత్వమొందెనధరోష్ఠంభిత్తుధర్మస్థితిం। దనరెంగన్నులుశంబరాహితగతిందాల్చెంబయోజాస్యకుక్॥ ౪౯॥

టీక॥ పయోజాస్యకుక్-పద్మమువంటిముఖముగలయాస్త్రీకివిచారించగా।ఘన-శ్రేష్ఠమైన। నాభి-పొక్కిలియనెడు-గుహ-బిలముయొక్క-, చెంతక్-సమీపమందు-లేగొను-సూక్ష్మమైనవడుము ఆతుపొగ-నూగారనెడుధూమమును।అని- పానముజేసి- అనగాఉగ్రతపస్సుచేసి-తాను-ఆనడుము- ఆయనంగునిమెప్పించి-స్వరూపవిహీనుడైనయామన్మథునిసంతోషింపజేసి। తదాత్మతంబారయక్। అనంగతాదాత్మ్యమును బొందగా- అనగా మన్మథసాయుజ్యమును బొందగాననియర్థము. అదృశ్యత్వమును బొందగానని భావము। కన్గోజాలక- ఈమేలుచూచిసహించలేక-ఉజ్జృంభిత- విఱ్ఱవీగుచున్న- స్తనయుగ్మంబు- కుచద్వయము-అతనుత్వమొందెను। అతనుడనగా మన్మథుడు-మన్మథసాయుజ్యమును బొందెనని యర్థము। ఆధిక్యమును బొందెననిభావము- అధరోష్ఠంబు-మోవి-ఇత్థుధర్మస్థితిందనరెక్- ధర్మమనగా విల్లునిగణంబును- చెరకువింటిచేవిల్లుగాగల మన్మథునిసాయుజ్యమును బొందెననియర్థము ఇత్తువుయొక్క-ధర్మము మాధుర్యముగనుక మాధుర్యస్థితిచేతనొప్పెనిభావము-కన్నులు-నేత్రములు-శంబరాహితగతిందాల్చెక్। శంబరుడనగా శంబరాసురుడు।శంబరమనగా లేడియును- శంబరాసురునకహితుడైన మన్మథునియొక్క-సాయుజ్యమును బొందెననియర్థము. లేడికన్నులనుదిరస్కరించినవిధమును వహించెననిభావము, శంబరం నకిలేఖ్యంసీమ్యకశైత్యాదిదోషయోః।అనివిశ్వము॥ అనగా ఆస్త్రీయొక్క-నాభిగుహవలెనున్నదనియు।పెదవి మధురమైయున్నదనియు నూగారుసన్నగానుండురేఖవలెనున్నదనియు- స్తనయుగళముగొప్పదైయున్నదనియు - పెదవిమధురమైయున్నదనియు కన్నులు లేడికన్నులందిరస్కరించుచున్నవనితాత్పర్యము। ... ... ⁂

సీ॥ కుసుమవిలాసమౌనానిగజన్మమునదులు సరిమొదలగ్రాధివాసమునవమనిన। మైపూతపంచిగారక్రసతియొకనన్నకాయల రీదిమేమహంతలంకింపినిశిన। ప్రోద్భవసన్నెలకాకయుద్దిమేమ్మిమొగ్గలుచక్రములగోడిదళములుగోనిన। కాకబాయతై కాకళసకకుంభములీడెశ్రీకరులశిరోగ్రసీమనున్న। మిళితఘనసారమయినున్నుమిగిలికదిసి।యుంతరముసూత్రమునకీకనలరిజో‌ము। పదలకమితకసపోంగిబాదలిమెరయు। నన్నుతలమిన్నవలిగుబ్బచన్నుగవదు॥ ౫౦॥

టీ॥ ఈపద్యమునగిరికాదేవియొంక్క-కుచవర్ణనముజెప్పినాడు.ఏలాగనిన- గజనిమ్మపండులు-గజనిమ్మపండ్లు-కుణవిలాసమెకాని-నిమేషమాత్రపుశృంగారమేకాని-దుర్గాధివాసమునవమనినక్- అనగా దుర్గమందలిఉనికిచేతివర్తించినప్పటికిని అనియర్థ గుపర్వతసహవాసముగలిగియున్నప్పటికినిఅనిభావము- సతియో- శమూనమానా-అనగాకావనుటు- కిన్నరకాయలు-కిన్నరమనెడుపీణెమవేశెనుగబ్బకాయలు-పైబూతనుదిగాక-పైవపూసిపపూతరంగేకాక-అంది ఆశ్చర్యకరమయిన- మేరుపుతలయించినిడిన , బంగారుకొండతలక్రిందనుంచుకొన్నప్పటికిని అనియర్థము. మేరువుపూసతోగూడుకొన్నప్పటికిని అనిభావము, ప్రతియేఈతౌనా- అనగా కావనుట - నిమ్మమొగ్గలు - తామరమొగ్గలు - ప్రోద్భవన్నెలకాని- వేళవేళగుణము లేగానియాని యర్థము-సూర్యునిచేతనైనవికాసములనిభావము- చక్రములగూడిదళముకొనినక్- సేనలతోగూడిబలువుపొందినప్పటికిని అనియర్థము-చక్రంబానీకమస్త్రియాం। అనిఅమరము॥ చక్రవాకములతోగూడియున్నప్పటికిని అనిభావము ఉద్దిత్తో- జతయౌనా- అనగాజతగావనుట- కనకకుంభములు- బంగారుకలశములు- కాకబాయలేకాక- కాకలు బల్లవచ్చినవట్టిలేకాక- శ్రీకరులనగాసంపన్నహస్తయుండుగలవారు- అనగాభాగ్యవంతులు - వారియొక్క-, శిరోగ్రసీమనున్న- తలమీదనున్నప్పటికిని అని అర్థము- శ్రీ- లక్ష్మీదేవిని స్నానముజేయించునట్టి - కరుల- దిగ్గజములయొక్క, శిరోగ్రసీమనున్నకుంభములలో గూడా

యుకొన్నప్పటికిని అని భావము- ఈడె ఈతౌనా- అనగా కావనుట- లక్ష్మీశ్రీ కైశ్వర్య కేంద్ర శ్రీస్త్రిణి గాభివిశ్వైస్వా ఖ్యతితా హే మకుక్త్రైః॥ అని ప్రయోగము॥ ఈనాల్గు చరణములయందును జెప్పబడిన- గజనిమ్మపండ్లు పర్వతములును కిన్నెరకాయలును తామరమొగ్గలును మేరువును తామరమొగ్గలును చక్రవాకములును - సువర్ణకలశములును కరికుంభములును ఈ యెనిమిదియు సమానములు యయ్యుండెడులోపమంబు చేతనవి సమానములు కావని చెప్పబడినవి - వేనికనిన జెప్పుచున్నాను - మిళిత-కూడుకొంబడి- ఘన- అధికమైన-సార-సారమైన దేహగలవై యుండియనర్థము. కర్పూరముతో గూడినదని భావము - గజనిమ్మపండ్లు తేజము మాత్రవిలాసముగనుక నల్పసానములనుట. ఇక్కడ కుచద్వంద్వమునకు కర్పూరానుకూల్యమును నిమ్మపండ్లకు కర్పూర ప్రాతికూల్యమును గనుక నీరీతి వ్యతిరేకమును జెప్పవచ్చును- కర్పూర ప్రతికూలతా, కుదినచేత్త్వ ద్వ్యేవ సత్త్వేగుణాః । అని జంబీరఫలమును గూర్చి చెప్పినాడు-సున్నవింగిలి-సున్నిదనము చేతనతిశయించినవని యర్థము. పర్వతములైతే బర్బరములనుట-కఠినీ- కఠినబడియని యర్థము. కిన్నెరకాయలైతే యెడముగా నుండుచున్నవనుట- అంతరము సూత్రమునకీక- దారముదూరెడుమాత్రమైనను సందులేకయనియర్థము. మేరువు పూనసయితే దారము చేత గ్రుచ్చబడుచున్నదనుట- అలరి ఉల్లసించి అనియర్థము- తామరమొగ్గలైతే వికాసమును బొందవనుట-జోడువదలక- జోడెడబాయకయనియర్థము. చక్రవాకములైతే సాయంకాలము కాగానేజోడెడబాయుచున్నవనుట- అమితరసప్రౌఢిబాదలి- మితములేని శృంగారరసప్రౌఢిమచేత నొప్పుచుండియనియర్థము. సువర్ణకలశములైతే మితరసప్రౌఢిమచేత నొప్పవనుట- మితజలపూర్ణములని భావము. మెఱయు ప్రకాశించునట్టియనియర్థము. గజకుంభములైతే ప్రకాశించవనుట అన్నుతలమిన్నకాంతా శిరోమణియైన యాస్త్రీయొక్క, వలి- వటువైన-గుబ్బ-గుబ్బలవలెనుండెడు-చన్నుగవకు- స్తనద్వయమునకు-అనిసంబంధము. ... ... ❋

చ॥ సతిహృదయాలవాలమున జవ్వనభూజము కాక జేసియ । య్యతనుడు గుబ్బపోం
బసటులారనులోహశలాకనెత్తియా। ర్జితరుచి నించగా తుదలజెందిన రావాడి
బాహుమూలజ। ద్యుతియగుగాని చోనట దోర్మ్యభర్మలతల్జనించునే॥ ౫౧॥

టీక॥ సతి-ఆస్త్రీయొక్క,హృదయ వక్షస్థలమనెడు-ఆలవాలమునక్,కుదిటియందు-జవ్వనభూజమును కాక జేసి- యావనమనెడు వృద్ధ కాక చేతసర్గించి-అయ్యతనుడు అమన్మథుడనెడు అగసాలవాడు- ఇక్కడ ఏకదేశవర్తిరూపకముఇందుకులక్షణము॥క॥ అవయవియందవయవంబును విస్పష్టసమస్త వస్తువిషయంబులలో నవయవియవయవగమ్యం। బవునది సేకతలవర్తియగు నెట్లన్నక్॥ అనిగుబ్బ స్తనములనెడు- పొంబసటులు- బంగారుకలశములు- ఆరను- నూగారనెడు- లోహశలాకనెత్తి- ఇవపక్కచేత నెత్తిపట్టి-ఊర్జితరుచినించగా ఉచితమైన మెరుగువచ్చునట్లు సానబట్టగాను- తుదల జెందిన రావాడి- ఆకుచముల నెడు బంగారుకలశముల యొక్క చివరలయందు రాలినరజమే- బాహుమూలజ భుజముల మొదటబుట్టిన-ద్యుతియగు- కాంతిమైయుండును, కానిచోన్- అటుకాకపోయినట్లాయెనేని- అచట ఆబాహుమూలప్రదేశములయందు- దోర్మ్య- బాహురూపములైన-భర్మలతల్-బంగారుతీగెలు-జనించునే- సంభవించునా॥ అనగా బంగారపుభూమిగనుకనే బంగారుతీగెలుపుట్టినవనుట కారణానుగుణములుగా కార్యములు పుట్టుట ప్రసిద్ధమేకదా॥ ... ... ❋

చ॥ విలసితమౌక్తికంబులు సవిభ్రమరేఖలు నుగ్గు సాటిరా । దలచిమహోద్ధతిన్ మొరసి తన్మృదునాదవిలాసకౌశలంబులు వడదిక్ ముడింగి దరమైనలోవివరంబెరింగియా॥ వలమురిదాబడకున్న నువచ్చెవొ యాసతికంఠలక్ష్మికిన్॥ ౫౨॥

టీక॥ విలసిత-మిక్కిలి ప్రకాశించుచున్న-మౌక్తికంబులు- ముత్యాలపేరులును- సవిభ్రమరేఖలు- విభ్రమశబ్దముభ్రాంతి యందును విలాసమందును వర్తించుచున్నది॥ని॥ విభ్రమోభ్రాంతిహావయోః॥ అని అమరము. విలాసయుక్తమైన రేఖాత్రయమును అనికంఠపరమైనయర్థము॥ శ్లో॥ లభా లేచగశేచ్చైవమద్యేచైవవళిత్రయం । స్త్రీపుంసయోరిదం జ్ఞేయం మహాభాగ్యైకసూచకం॥ అని సాముద్రికశాస్త్రము- ముత్యములును తిరుగుడుగలరేఖలును- అని శంఖపరమైనయర్థము- ఉగ్గు- ఉన్మిందుక్లు-అసగా విలసితమౌక్తికంబులు సవిభ్రమరేఖలును కంఠమందును శంఖమందును సాధారణముగా నున్నందున ననియర్థము- అవతమురి-శంఖము సాటిరాదలచి ఆస్త్రీకంఠముతో సామ్యమును బొందదలచినదై - మహోద్ధతిన్మొరసి - మహత్తరమైనయెగువుచేతధ్వనిచేసి-తత్- ఆకంఠసంబంధమైన- మృదు- శ్రావ్యమైన-నాద-స్వరముయొక్క, విలాససౌష్ఠవమందలి- కౌశలంబు- నైపుణ్యము- అబవడదిక్ - లభి-చకపోవుటచేత - ముడింగి-సంకోచమును బొందియనియర్థము. నీళ్ళలో మునిగినదని భావము దరమైభయమైయనియర్థము- దరమనెడి పేరుగలదియనిభావము- తనలోవివరంబెఱింగి- తనలోనుండెడు యావద్వృత్తాంతమును దెలుసుకొని అనియర్థము. రంధ్రముగలిగినదని భావము, ఆసతి- ఆస్త్రీయొక్క, కంఠలక్ష్మికిన్- గళసౌందర్యలక్ష్మికిన్

తాన్-తాను ప్రదక్షిణము వచ్చెనో-అపరాధక్షమకొఱకు ప్రదక్షిణము చేసినదికాబోలును॥ ఇక్కడ శంఖగతదక్షిణావర్తత్వమును ప్రదక్షిణాగమనముగాను త్ప్రేక్షించినాడు॥ ... ... ❋

సీ॥ కొమ్మరాతెరతో గుణమ్మూనగా కొనక వచ్చిన కఠినవిద్రుమము చేకట్లబడియె । గోమలియధరంబుతో మొనల్పచరించి యరుచిబింబఫలంబులవిసివడియె । మృగనేత్రిపెదవితో సొగసుబూనగడంగి కెంపు నీరసము జెక్కించుకొనియె । సతిమోవితో రసస్థితులుచూపి సుగంధవికలబంధూకము మూరకయెవిరిసె॥ తే॥ డాయు పగడంబునకు పగడంబుబింబ । మునకు బింబంబు మెఱయు గెంపునకు గెంపు।బంధుజీవంబునకు దానబంధుజీవ । మౌర యాసుందరదనరదాంశుకంబు॥ ౫౩॥

టీక॥ కొమ్మవాతెరతో- ఆస్త్రీయొక్క-మృదువైన పెదవితోడ- గుణమ్మూనగా కొనవచ్చి- సమానధర్మముగ గ్రహింపవచ్చినదై- కఠినవిద్రుమము- కాఠిన్యగుణముగల పగడము- చేకట్లబడియె -. చేతియందలి కట్లబడియెను- అనగా జేతులుకట్టివేయబడెననియర్థము. గుణమనగా దారము గనుక దారముగుచ్చబడి చేకట్లనెడు హస్తాభరణములయందు జేరినదని భావము. కోమలియధరంబుతో- ఆస్త్రీయొక్క-మధురమైన రుచిగల పెదవితోడ- మొనల్పచరించి-యెదిరించినదై- అరుచిబింబఫలంబులు రుచిలేని దొండపండ్లు- అవిసివడియె-గుప్పవగూలెనని యర్థము- మొవలనగా ఫలములయొక్క క్రిందగనుపడెడు అగ్రములును గనుక మొనజూపి మళ్ళి పడిపోవుచున్నవని భావము - మృగనేత్రిపెదవితో - ఆస్త్రీయొక్క-రసయుక్తమైనయధరోష్ఠముతోడ- సొగసుపూనగడంగి- సొగసనగా నిక్కడ కాంతియని చెప్పవలెను, కాంతిని వహించుటకుద్యోగించి- కెంపు- రసహీనమైన పద్మరాగము- నీరసము జెక్కించుకొనియె - తేలికగుణమును జెక్కివేయించుకొనెననియర్థము కాంతివహించుకొఱకు సానవేయబడుచున్నదని భావము. సతిమోవితో- ఆస్త్రీయొక్క-సుగంధసహితమైన కెమ్మోవితోడ-రసస్థితులుచూపి- రసమనగా నిక్కడ స్నేహము- స్నేహముగలిగియుండుటను గనుపరచి - సుగంధవికలబంధూకము- సుగంధరహితమైన మంకెనపువ్వు ఊరకయెవిరిసె- నిష్కారణముగా విచ్చిపోయెననియర్థము. రసమనగా మకరందంబును గనుక మకరందరసస్థితులు చూపితనకు దానే వికసించుచున్నదని భావము- ఔర - ఆశ్చర్యము - ఆసుందరదన- ఆస్త్రీయొక్క, రదాంశుకంబు- అధరోష్ఠము- డాయు-తారసించిన- పగడంబునకు-విద్రుమమునకు- పగ- విరోధముయొక్క, డంబు-అతిశయరూపమైనదియు-బింబమునకు- దొండపండునకుబింబంబు- ప్రతిపక్షమైనదియు- మెఱయు గెంపునకు- ప్రకాశించెడు పద్మరాగమునకు- కెంపు- కోపప్రయుక్తమైనరక్తిమగలదియును- బంధుజీవంబునకు-మంకెనపువ్వునకు- బంధూకో బంధుజీవకః అని అమరము- దానబంధుజీవము- తానేజీవమైనదియును- అనియర్థము- క్రమాలంకారము- ఇక్కడ మన్మథునకు మన్మథుడన్నట్లుగా- పగడంబునకు పగడంబు- బింబమునకు బింబంబు- కెంపునకు కెంపు- బంధుజీవమునకు- తానె బంధుజీవము అని సాదృశ్యము గ్రహించవలెను- అనగా నితరవస్తువులకంటె విద్రుమబింబపద్మరాగబంధూకములకు నెట్టి అరుణత్వాతిశయముగలదో ఆవిద్రుమాదులకంటె సువర్ణనీయమైన అధరమునకు నట్టి అరుణత్వాతిశయము గలదని తెలియదగినది. ... ... ❋

ఉ॥ ఇంతిమృదూక్తిమాధురికి నిక్షురసంబును వోలజాలకా। ద్యంతమునోడి మధ్యముగుణాశ్రయమై నెరకాకనెన్నెజ। న్మాంతరముల్వహించియును వంతనెఖండములయ్యెగాని యా। వ స్తవము బూనదెంతవాడియయ్యెనఖండతదీయసంపదన్॥ ౫౪॥

టీ॥ ఇంతిమృదూక్తిమాధురికి - ఆస్త్రీయొక్క-మృదువైన వాక్యమాధుర్యమునకు- ఇక్షురసంబు- చెఱుకుపానకము- మొనవోలజాలక సాటిసిపోలలేక-ఆద్యంతమునోడి-ఆద్యంతములయందు నోడిపోయినదై యనియర్థము. ఆదిశ్చ అంతశ్చ ఆద్యాంతం- అని ఏకవద్భావము॥ ఇక్కడ అద్యన్తావేకస్మిన్ - అనెడు సూత్రముచేత సప్తమ్యర్థమందు ప్రథమవచ్చినది చెఱకు మొదటికణుపునందును చివరకణుపునందును మధురరసము లేదని భావము. మధ్యగుణాశ్రయమై- ఉత్తమగుణము గాక మధ్యమగుణాశ్రయము యయ్యెననియర్థము-మధ్యభాగమందు మాధుర్యగుణాశ్రయమయినదని భావము-నెఱ-గొప్పైన-కాకన్- కోపముచేతననియర్థము ఘనమయిన యగ్ని చేతనని భావము-ఎన్నిజన్మాంతరముల్వహించియు- అనేకజన్మములెత్తినప్పటికిని అనియర్థము-గుడశర్కరాదిభావములను బొందుచున్నదని భావము- తనంతనెఖండములయ్యెగాని- తనంతటతానే తునకలైపోయెగాని యనియర్థము- ఖండశర్కరయాదున్నదని భావము- యెంతవాడియయ్యెను-యెంతపోడిపొడియయినప్పటికినియనియర్థము-చూర్ణాకృతితో శర్కరాభేదము వచ్చుచున్నదని భావము-అనగా- సహాయముతు-పంచదారయవుచున్నదనుట-అఖండ- సంపూర్ణమైన- తదీయసంపదన్- ఆస్త్రీయొక్క-మృదువచనమాధుర్యసంబంధమయిన సమృద్ధిని- ఆవంతయుబూనదు- అవగింజంతమైనను వహింపజాలదు- అనగా ఆస్త్రీయొక్క వాఙ్మాధుర్యము గుడశర్కరాదులను తిరస్కరించునని తాత్పర్యము ❋

శా॥ నానాసూనవితానవాసనల నానందించు సారంగ మే। లానన్నొల్లదటంచు గంధఫలి బల్కాకన్ తపంబుండిరియో। ష్టా

నాసాకృతిబూనిసర్వసుమనస్సౌరభ్యసంవాసమై। పూనెన్ ప్రేక్షణమాలికామధుకరీబృందంబులిర్వంకలన్॥ ౫౬॥

టీక॥ నానా-సమస్తమైన- సూన- పుష్పములయొక్క, వితాన- సమూహముయొక్క, వాసనల-పరిమళముచేత, ఆనందించు।సంతోషించునట్టి, సారంగము।తుమ్మెద, ఏలానన్నొల్లదటంచు।ఎందుకనన్నొల్లదని, గంధఫలి।సంపగిమొగ్గ॥ ని॥ అథచాంపేయశ్చంపకోహేమపుష్పకః। ఏతస్యకలికాగంధఫలీస్యాత్॥ అని అమరము. బలుక్రాకన్। బలువైన కోపముచేతననిగాని పంచాగ్నిమధ్యమందనికాని చెప్పవచ్చును, తపంబంది।తపస్సుచేసియనియర్థము, తపమనగా గ్రీష్మకాలమునుగనుక। అధికమైనయుష్ణగుణముతోడ, గ్రీష్మఋతువునందుబుట్టుచున్నదనిభావము॥ ని॥ ఉష్ణఉష్మాగమస్తపః॥ అని అమరము, యోషా। ఆస్త్రీయొక్క, నాసాకృతిబూని। నాసికారూపజన్మాంతరమునువహించి-సర్వ।సమస్తమైన,సుమనః। పుష్పములయొక్క,సౌరభ్య। సువాసనలకు, సంవాసమై।నివాసస్థానమయియనియర్థము. సకలకుసుమామోదములను గ్రహించుచున్నదనిభావము.ప్రేక్షణమాలికా।వీక్షణపఙ్క్తులనెడు,మధుకరీ- ఆడుతుమ్మెదలయొక్క, బృందంబులు। సమూహములను, ఇర్వంకలన్।ఉభయపార్శ్వములయందును,పూనెన్-వహించెను- తుమ్మెదలను సేవకులనుగా నేలియుభయపార్శ్వములయందునునిల్పెనిప్రకారాంతరము అనగా ఆస్త్రీయొక్క నాసికసంపంగిమొగ్గవలె చక్కనైయున్నదనియు- వీక్షణములు తుమ్మెదబార్లవలె నున్నవనియును తాత్పర్యము. ... ...

మ॥ తనరాజీవశరంబెరుంగదునికాతత్వంబులేగల్వతూ। పునకుంజాలదువేగలీలయనియాపూములుక్రొగ్గించిక్రొ।
న్ననవిల్కాడునవాంబుజోత్పలవితానంబీమమీనాక్షిలో। చనముల్వింటఘటింపబాల్పెనవినిస్త్రాంబకఖ్యాతులన్॥ ౫౭॥

టీక॥ తనరాజీవశరంబు- తనయొక్క అరవిందబాణము,నిశాతత్వంబు।వాడిగలుగుటను, ఎరుగదు।గుర్తెరుగదు, అనగా పద్మబాణమునకువాడిలేదనియర్థము. కమలము।నిశాస్వరూపమునెరుగదనిభావము, లేగల్వతూపునకు। కోమలమయిననీలోత్పలబాణమునకు వేగలీల।తీవ్రగమనక్రియ, చాలదు।సరిపోవదనిఅర్థము. కలువకు, వేగ- తెల్లవారగానే,లీల। వికాసరూపవిలాసముచాలదనిభావము, ఈయర్థమందు వేగన్ యనునదిభిన్నపదము॥ ని॥ లీలావిలాసక్రియయోః॥ అనిఅమరము, అనియిట్లని విచారించి,అపూములు-ల్లెగ్గించి।పురాతనములైనఆపుష్పబాణములనునిరసించి, క్రొన్నవిల్కాడు। ఎఱ్ఱనిచిగురువిల్లుగాగల మన్మథుడు-నవ।నూతనములైన- అంబుజ, పద్మములయొక్కయు,ఉత్పల।నల్లకల్వలయొక్కయు,వితానంబు। సమూహమును- అనగానభినవాంబుజోత్పలబాణములను- ఈను-ఉత్పాదించుచున్న- మీనాక్షిలోచనముల్। స్త్రీయొక్క నేత్రములను, వింటఘటింపక, క్రొన్నవిల్కాడునని చెప్పినందున క్రొన్నవింటనుసంధించగా - ఇక్కడనేత్రములంబుజోత్పలవితానమీనునట్టివకనీలకాంతులనీనుటమేయనిభావము. ఇక్కడరూపకాతిశయోక్త్యలంకారము, ఈఅలంకారముచేత నానావిధానేకబాణసంపాదకకామసాయకసామ్రాజ్యముస్ఫురించుచున్నది గనుక ఉపమాలంకారధ్వనికలుగుచున్నదని గ్రహించవలెను,అవి- ఆనేత్రములు, నిస్త్రాంబకఖ్యాతులన్।నిస్త్రింశశబ్దముఖ్యాతిశబ్దమునకువిశేషణమయ్యెనుఅర్థసౌందర్యబలముచేత అంబకశబ్దమునకునువిశేషణమగుచున్నది, తంత్రముగనగాదోషవిశేషము। అంబకములనగాభాణములును నేత్రములును, అనికాతత్వతీవ్రగమనాదిదోషములులేనిబాణములయొక్క ప్రసిద్ధులచేత, పొల్చి- ప్రకాశించెను, తంత్రారూపదోషములేనినేత్రములనిభావము. అనగా ఆస్త్రీయొక్క నేత్రములు తెల్లదామరరేకులకంటెను నల్లగల్వరేకులకంటెను, అతిశయించినచక్కదనముగలిగిమన్మథబాణములవలెనున్నవని తాత్పర్యము. ... ...

తే॥ త్రిజగతీసుదతీరూపవిజయకీర్తి। గలుగునని యింతిఫాలభాగమునవ్రాసి।
నలువయాశుభవాచకంబులకుశ్రీల। మొదలదుదినిల్పెననగణములుదనర్చు॥ ౫౮॥

టీక॥ నలువ,బ్రహ్మ,త్రిజగతీ।జగత్త్రయమందలి-సుదతీ। స్త్రీలయొక్క,రూప।చక్కదనమును,జయ। గెలిచిన, కీర్తి।యశస్సు,కలుగునని।కలుగుచున్నదని, ఇంతి।ఆస్త్రీయొక్క, ఫాలభాగమునవ్రాసి।నుదుటనువ్రాసినవాడై, ఆశుభవాచకంబులకు అవ్రాయబడినశుభవాక్యములకు-శ్రీల- శ్రీకారములను మొదలదుదినిల్పెనన్- మొదటనుచివరనునిలిపినాడోయన్నట్లుగానే, కనుఁగొనుచుండవన్ని। కనుద్వయము ప్పచుండెను॥అనగాఆస్త్రీయొక్క కన్నులు శ్రీకారములవలెనున్నవని తాత్పర్యము.

చ॥ అనయమునీలకంధరమునభ్రమునన్నసమాఖ్యవారితో। నానరియనినంతవేనలికినోడియసన్నితరూపధేయమై। వనియముగుల్మకావకిళిశబ్దగుణంబులుసూపువానినె। ట్టనబురివిద్చువానిదరిడాయుజడాత్మలకెవ్వనిల్కడల్॥ ౫౯॥

ఆ॥అనయము-ఎల్లప్పుడును, నీలకంధరమునభ్రమునన్నసమాఖ్యవారితో నానరియును-అనగా నీలకంధరము, అభ్రమునుటకెనసమానముశైన నామధేయములుగలనెమలితోడనుఅ. కమునోడను గూడుకొనియుండియును అన్వయము.

మేఘముప.యయ్యార భువకంక్రియమైనపిలయనసూఅకౌకముతోగూడుకొన్నదియునిభావము. ఇంతి-ఆస్త్రీయొక్క, వేనలికి- కొప్పునకు,ఓడి-కాంతిచేతసమముగాలేకయోడి- అనన్నితరూపధేయముయి-తెలియబడనిరూపముగలదైయనియర్థము నానారూపములుగలదనిభావము. మొగులు।మేఘములు-నాగావళికి-పర్వతసమూహములకై, వనియు, వెళ్లినను,ఎందుచాలనివి- శబ్దగుణంబులు సూపువాని।ఇక్కడగుణములనగా ఆవృత్తులు। శబ్దావృత్తులనుగనుపరచువానియొక్కయు అనగా ఆడినమాటలే అనుచుండెడుమనపోతయొక్కయునియర్థము. శబ్దగుణకమాకాశమనిభావము. గునస్తావృత్తిశబ్దాదిజ్యేష్ఠేంద్రియామ్యుక్తతంతుషు, అనివైజయంతి- నెట్టనబురివిద్చువాని,శీఘ్రముగాపురికొననివానియొక్కయునియర్థము. నెమలిపింఛమువిప్పుచున్నదనిభావము-ఇక్కడవృత్త్యక్రమముగాక్రమాలంకారము. దరిడాయు। చాపునజేరునట్టి, జడాత్మలకు - మందమతులకనియర్థము, జలమాత్మయందుగలిగియున్నదనిభావము. లడయోరభేదః। ఎవ్వనిల్కడల్। స్థిరభావముకలక్కవి, అనగామందమతులకు స్థిరచిత్తములులేవనుట. అనగాఆస్త్రీయొక్క కొప్పుమేఘమునకంటెనతిశయమైనసీలకాంతిగలిగి నెమలిపింఛమువలెవిప్పుగలిగియున్నదనిభావము. ... ...

సీ॥ కన్నెపాదములజాగన్నమేటికినైనబాలజంఘులువరశాలికైన। బూబోడిజఘనంబుభూరివేదికైన బాలతిపొక్కిలిసరసులకునైన। సతికౌనుసర్వజ్ఞమతికైనతివచన్నవప్రసన్నాదిత్యకవులకైన। రమణినెమ్మోముపూర్ణకళానిధికైనవనితవేనలిఫణిస్వామికైన॥ తే॥ గుణములన్నియునుగ్రహింపగోచరింప। వనిచనముబొట్లకునుతింపనలవియగునె। కువలయాధీశనీవుగన్గొంటివేని। చెలువచెలువాత్మబాయకనిలుచునేమొ॥ ౬౦॥

టీక॥ కన్నెపాదములు-ఆకన్యకయొక్క యడుగులు, అజాగన్నమేటికినైన।బ్రహ్మనుగన్నవిష్ణుమూర్తికైననని అర్థము పద్మమునకైననని భావము. బాలజంఘలు,ఆస్త్రీయొక్క పిక్కలు, వరశాలికైన।వరములచేతనొప్పుచున్నవానికైనను, అనగావరములువడసినవానికైనియర్థము, వర- శ్రేష్ఠమైన,శాలి। వరిపోట్లకైననిభావము, పూబోడిజఘనంబు। ఆస్త్రీయొక్క కటిపురోభాగము, భూరివేదికైన,ముక్కిలితెలిసినవానికైననియర్థము, సువర్ణమయమయినవేదికకైనన్ఫటికేనిభావము.పాలతిపొక్కిలి,ఆస్త్రీనాభి, సరసులకునైన, శృంగారరసయుక్తులకైనననియర్థము. సరోవరములకైననిభావము, సతికౌను-ఆవనితయొక్క నడుము, సర్వజ్ఞమతికైన- సర్వజ్ఞుడైనశివునియొక్క బుద్ధికయినననియర్థము. ఆకాశమునకైననిభావము. అతివచన్నవ।ఆస్త్రీయొక్క స్తనద్వయము, ప్రసన్నాదిత్యకవులకయిన। ప్రసన్నులైనదేవతలుగలకవులకయిననియర్థము, కేజలేపయోఃపక్షిణిః-అనెడువ్యుత్పత్తిచేత-కవులనగాపక్షులు ప్రసన్నుడైనసూర్యుడుగలకవులుచక్రవాకములు గనుకచక్రవాకములకయినన్ఫటికేనిభావము॥రమణినెమ్మోము- ఆసుందరియొక్క సుందరమయినముఖము- పూర్ణకళానిధికైనసంపూర్ణవిద్యానిధికయినననియర్థము,సంపూర్ణచంద్రునకయిననిభావము. వనితవేనలి. ఆస్త్రీయొక్క జడ ఫణిస్వామికైన, శేషునకైనననియర్థము. సర్పశ్రేష్ఠునకైననిభావము. గుణములన్నియునుగ్రహింపగోచరింపవు- అనగానిక్కడపాదములుమొదలైనవి అజాగన్నమేటిమొదలైనవారికిగుణములన్నియు నుగ్రహింపగోచరింపవని యర్థము పాదములు మొదలైన వివిష్ణువుమొదలైనవారికి గుణములన్నిటిని దెలుసుకొనటకు గోచరించవనియర్థము. పద్మము మొదలైనవాటికిగుణములనన్నిటినిస్వీకరించుటకుగోచరించవనిభావము. అనిచన్- అనిచెప్పచుండగా, మమంబోట్లకునుతింపనలవియగునె- మావంటివారికి స్తోత్రముసేయుటకుశక్యమానా, అనగానలవిగాదనుట- కువలయాధీశ- ఓయివసుమహారాజా నీవుగన్గొంటివేనినీవుచూచితివా యెనేని చెలువచెలువు। ఆస్త్రీయొక్కచక్కదనమును,ఆత్మబాయకనిలుచునేమొ।అంతఃకరణమునవిడవాయకనిలిచియుండునేమో, అనగానీవుచూచితివలెగాని నేను ఆచక్కదనమునుకొనియాడనుశక్తుడనుగానని తాత్పర్యము,

మ॥ కమనీయాకృతియోగ్యకీర్తనములంగన్పట్టు పాశ్చాత్యమయా। సుముఖాద్యంబకయా
యమూల్యమణియాచొక్కంపుపూబంతియా। సురుచోవల్లరియాసుధాసరసియా
సౌందర్యదా ధ్దియౌ।కొమరుంబ్రాయపురంభయాదిగుచుటాకుంబోడినేకేతగున్॥ ౬౧॥

తము, దానియొక్క-పక్షి జేశములనుజూచుకొంచునని యర్థాంతరము. తతశ్చైత్రే శిఖకిసో అనియుమరము-చంపకారణ్యమా నేమవు న్యాభూమినిచూచుచుననియర్థము-సంపంగితోటలుచూచుచునని యర్థాంతరము. జగతినవ్యాత శైవలోకమునాశ్చర్యకరమైన, పుండరీకకేదార- సేతువులనేమక్షేత్రములయొక్క-రీతికిష్టముబోధించుచును, అనగా సేవించుచునని యర్థము, పుండరీక శబ్దము-తెల్లదామరలయందునువర్తించుచున్నది॥ పుండరీకకేదార- పద్మములుగలమళ్ళపట్టులయొక్క-, సేతువై ఖరికి-కట్టలకు జెడుపొందికకు మెచ్చుకొనుచునని యర్థాంతరము, వచ్చివచ్చి-వచ్చుచువచ్చుచునున్నవాడనై, నుండరికన్వయము.

చ॥ సరసదరీఝరీవికచసారససౌరభసారపూరితాం।బరమగునిమ్మహాసగమునప్పజ్జనెయా
నవపద్మినీమనో।హరుడు వెలుంగ నాయనకు పాయనమిచ్చటగూర్చువాడనై। యరయ
దుబద్మినీసముదయంబనివచ్చితినమ్మనెచ్చెలీ॥ ౧౧౧

టీక॥ సరస-యోగ్యమయిన, దరీ-గుహాప్రాంతములయందలి, ఝరీ- ప్రవాహములయందు, వికచ-వికసించిన, సారస-కమలములయొక్క-, సౌరభసార- శ్రేష్ఠమైనపరిమళముచేత- పూరిత-నింపబడిన- అంబరమగు- ఆకాశముగలట్టినయిమ్మహానగముపజ్జనె ఈమహత్తైనకోలాహలపర్వతముయొక్క-ప్రాంతమందె- అనవపద్మినీమనోహరుడు వెలుంగ, పద్మినియన గాపద్మలతయును పద్మినీజాతిస్త్రీయును- ఆ-అయొక్క-, నవపద్మినీమనోహరుడు- నూతనమైనపద్మలతలకుప్రియుడైనసూర్యుడు ప్రకాశించగానని యర్థము, నూతనపద్మినీజాతిస్త్రీలకుప్రియుడైన వసురాజువిలసిల్లగా నని యర్థాంతరము. ఆయనకు పాయనమిచ్చుటగూర్చువాడనై ఉపాయమనగా కానుక- అసూర్యునకు కానుకసమర్పించుటను ఘటనపరచువాడనై యనియును అవసురాజునకు కానుకయివ్వదలచినవాడనై యనియును అర్థద్వయము. అరయదుపద్మినీసముదయంబనివచ్చితినమ్మ - పద్మలతాసమూహము వెదుకుదుగాకయని వచ్చితినమ్మాయని యర్థము. పద్మినీజాతిస్త్రీసముదాయమును వెదుకుదుగాకయని వచ్చితినమ్మాయని యర్థాంతరము. నెచ్చెలి-సఖీమణియని యర్థము.

క॥ అని తెలిపి మరియు నిట్లను। వనితాయీకన్యవనఘవైభవధన్యం।
గనుగొనవాత్సల్యంబును। ననుకంపయునద్భుతంబునయ్యెడుమాకుఁ॥ ౧౧౨.

టీక॥ అని తెలిపి-యిట్లని తెలియజెప్పి-మరియునిట్లను-మఱలనీలాగ నేను ఏమనిన-వనితా-ఓసుగువా- అనఘ- దోషరహితమైన- వైభవ-విభవముచేత-ధన్యకృ-కృతార్థురాలైన- ఈకన్యక-యీకన్నియను-కనుగొన-చూడగా-మాకుఁ-మాకు-వాత్సల్యంబును వత్సలత్వంబును- అనగాప్రేమయును అనుకంపయు కరుణయును- అద్భుతంబు-ఆశ్చర్యంబును-అయ్యెడు-అవుచున్నది.

చ॥ అనుపమభాగ్యలక్షణసమన్వితయీరమణీలలామయీ। మనసిజరాజరాజ్యరమ మానసవీధిదలంపసింధున।
దనయచలేంద్రనందనయనంగననయ్యెడినీలతాంగిపా। వనకులగోత్రభూతిచెలువారగదెల్పవేయనకా॥౧౧౩.

టీక॥ అనుపమభాగ్యలక్షణసమన్విత-సమానరహితములైనభాగ్యచిహ్నములతోగూడిన, ఈరమణీలలామ-ఈసుందరీశిరోభూషణమైనట్టియు- ఈమనసిజరాజరాజ్యరమ- మన్మథరాజ్యలక్ష్మియైనట్టియీకన్య - మానసవీధిదలంప-మనస్సునందు విచారించగా, సింధునందన-లక్ష్మీదేవియును, అచలేంద్రనందన-గౌరీదేవియును, అనంగననయ్యెడి- అనునట్టుగాజూడయోగ్యమౌచున్నదియని యర్థము. సింధునందనయనగా సింధుశబ్దము నదియందునువర్తించుచున్నదిగనుక శుక్తిమతీనదిపుత్రికయనియును అచలేంద్రనందనయనగా పర్వతశ్రేష్ఠుడైనకోలాహలునిపుత్రికయనియును గిరికాపరమైనదర్థద్వయర్థము. ఇక్కడఅప్రకృతవాచకములైనసింధునందనాదిపదములయందుసూచనావ్యాపారము గ్రహించవలెను, చెలువా-ఓసుగువా, ఈలతాంగి-ఈచిన్నదానియొక్క-, పావనకులగోత్రభూతి- కులగోత్రమనగా- వంశంబును నామంబును- పవిత్రకులగోత్రవైభవమనియర్థము. పావనమనగా-నుదకంబును-పావనంతుజలేకృచ్ఛ్రే ఇ అనివిశ్వము. కులగోత్రమనగా-కోలాహలపర్వతంబును వీటివలనసంభవమని యర్థాంతరము. చెలువారదెల్పవేయనకా-చక్కనౌట్టుగాదెలియజెప్పవేయనియడుగగాను- నుండరికన్వయము.

మ॥ అతులప్రౌఢవచోనుభావములప్రోవైమించునావంచనా। యతియాదృచ్ఛికసూక్తిసూటిపడనన్యోన్యావనాలోక
నా।యతనానాద్భుతలీలదేలిమునిమాహాత్మ్యంబు ర్ణించిరాశతపత్రేక్షణలెల్లనల్లములవిశ్వాసంబుసంధిల్లగఁ॥౧౧౪.

టీక॥ అతుల-సమానములైన, ప్రౌఢవచః ప్రగల్భరచనములయందలి, అనుభావముల- ప్రభావములకు- ప్రోవై రాశియై, మించు- అతిశయించుచున్న- అవంచనాయతి- అకృత్రిమమునియొక్క-, యాదృచ్ఛికసూక్తి- తనంతతానే పలికినగిరికాదేవివృత్తాంతసూచకమైనవాక్యము, సూటిపడఁ- వాస్తవముగా తాకాణపడగాను- అన్యోన్యావనాలోకన- పరస్పరముఖవీక్షణములతోగూడిన, ఆయాత అతిశయమైన, నానా-బహువిధములైన- అద్భుతలీల దేలిఆశ్చర్యమందుమునిగితేలినవారై

శతపత్రేక్షణలెల్లఁ- అక్క-డిస్త్రీలందరును, విశ్వాసంబుసంధిల్లగఁ- అప్రత్యక్షజ్ఞానియైనమునికమునిచిక్క-గాను, మునిమాహాత్మ్యంబు ఆమునియొక్క-సామర్థ్యమును, వర్ణించిరి స్తోత్రముచేసిరి.

ఉ॥ అయ్యెడమంజువాణివినయమ్మునవమ్మునిరాజుబల్కెనో।యయ్యసమస్తలోకభరణాభరణాత్మమహామహోజ్జ్వలుఁ
వెయ్యమునీరగొల్చిమహనీయశుభోన్నతిగాంచియున్ననీకీయఖిలప్రపంచకథలెల్లనెఱుంగుతెఱంగుచోద్యమే॥౧౧౫॥

టీక॥ అయ్యెడ-ఆసమయమందు, మంజువాణి- మంజువాణియనెడుచెలికత్తియ-వినయమ్మునఁ-నమ్రీభావముచేత-అమ్మునిరాజుబల్క-, అమునిశ్రేష్ఠునిగూర్చి పలుకుచున్నది, ఏమనిన-ఓయయ్య- ఓతండ్రి-సమస్తలోక- సకలభువనములయొక్క-, భరణ-భరించుటయే, అభరణ-భూషణముగాగల, ఆత్మ -స్వకీయమైన-మహత్, మహత్తయిన-మహః- తేజస్సుచేత ఉజ్జ్వలుఁ- వెలుగుచున్నసూర్యునిఅని యర్థము. సమస్తజనభరణమే ఆభరణముగాగల తనయొక్క- ప్రతాపముచేత ప్రకాశించుచున్నవసురాజునని యర్థాంతరము. నెయ్యమునీరగొల్చి- అప్రభావమతిశయించునట్టుగా సేవించి- మహనీయశుభోన్నతిగాంచియున్ననీకు- ఒప్పినమైనశుభాతిశయమునుబొందియున్ననీకు- ఇయ్యఖిలప్రపంచకథలెల్లను - ఈసమస్తప్రపంచమందలివృత్తాంతములన్నియును, ఎఱుంగుతెఱంగుచోద్యమే - ఎరుగుటనేది ఆశ్చర్యమా- అనగా దేవరవారికీయాప్రపంచములోగలవారివృత్తాంతములన్నియు దెలియజేయుచున్నవిగనుక నీకన్యయొక్క-వృత్తాంతంబును దెలియజేయుచుందువనిభావము. నాలవచరణమందు ఇయ్యఖిలప్రపంచకథలన్నచోట దేశ్యపదమైన ఇదమ్‌శబ్దమునకు హ్రస్వంబునుఉపర్యక్షరమునకుద్విత్వంబును జేసిద్విత్వవిశిష్టమైనఉపర్యక్షరమును ప్రాసముగా జెప్పినాడు- ఇందుకు- ఇదమదసేతిద్వతచ్ఛబ్దాతకాన్వవేబహులంహ్రస్వం పపద్యదీర్ఘాద్యత్వముపర్యక్షరస్యజనమంతి- అంశబ్దానుశాసనసూత్రము - ఊష్మరేఫాస్వావాద్విత్వమయుక్తస్యహలోమత- అని అధర్వణవచనము॥ ప్రథమచరణమందు దేశ్యతచ్ఛబ్దపరమైన ఉపర్యక్షరమునకు ద్విత్వమువచ్చినది.

చ॥ అనుపమభాగ్యలక్షణసమన్వితయీరమణీలలామయీ।మనసిజరాజరాజ్యరమమానసవీధిదలంపసింధునం॥
దనయచలేంద్రనందనయనంగనయ్యెడునంచునట్టుచేర్గొనయునిగ్రమ్మంచెలియగోటుటగూరిమిపెంపునంగదా॥

టీక॥ అనుపమ-సరిలేని- భాగ్యలక్షణ-భాగ్యచిహ్నములతో-సమన్విత కూడిన యీరమణీలలామ-యీసుందరీశిరోభూషణమైన- మనసిజరాజరాజ్యరమ-మన్మథరాజరాజ్యలక్ష్మియైనయీకన్యక- మానసవిధిదలంప - మనస్సునందువిచారించగా- సింధునందన- శుక్తిమతీనదీపుత్రికయును- అచలేంద్రనందన- కోలాహలాద్రిపుత్రికయును- అంగననయ్యెడునంచు - అనునట్లుగాగనుపడుచున్నదనచు- ఇట్లు- యీప్రకారముగా- పేర్కొనియును- పేరువడిపవారైయుండియు- క్రమ్మరందెలియగోటుట- తిరుగాతెలుసుకోవలెనని ఇచ్ఛయించుట - కూరిమిపెంపునంగదా - ప్రేమాతిశయముచేతనేకదాయని పనికెను, అనుపమయనెడు ౧౧౩-వ పద్యమందు మాయామునివాక్యమునఁ అర్థద్వయముగలుగునట్టుగా జెప్పబడిన సింధునందన- అచలేంద్రనందనయనెడుపదములకు- మంజువాణి-శుక్తిమతీనదీపుత్రియనియు కోలాహలాద్రిపుత్రియనియు అర్థమును గ్రహించి యీపద్యమందు నీరీతిగాకపటమునితోబలికెనని తెలియవలెను.

క॥ కావుననీవనజాననం। పావనజననక్రమంబుభవదీయదయా।
శ్రీవలనవిన్నవించెద। నేవినుమునినవ్విలాసినీమణిపలికెఁ॥ ౧౧౬.

టీక॥ కావున-కాబట్టి-యీవనజానన-యీకన్యకయొక్క-, పావనజననక్రమంబు అనగా పవిత్రమైనజన్మప్రకారమనియర్థము. పావనమనగానుదకంబునుగనుక జలమయశుక్తిమతియందలి జన్మప్రకారమని యర్థాంతరము. భవదీయదయాశ్రీవలన-దేవరవారియొక్క-కృపాసంపత్తిచేత-నేఁ-నేను- విన్నవించెద-విన్నపముచేయుచున్నాను-వినుమని-చిత్తగించుమని, అవ్విలాసినీమణి-ఆమంజువాణి-పలికెఁ-వక్ష్యమాణప్రకారముగావచించెను.

మ॥ కలవల్లోకమహామహోగ్రహుతభుగ్జ్వాలావలీనిగ్జల। స్థలదంభోనిధిలక్ష్యహైమవతపక్షచ్ఛేదకుఁడోరుది। గ్వల
భీదుర్భగభేరికాభయదభాంకారైకసంప్రీణితా। చలవైరిస్తుతకీర్తిసాంద్రుడువసుత్మాపాలచంద్రుండిలన్॥ ౧౧౭॥

టీక॥ ఉల్లోక-లోకాతీతమైన-మహాః ప్రతాపమునెడు- మహోగ్ర-అత్యంతతీక్ష్ణమైన- హుతభుక్-అగ్నిహోత్రుని యొక్క-, జ్వాలావళి-జ్వాలాసమూహముచేత- నిర్జస్థలత్- జలశూన్యప్రదేశముగాజేయబడిన, అంభోనిధి- సముద్రమందు-లక్ష్య-చూడదగిన- అనగాకనుబడుచున్న- హైమవత- హిమవత్పర్వతపుత్రుడైనమైనాకునియొక్క-, పక్ష - ఱెక్క-ల యొక్క-, ఛేద-చూర్ణీకరణమందు- దక్ష-సమర్థుడైనదిగనుకనే ఉరు అధికమైనట్టియు దిగ్వలభీదుర్భగ- దిగంతములచేతభరింపశక్యముగానట్టి, భేరికా- రణభేరియొక్క-, భయద-శత్రుభయప్రదమైన- భాంకార- భాం అనునట్టిఅనుకరణధ్వని

చేత- ఏక-ముఖ్యముఖ్యనట్లుగా- సంప్రీణిత సంతోషపెట్టబడిన, అవసత్వరి- పర్వతశ్వాసిత్వానమున చేత- స్తుతిస్తోత్రము చేయబడిన, కీర్తి- యశస్సుచేత, సాంద్రుడు-పూర్ణుడైన-వసుత్త్వాధిపాచ ద్రుడు- వసురాజశ్రేష్ఠుడు, ఇలక- భూమి యందు- కలడు-ఉన్నాడు- అనగాతనయొక్క- ప్రతాపాగ్ని జ్వాలలచేత సముద్రోదకమును వికింపజేయుజాలినశౌర్యము గలవసురాజనెను రాజశ్రేష్ఠుడు కలడని యర్థము. హైమవతపతశ్చైవదతుత్వస్య విశేషణగత్వ భేకీభాంకరణజనిత సంప్రీణనేహేతుత్వాత్కావ్యలింగమలంకారః॥

శా॥ స్వారాజంబునుబోలెనిందునకధిష్ఠానంబధిష్ఠానమై । యారాజన్యునకింపుసొంపు
సగునిత్యశ్రీలతావాలమై । యారామస్మయమాన సూనమకరంధాసారశైవాలినీ।
ధారావర్ధితమాధురీగుణలసత్కాంతారకాంతారమై॥

టీ॥ ఇంద్రునకు-దేవేంద్రునికి-స్వారాజ్యంబునుబోలె-స్వర్గమువలె అధిష్ఠానమనెడుపట్టణము-అధిష్ఠానమై-నివాసస్థానమై-నిత్య-శాశ్వతమైన-శ్రీ-సంపదయనెడు, లతా-తీగెకు, ఆవాలమై-పాదై ఆరామ-ఉద్యానవనములందు-స్మయమాన- వికసించుచున్న, సూన-పుష్పములయొక్క, మకరంద-పూదేనెయొక్క, ఆసార-ధారాసంపాతమువలనబుట్టిన-శైవాలినీ-నదియొక్క, ధారా-అల్ప-ప్రవాహముచేత- వర్ధిత-వృద్ధిబొందింపబడుచున్న- మాధురీగుణ-మాధుర్యముచేత- లసత్- ఒప్పుచున్న- కాంతార-చెఱకుయొక్క, కాంతారమై-తోటలుగలదై-ఆరాజన్యునకు- ఆవసురాజునకు-ఇంపుసొంపుసగుచు- మనోహరమైయొప్పుచుండును॥ కాంతారశబ్దము తుత్రప్రదేశమందువర్తించునని టకు॥ ఇక్షుదండప్రభేదేశ్యాత్కాంతారః అనివిశ్వము॥

తే॥ రత్నభూషితమైనయారాజధాని । యమతసురుచిరముక్తాఫలాభిరామ।
దామకంబనజాలిసిద్ధంపుజవ్వుల । బరగుశుక్తిమతీనామభవ్యతటిని॥ ౧౨౦॥

టీ॥ రత్న-మణిబద్ధమైన-భూ-భూమితోడ-ఊషితమైన-ఉంచబడినట్టియు- రత్నాలంకృతమైనట్టియు- రాజధాని-ఇక్కడ శ్రీ-నింగస్వారస్యము చేసికానొక స్త్రీస్ఫురింపుచున్నదిగనుక రాజధానియనెడు స్త్రీయొక్క, అనుతక- కంఠమందలి, ఉనుత-మిగులిగొప్పలైన-ముక్తాఫల-ముత్యములతోడ-అభిరామ-ఒప్పుచున్న- దామకంబనహారమోయనునట్లుగానే- చాలి-అవారమై-శుక్తిమతీనామభవ్యతటిని-శుక్తిమతియనెడు నదిని-సిద్ధంపుజవ్వుల-స్నిగ్ధమైన-మాతులరుచులచేతను. మౌక్తికములచేతను-పరగు-ఒప్పుచుండును. చవ్వులనగారుచలకును మౌక్తికములకును పేరు, ఇందుకు॥ క॥ చవ్వులనగానభిధానము। లవ్వుసద్రుచులకును మౌక్తికాభిఖ్యలకున్॥ అనిఆంధ్రనానార్థనిఘంటువుచకెక్క-తమోవిచ్చిచవ్వులదేలించునీముత్యాలక్ష్మలనుద్దులాడి అనివిజయవిలాసమందుపయోగము. అనగాఅధిష్ఠానమనెడుపేరుగలరాజధానియనెడు స్త్రీయొక్క-కంఠమందుప్రకాశించుముత్యాలహారమోయనునట్లుగా నేజలమాధుర్యముచేతను ముత్యములచేతనునొప్పుచున్న శుక్తిమతీనదిపట్టణప్రాంతమందుచుట్టువారప్రవహించుచుండుననితాత్పర్యము. శుక్తిమతియందు ముత్యపుచిప్పలుండుటయు వాటియందుముత్యాలుపుట్టుటయుప్రకటము.

ఉ॥ జీవనమెల్లసత్కవినిషేవితమాశయమెల్లనచ్ఛతా। పావనతాగభీరతలపట్టుప్రచారములెల్లవిశ్వధా। త్రీవలయత్రి
కాలఫలదేశికముల్నవకంబులెల్లను । క్తావళివిభ్రమాస్పదములానదిపెంపునుతింపశక్యమే॥ ౧౨౧॥

టీక॥ జీవనమెల్లసత్కవినిషేవితము- జీవనమనగానుదకంబును బ్రతుకును- కవులనగా-జలపక్షులునుకవిజనులును- ఉదకమంతయు శ్రేష్ఠములయినజలపక్షులచేతననుభవింపబడుచున్నదనియర్థము. బ్రతుకంతయును శ్రేష్ఠులైనకవిజనులచేత ననుభవింపబడుచున్నదనియర్థాంతరము - ఆశయమెల్లనచ్ఛతాపావనతాగభీరతలపట్టు - ఆశయమనగామడుగునుమానసంబును, మడుగంతయును, నిర్మలత్వముయొక్కయు- పావనత్వముయొక్కయు - అగాధత్వముయొక్కయును స్థానమని యర్థము. మానసమునిష్కల్మషత్వముయొక్కయు పవిత్రత్వముయొక్కయు గంభీరత్వముయొక్కయు స్థానమనియర్థాంతరము. ప్రచారములెల్లవిశ్వధాత్రీవలయత్రికాలఫలదేశికముల్ ప్రచారములనగా జలప్రవాహములును ప్రవర్తనములును- జలప్రవాహములన్నియు, విశ్వధాత్రీవలయ- సమస్తభూవలయమునకును, త్రికాలఫలదేశికముల్ - ముక్కారుపంటలుగలుగజేయుచున్నవనియర్థము-ప్రవర్తనములన్నియుసమస్తభూజనులకును కాలత్రయఫలములను తెలియజేయునట్టివని యర్థాంతరము, అనగాభూతకాలపుణ్యసూచకములును భవిష్యత్కాలశుభహేతుకములునువర్తమానకాలదురితభంజకములును అనియాశయము- నవకంబులెల్లముక్తావళివిభ్రమాస్పదములు నవకంబులనగా నూతనశంఖములును కోమలత్వములును- నవనూతనమైన-కంబులెల్ల, శంఖములన్నియు-ముక్తావళి- మౌక్తికసముదాయములకును- విభ్రమ- చుట్టురేఖలకును- అస్పదములు-ఆధారములనియర్థము. ఇక్కడవిభ్రమశబ్దముభ్రమనాశయమంతైన రేఖలనిచెప్పుచున్నది. నవకంబులుకోమలత్వ

ములు-అనగాచక్కదనములు- ముక్తావళి, ముత్యపుసరములకుగూడ- విభ్రమాస్పదము. మోహాస్పదములని యర్థాంతరము అనదిపెంపుమతింపశక్యమే-కాబట్టిఆశుక్తిమతీనదియొక్క-ఘనతగొనియాడశక్యముకాదనుట.

సీ॥ అనుకూలఖేలనాయత్తజీవనమైత్రిచదదినర్మదబోటిసాంభజింప। నూర్మికాకంకణద్యుతికలాపముదోపదాహుదశైతంతబరిధవింప। సముదితారామసంభ్రమసాంద్రమైనసారెసారెవేత్రవతిహెచ్చరికదెల్ప। గంభీరరసగుంభసంభృతప్రౌఢిమతోసరస్వతిపలుకదోడుగాగ। కులములోపెద్దయునమూల్యగుణమణిప్రకాండపరిపూర్ణయునుగానగారవమున। నఖిలనదులునుదనుగొల్వనమదినంబు। నలువకొలువునకేగునన్నదియుపేంద్ర॥ ౧౨౨॥

టీక॥ అనుకూల-యుక్తమైన- ఖేలన క్రీడయందు- ఆయత్త అధీనమైన, జీవనమైత్రిక ప్రాణస్నేహముచేత-అకరిప్రకాశించిన- నర్మద- నర్మదానదియనెడు- నర్మ- ప్రధానమైనచెలికత్తియ, బోటిసాంభజింప- పరిచారికసేమకొలువగానని యర్థము. అనుకూలఖేలనాయత్త- కూలమనగాతీరము. తీరములనానుకొని విహరించుటయందధీనమైన-జీవనమైత్రిక- జలమైత్రిచేత-అకరిప్రకాశించియనిభావము. బాహువనగా- బాహుదానదియును ముక్కైదండయొసగుస్త్రీయును- ఊర్మికా-ఉంగరములయొక్కయు- కంకణ- బంగారుగాజులయొక్కయు, ద్యుతికలాపము, కాంతిసమూహము, అంగుళీయకమూర్మికాకంకణంకరభూషణ అనిఅమరము, తోప- ప్రకాశించగాను- బాహుద-బాహుదానదియనెడు- కైదండయిచ్చెడుచెలికత్తియకైదండపరిఢవింప, చేయూతయిచ్చుటయందొప్పుచుండగానని యర్థము. ఊర్మికా- తరంగసంబంధములైన-కంకణ- జలబిందువులయొక్క, ద్యుతికలాపముదోప- కాంతిసమూహము విలసిల్లగానని భావము. వేత్రవతియనగా- వేత్రవతీనదియును బెత్తమునుబట్టుకొనికొలువుచేసెడుస్త్రీయును- వేత్రవతీనదియనెడువేత్రహస్తురాలైనస్త్రీ, సముదితారావ- యోగ్యమైనవాక్యధ్వనులయొక్క, సంభ్రమ- తొట్రుపాటుచేత- సాంద్రమై-పూర్ణమై- సారెసారె- మాటిమాటికిని- హెచ్చరికదెలుప- పరాకుదెలుపగాను అనియర్థము. ప్రవాహముసరితధ్వని సంభ్రమముగలదియనిభావము. సరస్వతియనగా- సరస్వతినదియును వాగ్వతియును- సరస్వతీనదియనెడుమాటకారిచెలికత్తియ, గంభీర- నిగూఢమైన- రస - శృంగారరసముయొక్క, గుంభ-పూర్తిచేత- సంభృత- భరింపబడిన- ప్రౌఢిమతో- ప్రాగల్భ్యముతోడ - పలుకదోడుగాగ - సహోక్తిప్రత్యుక్తులు జరిగించునదియైయుండగానని యర్థము. గంభీర - అగాధమైన- రస- ఉదకముయొక్క, గుంభసంభృతప్రౌఢిమతోనని భావము, నర్మదానదిపదములు-నర్మదానదియోగ్యతాభిప్రాయగర్భితములైనవిశేష్యములు గనుకపరికరాలంకారము॥ సాభిప్రాయేవిశేష్యేతు భవేత్పరికరాహ్వయః అనిలక్షణము॥ కులములోపెద్దయు- వంశశ్రేష్ఠురాలనియర్థము. స్వజాతిగణములోగొప్పదియనిభావము అనగాపెద్దనదియనుట. అమూల్యగుణమణిప్రకాండపరిపూర్ణయునుగాన ప్రకాండశబ్దము శ్రేష్ఠవాచకంబును సమూహవాచకంబును- అమూల్య- వెలలేని- మణిప్రకాండ- మణిశ్రేష్ఠములవంటి- గుణ-సుగుణములచేత- పరిపూర్ణయునుగాన- సంపూర్ణమైనదియుగాబట్టియనియర్థము. అనర్ఘ్యగుణములుగలరత్నసమూహముచేత పరిపూర్ణయనిభావము- గారవమున- ప్రేమచేత- అఖిలనదులునుదనుగొల్వ- సమస్తనదులునుతన్నుగొలిచిరాగాను, అనుదినంబు- ప్రతిదినము- అన్నది- ఆశుక్తిమతీనది- నలువకొలువునకేగును - బ్రహ్మదేవునిసభకుబోవుచుండును. అనగాఆశుక్తిమతీనదిస్త్రీరూపధారణముచేసి నర్మదాదినదులును స్త్రీరూపముచేతపైనచెప్పినప్రకారముగాబరిచర్యసేయుచునుగొలిచివెంటరాగా ప్రతిదినంబును బ్రహ్మసభకుబోయివచ్చుచుండునని యర్థము.

క॥ అలీలనమ్మహానది। వాళీకజుగొల్చియొక్కనాడుప్రియాళి । కేళీసంభ్రమవినత
తమ। వాళీగతులరమురలిరావొకచోటన్॥ ౧౨౩॥

టీక॥ అలీలన్-అప్రకారముగా- అమ్మహానది-ఆగొప్పనదియైనశుక్తిమతి- వాళీకజుగొల్చి- బ్రహ్మదేవునిసేవించి- ఒక్కనాడు-ఒకానొకదినమునందు-ప్రియాళి-ప్రియసఖులతోడి- కేళి-క్రీడయందలి- సంభ్రమ-వేగముతో గూడిన-వినుతి-స్తోత్రము చేయబడిన, మరాళీగతులఆముహంసలనడుపులవంటినడుపులు- అడరన్- ప్రకాశించగా-మరలిరాన్- తిరిగివచ్చుచుండగా- ఒకచోటన్-ఒకస్థలమందు- ముందరిపద్యముతోనన్వయము. ౧౨౩॥

సీ॥ సుమనోభిరామసుధాముదశిఖోన్నతివాడుఘనసారతిలకవాసనలవాడు । ఘనసంతమదసాంద్రగండభాగమువాడునవపత్త్రనాగకంతమువాడు। కలితోపకంఠనక్షత్రమాలికవాడుహరిచందనచ్ఛాయనమరువాడు।తపనీయ
మేఖలాధారాధళ్యమువాడుమణిపాదవలయధామంబువాడుకర్ష్యకతాంతవివిచిత్రాంబరాఢి। రామశృంగా
రములవాడుహైమనగర్భ।గేహమునకేగుగుహలకోలాహలాఖ్యు।కొదగాభీలదనరవ్యోమవిదకలుడు॥

టీక॥ అధివాసమనగా- గంధమాల్యాదులచేత చేయబడు సంస్కారము, సంస్కారో గంధమాల్యాద్యైర్యస్స్యాత్తదధివాసనం అని యమరము॥ సుమనోధివాస - భృశ్పాధివాసముచేత- భాసుర- ప్రకాశించుచున్న- శిఖోన్నతివాడు- నీగమడియొక్క- పొవ్పుగలవాడును- సుమనోధివాస- దేవతానివాసములతోడను, సుమనః పుష్పమాలతి త్ర్యస్త్రీదశే అని విశ్వము. భాసుర - ప్రకాశించుచున్న - శిఖోన్నతివాడు- అగ్రభాగములయొక్క యున్నతిగలవాడును- ఘనసారతిలకవాసనలవాడు, కర్పూరతిలకములయొక్క పరిమళముగలవాడును - కర్పూరకదళులయొక్కయు తిలవృక్షములయొక్కయు సౌరభములుగలవాడును, ఘన, అధికమయిన- సంకుమద-జవ్వాదిచేత-సాంద్ర- దట్టమయిన-గండభాగమువాడు- చెక్కిళ్లుగలవాడును- జవ్వాదిచేత నింపబడిన గండశిలలుగలవాడును. నవ- నూతనమైన-సద్మరాగ- పద్మరాగమణులవంటి- దంతములు గలవాడు-దదనములుగలవాడును-పద్మరాగమణిమయమైన సానువులుగలవాడును. దంతస్సానునికట్యాతే. అని విశ్వము॥ నక్షత్రమాలికయనగా నిరువదియేడు ముత్యాలుగూర్చినహారము. సైవనక్షత్రమాలాస్యాత్సప్తవింశతిమౌక్తికాః అని అమరము. కలిత-కూడుకొబడిన, ఉపకంఠ- కంఠప్రాంతమందలి-నక్షత్రమాలికవాడు- నక్షత్రమాలికగలవాడును- సమీపమందలి నక్షత్రసమూహముగలవాడును- ఉపకంఠాంతికాభ్యర్ణాభ్యగ్రాః- అని అమరము॥ హరిచందనచ్ఛాయ నమరువాడు- పీతవర్ణముగల చందనానులేపనకాంతిగలవాడును, హరిచందనవృక్షచ్ఛాయచేత నొప్పుచున్నవాడును - హరిచందనమాఖ్యాతం గోశీర్షే సురపాదపే- అని విశ్వము॥ తపనీయ- సువర్ణమయమైన- మేఖలా - మొలనూలుయొక్క, ధాళధళ్యమువాడు - ధళధళయను కాంతిగలవాడును, కనకమయమయిన నితంబప్రదేశము గలవాడును. ఇక్కడ మేఖలాశబ్దము శైలనితంబపరము. మేఖలాఖడ్గబంధేస్యాత్ కాంచీశైలనితంబయోః - అని విశ్వము॥ మణి- మణిఖచితములయిన, పాదవలయ - కాళ్ళ అందెలయొక్క, భాసంబువాడు- కాంతిగలవాడు- రత్నమయమయిన ప్రత్యంత పర్వతావరణముగలవాడు. ఇక్కడ పాదశబ్దము ప్రత్యంత పర్వతపరము. పాదాః ప్రత్యంతపర్వతాః- అని అమరము॥ అనర్ఘ్య- వెలలేని- రత్నావళి- ముక్తామణులచేత- విచిత్ర- వింతగానున్న- అంబర - వస్త్రములవల్ల- అభిరామ-ఒప్పుచున్న - శృంగారముగలవాడు - సింగారములుగలవాడును, అనర్ఘ్య- అమూల్యములైన- రత్నావళి- నానావిధరత్నకాంతులచేత- విచిత్ర-నానావర్ణమైన- అంబర- గగనభాగముగలిగిన- అభిరామ- సుందరములయిన- శృంగారములవాడు. శృంగ - శిఖరములయొక్క, అగములవాడు- అంచులుగలవాడును- హైమనగర్భ-బ్రహ్మదేవుని సంబంధమయిన- గేహమునకు- సభామందిరమునకు ఏగువాడు- పోవుచున్నవాడును- కోలాహలాఖ్యుడు- కోలాహలుడనెడు పేరుగలవాడు, ఒకధరాధీశుడు-ఒకరాజును- పర్వతాధీశ్వరుడును. ఉవిదకు- స్త్రీరూపధారిణియైన శుక్తిమతికి- అపడు- అపమయమందు- ఎదురయ్యెన్-ఎదురుపడెను.

చ॥ అనుపమభాగ్యశాలికచలాధిపమౌళికిబుత్రుడైజగ । జ్జననికనుంగుదమ్ముడయి శంకరుముద్దుమరందికట్టడై। మను
తనభాగధేయమహిమంబున మిన్నులుముట్టివచ్చుధ। న్యునితనిం భజించినదియుం వినయంబున నోరనైచనన్॥ ౧౨౮॥

టీక॥ అనుపమభాగ్యశాలికిని- సమానరహితమయిన భాగ్యముచేత నొప్పుచున్న- అచలాధిపమౌళికి- పర్వతరాజశ్రేష్ఠునికి-అనగా హిమవంతునికి-పుత్రుడై- కుమారుడై-జగజ్జననికి- లోకమాతయయిన పార్వతికి-అనుంగుదమ్ముడై- ప్రేమాస్పదుడైన తమ్ముడై, శంకరుముద్దుమరందికట్టడై- శివునియొక్క-ముద్దులబిన్న మరదియై, మను-వృద్ధిబొందుచున్న-తన- తనయొక్క, భాగధేయమహిమంబున- భాగ్యాతిశయప్రభావముచేత- మిన్నులుముట్టివచ్చు- ఉప్పొంగి మిన్నుముట్టి వచ్చుచున్న, ధన్యునితని భజించి- కృతార్థుడైన యాకోలాహలుని సేవించి- నదియున్- శుక్తిమతీనదియును- వినయంబున- నమ్రత్వముచేత, ఓరనైచనన్- ఓరగా తొలగిపోవగాను- ఇందులో మిన్నులుముట్టివచ్చువన్నచోట పర్వతమత్యున్నతత్వముచేత మిన్నుముట్టుటయును ఓరనైచనన్నచోట నదిపర్వతప్రాంతమున నోరసిల్లి ప్రవహించుటయును స్వభావములని గ్రహించవలెను.

సీ॥ బాలకూర్మవిలాసపదములు గాంతరంభాప్రతిబింభోరుభవ్యరుచులు । సరససైకతసారజఘనసౌభాగ్యంబున
తభాభిరూపవనభ్రమంబు । బెడగారుదరులయొప్పిదమును నాపిండజమునుజక్కవలనికుచక్కదనము । కమల
కోమలముఖకామనీయ్యకమును తలమంజులాలోకవిలసనంబు। ఘనఘటానీలవేణియు కలతరంగి। బీరమణినిత్యనిర్మలాకారకాంతి। ధారధారుననెదిరినంత నాననగేంద్రు। గాఢతరధైర్యము న్వ్యత్తగా హరించె॥ ౧౨౯॥

టీక॥ బాలకూర్మ-పిన్నతాబేళ్ళయొక్క, విలాసపదములు-విలాసయుక్తములైన స్థానములును-బాలకూర్మవిలాసముల వంటి విలాసములుగల మీగాళ్లును- కాంత- మనోహరములయిన-రంభా- అరటిచెట్లయొక్క, ప్రతిబింబ- ప్రతిచ్ఛాయలయొక్క, ఉరు-అధికమైన- భవ్య-యోగ్యమయిన- రుచులు-కాంతులును-రంభా స్తంభ- ప్రతిరూపములయిన యూరువులయొక్క భవ్య

కాంతులును- సరస-జలయుక్తములయిన- సైకతసారజ-సారమయిన- అవగ్రశ్రేష్ఠములయిన యిసుకదిన్నెలవలన బుట్టిన-ఘన-అధికమైన-సౌభాగ్యంబు-సౌష్ఠవమును, శృంగారరసయుక్తమును- సైకతసారసదృశ్యమును మైనజఘనముయొక్క, సౌభాగ్యంబును, సారోఽతిశ్రేష్ఠే స్థిరాంశే చ న్యాయ్యే చ బలవత్త్రిషు- అని విశ్వము॥ నత-గంభీరమైన-నాభిరూప- నాభిసదృశమైన, వనభ్రమంబు-నీళ్ళసుడిగుండమును, లేక గంభీరమైనట్టియు- నాభిరూప- సుందరముగానట్టియు- అనగాధయంకరమైనట్టి నీళ్ళసుడిగుండమును గంభీరనాభ్యావర్తనమును. బెడగారు-మెరుగారుచున్న - దరులు- తీరములయొక్క, ఒప్పిదమును - చక్కదనమును, తరులనగా వళులు. మెరుగారుచున్నవళులయొక్క చక్కదనము, బెడగారువరులన్నచోట కర్మధారయసమాసముగను కవికల్పనుచేతల కారమునకు డకారము వచ్చినది. ఆమీద- ఆతీరముమీద-చను-సంచరించుచున్న, జక్కవల- చక్రవాకముల యొక్క-నిక్క, చక్కదనము-నిక్కపుచక్కదనమును-ఆమీద-ఆవళులమీదనున్న-చనుజక్కవల- చక్రవాకములవంటి కుచములయొక్క-నిక్కు- చక్కదనమును-నిక్కుడల సౌందర్యంబును-కమల-పద్మముయొక్క, కోమలము ఖకోమలమైనయగ్రభాగముయొక్క, కామనీయకమును సౌందర్యంబును-కమలమువలె- కోమలమైనవదనముయొక్క సౌందర్యమును-ఉత్పల-నల్లకలువలయొక్క, మంజుల-మనోహరమైన-ఆలోక-ప్రభయొక్క, విలసనంబు-విలాసంబును- ఉత్పలమువలెను మనోహరమైన వీక్షణప్రభలయొక్క విలాసనంబును ఆలోకశబ్దము వీక్షణమందును ప్రభయందును వర్తించుచున్నది. ఆలోకౌదర్శనద్యోతౌ- అని అమరము॥ వేణిశబ్దము నదీప్రవాహమందును కచోచ్చయమందును వర్తించును. వేణీనదీప్రవాహేచకచోచ్చయే- అని విశ్వము॥ ఘనఘటా-జనపానాగత మేఘమాలికచేత-నీల-నల్లనైన- వేణియు-ప్రవాహంబును-ఘనఘటా- మేఘమాలికవలెనే-నీల- నల్లనైన, వేణియు, జడయును-కల- కలిగియున్న-తరంగిణీరమణి-నదికాంతయొక్క, నిత్యనిర్మలాకాంతిధార- నిరంతరనిర్మలస్వరూపకాంతిగల సలిలధారయును- నిర్మలమైన యాకారముయొక్క కాంతిధారయును- ధారుననెదిరినంతనే - హఠాత్తుగా నెదురైనంతమాత్రముచేతనే, నగేంద్రుడు- పర్వతశ్రేష్ఠుడైన కోలాహలునియొక్క, గాఢతరధైర్యము-మిక్కిలిదృఢమయిన ధైర్యమును- ఉద్వృత్తగాహరించె-హఠాత్తిగా హరించెను- నదీప్రవాహధారలు పర్వతమును తెగగోయుచున్నవనిభావము.

క॥ అకరణితరంగిణీనగ । లోకేశ్వరు ధైర్యమెల్లలోగొనికాన్నీ
రాకరగభీరయాను । శ్లోకమునా చెలువచెలువులోగొనిచనిమోన్॥ ౧౩౦॥

టీక॥ ఆకరణిన్- అప్రకారముగా-తరంగిణీ- శుక్తిమతీనది- నగలోకేశ్వరుధైర్యమెల్ల- పర్వతరాజైనకోలాహలుని యొక్కధైర్యమంతయును- లోగొనిరాన్-తనలోజేర్చుకొనిరాగాను- నీరాకరగభీర- సముద్రునివలెగంభీరుడవయినయతీంద్రా, అనుశ్లోకుడును- యోగ్యమైనకీర్తిగలయాకోలాహలుడును- ఆచెలువచెలువులోగొనిచనిమోన్ - ఆశుక్తిమతియొక్కచక్కదనమును తనలోజేర్చుకొనిపోయెను- అనగా గోలాహలుడు శుక్తిమతియొక్క సౌందర్యావలోకనమువలనధైర్యహీనుడై ఆసౌందర్యమును మనస్సునందునిలుపుకొనిపోయెనని యర్థము. నదులుగట్లను తెగదీయుటయును గట్లునదీజలము లోగొనుటయును స్వభావములని గ్రహించవలెను.

మ॥ అలఘుశ్రీనిధియానగేంద్రతనయుండా సైకతశ్రోణియొ । ప్పులు తెప్పార్పకచూచిచన్న మొదలుం బొంగారి శృంగారసం।
బులు జృంభించు భ్రమించు నాశయము కూర్మిల్లించ దీపించును। తలికా చాపలముల్ననోనిబిడచింతాతన్మయత్వంబునన్॥ ౧౩౧॥

టీక॥ అలఘు-అధికమైన- శ్రీ ఐశ్వర్యమునకు- నిధి-స్థానమైనయని యర్థము- గురుత్వనిధియని భావము. ఆనగేంద్రతనయుండు-పర్వతరాజపుత్రుడైనకోలాహలుడు- ఆసైకతశ్రోణియొప్పులు, ఆయిసుకదిన్నెలవంటి పిరుదులుగలదానియొక్క చక్కదనములనియర్థము, శ్రోణివంటి సైకతముగలదనిభావము. తెప్పార్పకచూచిచన్నమొదలుగన్- తెప్పవాల్చకచూచిపోయినది మొదలుకొనియును, మనః-మనస్సునందు- నిబిడ-సాంద్రమయిన- చింతా-చింతచేతనైన- తన్మయత్వంబునన్- శుక్తిమతీయమైన అంతఃకరణవృత్తిగలుగుటచేతననియును శుక్తిమతీస్వరూపత్వముచేతననియును అర్థద్వయము. అర్థద్వయమునకును అభేదాధ్యవసాయము చేసిశుక్తిమతీధర్మము మొదలైన జలాశయము మొదలైనవి పొసగజూపినవని చెప్పవలెను. ఇక్కడ చింతయనెడు సంచారీభావము. అప్రాప్తాభీష్టసాధ్యం చింతా శూన్యత్వ తాపకృత్॥ పొంగారి శృంగారసంబులు జృంభించు-ఇక్కడ రసములనగాను రాగములు. అతిశయద్యోతనార్థము- బహువచనము. పొంగారి-ఉప్పొంగి-శృంగార- మీదమీదను-రసంబులు- అనురాగములు-జృంభించు- విజృంభించునని యును- ఉప్పొంగి-మీదమీదను-రసములనగా జలములు వెల్లువ వెట్టునని యును అర్థద్వయము, భ్రమించు నాశయము, ఆశయమనగా మానసంబును జలాధారస్థలంబును. ఆశయస్స్యాదభిప్రాయే మనసాధారయోరపి-అని మీదినిఘంటువు సమును భ్రమించుననగా- మోహితమవునని యర్థము. ఇక్కడ విభ్రమణమనగా వైచిత్ర్యముగనుక మోహ

మనెడిసంచారీభావము. మోహస్త్వమూర్ఛాభయదుఃఖావేశానుచింతనైః॥ జలధారస్థలముమూర్ఛయనియును అర్థము. కూర్మిగ్రించ- ప్రేమఅతిశయించగాను- యిక్కడ చెప్పబడిన ప్రేమ లనుమాలోపల చెప్పబడిన అనురాగములకును అవస్థాభేదము వలన భేదమని తెలియవలెను. ఏలాగనిన. శ్లో॥ రాగోఽనువృత్తో విచ్ఛిన్నమనురాగము దావ్యృతం। సప్రేమయుక్తోభోయాహో స్థిరూఢంభావబంధనంఅని- ఉత్కలికాచాపలముల్- జాత్సుక్యంబును చాపల్యంబును- దీపించు-ప్రకాశించుననియర్థము. ఇక్కడ జాత్సుక్యచాపల్యములనెడు సంచారీభావము. కాలాక్షమత్వమాత్సుక్య మప్రాప్తేష్టవస్తుని । చాపల్యమనవస్థానంరాగద్వేషాదిసంభవం । కూర్మిగ్రించ- అనుతాపేల్లవల్లసిల్లగా, ఉత్కలికచాపలముల్-తరంగ చాంచల్యములు దీపించుననియును అర్థము. కథితోత్కలికోత్కంఠా హేలాస్థలిలవీచిషు-అనిమేదిని॥ ఈపద్యమునచింతామోహజాత్సుక్యచాపల్యములనెడు నాలుగుసంచారీభావములు చెప్పబడినవి॥

సీ॥ తనకూటములప్రోదిబాల్యెరంభాదులుసరసభావముదప్పిశిరమువంప । తనలోఁతలచెంపుగనుకలకంఠులుచే
రిమైత్రాలకచెదరిపలుక । తనవంకనలరుపద్మినులెల్లదమిగానక యీవాడిమోము లగ్గలముముడువ । తనమహాభో
గంబులనెసంగుభోగినుల్ దెరలిసిట్టూరుపుదెరలనెరపునకటకటమంచుమలపట్టియతనుతాప । వహ్నిపాలయ్యె
ఝురబాష్పవారియగుచునిత్యశుక్తిమతీధ్యానవిశ్చలాత్ముడగుచునంచితగహనరోమాంచుడగుచు॥ ౧౩౩॥

టీక॥ కూటమియనగాకలయిక- తనకూటములు-తనయొక్క-కలయికలచేత-ప్రోదిబాల్య- పోత్రువహించుచున్న-రంభాదులు,రంభ మొదలగునదేవకాంతలు- సరసభావముదప్పి- సరసత్వముమాని-శిరమువంప- తలవంచుకొనగాననియర్థము. కూటమనగాశిఖరము- తనశిఖరములయందు పెంపువహించుచున్న రంభాదితరువులార్ద్రత్వముదక్కినాడు చూపినయుగ్రభాగనూతనువంచగాననిభావము, శిరోగ్రంశిఖరంవానాఅనిఅమరము. తనలోఁతల- తనయొక్కయాగకులచేత- పెంపుగనూఘనతబొందుచున్న-కలకంఠులు-అవ్యక్తమధురమయినకంఠనాదముగలస్త్రీలు,చేరిమైత్రాలక- దగ్గరనైకొనక- చెదరిపలుకక తొలగితొలగిమాటలాడగాననియర్థము. తనయందులోఁతలయందు పెంపుగనుకోవెలలుచేరితనమైత్రాలకతొలగికూయగాననిభావము. తనవంక-తనవల్ల- అలరు- సంతోషించునట్టి- పద్మినులెల్ల-పద్మినీజాతిస్త్రీలందరును,తమిగానకయు- తనవలనితమకము నెంతమాత్రముగనుపరచుకొనలేకనే- వాడి-వికాసముదప్పి- మోములగ్గలముముడువ- ముఖములుమిక్కిలిముడిచిపెట్టుకొనగానుఅనియర్థము, వంకయనగానేదు - తనవంకకు- తనసంబంధమైననెలవోటియందు-అలరు- వికసించియుండెడు-పద్మినులెల్ల- పద్మలతలన్నియును- తమిగానకయు- రాత్రినిజూడకనే-అనగారాత్రికాకమునుపే,రజనీయామినీతమీఅనిఅమరము. వాడిమోములగ్గలముముడువ- వాడుదేరిఅగ్రములుముకుళించగాననిభావము. తనమహాభోగంబుల - తనయొక్క అధికమైనసౌఖ్యములచేత- ఒసంగు-ఒప్పుచున్న- భోగినుల్- అనగాపట్టపుదేవిగాకయితరములయిన రాజభార్యలుభోగినులనితింటుకొంటురుగనుక అట్టిభోగినులు- తెరలి- చంచలించి- సిట్టూరుపుదెరలునెరప- నిశ్వాసపరంపరలనింపగాననియర్థము. కృతాభిషేకామహిషీ భోగిన్యోఽన్యానృపస్త్రీపయఃఅనిఅమరము, తన-తనయొక్క-మహత్-అధికమైన- ఆభోగంబులక్- విస్తారములయందు- ఎసంగు- ఒప్పుచున్న- భోగినులు-ఆడుపాములు, తెరలిసిట్టూర్పుదెరలునెరప- సంచలించిపూత్కారములునింపగాననిభావము. అకటకట-అయ్యయో- మంచుమలపట్టి- హిమవత్పర్వతపుత్రుడయినకోలాహలుడు- అతనుతాపవహ్నిపాలయ్యె- మన్మథతాపమనెడిఅగ్నిపాలయ్యెననియర్థము. పర్వతముగనుక అధికతాపదావాగ్నిపాలగుచున్నదనిభావము, ఇక్కడమంచుపట్టియయ్యుతాపముపాలయ్యెనని విరోధముగ్రహించవలెను- ఝుర- జలప్రవాహమువలెనుప్పొంగుచున్నబాష్పవారియగుచు- అశ్రుజలధారలుగలవాడగుచుననియర్థము. బాష్పమనగాఊష్మాలు - ప్రవాహములయొక్క బలియూష్మయుక్తజలములుగలవాడగుచున్నాడనిభావము. భాష్పోజలోష్మణోః అనివిశ్వము. ఈతైనచెప్పబడినఅతనుతాపవహ్నిపాలయ్యెననెడిచోటనున్న భావార్థము, ఇప్పుడుచెప్పబడిన భావార్థమునందును మీదచెప్పబడినభావార్థములయందును హేతువుగాగ్రహించవలెను- నిత్య- మెడతెగని-శుక్తిమతిధ్యాన- శుక్తిమతీవిషయమైనచింతచేత- నిశ్చల-క్రియారహితమైన-ఆత్ముడగుచు- గాత్రముగలవాడౌచుననియర్థము, పర్వతముగనుకచలించడనిభావము, అంచిత-ఒప్పుచున్న- గహనవిపినరూపమయిన, రోమాంచుడగుచు- గగుడుపాటుగలవాడవుచుననియర్థము. రోమాంచరోమహర్షణంఅనిఅమరము. ఈచెప్పబడినవికారముగలవాడౌచు- నతనుతాపవహ్నిపాలయ్యెనని వెనుకకన్వయము. బాష్పవారియు- నిశ్చలాత్మత్వంబును,రోమాంచంబునునిచ్చటచెప్పినసాత్వికభావములు॥ శ్లో॥ అశ్రునేత్రోద్భవంవారిదుఃఖశోకప్రహర్షజం । స్తంభస్సాత్వికస్తంభోంగతేంరాగవిత్యాదిసంభవం । సుఖాస్యాదిశయాజ్ఞాతోరోమాంచోరోమవిక్రియా॥ అనిచెప్పబడియున్నది.

చ॥ కులగిరిరాజనందనుడుకూరిమినాభువనాభినందితం । జలపదలంపులోఁపలనె
దర్పకకేతనవల్లనంబులం । చలతమెలగోలునంబుజవిశాలశిలీముఖతాండవం
బులు గ్ఫలదళమండలాగ్రములునైకొననెట్టివాతప్రభావముల్॥ ౧౩౪॥

టీక॥ కులగిరిరాజనందనుడు-కులపర్వతశ్రేష్ఠుడయినహిమవంతునిమూరుడు,అనగాకోలాహలుడు-కూరిమిక్- ప్రేమచేత, అభువనాభినందితక్- లోకసన్నుతమైనటువంటి శుక్తిమతినియర్థము. మధురశీతలజలాభినందితమైన నదినిభావము. ఇక్కడభువనశబ్దముజలపరము, తలప-తలచగా- తలంపులోఁపలనె- తలచుకొన్నంతలోపలనే - దర్పకకేతనవల్లనంబులు- మన్మథునియొక్క-ధ్వజచలనములనియర్థము. దర్పకకేతనముమీనముగనుకమత్స్యచలనములనిభావము. అంచలమెలగోలును-హంసరూపమయిన మన్మథునియలగోలుమూకలనియర్థము, హంసలయొక్క-కోలాహలములనిభావము, అంబుజవిశాలశిలీముఖతాండవంబులు-అరవిందరూపబాణపతనములనియర్థము, అంబురుహవిహారిషట్పదనటనములనిభావము. శిలీముఖశబ్దమిక్కడమధువ్రతపరము॥ అళిబాణౌశిలీముఖౌఅనిఅమరము॥ ఉత్ఫలదళమండలాగ్రములు- ఉత్ఫలదళరూపఖడ్గములనియర్థము. ఉత్ఫలదళమండలముయొక్క-అగ్రములనిభావము. నైకొనును- కమ్ముకొనును, ఎట్టివాతప్రభావములు- అనుశక్తిమతిమహిమ లెట్టివో, అనగావిచిత్రాస్పదములనుట॥ కోలాహలుడు శుక్తిమతినితలచుకొనినమాత్రముచేతనే మన్మథావిర్భావమవునని యర్థము॥ మీనవల్లనాదినదీధర్మములనువన్మథకేతచలనాదిధర్మములుగానధ్యవసించినాడు.

తే॥ మరునినాళీకసాయకోత్కరముకరము । ధరముదరమిండిమెరయుటేయరిదిసారది।
సురిదిసవిమెట్లుతెగగోయనురునదీఝు । రంబులుజనింపవోశతారములుగావో॥

టీక॥ మరుని-మన్మథునియొక్క, నాళీకసాయకోత్కరము- పద్మరూపబాణపరంపర. కరము మిక్కిలి- ధరము- కోలాహలపర్వతమును, తరమిండిమెరమంట- అటిమర్మభేదనముసేయుట,ఏమరిది- ఏయాశ్చర్యము, అనగాఆశ్చర్యముగాదనుట,ఏమనిన-సొరది-యుక్తమ్మానట్లుగా- అంఅపద్మబాణములు- ఉరిది-ఉరువడిచేత, మెట్లుచెగగోయ సురుంనదీఝురంబులు జనింపవో-కొండలుతెగునట్టుగాపారునట్టి గొప్పనదిప్రవాహములయందుబుట్టినవికావా, శతారములుకావా- పర్వతములనుభేదించెడు నూరంచులుగలవజ్రాయుధములుగావా, కాబట్టికోలాహలపర్వతభేదనముసేయుట ఆశ్చర్యగాదనియర్థము. శతారములనగాపద్మములునూరురేఖలుగలవియనిభావము.

చ॥ కపురపుగమ్మతావిచలిగ్రమ్మెడుగొజ్జగిపువ్వునీటన । చ్చపునెలరాలవెల్లువలజందన
వాసననేమిటన్నగా। దిపునతితీవ్రతాపశిఖదీరకపోయెగతాగతక్రియా । నిపుణఘ
నాళినితతటినీలలితామృతధారచక్కగాక్॥ ౧౩౬॥

టీక॥ కపురపుగమ్మతావి- కర్పూరముయొక్క-మనోహరమైనపరిమళముచేతను, చలిగ్రమ్మెడుగొజ్జగిపువ్వునీటక్- చల్లదనముగ్రమ్ముదుండెడుగొజ్జగిపువ్వునీటచేతను- అనగాచల్లనిపన్నీటచేతను- అచ్చపు-స్వచ్ఛమైన- నెలరాలవెల్లువల- చంద్రకాంతశిలలుకరగిప్రవహించుప్రవాహములచేతను, చందనవాసనక్-శ్రీచందనపువాసనచేతను-ఏమిటక్- వీనిలోదేనిచేతను, నగాధిపు-కోలాహలపర్వతశ్రేష్ఠునియొక్క, అతితీవ్రతాపశిఖ అత్యంతతీక్ష్ణమయినవిరహతాపమనెడుఅగ్ని- తీరకపోయె-శమించకపోయెను- కర్పూరపరటులును గొజ్జంగులునుచంద్రకాంతశిలలును శ్రీచందనవృక్షములునుయివిపర్వతమునందుగలవస్తువులనిగ్రహించవలెను. ఇకనేమనిన- గతాగత- పోవుచువచ్చుచునుండెడు, క్రియానిపుణ-కార్యసఫలీకరణమందునేర్పుగల, ఘనాళీ- పౌరిశసఖీజనములచేతననియర్థము. మేఘపజ్తిచేతననిభావము, నీత-పొందింపబడిన- తటినీ- శుక్తిమతీనదియొక్క-లలిత-మనోహరమైన- అమృతధారచక్కగాక్- అమృతమనగానుదకంబునుగనుకపుడకధారయనెడుసుధాధారచేతదప్పమరియొకదానిచేతశమింపకపోయెననిసంబంధము. అనగాశుక్తిమతీనదివిషయమైనకోలాహలపర్వతునియొక్క-విరహతాపానలము కేవలశైత్యపదముతైన కర్పూరాదులచేతశమింపక మేఘములుశుక్తిమతీజలములనుద్రావివచ్చి ఆజలములనుకోలాహలునిపైవర్షించగానందువల్లకొంతయుపశమించుచుండెననితాత్పర్యము. కమ్మతావియన్నందుకు॥ గీ॥ జగతిజప్పనికూరదుజప్పకూర।బనగజకనిబాయకుజక్కచాయ।హెచ్చుపచ్చనిటోపికిబచ్చటోపి।గరిమగమ్మనితావికిగమ్మతావి॥ అనియుదాహరణము॥

ఉ॥ శైలకుతేంద్రుడిట్లుమదశాలితశాళిపికాళికారికా । జాలకనీలకంఠరవసంగతి
చాలిమనిల్పజాలక । వ్వేలకరాళకంతుశరవేదనదీరనదీరసోర్మికం । దేలకమే
లకల్గుమహానీయ్యనుఖంబనినిశ్చితాత్ముడై॥ ౧౩౭॥

టీక॥ శైలకులేంద్రుఁడు-కోలాహలపర్వతశ్రేష్ఠుఁడు-ఇట్లు-ఈచెప్పఁబడినప్రకారముగా-మదశాలి-మదముచేతనొప్పుచున్న,శుక-చిలుకలయొక్క,అళి-తుమ్మెదలయొక్క,పిక-కోయిలలయొక్క,ఆళి-సమూహముయొక్కయు- శారికాలిక-గోరువంకపిట్టలగుంపులయొక్కయు-నీలకంఠ-నెమళ్లయొక్కయు-రవ-కలకలధ్వనులయొక్క, సంగతి-కూడికలచేత- తాలిమిసిల్పజాలక-ధైర్యమునిలుపలేక-ఉద్వేల-అతిశయించుచున్న-కరాళ-భయంకరమైన-కంతుశర-మన్మథబాణసంబంధమైన- వేదన-తాపము-తీరక-శమించునట్టుగా-దీన-శుక్తిమతియొక్క,రసోర్మిక-సంభోగశృంగారరసతరంగముచేతననియర్థము- సలిలతరంగమందని భావము. దేలక-ఓలలాడకపోయినపక్షమందు-మహనీయసుఖంబు అతిశయమయినసౌఖ్యము- ఏలకల్గు-ఎట్లుకలుగుచున్నది, అనినిశ్చితాత్ముఁడై-అనుకొనినిశ్చయింపబడినఅంతఃకరణముగలవాఁడై- ముందరిపద్యముతోనన్వయము.

క॥ రుచిరాజితమణిభూషా । రుచిరాజి వెలుంగదివ్యరూపోజ్జ్వలుఁడై।
యచలాధీశ్వరుఁడొకనాఁ । డచలామణిహారమగుమహానదిచేరెన్॥౧౩౮॥

టీక॥ రుచిర-ప్రకాశమానములైన-అజిత-వెలువరులోబడని అనగాననర్ఘ్యములైన- మణి-రత్నమయములైన- భూషా అభరణములయొక్క,రుచిరాజి-కాంతిపుంజము-వెలుఁగ-ప్రకాశించగాను-దివ్య సౌందర్యయోగ్యమయిన రూప-ఆకృతిచేత-ఉజ్జ్వలుఁడై ప్రకాశమానుఁడై అచలాధీశ్వరుఁడు-కోలాహలుఁడు-ఒకనాఁడు-ఒకానొకదినమందు అచలా-భూమికి- మణిహారమగు-ముత్యాలహారమువలెనున్నట్టి-మహానదిన్- గొప్పనదియైనశుక్తిమతినిగూర్చి- చేరెన్-సమీపించిపోయెను.

శా॥ చేరన్ రానదియందటోద్గతరుఁకీసీమాధికోదగ్రసం । చారశ్రీనెదురేగియూర్మిమయహ
స్తన్యస్తరాజీవరా।జీవరాజవన్మణిభాజనంబులరజశ్శ్రీగంధకింజల్కరే।ఖారక్తాక్షత
ముల్వహించివరుసంగావించెబూజావిధుల్॥ ౧౩౯.

టీక॥చేరన్ రా-కోలాహలుఁడుసమీపమునకు రాగాను-నదియున్-శుక్తిమతీనదియును-తటోద్గత-దీరమునతిక్రమించినట్టి కివచ్చిన-ఝరీ-ప్రవాహముయొక్క,సీమాధికోదగ్రసంచారశ్రీ-సీమయనగానికడమర్యాద- మితిమీరియుత్కటమౌచున్నసంచారసంపత్తిచేత-ఎదురేగి-ఎదురుగాబోయియనియర్థము.సీమయనగాపొలిమేర- పూజ్యులైనవారుతనవద్దికివచ్చుచుండగాపొలిమేరదాటిమెదురుగాబోవలసినదిన్యాయమైనందున సీమాధికోదగ్రసంచారమనగాపొలిమేరదాటిపోవుటయనియర్థాంతరము. అర్థద్వయమునకును అభేదాధ్యవసాయము.ఊర్మిమయ తరంగరూపములైన హస్త-చేతులయందు-న్యస్త- ఉంచబడిన, రాజీవరాజీ-పద్మసమూహమనెడు,రాజవన్మణిభాజనంబుల-ప్రకాశించుచున్నరత్నపాత్రములయందు,రజః పుప్పొడియనెడు, శ్రీగంధ-శ్రీచందనమును- కింజల్క-రేఖా-కేసరశ్రేణులనెడు, రక్తాక్షతముల్ ఎఱ్ఱ అక్షతలను- వహించి ఉంచుకొని- వరుసన్ అర్ఘ్యపాద్యాదిక్రమముచేత పూజావిధుల్-అర్చావిధానములను-కావించె-చేసెను. అనగాలోకమందుపూజ్యులైనవారుతనయింటికివచ్చుచుండగాదెలుసుకొని పొలిమేరకవతలికినెదురుగాబోయి వెంటబెట్టుకొనివచ్చి పళ్ళెరములయందుగంధాక్షతులుంచుకొని అర్ఘ్యపాద్యాదివిధులచేత పూజచేయ్యవలసినదిమర్యాదగనుక ఆప్రకారముగాకోలాహలునికిశుక్తిమతి పూజచేసెననియర్థము. ... ...

తే॥ గిరియునుదదంతికోత్తుంగతరచిరత్న । రత్నతటపీఠిఁజెందెగౌరవమువరల।
వరలలితవాహినీవైభవంబుగాంచి । కాంచెబహుపద్మనిధిలాభకౌతుకంబు॥౧౪౦॥

టీక॥ గిరియును-కోలాహలాద్రియును-తత్-ఆశుక్తిమతియొక్క, అంతిక-సమీపమందలి-ఉత్తుంగతర-ఉన్నతమైన-చిరత్నరత్న-ప్రాచీనరత్నమయమైన-తట-తీరమనెడు-పీఠిన్-పీఠమును- చెందెన్ అధిష్ఠించెను-ఏలాగుననిన- గౌరవమువరల- ఘనత మీరునట్టుగాననియర్థము, దుర్భరత్వమొప్పగాననిభావము. వర-శ్రేష్ఠమైన-లలిత-ఒప్పిదమైన-వాహినీవైభవంబు-శుక్తిమతీనదియొక్క వైభవము-కాంచి-చూచి- కాంచెబహుపద్మనిధిలాభకౌతుకంబు అనేకములయినపద్మనిధులయొక్క ప్రాప్తివలన సంతోషముబొందెననియర్థము, అనేకపద్మాకరలాభమునుబొందెననిభావము. ... ...

వ॥ అప్పుడప్పుణ్యతరంగిణి యన్నగాగ్రణితోనిట్లనియె॥౧౪౧॥

టీక॥ అప్పుడు-ఆసమయమందు అప్పుణ్యతరంగిణి- పుణ్యనదియైనఆశుక్తిమతి-అన్నగాగ్రణితో నిట్లనియె- పర్వతశ్రేష్ఠుడైనయాకోలాహలునితోనీరీతిగాబలికెను- ఏమనిన జెప్పుచున్నాఁడు.

సీ॥ అతులశైవలవతీశతములీనెడుమీకునాయిచ్చువిమలార్ఘ్యతోయమెంత। ప్రాలేయనిలయసంభవముగాంచిన
మీకుబన్నీటనొసరించుపాద్యమెంత। సరసమందారమంజరులరంజిలుమీకు జెనచిపూదండలర్పించుటెంత। గో

రత్నదోహనగురులక్ష్మిగలమీకు నుపధగామణివర్గమొసగుటెంత । యనఘయెవ్వారలైనఁగొండంతవారికి క
వనిఁగొండంతపూజసేయంగగలరె భక్తినేనిచ్చునీపుష్పపత్రతోయ। మాత్రములుగైకొనుటెగాక గోత్రతిలక॥

టీక॥ అతుల-సమానరహితమైన శైవలవతీశతములు-నదీశతములను-ఈనెడుమీకు-ఉత్పాదనసేయుచుండెడిమీకు-నాయిచ్చు-నేనుసమర్పించునట్టి-విమలార్ఘ్యతోయమెంత-నిర్మలమైనఅర్ఘ్యజలమెంతలోది-అనగానెక్కువలోదిగాదనుట.ప్రాలేయనిలయ- హిమశిలములకునివాసమయినపర్వతముల- అనగాహిమవంతునివల్ల-సంభవముగాంచినమీకు- జన్మించినమీకు-పన్నీటనొసరించుపాద్యమెంత-పరిమళయుక్తమయినస్వల్పహిమజలముచేతనిచ్చునట్టిపాద్యమెంతలోది-సరస- మకరందయుక్తమయిన-మందారమంజరుల-కల్పవృక్షసంబంధములైనపుష్పగుచ్ఛములచేత-రంజిలుమీకు-రక్తిమజెందుచుండెడుమీకు- పెనచిపూదండలర్పించుటెంత-కలయపెనచినపుష్పమాలికలర్పించుటయెంతలోది- గోరత్నదోహనగురులక్ష్మిగలమీకు- గోశబ్దముగోపునందునుభూమియందునువర్తించుచును. స్వర్గేషుపశువాగ్వజ్రదిఙ్నేత్రఘృణిభూజలే।లక్ష్యదృష్ట్యాస్త్రియోంపుంసిగాః అని అమరము॥ గో-గోరూపమైనభూమివలన- రత్నదోహన- రత్నములనుపితుకుట గలిగిన- గురు- తండ్రియైనహిమవంతునియొక్క, లక్ష్మిగలమీకు- సంపదగలమీకును, ఉపధగామణివర్గమొసగుటెంత ఉపధయనగాకానుక - ఉపాయనముపగ్రాహ్యముపహారస్తథోపధా అనిఅమరము॥ భూదేవిగోరూపిణియైనదనియు హిమవత్పర్వతమువత్సరూపంబైనదనియు రత్నాదులు పితుకబడినవనియును ప్రసిద్ధము. కానుకగా రత్నసమూహమునిచ్చుట యెంతలోది. అనఘ-నిష్కల్మషుఁడవైనయోకోలాహలాద్రీ ఎవ్వారలైన-లోకములోనెవ్వరైనప్పటికిని, కొండంతవారికి-కొండపొడుగుఘనతగలవారికనియర్థము, పర్వతమనిభావము. అవనిన్-భూమియందు- కొండంతపూజసేయంగగలరె. కొండపొడుగుపూజసేయగలరా- అనగాజేయలేరుగదాయనుట. ఇకనేమనిన. భక్తినేనిచ్చు- భక్తిచేతనేనిచ్చునట్టిఈపుష్పపత్రతోయమాత్రములు, ఈపుష్పము పత్రము ఉదకము ఇంతమాత్రములు గైకొనుటకాక గ్రహించవలసినదే న్యాయముగాక నేసమర్పించినవి మీకెంతలోనివియనియర్థము. గోత్రతిలక-వంశశ్రేష్ఠుఁడాయనియర్థము, పర్వతశ్రేష్ఠుఁడాయనిభావము.

చ॥ విలసితరత్నకూటములువేలుపుగన్నెలకూటముల్సదా । కలితసరఃకృపీటములు
గామితనూతనవస్తుజాలదో । హలసురభూజపాటములొకప్పుడుబాయకకల్గు
నీకునన్ । వ్వలనొకయర్థనీయమగువస్తువుగల్గునెమ్ముజ్జగంబులన్॥ ౧౪౩॥

టీక॥ విలసిత-మిక్కిలినొప్పుచున్న,రత్నకూటములు-మణిమయములైనశిఖరములును-వేలుపుగన్నెలకూటములు-దేవతాస్త్రీలయొక్క-సాంగత్యములును-సుధా-అమృతమువలె కలిత- మాధుర్యముచేతనొప్పుచున్న- సరఃకృపీటములు- సరోవరజలములును-కామిత-కోరబడిన-నూతనవస్తుజాల- అభినవపదార్థసందోహములను- దోహల-యిచ్చునట్టి- సురభూజవాటములు- కల్పవృక్షసమూహములును- ఒకప్పుడుబాయక కల్గునీకును- యేకాలమందును నెడబాయకకలిగియుండెడునీకు, అనగాచెప్పబడినవస్తువులుగలవాఁడు యింద్రుఁడుగనుక నింద్రవైభవముగలనీకు- అవ్వల-అవతల- ముజ్జగంబులన్- మూడులోకములయందును, ఒకయర్థనీయమగువస్తువులుగల్గునె-ఒకకోరదగినపదార్థములుగలుగనేర్చునా- అనగాకలుగనేరదనుట. ఇక్కడకోలాహలపర్వతమందు ఇంద్రవ్యవహారసమారోపణమువల్ల సమాసోక్త్యలంకారము,

క॥ ఏతాదృశగుణగరిమున । మేతాత్ములమీరలిచటికేతెంచుటయో।
శీతాద్రితనయమదుపరి। జాతాభినవానురాగసంపత్తిగదా॥౧౪౪॥

టీక॥ ఏతాదృశ-యిటువంటి-గుణగరిమన-మేతాత్ములు-గుణశ్రేష్ఠత్వముతోగూడినయంతఃకరణముగలవారనియర్థము. దుర్భరత్వముతోగూడినమాతిగలవారనిభావము, మీరలు-మీరు, యిచటికేతెంచుట-యిక్కడికివచ్చుట ఓశీతాద్రితనయ- ఓహిమవత్పర్వతకుమారా- మదుపరి- నామీదను జాత-పుట్టిన-అభినవ-నూతనమైన- అనురాగసంపత్తికదా-వాత్సల్యసమృద్ధిచేతగదాయనియర్థము, నామీదనుదయించినస్త్రీవిషయానురాగసమృద్ధిచేతఁగదాయనిభావము,

చ॥ అనవినిగట్టురాకొమరుఁడాననగహ్వరరోచమానస। తనతరదంతహీరరుచి
ధారలువెల్వడనొక్కలేతన। వ్వునగినిజంబుపెక్కుతివఁబుద్భువనాశయసన్నివే
శవే। దినిసరసాగ్రగణ్యపుగచేయునియన్నదివల్కువెండియున్॥ ౧౪౫॥

టీక॥ అనవిని-సుక్తిమతియీలాగుపలుకగావిని, గట్టురాకొమరుఁడు- పర్వతరాజనందనుఁడైనకోలాహలుఁడు,ఆననగహ్వర- గుహవంటిముఖమందు రోచమాన- ప్రకాశమానమౌచున్న- నూతనతర- మిక్కిలినూతనమైన- దంతహీర-వజ్ర

మణులవంటివంతములయొక్క, రుచి- కాంతియొక్క, ధారలు- అల్పప్రవాహములు- వెల్వడఁగ- బయలువెడలగాననియర్థము, అనవగహ్వర- ముఖసదృశమైనగుహయందు, రోచమానమౌదున్నట్టియు- నూతనతర- మిక్కిలినూతనమైనవట్టి, దంతసట్టమిక్కడసానువునందువతిలఁడుచున్నది॥ దంతస్సానునికశ్యతే అనివిశ్వము॥ దంతహీర- సానుసముత్పన్నములయినవజ్రమణులయొక్క- కాంతిదారలువెల్వడగా ననిభావము, ఒక్కతేతనవ్వునగి ఒకచిరునవ్వునవ్వి- నిజంబుపక్కతివవుఁగ- యథార్థముగా పలికినావుభళా, భువన-జగత్తులయొక్క, ఆశయసన్నివేశ- అభిప్రాయస్థితిని- వేదిని- గుర్తెరిగినదానాయనియర్థము, భువనాశయ-జలాశయమందలి, సన్నివేశ- సత్పురుషప్రవేశమును- వేదిని- గుర్తెరిగినదానవనిభావము. సరసాగ్రగణ్యవుగ జేయని- సరసమైనహృదయముగలవారిలోశ్రేష్ఠురాలవుగ దేయనియర్థము, సరసా-జలసహితమైననదులలో- అగ్రగణ్యవుగదె-ముందుగాస్తుతిచేయదగినదానవుగ దేయనిభావము,అని అన్నవాడై,అన్నాబలుక్క- వెండియుఁ ఆనదినిగూర్చి మరలనొకవాక్యమును బలికెను,

మ॥ పరమామోదముతోసశేషతటినీపద్మాస్యలంగూడినీ। వరవిందోద్భవుగొల్చియేగుతరనీయచ్ఛాచ్ఛభావంబునీ।
సరసత్వంబునునీగభీరతయునీసర్వంకషప్రౌఢినీ।పరిపూర్ణత్వముగాంచిమెచ్చిమదిలోభావింతునెన్నెప్పుడున్॥

టీక॥ పరమామోదముతోన్- ఉత్కృష్టమైనసంతోషముతోడ- అశేషతటినీపద్మాస్యలంగూడి- సమస్తనదీకాంతలనుగూడుకొని- నీవు- ఈవు, అరవిందోద్భవుగొల్చి- బ్రహ్మదేవునిసేవించి, యేగుతరి-పోవుచుండెడుసమయమందు- నియచ్ఛాచ్ఛభావంబు- నీయొక్కయత్యంతస్వచ్ఛమైనహృదయముననియర్థము. నిర్మలత్వమువనిభావము, నీసరసత్వంబు-నీయొక్కరసికత్వముననియర్థము. జలసహితత్వమునసభావము. నీగభీరతయు - నీయొక్కగాంభీర్యగుణముననియర్థము లోతుననిబావము. నీసర్వంకషప్రౌఢి- నీయొక్కసర్వసంగ్రహప్రౌఢిననియర్థము సర్వవ్యాపకసామర్థ్యముననిబావము,నీపరిపూర్ణత్వము నీయొక్కసంపూర్ణభావముననియర్థము. ప్రవాహపరిపూర్ణత్వముననిబావము, కాంచి-చూచి-మెచ్చి-మెచ్చికొని, మదిలో- మానసమందు, బావింతునిన్నెప్పుడున్- ఎల్లప్పుడునునిన్నుధ్యానముసేయుచుందును, బావింతునిన్నెంతయున్ అనిపాఠాంతరము.

శా॥ ఆహా ద్యోతద్భవనోలగంబున దివ్యద్వీపినుల్నిచ్చరా। రోపోరోమరియెందరేనియును
వారిక మేముసంధింపమో। యేపద్మాననజూచినంజెలియ నిన్నీక్షించినట్లుండదే।
లాపల్మాటలుపూర్వజన్మకృతముల్గాబోలునీనెయ్యముల్॥ ౧౪౭॥

టీక॥ ఆపద్మోద్భవుగ-ఆబ్రహ్మదేవునియొక్క, ఓలగంబునకు- కొలువునకు- దివ్యద్వీపినులు-దివ్యనదులు-స్రోతస్వినీద్వీపవతిఅని అమరము, నిచ్చ, నిరంతరమును- మరియెందరేనియును- యింకనెందరయిరను- రాపోరో- వచ్చుచుండలేదా పోవుచుండలేదా- వారిక మేముసంధింపమో- వారును మేమును నెదురుకొనలేదా- యేపద్మాననజూచినన్- పద్మమువంటిముఖముగల యేస్త్రీనిజూచినప్పటికిననియర్థము, అనవముంవంటిపద్మములు యేదిజూచినప్పటికిననిబావము, నిన్నీక్షించినట్లుండదె-నిన్నుజూచినట్టుగానుండదు, యేలాపల్మాటలు- బహుబాష లేందుకు- ఈనెయ్యములు- ఈనుక్కవలు-పూర్వజన్మకృతముల్గాబోలు-క్రిందటిజన్మమందుజేయబడినవిగాబోలును,

ఉ॥ నావలనంబ్రియంబెరిగినన్నొకమారునుబల్కరింపకే। వేవెసనోరజేసుకొనియేగుదు
గానిసరిల్లలామని। నెన్నవగజేరవత్తుమదికింపగునీదునవోదితామృతం। బేవగగ్రోల
గాంతుననిఘ్నె నెప్పుడుండలపోయుచుండుదున్॥ ౧౪౮॥

టీక॥ నావలనంబ్రియంబెరిగి-నావల్లనుండెడునీవిషయమైనప్రేమను దెలుసుకొని-నన్నొకమారునుబల్కరింపక-నన్నొకసారియైననుమాట్లాడించుకొనక, ఈవేవెసనోరచేసుకొనియేగుదుదాని - నీజాత్యతితముగాతొలుగుపాటుచేసుకొనిపోవుచున్నావుగ్గాని, ఇంతపర్యంతమునదీస్వభావపరముగాను జెప్పవలెను - సరిల్లలామ - నదులలోపలభూషణమవైనశుక్తిమతీ, నిన్నెనగజేరవత్తు- నిన్నుయేవిధమునగసమీపించివత్తును, మదికింపగు-మనస్సునకుహితమౌదున్న,నీదు- నీసంబంధమయిన, నవ-నూతనమయిన, ఉదితామృతంబు-ఉదితమనగావాక్కనుకవచోమృతమునుఅనియర్థము, అభినవోదితమయినసలిలముననిబావము, యేవగగ్రోలకాంతును-యేవిధముగాపానముజేతును- అని-అనుకొని, యేనెప్పుడుండలపోయుచుండుదున్- నేనెల్లప్పుడు విచారించుచుందును, అనగా నామీదనీకుమాత్రమే మక్కువలేదుగాని నాకెల్లప్పుడునునీమీదనేమక్కువదగిలియున్నదనియర్థము.

తే॥ విమలమధురమనోహరవృత్తివెలయు। వారిగొనియాడబుధులెంతదూరమైన।
బోవుదురుగానవేనునీపొందుగోరి। దవ్వనకవచ్చితినశేషతాపశమనీ॥

టీక॥ విమలనిర్దోషమైన, మధుర- ప్రియమైన, మనోహర-చక్కనైన-వృత్తి వర్తనముచేత, వెలయువారి-ప్రకాశించెడువారని అర్థము, నిష్కలుషంబును- మాధుర్యంబును-మనోహరంబునునయిన స్థితిగలవారిననగా సుదకముననిభావము. స్వాదుఃప్రియావమధురౌ అనిఅమరము. కొనియాడ- వర్ణించుకొరకని యర్థము, కొని- గ్రహించి, ఆడ-స్నానముచేయుకొరకనిభావము, బుధులు-తెలిసినవారు- యెంతదూరమైనబోవుదురుగాన- యెంతదూరమైనంబోవుచున్నారుగనుక, నేనునీపొందుగోరి-నేనునీయొక్కసాంగత్యమభిలషించి- దవ్వనకవచ్చితిన్-దూరమనివిచారించకవచ్చినవాడనయితిని, అశేష- నిశ్శేషమవునట్లుగా, తాప- మన్మథతాపమును, శమని - శమింపజేయుగలదానాయనియర్థము, దాహముమొదలయినతాపమునుశమింపజేయగలదానాయనియర్థము.

ఉ॥ చెప్పెడిదేమినాకుగలజీవనమంతయునీకుగూర్చియె। ల్లప్పుడునిన్నుబాయక ప్రియా చరణంబొనగింపనేరునీ।
చొప్పునకీవునియ్యకొనిచొక్కపుజక్కవగుబ్బలాడిమేల్దప్పకనంతరంగమునదారిచినన్నునదీను జేయవే॥౧౫౦॥

టీక॥ చెప్పెడిదేమి-ఇకమీద చెప్పగలదియేమియున్నది, అనగా వేరెయొకమాటలేదనుట.నాకుగలజీవనమంతయునీకుగూర్చి- జీవనమనగాబ్రతుకు, ఉదకమును- నాకుండెడుబ్రదుకుబండారముయావత్తునుమీకేయొప్పగించియనియర్థము, నాయందుండెడు నిర్ఘరోదకములనీయందెచేర్చియనిభావము. యెల్లప్పుడునిన్నుబాయక- యెల్లకాలమునిన్నెడబాయక, ప్రియాచరణంబొనరింపనేర్తును- ప్రియమాచరింపనేర్తుననియర్థము, ప్రియుడుచేసెడుకార్యమును జేయనేర్తుననియర్థము. ఈచొప్పునకీవునియ్యకొని- ఈమార్గమునకునీవునుసమ్మతించి, చొక్కపుజక్కవగుబ్బలాడి-చక్కనిచక్రవాకములవంటికుచములుగలదానాయనియర్థము,చక్కనికుచములవంటిచక్రవాకములుగలదానాయనిభావము. మేల్దప్పక-మేలుచెరచకను-అంతరంగమునదారిచి-హృదయమందుజేర్చి- నన్నునదీనుజేయవె-నన్నునదీనుడుగానివానిగాజేసివేయనియర్థము, నదినాథునిగాజేయవేయనిభావము, అనగానన్నువరించిశుక్తిమతీనాథుడనునట్లుగాజేయవేయనుట.

క॥ అనవినినగరాజుఘన। ధ్వనిగరిమకుఁగలగిముకుళితకరాంబుజనై।
వినయమునయంబుభయమును। మనమునజెనగొనగశుక్తిమతియిట్లనియెన్॥

టీక॥ అనవిని-ఈలాగునపలుకగావిని-నగరాజు-కోలాహలపర్వతునియొక్క,ఘనఅధికమైన-ధ్వని- వాక్యధ్వనియొక్క, గరిమకు-అతిశయత్వమునకు-కలగి-వ్యాకులపడియనియర్థము, మేఘధ్వనియొక్క-గరిమకుకలుషితమైనజలములుగలదైయనిభావము.వినయము-నమ్రభావంబును-నయంబు-నీతియును-భయమును- భీతియును-మనమునజెనగొనగ-మనస్సునందుసంకలితముగాగాను, శుక్తిమతియిట్లనియెన్-శుక్తిమతీనదియొకవాక్యమునుబలికెను.

సీ॥ నిలువెల్లనీచాతినీచోపచరణంబుప్రకృతియెల్లనుజాడ్యపరిణతంబు। పెంపెల్లనియతగాంభీర్యమానవిహీనమంతరంబెల్లపంకావిలంబు। జీవనంబెల్లసంచితబుద్బుదప్రాయముదయమెల్లనుదుర్దినోన్ముఖంబు। గతులెల్లగుటిలప్రకారకారణములుత్సేకంబులెల్లభంగాకులములు। నిలుకడహుళక్కితావులుపోలసువల్పు। నిట్టిమాబోంట్ల
తోజెలిమెల్లుబాసగుప్రచలితోత్తుంగధైర్యనకలఘుమతికి। సభంగశీలునకునీకు॥ ౧౫౩॥

టీక॥ నిలువెల్ల-స్వరూపమంతయును- నీచాతినీచోపచరణంబు- హీనాతిహీనప్రవర్తనముగలదియనియర్థము. సనిమ్నాతినిమ్నస్థలసరణముగలది, అనగా పల్లమునకంటె పల్లముగానుండుచోటికి బారునదియనియర్థము, ప్రకృతియెల్లను- స్వభావమంతయును, జాడ్యపరిణతంబు- మాంద్యముచేతపరిపక్వమైనదనియర్థము, శైత్యముచేత పక్వమైనదనిభావము॥ జడోమూర్ఖేహిమగ్రస్తేఅనిఅమరము॥ పెంపెల్ల- అభివృద్ధియంతయు, నియత- నియమయుక్తమైన- గాంభీర్య-గంభీరభావముతోడను- మానచిత్త-సమున్నతితోడను, విహీనము- తక్కువనైనది- అనగాగాంభీర్యమానములులేవనియర్థము, పెంపెల్ల-జలాధిక్యమంతయు, నియత-నియతమయిన, గాంభీర్య-లోతుయొక్క, మానవిహీనము-ప్రమాణములేనిదనిము, అంతరంబెల్ల- హృదయమంతయు- పంకావిలంబు- పాపముచేతకలుషితమైనదనియర్థము. జలాంతరభూమిభావము, అంతరంబెల్ల- హృదయమంతయు- పంకావిలంబు- పాపముచేతకలుషితమైనదనియర్థము... జీవనంబెల్లయునుబ్రతుకంతయును- అంచితబుద్బుదప్రాయము-నీరుబుడగవంటిది. అనగాక్షణభంగురమనియర్థము. జీవనమనగానుదకము- అదిబుద్బుదబాహుళ్యమయినదనిభావము. యొక్కడయంతయునుబురుదలోసంకలితమైయున్నదనిభావము.జీవనంబెల్లయును
ప్రాయశ్శబ్దముతుల్యార్థమందును బాహుళ్యమందునువర్తించుచున్నది॥ ప్రాయస్స్యన్నాశనేమృత్యౌతుల్యబాహుళ్యయోరపి॥

అభావము వహించుచున్నాను- వట్టినేమములు బాలు- సకీమాలిననియమములింతటితో నేచాలును- యేలునన్నని- నన్నేలుకొ మ్మని-సతి- శుక్తిమతియొక్క, కమలాళి- పద్మసమూహమనెడు-పట్టు-పట్టువస్త్రమును- ప్రబలతర-మిక్కిలిబలిష్ఠమైన-దీర్ఘ భుజశాల- శాఖాసదృశమైనదీర్ఘబాహువుచేత, పట్టుటయును-పట్టగానుఅనియర్థము. శుక్తిమతీనదియొక్క-కమలములు మేటిస్థానముగలవియనియును కోలాహలపర్వతముప్రబలతరదీర్ఘబాహుసదృశశాఖలుగలదనియును భావము.

ఉ॥ వేణిచలింపగంపితనవీనమృణాళభుజాగ్రకంకణ । శ్రేణినటింపలోలశఫరీనిబిరీసక
టాక్షకాంతివి। న్నాణముచూపహంసకగణక్వణనంబులుమీరసైకత । శ్రోణివివర్ధి
తాబ్జముఖశోభితయై కడుసంభ్రమించినన్॥

టీక॥ వేణిచలింప-వేణియనగానేటిపాయకును సర్పాకారముగా నల్లినస్త్రీలయొక్క-జడకును పేరు, పాయయనెడు జడకదిలియాడగాను. కంపిత-చలించుచున్న-నవీన- నూతనమైన, మృణాల- తామరతూడులనెడు-భుజ- బాహువులయొక్క, అగ్ర-కొనలయందు- కంకణ- జలబిందువులనెడు- కంకణ- హస్తాభరణములయొక్క, శ్రేణి- పజ్క్తి- నటింప-వర్తించ గాను- లోల- పొదులుకాడుచున్న- శఫరీ- మత్స్యవిశేషములనెడు- నిబిరీస- నిబిడమైన- నిబిడంనిబిరీసంచ దృఢంగాఢంప్ర చణ్డేఅసిజ్వైజయంతి॥ కటాక్ష- క్రేగంటిచూపులయొక్క, కాంతి-ప్రకాశము-విన్నాణము-చూప- ఒప్పిదముగనుపరచగాను- హంసకలమనగా హంసలును కాళ్ళఅందెలును॥ హంసకః పాదకటకః అని అమరము॥ హంసల- హంసలనెడు- హంసక- కా ళ్ళఅందెలయొక్క, రణ-స్తోమముయొక్క, క్వణనంబులు-అనుకరణధ్వనులును- మీర-అతిశయించగాను- సైకతశ్రోణి- యిసు కదిన్నెలనెడు-యిసుకదిన్నెలవంటి-పిరుదులుగలశుక్తిమతి- వివర్ధిత-త్రిప్పబడిన-అబ్జ- కమలమనెడు-కమలములవంటి- ముఖ నెమ్మొగముచేతశోభితయై, ఒప్పుచున్నదై కడుసంభ్రమించినన్- మిక్కిలితొందరపాటువొందగాను- ముందరిపద్యముతోన న్వయమును- విన్నాణమన్నదివిజ్ఞానశబ్దమునకుతద్భవము॥ సీ॥ విజ్ఞానమునకు భావింపవిన్నాణంబు జ్ఞాపనమునకు విన్నపంబు। సజ్ఞకు సన్నయాజ్ఞమునకు జన్నంబు నాజ్ఞప్తికానతియాజ్ఞ యాన॥ అనిన్వియూసకోశము,

మ॥ నిలువెల్లన్ నిరపాయశంబరమయోన్మేషంబునం బొంగు రా । గలకూలంకష గాఢ
గర్వనిధులంగాంతానుకూల్యంబుచే । దలమేనిల్వ ప్రాతికూల్యపరుషోద్యత్ప్రౌఢి
గాకించునయ్యంఘుండాస్యము జేవురింపనిజరూపాటోపసంరంభియై॥

టీక॥ నిరువెల్ల-స్వరూపమంతయును- నిరపాయశంబరమయోన్మేషంబునన్- శంబరమనగా మాయయును జలమును- నిరపాయ-అపాయములేని- శంబరమయ- శాంబరీమయమైన- అనగా మాయామయమైన- ఉన్మేషంబునన్- వికాసముచేత- పొంగు- క్షోభుచుండెడు-కూలంకష-పరిపూర్ణమయిన, గాఢ- సాంద్రమైన- గర్వదర్పమునకు- అనగా నిలుకత్త్వభావమునకు. నిధులన్- స్థానభూతములైన- తాగల- ధూర్తస్త్రీలను- కాంత- పురుషులయొక్క, అనుకూల్యంబుచే - అనుకూలభావము తోడ- పరుష- కఠినమైన, ఉద్యత్ప్రౌఢిగాక- ప్రకాసమానమైన ప్రాగల్భ్యముచేతశక్యమానుగాక-అంచున్ - అనివిచారిం చుచుననియర్థము- నిలువెల్లన్- స్వరూపమంతయును- నిరపాయ- నిర్విరోధకమైన- శంబరమయ-జలమయమైన-ఉన్మేషంబు నన్- వికాసముచేత-పొంగురాగల- వెల్లువపెట్టజాలిన- కూలంకష- నదులముగదాయనునట్లు॥ కూలంకషానిర్ఘారిణీ అని అమరము॥ గాఢ- దృఢమైన- గర్వ- అహంకారమునకు- నిధులన్- స్థానములైనవాటిని-అనగా వేగాతిశయముగలనదులను- కాంత-అర్హమైన- అనుకూల్యంబుచే- కూలానుసరణముచేత-నిల్వగ- నిలువబట్టుటకు- దలమే- శక్యమానా- ఇక నేమన్నను ప్రాతికూల్యపరుషోద్యత్ప్రౌఢిగాకంచు- అడ్డకట్టుటయందుకఠినమైన అతిశయప్రౌఢిమచేతనే శక్యమానుగాకయని విచా రించుచునుఅనినదీపరమైనయర్థము. అయ్యంఘుండు- యధికుడనియును అపృథులమయిన శరీరముగల కోలాహలుడనియు నుఅర్థము. ఆస్యము జేవురింప- ముఖముక్రోధారుణితమౌచుండగా- నిజ-స్వకీయమైన-రూప- పర్వతరూపమునకు హమైన- ఆటోప-ఉద్దేశకార్యజాతవ్యగ్రతయందలి, సంరంభియై-త్వరితముగలవాడై, ముందరికన్వయము, ✻

వ॥ నెట్టననాగట్టుదొరపట్టి మెట్టకేలకుమట్టుమీరి గట్టునంబట్టరాని తమకంబునడట్టువడి కట్టలుకంగట్టువ డనేయుకట్టడిమరునియుపసెలకట్టియలబెట్టునంబుట్టు బెట్టిదపుబొప్పిదట్టిదట్టంపునిట్టూర్పుపొగలునిగుడుసోగసునం దగు మొగులు తెగలరచ్చల నచ్చటంబెచ్చుపెరుగు జాంబూనదాంబుజ కదంబకాలంబ కాదంబకాడంబరంబులు వా రింపుచు రాకరాకలంబైకొను కోకారిసోకులంబ్రాకిన యాకారపాండిమంబు నలువునందెలువలరు కలువచెలిచలు పవెన్నెలనెలకొన్నవెన్నెలవెల్లువల నుల్లోలకల్లోలమాలికాడోలికాకేళికాచతుర చక్రబాలికాజాలంబుల మేలంబుల

ధూళించుచుండదురగా... వ కలవ్రువనకలయాలవ్రునంటాడమురగ్గత్తికదడబడదు పదవ్రులవకువ్రునమెరయుపద చంక్రమణచలదుపలఫలకమికదళఘుఘుమఘుమఘూర్ఘటికట తటవిటపిపటపచ్చటారటదపారకీర కిన్నరమిథునాదు లంచెదలపెడలంజేయుచు దనయుపార్శ్వభావగౌరవంబుకల్లోలినీ రయనివారణంబునంగా మోహపభోగసమయ సము చితవిజవతాకారణంబునుం గందర్ప బలసంబాధపాధావధీరణంబునుంగాన మాటిమాటికింగూటములం బాటించువ నియుబ్బొటిపదంబులంబడిన వసుఘననఘువ త్రాలి యడ్డగించియలమికొని చెంగల్వతావులుచెదర వేణీదమర్చి చుమకరికలునులియగండ పాళ్ళకొక్కడు మధురామృతంబులు వదయంబలుపెరసాబగులానుచు మాక్తికంబులు జడి యంటయోధరంబులంబట్టిచు వివజాంశుకాంశస్థితివోలంగనతిప్రువ్రులివ ఘనారోహణంబులనుఫ్లపత్రంబులనే రవ్రుచుందనవిలేకదద్దరము నాగద్దరియమ్ముద్దరాలిం బెద్దయుంబ్రొద్దువిరోధించునవయంబున॥

టీక॥ నెట్టన్- త్వరితముగా, ఆగట్టుదొరపట్టి- పర్వతరాజకుమారుడైనయాకోలాహలుడు- ఎట్టకేలకు- కొంత సేపటికి- మట్టుమీరి - మితిమించినవాడై - గట్టునబట్టగాని- గోప్యముగానిలువబట్టగూడకయున్న- తమకంబునన్ - అభి లాషయందలితొందరచేత - తట్టువడి- తిరస్కరింపబడి- కటులుకంగట్టువడనేయు- అతిశయక్రోధముచేత మోహపరవశు నట్టుగా వేయుచున్న - కట్టడిమరుని- కఠినుడైనమన్మథునియొక్క, అంపసెలకట్టియల - అంపకోలలయొక్క, అనగాశర కాండములయొక్క, బెట్టునంబుట్టు- పటిమచేతసంభవించుచున్న- బెట్టిదపుబొప్పిదట్టి - మిక్కుటమైనవ్యథ సంప్రాప్తిరి చి-దట్టంపునిట్టూర్పుపొగలు- నిగుడుసోగసునందగు - సాంద్రమైననిశ్వాసధూమములు వ్యాపించినవోయన్నట్లుగానున్న- మొగులుతెగలరచ్చల - తనయందలిమేఘసమూహములయొక్క, సమ్మర్దములచేత - అచ్చటంబెచ్చుపెరుగు - అక్కడనగా నశుక్తిమతియందుఅతిశయించుచున్న - జాంబూనదాంబుజ - సువర్ణకమలములయొక్క, కదంబక - సమూహమందు, ఆలంబక- అవలంబముగలిగిన- కాదంబక- కలహంసలయొక్క, ఆడంబరంబులు- విజృంభణంబులను- వారించును - నివా రించును- అనగాకోలాహలుడు తనకవిరహోద్రేకమును జేయుచున్న శుక్తిమతీసువర్ణకమలవిరహమాణ హంసాడంబ రములనుతననిశ్వాసధూమములోయన్నట్లుగానున్న తనయందలిమేఘమాలికలచేత నివారించినాడనుట, యిక్కడ మేఘము లకునుహంసలకును విరోధమని తెలియవలెను - రాకరాకలంబైకొను - రాకయనగావున్నమ- పున్నమనాటివచ్చుటలచేత నుగ్రమ్ముచున్న - కోకారి- చంద్రునియొక్క, సోక- సోకులయొక్క, సోకులంబ్రాకిన- అంటుకొనుటవల్లవ్యాపించిన - ఆకా రపాండిమంబునలువునందెలువలరు - విరహతాపంబున జనితశరీరపాండిమయో యన్నట్లుగానొప్పుచున్న - కలువచలిచలువప చంద్రకాంతశిలలయొక్క, వన్నెల - కాంతులచేత - నెలకొన్న- సంభవించిన - వెన్నెలవెల్లువలను- చంద్రికాప్రవాహ ములచేత- ఉల్లోల- ఉప్పొంగుచున్న- కల్లోలమాలికా- శుక్తిమతీతరంగశ్రేణులనెడు, డోలికా - తొట్లయందలి- కేళికా క్రీడయందు- చతుర- ప్రవీణలైన- చక్రబాలికా- చక్రవాకస్త్రీలయొక్క, జాలంబుల - సమూహములయొక్క, మేలంబు ల- పరిహాసములను- తూలించుచు- భంగపఱచుచును - అనగాశుక్తిమతీజలతరంగమాలికలయందు తూగుచున్నదై తనకు విరహోద్రేకమును జేయుచున్నచక్రవాకస్త్రీలను- పూర్ణిమా- చంద్రునియొక్క కాంతిసోకుటచేతవ్యాపించినతనయొ క్క, విరహపాండిమయోయన్నట్లుగానున్నచంద్రకాంతశిలాకాంతులనెడు వెన్నెలలచేతతిరస్కరించినాడనుట, ఇక్కడ వెన్నెలకును చక్రవాకములకును విరోధమని తెలియవలెను. తమిగొలుపు - అభిలాషపుట్టించుచున్న - అగ్గలపువలపునంగలుమి కక్కుటమైనమోహమువల్లసంభవించిన, అలఘునంబాదము- ఆయాసముచేతబుట్టిన- డగ్గుత్తిక. గద్గదస్వరముచేత, తడబడ నుతువు-వ్యక్తముగాబలికెడు- నుతువులవమువ్రువపలుకులోయన్నట్లుగానే మెరయు ప్రకాశించుచున్న - సరయ- వేగము తోగూడుకొన్నట్లుగాను- చంక్రమణ-కెంగలింపులచేత- చలత్- దొర్లుచున్న - ఉపలఫలక- ఫలకలవంటిరాళ్ళతోడ, మిళి త్-కూడుకొంటున్న - అలఘుతర- అధికమైన- ఘుమఘుమఘూర్ఘటి- ఘుమఘుమయనెడు - అనుకరణధ్వనిచేత- నికట- సమీ పమందలి- తటవిటపి-శుక్తిమతీతీరస్థితవృక్షములయొక్క, విటపచ్ఛటా- తరువిస్తారసముదాయమందు- అనగా- శాఖా-మం డలమందు- రటత్-రొదసేయుచున్న- అపార- అంతములేని, కీరకిన్నరమిథునాదులన్- శుకదంపతులుకిన్నరపక్షిదంపతు లుమొదలైనవాటిని - చదలపెడలంజేయుచు - మింటికెగసి తిరుగునట్లుగా జేయుచును - అనగాశుక్తిమతీ తీరవృక్షశాఖల యందురొదసేయుచును విరహోద్రేకమును జేయుచున్న కీరకిన్నరపక్షిమిథునము మొదలైనవాటిని శుక్తిమతియందలి మో హాతిరేకముచేతడగ్గుత్తికపడిపలికెడు తనపలుకులోయన్నట్లుగానున్నదొర్లిపడురాళ్ళచప్పుడులచేత చెదరుకొనినట్లుకెగరిపో వునట్లుచేసినాడనుట, ఇక్కడశిలాపతనజాత ఘుమఘుమఘూర్ఘటికిని పక్షులకును ప్రతికూలమని తెలియవలెను, తనయుపార్శ్వ

భావగౌరవంబు-తనయొక్క-పర్వతభావముచేతనైనదుర్భరత్వమునియర్థము. అహార్యదశపరిత్యాగ-అనఅమరము-హారింపదగినదిహార్యము- హార్యముగానిదిఅహార్యము, అనగానజాతివిజాతిసామ్యములచేతతిరస్కరింపబడనదనుట. తద్విధమైనదిభావము. దానియొక్క-గౌరవమనగానతిశయము.సజాతీయమైస్వజాతీయమైనతిరస్కృతమూర్తియనాక! యావద్రసంవలతమాహాత్మ్యాయీభావవదావార్యాతః అనియున్నదిగనుక సాయీభావమనియర్థాంతరము. కల్లోలినీ-శుక్తిమతీనదియొక్క-, రయ- ప్రవాహవేగమునియొక్క-,నివారణంబును-నివారకమైనదియును-కామోపభోగసమయ-సంభోగకాలమునకు- సముచిత అహార్యమైన-విజనతాకారణంబును-మేకాంతస్థితిని-హేతువైనదియును-కందర్పబల- మన్మథబలముయొక్క-,సంబాధ-సమ్మర్దమువల్లనైన, బాధా-వ్యథను- అతిధీరణంబును- తిరస్కారమైనదియును- కాగ-అప్పుడుండగా- మాటిమాటికి- సారెసారెకును- కూటములంటాటింపుమని- కలయికలయందుమన్నించుమని, అచ్చోటిపదంబునంబడిననదువున, అశుక్తిమతియొక్క-పాదములయందుబడినట్టుగా, అడుగునవ్రాలి- జలాధఃప్రదేశమునందువ్రాలి- అడుగనగాపాదంబుగనుక నిక్కడచమత్కారముగ్రహించవలెను, అడ్డగించి-యాలముకొని, నిరోధించి- కౌగిలించుకొని- చెంగల్వతావులుచెదరవేణిదెమలింపుచు- చెంగల్వతావుల్వలవాసనలుచెదరిపోవునట్టుగాజడబట్టికదలించియనియర్థము.చెంగల్వలుండెడుస్థలములు నలిగిపోవునట్టుగా ప్రవాహముపోలజేసినాడనియర్థాంతరము.పాత్రికలుమలియ- మకరికాపత్రరచనలుచెదరిపోవునట్టుగా, గండపాళికలునొక్కుచు- చెక్కులునొక్కుచునియర్థము- మొనసక్కపాత్తడిపడునట్టుగా గండశిలలనొక్కినాడనియర్థాంతరము. మధురామృతంబువడయబలుదెరసొబగులానుచు అనగామధురమైనసుధారసప్రాప్తికొరకు నధరపానముజేయుచుననియర్థము. పలుతెరయనగాదంతాంశుకశబ్దార్థము, ఇక్కడతత్పురుషసమాసము. మధురామృతమనగామధురజలంబును ఆజలములభింపజేసుకొనుకొఱకు. పలుదెరసొబగులానుచు ననగా బహుప్రకారములయిన తరంగములయొక్క-సౌవర్ణములనుగ్రహించినాడనియర్థాంతరము. ఇక్కడకర్మధారయసమాసము. మౌక్తికంబులుజడియ బయోధరస్థలులటుంచు ముత్యములు చిట్లిపడునట్టుగాకుచప్రదేశములటుంచుననియర్థము. శుక్తిమతిమౌక్తికంబులుచెనరునట్టుగాజలధరస్థలములంటినాడనియర్థాంతరము. విశదాంశుకాంతస్థితిదోరలంగనతివిపులపులినజఘనారోహంబులనుత్పలపత్రంబులునెరవుచు. విశద-శుభ్రమయిన-అంశుక-వస్త్రముయొక్క-,అంతస్స్థితి-లోపలనునికి, తొరలంగను-కలుగునట్టుగా- అతివిపుల- అత్యంతవిశాలమైన- పులిన- యిసుకదిన్నెలవంటి-జఘన- కటిస్థలమందలి- ఆరోహంబులను- ఆరోహణములతోడను- ఉత్పలపత్రంబులునెరవుచు- ఉత్పలపత్రములనెడునఖక్షతవిశేషములనుసంఘటించుచునుఅనియర్థము.విశదాంశు-శుభ్రాంశుడైనచంద్రునియొక్క-వలె-కాంత-రమ్యమైనస్థితి-ఉనికితొరలంగకలుగునట్టుగా,అతివిపుల- అతివిస్తృతమయిన-పులినజఘన- జఘనసదృశమైనయిసుకదిన్నెలయందలి- ఆరోహంబుల- మెట్టలచేత, ఉత్పలపత్రంబులునెరవుచు - నల్లగలువరేకులనువ్యాపింపజేయుచుననియర్థాంతరము. తనవితేక-తృప్తిదీరక-తద్దయుక్-మిక్కిలిని-ఆగర్ద్దరి-ధూర్తుడయినయాకోలాహలుడు- అమ్ముద్దరాలిక్-ఆశుక్తిమతిని- పెద్దయుంబ్రొద్దు-తడవుసేపు-నిరోధించుసమయంబున- అడ్డగించియున్నసమయమందు- ముందరిపద్యముతోనన్వయము.

చ॥ ఓవసుధామహేంద్రకరుణోదధియీతడవేలబ్రోవరా । వేవసుభూపయిందు

వెలుగెత్తివెసక్ మొఱవెట్టుచాప్పవక్। శైవలినీరవంబెసగశైవలినీనినదంబు

కన్నము।న్నావిలభూరివారివిహగారవగౌరవమెచ్చెనెల్లెడక్॥ ౧౬౩.

టీక॥ వసుధామహేంద్ర- భూమిలోనింద్రుడవైనట్టియు, కరుణోదధి-దయాసముద్రుడవైనట్టి-ఓవసుభూప- ఓవసుమహారాజా-ఇందులోవసుధామహేంద్రయనెడువసురాజవిశేషణము- కోలాహలపర్వతభంజనకర్తవ్యమని అభిప్రాయగర్భము. ఈతడవేల-ఈయాలస్యమెందుకు-బ్రోవరావే-రక్షింపుకొఱకురావే- అందు-అనిపలుకుచును-ఎలుగెత్తి- పెద్దగొంతునెసుకొని- వెసన్మొరపెట్టుచాప్పవక్-శీఘ్రముగామొరపెట్టుచున్నట్టుగా-శైవలినీరవంబెసగ- శుక్తిమతీనదియొక్క- ధ్వనియతిశయించెను-శైవలినీనినదంబుకన్నమున్న- నదియొక్క-ధ్వనికంటెముందుగానే- ఆవిల- కలకనొందిన- భూరి-అనేకములయిన- వారివిహగ- జలపక్షులయొక్క-, ఆరవ - ధ్వనులయొక్క-, గౌరవము- అతిశయము- ఎల్లెడక్- అన్నిదిక్కులయందును ఎక్కె-అధికమాయెను.

మ॥ కలగుండై నెలవేదియుట్లువరటాకారండవాదిద్విజా । వళిఘోషించుటకన్నమున్నగిరిరాడ్వ్యావిద్ధకల్లోలినీ । సలిలోపప్లుతభూజనుల్నిజనివాసస్థేమసంశూన్యులై । కలకక్ ఘూర్జలుఘోషమొక్కొ-మొగిదిక్చక్రంబులంగ్రమ్మినక్॥ ౧౬౪

టీక॥ కలగుండై-కలబిలిపడి- నెలవేదియు-నివాసస్థలములవిడిచి-ఉట్లు-ఈప్రకారముగా, వరటా ఆడుహంసయును-హంసస్వరయోషిద్వరటా,అనిఅమరము. కారండవ-కన్నెరేడుపక్షులును- ఆది- మొదలుగాగల- ద్విజ- పక్షులయొక్క-,ఆవళి-సమూహము-ఘోషించుటకన్నమున్న-రొదసేయుటకంటెముందుగానే-గిరిరాట్- పర్వతాధీశ్వరుడైనకోలాహలునిచేత- వ్యావిద్ధ-మర్దింపబడిన-కల్లోలిని- శుక్తిమతియొక్క-, సలిల-ఉదకముచేత-ఉపప్లుత- ముంచివేయ్యబడిన-భూజనుల్- భూమియందలిజనులు-నిజ-స్వకీయములయిన-నివాస- గృహములయందలి-స్థేమసంశూన్యులై- ఉనికిలేనివారై-కలకక్- భయవిహ్వలత్వముచేత, ఘూర్జలు-గుబ్బటిల్లునట్టి- ఘోషము- కోలాహలధ్వని- ఒక్కమొగి-ఒక్కసారిగా- దిక్చక్రంబులంగ్రమ్మినక్- దిక్కులయందుమువ్యాపించగాను-ముందరిపద్యముతోనన్వయము.

మ॥ వినియారంతుదురంతశైలమననావిర్భూతసింధూదక । ధ్వానరోమంకాకమహోదకప్ర

ళయసంత్రాసంబులోకాళిసై । కొనికారించెనొయీసుదుస్సహమహాకోలాహలో

ద్వృత్తికేమినిమిత్తంబనిభర్తలోకభరణోన్మేషంబువాటింపగాక్॥ ౧౬౫.

టీక॥ విని- విన్నవాడయి- ఆరంతు-ఆరొద-దురంత-అంతములేని- శైల-మందరపర్వతముచేత- మథన-మథించుటవల్ల, ఆవిర్భూత-సంభవించిన-సింధు సముద్రముయొక్క-, ఉద్ధత అతిశయమైన,ధ్వనియో-ఘోషమోఅనియర్థము. కోలాహలునిబాధవలననావిర్భవించినశుక్తిమతీధ్వనియనియర్థాంతరము. కాక-లేక- మహోదక- మహాజలమందలి,ప్రళయ-నాశనమునుగూర్చివచ్చిన- సంత్రాసంబు-మహత్తరమయినభయము-లోకాళి-జగజ్జాలమును-సైకొని- ఆక్రమించి-కారించెనో- బాధించెనోయనిఅర్థము. శుక్తిమతియొక్క మహోదకముసేయుప్రళయమువలనవచ్చినభయముజనసమూహమునాక్రమించిబాధించెనేమోయనియర్థాంతరము. సుదుస్సహ-మిక్కిలిసహింపనలవిగాని-మహాత్, అత్యధికమయిన-కోలాహల- కలకలధ్వనియొక్క-,ఉద్వృత్తికి-ఉద్రేకమునకు. ఏమినిమిత్తంబు ఏమిహేతువుఅనియును కోలాహలునియుద్వృత్తికేమినిమిత్తమనియర్థాంతరము. అని-ఈలాగనివిచారించి-భర్త, వసురాజు॥లోకభరణోన్మేషంబువాటింపగక్- జనసంరక్షణమందలియుల్లాసముదయించగాను- ఇక్కడకోలాహలపర్వతవృత్తాంతముదెలియని వసురాజుయొక్క-వచనమందుశ్లేషభంగిచే తద్వృత్తాంతద్యోతకమయిన సత్యవాక్యత్వము స్ఫురింపుచున్నది.

క॥ నానాజనపదకటక । స్థానాశ్రయులాక్షణంపచనుదెంచివసు।

ధ్మానాథుగాంచిపలికిరి । దీనానూనానులాపదీపితభయులై॥౧౬౬.

టీక॥ నానా-సమస్తమైన-జనపద-గ్రామములయొక్క-యు,కటక-పట్టణములయొక్క-యు- స్థానాశ్రయులుస్థలములనాశ్రయించియున్నవారు-అనగాకాపురమున్నవారు-ఆక్షణంబ,అప్పుడే-చనుదెంచి-వచ్చినవారై-వసుధ్మానాథుగాంచి-వసురాజునుజూచి-దీన-దైన్యముతోగూడిన-అనూన-అధికమయిన-అనులాప-మువాలుర్భాషణములచేత- అనగాఆడినమాటలేఆడుటచేతను.దీపిత- ప్రకాశితమైయున్న-భయులై భయముగలవారై, పలికిరి- చెప్పుకొన్నవారైరి,యేమనియనిన.

సీ॥ ఇష్టకృత్యమునిర్వహించుగానిదిసంబుశుచిమలీమసగతుల్బాపవెరచు । దాక్షిణ్యమువహించితనరుగానిసదాగతిరజోభరభ్రాంతిదిరుగవెరచు। జగతికిజేజంబుసమకూర్చుగానిమిత్రుడుచండకరశక్తిదోడరవెరచు। కొలుచునాయమెచూచినిలుచుగానిధనితత్రిజీవనదంబుగర్జింపవెరచు। దేవతావకకరుణాసుధావిశేష। పోషితాశేషసద్వీపభూతలమున। నేటిపుడకీక్షణంబుననాటుకొనిని। పాటుమతిజిత్తగింపవేపార్థివేంద్రా॥ ౧౬౭.

టీక॥ దేవ- దేవరా-తావక-నీసంబంధమైన-కరుణాసుధావిశేష- కృపయనెడుఅమృతవిశేషముచేత-పోషిత-పోషింపబడిన-అశేష-సమస్తమయిన-సద్వీప-ద్వీపములతోగూడుకొన్న, భూతలమున-భూమియందు- అనగానీవుపాలించుచున్నసప్తద్వీపములతోగూడినధరాతలమందనుట-శుచి అగ్నిహోత్రుడనియర్థము. పరిశుద్ధుడనియర్థాంతరము. శుక్రిస్స్వాగ్నిశృంగారేష్వాషాఢేశుద్ధమంత్రిణి. జ్యేష్ఠేచపుంసిధవళేశుద్ధేనుపహతేత్రిషు-అనిమేదిని॥దినంబు-ప్రతిదినమును-ఇష్టకృత్యమునిర్వహించుగాని-హితమైనకార్యమేచేయును గాని-మలీమసగతుల్బాపవెరచు-కుత్సితమార్గములనుబాపవెరచుననియర్థము,యజ్ఞకార్యమేనిర్వర్తించును గానిగృహారణ్యాదులకుపద్రవముసేయడనిభావము. అనగా తానిష్టకార్యనిర్వాహకుడునుక్ష్మవర్తనుడునుగనుకగుణమవలంబించిదుర్గుణమువిడిచినాడనుట.ఇష్టమాశంసితేపిస్యాత్పూజితేప్రియనిత్రిషు।సప్తతంతావనూకూక్క్లీబేసంస్కారేక్రతుకర్మణి అనిమేదిని॥ సదాగతి,వాయువుఅనియర్థము. శుభాగమనముగలవాడనియర్థాంతరము. దాక్షిణ్యమేవహించి,మోమాటమువహించితనరుగాని-ఒప్పునుగాని-రజోభరభ్రాంతిదిరుగవెరచు-రజోగుణాక్రమయుక్తమైచొంద

ల్యాణముచేసెదరుగదయనియర్థము. తత్తుంగదిక్స్వాతంత్ర్యమునుబొందియుండును గాని అనగా మహారాజుయొక్క రాజత్వమునుకీర్తిగా ల్యాణముచేసెదరు, ఇంద్రుడు-సూర్యుడని యర్థము, స్నేహితుడని యర్థాంతరము. జగతికి-జగజ్జనులకు, తేజముననుకూ లమైనటుగుడని భావము. మిత్రుడు-సూర్యుడనిపరమగుటను, స్నేహితుడనియర్థాంతరము, జగతికి-జగజ్జనులకు, తేజమునవడనుకూ నగు గాని జయప్రదయుక్తమైన తేజమును నేరుచ్చుగాని - చండకరశక్తిదొడరిబరచు- తీక్ష్ణమైనభుజశక్తిబాహిరిక్షితుల జేయదని యర్థము, అంధకారనివారణముచేసిప్రకాశింపజేయును గాని కిరణములవేడిమిచూపదనిభావము. జీవనదంబు-జలదమనియర్థ ము,జీవనప్రదాయకమనియర్థాంతరము॥ జీవనంబు రక్తనీరు ప్రాణధారణయోగ్యపదమని మేదిని॥ ధరిత్రికి- భూమియందు-కి ము,జీవనప్రదాయకమనియర్థాంతరము॥ జీవనంబు రక్తనేసిప్రాణధారణయోగ్యమని మేదిని॥ ధరిత్రికి- భూమియందు-కి లుచునాయమెచూపినిలుచుగాని- కొలువుగాలిచేతను యర్వాదనేకను పరచినిలుచును గాని, శక్తింపవెరచు - ప్రతిభటత్వముచేతధి క్కరించిపలుకవెరచుననియర్థము. కొలువనగా ధాన్యము- ధాన్యసంపదగనుపడజేయును గాని వృథాగా నుడువదనిభావము. గు ణావలంబనముదోషత్యాగమును సర్వత్రచెప్పవలెను - అనగా అగ్నిప్రభృతులైనవారియొక్క రాజ్యములో స్వకీయతుచ్ఛాదినా మానుగుణ్యము గావ త్రించినారనుటయులాగునసంక గా- నేటితుదకు- నేటికాలమునకును, ఈతనిలంటిన- సర్వకాలమందు నాటుకొనినపాటుతగులుకొన్నయుపద్రవము, పార్థివేంద్ర-రాజాగ్రణి-వరిజిత్తగింపవే-మనస్సునవనధరించుము,అత్రగుణా వలంబనేనదోషపరిత్యాగేంచాగాన్యదేస్వకీయ గుణానుగుణ్యప్రవృత్త్యాకర్ణనీయ రాజప్రతాపాతిశయన్యగమ్యత్వాత్ ప్ర స్తుతాంకురాలంకారః॥ శ్లో॥ ప్రస్తుతేన ప్రస్తుతస్య ద్యోతనే ప్రస్తుతాంకుర ఇతిలక్షణాత్.

ఉ॥ అక్కటమిక్కుటంబగురయంబున నొక్కెడనుండివచ్చెనో । యొక్కనగంబువచ్చివిన
దోద్ధతినొక్కటుడకట్టూహము। ప్పిక్కటిలంగ పెల్లునగుభిల్లునశుక్తిమతీస్రవంతికే।
రక్కున్నవాయియాగడువనావళినుద్భటవింధ్యశైలికిన్॥ ౧౬౯॥

టీక॥ అక్కట-అయ్యయో- మిక్కుటంబగు అధికమైన- రయంబునన్-వేగముచేత-యొక్కెడనుండివచ్చెనో-యేస్థ లమునుండివచ్చెనో - ఒకనగంబువచ్చి- ఒకపర్వతమువచ్చి- నినదోద్ధతిన్ - ధ్వనితోగూడుకొన్నమొగుపుచేత- ఒక్క ట- ఏకకాలమందు- దిక్కటాహముప్పిక్కటిలంగ - కటాహమనగా కర్పరము, అనగామండబొచ్చె- అట్టిదిక్కులుపగులునట్లు భవించునట్లుగా, పెల్లునడచేకముతో-గుభిల్లునగుభిల్లుమనునట్లుగా,శుక్తిమతీస్రవంతి- శుక్తిమతియనునదియొక్క,స్రవంతినిమ్న భవించునట్లుగా, పెల్లునడదేకము తో-గుభిల్లునగుభిల్లుమనునట్లుగా,శుక్తిమతీస్రవంతి- శుక్తిమతియనునదియొక్క,స్రవంతినిమ్న గావగా అమరము॥ పేరుకు-ప్రాలి - విశాలమైనరొమ్ముమీదప్రాలి - భువనావళిన్ - లోకసమూహమునని వింధ్య గిరిపదమైనయర్థము, ఉద్భట- పెచ్చైన- వింధ్యశైలికిన్-వింధ్యపర్వతమువలె- భువనావళిన్- జలసమూహమునని కో లాహలపర్వతపరమైనయర్థము. అగ- అడ్డగించెను.

క॥ గోత్రాజతవిత్రాసద। గోత్రాగ్ఘటికోర్వలేకఘూర్ణిల్లినదియున్।
మాత్రాతీతభయభ్రమ। పాత్రాశయయగుచుధాత్రిపదపడియలమెన్॥

టీక॥ గోత్రాశబ్దముభూమియందును గోత్రశబ్దము పర్వతమందును వర్తించును- గోత్రాజత- భూజనులకు-విత్రాస ద- మిక్కిలిభయప్రదమైన, గోత్ర- కోలాహలాద్రియొక్క, అర్ఘటికి- అర్భాటమునకు- ఓర్వలేక- సహించలేక- ఘూ ర్ణిల్లి-గిరగిరదిరిగి- నదియున్- శుక్తిమతీనదియును, మాత్రాతీత- మితిమించిన- భయ- భయకరమైనదున్న- భ్రమ-సు ళ్లుగుండమునకు- పాత్ర- భాజనమైన, ఆశయయగుచు- జలోదరప్రదేశములుగలిగినదైయనియర్థము, అతిమాత్రమైనభ యభ్రమములకుభాజనమైన మానసముగలదైయనియర్థాంతరము. ధాత్రిపదపడియలమెన్- ధాత్రియనగా భూమియ తల్లియును - భూమినిప్రత్యాశక్తిచేతనప్పళించెననియర్థము - తల్లినికౌగలించుకొనెనని యర్థాంతరము॥ ధాత్రిజన నతల్లియును - భూమినిప్రత్యాశక్తిచేతనప్పళించెననియర్థము - తల్లినికౌగలించుకొనెనని యర్థాంతరము॥ ధాత్రిజన న్యామలకీవసుమత్యోరుపమాతృషు అనివిశ్వము॥ ఇక్కడశుక్తిమతీనదియందుభయగ్రస్తబాలికావ్యవహారారోపముచేసినాడని గ్రహించవలెను-అనగాభూజనులకుభయప్రదమైన కోలాహలపర్వతముయొక్క పతనవేగమును సహింపజాలకశుక్తిమతీన దితిరుగుచు పడికొల్లవపెట్టిభూమినావ్యాపించినదనియర్థము.

ఉ॥ ఏమనిచెప్పవచ్చుధరణీశ్వరయాబలుసేగితన్మహా। భూమిధరోపరోధమునబొందున
భంగసరీరుహరంబుమై। హైమహీమెల్లవల్లుకొనబట్టిడినందనుబింబితాభ్రిరే। భూమ
హీమంబుగాననగుగ్రుక్కునమిన్నులువడ్డకైవడిన్॥ ౧౭౧॥

టీక॥ ధరణీశ్వర-వసుమహారాజా- అబలు సేగి- ప్రబలమైనయాకీడు, ఏమనిచెప్పవచ్చు-ఎంతనిచెప్పగూడును,అనగా చెప్పనలవిగాదనుటయేమనిన, తన్మహాభూమిధర-మహత్తరమైనయాకోలాహలాద్రియొక్క, ఉపరోధమున- అడ్డగింపుచేత- చెప్పనలవిగాదనుటయేమనిన, తన్మహాభూమిధర-మహత్తరమైనయాకోలాహలాద్రియొక్క, ఉపరోధమున- అడ్డగింపుచేత- పొంగు- ఉప్పొంగిన- అభంగ- నిస్తరంగమైన- సరీఝరంబు- నదీప్రవాహము- హైహై-మిడమిడను- మహిమెల్లనల్లుకొన-

భూమియావత్తునువ్యాపించగాను- బర్వేక్- పర్వతముగాను- అందు ఆపెల్లువయందు- అనుబింబిత- ప్రతిఫలించిన.అభ్రరే ఖా- ఆకాశస్వరూపముయొక్క, సుహీమంబు- అతిశయము, మిన్నులువడ్డకైవడిన్-ఆకాశమువచ్చిఅందులోబడినట్లు గా- కాననగు- చూడనొప్పును- అనగాభూమియు నాకాశమునేకమైనట్లుగా వెల్లివఱదపెట్టినదిగనుక అందువల్ల సంభవించినయు పద్రవముచెప్పనలవికాదనుట.

సీ॥ సర్వసర్వంసహాచక్రంబుజడమయ్యె గాభ్రమమ్ముభంగసంగతములయ్యె । నాలయవ్రాతంబులవనశూన్యనుల
య్యెపాలములాఖండశేషంబులయ్యె । వివిధజంతువితానవిహృతివారితమయ్యెవస్తుజాతములెల్లవంకలయ్యె।
నరలోకమెల్లకంఠగతజీవనమయ్యెగలమంబులప్రాప్తఫలములయ్యె। దోటచేనుకొటారంబువొడ్డియనేడు।నా
సలన్నియునిసుమంతలయ్యెస్వామి।పాదపద్మంబులీక్షించుభాగ్యమునికి।దప్పివచ్చితిమేముగోత్రాతలేంద్ర॥౧౭౩॥

టీక॥ సర్వ-సమస్తమైన,సర్వంసహాచక్రంబు- భూవలయము, జడమయ్యె స్థబ్దమయ్యెను-అనగాఅడిగియున్నదాయె ననియర్థము, ఉదకమయమాయెననియర్థాంతరము. గాభ్రమమ్ముభంగసంగతములయ్యె-ఊళ్ళన్నియువైకల్యముతోగూడిన వాయెననియర్థము, తరంగసహితములాయెననియర్థాంతరము. ఆలయవ్రాతంబులు-గృహసమూహములన్నియును,అవన శూన్యములయ్యె- అవనమనగా రక్షణము, రక్షాశూన్యములాయెననియర్థము. వనమనగా నుదకము,వనశూన్యములు గానియయ వనశూన్యములు, అనగాజలయుక్తములాయెననియర్థాంతరము- సాలముల్-వృక్షములు- కాండశేషంబులయ్యె - స్కంధ శేషములాయెను, అనగాకొమ్మలువిరిగిమోళ్ళయ్యెననియర్థము. జలశేషమాయెననియర్థాంతరము. వివిధ-నానావిధమైన- జంతువితాన- ప్రాణిసమూహముయొక్క, విహృతి-విహారము- వారితమయ్యె- నివారింపబడినదాయెననియర్థము, సం జాతవారియయ్యెననియర్థాంతరము. వస్తుజాలములెల్ల-సమస్తవస్తువులును, వంకలయ్యె- నానావంకగతములాయెననియర్థ ము. వంకయనగానదికిపేరుగనుకవస్తువులన్ని నదులైప్రవహించెననియర్థాంతరము. నరలోకమెల్ల- జనసమూహమంత యు, కంఠగతజీవనమయ్యె- కంఠగతప్రాణమాయెననియర్థము. జీవనమనగా జలముగనుక కుత్తుకబంటినీరుగలదయ్యెననియ ర్థాంతరము. కలమంబులు-వరిపైరులు- అప్రాప్తఫలములయ్యె-ప్రాప్తమైనఫలముగలవయ్యెననియర్థము, అప్పులనగా జలము లు,జలప్రాప్తఫలములయ్యె- అనగాజలప్రాప్తిచేమునిగిపోయెననియర్థాంతరము, తోటచేనుకొటారంబువొడ్డి యనేడు- ఇదితోట-ఇదిచేను-ఇదికొటారు-ఇదివొడ్డి-అనునట్టి- ఆశలన్నియును- ఆశలన్నియును-ఇసుమంతలయ్యె- కించిన్మాత్రములయ్యె ననియర్థము. స్వామిపాదపద్మంబులీక్షించుభాగ్యమునికి - దేవరవారిపాదారవిందదర్శనముచేసెడుభాగ్యముగలిగియున్నం దున-గోత్రాతలేంద్ర- భూలోకదేవేంద్రుడైనవసురాజాగ్రణీ- తప్పివచ్చితిమేము- మేముఆయాసదశదప్పిజీవముతోవచ్చినా రముఇక్కడ రెండర్థములునుప్రకృతములౌటవలన ప్రకృతశ్లేషాలంకారము.

మ॥ అనుచున్వారలువిన్నవించుటయు లోకానీకరక్షాకళా।
కనదుత్సాహరసచ్ఛవిస్ఫురణమై కన్గోనుకన్దెందడా ।
ర్కొనసూర్యజభైన్యభంజనఘనభూభృద్భంగభంగీవినూ।
తనశక్రధ్వజముద్యవిల్లశిలగోత్రధ్వంసనోదగ్రుడై॥౧౭౪॥

టీక॥ అనుచున్వారలువిన్నవించుటయు-పైజెప్పినప్రకారముగాదువిన్నపముసేయగాను-లోకానీక-జనసమూహము యొక్క,రక్షాకళాసంరక్షణమందు-కనత్ ప్రకాశించుచున్న- ఉత్సాహరస-వీరరసస్థాయీభావమయినయుత్సాహరసము యొక్క,చ్ఛవి-అరుణవర్ణముయొక్క, స్ఫురణమై- స్ఫూర్తియోయున్నట్లుగానే- ఇక్కడఉత్సాహమువీరరసముస్థా యీభావముగనుకవీరరసముయొక్క-అరుణవర్ణమేయుత్సాహవర్ణమనితెలియవలెను-కన్దోయి- నేత్రయుగళమందు-కెన్దా మ్మినార్కొన- కేవలరక్తిమవ్యాపించగాను-ఉర్వీజన-భూజనముయొక్క,దైన్యభంజన-దీనత్వమునుపోగొట్టుటయందు-ఘనభూ భృద్భంగభంగి-బాముగుడియొక్క-రీతియనెడువినూతనశక్రధ్వజనమనగానుత్సవకాలమందువస్త్రముకట్టిశక్రధ్వజ మనిలువునట్టిధ్వజముపేరు-అట్టిఅభినవశక్రధ్వజము-ఉద్యవిల్లన్-విజృంభించగానుయిందువుదఘువంశమందుజెప్పబడినది హూతధ్వజశేవతస్యోచ్ఛ్రయనపష్ఠక్కు-యః।నవాభ్యుత్థానదర్శిన్యోననందుస్స్రప్రజాః ప్రజాః॥ఖల-దుర్మార్గులైన-గోత్ర- కోలా హాలునియొక్క, ధ్వంసన-నశింపజేయుటయందు- ఉదగ్రుడై-ఉత్సుకుడై . . . ముందరిపద్యముతో నన్వయము.

క॥ నరవరుడభయంబొసగుచు।హరిరథనిరసనమనోరయంబుననరిగెన్।
గిరిభరణకఠణపరిణత। కరుణాపరిణాహియగుజగత్పతిలీలన్॥

టీక॥ నరవరుడు-వసురాజు, అభయంబొసగుచు-బ్రజలకభయప్రదానము సేయుచు-హరిరథ-విష్ణుదేవునిరథమైనగరు త్మంతునిగాని-లేకహరియనగానింద్రుడుగనుక నింద్రరథమయిన మేఘమునని గాని- లేకహరియనగాతురంగముగనుక తురంగమే వాహనముగాగలవాయువునని గాని, లేకహరియనగాసూర్యుడు గనుక సూర్యరథమునని గాని, నాలుగర్థములు జెప్పవచ్చు ను. నిరసన- తిరస్కరించునట్టి- మనోరయంబున- మనోవేగముచేత-అరిగెన్- కోలాహలపర్వతోత్పాటనార్థమైపోయెను. ఎటువలెననిన-కరి-గజేంద్రునియొక్క, భరణకరణ-రక్షణసేయుటయందు- పరిణత-సిద్ధమైన- కరుణా-కృపయొక్క, పరిణా హ-విశాలతగలవాడు-అయి-అగునట్టి జగత్పతిలీలన్- నారాయణమూర్తివలెనే యేగెనని అన్వయము.

సీ॥ దశనశంబములదుర్ధరమహీధరకూటకోటినుగ్గుసేయుకుంజరములు। ఖురధూతగురుధూళిశరధిలీననగాళి
గుట్టుదట్టించునారట్టజములు। పటుచక్రచంక్రమార్భటిగొండలవియించు సమదభంగశతాంగశతశతంబు
లెత్తుగడ్డమహాకుభృత్తులవతులితధృతిజీరికిగొనని ధీరభటులు। తడయకప్పుడుపతి వెంటదవిలినడువ। నమరుబృం
హితహేషితఘుమఘుమితభుజాసమాస్ఫాలితంబులజడికినడికి కులకుధరమండలముకలగుండువడియె॥౧౭౮॥

టీక॥ దశన- దంతములనెడు-రదనాదశనాదంతాః అని అమరము. శంబముల-వజ్రాయుధములచేత- శతకోటిస్స్వరుః శంభోదంభోళిరశనిర్ద్వయోః అని అమరము. దుర్ధర-ధరింపశక్యముగాని-మహీధర-పర్వతములయొక్క, కూటకోట- శిఖర సమూహములను, నుగ్గుసేయు-పొడిపొడిగాజేయజాలిన-కుంజరములు-యేనుగులును- ఖుర-గిట్టలచేత-ధూత-యెగరగొట్ట బడిన-గురు-అతిశయమయిన-ధూళి-పరాగముచేత-శరధి-సముద్రమందు-లీన-దాగియున్న-నగాళి- పర్వతసముదాయముయొ క్క, గుట్టుదట్టించు- మర్మముభేదించునట్టి-ఆరట్టజములు- ఆరట్టదేశసంభవములయినగుఱ్ఱములును- అనగాగుఱ్ఱములగిట్టలచేత ల్లెగసినధూళి సముద్రములోబడినీళ్ళనింకించగా ఆనీళ్ళలోదాగియున్న పర్వతములన్నిబయిటబడుచున్నవని తాత్పర్యము. ప టు-సమర్థమైన-చక్ర-బండికండ్లయొక్క, చంక్ర మార్భటి-దూకుడువల్లపుట్టినచక్రధ్వనిచేత- కొండలవియించు-పర్వతములను భ్రష్టలుసేయజాలిన-సమిత్-యుద్ధమందు-అభంగ-పరాజయములేని-శతాంగ- రథములయొక్క, శతశతంబులు- సహస్రము లును- అనంగా- అసంఖ్యములును- యెత్తువడ్డమహాకుభృత్తుల- లేకలేకయెత్తువడినమహాపర్వములను, అతులితధృతి- నిరుప మానమైనధైర్యముచేత-జీరికిగొనిన- గణనేయని-ధీరభటులు- ధయిర్యవంతులైనకాలిబంట్లును- యెత్తువడ్డమహాకుభృత్తులన న్నచోట పర్వతములునగములుగనుకనున్నచోటినుంచిలేవనేరసభావము. తడయక-జాగుసేయక- అప్పుడు- ఆసమయమం దు-పతివెంట- వసురాజువెంబడి- తవిలినడువ-అంటినడువగాను-అమరు-ఒప్పుచున్న- బృంహిత-ఘీంకారములయొక్కయు, హేషిత-సకిలింపులయొక్కయు, ఘుమఘుమిత-ఘుమఘుమధ్వనులయొక్కయు, భుజాసమాస్ఫాలితంబుల- భుజములయందు జేసెడుమల్లచరువులయొక్కయుననిక్రమాలంకారము. జడికి-రంతుకు- అడికి-భయపడి- కులకుధరమండలము- కులపర్వతస మూహములకలగుండువడియె-అతులత్వమునుబొందెను-ఇందులో ,,హస్త్యశ్వరథపాదాతం సేనాంగం స్యాచ్చతుష్టయం,, అని చెప్పబడినచతురంగబలమును చెప్పి చతురంగబలమునకును పర్వతనిర్భేదననిపుణత్వముగలుగజెప్పినాడుగనుక ముందరజెప్ప గల కోలాహలపర్వతనిర్భేదనము సూచింపబడినదని తెలియవలెను. మద్రాలంకారము॥ శ్లో॥ సూచ్యార్థసూచనం ముద్రా ప్రకృతార్థపరైఃపదైః అనిలక్షణము.

ఉ॥ అంతఁ అనంతవేగభుజగాంతకుడమ్మహికాంతుడాశ్రిత। స్వాంతము సంతసిల్ల సురచారణసన్నుతిపర్వ అవ్వనాభ్యాం
తరరోధకంబగుమహాద్రిసఖంబునమీటెనభ్రిమి। భ్రాంతము గాగ నుంది దుంధుభికబంధము మీటిన రాముకైవడిన్॥౧౭౯॥

టీక॥ అంతన్-అంతట-అనంత-అపరిమితమయిన-వేగ-గమనత్వరయగల-భుజగాంతకుడు- గరుత్మంతుడైనయని రాజ పరమైనయర్థము, అనంతవేగముగలిగినవాహనభుజగాంతకుముగలవాడన శ్రీరామపరమైనయర్థము, అమ్మహికాంతుడు-అవ సురాజనియర్థము, విష్ణుదేవుడనియర్థాంతరము. ఆశ్రితస్వాంతము సంతసిల్ల-ఆశ్రితజనహృదయములుసంతోషించగాననియ ర్థము, ఆశ్రయించినసుగ్రీవునిహృదయముసంతోషించగాననియర్థాంతరము. సురచారణసన్నుత-సర్వ-దేవతలయొక్క చారణులయొక్కయు స్తోత్రము వ్యాపించగాను, అవ్వనాభ్యంతరరోధకంబగు వనమనగానుదకంబును అరణ్యంబును-(వనే సలిలకాననే- అనిఅమరము.) ఆశుక్తిమతీజలాభ్యంతరమునకవరోధమైన-అనగాజలముల కడ్డగట్టయినదనియర్థము. అరణ్య ములకడ్డగట్టయినదనియర్థాంతరము. మహాద్రి- మహత్తైనకోలాహలపర్వతమును - అభ్రివిభ్రాంతముగాగ- మింటికె గసిపోవునట్టుగా, దుందుభి-దుందుభియనెడురాక్షసునియొక్క, కబంధము- మొండెమును, మీటిన-ఓమ్మిన- రాముకైవడిన్- రామునివలెనే, సఖంబునమీటెను- కాలిబొటనవ్రేలిగోటిచేత చిమ్మినవాడాయెను.

క॥ వసురాజత్యోజబలవ। ద్విస్పృమరపాదప్రసారదీర్ణాచలుడై।
యొసగగవసుధాపరికీ। ర్ణసరిన్నిర్ఝరముతత్క్షణంబునదిగిచెన్॥౧౮౦॥

టీక॥ వసురాజు-వసుధాపాలుడనియర్థము. రశ్మిపటలమునకు రాజైనసూర్యుడనియర్థాంతరము. అత్యోజ-అసమ బలమందు, బలవత్-బలిష్ఠమయిన, విస్పృమర-వ్యాపనశీలమైన-పాద-చరణములయొక్క, ప్రసార, విక్షేపణముచేత- అనగాచి మ్ముటచేత-దీర్ణ-బ్రద్దలుగాజేయబడిన-అచలుడై-కోలాహలపర్వతముగలవాడయియని రాజపరమైనయర్థము. బలవత్-బలి ష్ఠమయిన-విస్పృమర-వ్యాపనశీలమైన-పాదప్రసార-కిరణప్రసారములచేత, (పాదారశ్మ్యంఘ్రితుర్యాంశాః- అనిఅమరము.) దీర్ణ- నెరియలువిచ్చునట్టుగాజేయబడిన, అచలుడయి-అచలయనగాభూమి, భూమిగలవాడయియనిసూర్యపరమైనయర్థము. యొసగగ-ఒప్పుచుండగాను-వసుధా-భూభాగమందు-పరికీర్ణ-వ్యాపించిన- సరిత్-శుక్తిమతీనదియొక్క, నిర్ఝరము- ప్రవా హము-తత్క్షణంబున-ఆక్షణమందే, తిగిచెన్-తీసిపోయెననియర్థము, భూచక్రవ్యాపియైననానానదీప్రవాహముతీసిపోయెనని యర్థాంతరము. ఇక్కడప్రాచీనులుశబ్దశక్తిమూలధ్వనియనియునవీనులుప్రకృతాప్రకృతశ్లేషాలంకారమనియును జెప్పినారు.

శా॥ మొక్కల్వోయిన తెక్కు మొక్కగమితో మూర్ఛాలసత్వంబుతో। జిక్కుల్వడ్డ
లతాద్రుమావళులతో శీర్ణోపలశ్రేణితో। నకోలాహలముర్విబ్రాలియును నె
య్యంబొప్పనయ్యేటికేగ్రుక్కిళ్ళింగుచునుండెనండనెవసుక్షోణీధవత్రస్తమై॥

టీక॥ మొక్కల్వోయినతునకలూడిపోయిన, తెక్కు-మొక్కగమితో, మొలకలవంటి తెక్కులగుంత్రతోడను, మూర్ఛా లసత్వంబుతో- మూర్ఛవల్లబుట్టినదుర్బలత్వముచేతను- చిక్కుల్వడ్డలతాద్రుమావళులతో- వ్యత్యాసముగాపెనుచుకొన్నతీ గెచెట్లయొక్కసమూహములతోడను, శీర్ణ-జారిన-ఉపల- పాషాణములయొక్క, శ్రేణితో-సమూహముతోడను- ఆకోలా హలము-ఆకోలాహలపర్వతము, ఉర్విబ్రాలియును-భూదమీదవాంగియును-నెయ్యంబొప్ప- ప్రేమయొప్పగాను, అయ్యేటికే- ఆశుక్తిమతినిమిత్తమయ్యే-గ్రుక్కిళ్ళింగుచును-గుటకలుమ్రింగుచును, వసుక్షోణీధవత్రస్తమై-వసురాజుచేతభయపెట్టినదై, అండనే-సమీపమందే-ఉండె, నిలిచియుండెను.

ఉ॥ పోటనబంతిమీటుగతిభూవరుడంఘ్రినఖాంచలంబునన్। మీటినగట్టుబిట్టెగసి మేదిని
బ్రాలుఘనస్వనంబునన్। హాటకశైలకూటకటకాళిప్రతిధ్వనిపర్వెనానభో। వాటినె
సంగెనంతసురవారవధూమురవారనారటుల్॥ ౧౮౧॥

టీక॥ పోటనబంతిమీటుగతి-పూలచెండుయెగమీటునట్టుగా, భూవరుడు-వసురాజు-అంఘ్రినఖాంచలంబునన్-కాలిగో టికొనచేత-మీటిన-యెగమీటగాను-గట్టు, కోలాహలాద్రి, బిట్టెగసి- మిక్కిలియెగసినదై, మేదినిబ్రాలుఘనస్వనంబునన్- భూ మిమీదబడెడుసమయమందైన గొప్పశబ్దముచేత, హాటకశైల-మేరుపర్వతముయొక్క, కూట-శిఖములయొక్కయు, కటక- చరు లయొక్కయు, ఆళి- సమూహమందు- ప్రతిధ్వనిపర్వెనా- మారుమ్రోతపుట్టినదోయన్నట్టుగా, అంత, అమీదట, సురవార వధూ, దేవతావేశ్యలయొక్క, అనగారంభాదులయొక్క, మురవ-మృదంగములయొక్క, ఆరవ-ధ్వనియొక్క, అస్ఫుటుత్- ఆస్ఫాటములు-నభోవాటినెసంగెన్-గగనావరణమందునతిశయించెను.

క॥ నావినిపరమాద్భుతకల। నావినివేశమునమించినవమునియవధా।
నావళితనేత్రుడై చెలి। నావలికథదెలుపుమనియెనధికప్రీతిన్॥౧౮౨॥

టీక॥ నావిని-ఇట్లుమంజువాణిచెప్పగావిన్నవాడయి-పరమ-ఉత్కృష్టమైన-అద్భుతకలనా-ఆశ్చర్యసంపదయొక్క, విని వేశమున ఆవేశముచేత- మించిఅతిశయించి నవముని- నవధారియైననూతనయతి-అవధాన-అప్రమత్తతచేత-ఆవళిత వికసితములైన-నేత్రుడై-కన్నులుగలవాడై, అనగావినుటయందలిఅత్యాదరముచేతకన్నులులెస్సగాతెరచిచూచుచున్నవాడైయ నుచు, చెలిని-మంజువాణిని- అధికప్రీతిన్ అత్యంతప్రేమచేతఆవలికథదెలుపుమనియె-తరువాతకథచెప్పుమనియడిగినవాడాయెను.

శా॥ ధిక్కుప్రతిభాపరాశరశర స్వర్ధేనువాణీసుధా।
వార్ధిస్ఫూర్తియశోధురంధరధర ధ్వంసిస్వరుశ్రీమహా।
దోర్ధాముబుద్ధివిశేషభాసురసుదస్తోమస్తుతాజిక్రమా।
దుర్ధర్షధ్వజినీసముత్కరకతా ధూతేందుధారాధరా॥౧౮౩॥

టీక॥ వర్ధిష్ణు వర్ధనశీలమైన-ప్రతిభా- అప్పటప్పటికివికారముచేతవాప్పెడుబుద్ధియందు-పరాశర-పరాశరమునిశైన

వాడా-శరత్-తెల్లుతోడను-స్వర్ధేనువు-కామధేనువుతోడను- వాణీ-సరస్వతితోడను-సుధావార్ధి- క్షీరసముద్రముతోడను-స్ప ర్ధ-వివాదము గలిగియుండెడు-యశోధుర౦ధర-కీర్తిభారమును వహించినవాడా- అనగా తెల్లు మొదలైన ధవళవస్తువులను దిరస్కరించిన శుభ్రకీర్తి నివహించినవాడా యనియర్థము. ధరిత్రీవాసి-మహేంద్రుని యొక్క, స్వభుజాయుధ సమానమైన-శత కోటిస్స్వనుశ్శంబకి అనిఅమరము- శ్రీ-శోభాయుక్తమైన-మహత్-అత్యధికమైన- దోర్దామ- బాహుప్రతాపము యొక్క, బుద్ధి విశేష-సమృద్ధి విశేషము చేత- భాసుర- ప్రకాశించుచున్నవాడా- సుగస్తోమ. దేవతాసమూహము చేత-స్తుత-స్తోత్రము జేయ బడిన-ఆజిభూమా-యుద్ధభూమియందు-దుర్ధర్ష-జయించకూడని-ధ్వజినీ-సేనల యొక్క, సముత్కర-సమూహము గలవాడా- ధ్వజినీవాహినీ సేనా అని అమరము. వరాధూత-శర్వరీగ్రహానమహిమ చేతనిరసింపబడిన-ఇందు- చంద్రుడును- ధారాధర-మేఘ మును గలవాడా- అనికృతినాయకుని గూర్చి సంబోధనము॥

క॥ లజ్జావతీమనోజన । శిజ్జాతిసుగంధిగుణక శాసిలిసీఖే ।
అజ్జాలపాదసమరఖుశిజ్జాంగలఖానహాలహాల త్రిపురహరా॥

టీక॥ లజ్జావతి-స్త్రీలకు మనోజ- మన్మథుడవైనవాడా- దళత్-వికసించుచున్న-జాతి-జాజిపుష్పలవతె-సుగంధి- పరిమ ళించుచున్న- గుణ-సుగుణములుగలవాడా, కళా-విద్యలనెడు-నలినీ- తామరతీగెలయందు-ఖేలత్-క్రీడించుచున్న- జాలపాద- రాజహంసవైనవాడా-సమర-యుద్ధమందు-మిళత్-తారసించిన- జాంగలఖాన- జాంగలదేశాధిపుడైన మ్లేచ్ఛుడనెడు- హాల హాల-కాలకూటమునకు- త్రిపురహరా-రుద్రుడవైనవాడా- అనగా రుద్రుడు కాలకూటమును హరించినట్టుగా, జాంగలప్రభు వును సంహరించినవాడా యనుట.

పంచచామరం॥ వరాహతావదాదవాహవాహరాజగర్వశా । ర్వరాహరీశదోర్వి
టంకవజ్రపీఠలాలితో । ర్వరాహరీశవైభవాభి రామభూమభూమ
హా[వ]రాహవారణాధిరాజవారిరాశిమందరా॥ ౧౮౫॥

టీక॥ వర-శ్రేష్ఠమైన-ఆహవ-యుద్ధమందు-అవదాతవాహ- శ్వేతవాహనుడవైనవాడా-అనగా అర్జునుడవైనవాడా యను ట.వాహరాజ- అశ్వపతి యొక్క, గర్వ-శర్వరీ-ప్రమానెడు-శార్వర-అంధకారమునకు-అహరీశ- సూర్యుడవైనవాడా-దోర్విటంక- భుజప్రదేశమనెడు-వజ్రపీఠ-వజ్రమణిపీఠ యందు- లాలిత-లాలనము చెయ్యబడిన-ఉర్వరా-భూమిగలవాడా-హరీశ-హరిహరు లయొక్క, వైభవ-ఐశ్వర్యమువంటి మైశ్వర్యము చేత, అభిరామ-ఒప్పుచున్న-భూమ-మహత్త్వము గలవాడా- భూ-భూచక్ర మునకు-మహావరాహ-ఆదివరాహమవైనవాడా- అనగా వృద్ధాకుడవైనవాడా యనుట-వారణాధిరాజ-గణపతియనెడు- వా రిరాశి-సముద్రమునకు-మందరా-మందరపర్వతమైనవాడా- అనగా గజపతిని వధించినవాడా యనుట॥

గద్యము॥ ఇతి శ్రీమద్రామచంద్ర చరణారవింద వందన పవననందన ప్రసాదాసాదిత
సంస్కృతాంధ్ర భాషాసామ్రాజ్య సర్వంకష చతుర్విధ కవితానిర్వా
హక సాహిత్యారసపోషణ రామరాజభూషణ ప్రణీతంబైన
వసుచరిత్రంబను మహాప్రబంధంబునందు ద్వితీయా
శ్వాసము సంపూర్ణము.

శ్రీరస్తు.

వసుచరిత్రము - తృతీయాశ్వాసము.

శ్రీక్షితిరక్షాదక్షిణ। వీక్షాదక్షిణభుజాగ్రవివిధారిపురీ। శిక్షణఘాలేక్షణశుభ। లక్షణధౌరేయ తిరుమలమహారాయా॥

టీక॥ శ్రీ-లక్ష్మీదేవి యొక్కయు, క్షితి-భూదేవి యొక్కయు-రక్షా-రక్షణమందు- దక్షిణ-కుశలమైన-వీక్షా-వీక్షణంబు ను-దక్షిణభుజాగ్ర-కుడిభుజము యొక్క-అగ్రభాగమును గలవాడా, అనగా చూపులయందు మహాలక్ష్మియును- భుజాగ్రమందు భూమియును గలవాడా యనుట. వివిధారిపురీ- సమస్తశత్రురాజపట్టణములనెడిభ్రమముల యొక్క, శిక్షణ- శిక్షించుటయందు,

ఘాలేక్షణ-లలాటేక్షణము గలరుద్రుడవైనవాడా, శుభలక్షణధౌరేయ- శుభప్రదములైన సాముద్రికలక్షణములను ధరించినవా డా-తిరుమల మహారాయ-తిరుమలమహారాయ రాజాగ్రణి అనికృతిపతి యొక్క-సంబోధనము.

తే॥ అవధరింపుము శౌనకాద్యఖిలసన్ము । నీంద్రులకు రోమహర్షణి యిట్లు పలుకు।
మరియునమ్మాయతపసితో మంజువాణి। మంజువాణివిలాససంపదలనసియె॥

టీక॥ అవధరించుము-చిత్తగింపుము శౌనకాద్యఖిలసన్మునీంద్రులకు-శౌనకుడు మొదలుగా గలసన్మునీంద్రులకు- రోమహర్షణి-రోమహర్షణపుత్రుడయినసూతుడు-యిట్లు పలుకు ఈ నర్థ్యమాణప్రకారముగా వచించెను, దేవసభాసద మరియు- తిరుగాను- అమ్మహాతపసితో- ఆకపటసన్యాసితోడను- మంజువాణి- మంజువాణియనెడు గిరికాదేవి చెలికత్తెయు, మంజు-మనోహరమైన- వాణీవిలాస-వాగ్విలాసము యొక్క- సంపదల-సమృద్ధుల చేత-అనియె-పలికెను.

క॥ మందారవర్షవర్ధన। బృందారకబృందదుందుభిస్వనిగర్జా।
సందోహమువు నృపజయ ధ్వనితశక్రోపసర్పణం బెనగించెక్॥

టీక॥ మందారవర్షవర్ధన-పారిజాతకుసుమవర్షము నభివృద్ధి బొందించునట్టి, బృందారకబృందదుందుభిధ్వని- దేవదుం దుభుల యొక్క ధ్వని, నృప-వసురాజు యొక్క, జయ-కోలాహలపర్వతభంజనరూపమైన విజయము చేత-సందిత- సంతోషపెట్ట బడిన-శక్ర-యింద్రుని యొక్క, ఉపసర్పణం బెఱుగించెక్-రాకను దెలియజేసెను- అనగా వసురాజు కోలాహలపర్వతమును గొట్టి మీటివేసిన సమయమందు పారిజాతపుష్పవర్షము గురిసెననియును దేవదుందుభులు మ్రోసెననియును యింద్రుడక్కడికివ చ్చుడసూచనమాయెననియును తాత్పర్యము-

సీ॥ గోత్రవర్గము పాదుకొల్పినవయశాలికరమునశతకోటిగలుగుమేటి। కల్యాణమయధామగరిమ గాంచినధన్యాశ్రి
హితబలచ్ఛేదియైనజోదు। భూరిసంపదలపుష్పవాడనిభోగివరసుధర్మావాప్తి బరగుసుకృతి। సకలభారము
పూనుసైనోతుగలపెద్ద విద్యాధరులనేలువినుతకీర్తివేయుగన్నులవేల్పు భూవిభుని మెచ్చి। యుచితముగువా
తితో షకంబాసగవచ్చె। నవలబడకజుడసురేశుడబ్ధిరాజు। యనిలుడర్థేశుడశికలోచనుడు గొలువ॥

టీక॥ గోత్రమనగా కులంబును పర్వతంబును-గోత్రాఖ్యబలభేదనావిష్ణు గోత్రస్తుతధరణీధరేయని విశ్వము॥ గోత్రవర్గము- బ్రహ్మక్షత్రియవైశ్యశూద్రాదికులములను- పాదుకొల్పిన- సంకరము గాకుండ స్వస్థానములయందు నిలిపిన - నయశాలి- నీతి శాలియని యర్థము॥ పర్వతసమూహమును ఱెక్కలు తెగగొట్టి స్వస్థానములయందు నిలిపినవాడని భావము. కరమున శతకోటి గలుగుమేటి- చేతనశేకకోట్లధనము గలవాడని యర్థము. హస్తమందు వజ్రాయుధము గల వాడని భావము. కల్యాణమనగా మంగళంబును, బంగారంబును- కల్యాణమయ సకలమంగళాస్పదమైన- ధామ-గృహముల యొక్క, గరిమ గాంచిధన్యాశ్రి- గౌ రవము పొందినకృతార్థుడని యర్థము. కల్యాణమయ-సువర్ణమయమైన మేరుపర్వతమే గృహము గాగలవాడని భావము, ఆశ్రితబలచ్ఛేదియైనజోదు-శత్రుసైన్యబలచ్ఛేదియైన సూర్యుడని యర్థము. ఆశ్రితుడయిన బలాసురుని ఖండించినవాడని భావము. భూరిసంపద - అధికసంపద చేత - తనరువ్వవాడని భోగి - తలమనుపుష్పవాడు నంతమాత్రముచే సుఖభోగము గల వాడని యర్థము. అధికైశ్వర్యము చేత వాడకుండెడు పారిజాతపుష్పములు తలనుధరించినవాడని భావము, వర-శ్రేష్ఠము యినట్టి సుధర్మ- శోభనమయినధర్మము చేత - పరగుసుకృతి- ప్రవర్తించెడు పుణ్యాత్ముడని యర్థము, శ్రేష్ఠమయినసుధర్మ యను పేరిటిసభ యొక్క ప్రాప్తిగలవాడని భావము. సకలభారము పూనుసైన్యోతుగలపెద్ద- సకలరాజ్యభారము వహించునట్టి తమ్ముడు గలవాడని యర్థము, సమస్తభువనభారధురంధరుడైన యుపేంద్రుడు అనగా విష్ణుదేవుడు తమ్ముడుగా గలవాడని భావము. విష్ణుదేవుడు కశ్యపునకు తమ్ముడవునట్లుగా అదితిగర్భమందు వామనుడై పుట్టుట ప్రసిద్ధమే- విద్యాధరులనేలువిను తకీర్తి- విద్యావంతులనేలెడు నొన్నికకెక్కిన కీర్తిగలవాడని యర్థము, విద్యాధరులనెడు దేవయోనులనేలు వాడని భావ ము- అత్ర తావదర్ధే వాచ్యశ్లేషాంతం విమానాయుధుటితః అత్యంతశయోక్త్యనుప్రాణితః కావ్యలింగమలంకారః॥ వేయుగన్నులవేల్పు-స హస్రాక్షుడైనయింద్రుడు, భూవిభుని మెచ్చి- వసురాజును మెచ్చుకొన్నవాడై- ఉచితమగు- అర్హమైన- పారితోషకంబు బహుమానమును, ఒసగవచ్చె- యిచ్చుటనిమిత్తముగా వచ్చెను - మేలాగనిన- అనలుడు- అగ్నిహోత్రుడు - అర్కజుడు- యముడును- అసురేశుడు- నైరుతియును- అబ్ధిరాజు- వరుణుడును-అనిలుడు- వాయువును- అర్థేశుడు-కుబేరుడును- అశికలోచనుడు- ఈశానుడును- కొలువ- పరివేష్టించి కొలిచిరాగా - వచ్చెనని సంబంధము, అనిలునకు నిచట సంధి స యుబని లేదు॥ శ్లో॥ సన్ధ్యాద్యావాక్యమధ్యే తు నిత్యసంధిర్వ్యావాపాద నిత్యకృత్- అంతర్ధర్వ్యణవచనము॥ ఇక్కడ వాక్యమనగా పాదము-

యింధుకు ప్రయోగము॥ గీ॥ పడగనున్నవాడుభయవిహ్వలుడుగాడు। అరదమునకునూడు జమ్మూడుండు, అని అర్థము.

తే॥ వచ్చియభివాదనమొనర్చు వసునృపాలు। కరముల లాలించి కన్నులఁగప్పికొనియు।
మందమందారమకరందమధురవచన । రచనలిరవొందఁబలికెఁ బురందరుండు॥ ౯౫

టీక॥ పురందరుండు- దేవేంద్రుడు, వచ్చి- విచ్చేసినవాడై, అభివాదనమొనర్చు వసునృపాలు - తనకు నమస్కరించుచున్న వసు రాజును, కరములాలించి- మిక్కిలిగారవించి- కన్నులఁగప్పికొని- ఇక్కడ కండ్లఁగప్పికొనిమెన నెడిలోకోక్తిననుసరించి కండ్లఁగప్పికొని యనియర్థము. వేయుఁగన్నులుగలవాడుగనుక ఆలింగనవ్యాజముచేత కన్నులనలముకొనియనియు యథార్థాంతరము. అమంద- అతిశయమైన- మందారమకరంద- పారిజాతపుష్పరసమువలె- మధుర- మనోహరమైన- వచనరచనలు- వాక్యగుంభనములు, ఇరవొంద ఒప్పగాను- పలికె సంభాషించెను- యేమనియనిన జెప్పుచున్నాడు॥

మ॥ వివిధోర్వీపతులం జగన్నుతుల మున్వీక్షింపమో వారిపెం। పువరీక్షింపమొ యింపమో
చెలిమి యేభూపాలునందైననీ। భువనత్రాణపరాయణోత్కటభుజాభూరిప్రభావం
బునీ। జవనాక్షీణబలంబుఁ గంటి మెవసుక్ష్మామండలాఖండలా॥ ౯౬

టీక॥ వసుక్ష్మామండలాఖండలా- భూమండలమునకింద్రుడవైన వసురాజా- జగన్నుతులు- జగజ్జనులచేత స్తోత్రము జేయఁబడిన- వివిధోర్వీపతులన్- సమస్తభూపతులను- మున్వీక్షింపమో- మును చూచినారము గామా- వారిపెంపు వరీక్షింపమొ- ఆరాజులయొక్క మహాత్మ్యము విచారించినారము గామా- నింపమో చెలిమి - వారియందు మైత్రినిండించినాము గామా- అనగా వారియందు స్నేహభావముంచినాము గామా. ఏభూపాలునందైనను- ఏ రాజునందైనను- ఈ, ఇటువంటి- భువనత్రాణ- భువనమనగా లోకంబును జలంబును- లోకరక్షణమందని యర్థము- శుక్తిమతీజలరక్షణమందని యథార్థాంతరము, పరాయణ- ఆసక్తిగలిగిన- ఉత్కట ఉద్దండమైన- భుజా- భుజసంబంధమయిన- భూరి- అతిశయమైన- ప్రభావంబును- సామర్థ్యమును, ఈ, ఈలాటి - జవన- వేగముతోఁగూడుకొన్న- అక్షీణ- తక్కువగాని- బలంబు- పర్వతము నెగమీటుటయందలి శరీరబలమును- కంటిమె- చూచినామా- అనగా జూడలేదుగదాయనుట - పెంపు వరీక్షింపమొయన్నచోట పెంపనెడు పదము జనవాచకముగనుక॥ క॥ జంగమపదములుదక్కఁగ। రంగలపదము లద్వితీయప్రథమయగురా। జంగదములూడ్చెబతినూ। తాంగదములు దాల్చె నాను దాహరణంబుల్॥ అన్నందుచేత ద్వితీయాక్షరప్రథమువచ్చినది॥ క॥ పొసగఁగబతెయుఁ డనెడు। పెసఁగిన ప్రథమాంతములప యింగలసికడుం। బసమీరుక చటతపలకు। గసడదవ ల్వొంచివచ్చుఁగవిజనమిత్రా॥ అన్నందుచేత - పెంపనెడుపదముపైనున్న పరీక్షాశబ్దాదిమపకారమునకు వకారము వచ్చినది నవికృతిశబ్దాత్పరత స్సాంస్కృతికాం నాంధవంతికసదదవాః- అనెడుశబ్దాను శాసనసూత్రముచేత పెంపనెడు వికృతిశబ్దమునకంటె బరమైన సంస్కృతసమమైన పరీక్షాశబ్దముయొక్క పకారమునకు వకారాదేశము రాదని విచారింపవలదు॥ గీ॥ సంధిగూర్పంగ బ్రథమాంత శబ్దవితతి। పైకచటతపలకుఁ గల్పంబు సెల్లు। గాఁకసంబోధనాన్యయుక్క మఱి ధార। యంబులన చేతనంబులనజ్జనాభ॥ అనియీయర్థవిశేషములయందు సంస్కృతాసంస్కృత సాధారణ్యముచేత జెప్పబడియున్నదిగనుక- అచేతనార్థకమయిన పెంపనెడుపదముపైనున్న పకారమునకు వకారాదేశమువచ్చినది, ఉక్తార్థవిశేషములయందు వికల్పము జెప్పుటచేత తక్కిన స్థలములయందు నిత్యముగా రావలసినప్పటికిని సర్వత్ర యతిస్థానమున వత్తుగాదనియు - ప్రాసస్థానమందు వచ్చుననియు గ్రహించవలెను॥ క॥ ధి వ్రపన ప్రథమలపై। నున్నపకారంబు వత్వమొందు సుంగులక్రమున్నిక రూపము ప్రాసము। నన్నవరూపంబుదాల్చునాఁ ళీకాన్తా॥

చ॥ సరయనఖాపసారితరసాధరయీధరణీంద్రకోటిలో। నరయఁడు పెద్దగా పృథునరా
ధిపుఁ గొంతదదీయశక్తిని। చరణనఖాంచలంబువశనాటమె వేయును నేలమధ్యజాం।
తరపవికేళిని యాడుగునంబడసేసుఖలక్షణాకృతిన్॥ ౯౭

టీక॥ సరయ- వేగముతోఁగూడుకొన్నట్లుగా- నఖ- కాలిబొటనవ్రేలిగోటిచేత- అపసారిత చిమ్మబడిన- రసాధర- కోలాహలపర్వతము గలవసురాజా- ఈధరణీంద్రకోటిలో- భూమియందుండు నింద్రులనిపించుకొన్న యీ రాజసమూహములో, పృథునరాధిపు- పృథుమహారాజులు- కొంత- ఒకమాత్రముగా, పెద్దగా, గొప్పవాడునట్లుగా, అరయఁడు- విచారింతును ఇక్కడ పెద్ద యనెడుపదము పృథుశబ్దార్థకమనియును విచారించవలెను, పృథుస్స్యాన్మహతిత్రిషు త్వక్పన్యాం కృష్ణజీరే స్త్రీ పుమాన గ్న్యవృపాంతరే- అనిమేదిని- తదీయశక్తి- ఆపృథుమహారాజుయొక్క- సామర్థ్యము- నీచరణనఖాంచలంబునకును సాటియే- నీకాలిగోటికొనకు సమానమౌనా- అనగా కాదనుట- వేయును నేల- బహుధాన్యములెందుకు- మల్- నాసంబంధమయిన, భు

జాంతర- బాహుమధ్యమందలి- పవికేళి- రేఖాకృతిగల వజ్రాయుధము- శుభలక్షణాకృతిన్- మహారాజపురుషలక్షణమైన వజ్రరేఖారూపముచేత- నీయుడుగునంబడదే- నీయంటికాలియందు ప్రవేశించినదిగాదా- ఇందుకు ॥ శ్లో ॥ చక్రాసిధ్వజవజ్ర భూరేఖాః కుర్వంతి భూపతిం- అని సాముద్రికశాస్త్రము. అనగా వజ్రాయుధము సేయునట్టి పర్వతభంజనక్రియను నీయుడుగు జేసినదిగదాయనిభావము.

తే॥ ప్రబలఖలగోత్రవ్యాతిక్షీపదనఖంబె। చాలుశతకోటిసాధనంబేలమాకు।
నేడు గాసౌమనస్యంబునివ్వటిల్లె। నెల్లసురలకునీయంత హితుఁడుగలుగ॥ ౯౮

టీక॥ ప్రబల- మిక్కిలి బలవంతులైన- ఖల- దుర్జనులైన- గోత్ర- పర్వతాధిపతులయొక్క, వ్యాతిక్షీ- గర్వాపహరణమునకు- నీపదనఖ మెచాలు- నీకాలిగోరెచాలును- శతకోటిసాధనంబేలమాకు- మాకు వజ్రాయుధమెందుకు- అనగా దాని తోనిమిత్తము లేదనియర్థము. ప్రబలులైన దుర్జనులయొక్క వంశనిర్మూలము సేయుటకు నీయొక్క అల్పావయవమైన కాలిగోరెచాలును- శతకోటిసంఖ్యాకములయిన సాధనము లెందుకు మాకనియథార్థాంతరము. ఇక్కడ సాధనశబ్దము చేత సాధనసముదాయము గ్రహింపబడుచున్నది. శతకోట్యవయవసాధనసముదాయమనుట. ఎల్లసురలకు- సమస్తమైన దేవతలకును, నీయంత హితుఁడుగలుగ నీవంటి గొప్పవాడయిన యిష్టుడుగలుగుటచేత- నేడుగా- నేటికిగదా- సౌమనస్యంబునివ్వటిల్లె- చిత్తస్వాస్థ్యము గలిగెననియర్థము, దేవత్వము గలిగెననిభావము.

ఉ॥ హితసుమనోమనోరథములెల్ల ఘటింపఁగజాలు లోకస। న్నుతునకు నీకుసత్తుసుమ
నోరథమొక్కటిగొమ్మటంచునై। వతపతిరాజవర్యునకవార్యమహార్ఘ్యమహార్ఘ్యభీ
శుసం। యుతమణిభాసమానమగు నొక్కవిమానముచూపియిట్లనున్॥ ౯౯॥

టీక॥ హిత- ఇష్టులైన- సుమనః- దేవతలయొక్క, మనోరథములెల్ల- కోరికలనన్నిటిని, ఘటింపఁగజాలు, సమకూర్పఁగలిగినట్టియనియర్థము. హిత- విహితులైన రాజులయొక్కయు, సుమనః- పండితులయొక్కయు, కోరికలను సమకూర్పఁగలిగినట్టియనియథార్థాంతరము. (సుమనాః పుష్పమాలత్యోః స్త్రియాం నాధీర దేవయోః. అని మేదిని.) లోకసన్నుతునకు నీకు- లోకములవారిచేత స్తుతిజేయబడిన నీకు- ఇత్తుసుమనోరథమొక్కటిగొమ్మటంచు - సుమనోరథమనగా మంచికోరికయును దేవతావిమానంబుగనుక, ఒకమంచికోరికెనిచ్చెదను గ్రహించుమనియును- ఒకదివ్యవిమానంబునిచ్చెదను గ్రహించుమనియును అర్థద్వయము, ఇక్కడ సూర్యార్థమన్గ్రహించవలెను. లేనియెడ అర్థద్వయమునకును అభేదాధ్యవసాయము సేయవలెను. దైవతపతి- దేవేంద్రుడు, రాజవర్యునకు- రాజశ్రేష్ఠునకు, అవార్య- నివారింపశక్యముగాని- మహత్- ఉత్కృష్టమైన- అర్ఘ్యమ- మూల్యమువలె- హారి- మనోహరములయిన- అభీశు- కిరణములతోడ- సంయుత- కూడుకొన్న- మణి- రత్నములచేత- భాసమానమగు- ప్రకాశమానమౌచున్న- ఒకవిమానము చూపి- ఒకదివ్యవిమానమును గనుపరచి- ఇట్లనున్- ఈరీతిగాబలికెను.

ఉ॥ జలనిధిసార్వభౌమ తనుజాదనుజారులమేగు బెండ్లి హా। డలఘుమవిశ్వక
ర్మశుభవాబ్జభవాదులు మెచ్చఁ జేసెఁగా। శలమునదీనిదీనిపయిజారురమాపతి
మానుషంగుడై। యలరెగదాగదాధరుఁడహస్కరుబ్రైవొరమైనదైవరికన్॥

టీక॥ జలనిధి- సముద్రములలోపల- సార్వభౌమ- చక్రవర్తియైన క్షీరసముద్రునియొక్క, తనుజా- కుమార్తెయైన లక్ష్మీదేవియొక్కయు, దనుజారుల- రాక్షసవిరోధియైన విష్ణుదేవునియొక్కయు, అనగా లక్ష్మీనారాయణులయొక్క, పెండ్లినాడు- పెండ్లియూరేగింపునాడు- అలఘుమహా- మహాత్ముడైన- విశ్వకర్మ- విశ్వకర్మ యనెడు దేవశిల్పి- అథశిలాబ్జభవాదులు మెచ్చ- శివబ్రహ్మాదులు మెచ్చుకొనునట్లుగా, దీని- యీవిమానమును- కౌశలమున - శిల్పమందలి ప్రవీణతచేత- జేసె- నిర్మించెను, దీనిపయి- యీవిమానముమీద- చారు- మనోహరమౌనట్లుగా- రమా- లక్ష్మీదేవియొక్క, పరమ- సర్వోత్కృష్టమైన, అనుషంగుండై సాంగత్యముగలవాడై అనగా లక్ష్మీదేవితోఁగూడియున్నవాడై, గదాధరుడు- శ్రీమహావిష్ణుదేవుడు- అహస్కరుడై- సూర్యమండలమువలెన, ఒప్పైన దైవరికన్ - ప్రకాశించునట్లుగా. అలరెగదా- ఒప్పుచుండెనుగదా- విష్ణుదేవుడు సూర్యమండలమధ్యవర్తియౌటప్రకటమేకదా- యీవిమానము లక్ష్మీనారాయణుల పెండ్లి నిమిత్తముగా సృజియింపబడెనని చెప్పుటచేత గిరికావసురాజవివాహహేతుకత్వము సూచితమాయెను.

ఉ॥ శ్రీసతిచేవ ఖుంచగ వరించివిరించిగురుండుగోతునా। వాసములోనురాళి
గొలుసంగొలుపై రవికోటిబింబసం। భాసితమైనయీశుభవిమానము దప్పక

బాదురాదురే! రాసదశంగిసైంధవగజావులతో నొసగెం బ్రియయిబుసక్॥

టీక॥ శ్రీసతి లక్ష్మీకాంతుఁడు- ప్రేమ మెంచఁగ వరించి- అనురాగమతిశయించునట్లు గాపరిగ్రహించి- విరించిగురుండు- బ్రహ్మకుఁ దండ్రియైనవిష్ణుదేవుఁడు- కౌతుకావాసములో కల్యాణమండపమందు- సురాళిగొలువంగాలుసై- దేవతాసమూహము సేవింపఁగా కొలువుదీర్చి కూర్చున్నాఁడు- రవికోటిబింబ- అనేకసూర్యబింబములవలెను, సంభాసితమైన- మిక్కిలి ప్రకాశించుచున్న- ఈశుభవిమానము- శుభాస్పదమైనయీవిమానమును- తప్పక చూచు- విడువక చూచుచున్నవాఁడు- నాయొక్క, ప్రేగాసమెరింగి- అధికమైనయభిలాషమును దెలుసుకొని- సైంధవగజాదులతోఁ- సైంధవములనఁగా సింధుదేశమందుఁబుట్టిన గుఱ్ఱములు- అట్టిసైంధవములు- ఏనుగులు మొదలైనవాటితోఁ గూడ, ప్రియంబునన్- నాయందలిప్రీతిచేత, ఒసంగెన్- ఈవిమానమునాకిచ్చెను.

క॥ భూనాయక యీదివ్యవి। మానంబసమానదివ్యమణిశకలశలా।
కానీకనిర్మితంబిది। నానాటికనంత కాంచనంబులుగురియున్॥ 12

టీక॥ భూనాయక- వసురాజా- ఈదివ్యవిమానంబు- దేవతాసంబంధమైనయీవిమానము, అసమాన- సమానములేని- దివ్యమణి- చింతామణిరత్నముయొక్క- శకల- తునకలయొక్కయు- శలాకా- కమ్ములయొక్కయు- అనీక- సమూహముచేత- నిర్మితంబు- నిర్మింపబడినది- కాబట్టి ఇది- ఈవిమానము- నానాటికి- ఏనాటికానాడు, అనంత కాంచనంబులుగురియున్- అపరిమితసువర్ణములనువర్షించును.

సీ॥ పటుగాత్రయీచిత్రభానూజ్జ్వలమఖర్వ సర్వలోకాలోకసౌఖ్యమొసగు। ధాత్రీశయీదివ్యధామోన్నతమనంతవాహినీవిభవంబువరలఁజేయు। నరవరోత్తమ యీఘనప్రకాశమభంగ మణిచాపశరపరంపరలుగురియు। సురమిత్ర యీశరజ్జ్యోతిర్వరాకృతి శార్వరగర్వభంజనమొనర్చు॥ తే. గీ॥ నిదియుశేషదోషాంతకం బిదిని[illegible]త। కాంతకల్యాణనిధి యిది కామరూప। రమ్యమిది[illegible]మృతాన్నసారప్రదంబు। దీనిగొనియాడఁదరమె వాగ్జానికైన॥ 13 ౧౫॥

టీక॥ పటుగాత్ర- ఆరోగ్యదృఢగాత్రుఁడవైనవసురాజా- ఈచిత్రభానూజ్జ్వలము- చిత్రభానూజ్జ్వలమైనయీచిత్రభానూజ్జ్వలమని అన్వయము, సర్వత్రయు రీతిగానే అన్వయముచెప్పవలెను. అనఁగా- చిత్రభాను- సూర్యునివలె- చిత్రభానుర్ద్యోదశౌ విభావసుగ్రహపతిః అని అమరము, ఉజ్జ్వల- ప్రకాశమానమైయున్న- చిత్రభాను- విచిత్రమణికిరణములచేత, ఉజ్జ్వల- ప్రకాశించుచున్నయీవిమానము, అఖర్వ అధికమైన- సర్వలోక- సమస్తజనులయొక్క, ఆలోకసౌఖ్యమొసగు- అక్షిసాఫల్యమిచ్చునని యర్థము- అధికమైనసర్వభువనవిలోకసౌఖ్యమునిచ్చునని భావము. లోకస్తుభువనే జనే- అని అమరము. ధాత్రీశ- భూమీశ్వరా- ఈదివ్యధామోన్నతము- దివ్యధామోన్నతమైనయీదివ్యధామోన్నతము, అనఁగా- దివ్య- దేవతలకు, ధామ- ఆలయమైన మేరుపర్వతమువలె, ఉన్నతము- పొడవైన, దివ్యధామ- దివ్యమైనప్రభచేత- ఉన్నత- అధికమైన- ఈవిమానము- అనంతవాహినీవిభవంబువరలఁజేయు- అనంతవాహినియనఁగా ఆకాశగంగయొక్క- విభవము బొందునట్లుగాఁ జేయునని యర్థము, అనంత- అపరిమితమైన- వాహినీ- సేనయొక్క, విభవము- సంపదపొందునట్లు జేయునని భావము, వాహినీస్యాత్తరంగిణ్యాం సేనాసైన్యప్రభేదయోః- అని విశ్వము, నరవరోత్తమ- రాజోత్తమా- ఈఘనప్రకాశము- ఘనమనఁగా మేఘము, మేఘప్రకాశమువంటిగల ఘనతర ప్రకాశమయిన యీవిమానము. అభంగ- అఖండమైన- మణిచాప యింద్రధనస్సును- శరపరంపరలు- జలసందోహములను- కురియు వర్షించునని యర్థము. అభంగములైనరత్నమయధనుస్సులను బాణసమూహములను వర్షించునని భావము. సురమిత్ర- దేవసఖుఁడవైనవసురాజా- ఈశరజ్జ్యోతిర్వరాకృతి- జ్యోతిర్వరుఁడనఁగా తారాధిపతియైనచంద్రుఁడు- ఈశరచ్చంద్రాకృతియైనవిమానము. శార్వరగర్వభంజనమొనర్చు- శార్వరశబ్దమంధకారమునందున్నాఘాతకులయందును వర్తించును గనుక అంధకారనివారణము సేయునని యర్థము, ఘాతుకభంజనము సేయునని భావము. శరచ్చంద్రాకృతియున్నదిశ్లిష్టపదము. శార్వరంత్వంధతమసే ఘాతుకే శార్వలింగకః- అని అమరము. ఇదియు శేషదోషాంతకంబు అనఁగా యీవిమానము, సర్వతాత్రిని భాసకమని యర్థము. సకలదోషాపహారియని భావము, ఇది- ఈవిమానము, నితాంత ఎల్లప్పుడును- కాంత- మనోహరమైన- కల్యాణ- కాంచనమునకు- నిధి- స్థానమైనదని యర్థము, శుభాస్పదమని భావము, ఇది కామరూపరమ్యము- ఈవిమానము అనేకరూపములచేత మనోజ్ఞమైనదని యర్థము. ఇది- ఈవిమానము- అమృతాన్న- అమృతమే అశనముగాఁగల దేవతలకు, సారప్రదంబు- బలప్రదాయకమని యర్థము. ఇవి రెండును సాధారణవిశేషణములు- కాబ

ట్టి, దీని- ఈవిమానమును- కొనియాడ- స్తుతిచేయుటకు, వాగ్జానికైన- బ్రహ్మకైనను, తరమె- శక్యమా- అనఁగా శక్యము గాదనుట.

తే॥ ప్రకటితామోదదివ్యపుష్పకసహస్రి। మాలికాధారమైనయీమణివిమాన।
రాజమునకెట్లు సరివసురాజసారె। పుణ్యజనభర్తృదాసినపుష్పకంబు॥ ౧౬॥

టీక॥ ప్రకటిత- ప్రసిద్ధమైన- ఆమోద- ఆనందముగల- దివ్య- యోగ్యమైన- పుష్పకమనెడు పేరుగలవిమానములయొక్క, సహస్రిమాలికా- సహస్రిశ్రేణులకు- ఆధారమైన- ఆకరమైనదని యర్థము, ప్రకటిత- ప్రసిద్ధమైయున్న- ఆమోద- సౌరభముగలిగిన- దివ్యపుష్ప- పారిజాతపుష్పములయొక్క, సహస్రిమాలికా- అనేకమాలికలకు స్థానమైనదని భావము. యీమణివిమానరాజమునకు- యీరత్నమయమైనవిమానశ్రేష్ఠమునకు, వసురాజ ఓవసురాజా- సారె- మాటిమాటికిన్, పుణ్యజనభర్తృదాసిన- కుబేరునిచే విడువఁబడిన- పుష్పకంబు- పుష్పకాఖ్యవిమానము, ఎట్లు సరి- యేరీతిగాసమానమౌను, అనఁగా కాదని యర్థము, పుణ్యజనభర్తృయుదాసినపుష్పకము, పుణ్యాకవును- జనభర్తృవువైననిన్నుఁబొందుచున్న యీవిమానముతో సరిగాదనియర్థము స్ఫురించుచున్నది.

సీ॥ మాననీయానంతమణికాంతధామమై యిదిహిమానీవేళ నింపునింపు। శోణప్రవాళమంజులతానికాంతమై యలరించు విదివసంతాగమమున। తరలమౌక్తాదీప్తిధారాధివాసమై తేసవిని దిమహోల్లాసమొసఁగు। ప్రబలవజ్రోపలప్రాసాదభాసమై కౌతుకకౌతుకోత్సవములను నిలుపు। జనవరోత్తమయిది సర్వసమయసౌఖ్య। జనకమిందలియాలేఖ్యసాధ్యసిద్ధకిన్నరాంగనలవిగీతగీతనృత్య। వాద్యములుచూపినిలుతురువలయునేడల॥ 14

టీక॥ మాననీయ- మన్నింపఁదగిన- అనంతమణి- మణులయొక్క, కాంత- మనోహరమైన- ధామమై- కాంతివంటి కాంతిగలదైయని యర్థము. మాననీయ- అంగీకరింపఁదగిన- అనంత- అపరిమితములయిన- మణి- పద్మరాగములచేత- కాంత- సుందరములైయున్న- ధామములు- గృహములుగలదని భావము, ధామదేహగృహరశ్మి అనిహలాయుధము, ఇది- ఈవిమానము, హిమానీవేళన్- శిశిరఋతువునందు, హిమానీ హిమసంహతిః అని అమరము, ఇంపునింపు- యిష్టపరిపూర్తినిజేయును. శోణప్రవాళ- అరుణపల్లవములచేత- మంజు- మనోహరమైయున్న- లతానికాంతమై- లతాగృహములు గలదైయని యర్థము. శోణ- ప్రవాళ- అరుణ- విద్రుమములయొక్క, మంజులతా- మనోహరత్వమునకు- నికాంతమై- ఆస్పదమైనదనిభావము. ప్రవాళోవల్లకీదండేవిద్రుమేనవపల్లవే- అనివిశ్వము. యిది- యీవిమానము- వసంతాగమమున- వసంతఋతువునందు- అలరించు- సంతోషింపజేయును- తరళ- భాసురమైన- ముక్తా- మౌక్తికములయొక్క, దీప్తిధారా- కాంతిధారలచేతను- ధారా- జలధారలకు అధివాసమై, స్థానమై- యిది- యీవిమానము- వేసవిన్- గ్రీష్మఋతువునందు- మహోల్లాసమొసఁగు- మహత్తరమైనయుత్సాహమునిచ్చును, ప్రబల- బలిష్ఠములైన- వజ్రోపల- వజ్రమణిమయములైన- ప్రాసాద- మేడలతోడ- భాసమై- ప్రకాశమానమై- ఇది- ఈవిమానము, తొలుకరిన్- వర్షఋతువునందు- కుతూహలమునిలుపు- సంతోషమును బొందించును- జనవరోత్తమ- రాజోత్తమా, ఇది- ఈవిమానము, సర్వసమయసౌఖ్యజనకము, అనఁగా- ఉక్తములైన హేమంతశరదృతువులయందు యథాయోగ్యమైనసౌఖ్యసముత్పాదకమని యర్థము. ఇందలి- ఈవిమానమందున్న, ఆలేఖ్య- చిత్తరువునందలి- సాధ్యసిద్ధకిన్నరాంగనలు- సాధ్యసిద్ధకిన్నరస్త్రీలు- వలయునేడల- గావలసినసమయములందు- అవిగీత- అనిందితములయిన, గీతనృత్యవాద్యములు చూపి- గానము నాట్యము వాద్యము వీటినిగనుపఱచి- నిలుతురు- నివసించియుందురు- అనఁగా నీవిమాన ప్రభావముచేత నిందలిచిత్రప్రతిమలు సచేతనములైస్వతంత్రగీతవాద్యక్రియలను జరిగించుననితాత్పర్యము॥ శ్లో॥ హిమశిశిరవసంతగ్రీష్మవర్షాశరత్సు। స్తనతపనవనాంభోహర్మ్యగోక్షీరపానైః। సుఖమనుభవరాజన్ త్వద్ద్విషోయాంతినాశం। దివసకమలజ్ఞాశర్వరీ కేతుపాత్రైః॥ ఈశ్లోకార్థమును సంధించి చెప్పినాఁడు.

చ॥ అనుపమసీవిమానమునుప్రజాధిపుఁడుంబురుషోత్తముండుశం। కరుఁడునుదక్కనన్యులకుగాఁదధిరోహమొనర్చవారిసు। స్థిరకరుణావిశేషమునఁజిష్ణుఁడవై గలిగెం గొంటిదీనినే।
ధరణిపసత్వసద్గుణగణంబులఁబ్రోవసుసీకొసంగితిన్॥ 16

టీక॥ అనుపమ- అసదృశమైనట్టుగా- ఈవిమానము- ఈవ్యోమయానమును- ప్రజాధిపుఁడున్- బ్రహ్మయును- పురుషోత్తముండును- విష్ణువును- శంకరుండును- మహేశ్వరుఁడును- తక్కన్- వినాగా- అన్యులకు- ఇతరులకు- కాఁదధిరోహమొనర్ప- పొందఁదగదు- వారిసుస్థిరకరుణావిశేషమున- ఆబ్రహ్మవిష్ణుమహేశ్వరులయొక్క- శాశ్వతమైన కరుణాతిశయముచేత-

జిష్ణుఁడనై జయశీలుఁడనైయనియర్థము. జిష్ణునామముగలవాఁడనైయ. భావము. జిష్ణువన్న శేదనంజయుఁడైనట్టి శేవ- అనివిశ్వము. నైకొంటిదిని- యీవిమానమును సంగ్రహించుకొంటిని. నేఁజ, నేను. నరవరా- వసురాజా, సర్వసద్గుణంబుల(ప్రోవగునీకు- సకలసద్గుణముల సమూహములకును రాశివగునీకు- ఒసగితిఁ- యిచ్చినవాఁడనైతిని. ఇందు భోవసురాజును సర్వసద్గుణగణంబుల ప్రోవనిచెప్పుటచేత ఆవసురాజును ప్రజాధిపత్యపురుషోత్తమ శంకరజిష్ణుత్వములు గలవాఁడని గ్రహింపవలెను. ప్రజలకధిపతిగావున ప్రజాధిపుఁడును పురుషులయందుత్తముఁడుగావున పురుషోత్తముఁడును, సుఖమును జేయువాఁడుగావున శంకరుఁడును, జయశీలుఁడుగావున జిష్ణుఁడును అభిధానము.

మ॥ నలినీబాంధవతేజ యీశుభవిమానంబెక్కి వేడ్కన్ వినిర్మలసన్మార్గవిహార హారివగుచున్ మాపీటికిన్ రాకపో । కలుగావింపుమటంచునిచ్చిన వసుస్వామిని ప్రాణివ్యోమయాన । నలలామంబుపరిగ్రహించె భువనానందంబమందంబుగాన్॥ ౧౭॥

టీక॥ నలినీబాంధవతేజ- సూర్యునితేజస్సువంటి తేజస్సుగల వసురాజా, యీశుభవిమానంబెక్కి, శుభాస్పదమైనయీ విమానమునెప్పనెక్కి, వేడ్కన్, వేడుకచేత- వినిర్మల- మిక్కిలిస్వచ్ఛమైన- సన్మార్గ- ఆకాశమండలి- విహార- సంచారముచేత, హారివగుచున్, ఒప్పెడువాఁడవయి- సన్మార్గమనగా సజ్జనమార్గంబని యనుగ్రహింపవలెను. ఇక్కడ నలినీబాంధవతేజునకు ఆకాశవిహారయుక్తమేయని తెలియవలెను. మాపీటికిన్- మాపట్టణమైనస్వర్గమునకు, రాకపోకలు గావింపుమటంచున్- వచ్చుటపోవుటలను జరిగించుచుండుమని- ఇచ్చినన్- ఇంద్రుఁడిచ్చినను- వసుస్వామి- వసురాజు, వ్యోమయాన లలామంబు- ఆవిమానశ్రేష్ఠమును, (వ్యోమయానవిమానోస్త్రీ- అనియమరము.) భువనానందంబమందంబుగాన్- జగజ్జనానందమతిశయించునట్టుగా- పరిగ్రహించె- పుచ్చుకొన్నవాఁడాయెను.

వ॥ ఇట్లు జంభారిచే భీసపతిక ప్రతిమానవిమానంబు సమర్పించి సుఖంబుండుమని చనుటయు నపరిమితసంతోషంబున నచటితపసులన్నృపతికిఁ బుపరిచరనామధేయంబిడి సంకీర్తనంబుగావించి రనంతరంబ యనంతవిజయకీర్తిలాభసౌభాగ్యధన్యుండగు నారాజన్యుండనన్యాదృశప్రమోదభరంబున పురంబునకు మరలివచ్చి యఖిలజగజ్జేగీయమానవిమానమహిమంబున ప్రతిదివసజాయమానంబులగు జాతరూపమణికలాపంబుల భూదేవదేవతావరులకు సపర్యలుగావింపుచు నిష్టాపూర్తంబులు సర్వర్తింపుచు నొక్కొక్కయెడ నవ్విమానంబునెక్కి నాకలోకాదిలోకంబులు నానానగవనానికంబులు నవద్వయద్వీపసాగరంబులు నదీనదప్రచారంబులు వీక్షింపుచు శుక్తిమతీమహానదివిహారదీక్షికయగు కోలాహలంబు లీలాచలంబుగా మెలంగుచునుండెనంతనిచ్చట. ౧౮॥

టీక॥ ఇట్లు- యీప్రకారముగా- జంభారి- ఇంద్రుఁడు, భీసపతికి- వసురాజునకు- అప్రతిమానవిమానంబు సమర్పించి- సమానరహితమైనవిమానమునిచ్చి- సుఖంబుండుమని చనుటయు- సుఖముగానుండుమని పంకిపోగా- అపరిమితసంతోషంబు- పరిమితములేనిసంతోషంబుచేత- అచటితపసులు- శుక్తిమతీవాసులైనమునులు- నృపతికి- ఆవసురాజునకు- అప్పుడు, ఆసమయమందు, ఉపరిచరనామధేయంబిడి- ఉపరిచరుఁడనెడు నామము గురుతుచేసి- అనగాను పరిచరుఁడని పేరుపెట్టి. సంకీర్తనంబుగావించిరి- స్తోత్రము చేసిరి- అనంతరంబ - ఆతరువాత- అనంత - అంతములేని- విజయ- విజయప్రయుక్తమైన- కీర్తి- యశస్సుయొక్క, లాభ- ప్రాప్తియొక్క, సౌభాగ్య- సౌఖ్యముచేత- ధన్యుండగు- కృతార్థుఁడైన- ఆరాజన్యుండు- ఆవసురాజు, అనన్యాదృశ- నిరుపమానమయిన- ప్రమోదభరంబున- సంతోషాతిశయముచేత- పురంబునకు మరలివచ్చి- పట్టణమునకు తిరిగివచ్చినవాడై- అఖిలజగజ్జేగీయమానవిమానమహిమంబున- సమస్తజగత్తులచేతనుం గొనియాడబడుచున్న విమానముయొక్క- ప్రభావముచేత, ప్రతిదివసజాయమానంబులగు- అనుదినము సంభవించుచున్న, జాతరూపమణికలాపంబులు- సువర్ణరత్నసమువాయములచేత, (చామీకరంజాతరూపంమహారజతకాంచనే- అ. అమరము.) భూదేవదేవతావరులకున్- బ్రాహ్మణశ్రేష్ఠులకును దేవతాశ్రేష్ఠులకును, సపర్యలుగావింపుచు పూజలు సలుపుచును- (సపర్యార్చార్హణాస్సమాః- అని అమరము.) ఇష్టాపూర్తంబులు నిర్వర్తింపుచు- ఇష్టాపూర్తములనగా॥ శ్లో॥ అగ్నిహోత్రంతపస్సత్యం వేదానాంచానుపాలనం। ఆతిథ్యం వైశ్వదేవంచ ఇష్టమిత్యభిధీయతే॥ వాపీకూపతటాకాది దేవతాయతనానిచ। అన్నప్రదానమారామః పూర్తమిత్యభిధీయతే। అనియున్నదిగనుక అట్టి ఇష్టాపూర్తములనాచరించుచును. ఒక్కొక్కయెడనవ్విమానంబెక్కి, ఒక్కొక్కసమయమందు నింద్రుఁడిచ్చినయీవిమానము నెక్కి, నాకలోకాదిలోకంబులు- స్వర్గలోకము మొదలైనలోకములను, నానానగవనానికంబులు- సకలపర్వతారణ్యసమూహములను, నవద్వయద్వీపసాగరంబులు- అష్టాదశద్వీపములను సముద్రములను- నదీనదప్రచారంబు

లను- నదులనగా తూర్పుసముద్రములో ప్రవేశించునట్టి యేరులును, నదములనగా పశ్చిమసముద్రములో ప్రవేశించునట్టివేయులును- అట్టినదీనదములయొక్క- గమనవిశేషములను, వీక్షింపుచు- చూచుచు- శుక్తిమతీమహానదికి యే. విహారదీర్ఘికాకయగు, క్రీడాసరోవరంబగు- కోలాహలంబు- కోలాహలపర్వతమే- లీలాచలంబుగా- క్రీడాపర్వతంబుగా అగునట్లుగా, మెలంగుచుండెను, ప్రవర్తించుచుండెను, అంతన్- అంతట- ఇచ్చట- ఇక్కడను, మందరికస్వయము.

తే॥ అఖిలభువననిరోధకాహార్యరాజ । గంధనిర్గంధనుని రాకకలితిమనలమి।
కొన్నయాలజడియయుగ్రప్రసన్నమైన । యేటికొయ్యనగర్భంబు లేటుపడియె॥ ౧౯॥

టీక॥ అఖిల- సమస్తమైన, భువన- ఉదకములకు- నిరోధక- నిర్బంధకుఁడైన- అనగానుదకములకడ్డకట్టినవాఁడైన. ఆహార్యరాజ- కోలాహలపర్వతాధిపునియొక్క, గంధ- గర్వముయొక్క, నిర్గంధనుని- పరిహారకుఁడైనవసురాజుయొక్క, రాకకలిమిన్ - వచ్చుటచేతననియర్థము, సమస్తలోకనిరోధకవింధ్యాచలగర్వపరిహారకుఁడయిన యగస్త్యునియొక్క- రాకవలన అనియర్థాంతరము. అలమికొన్నయలజడియయుగన్- అనగా బాధించిన ఆయాసముదీరగానని యర్థము. అలమికొన్న- వ్యాపించిన- అలజడియయుగన్- ఆజడిబాపనయుడుగగానని యర్థాంతరము, ప్రసన్నమైన యేటికి- కలకదీరిన శుక్తిమతీనదికి- ఓయ్యన, తిన్నగాను, గర్భంబులేటపడియె, గర్భమేర్పడియెననియర్థము- నదియేరుగానవచ్చెననియర్థాంతరము. అగస్త్యోదయముచెప్పుటచేత శరత్కాలము చెప్పబడుచున్నది. అనగా శుక్తిమతీనదికి కోలాహలపర్వతసంయోగముచేత గర్భమేర్పడియెననియు అప్పుడే శరత్కాలసమాగమమాయెనందున నిర్మలభావంబు జలక్షోభంబును సంభవించెననియును తాత్పర్యము.

సీ॥ నాళీకముఖికి నెన్నడుము గానగనయ్యెఁ దనరునై త్తరులబిత్తరము దరలె। శఫరాక్షికున్నతస్థలులగమ్యములయ్యె బడినడలెల్లజడనుపడియె । చారువేణికి వింతచవులనింపులు మీరెఁ గనుపట్టె విశదమై గండరేఖ । కంబుకంఠికి సాంద్రకంకణంబులుజారె నాదంబు మంతమందతవహించె॥ తే॥ హంసయానకు వలిమేచకాంచనములు గుబ్బపొందమ్మిమొగ్గలు గొమరుమిగిలె। ప్రకటితావర్తనాభి కేర్పడియెనంత। రుచిరతరశైవలశ్యామరోమరాజి॥ ౨౦॥

టీక॥ ఈపద్యమునందు గర్భిణీస్త్రీపరముగాను శరత్కాలనదీపరముగాను అర్థద్వయముగలుగఁ జెప్పినాఁడు. ఏలాగనిన. నాళీకముఖికి- పద్మమువంటిముఖముగలదానికి- నెన్నడుముగానగనయ్యెవడుము దొడ్డుపారి చూడబడియెనని గర్భిణీపరమగునర్థము, ముఖమువంటిపద్మములుగలదానికి నదియేరుగానవచ్చెనని శరత్కాలనదీపరమయిన యర్థాంతరము. తనరునైత్తరులబిత్తరము దరలె- తరులనగా వళులు, వళిత్రయవిలాసము వదిలెననియర్థము. వళిసదృశతరంగవిలాసము వదిలెననియర్థాంతరము, శఫరాక్షికి- శఫరమనగా మీనము, మీనములవంటికన్నులుగలదానికి- ఉన్నతస్థలులు- ఉన్నతసౌధాదులు, అగమ్యములయ్యె పొందశక్యముగానివాయెననియర్థము, కన్నులవంటిమీనముగలదానికి ఉన్నతప్రదేశములగమ్యములాయెననియర్థాంతరము. బడిబడినడలెల్లజడనుపడియె, క్రమక్రమముగా నడకలు మందగించెననియర్థము, ప్రవాహవేగము మందగించెనని యర్థాంతరము చారువేణికి- సుందరమయిన జడగలదానికి, వింతచవులనింపులుమీరె- ఆహారద్రవ్యములయందలి క్రొత్తరుచులయందిష్టము అతిశయించెననియర్థము, సుందరమయిన ప్రవాహముగలదానికి మాధుర్యరుచులచేతనింపులుమీరెననియర్థాంతరము. కనుపట్టె విశదమయి గండరేఖ- కపోలపాళికతెల్లనైకనుపించెననియర్థము. గండశిలలయొక్క సమూహము ప్రకటమైకనుపడియెననియర్థాంతరము. కంబుకంఠికి- శంఖమువంటికంఠముగలదానికి- సాంద్రకంకణంబులుజారె- బిగువైనహస్తకంకణములువదులైజారెనని యర్థము. కంఠమువంటిశంఖముగలదానికి సాంద్రజలబిందువులుడిగిపోయెననియర్థాంతరము. నాదంబుమందమంతతవహించె- స్వరముగద్గదికవహించెననియర్థము, ప్రవాహధ్వనిసన్నగించెనని యర్థాంతరము. హంసయానకు- హంసనడకలవంటినడకలుగలదానికి- వలిమేచకాంచనములు- తుమ్మెదలవలె- మేచక- నల్లనైన- అంచలముల- అగ్రములచేత- గుబ్బ- పొందమ్మిమొగ్గలు- బంగారుతామరమొగ్గలవంటి గుబ్బచన్నులు- గొమరుమీరె- ఒప్పెననియర్థము. హంససంచారము గలదానికి తుమ్మెదలచేత నల్లనైనయగ్రములుగలిగిన గుబ్బలవంటి బంగారుతామరమొగ్గలు గొమరుమీరెనని యర్థాంతరము, ప్రకటితావర్తనాభికి- ప్రకటితమైన ఆవర్తమువలె లోతైననాభిగలదానికి- అంత- ఆమీదట- రుచిరతరము- కాంతిప్రకాశమానమయిన- శైవల- నాచువలెనున్న- శ్యామ- నల్లనైన- రోమరాజి- నూగారు ఏర్పడియెను స్ఫుటముగాఁగనుపడియెనని యర్థము, స్త్రీలకు నాభిప్రదేశమునందు ఆవర్తము క్రమముగా ఏర్పడియునని శ్లో॥ గంభీరావర్తనాభిస్యాత్ త్వక్సంవృత్తా ... నాభియనగా మధ్యప్రదేశంబును ప్రకటితమైన యావర్తముగల క్రమమధ్యప్రదేశముగలదానికి శ్యామరోమరాజివంటిరుచిరతరశైవలము ఏర్పడియెననియర్థాంతరము. గుబ్బపొందమ్ములనగా స్త్రీపరమైన యర్థము అపరిమితస

మానసమును- నదీప్రాశస్త్యయుక్తవర్ణనంబు సుధ్యమున సకలోపమానంబు చెప్పవలెను. అంధ్యభాగమునందునన్ [illegible] అవు- విగుకర్మధారయాత తత్పురుషద్వ ద్వంద్వబహువ్రీహిః అవ్యయీభావ ద్విగుసమాసాః తత్ర సకలోపమాపరకా వ్యాఖ్యానపరివృ త్యాఖ్యా ఇహ- అని అంధ్రశబ్దచింతామణి.

క॥ ఆపన్నసత్త్వయై పగ। యాపగిరిదిక్ నీరు మోసియధిగతసేవా।
వ్యాపారద్విజమహిళ। ల్గాపాదగనోకట్ఫ్రుణ్యాలగ్నమునందుక్॥ 21

టీక॥ సత్త్వమనగా శక్తియు- శుద్ధేశుక్లార్త్త వే సత్త్వస్య స్యాత్ గర్భేకచోదితః- గర్భస్సంపస్యతేయః క్తిర వాతగ్నిరిమాః సా- అని యున్నది. ఆపన్నసత్త్వయనగా గర్భిణియనియర్థము. ఆపన్నసత్త్వాస్యాద్గుర్విణ్యం తర్వత్నీచగర్భిణీ అని అమరము. సత్త్వము లనగా జంతువులును గనుక- ఆపత్ప్రాప్తమైన జలజంతువులు గలదనియర్థాంతరము. ఆపన్న ఆపత్ప్రాప్తస్స్యాత్ అని అమ రము- సత్త్వమస్త్రీషు జంతుషు అని అమరము. ఆపన్న యనగా పది- అనగా గర్భిణియైనదని శుక్తిమతీనది- ఆపగిరిదిక్కు నీరు మోసి అప్ర కారమునీరు పట్టియనియర్థము. జ్వలస్వరూపము వహించియని యర్థాంతరము, అధిగత- పొందబడిన- సేవావ్యాపార- పరిచర్యావృత్తిగల, ద్విజమహిళత్- బ్రాహ్మణస్త్రీలు- కాపాడగ- రక్షణము సేయగానని యర్థము. ద్విజము హీళనగా హం సాంగనలును- పొందబడిన అనుసరణవృత్తిగల హంసాంగనలు కాచుకొనియుండగానని యర్థాంతరము, ఒకపుణ్యాలగ్న మునందుక్- ఒకయోగ్యమైన ముహూర్తమునందు, ముందరిపద్యముతో నన్వయము. అఖిలభువననిరోధకాదిపద్యత్రయము నందును అభేదాధ్యవసాయమన్విగ్రహించవలెను.

చ॥ గురుతరనవ్యవేతసనికుంజమురంజిలుచోటహల్లకో।
త్కరకరదీపదీధితులుగ్రమ్మెడుచోటనవారవిందబం।
ధురమకరందతైలములు సూల్కొనుచోటబరాగరక్షచే।
గరమరుదైనచోటనది గాంచెకుమారుకుమారికామణిక్॥ 22

టీక॥ గురుతర- అధికతరమైన- నవ్య నూతనమైన- వేతసనికుంజము రంజిలుచోట- ప్రబ్బపొదయొప్పుచుండునట్టియు, హల్ల కమొత్తముల యొక్క, ఉత్తర సమూహ మనెడు- కరదీప- దివిటీలయొక్క, దీధితులు- కాంతులు- క్రమ్మెడుచోట- వ్యాపించు చుండునట్టియు, నవారవింద- నూతనమైన కమలములయందు- బంధుర- రమ్యమైనట్టి- మకరంద- పూదేనియ యనెడు- తైల ములు- చమురులు - సూల్కొనుచోట - సంఘటితమై యుండునట్టియు- పరాగ- పుప్పొడియనెడు, రక్షచే- విభూతిచేత- భూతిర్భసితభస్మనిత్క్షారక్షాశ్చేత అని అమరము, కరమరుదైనచోట- మిక్కిలి వింతగానుండెడునో కానోకస్థలమందు- నది- శుక్తి మతి- కుమారుక్- ఒకకుమారుని- కుమారికామణిక్- ఒకచక్కని కుమార్తెను- కాంచె- కనియెను॥

తే॥ ఆనదీనందనిజనించునసఘవేళ। నిండుతారాప్రసాదంబులెన్నదగమె।
తారకాభద్రసుముఖతదాన్వైదర। కలుశుభాంఘ్రులనఖరవైఖరివహించె॥ 23

టీక॥ ఆనదినందన- ఆశుక్తిమతికొమార్తె, జనించుననఘవేళక్- పుట్టిన పుణ్యసమయమందలి. ఇందుతారాప్రసాదంబులు ఎ న్నదగమె- చంద్రతారానుగ్రహములనెంచశక్యమా, అనగాశక్యము గాదనుట. అదేమనిన- తారకాభద్ర- చంద్రుడు- సుము ఖత దాల్చె- సుముఖత్వమును వహించెనని యర్థము, ముఖాకృతిని వహించినాడనిభావము. తారకలు- నక్షత్రములు- శుభాం ఘ్రులక్- శుభకరమైన పాదముల చేత- అఖరవైఖరి వహించె- ఖరమనగా తీక్ష్ణము అదిగానిది అఖరము, అనగా అనుగ్రహము అనుగ్రహవైఖరి వహించెనని యర్థము. శుభలక్షణాస్పదములైన పాదములయందలి నఖాకృతి వహించినవనిభావము.

ఉ॥ అద్యోతశీతశైలతనయాగ్రణియుక్ ముదమంది నెయ్యపుం।
దొయ్యలియందుగల్గినతనూభవసంపద పేర్మిభావనం।
బవ్యోమదన్వయంబు కృతినైతినటంచు వసుక్షితీంద్రుచే।
బ్రయ్యలు పడ్డనెవ్వగలు వంబుదలంపక యుండెనెమ్మదిక్॥ 24

టీక॥ అద్యోత- ఆసమయమునందు- శీతశైలతనయాగ్రణియుక్- హిమవత్పర్వతపుత్రులలో శ్రేష్ఠురాలైన కోలాహలుడును. ముదమంది- సంతోషమును పొంది - నెయ్యపుందొయ్యలియందు - ప్రేమాస్పదురాలైనశుక్తిమతియందు- కల్గినతనూభవసం పదపేర్మి- సంభవించినసంతానసంపత్తియొక్క ఘనత చేత- మదన్వయంబు- నాయొక్క వంశము- పావనంబయ్యె- పవిత్రమా యెను, కృతినైతిని- ధన్యుడనైతిని- అటంచు అనితలంచుచు, వసుక్షితీంద్రుచే- వసురాజుచేత- బ్రయ్యలు పడ్డనెవ్వగ- బద్ధలు

చేయబడిననవ్వగల్- అవమానములవలనగల్గిన- శేషము- లేశము- మనంబునందు దలచుకొనక- నెమ్మదిక్- స్వస్థచిత్తత చేత- ఉండె- ఉన్నవాడాయె ను- అనగా నీసంతానలాభజనితమైన సంతోషము అవ్యధను పోగొట్టెనని భావము.

మ॥ అమితానందరసద్విజారవముచెన్నారంగ కుమారోదయ। ప్రమదారంభవిజృంభ
ణమునఙ్గుంభద్రాస్యశైలోపరో। ధముమారించితనుంధరించెవసుపాదంబం
చునూహించినె। య్యమునైవారనొసర్చదర్వసుపదాఖ్యానంబుదొల్యాళికిక్॥ 25

టీక॥ అమిత- మితములేని- ఆనందరస- సంతోషరసముగలిగిన- ద్విజారవము- బ్రాహ్మణాశీర్వాదనాదము, చెన్నారక్- ఒప్పగాననియర్థము. అమితానంద- అధికానందముగలిగిన రసద్విజారవము చెన్నారక్- జల్లుపక్షికోలాహలము ఒప్పగానని యర్థాంతరము, కుమారోదయ- పుత్రజననమువల్లబుట్టిన- ప్రమదారంభ- సంతోషప్రారంభముచేత- విజృంభమాణయు గుచుక్- విజృంభించుచున్న దైయాయర్థము. ఉప్పొంగినదై అనియర్థాంతరము. పద్మాస్య- పద్మమువంటిముఖముగలిగినద నియర్థము, అస్యమువంటిపద్మముగలదని యర్థాంతరము. శైలావరోధము- వారించి - పర్వతమువల్లనయినని ర్బంధమును పోగొట్టి, తనుభరించె- తన్నురక్షించెను. వసుపాదంబుచునూహించి - వసురాజుయొక్క పాదమునని భావించి- నెయ్యము దైవార- భక్తిస్నేహము అతిశయించగాను- తొర్యాలికిక్ తొలుత బుట్టినకుమారునికి - తద్వసుపదాఖ్యానంబు- ఆవసుపదనామ కరణమును ఒనర్చె- జేసెను- అనగా వసుపదుడని పేరుపెట్టెనని యర్థము.

క॥ గిరిరాజతనయుక్తైవడి। సిరిగాజిలవెలయుసీసుశీలయగుచునా।
గిరికన్యకవటిమానులు। గిరికాశుభనామమిడిరికల్పిషణిషిక్॥ 26

టీక॥ గిరిరాజతనయుక్తైవడి- హిమవత్పర్వతరాజపుత్రియైన పార్వతివలె- సిరిగాజిల- ఐశ్వర్యము ప్రకాశించగా, ఈసుశీ ల- మంచిస్వభావముగలయీచిన్నది- వెలయుచుక్- ప్రసిద్ధురాలౌను- అగుచుక్- అనిపలుకుచు ఆగిరికన్యకను - కోలాహలపర్వ తునికూతురైనయీచిన్నదానికి అవటిమానులు- ఆశుక్తిమతీతీరవాసులైనమునీశ్వరులు- ఆకల్పిషణితిక్- నిర్దోషవాక్యముచేత- గిరికాశుభనామమిడిరి- గిరికయనెడు శుభయుక్తమైన పేరుపెట్టిరి.

చ॥ జలకములార్చి పాండుజలజచ్ఛదపాలికగప్పి తమ్మిసం। కులదెలిదేనెలుగ్గులిడి క్రొందర
గల్గదలించుగల్వతో। న్పైలలగుమారుగురూపఘటించిభజించునదీలలామకో। మల
కుముదాగతాళికులమంజురవంబునజోలలాడుచుక్॥ 27

టీక॥ జలకములార్చి- స్నానముచేయించి- పాండుజలజ- తెల్లదామరపువ్వులయొక్క, ఛ్ఛదపాళికగప్పి- పత్రశ్రేణియనె డువస్త్రశ్రేణినిగప్పి. తమ్మి- కమలమనెడి- సంకుల- శంఖపాత్రలచేత- తెలిదేనెలు- స్వచ్ఛమైనమకరందములనెడు తెల్లదే నియలు- ఉగ్గులిడి- ఉగ్గులుపెట్టి- క్రొందరగల్గదలించు- క్రొందరలనగా క్రొత్తరంగములు అంచుడు దాదులు కదలించుచు న్నకల్వతొట్టెలల- కలువపువ్వులనెడునుయ్యాలలయందు, కుమారుగూతురుఘటించి, కొడుకునుకూతురినిపరుండబెట్టి, నదీల లామ- నదీభూషణమైనశుక్తిమతి- కోమల- ఎవకముగలిగిన- కుముద- తెల్లగలువలనుగూర్చి- అగతాళికుల- వచ్చినతుమ్మెదగుం పులనెడు- సఖీ- సమూహములయొక్క, మంజురవంబున- మధురమైన ఝంకారధ్వనిగానెడు లాలిపాటచేత- జోలలాడుచుక్- జోలలుపాడుచును- భజించె- యెడబాయక కాపాడుచుండెను, ఈపద్యమందుశ్లిష్టాశిష్టవ్యధికరణముక దేశవర్తిరూపకము లు తెలియదగినవి.

సీ॥ మందయానమునేర్పనిందిందిరాజీవరాజీవరాజన్మరాళరాజి। కలికిపలుకులు నేర్పలలితనానావాసనావాసని
కటకాననశుకాళి। గోనబుపాటలు నేర్పుగుమదరసావేశ [illegible] మోదమధుపశుద్ధాంతసమితి। నటనలీలలు నేర్పు
నటకూటకల్పాగకల్పాగచరనీలకంఠవితతి। యన్నదీకన్యకఖిలభాగ్యములుగలుగ। మునిపురంధ్రీజనంబుదీవన
లొసంగునతివసైగంధిలైదాదులైనయస్య। లైవిపివదేవతలుబోతురనుదినంబు॥ 28

టీక॥ అన్నదీకన్యకు- శుక్తిమతీనదీపుత్రికయయినయాగిరికాదేవికి. ఇందిందిర- తుమ్మెదలకు- ఆజీవ- జీవికలైన- అన గాజీవనోపాయములయిన- ఆజీవోజీవికావార్తా అని అమరము, రాజీవ- కమలములయందు- రాజత్ - ప్రకాశించుచున్న- మరాళ రాజి- హంసశ్రేణి- మందయానము నేర్పు- మెల్లినడక నేర్పును- లలిత- మనోహరమైన- నానావాసనా- సమస్తపరిమళము లకును- వాస- స్థానమయిన- నికటకానన - సమీపవనమందలి శుకాళి- శుకశ్రేణి- కలికిపలుకులు నేర్పు- ముద్దుమాటలు నేర్పు ను- కుముద- కలువపువ్వులయందలి- రస- మకరందమంమను- ఆమోద- పరిమళములందును - సంతోషయుక్తములౌచు

న్తః- శుద్ధాంత-అనఁగు మ్మెదలయొక్క, సమితి-సమూహము-ఇక్కడ శుద్ధాంతశబ్దము-అంతఃపుర స్త్రీలయందు వర్తించుచున్నది. గొసబుపాటలు నేర్ప- ఒప్పిదమైనపాటలను నేర్పను- తట- తటమునందు, రూఢ-మొలిచిన- కల్పాగకల్ప-వృక్షసమానములయిన- అగ- వృక్షములయందు- చర-సంచరించునట్టి- నీలకంఠతతి- మయూరశ్రేణి- నటనలీలలు నేర్ప- నాట్యవిలాసములు నేర్పను- మునిపురంధ్రీజనంబు- తాపసస్త్రీజనములు- అఖిలసౌభాగ్యములు గలుగు-సమస్తసౌకర్యములును గలుగునట్లుగా- దీవనలొసఁగు- ఆశీర్వాదములనిచ్చును- అనఁగా దీవించుననుట- విపినదేవతలు- వనదేవతలు- సైరంధ్రులై- సైరంధ్రియనఁగా పాతివ్రత్యధర్మము చేత పరగృహమందుండి రాజకన్యకలకలంకారము చేసెడు స్త్రీకి పేరుగనుక అట్టి సైరంధ్రులకొందరౌదురు- దాదులై- కొందరు పెంపుడుతల్లులౌదురు, వయస్యలై- కొందరు చెలికత్తెలౌదురు- అతివ-గిరికాదేవిని- ప్రోతురనుదినంబు- ప్రతిదినమును సంరక్షణము చేయుచుందురు, యీ చెప్పుటవలన గిరికాదేవి హంసనడకలవంటినడకలుగలదియును చిలుకపలుకులవంటి పలుకులుగలదియును తుమ్మెదయొక్క గానమువంటి గానముగలదియును నెమళ్ళయొక్క నాట్యమువంటి నాట్యముగలదియును ఆమెయనిభావము.

మ॥ వెలదుల్లానును గూఢరత్నసికతాన్వేషంబు గావింపుచుం। జెలిబాల్యంబునఁ నిక్కడ పల్లవక
యయుక్ జేసావిధియున్మదేసూ। భూనోర్వికమణులెందు నేసిగొని రాబోటుల్ఫలితల్లిని।
నైపి చెక్కసిరికన్నించునగుచుం క్రీడి తురత్పాలలోక॥ ౩౫ 29

టీక॥ వెలదుల్లానును- చెలికత్తియలును తానును- గూఢరత్నసికతాన్వేషంబు గావింపుచుక్-గూఢరత్నమనఁగా బాలికలయొక్క క్రీడావిశేషము-అనఁగా నొకవిధమైనయాట ఇందుకు॥ శ్లో॥ రత్నాదిభిర్వాలుకాపాగస్తైర్ద్రష్టవ్యకర్మభిః బాలికాభిః కృతా క్రీడా నామ్నా గూఢమణిస్మృతా॥ అనియున్నదిగనుక ఇసుకదువ్వలు చేసి అందొకదువ్వయందు చెలికత్తెలు గిరికాదేవికి చెప్పియుండునట్లు నొకరత్నమును లోగానుంచుటయును గిరికాదేవియే దైవనొక్కదువ్వపట్టుకొని అందు వెదకితే అందులో రత్నమెప్పుడు కనుపడుచున్నదో అప్పుడు గిరికాదేవి గెలిచినట్టును-అంతపర్యంతము గెలువలేనట్టును- యీప్రకారము గా నొకయాటయాడుచుండును- చెలి-గిరికాదేవి-బాల్యంబున- విస్మృతనము చేత- ఇక్కడ పల్లవకయొక్క- నాదినచోటుకను పరచుకొనఁ జాలక పొరపడుచుండెను- చేసావి-చెయ్యిచాపి- అన్నాస్వకీయమైన-ప్రసూ- తల్లియైనశుక్తిమతియొక్క, భూదినోర్వి-ఇసుకదిన్నెలుగలచోటును- మణులెందు నేసిగొనిరా- రత్నములెక్కడ దాచినను తే అక్కడనుండి తీసుకొని రాఁగా- బోటుల్ చెలి తల్లితో- భళీ-సభాషు, తల్లి-నీతల్లియైనశుక్తిమతి-సిరికన్నిక్-రత్నసంపదగలుగుటచేత నిన్నెలిపించెక్-నిన్ను గెలిపించెను- అంచునగుచుక్ అని నవ్వుచును- అప్పాలలోక్-ఆగిరికతోడ- క్రీడింతురు ఆటలాడుచుందురు- అనఁగా నీ చెప్పుటచేత శుక్తిమతీనదియందలి యిసుకలో నెక్కడ జూచినను నానావిధరత్నములుండునని తాత్పర్యము.

చ॥ గురుసవిధప్రదేశమునఁ గోమలకల్పకభూప్రధూళిచే। ధరసుత బొమ్మరిల్లిపితన్మృ
దుపల్లవపాత్రపజ్క్తిగే। సరములు ఖాద్యములుఁ సరసంబుగఁ బుప్రసూనపుం
జమో। గిరమని పెట్టునన్నియుసఖీతతికిట్టి వయస్యప్రియంబునక్॥ ౩౬ 30

టీక॥ గురు- తండ్రియైనకోలాహలపర్వతునియొక్క, సవిధప్రదేశమున- సమీపస్థలమందు-సకాశాభ్యాశసవిధసమ ర్యాదసవేశవత్॥ అనిఅమరము. కోమల-మృదువయిన- కల్పక- కల్పవృక్షసంబంధమయిన-భూప్రధూళిచే-పుప్పొడిచేత- ధరసుత- పర్వతపుత్రికయయిన గిరికాదేవి- బొమ్మరిల్లిడిపి- బొమ్మరిల్లుగట్టి తత్- ఆకల్పవృక్షముయొక్క, మృదు-కోమలమైన- పల్లవ-చిగురుటాకులనెడు- పాత్రపజ్క్తి, పళ్ళెరములయొక్క బంతియందు- కేసరములు ఖాద్యములు- కింజల్కములు భక్ష్యములుగాను- యదు- మధురసంబు ఘృతంబు- మకరందమును నెయ్యియనుటగాను ప్రసూనపుంజమో గిరమని- పువ్వుల సమూహమును అన్నముగాను- పెట్టు- వడ్డించఁగా- సఖీతతికి- చెలికత్తెలయొక్క సమూహమునకు- అన్నియు- అవడ్డించినవన్నియును- ప్రియంబునక్- ప్రీతియైనట్టుగా, అట్టివయస్య- అనఁగా భక్ష్యభోజ్యములన్నియు లేఅవును, అనఁగా కల్పవృక్షప్రభావముచే నారీతిగా నవ్వుననుట.

ఉ॥ పంకజపాణిశంఖపరిభావకకంధరదల్లి యెలకో। సంకులుగట్టినంచుకుల శైలసుతా
గ్రణిపాయద్రోచిర। త్నాంకితహారముంపబరువానువొ బిడ్డకవేలకరక్క శోభలంకృతు
లంచుహల్లకకలాపము లుంచునదీలలామయుక్॥ ౩౭ 31

టీక॥ పంకజపాణి-పద్మములవంటిహస్తములుగలగిరికాదేవియొక్క, శంఖపరిభావకకంధరక్-శంఖతిరస్కారకమైనకంఠమందు- తల్లి-తల్లియైనశుక్తిమతి- ఏకకొనంకులుగట్టినంచు- ఎందుకొరకు శంఖములనుగట్టినదియని - అనఁగా శంఖములను

తిరస్కరించినకంఠమందు శంఖములను భూషణముగాఁ గట్టుటలయుక్తమని భావము-కులశైలసుతాగ్రణి- కులపర్వతకుమారశ్రేష్ఠుడైనకోలాహలుడు, పాయద్రోచి- ఆశంఖములనుదీసివేసి-రత్నాంకితహారముంప- రత్నచిహ్నితమయినహారము వేయఁగాను, బిడ్డకు-కూతురికి, బరువా-భారమౌనేమో, ఇవేలకరక్క-శోభితులంచు, యిటెందుకు నీవనుచున్నట్లు అనిపలుకుచు, నదీలలామయుక్, శుక్తిమతియును,హల్లక- ఎఱ్ఱగలువలయొక్క, కలాపములు- సొమ్ములను - ఉంచు- అలంకరించును.

మ॥ అనుగుంగ్రీడలనెల్లవారలకు నిట్లారుముద్దైనకూ। తునకున్ వాహినివాణిదాల్చి
సుకవిస్తోమంబు రప్పించి తా। ఘనవిద్యామహిమల్లగా మలకమ్ముగా వించె నాత్మీయమా।
తనిపద్మోపచయంబశేషమును దత్ప్రాప్తంబు గావింపుచుక్॥ ౩౮ 32

టీక॥ అనుగుంగ్రీడలక్-ప్రియకరమైనయాటలచేత- ఎల్లవారలకుక్- సమస్తమైనవారికిని ఇట్లు- ఈప్రకారముగా, అల్లారుముద్దైన-గారాబముగానున్న-కూతునకుక్- కూతురయినగిరికాదేవికి- వాహిని-శుక్తిమతి- వాణిదాల్చి-సరస్వతినివహించుచున్న. అనఁగా విద్వాంసులయిన-సుకవిస్తోమంబు-సత్కవులయొక్క సమూహమును-రప్పించి-పిల్వనంపించి-యనియర్థము-వాణిదాల్చి-మధురవాక్యములను వహించుచున్నయని గాని, సరస్వతీదేవిని వాహనముగా వహించుచున్నయని గాని చెప్పవలెను. సుకవిస్తోమంబు కవులనఁగా నిక్కడ జలపక్షులు, సుకవులనఁగా జలపక్షిశ్రేష్ఠములైన రాజహంసలు వాటియొక్క సమూహమును రప్పించియనియర్థాంతరము. తత్-ఆవిద్వత్కవులయొక్క,ఘనవిద్యామహిమల్- ఘనమయినవిద్యాప్రభావములను, కరామలకముల్ గావించె-కరతలామలకములగునట్లుగా,అనఁగా సర్వము బోధపడునట్లుగా జెప్పించెనని యర్థము. ఆరాజహంసలయొక్క మధురవాక్యరూపములయిన విద్యాప్రభావములను నేర్పించెనని యర్థాంతరము. గిరికాదేవి పద్మినిజాతిస్త్రీగనుక పద్మినికిహంసపలుకులహజములని విచారించవలెను. పద్మినీజాతిలక్షణము॥ శ్లో॥ వ్రజతిమృదుసలీలా రాజహంసీవ తన్వీ త్రివళిలలితమధ్యా హంసవాణీసువేషా। మృదుశుచిలఘుభుక్తే మానినీ గాఢలజ్జా ధవళకుసుమవాసా వల్లభా పద్మినీస్యాత్॥ అనియున్నది. ఆత్మీయ-తనసంబంధమైన,నూతన-అభినవమయిన- పద్మోపచయంబు- పద్మయనఁగా లక్ష్మి, లక్ష్మీ-పద్మాలయాపద్మా॥ అనిఅమరము. లక్ష్మీసమృద్ధిని-అనఁగా సంపత్సమృద్ధిని,అశేషమును- సమస్తంబును-తత్ప్రాప్తంబుగా వింపుచుక్, ఆసత్కవిప్రాప్తముగా జేయుచుఁ అనియర్థము, తనసంబంధమయిననూతనకమలసమూహమును రాజహంసప్రాప్తముగా జేయుచున్నదనియర్థాంతరము. సద్గుణవిద్యామహిమల్లరామలకముల్ గావించెనని సంబంధము.

ఉ॥ అన్నగశేఖరుండును మహామణికూటసమర్పణంబుచే। కిన్నరకోటులక్ నిరిపిగే ను
విశారదశేసెగురుతుల। కిన్నరమీటవీణబలికింపగ గీతములుం ప్రబంధము। ల్విన్నియు
బాడజెప్పసతి వానిత చాతురిగల్గునట్లుగాక్॥ ౩౯ 33

టీక॥ అన్నగశేఖరుండును- పర్వతశిఖామణియైనయాకోలాహలుడును-మహామణికూటసమర్పణంబుచే- కూటశబ్దము శృంగమునందును పర్వతశృంగమందును వర్తించుచున్నదిగనుక, మహత్-అధికములయిన,మణికూట-రత్నరాసులయొక్క,సమర్పణంబుచే- యిచ్చుటచేతననియర్థము. మహత్తరములయిన మణిమయశృంగములయొక్క సమర్పణంబుచేతనని యర్థాంతరము- కిన్నరకోటులక్ నిరిపి- కిన్నరులనఁగా దేవయోనివిశేషులు వారికోలువుంచి- కూతుర్ కొమార్తెయైనగిరికాదేవిని- కిన్నరమీటు-కెంపుతీగెలుగట్టివాయించునట్టి కిన్నరమీటుటకును- వీణబలికింపగ- వీణవాయించుటకును-గీతములుం ప్రబంధములున్నియు బాడ-గీతప్రబంధములును పాసుగాబాడుటకును- చెప్పను-మరియొకరికి శిక్షచెప్పుటకును, అనివారితచాతురిగల్గునట్లుగాక్- అడ్డములేని చాతుర్యముగలిగియుండునటుగా, నేర్పు, సంగీతవిద్యయందు, విశారదజేసె- ప్రగల్భురాలినిగా జేసెను అనఁగా గిరికాదేవిని పూర్వపద్యములో తల్లి సాహిత్యకవిత్వవిద్యాప్రవీణురాలినిగా జేయించెననియును, యీపద్యములో తండ్రి సంగీతవిద్యాప్రవీణురాలినిగా జేయించెననియును తాత్పర్యము. యీరెండు పద్యములయందును అన్యోన్యపోషకయోక్త్యలంకారము.

శా॥ వీణావాదనవేళలక్ ఘుమఘుమా విర్భూతనిఃపంజ। తొప్రిణాచంద్రుమెలేతూస్య
నవదీక్షశ్రేణికాపాదియై। రాణిపక్షంఖలత్మికక్ముదురమైనంజిల్లుకట్టికిఁ।పు
ణికాయతనంబౌనకైగిరియాస్యశ్రీప్రభావంబున॥ ౪౦

టీక॥ వీణావాదనవేళలక్ వీణవాయించునప్పుడు సమములయందు-ఘుమఘుమావిర్భూతనిఃపక్- ఘుమఘుమయనుశబ్దము

కారదనాయొక్క-యావిర్భావమునునింతించుకొనుచుండెను- జగత్ప్రాణ(వాయువు)వలన- అవచల చంచలములుగాని తైలశూన్య-తైలాపేక్షలేని- నవ-నూతనమైన- దీప-దీపములయొక్క- శ్రేణికి- పజ్త్రికి- అపాదితమైన సంపాదమైన శోభాంక-(ప్ర కాశించుచుండెను. ముఖలక్ష్మికిన్నావృత మైనగం జిల్లి-మొఖశోభను- అనగా ముఖముగనుబచుటకు అద్దమై యొప్పుచుండెడు అను- లేపట్టికిద్-లేత(ప్రాయమునుగలమాద్దుకూతురికి- గిరి-కోలాహలుడు-అన్న శ్రీపధావంబునకు-తనయొక్క సంపత్ప్రభావము చేత, మాణిక్యాదుల నంబానర్హై పచ్చ నాగమణిమయమైన గృహములు కల్పించెను.

ఉ॥ ఆనగజాతయూతరుణి యౌవనదేవతలీవయస్యలా । మానవనాథపాదనఖమర్దిత భూధరమీనగోత్రమం । బీవగమాళిప్పై నెసగు నీమణిధామము లీకొలంకులీ । కోవ లనీనికుంజములు కుంజరయాన విహారరంగముల్ ॥ ౩౫॥

టీక॥ ఆనగజాతయూతరుణి ఆకోలాహలాద్రివలనజన్మించినదై యూచిన్నది. ఆవనదేవతలీవయస్యలు-ఆవనదేవతలేయీ చెలికత్తియలు- అమానవనాథ ఆవసురాజుయొక్క, పాదనఖ కాలిగోటిచే-మర్దిత పీడింపబడిన-భూధరము,పర్వతమే, ఈన గోత్రములు- ఈపుట్టినచోటు. ఈనగమాళిపై నెసగు - ఈపర్వతశ్రేష్ఠముపైనొప్పుచున్న- ఈమణిధామములు- ఈపద్మ రాగమణిమయమైన గృహములును- ఈకొలంకులు- ఈతామరసరస్సులును- ఈకోనలు- ఈలోయలలోనున్నవనప్రదేశ ములును- ఈనికుంజములు. ఈపొదరిండ్లును, కుంజరయానవిహారరంగములు - యేనుగునడపులవంటి నడుపులుగల గిరికా దేవియొక్క- విహారస్థలములు,

క॥ అనివనితయు పరిచరవసు । జననాయకకథయు కన్యజనవాగతియుక్ । వినయంబున వినుపింపగ । వినియమ్ముని సమ్మదాబ్ధివీచిక దేలెక్ ॥ ౩౬॥

టీక॥ అని- యీలాగని- వనిత- మంజువాణి- ఉపరిచరవసుజననాయకకథయు- ఉపరివరనామముగల వసురాజు యొక్క-వృత్తాంతమును- కన్యజనవాగతియుక్- గిరికాదేవియొక్క జన్మవృత్తాంతమును- వినయంబునవినుపింపగ- సమాభా వముచేత వినుపింపగాను- విని- వినవాడై, అమ్ముని- ఆకపటయతి- సమ్మదాబ్ధి- సంతోషసాగరముయొక్క- వీచికల- త రంగములందు- తేలెక్- ఓలలాడెను.

మ॥ లతికాసంవృతగాత్రుడై నిజకథాలాపంబులాలించి భూ । పతిగాచ్చోపిహితుం డేర్పు బోటివచన ప్రాగల్భ్యమున్ కన్యయు । న్నతగోత్రోద్భవవైభవంబునుమదిన్వర్ణించి యూహించెద । న్నతవానుకృతిమతీయురీజనిశరన్నంబాన్మవిత్తంబుగాక్ ॥ ౩౭॥

టీక॥ లతికా-తీగలచేత- సంవృత- లెస్సగానావరింపబడిన, గాత్రుడై- దేహముగలవాడై- అనగాతీగెలచాటునగను పడకయున్నవాడై-నిజకథాలాపంబులాలించు-తనయొక్క-వృత్తాంతవాక్యములనువినుచున్న- భూపతి-వసురాజు-అచ్చోపి హితునేర్పు- అక్కడనున్నసఖునియొక్క-చాతుర్యమును,బోటివచనప్రాగల్భ్యమునక్- మంజువాణియొక్క-వాక్ప్రౌఢిమయును- కన్యయున్నగోత్రోద్భవవైభవంబును- గోత్రమనగా వంశంబును పర్వతంబును- ఉత్తమవంశసంభవముయొక్క-విభవసామర్థ్య యథార్థమును. ఉత్తుంగపర్వతమువలనిసంభవమనియర్థాంతరము. మదిన్వర్ణించి-తనమనస్సునందే, మెచ్చుకొని-కొనియాడి- ధన్యాత్మ- కృతార్థునిచేత- ఆశుకృతిమతీయురీజనితగర్భంబు- ఆశుక్తిమతీనదివలనజన్మించినకన్యారత్నమును- ఆత్మవిత్తంబు గాక్-తనసొమ్ముగాను- ఊహించె-భావించెను. అనగాశుక్తిమతీనదితనయధీనమై యుండునదిగనుక దానియందుబుట్టినయీ స్త్రీరత్నములన్నియునుతనసొంతమైనవగుటచేత గిరికాదేవియునుతనసొమ్మెయనియూహించెనని తాత్పర్యము.

శా॥ మాయామౌనియునంతగొంతదడవాత్మధ్యాననిష్ఠానను । ద్రాయత్తంబుననున్నయట్లలరికాంతారత్నముంబల్కెలే । మాయేమాంతరదృష్టిజూచితిమి భామాభావిభాగ్యోదయం । బీనజ్ఞానదెండ్లియాడువసురాజేంద్రుండువాలాయముక్ ॥ ౩౮॥

టీక॥ మాయామౌనియును- కపటమునీశ్వరుడును- అంత- అటుమీదట- కొంతదడవు- కొంతసేపు. ఆత్మధ్యాన-ప రమాత్మధ్యానమందలి, నిష్ఠాసమ్ముద్రా- చిన్ముద్రయొక్క, ఆయత్తంబున- ఆధీనముచేత- ఉన్నయట్లు- ఉన్నవానివలె- అల రిఒప్పినవాడై- అనగాచిన్ముద్రపట్టిసమాధియందున్నవానివలెనుండియనుట. కాంతారత్నముంబలుక, మంజువాణినికూర్చి పలికెను, ఏమనియనిన- లేమా - ఓమంజువాణీ- భామా-గిరికయొక్క, భావి- భవిష్యత్కాలమందలి- భాగ్యోదయంబు. శుభాత్మకప్రారబ్ధముయొక్క-వున్నతిని- మేమాంతరదృష్టిజూచితిమి- మేమజ్ఞానదృష్టిచేతచూచితిమి- వసురాజేంద్రుండు-

వసురాజశ్రేష్ఠుడు- వాలాయము- నిద్ధముగాను ఈగాడ్డా పెండ్లియాడును. ఈగిరికాదేవినివివాహమాడువాడు- అని పలికెననిసంబంధము॥

తే॥ రమణి యిట్టి కాంతాలోకరత్నమురచేసినవిధాతవసువుతో జేర్పదేని । వాతనిశ్శిల్పనిర్మాణ మధురసర్గా స్వభావమఖిలభువనప్రసాదకంబగుటయెట్లు ॥ ౩౯॥

టీక॥ రమణి ఓమంజువాణి-ఇట్టి ఇటువంటి-కాంతాలోకరత్నమునురచేసినవిధాత- స్త్రీజనరత్నమైనగిరికాదేవినిసా ష్టించినబ్రహ్మ వసువుతో జేర్పదేని- వసురాజుతోగూర్చకపోయినట్లాయెనేనిఅనియర్థము. కాంత- మ నోహరమైన- ఆలోక- ప్రకాశముగల- రత్నము- రత్నమురచేసినవిధాత - మాణిక్యమునుపుట్టించినబ్రహ్మ-వ సువుతో జేర్ప దేని- కాంచనముతోగూర్పకపోయెనట్లాయెనేనిఅనియర్థాంతరము. అతని- అబ్రహ్మయొక్క, నిసర్గ- స్వ భావమైన- మధురసగాఢస్వభావము- పంచభూతసృష్టిప్రభావము. అఖిలభువనప్రసాదంబగుటయెట్లు- సకలజగదలంకారమా టయేరీతిగాను. అనగాజానేరదనిభావము॥ శ్లో॥ అనఘుడమపిమాణిక్యం హేమాశ్రమయపేక్షతే అనియున్నదిగనుకమాణి క్యముబంగారముతో జేరక అలంకారముగాదని చెప్పినారు.

చ॥ నెలతలలో త్రిలోకనుత నిర్మలరూపకలాపధన్యయీ । కులగిరిరాజకన్యనృపకోటుల లో వసురాజమేటి యీ । య్యాఘుడునీలతాంగియు లతాంతముతావియుబోలి యేక మై వెలయగ కన్నులారగను వేడుక వేగమ మీకుగల్గడికక్ ॥ ౪౦॥

టీక॥ నెలతలలో- స్త్రీలలోపల- ఈకులగిరిరాజకన్య- ఈకోలాహలరాజపుత్రికయైనగిరికాదేవి- త్రిలోకనుత- లో కత్రయముచేతనుగొనియాడబడిన - నిర్మల- కలంకరహితమైన- రూప- రూపమనగా, (అత్యాప్యారోపనిత్యేప్య బాధనీ యైంగభూషితం। యదుద్భాసితమివాభాతి తద్రూపమితికథ్యతే) అని శాస్త్రప్రకారముగా వస్త్రాభరణగంధమాల్యాదు లచేత నలంకరింపబడకనే అలంకరింపబడినయట్లుండుట అట్టిరూపమనెడు కలాపముచేత ధన్య- కృతార్థురాలైనది. ఇక్కడ రూపమే అలంకారముగా గలదిగనుక అలంకారాపేక్షలేదని స్ఫురించుచున్నది. నృపకోటులలో - రాజసమూ హములలో-వసురాజుమేటి - వసురాజుసర్వోత్తముడు కాబట్టి- అయ్యాఘుడును- ఘనుడైనయావసురాజును - ఈలతాం గియు- ఈగిరికాదేవియును- లతాంతముదావియుబోలి- పుష్పంబును పరిమళంబును నేలాగునుండునోఆలాగున నే- ఏక మై- భేదములేక- వెలయగ- ప్రకాశించగా- కనులారగను వేడుక- కండ్లనిండుగాచూచు వేడుక- వేగమమీకుగల్గడిక- మీకుశీ ఘ్రముగానేగలుగబోవుచున్నది,

వ॥ అనినమ్మంద యాపసంబోధనంబునకిట్లనియె.

టీక॥ కపటయతి యీలాగనిపల్కగా నామంజువాణిసందేహముచేతనీలాగనిపలికెను.

ఉ॥ ఇన్నగరాజుజూడవసుధేశ్వరుడెన్నడువచ్చువచ్చియీ । కొన్నవతీవ్రజోంపములకో నకునెన్నడుడిగ్గుడిగ్గియీ । కన్నియకన్నులారగనుకంబునెన్నడుగాంచుగాంచితా । నెన్నడుగారవించుచెలులెన్నడుగాంతురభీష్టసంపదల్ ॥ ౪౧॥

టీక॥ ఇన్నగరాజుజూడ-యీపర్వతశ్రేష్ఠుడైనకోలాహలునిచూచుటకు-వసుధేశ్వరుడెన్నడువచ్చు-వసురాజెన్నడువ చ్చుచున్నాడు- వచ్చి- వచ్చినవాడై- యీకొన్నవతీవ్రజోంపములకోనకు ఎన్నడిగ్గు- కొత్తపూదీగెగుబురులుగల యీ కోనకునెన్నడుదిగుచున్నాడు- డిగ్గి- దిగినవాడై- ఈకన్నియక్- యీగిరికాదేవిని- కన్నులార- నేత్రానందమౌనట్లు గా- కుతుకంబున నెన్నడుగాంచు - మాపటముచేతనెన్నడుచూచుచున్నాడు- కాంచి - చూచినవాడై- తా నెన్నడుగారవించు- తానెన్నడుమన్నించుచున్నాడు, చెలులెన్నడుగాంతురభీష్టసంపదల్- చెలికత్తెలిష్టప్రాప్తినెన్నటికిబొందుచున్నారు-అనగా నిదిఅలభ్యమైనకార్యముగదాయనిభావము.

చ॥ అనిజవరాలువెండియు(ప్రియమ్మునసమ్మునిజూచియోతపో । ధనమణియీలతాంగివసుధావరునెన్నడుచెట్టవట్టునో । యనియనురక్తిపెంపుతోమునాడితిగాకశుభప్రసంగమం । గనకునాసంగగొంగుముడిగాదెభవద్వచనంబునావుడుక్ ॥ ౪౨॥

టీక॥ అని-యిట్లని-జవరాలు-మంజువాణి, వెండియు-తిరుగాను-ప్రియమ్మున- ప్రీతిచేత, అమ్మునిజూచి- ఆకపటయతిని జూచి- ఓతపోధనమణీ- ఓమునిశ్రేష్ఠుడా- యీలతాంగి- యీగిరికాదేవి- వసుధావరుని - భూనాయకుడైనవసురాజును-

ఎన్నడు పట్టవట్టువో యని ఎన్నడు పాణిగ్రహణము సేయువో కదా యని- అనురక్తి పెంపు మెయి నాడితి గాక- అనురాగాతిశయము చేత నంటిని గాక- భవద్వచనంబు- దేవరవారి యొక్క వాక్యము, అంగనకు- గిరికా దేవికి- శుభప్రసంగము- శుభసంగతిని, సంగ- ఇచ్చకొను- కొంగు ముడి గాదె- కొంగుముళ్లె గాదా- అనగా సిద్ధమయ్యున్న దే కాదా యనుట, నా తృషక్- అనిపలుక గా,

మ॥ లలనా యీ యెలనాగ పెండ్లి యగు కాలాయంబు చేదిక్షమా । తలనాథుండిదె నమ్మ
వేసినిజమంత్రప్రౌఢికప్పించు నా । నలనాసత్యసమానుఁ జూడుమని పంతంబొప్ప
మాయాజపా। కలనాదంబ ముఖ్యానిమానిదికళాకర్ణింపిప జ్ఞాయ్యతక॥ ౪౩॥

టీక॥ లలనా- ఓమంజువాణీ యీ యెలనాగక్ - యీ గిరికా దేవిని- చేదిక్షమాతలనాథుండు- చేదిభూమీశ్వరుఁడైన వసురాజు- వాలాయంబు- సిద్ధముగా- పెండ్లియగు- వివాహమాడున్నాఁడు, ఇదినమ్మ వేసి- యీమాటనమ్మకపోతివట్టా మొనేని, నల- నలచక్రవర్తితోడను- నాసత్య- అశ్విని దేవతలతోడను- సమాను, సౌందర్యమునను సమానుఁడయిన యా వసురాజును, నిజమంత్రప్రౌఢికప్పించు- నాయొక్క మంత్రప్రభావము చేతరప్పించుచున్నానని యర్థము. రహస్యలోపన ప్రౌఢి చేతరప్పించుచున్నానని యర్థాంతరము- చూడుమని- నా సావర్ణ్యము చూడుమని పలికి. పంతంబొప్ప- శపథము ఒప్పునట్టు గా- మాయాజప అబద్ధపుజపము యొక్క, ఆకలనా- జేయుటయనెడు, బంధము ప్పని- వ్యాజము పెట్టుకొని- వోని- ఆ ముసిశ్వరుడు, దిశలాకర్ణించి- దిక్కులాలించి- మజ్జాయ్యతక్- వజ్ఞాయనెడు ఆకర్షణోపయోగిమైన కట్టముపలుకగాను, ఇక్కడ శ్లో॥ సంధానకుశల ప్పేటకీ అనియున్నది గనుక యీ ధానకుశలత్వము చేత క్రీడాసఖునికి చేటత్వము సిద్ధించుచున్నది.

మ॥ ఇదిసంధింపగ వేళయంచు వసురాజేంద్రుండు నీరంధ్రనీ । రదవారప్రతిసీరవెల్వడిన
తారాధ్యకల్పక్షతా। ఛదనచ్ఛాశ్రికి బాసినిల్చెనెటకాక్ సారంగ రాగ భ్రమ
న్మదభృంగీరుతి వందిమాగధకథామాధుర్యముం దెల్పగక్॥ ౪౪

టీక॥ ఇదిసంధింపగ వేళయంచు- ఇది తారసించుటకు సమయమని విచారించి, వసురాజేంద్రుండు- వసురాజశ్రేష్ఠుడు- నీరంధ్ర- దట్టమైన- నీరదవార- మేఘసమూహము వంటి- ప్రతిసీర- తెరవలనుండి॥ ప్రతిసీ రాజవనికా స్యాత్తిరస్కరణీ చసా॥ అని అమరము. వెల్వడిన- నిర్గమించిన- తారాధ్యక్షతల్పక్- చంద్రునివలెనే, అలతాక్షతా- తీగెలయొక్క, ఆకులు వల్లనయిన, సంచ్ఛాదిక- ఆవరణమును- పాసి- వదిలి- అనగా మానుకునుపదచి పెట్టి- నిల్చెనెటకాక్- క్రీలయొక్క- యెదుటవచ్చి నిలిచెను, ఏలాగునసిన, సారంగ- తుమ్మెదలవిషయమయిన- రాగ- అనురాగము చేత- భ్రమత్- తిరుగుచున్న- మద- మత్తగొనియున్న, భృంగి- ఆడుతుమ్మెదలయొక్క, రుతి- ఝంకారమే- సారంగరాగ- సారంగనామక రాగమందు, భ్రమత్- సంచారము సేయుచున్న, మదభృంగీరుతి- మదించిన యాడుతుమ్మెదలయొక్క నాదము వంటి నాదముగలిగిన యీరాజేంద్రుల కునభేదాద్య వసాయము- వందిమాగధ- వందిమాగధ గేయములయిన- కథా- చరిత్రములయొక్క, మాధుర్యముం దెల్పగక్- మధురభావమును దెలియజేయుచుండగానునిలిచెనని సంబంధము.

సీ॥ తలిరుప్రాయమువానివలరాజునలరాజు నలరాజు దెగడుసోయగమువాని । పసిడిచాయలజాళ్లు బగడంబుజగ
డంబుజగడంబుగలమోవి సొగసువాని । దరుకు చెక్కులజాళ్లనిడుదలకెంపుసలు కెంపుపలు కెంపుల్లాలయు నవ్వోలు
కువాని। జికిలిచూపులవాన్ని సిరిమించుదొరయించుదొర యించుకాంచ నాంబరమువాని । నొయిబ్రుగలవాని మకుటకేయూరహార । కటకకుండలచాకచక్యములవానిఁ దమ్మిహజానిగని లేచియమితవినయ । సంభ్రమముడోప
నిలిచిరజ్ఞాతముఖులు॥ ౪౫ ౫౨

టీక॥ తలిరుప్రాయమువాని- లేతవయస్సు గలిగినట్టియు, వలరాజు- మన్మథుని- నలరాజు- నలచక్రవర్తిని- అలరాజు- అచంద్రుని- తెగడు- తిరస్కరించుచున్న, సోయగమువాని- చక్కదనము గలిగినట్టియు- పసిడిచాయ జాళ్లు- బంగారుపుకాంతి వంటి కాంతిసముదాయముగలిగినట్టియు- పగడంబు- పగడముయొక్క, జగ- శ్రేష్ఠమైన- డంబు- కాంతితోడ, జగడంబుగల- స్పర్ధగలిగిన- మోవి సొగసువాని- అధరోష్ఠముయొక్క సొగసు గలిగినట్టియు జగయనెడు పదమునకు, జగమెఱుంగు దాని జగ మెఱుంగు అని విజయవిలాసము. తరుకు చెక్కులజాళ్లని- తళతళమని మెఱయు చెక్కిళ్లు గలిగినట్టియు, కులుకింపు- సొగసైన- పలు కెంపు- తెంతకుపువింద ములయొక్క, పలు- అపరిమితములయిన- కెంపులు- అరుణకాంతులు- వానియు, వ్యాపించుచున్న- నవ్వువాని నవ్వ చిందుచుండునట్టియు, జికిలిచూపులవాని- తేటగలచూపులుగలిగినట్టియు- సిరిమించు దొరయనగా- లక్ష్మీదేవి చేతనతిశయించుచున్న శ్రీమహావిష్ణువు- అమ్మనయొక్క, యించు- స్వర్ణపర్ణము- దొరయించు- పోలు

గ జేయుచున్న- కాంచనాంబరము వాని- బంగారపు వస్త్రము గలిగినట్టియు, అనగా విష్ణు దేవుని పీతాంబరము వంటి కాంచనాంబరము గలిగినట్టియుయనియర్థము. ఒయిబ్రుగలవాని- తేజస్సుగలిగినట్టియు మకుటకిరీటము యొక్కయు, కేయూర- భుజకీర్తులయొక్కయు, హార- ముత్యాలహారములయొక్కయు, కటక- కడియములయొక్కయు, కుండల- కర్ణాభరణములయొక్కయు, చాకచక్యములవాని- తళతళకాయమానములయిన కాంతులుగలిగినట్టియు, అమ్మహీజానిక్- ఆవసురాజును- కని- చూచి, లేచి- మూర్ఛపన్నచోటినుంచి లేచినవారై- అజ్ఞాతముఖులు- స్త్రీలు- అమితవినయసంభ్రమము డోప- అపరిమితమయిన వినయమునతోందరపాటును గనుపించగా, నిలిచిరి- నిలుచుండిరి.

మ॥ క్షితిపాలోత్తముడంత సంతసమునం జేరంగ నేతెంచి చిం । తితకల్యాణసమృద్ధిగ స్తరు
చుసన్నిత్రముండు దీవింపగా । కుతుకస్మేరముఖారవిందుడయి కోరుల్ మీర నారీజనా
గ్రిణి జాంబూనదపీఠి భోత్పజలజప్రేంఖన్మరాళంబునక్॥ ౪౬

టీక॥ క్షితిపాలోత్తముడు- వసురాజు- అంత- అమిదట- సంతసమునం జేరంగ నేతెంచి- సంతోషము చేత దగ్గరగా వచ్చి, చింతితకల్యాణసమృద్ధిగ స్తరుచు- చింతిత- తలచుకోబడిన- కల్యాణ- శుభములయొక్క, సమృద్ధి- పరిపూర్తికి- అస్తు- అగుగాక యనియర్థము, తలచబడిన వివాహసమృద్ధియగు గాక యనిభావము. అనుచుక్- ఈలాగనిపలుకుచును, సన్నిత్రముండు దీవింపగా- మునివేషధారణ చేసియున్న శిష్యసఖుడాశీర్వదింపగాను, కుతుక- సంతోషయుక్తమయిన- స్మేర- నవ్వుతోగూడిన, ముఖారవిందుడయి- కమలసదృశమైన ముఖముగలవాడై- కోరుల్మీర- కోరికలతిశయించుచుండగా, నారీజన- గిరికాదేవి చెలికత్తెలచేత అర్పిత- సమర్పించబడిన- జాంబూనదపీఠి- సువర్ణమయమైన పీఠమందు- జలజ- తామరపువ్వుయందు, ప్రేంఖత్- తూగియాడుచున్న- మరాళంబునక్- రాజహంసనోయన్నట్టుగాను- భోత్పక్- ప్రకాశించెను- అనగా సువర్ణపీఠముమీదసుఖాసీనుడైయుండెననుట.

చ॥ అనుపమకాంతి వైభవసమన్వితుడా వసురాజు గాంచుప । [illegible]నిసరసాంతరంగమున
మించె వినూతనరాగకందళం । బ్బా[illegible]ళవత్కవాసనలనుత్కళికల్ విలసిల్లెనల్లన । ల్ల
ననిగుదెంపుమోదవ[illegible]తుల తడముత్తులు మ్మెదల్॥ ౫౪ ౪౭

టీక॥ అనుపమకాంతి వైభవసమన్వితుక్- కాంతియనగా లావణ్యాదులను- ప్రకాశంబును- మొత్యములోదిరిగెడునీరువలెనవయవములయందు ప్రకాశించునదిలావణ్యమనిపించుకొనును, అనుపమ- సమానరహితమయిన- కాంతి వైభవ- లావణ్యసంపదతోడ- సమన్వితుక్- కూడుకొనిన- అవసురాజుక్- ఆవసురాజునెడు- అనుపమప్రభోశసంపదతోగూడిన యా వసురాజునగామూర్తిని- ఇక్కడవసువులనగాకిరణములు వాటికి రాజుగావున వసురాజనసూర్యపరముగావిచారింపవలెను. కాంచు- చూచుచున్న- పద్మిని- పద్మినీజాతిస్త్రీయైన గిరికాదేవియనెడు పద్మలతయొక్క, సరసాంతరంగమున- సరసమైనహృదయమనెడి జలయుక్తమైన అంతస్థితకందమందు- అనగా మూలదుంపయందు, వినూతన- అభినవమైన- రాగకందళంబు- అనురాగాంకురము నెడు అభినవారుణాంకురము, మించె- అతిశయించెను, అఖండ, సంపూర్ణమయిన, వాసనలు- అనగా నాస్తికభావములయిన రోమాంచకంపస్వేదాదికములనెడు ఖండసౌరభములు, ఒనరె ఒప్పెను- యిక్కడనఖండవాసనాజన్యములయిన సాత్త్వికభావములనుయఖండవాసనలని చెప్పినాడుగనుక జన్యజనకములభేదోపచారమని తెలియవలెను. ఉత్కళికల్ విలసిల్లె- ఉత్కళికలనగా శంకామూయాదిసంచారీభావములని చెప్పవలెను, ఉత్కళికయనగా ఔత్సుక్యమనెడు సంచారీభావమునకు బహువచనము చెల్లదశ్శృంగారరసమందుప్రయోగింపవగిన సంచారీభావములు తెలియబడుచున్నవి. శంకాసూయాభయగ్లానిర్వ్యాధిశ్చింతాస్మృతిర్ధృతిః । ఔత్సుక్యవిస్మయా వేగా బ్రీడో న్మాద స్సతా స్తథా । నిషాదో జడతా నిద్రా దావహిత్థా భ్రాపలంవ్యృతిః॥ ఇతిభావాః ప్రయోక్తవ్యాః శృంగారే వ్యభిచారిణః యనునిభావములు, లేక ఉత్కళికలనగా తరంగములు గనుక తరంగవ్యక్తములయిన సంచారిభావములును ఉత్కళికలనంబడుచున్నవనివిచారించవలెను- యిట్టి ఉత్కళికలనెడు ఉత్కళికలయిన గాఢ్రగతములయిన మొగ్గలువిలసిల్లెను యిక్కడ పుత్కళికవలెనే పుత్కళికలు యనగా తరంగములవలెనే సంచారీభావములు చూడబడుచున్నవి యేలాగునని సముద్రమందుతరంగములువృద్ధించుచు లీనమౌచునుండినటై అసముద్రముసను పుత్కళికమునుజేయుచునుమలతన్యాయాపత్యమును బొందుచున్నప్రకారముగావ ద్రిచునోఅప్రకారము గానే స్థాయి భావమైనరతియందు సంచారిభావములైన శంకాసూయాదులవ ద్రించుచు అస్తమయభావమును తమ్ముమిదాకి కుచుండున్న వైతరాత్మకత్వమును బొందుచున్నవనివిచారించవలెనిందుకు శ్లో॥ ఉన్మజ్జంతి న్మజ్జంతి స్థాయిన్యల్లోలా స్సాయదార్ణ వే । తస్థోత్కిర్ష ద్వవిత

ర్వాణతియును లతోఽపరాత్రిపతానపి॥ తదాస్థాయిని నిగ్నస్నాతస్మన్నాన్యభిచారిణః। వ్యధ్య తిస్థాయునస్వాంశ్చ తత్రయాంతిరసా త్మతాం ॥ అని చెప్పబడియున్నది. అల్లనల్లనిగుడెంబు మోహతరళస్థితులై తనుజాఘ్రపు మ్మదల్ ప్రమోదితరళస్థితులై గ్రహమోదము నగా హర్షము నైనసంచారిభావము. (హర్షోఽమనస్సను ల్లాసో దేవీగురుమహోత్సవాత్ప్రసాదాచ్ఛ్రీ ముఖసంగాచ్ఛ భవేదిష్టార్థలాభతః॥) అని యున్నది గనుక హర్షముచేత చంచలస్థితిగలిగినవై, తరళతమకము చేత నూల్పులు మ్మదల్ వీక్షణములనెడు భ్రమరములు అల్లనల్లనిగుడెక్ అనటంచుటప్రసరించెను నల్లనల్లనగా నీలప్రకారమని చెప్పవచ్చును. ప్రకారే గుణవచనస్య కునెడు పాణినిసూత్రము చేతద్విర్భావము, ప్రకృతివద్విక్షృతిః అనునన్వయభట్టాచార్యుడు, ఇక్కడ శ్లిష్టసామయువరూపాలంకారము. ఇక్కడ రసపరిచారము సేయబడుచున్నది. భావమనగా మనోవికారము. వికారో మానసో భావః. అని అమరము. భావము సజాతీయములైన విజాతీయములైన కాంతిరాసక్తిచేతను విజాతీయములైన వ్యభిచారిభావముల చేతను కొట్టుపడక సజాతీయవిజాతీయములను స్వస్వరూపముగ చేయుచు అనుభవపర్యంతము నిలిచియుండెనే నిస్థాయిభావమనిపించుకొనును॥ శ్లో॥ సజాతీయైర్విజాతీయైరతిరస్కృతమూర్తిమాన్। యావద్రసం వర్తమానస్స్థాయీభావ ఉదాహృతః॥ విరుద్ధైరవిరుద్ధైర్వాభావైర్విచ్ఛిద్యతే న యః॥ ఆత్మభావం నయత్యన్యాన్ స్థాయీ వలనవగొకరిపో రతియనగా సంభోగవిషయమైన యిచ్ఛావిశేషము, ఇదేయనుభవ్యము॥ క॥ తనయుబుబుద్ధిమును సితరేతరసంబంధేచ్ఛ నెలమిదలకొనగా దావ్యపదమతిదిప్యముటర్యం గా। రతి సజ్ఞబడుతమనమురతియనబరగుక్॥ రతియనెడు స్థాయిభావమునకు నుత్పత్తికారణము విభావమనిపించుకొనును। శ్లో॥ విభావః కథ్యతే తత్ర రసోత్పాదనకారణం॥ రసమనగా రతియని తెలియవలెను. ఆవిభావము ఆలంబనమనియు ఉద్దీపనమనియు రెండు తెఱగులైయుండును. ఆలంబనమనగా రత్యాదులకు విషభూతులైన నాయికానాయకులు ఉద్దీపనమనగా రూపయౌవనలావణ్యాదిగుణములును, హావభావాదిచేష్టలును, నూపురాంగదాద్యలంకారములును, మలయానిల చంద్రచందనాది తటస్థములును, ఇట్లు నాలుగువిధములుగలదైయుండును॥ శ్లో॥ ఆలంబనం తు రత్యాదేర్విషయో నాయికా విభా। ఉద్దీపనం తదుత్కర్షహేతుస్స్యాచ్చతుర్విధః॥ ఆలంబనగుణాశ్చైవ [illegible]చేష్టాతదలంకృతిః। తటస్థాశ్చేతి విజ్ఞేయాశ్చతుర్ధోద్దీపనక్రమాః॥ ఆలంబనగుణో రూపయౌవనాదిరుదాహృతః। తచ్చేష్టా యౌవనోద్భూతహావభావాదికా మతాః॥ నూపురాంగదహారాది తదలంకరణం మతం। మలయానిలచంద్రాద్యాస్తటస్థాః పరికీర్తితాః॥ శృంగారచేష్టలు పదునొకొండువిధములైయుండును॥ శ్లో॥ హావో భావశ్చ హేలా చ మాధుర్యం ధైర్యమిత్యపి। లీలా విలాసో విచ్ఛిత్తిర్విభ్రమః కిలికించితం॥ మోట్టాయితం కుట్టమితం బిబ్బోకో లలితం తథా। కుతూహలం చ చకితం విహృతం చ హసితం తథా॥ ఏవం శృంగారచేష్టాస్స్యుః కష్టాదశవిధా మతాః॥ హృదయస్థితమైన రతిని నభివ్యక్తము సేయుచున్న భ్రూవిక్షేపకటాక్షాదికము అనుభావమనిపించుకొనును॥ శ్లో॥ భ్రూవిక్షేపకటాక్షాదిర్వికారో హృదయస్థితః। భావం వ్యనక్తి యస్సోయమనుభావ ఇతీరితః॥ పరగతములైన సుఖదుఃఖముల యొక్క భావనచేతనైన అంతఃకరణము యొక్క తన్మయీభావము సత్త్వమనిపించుకొనును. సత్త్వేన నిర్వృత్తాస్సాత్త్వికాః॥ క॥ పరగతసుఖదుఃఖాదుల। నరయగ భావించియట్టులరుట సత్త్వ। స్ఫురణము తద్భవభావము। లరయగ సాత్త్వికములయ్యెనది యెట్లన్నన్॥ శ్లో॥ స్తంభప్రళయరోమాంచాస్స్వేదో వైవర్ణ్యవేపథూ। అశ్రువైస్వర్యమిత్యష్టౌ సాత్త్వికాః పరికీర్తితాః॥ రతికి సహకారులైన నిర్వేదగ్లానిశంకాదులు వ్యభిచారిభావములనిపించుకొనును॥ శ్లో॥ ఏకత్రైవ యతా భావా వర్ణ్యంతే వ్యభిచారిణః। తఏవాన్యత్ర సంచారాత్సంచారిణ ఇతీరితాః॥ క॥ అహరహమురసోత్పత్తికి। సహాయభావంబులై మసంచారులగుక్। మహిఁ నవిముప్పదిమూడై। మహితములగు వీనిక్రమము తేర్పరతుక్॥ నిర్వేదశ్రమదైన్యజాడ్యనిద్రాశంకాధృతిగర్వాసంగచపలతాదులైన సంచారిభావములు ముప్పదిమూడని తెలియవలెను. ఇది స్థాయిభావవిభావాదుల నిరూపణము. రతియనెడు స్థాయిభావమునిర్గమములైన యాలంబనోద్దీపనవిభావములచేత నుత్పత్తి పొందినదై కార్యములైన యనుభావముల చేతను సాత్త్వికభావముల చేతను నభివ్యక్తి నొందినదైన సహకారులైన సంచారిభావముల చేత పుష్టినొందినదై యాస్వాద్యమానమగుచున్న శృంగారమనిపించుకొనును. భరతసూత్రము. విభావానుభావవ్యభిచారిసంయోగాద్రసనిష్పత్తిః। విభావానాం రసస్య చ కార్యకారణభావలక్షణసంబంధః॥ తదానభావానాం రసస్య చ జ్ఞాప్యజ్ఞాపకభావలక్షణసంబంధః ఏవం చ్చైతాదృశాత్సంయోగాద్వ్యభి। క్రమముత్పత్తిజ్ఞప్తిః పుష్టిశ్చ భవతీతి॥ శ్లో॥ విభావైరనుభావైశ్చ సాత్త్వికైర్వ్యభిచారిభిః। అనీయమానస్స్వాదుత్వం స్థాయీభావో రసస్మృతః॥ క॥ ఫలితకంబులుగలపిన। నిలువగు సలిలము రసాయనంబగు పగిదిన్। లలితవిభావాదులచే। నలఘుతరస్థాయిభావమమరున్ రసమై॥ శ్లో॥ యథా హి తంతవో వేమతురియాదిభిరన్వితాః। పటాత్మనా పరిణతాః పటవాచ్యా భవంతి తే॥ తథైవ స్థాయినో భావవిభావాదిభిరన్వితాః। రసాత్మనా పరిణతాః రసవాచ్యా భవంతి తే॥ ఇక్కడ అనుపమకాంతియనునీపద్యములో గిరికాపరమైనయ

ర్థమందు సంపూర్ణమైనశృంగారరసమును జెప్పినాడు. కాంతియుద్దీపనభావము. వసురాజు ఆలంబనవిభావము. సరసాంతరంగమును మించె వినూతనరాగకందళంబనగా ననురాగయుక్తమైన యంతరంగమునందు ఆయనురాగము పూర్ణమయ్యెననుట. అనురాగమనగా రతియనెడి స్థాయిభావము. కందళపదము అపరిపూర్ణత్వమును దెలుపుచున్నది, వినూతనపదము స్పష్టార్థము- మించెననెడిపదము పూర్ణత్వమును దెలుపుచున్నది. అపరిపూర్ణమై తేస్థాయిభావమనియు పరిపూర్ణమై తే రసమనియు గ్రహించవలెను. అఖండవాసవనగా సాత్త్వికభావములు- ఉత్కలికలనగా సంచారీభావములు - చూపులనగా ననుభావములు, ఈరీతిగా విభావానుభావసాత్త్వికసంచారిసముల్లసితమై స్థాయిభావమైనయనురాగకందళము సంపూర్ణమైన శృంగారరసమని గ్రహించవలెను- రసవిచారము తెలియజేయునిమ్మెడల పద్యార్థము తెలియదుగనుక విపులముగా టీకచేయబడెను.

చ॥ తొలుదొలుతన్ విలోలగతి తొంగలిఱెప్పలసానికర్ణకుం। డలరుచిధాళధళ్యముల
డావునసల్లనబొంచిమించుతై। వెలువడిపూర్ణచంద్రుపయి వెన్నెలతుల్గులచాలు
ద్రావులీ। లలవిభుమీదద్రావె నవలానవలాలితదృష్టిజాలముల్॥ 48

టీక॥ నవలా-గిరికాదేవియొక్క, నవలాలితదృష్టిజాలముల్-నూతనవిలాసముగలవీక్షణసమూహములు, తొలుదొలుతన్-ముందుముందుగా- విలోలగతి-ఆసక్తిచేతను చంచలత్వముచేతను అనియర్థము. లోలశ్చలసతృష్ణయోః- అనివిశ్వము. తొంగలిఱెప్పలవాని-విప్పగలకను ఱెప్పలయందుకొంచెము సేపునిలిచి- కర్ణకుండల-చెవులకమ్మలయొక్క, రుచిధాళధళ్యముల- దళదళకాంతులయొక్క, డావునసల్లనబొంచి- చెంతను తిన్నగా గొంతసేపునిలిచి- యీచెప్పుటచేత కర్ణాంతవిశ్రాంతనేత్రాంతత్వము స్ఫురింపుచున్నది, మించినవై- అతిక్రమించినవైయనియు మెఱుపుతీగెలవంటివైయనియును అర్థము, వెలువడి- బయలుదేరి- పూర్ణచంద్రుపయి వెన్నెలపల్గులచాలు ద్రావులీల - సంపూర్ణచంద్రునిమీద చకోరపక్షిశ్రేణివ్రాలినట్టుగానే- విభుమీదద్రావె - వసురాజుమీదప్రవేశించెను, అనగా నీపద్యార్థమందు లజ్జాతిశయము స్ఫురింపుచున్నదిగనుక ముగ్ధయని తెలియవలెను. ఉదయద్యౌవనా ముగ్ధాలజ్జావిజితమన్మథా॥ లజ్జయనునది సంచారిభావము. చేతస్సంకోచనం వ్రీడానంగతాగస్తథాదిభిః - అనిచెప్పబడియున్నది. నవలాయనునది దేశ్యపదముగనుక ప్రాస్యము రాలేదు. దీర్ఘాణాం హ్రస్వస్స్యాన్న దేశ్యపదేన చైకమప్లేపి-అనిశబ్దానుశాసనసూత్రము,

క॥ వసుధాసుధాంశుబొడవుచు। వెసమఱలుచుమఱలిమగుడవెడలుచుఁజెలినా।
లసమానదృష్టిజాతము। లసమాంబకుచిత్రశరములై విలసిల్లెన్॥ 49

టీక॥ వసుధాసుధాంశుబొడవుడు- భూలోకచంద్రుడైన వసురాజునగ్రమ్ముచును- వెసమఱలుచు- వెంటనేమళ్ళుచును. మరలి- మళ్లినవై, మగుడవెడలుచు- తిరుగారాజుమీదికివెళ్ళుచును, లలనా - గిరికయొక్క, లసమాన- ఒప్పుచున్న-దృష్టిజాతములు- వీక్షణసమూహములు, అసమాంబకు-మన్మథునియొక్క, చిత్రశరములై విలసిల్లెన్- గమనాగమనములు సేయుబాణములై విలసిల్లెను.

చ॥ వనజదళాయతాక్షి నిడువాలికచూపుల నిమేషవృత్తి నాఘనుపకంబుపైబొలసి కాంతదదీక్షణజాలకంబుపై। కొనినత్రపాబ్ధిగ్రుంగియును గోరికక్రమ్మఱగూడదారుమో। హనగుణశక్తినివ్వటిల నవ్వలరాయని నేర్పుపెంపునన్॥ 50॥

టీక॥ వనజదళాయతాక్షి-తామరతులతేకులవలె విశాలములైన నేత్రములుగల గిరికాదేవియొక్క- నిడువాలికచూపు-మిక్కిలిపొగసైనవీక్షణము, అనిమేషవృత్తిన్-ఱెప్పపాటులేనివృత్తిచేతననియును - అనిమేషమనగా మీనముగనుక మీనవృత్తిచేననియుయర్థము- అఘనునవకంబుపైబొలసి - ఆవసురాజుయొక్క చక్కదనముమీదప్రసరించియనియును, ఘనుడనగా మేఘుడును కంఅనగా నుదకంబునుగనుక ఆమేఘునియొక్క అభినవోదకము మీద వ్యాపించియనియును అర్థము. కాంతమనోహరమై, తత్- ఆవసురాజుయొక్క, ఈక్షణజాలకంబు- వీక్షణసమూహమనెడు-జాలకంబు- అనగావలవు- పైకొనిన-మీదనావరించగాననియర్థము, త్రపాబ్ధిగ్రుంకియును- లజ్జయనెడుసముద్రమందు మునిగినదైయును - మోహనగుణశక్తి-సమ్మోహనగుణసామర్థ్యముచేత- నివ్వటిల్ల- అతిశయించుచున్న - అవ్వలరాయని - ఆమన్మథునియొక్క, నేర్పుపెంపునన్- నిపుణత్వాతిశయముచేననియును - మోహనగుణశక్తినివ్వటిలు - గుణమనగాత్రాడుగనుక మోసవుచ్చునట్టి - వలలత్రాటియొక్క-సామర్థ్యముతోడనతిశయించుచున్న, అవ్వలరాయని- వలలరాయడైనయాబెస్తవానియొక్క. నేర్పుపెం

త్వనక్-నిపుణత్వముచేతఁ నియనుఅర్థము. కోరికగ్రమ్మఁగూడబారు- అభిలాషచేతతిరుగావురికొనుననియర్థము. అనగా గిరికాదేవియొక్క చూపు వసురాజుచక్కదనముమీదవ్యాపించుచుండగా వసురాజున్నూచూచువరకు గిరికాదేవిసిగ్గుపడి చూపుత్రిప్పినదైనమ్మథోద్దీపనముచేత తిరుగాచూచెనని తాత్పర్యము. ఇందులోగిరికాదేవియొక్క లజ్జయును మదనవికారంబును సమానంబులుగా జెప్పుటవలన మధ్యాస్వమున్సూచింపుచున్నది. సమానలజ్జామదనామధ్యా- అనిలక్షణము.

తే॥ కౌతుకముపూని యొండొరు గాంచదివురు । చంచలాక్షికి బతికి నేత్రాంచలములు।
గూర్చెవలరాచయొజ్జ గోర్కులుదలిర్ప। నదిగదా భావిశోభనవ్యంజకంబు॥ ౫౧

టీక॥ కౌతుకముపూని- అభిలాషపడి- నొండొరు గాంచదివురు- పరస్పరవిలోకనము సేయుటకుద్యుక్తమైనమన్న- చంచలాక్షికి- గిరికాదేవికిని- పతికి- వసురాజునకును- వలరాచయొజ్జ- మన్మథుడనెడు ఉపాధ్యాయుడు- కోర్కులుదలిర్ప- కోరికలు చేకూరునట్లుగా- నేత్రాంచలములుగూర్చె- క్రేకంటిచూపులను జతకూర్చెను- అదిగదా- అదేకదా- భావిశోభనవ్యంజకంబు- అనగా నేత్రశబ్దము వస్త్రమందు వర్తించుచున్నదిగనుక నేత్రాంచలములుగూర్చుటయన్నది వస్త్రాంచలసంయోజనరూపమైన భావికాదుల శుభసూచకమని గ్రహించవలెను. వస్త్రాంచలసంయోగమనగా పెండ్లికాలమందు వధూవరులయుత్తరీయపు కొంగులు రెంటినుగూర్చి వేసెడుబ్రహ్మముడి. అనుపమకాంతియనెడు పద్యము మొదలుకొని యీపద్యముతుదిగాగల యైదుపద్యములలో గిరికాదేవికి బ్రథమానస్థమైన నయనోత్సవమును జెప్పినాడు.

సీ॥ కనుగలవింటజోక్కపుచవుల్వుట్టించి నారిచేవిభ్రమోన్నతులుపెంచి। తమ్మితూపునగసోదగ్రతసవరించి కంకేళి
ప్రబలరాగంబునించి। మెలమావిగేలంటి మెలమిమీరగజేసి విరవాదినూష్మాభివృద్ధి నెరపి। కలువచేదమిపెంపువె
లయించి చిగురాకు మొనలనాకులపాటు మొనయజేసి। యసమశరవీరపుంగవుడాత్మసాధ। నములనన్నింటి చే
జూపికమిచిపోటు। గంటిదూరినరీతివాల్గంటిమనము। నవనిపతిచిత్తమునుదూరెనాక్షణమున॥ ౫౨

టీక॥ కనుగలవింటజోక్కపుచవుల్వుట్టించి- కనుగలవిల్లనగా కణువులకద్దముండెడుగుంటకన్నులనిపేరుగనుక, అవిగల చెఱుకువిల్లు- ఆచెఱుకువింటిచేతను- చవుల్వుట్టించియనగా ప్రేమబుట్టించియనియర్థము. ప్రేమలక్షణము- సప్రేమాయన్మిథోర్యూనోర్నిరూఢంభావబంధనం. అనిబహువచనమతిశయద్యోతనార్థము. అనగా చవులకాస్పదమైనసాధనముచేత చవులుపుట్టించినాడనుట. చెఱుకుతుంటలుతీపుగలవనిభావము. కనుగలవిల్లనగా జాగరూకమైనవిల్లనియును విచారించవలెను. నారిచేవిభ్రమోన్నతులుపెనచి- తుమ్మెదనారిచేత భ్రాంత్యతిశయములను పెనగొనిజేసియనియర్థము. భ్రాంతియనునది మోహమనుసంచారిభావమునకనుభావము. (మోహస్తుమూర్ఛనంభీతిర్దుఃఖచ్లేశానుచింతనైః॥) విభ్రమోన్నతులుగల సాధనముచేతవిభ్రమోన్నతులుపుట్టించినాడనుట. తుమ్మెదలుభ్రమణముగలవనిభావము. తమ్మితూపునగసోదగ్రతసవరించి- రసమనగానను రాగము. అరవిందబాణముచేతనను రాగాతిశయముగలుగచేసియనియర్థము. రసోదగ్రతగల సాధనముచేత రసోదగ్రత్వముగలుగజేసినాడనుట. అరవిందము మకరందరసముగలదనిభావము. కంకేళిప్రబలరాగంబునించి - కంకేళియన్నగా అశోకము - అశోకపుష్పబాణముచేత రాగాతిశయమును పూరించియనియర్థము. ప్రబలరాగముగల సాధనముచేత ప్రబలరాగమునునించినాడనుట. రక్తాశోకపుష్పము మిక్కిలిరక్తిమగలదనిభావము, రక్తాశోకముమన్మథవృద్ధికరమని శాస్త్రము. (పరిసూనక్తైరసోకస్తు శ్వేతోరక్తఇతిద్విధా। బహుసిద్ధికరశ్శ్వేతోరక్తోత్రస్మరవర్ధనః॥) అనియెలమావిగేలంటిమెలమిమీరగజేసి- చూతకుసుమబాణముచేతహస్తమునుస్పృశించి యుత్సాహమతిశయించునట్లుగాజేసియని యర్థము. కేలంటియెలమిమీరజేయు సాధనముచేత కేలంటియెలమిమీరజేసినాడనుట. చూతము కేలనంటితే పుష్పించుచున్నదని భావము. విరవాదినూష్మాభివృద్ధినెరపి- విరవాదియనగా నవమల్లిక. నవమల్లికాబాణముచేత సంతాపాతిశయము ఘటింపజేసియనియర్థము. సంతాపమనునది చింతయనుసంచారిబావమునకనుబావము. (ఇష్టాధిగమాధ్యానం చింతా శూన్యత్వ తాపకృత్॥) ఊష్మాభివృద్ధిగలసాధనముచేతనూష్మాభివృద్ధినిఘటింపజేసినాడనుట. (గ్రీష్మఊష్మకం, అనిఅమరము) విరవాదుగ్రీష్మర్తువందు వృద్ధిబొందుచున్నదనిబావము. కలువచేదమిపెంపువెలయించితమియనగా నౌత్సుక్యమునీలోత్పలబాణముచేత నౌత్సుక్యాతిశయమును ప్రకటముచేసియనియర్థము. ఇదియాంధ్రసమాసము. ఇక్కడ నౌత్సుక్యమనునది సంచారిబావము. (కాలాక్షమత్వమౌత్సుక్యంమనస్తాపత్వరాదికృత్॥) తమిపెంపుగల సాధనముచేత తమిపెంపువెలయించినాడనుట, తమియనగా రాత్రి. (రజనీయామినితమీ, అనిఅమరము.) కలువలు రాత్రియందు వికసించునట్టివని బావము. ఇక్కడమిశ్రసమాసము. చిగురాకు మొనలనాకులపాటు మొనయజేసి- చిగురాకులనెడిమొనలుగల ఆయుధములయొక్కయు

వలచేత- ఆకులపాటనగా వ్యాకులత్వమును బొంది యనియర్థము. వ్యాకులత్వమనగా చాపల్యమనెడి సంచారిభావము. (చాపలత్వనవస్థా రాగద్వేషాదిసంభవం-) ఆకులపాటునకుహేతువైనసాధనముచేత నాకులపాటునొందించినాడని చిగురుటాకు మొనలచేత వెలపటిఁ టాకులు రాలుచున్నవనిభావము. అసమశరవీరపుంగవుడు- మన్మథుడనెడు వీరపురుషశ్రేష్ఠుడు- ఆత్మసాధనములనన్నింటి చేజూపి- తనయాయుధములెన్నిగలవో అన్నిటిచేతను బహుశూరత్వమును గనుపరిచి- మించి- ఆక్రమించి- పోటుగంటిదూరినరీతి- పొడిచితీసి పోటుగంటిలో దూరినట్లుగానే- వాల్గంటిమనమును- గిరికాదేవియొక్కమనస్సందును- అవనిపతిచిత్తమును- వసురాజుయొక్కమనస్సందును- దూరెనాక్షణమున- తత్క్షణమందే ప్రవేశించెను- అనగా గిరికాదేవియును వసురాజును నొకరినొకరుచూడగానే మన్మథుడు తనసాధనముచేతను తపనముబుట్టించి వెంటనే తానును వారిహృదయములయందు ప్రవేశించెనని ఫలితార్థము.

క॥ ఆరాజవదనహృదయము। నారాజవరేణ్యుతలపునారసి మృదుగం।
భీరతరవచనరచనా। పారీణతమంజువాణి పలికెన్ బ్రేమన్॥ ౫౩

టీక॥ ఆరాజవదనహృదయము- ఆగిరియొక్కమానసంబును ఆరాజవరేణ్యుతలపును- ఆవసురాజుయొక్కసంకల్పంబును- అరసి- విచారించి- మృదు- చల్లనైన- గంభీరతర- గూఢార్థయుక్తమైన- వచనరచనాపారీణత- వాక్యరచనయందలిసామర్థ్యముచేత- మంజువాణి- మంజువాణియనెడు గిరికాదేవిచెలికత్తియ- ప్రేమన్- ప్రీతిపూర్వకముగా- పలికెన్- వచించెను, యేమనియనిన.

సీ॥ నేడుగామాకనిందితపర్వసామగ్రి సవరించెనీరాక కువలయేశ । నేడుగామాతమోనివహంబులడచెనీయాలో
కమహిమలోకైకమిత్ర। నేడుగామాకునిన్నియుగూర్చెనభిమతార్థములు నీసన్నిధి రాజరాజ। నేడుగామాకు
మానితసౌమనస్యంబులొసగెనీపాదాప్తి వసుధరేంద్ర। సురభిచరితునిన్నుచ్చోభజింప। గాఁగలిగెగానసఫల
తాకలితమైన। కొలసెమదీయకాంతారాగలక్ష్మి యింక। దరమె మాచిరభాగ్యకరిమబొగడ॥ ౫౪ ※

టీక॥ కువలయేశ- కువలయమనగా భూవలయము, భూవలయమునకీశుడవైనవాడా, నీరాక- నీయొక్క ఆగమనము, నేడుగామాకు - నేడుగదామాకు, అనిందితపర్వసామగ్రి - నిందితముగానియుత్సవసామగ్రిని, సవరించె - చక్కపరిచెనని యర్థము, అనగా నీరాకమాకు యోగ్యమైనపండుగయైవున్నట్లుగా జేసెననుట. కువలయమనగా కలువ- కలువలకు రాజవయిన చంద్రుడా, నీరాకయనగా పున్నము మాకు అనిందితమైనపర్వకాలమును ఘటింపజేసెననియర్థాంతరము, లోకైకమిత్ర- ఓయి సర్వజనముఖ్యాప్తుడా, నీయాలోకమహిమ- నీయొక్క దర్శనప్రభావము, నేడుగా- నేడుగదా, మాతమోనివహంబులడచె. మాయొక్క అజ్ఞానసమూహములను బోగొట్టెనని యర్థము, లోకైకమిత్రయనగా లోకబాంధవుడవయిన యో సూర్యుడా, నీయాలోకమహిమయనగా- నీప్రకాశమహత్త్వము, అంధకారపటములణచెనని యర్థాంతరము. రాజరాజ- ఓరాజాధిరాజ, నీసన్నిధి- నీసన్నిధానము, నేడుగామాకు - నేడుగదామాకు, అన్నియుగూర్చెనభిమతార్థములు- అభీష్టవస్తువులన్నిటిని సమకూర్చెనని యర్థము, రాజరాజనగా కుబేరుడు. రాజరాజోధనాధిపః, అనియమరము. ఓయి కుబేరుడా నీసన్నిధియనగా శ్రేష్ఠమైననిధి- కనకాద్యర్థములన్నిటిని సమకూర్చెననియర్థాంతరము. అర్థోభిధేయరైవస్తు ప్రయోజననివృత్తిషుఅనిఅమరము. వసుధరేంద్ర - వసునామధేయుడవయిన భూమీంద్రుడా, నీపాదాప్తి- నీచరణప్రాప్తి, నేడుగామాకు - నేడుగదామాకు, మానితసౌమనస్యంబులొసగె - స్వస్థచిత్తతలనిచ్చెననియర్థము. వసుధరేంద్రమనగా కాంచనగిరీంద్రముయొక్కడవనుననగా కాంచనంబును, ధరేంద్రమనగా పర్వతేంద్రంబుననితెలియవలెను. ఓయి కాంచనగిరీంద్రుడా- నీపాదాప్తియనగా నీప్రత్యంతపర్వతప్రాప్తి - పాదాఃప్రత్యంతపర్వతాః - అనిఅమరము ॥ మానితసౌమనస్యంబులొసగెననగా పూజితములైన దేవత్వములనిచ్చెననియర్థాంతరము, ఇంతవట్టుకునాలుగుపాదములయందును ప్రకృతాప్రకృతశ్లేషము- సురభిచరితుడనినిన్నుచ్చోభజింపగాగలిగెగాన- పరిమళించుచున్న చరిత్రలుగల నిన్ను యిక్కడ సేవించగలిగెనుగనుక, సురభిఘ్రాణతర్పణః - అనిఅమరము. మదీయకాంతారాగలక్ష్మి- మాగిరికాదేవియొక్క రాగలక్ష్మియనగా ననురాగసంపద, సఫలితాకలితమైవెలసె- సఫలమైనదై ప్రకాశించెననియర్థము, సురభియనగా వసంతర్తువు- వసంతపుష్పసమయస్సురభిః - అనిఅమరము. వసంతమయచరితముగలవాడవయిన నిన్నుభజింపగలుగుటచేత మాయొక్క కాంతారవనంబుల లక్ష్మియనగా వృక్షసమృద్ధిఫలసహితమైనదనియర్థాంతరము, కాంతారమనగా వనము, ఇంకదరమె మాచిరభాగ్యగరిమబొగడ- ఇకమీదమా గిరికయొక్క శాశ్వతమైన భాగ్యాతిశయమును పొగడ యాడశక్యమా.

సోమకవి చేసిన విద్వజ్జనరంజనీ వ్యాఖ్యయందు - భవదభినివర్ణ్యమానసయనగా - నీయొక్క వర్ణింపఁబడుచున్న మనస్సుగలదని యర్థము, వ్రాసినాఁడు గనుక నావ్యాఖ్యానప్రకారముగానే టీక రచియింపఁబడినది.

చ॥ అనఁ జనభర్త వల్కె మునివిశ్రుతవిదితాతనుమంత్రజాలుని । మ్మునిఁ గొనియాడ శక్యమె సమజ్జ్వలరూపకలాపమై మమీ । యనుగువయస్య గాంచు సుకృతాతిశయంబు వడిలీల గూర్చెనీ । యఘటితంబు మాకుఁ బరమాప్తుఁడు గాఁడె మునీంద్రమాత్రుఁడే॥ 60 *

టీక॥ అనన్ - మంజువాణి యిట్లని పలుకఁగా - జనభర్త వల్కెన్ - వసురాజు పలికెను. ఏమనియనిన - ముదితా - ఓమంజువాణీ, విదిత - తెలియఁబడిన - అతను - అధికమైన - మంత్రజాలున్ - మంత్రసముదాయము గలిగినవాఁడని యర్థము, విదితమైన యాతనుమంత్రజాలమనఁగా మన్మథమంత్రకలాపము గలవాఁడని యర్థాంతరము, ఇమ్మునిఁ గొనియాడ శక్యమే - ఈమునీశ్వరుని స్తోత్రము సేయను లవియగునా, అనఁగా నలవిగాదనుట. ఏమనిన - సముజ్జ్వలరూపకలాపమైన - సముజ్జ్వల - మిక్కిలి ప్రకాశించుచున్న - రూప - ఆకృతియే, కలాపమైన - భూషణముగాఁ గలదైన, మీయనుఁగువయస్యఁ గాంచు - మీయొక్క ప్రియసఖియైన యాచిన్నదానినిఁ జూచుటట్టి, సుకృతాతిశయంబు - పుణ్యాతిశయమును కూర్చెన్ - ఘటనపము నట్టులు చేసెను. ఈయనఘుఁడు - ఈపుణ్యాత్ముఁడు - కాఁబట్టి ఇతఁడు - ఈమహానుభావుఁడు - మాకుఁ బరమాప్తుఁడు గాక మునీంద్రమాత్రుఁడే - మాకుఁ గేవలము నిష్టుఁడు ను మునీంద్రుఁడును నే గాక సాధారణపు మునీంద్రుఁడా యనియర్థము - మాకు విశ్వసనీయుఁడైన స్నేహితుఁడే కాక మునీంద్రమాత్రుఁడా - అనఁగా మునీంద్రుఁడు గాఁడనియర్థాంతరము. వసురాజు సత్యసంధుఁడగుటచే నబద్ధము చెప్పఁగూడదు గనుక నాతని యుక్తియగు నీపద్యమునందు ద్వ్యర్థవిషయముగ నొకయర్థమును పరభావానుకూలముగ నొకయర్థమును స్ఫురించుచున్నది.

వ॥ మఱియు నీతని మంత్రప్రభావంబున భవాదృశ దివ్యభామినీ మృదుమధుర కోమలాలాపంబు లాలింపంగలిగె ననిమనుజపతి బహూకరించుటయు నమ్మాని సమ్మదమ్మునం గొమ్మ నెమ్మొముఁ జూచి తమ్మికంటి యకుంఠిత భువననిర్మాణచాతురీ ధురీణుండగు పితామహుండే తాదృశయోగ్యవస్తుయోజనంబునం బొగడువడయక యపారపరీవాదపారావార భంగంబుల మునుంగుచునుమీ యదియుం గాక తదీయఘటనవైభవాంగరంగ ప్రసంగంబునకుం బూర్వరంగంబు నా స్తోత్రరంగంబగుట మెఱింగితివి గదా యింక సందియంబు వలవదనినీ డాని యవ్వసుంధరాధవునకు నవ్వరారోహకునమూల్య కల్యాణకౌతుక సమృద్ధియుం గావలయు ననిదీవించి వారల వినయసంవిధానంబుల నానందమొందు మణిమందిరంబు వెడలి చని యనతిదూరంబునం దోరంబులగు మందారతరువారంబులయారంబులలో సారంబగు తపోధనాకారంబు డించి యథాపూర్వవేషంబుతో రాజునన్వేషించు క్రమంబునం గ్రమ్మఱ నేతెంచి యమ్మహీమండలాఖండలుం గాంచి యద్భుతంబు నటించి పరిసరంబున నిల్చు నవసరంబున. 61 * * *

టీక॥ మఱియును - వెండియును - ఈతని మంత్రప్రభావంబునన్ - ఈమునియొక్క - మంత్రసామర్థ్యముచేతననియర్థము. రహస్యాలోచనముచేతననియర్థాంతరము, భవాదృశ - నీవంటి - దివ్యభామినీ - దేవతాస్త్రీలయొక్క, మృదు - పరుషాక్షరవిరహితములును - మధుర - గంభీరార్థయుక్తములును - కోమల సౌకుమార్యముతోఁ గూడుకొనినవియునగు - ఆలాపంబులు - వాక్యములు - ఆలింపంగలిగెనని - వినఁగలిగెనని - మనుజపతి - వసురాజు - బహూకరించుటయున్ - మన్ననసేయఁగా - అమ్మాని - ఆకపటమునీశ్వరుఁడు - సమ్మదమునన్ - సంతోషముచేత, కొమ్మనెమ్మొముఁ జూచి - మంజువాణియొక్క - మొగముతంకఁ జూచి - తమ్మికంటి - పద్మములవంటి కన్నులుగలయో మంజువాణీ - అకుంఠిత - మొక్కవోని, భువననిర్మాణచాతురీ - జగత్తులయొక్క - కల్పనమందలి కుశలత్వమునందు - ధురీణుండగు - ధురంధరుఁడైన - పితామహుండు - బ్రహ్మదేవుఁడు - ఏ తాదృశ - ఇటువంటి యోగ్యవస్తు - శ్రేష్ఠద్రవ్యయుగళముయొక్క, యోజనంబునన్ - కూర్పుటచేత, పొగడువడయక - మెప్పువడయక - అనఁగా నీగిరికా వసురాజులవంటి యుత్తమ స్త్రీపురుషులను గూర్చి పొగడికఁ గననివాఁడయి అపార - అంతములేని - పరీవాద - నిందయనెడు - పారావార - సముద్రముయొక్క, భంగంబులన్ - తరంగములయందు - మునుంగుచునుమీ - మునిఁగియీఁదుచుమా - అనఁగా నుత్తమస్త్రీపురుషులయిన యీగిరికావసురాజులను దంపతులనుగాఁ గూర్చి లోకమందు స్తోత్రము నందుటొందుచున్నాఁడను సుమాయని భావము. అదియునుంగాక - అంతియకాక, తదీయఘటనావైభవ - ఆబ్రహ్మకూర్పుటయొక్క - సంపత్తి కు నెడు, అభంగరంగప్రసంగంబునకున్ - నైకల్యరహితమై రసనాట్యప్రస్తావమునకు, పూర్వరంగంబు - పూర్వరంగమనఁగా నాట్యమునకుఁ బూర్వమందు విఘ్నోపశాంతికొఱకుఁ జేసెడు వినాయక తాళము - అనఁగా నుపక్రమకార్యమనుట - ఇందుకు, శ్లో॥ యన్నాట్యవస్తునః పూర్వం రంగవిఘ్నోపశాంతయే - కుశీలవాః ప్రకుర్వంతి పూర్వరంగస్స కీర్త్యతే. అని చెప్పఁబడియున్నది, నా స్తోత్రరంగంబగుట - భావసూచకమగుట, ఎఱింగితివిగదా

గదా। తెలిసికొన్నదానవైతివిగదా - ఇంక సందియంబు వలవదని। ఇఁక మీఁద సందేహింపఁబని లేదని - వీడ్కొని। సెలవుదీసికొని - అవ్వసుంధరాధవునకున్। ఆవసురాజునకును - అవ్వరారోహకున్। ఆగిరికాదేవికిని - అమూల్యకల్యాణ। అనిముష్యమైన శుభముయొక్క - యు - కౌతుక। సంతోషముయొక్కయు - సమృద్ధియుం గావలయునని। పరిపూర్తిగావలయునని దీవించి - ఆశీర్వదించియని యర్థము - కల్యాణమనఁగా వివాహంబును - కౌతుకమనఁగా కంకణంబును గనుక వివాహదీక్షాకంకణసంపత్తిగలుగుఁ గాకయని దీవించియని యర్థాంతరము - వారల। ఆగిరికావసురాజులకళ్లని - వినయసంవిధానంబునన్। వినయాచరణము వలన - ఆనందమొందుచున్। సంతోషించుచును - మణిమందిరంబు వెడలిచని। మణిమయమైన గిరికాగృహము వెలుపలికిపోయి - అనతిదూరంబునన్। కొంచెమైన దూరమందు - తోరంబులగు। విస్తారములైన - మందారతరువారంబులయారంబులలోన్। మందారవృక్షములనెడు దేవతావృక్షసమూహములయొక్క - తోటలలోపల - సారంబగు। శ్రేష్ఠమైన - తపోధనాకారంబు। మునివేషమును - డించి। సడలించి - అనఁగా దీసివైచి - యథాపూర్వవేషంబుతోన్। పూర్వపుమంత్రివేషముతోడ - రాజునన్వేషించు క్రమంబునన్ గ్రమ్మఱ నేతెంచి। రాజును వెదకుచువచ్చినరీతిగా మరలవచ్చి - అమ్మహీమండలాఖండలుం గాంచి। భూమండలమునకింద్రుఁడైన యావసురాజునుఁ జూచి - అద్భుతంబు నటించి। ఆశ్చర్యపడినవానివలెఁ జేష్టలు గనుపఱిచి - పరిసరంబున నిల్చు నవసరంబునన్। పార్శ్వభాగమందు నిలుచుచున్న సమయమందు - ఈపద్యమునకు ముందరిపద్యముతో నన్వయము.

తే॥ పడఁతులారాజసచివుని పలుకఁబడియు। మోముచాయయుఁ గని తొంటిమునిగఁ గాఁగ। నతసిమందాత్త మందమందాత్తలగుచు। నగుచు భావించిరతని వాక్యైపుణములు॥ 62

టీక॥ పడఁతులు। గిరికాదేవి చెలికత్తెలు ఆరాజసచివుని। ఆరాజమంత్రియొక్క, పలుకుఁబడియున్। మాటకవళికయును, మోముచాయయున్। ముఖముకవళికయును - కని। చూచి - తొంటిమునిగఁ గాఁగ తలఁచి। మును వచ్చిన మునీశ్వరుఁడిగా నేనిచారించి - మందాత్త। సిగ్గుచేత, ని॥ మందాక్షం హ్రీస్త్రపా వ్రీడా॥ అని, అ - మందమంద। అతిసూక్ష్మమైన - అత్తలగుచున్। చూపులుగలవారగుచును - నగుచున్। నవ్వుచును - అతనివాక్యైపుణములు। అతనియొక్క - వాక్యనైపుణత్వములను - భావించిరి। ఊహించినవారైరి.

క॥ కోలాహలశైలాధిప। లీలాగతుఁడైనపతియవీకయతీంద్రున్। నీలాలకావలోకక। శాలోలతననిపెననితలంచిరిముదితల్॥ 63

టీక॥ కోలాహలశైలాధిప। కోలాహలపర్వతశ్రేష్ఠమందలి లీలా। విహారార్థముగా - అగత। వచ్చిన పతి। ఈరాజు - నీలాలకా। ఈగిరికాదేవియొక్క, అవలోకకళా। దర్శనక్రియయందలి - లోలతన్। ఆసక్తిచేత - అవీకయతీంద్రున్। కపటమునీశ్వరుని - అనిపెనని। పంపించినాఁడుసుమాయని - ముదితలు। ఆస్త్రీలు - తలంచిరి। భావించినవారైరి.

చ॥ అపుడొకబాలమేలమున। నల్లనఁబల్కుచు నింతులారయీ। నృపమణి రాకచేవలరి యీగిరికాననమిప్పుడెంతచూ। క్కుసిరిఁ జాల్చెఁజూడుఁడనఁ గన్నియ మోము వెడఁజేర్చిసిగ్గురా। గవృతమియుంబెనంగ ప్రియుఁగాంచెఁగు చాంచలహారధారలన్॥ 64

టీక॥ అపుడొకబాల। ఆసమయమందొకచిన్నది - మేలమునన్। కోడిగముచేత - అల్లనఁబల్కుచు। తిన్నఁగాఁ జతురోక్తులు పల్కుచును - ఇంతులార। ఓచెలియలారా - ఈనృపమణి రాకచే నలరి। ఈరాజశ్రేష్ఠునియొక్క యాగమనముచేత వికాసమును బొంది - ఈగిరికాననమిప్పుడెంతచక్కఁ బసిరిఁ జాల్చెఁ జూడుఁడు। ఈకోలాహలపర్వతారణ్యమిప్పుడెంత చక్కని శోభవహించినదో చూడుఁడు - అనియర్థము - ఈగిరికాదేవియొక్క ముఖమిప్పుడెంత చక్కని శోభవహించినదో చూడుఁడు - అనియర్థాంతరము, అనన్। ఇట్లు పలుకఁగా, కన్నియ। గిరికాదేవి, మోము వెడఁజేర్చి। ముఖమును త్రిప్పి, జేర్చి। కొంచెమువంచుకొని, సిగ్గురాగవృతమియుం బెనంగన్। లజ్జయును ననురాగముయొక్క తమకంబును బెనఁగులాడఁగా, కుచాంచల। స్తనపార్శ్వములయందలి, హారధారలన్। ముత్యాలహారముయొక్క - కాంతిపూరమందు, ప్రియుఁ గాంచెన్। మనోహరుఁడైన వసురాజునుఁ జూచెను, అనఁగా హారమౌక్తికకాంతియందు ప్రతిబింబించిన రాజయొక్క రూపమును జూచెనని తాత్పర్యము. సిగ్గురాగవృతమియుం బెనంగనని చెప్పినందున గిరికాదేవి లజ్జామన్మథమధ్యస్థురాలైన మధ్యమనాయిక యని తెలియవలయును. శ్లో॥ లజ్జామన్మథమధ్యస్థా మధ్యమా। అనిలక్షణము.

చ॥ అళికులవేణికిట్టితెఱఁగి యాచెలి వెండియు కొత్కంబునన్। బోఁటులకలారయీ చిగురుఁ బోఁడికిఁ జూర్పితహారనాయకోజ్జ్వలరుచిఁ గంటిరే యనినఁ జంద్రముఖుల్ చెలువొప్పఁగ ఖానితా। లలనలుజూచి కిఁ కిలయుఁ గలంతయుఁ గొంకనుసంతరింపఁగన్॥ 65

టీక॥ అళికులవేణి। గిరికాదేవియొక్క, కీలెఱిఁగి। మర్మము దెలిసికొని, ఆచెలి। మేలుదంపు మన్నయాదెలికత్తియ, వెంఁడి యుక్। తుదుగా, ఏకతంబుగ। ఏకాంతముగా, పొలఁతుకలారా। చెలియలారా, ఈవిధుకుబోఁడి। ఈగిరికయొక్క, కుచాన్విత। స్తనములయందుఁ బూన్పబడిన, హార। ముత్యాలహారమునందలి, నాయక। నాయకమణియొక్క, ఉజ్జ్వలరుచిర్। విస్ఫుటమైన కాంతిని, కంటిరే। చూచితిరా యేమి యనియర్థము, కుచాన్వితహారమందు బ్రతిఫలించిన వసురాజుయొక్క యుజ్జ్వలమైన లావణ్యమును జూచినారలే యని యర్థాంతరము- నాయకశబ్దము హారమధ్యమణియందును నధిపతియందును బ్రవర్తించును, ని॥ నాయకో నేతరి శ్రేష్ఠే హారమధ్యమణావపి అని, వి. అనిక్। అనుపలుకఁగా, చంద్రముఖుల్ ప్రియవయస్యలు ఇరి। కకర్తన స్త్రీలంతయు నమ్మ నిముసినవ్వునవహించిరి, ఆబలనలఁజూచి। ఆరీతిగాఁ బరిహాసభావము వహించిన స్త్రీలనుజూచి, కినుక-యుక్। అనఁగా నమర్ష మనెడు సంచారీభావంబును, ని॥ అమర్షస్స్యాత్పరాధిక్షేపచేతః ప్రజ్వలనమ్ అని, అ. కలంకయుక్। తదంభావమైనమనఁకాలుష్యము సువ్రీడయనెడు సంచారీభావమును, ని॥ చేతస్సంకోచనం వ్రీడా॥ అని, అ. అంకురింపఁగన్। పొటమరింపఁగా, ఇందుకు ముందుపద్యముతో నన్వయము. పొలఁతుకలారయన్నచోటఁ బొలఁతియనెడు నామమునకు స్వార్థమందుఁ గప్రత్యయమును నాక ప్రత్యయము పరమగుచుండఁగా నుకారంబునువచ్చినది, ఇందుకు నామ్నః కవర్ణకస్స్యాత్స్వార్థే స్యాదుత్వ మపిపరేత స్మిన్॥ అని నన్నయభట్టీయము.

చ॥ సొలసితటిల్లతాంగిజిగిసూపు వెలుంగులచేఁగలధ్వను। ల్గలకలకంఠులంగదముగాటవునెమ్మినటింపహంసకం।
బులుజడియంపయోధరసమున్నతిభంగురమధ్యభృష్టరాం। చలమకటోపఁగానదిగజాఘనప్రతిసీరచెంతకన్॥ 66

టీక॥ సొలసి। కన్సిపడి, తటిల్లతాంగి। మెఱుపుఁదీఁగవంటి దేహముగల గిరికాదేవి- ఇక్కడఁదటిల్లతాంగియని చెప్పుటచేత గిరికాపరము గానుదటిత్పరముగానుసు త్రతత్రయర్థము చెప్పవలయును- ఏలాగుననిన, జిగి। కాంతిగలిగిన, చూపువెలుంగులచేన్। దృష్టిప్రభలచేత, కలధ్వనుల్గల। కంఠధ్వనులుగలిగిన- అనఁగాఁ గోణగోణాయమానమున్న, కలకంఠులన్। సఖులను, గదిమి। అదలించి నదైయని గిరికాపరమైనయర్థము, జిగిసూపు వెలుంగులచేన్। కాంతినిగనుపఱచుచున్న ప్రకాశముచేత, కలధ్వనుల్గల। అవ్యక్తమధురధ్వనులుగల, కలకంఠులన్। ఆఁడుకోయిలలను, కదిమి। పోఁదోలియని తటిత్పరమైనయర్థము, గాటపునెమ్మినటింపన్। గాఢమైన ప్రీతివిజృంభింపఁగాననియర్థము, మయూరము నటింపఁగాననియర్థాంతరము, హంసకంబులుజడియన్। కాళ్ళయందెలు మ్రోయఁగాననియర్థము, హంసలుభీతినొందఁగాననియర్థాంతరము, పయోధరసమున్నతిన్। కుచభారముచేత, భంగుర। కృశీభూతమగుచున్న, మధ్యభృష్టరాంచలము। ఘనకటిమనఁగానాకాశముగనుక-నాకాశసదృశమైనదానుయొక్క యగ్రభాగముసగముగనుపింపఁగాననియర్థము, పయోధరసమున్నతిన్। మేఘావరణముచేత, భంగుర। కనుపడకయున్న, మధ్యనడిమిభాగముగలిగిన, భృష్టర। ఆకాశముయొక్క, అంచలము। అగ్రభాగము, అకటోపన్। సగముగనుపడఁగాననియర్థాంతరము, చారు। సుందరమైన, ఘన। గొప్పదైన, ప్రతిసీర। తెరయొక్క, చెంతకున్। దాపునకు, అరిగెన్। పోయెననియర్థము, చారుఘనమనఁగా వర్షాకాలమేఘముగనుకఁ దెరవలెనున్ననీలమేఘముచెంతకుఁబోయెననియర్థాంతరము. అనఁగా గిరికాదేవి సఖులుసేయుచున్న పరిహాసములను సహింపక తెరచాటునకుఁబోయెననుట, ఇక్కడ శ్లేషకృతసాధర్మ్యామూలమైనయుపమాలంకారము. జిగిసూపు వెలుంగులన్నచోట సూపనెడుపదపు మొదటిచకారమునకు రెండర్థములయందును సకారాదేశమువచ్చినది - గిరికాపరమైనయర్థమందు జిగిగలచూపులనికర్మధారయసమాసముగనుకనుతటిత్పరమైనయర్థమందు, తస్యాఃప్రథమాచజడపదానాంస్యాత్॥ న॥ అనెడుసూత్రముచేతజిగిననెడుపదమందుఁద్వితీయాతత్పురుషమువచ్చినదిగనుకనుసకారాదేశమువచ్చినది- వెలుంగులచేఁగలధ్వనులన్నచోట వెలుంగులచేననెడుపదముకొననున్ననకారము గిరికాపరమైనయర్థమందుగకారముపరమగుచుండఁగాలోపమునుబొందినది - తటిత్పరమైనయర్థమందుఁగకారముపరమగుచుండఁగా నర్ధబిందువగుచున్నది. సఖండనిర్ఖండువులకు శ్లేషయందు భేదనముగలదు - ఇందుకుఁబ్రమాణము. శ్లేషేసఖండనిర్ఖండతో స్సైకసంత్రచిన్మతమ్॥ అని యథర్వణవచనము.

క॥ పరమాణుమధ్యయీఁగిరి। తెరమాటునకరుగఁదనివిదీరనిచూడ్కిం।
బరమానురాగసూచన। పరమానసుఁడగుచుధరణిపాలకుఁడంతన్॥ 67

టీక॥ పరమాణుమధ్య। పరమాణువనఁగానున్నదనెడ్మపరిమితకలదైదృష్టిగోచరముగాకయుండెడు, రేణువు। దానివంటిన మధ్యముగలగిరికాదేవి, ఈగతిన్। పైనఁజెప్పఁబడినప్రకారము, తెరమాటునకరుగన్। తెరచాటునకుఁబోవఁగా, తనివిదీరనిచూడ్కిన్। తృప్తిఁబొందనిచూపుచేత, పరమానురాగ। ఉత్కృష్టమైనప్రేమయొక్క, సూచన। కనుపఱచుటయందు, పర। ఆసక్తమై

న, మానసుఁడగుచున్। మనస్సుగలవాఁడై, ధరణిపాలకుఁడు। వసురాజు, అంతన్। అటమీఁదట, ఈపద్యమునకు ముందరిపద్యముతో నన్వయము. ఈపద్యము ద్విప్రాసముగలదిగాఁ జెప్పంబడియెను.

సీ॥ మెఱుఁగొప్పనెఱిఁగొప్పనెఱిఁగప్పతఱిఁగప్పుజలదమాలికచొప్పఁదెలుపలేదొ। బలవాలుకలనేలు తెలివాలుగను
డాలుకలువపూఁదెరమేలుదెలుపలేదొ। నలువైనకళలీవఁగలలేనగవుసోనకలశాబ్ధితెరమేననిలుపలేదొ। కనకం
పున్నసొంపుకడనుంపుఁదుచిపెంపు పసిఁడితీఁగెలగుంపు మెసఁగలేదొ॥ తే॥ ప్రాణసఖులార నెయ్యంపుఁబటులుకఁబూని।
యేలయీచాలయీవేళనీవిశాల। యవనికాభ్యంతరంబునకరిగెననఁగ। ననుఁగునెచ్చెలిమఱియు నెయ్యమునఁజేరి॥ 68

టీక॥ మెఱుఁగొప్పు। అనఁగాఁగొప్పపక్షమందు నైగనిగ్యముచేతనొప్పుటయును, జలదమాలికాపక్షమందు మెఱుపుఁదీఁగచేతనొప్పుటయునుగనుకనుభయత్రసమానధర్మము- నైగనిగ్యముచేతనొప్పుచున్న, నెఱిఁగొప్పు। గొప్పదైనకొప్పుయొక్క, నెఱిఁగప్పుసంపూర్ణమైననీలకాంతి, తఱిఁగప్పు। తఱియనఁగా వర్షాకాలము- దానియందునావరించునట్టి, జలదమాలికచొప్పు। మేఘపఙ్క్తియొక్కరీతిని, తెలుపలేదొ। కనుపఱుపలేదా- అనఁగాఁగొప్పుయొక్కనీలకాంతి కాలమేఘము గ్రమ్మినట్టులు గ్రమ్మితన్నుఁగనుపడఁకుండఁజేయుచుండలేదాయనుట, బలువాలుగలనేలు। వాలుగలనఁగామీనవిశేషము- వాని యేలుటయనఁగానే త్రపక్షమందుఁదిరస్కరించుటయుఁగుముదపక్షమందుఁగ్రిందుపడఁజేయుటయునుగనుకనుభయత్రసమానధర్మము - గొప్పవైనవాలుగచేపలనుదిరస్కరించుచున్న, తెలి। ధవళకాంతిగలిగిన, వాలు। సోఁగలైన, కను। నేత్రములయొక్క, డాలు। ప్రభ, కలువపూఁదెరమేలుదెలుపలేదొ। కలువపువ్వులతెరయొక్కసొగసుబొందింపలేదా- అనఁగానేత్రప్రభలుకలువపువ్వులతెరగ్రమ్మినట్టులుగ్రమ్మితన్నుఁగనుపడకుండజేయుచుండలేదాయనుట, నలువైనకళలీనగలలేనగవుసోన। కళలీనుటయనఁగామందహాసపక్షమందుఁదళతళయనుకాంతులనుత్పాదించుటయును - క్షీరసముద్రపక్షమందుఁజంద్రకళలనుత్పాదించుటయునుగనుకనుభయత్రసమానధర్మము- ఒప్పిదమైనతళతళకాంతులనుత్పాదింపఁజాలినమందహాసమనెడుసోనవాన, కలశాబ్ధితెర। క్షీరసముద్రతరంగమనెడుతెరను, మేననిలుపలేదొ। శరీరమందువ్యాపింపఁజేయలేదా- అనఁగాఁజిఱునగవుసోనవానక్షీరసముద్రతరంగముగ్రమ్మినట్టులుగ్రమ్మితన్నుఁగనుపడకుండఁజేయలేదాయనుట, కనకంపున్నసొంపుకడనుంపుఁదుచిపెంపు। కనకమనఁగా సంపఁగిచెట్టు- నవయనఁగాఁబువ్వగనుకసంపఁగిపువ్వుయొక్కసాదృశ్యము శరీరలావణ్యమువకునుబంగారుతీఁగెలకునుసమానధర్మము- సంపఁగిపువ్వుయొక్కసౌష్ఠవమునుదిరస్కరించుచున్నశరీరలావణ్యాతిశయము, పసిఁడితీఁగెలగుంపుమెసఁగలేదొ। బంగారుతీఁగెలగుంపుతెరనుగలుగఁజేయులేదా - అనఁగాశరీరలావణ్యాతిశయము బంగారుతీఁగెలగుంపుగ్రమ్మినట్టులుగ్రమ్మితన్నుఁగనుపడకుండునట్లు చేయుచుండలేదాయనుట. ప్రాణసఖులార। గిరికయొక్క ప్రాణపదమైనకేళికత్తియలారా, నెయ్యంపుబటులుకఁబూని। ప్రణయకోపమునువహించి, ఏల ఎందునిమిత్తము, ఈబాల। ఈగిరికాదేవి, ఈవేళన్। ఈసమయమందు, ఈవిశాల యవనికాభ్యంతరంబునకరిగెన్। విస్తారమైనయీతెరలోపలికిబోయెను, ని॥ ప్రతిసీరాయవనికాస్యాత్తిరస్కరణీచసా॥ అ॥, అ. అనఁగన్। ఆవసురాజుపలుకఁగా, అనుఁగునెచ్చెలి। ప్రియసఖియైనమంజువాణి, నెఱచెలి-నెచ్చెలి- అనిసంధివచ్చినది. మఱియు నెయ్యమునఁజేరి। మిక్కిలిమైత్రిచేతగిరికాసమీపమునకుఁబోయినదై, కనకమనఁగాసంపంగిచెట్టు. ని॥ కనకంకాఞ్చనేనాగకేసరే। చంపకేకాఞ్చనాగేచ॥ అని, నా. ముందరిపద్యముతో నన్వయము.

తే॥ అభినవాలోకనోత్కఁఠ నధిపుఁడలర। నలరుబోఁడిసమగ్రలజ్జానుభావ।
భావమైతెరమాటునఁ బగటుచూపఁ। జూపఱకుఁదోఁచెఁబరిణయస్ఫూర్తియనఁగ॥ 69

టీక॥ అభినవాలోకనోత్కంఠన్। తిరిగిచూచుటయందలి యౌత్సుక్యముచేతననియర్థము, క్రొత్తగాఁజూచుటయందలి యుల్లాసముచేతననియర్థాంతరము, అధిపుఁడలరన్। అధిపుఁడనఁగా రాజనియర్థము- పెండ్లికుమారుఁడని యర్థాంతరము, అలరన్। ఒప్పుచుండఁగా, అలరుబోఁడి। ఈగిరికాదేవి. సమగ్రపరిపూర్ణమైన, లజ్జానుభావ। ముఖమువంచుకొనుటయనెడులజ్జయొక్కయనుభావముతోఁగూడిన, భావమై। రతియనెడుస్థాయిభావముగలదై, తెరమాటునఁబగటుచూపన్। తెరచాటునమురిపెముగనుపఱుపఁగా, చూపఱకున్। చూచువారికి, పరిణయస్ఫూర్తి। వివాహస్ఫురణము, తోఁచెన్। కనుపడెను, అనఁగన్। అనియాదృచ్ఛికముగాఁబలుకఁగా.

చ॥ వినికలకాకుఘోషమొదవించుమదాళినిబద్ధగౌరవం। బెనయనవచ్ఛిమంజుగతినీవనజాతములోమదీయబ్జే।
అనములకెల్లఁదోడయిమెఱంగఁగనాకలహంసిరావటో। జననివయస్యయంచునగజాతమదిందలపోయుచున్నెడన్॥ 70

టీక॥ విని। ఆలకించి, కల। అవ్యక్తమధురమయిన కాకు। వికారస్వరముగలిగిన, ఘోషమొదవించు। అదుసేయుచు

స్థానము దాళినిఁ-మదయుక్తమైనతుమ్మెదను- పక్షగౌరవంబెవయవదన్నిఁ-తన తెక్కలయొక్క- యతిశయము ప్రకాశించునట్లుగా నదలించి యనియర్థము, మదాళిని- నాచెలికత్తెను- అనఁగా మంజువాణిని, పక్షగౌరవంబెనయన్- సహాయగురుత్వము పొసఁగునట్లుగా-కసరుకొనియనియర్థాంతరము,ని॥ పక్షస్సహాయేపి॥ అని,అ. అవల్ముటకుఁ-కలహంసికొర్తి నిగ్రహింపవలయును, మంజుకథన్-మృదుగతిని-ఈవనజాతములోన్- ఈవనసమూహములో, మదీయ ఖేలనములకెల్లన్- నాయొక్క-యాటలకన్నిటికిని-తోడయి-సహాయురాలై-మెలంగఁగన్. సంచరించుటకు,జననివయస్య- మాతల్లియైనశుక్తిమతియొక్క- సఖియయిన- ఆకలహంసి-ఆకలహంసస్త్రీ, రాదొకో-రాదా యేమి- అంచున్-అనుకొనుచు,నగజాత-గిరికాదేవి- మదించలపోయుచున్నెడన్-మనస్సున విచారించుచున్నసమయమునందు- జననివయస్యయనుపదమునకు జననవయస్యయనుపాఠాంతరము గలదు. అపదమునకుఁ బుట్టిననాఁటనుండి సఖియైనయాకలహంసియనియర్థము. ఈయర్థమే విద్వజ్జనరంజనీవ్యాఖ్యాతయగు సోమకవి హృదయము.

ఉ॥ ఆకలహంసి వచ్చి యచలాత్మజఁ గాంచి కుమారి తాపసా। నీకముని కమూల్యశుభనిర్వహణంబు ఘటిల్లఁ గల్పకా।

నోకహసూనరాజములనూనమనూక్తులతో నొసంగినం। గైకొని తల్లి నిచ్చలుఁ బసిండి విరులిచ్చు వేడుకన్॥ 71

టీక॥ ఆకలహంసి వచ్చి- గిరికాదేవి యేకలహంసినిగూర్చి రాకపోయెనని విచారించుచుండెనో యాకలహంసి వచ్చినదై, అచలాత్మజఁ గాంచి-గిరికాదేవినిఁజూచి-కుమారి ఓచిన్నదానా- తాపసానీకము-మునిసమూహము-నీకున్-నీకొఱకు- అమూల్యశుభనిర్వహణంబు ఘటిల్లన్- అనర్ఘమైనకల్యాణకార్యసిద్ధి సమకూడునట్లుగా- కల్పకానోకహసూనరాజములు- కల్పతరుపుష్పశ్రేష్ఠములు- అనూన-పరిపూర్ణమైన-మనూక్తులతోన్- ఆర్మంత్రవాక్యములతోఁగూడ- ఒసంగినన్- ఇచ్చెఁగా- గైకొని-గ్రహించి- తల్లి- మీతల్లియైనశుక్తిమతి- విరులిచ్చువేడుకన్- అపుష్పములనీకిచ్చునదెనను సంతోషముచేత- నిచ్చలుఁ బసిండి చెన్- నిన్నుఁబరిష్వంగించెను- ఇచ్చట సంశ్లేషమువచ్చినది. ఈపద్యమునకు ముందరిపద్యముతో నన్వయము.

క॥ పారమ్మున గోమలి కుచభారమ్మున నవముక్తకబదకటకఝణ। త్కారమ్ము లెసఁగ కుసుమా। సారమ్ము లుకబరి దొరఁగ జనవిభు రుటయున్॥ 72

టీక॥ రారమ్మనన్- రమ్మురమ్మని పిలువఁగా- కోమలి-గిరికాదేవి-కుచభారమ్మున నడుము వడఁకన్। స్తనగౌరవముచేతనడుము జవజవలాడఁగా- పదకటక-కాళ్ళయందెలయొక్క-ఝణత్కారమ్ములు-ఝణఝణధ్వనులు- ఎసఁగన్-అతిశయింపఁగా- కుసుమాసారమ్ములు-పుష్పములవానలు- కబరిఁ దొరగన్- కొప్పునుండి విడివడి కురియఁగా- అనఁగాఁ గొప్పులోఁ దురిమినపూవులు రాలఁగాననుట,చనఁదివురుటయున్-పోవనుద్యోగింపఁగా అంతఁగాఁబోఁగూడఁగాననుట, ఈపద్యమునకు ముందరిపద్యముతో నన్వయము. ఈపద్యము ద్విప్రాసముగలదిగాఁ జెప్పంబడియెను. పదకటకము లనఁగాఁ గాళ్ళయందెలు, ని॥ హంసకః పాదకటకః॥ అని యమరము.

చ॥ నెనరునఁ జెయ్యి వట్టి తరుణీధరణీసరణీపురందరుం। డనుపక పోవు పెట్టు తగవా నగవారడి వెట్టనం చుజ।

వ్వనిఁ జెలు లెల్ల నిల్పి మహివల్లభ మా చెలిమీఁది ప్రేమనీ। మనమునఁ బాయకుండు మని మానినిఁ దోడ్కొనిపోవునంతటన్॥

టీక॥ నెనరునఁ జెయ్యివట్టి-ప్రేమచేత హస్తమును బట్టుకొని,తరుణీ ఓగిరికాదేవీ-ధరణీసరణీపురందరుండు- భూమార్గగతుఁడైనదేవేంద్రుఁడు-అనఁగా భూదేవేంద్రుఁడైన వసురాజు-అనుపక- సెలవిచ్చి పంపకయుండఁగా- పోవుపెట్టు- పోవుటయె ట్టిది-తగవా నగవారడి వెట్టన్- హాస్యాపకీర్తులఁ బెట్టుట మర్యాదయే- అంచున్-అనిపలుకుచు- జవ్వనిఁ జెలులెల్ల నిల్పి-గిరికాదేవిని చెలికత్తియలందఱును పోనీయక నిరోధించి-మహీవల్లభ- రాజా- మా చెలిమీఁది ప్రేమ నీమనమునఁ బాయకుండుమని- మాచిన్నదానిమీఁది యనురాగము నీమనస్సునందు వదలకయుండుమనిపల్కి, మానినిఁ దోడ్కొనిపోవుసంతటన్- గిరికాదేవిని వెంటఁబెట్టుకొనిపోయినమీఁదట-నెనరనఁగాఁ బ్రియము. తే॥ ప్రేమ్ణియస్మిల్మిమసుక-వకూస్మినెమ్మి।నెనరుగాదిలిగాదము నెయ్యమింపు। ప్రేమనుడియనుంగు ముద్దనఁ బ్రియమునకును। నామధేయంబులయ్యెఁ బొలాకపాణి॥ అని, యాంధ్రనామశేషము. ఈపద్యమునకు ముందరిపద్యముతో నన్వయము.

మ॥ శతపత్రేక్షణ వెంటనంటిన వసుక్ష్మాపాలకాలోకముం। బ్రతిరోధింపఁగఁజాలదయ్యె భవనప్రాంతోరుకాంతారవ।

ల్లితవల్లీవలయంబు దచ్చికురపాళీసిరదాళీఝళ। న్నృతికేళీరసకేకిలోకగరుదుద్యన్మారుతోల్లోలమై॥ 73

టీక॥ శతపత్రేక్షణ వెంటనంటిన-తామరరేకులవంటికన్నులుగల గిరికాదేవిని వెనుకదగిలిన, వసుక్ష్మాపాలకాలోకమున్-వసురాజునదృష్టిని భవన-గిరికామణిమందిరముయొక్క, ప్రాంత-సమీపమందలి ఉరు-అధికమైన-కాంతార,అరణ్యమందు-వేల్లిత వక్రమైన,ని॥ వేల్లితంవక్రమిత్యపి॥ అని, అ. వల్లీవలయంబు-తీగెలగుంపు-తత్ ఆగిరికాదేవియొక్క, చికురపాళీ-తలవెండ్రుకలయొక్క-గుంపునెడు-సిరదాళీ మేఘపఙ్క్తితోడ మిళత్-కూడుకొనుచున్న, నృతికేళీరస- నాట్యక్రీడారతిగల-కేకిలోక-

మయూరసమూహముయొక్క, గరుత్-తెక్కలవల్లనుండి-ఉద్యత్-ప్రసరించుచున్న- మరుత్-వాయువుచేత-లోలమై- చలించుచున్నదై-ప్రతిరోధింపఁగఁజాలదయ్యెన్-అడ్డగింపలేదాయెను- అనఁగా గిరికాదేవిని హంసాంగన వెంటఁబెట్టుకొనిపోఁగా మిక్కిలి ప్రేమచేత గిరికాదేవికై చూచుచున్న వసురాజుదృష్టికి నాగిరికామందిరసమీపమందలి వృక్షములనవలంబించియున్నతీగెలగుంపులడ్డముగానుండినవైనను గిరికాదేవియొక్క- తలవెండ్రుకలవల్ల మేఘభ్రాంతిజనియించి నాట్యము సేయుచున్న నెమలిగుంపులయొక్క- తెక్కలగాడ్పులచేతఁ జెదరిపోవుచు సందిచ్చుచునుండుటచేత వసురాజుయొక్క-దృష్టి నివారింపఁబడనిదై గిరికాదేవివెంట నేసాగిపోయెనని తాత్పర్యము.

చ॥ వనతరువల్లికాకుసుమవాసనలోల్లకశైలకన్యకా। ఘనఘనవేణికాభరముకమ్మని తావిఁ జిక్కి భ్రమోయుచున్।

వెనుచనియెన్ ద్విరేఫములు వేమఱు భా[redacted]యోగచింతచే। వసుఁగుదువెంటఁబోవు మహివల్లభుచూపులఁ బోవులోయనన్॥ 74

టీక॥ వన-అరణ్యమందలి-తరు-వృక్షములయొక్కయు, వల్లికా-తీగలయొక్కయు-కుసుమ-పుష్పములయందలి, వాసనలోల్లక-పరిమళములయందిష్టములేక- శైలకన్యకా-గిరికాదేవియొక్క,ఘన-మేఘసమానమను-ఘన-గొప్పదియునైన-వేణికాభరము-జడయొక్క,కమ్మని తావిఁ జిక్కి--మనోహరమైనపరిమళమునకులోఁబడి, మోహించుచున్ రుచి కారము సేయుచు,ద్విరేఫములు-తుమ్మెదలు- వెనుచనియెన్- వెంటనంటిపోయెను-ఏలాగుననిన, వేమఱున్- మాటిమాటికిని- భావివియోగచింతచేన్- ముందుసంభవింపఁబోవునెడపాటువలనివిచారముచేత-వసఁగుచున్-విలపించుచు- వెంటఁబోవు- గిరికాదేవివెంబడిగాఁబోవుచున్న- మహీవల్లభుచూపులప్రోవులోయనన్- వసురాజుయొక్క-దృష్టిసమూహములోయనునట్లులుగాతుమ్మెదలువెనుచనియెననిసంబంధము. ఇందులో భావివియోగమనఁగానభిలాషనామకమైన విప్రలంభశృంగారము. ఇందుకు, చాకలయకముస్సరాగమధికంబగునేనభిలాషయుద్భవం। గలసినమీఁదఁ బాయుటతెగస్వాహంబుని జేసుఁదొందుతో। య్యాలిఁగవణుంగనవ్వనిలెయల్లుటయు వ్యవిదేశవాసులై। నిలుచుట ప్రవాసముగణింపఁగ నిన్నియు విప్రలంభముల్॥

తే॥ ఆళిహస్తావలంబనం బడరనడుచు। కన్యదదధీనవృత్తియై కాంచునట్టి।

వసుపతినిరంతరాలోకవైభవంబు। సాగనీదయ్యెఁ గన్నీటిజడిగడంగి॥ 75

టీక॥ ఆళి-చెలికత్తియయొక్క,హస్తావలంబనంబడరన్-కైదండయొప్పఁగా-నడుచు-నడిచిపోవుచున్న- కన్య-గిరికాదేవిని అనియర్థము. ఉత్తరాయాంత్రయః పాదాః హస్తచిత్రార్థకం కన్యా అనియున్నదిగనుక హస్తానక్షత్రముయొక్క-యవలంబనమొప్పఁగా పర్విందుకన్యారాశిననియర్థాంతరము, తదధీనవృత్తియై-గిరికావశమైనవ్యాపారముగలవాఁడై- కాంచునట్టి-చూచుచున్న-వసుపతి- వసురాజుయొక్క-- నిరంతరాలోకవైభవంబున్-ఎడతెగనిదృష్టిసంపదననియర్థము,కన్యారాశికధీనమైనవ్యాపారముగలవాఁడై ప్రాపించుచున్నసూర్యునియొక్క- యెడతెగనితేజస్సంపదననియర్థాంతరము. సాగనీదయ్యెఁగన్నీటిజడిగడంగి-కన్నీటిజడియనఁగాఁ గన్నీరనెడుముసురువాన- కడంగి-ఉద్రేకించి, సాగనీదయ్యెన్-ప్రసరింపనీయదాయెనని వసురాజుదృష్టిపరమైనయర్థము. ముసురువానప్రసరింపనీయదాయెనని సూర్యతేజఃపరమైనయర్థాంతరము. సూర్యుఁడుకన్యారాశియందు హస్తానక్షత్రగతుఁడైనముసురుపట్టి వానగురియుట ప్రసిద్ధముగదా ఇక్కడ వసురాజునకశ్రుసమాగమముఁ జెప్పినాఁడు గనుక నిది సాత్త్వికభావోదయమని విచారింపవలయును. ఇందుకు లక్షణము, క॥ సంతోషరోషదుఃఖా। క్రాంతస్వాంతులకుఁ బొడముకన్నులనీళ్ళం। జింతింపనశ్రు లనిర। క్లింతురు భావవిదులగుమనీషులు కృతులన్॥

చ॥ కలికియు నాన్ప పాలకుని గ్రమ్మఱఁ జూచుచు నేగ నేర్పుతో। నలఘుపదాంగదధ్వనికి నంచలు మూఁగిన నిల్చి నెయ్యపుం।

జెలువలఁ గూడ నిల్చు గతి జిల్కకు బార్శ్వలతాంచలంబులన్। ఫలము జెమల్చు రీతి నళిపఙ్క్తికి మోము మలంచు కైతవన్॥

టీక॥ కలికియున్-గిరికాదేవియును-నేర్పుతోన్ ఉపాయముతోడ-అన్నపాలకునిన్- అవసురాజును-క్రమ్మఱఁజూచుచు నేగన్-తిరిగిచూచుచుఁబోయెను- ఏలాగుననిన-అలఘుపదాంగదధ్వనికినంచలు మూఁగిననిల్చి- అతిశయమైన కాళ్ళయందెలమ్రోఁతకు స్వజాతిపక్షికులకలధ్వనిభ్రాంతిచేత హంసలు కాళ్ళఁజుట్టుకొనఁగా నిలిచినదై, నెయ్యపుంజెలువలఁగూడఁబిల్చుగతిన్- ప్రియసఖులనుగూడరమ్మని తిరిగిచూచి పిలుచునట్లుగాను, చిల్కకుఁబార్శ్వలతాంచలంబులన్ ఫలము జెమల్చురీతిన్-చెంతనున్న చిలుకకుఁబ్రక్కన పార్శ్వభాగములనున్న శాఖాగ్రములయందలి పండును దిరిగికోయునట్లుగను- అళిపఙ్క్తికిన్ మోము మలంచుకైతవన్- కమలభ్రాంతిచేత వ్రాలవచ్చుచున్న తుమ్మెదచాలునకు ముఖముద్రిప్పినట్లుగను, అనఁగా నిచెప్పఁబడినమిషలచేత వసురాజుదిరిగిచూచుచుఁబోయెనని సంబంధము.

ఉ॥ అనగరాజభేదియును నానఁగ రానిమనోరథంబుతో। మానిని నాత్మ నిల్పి స్మృతి మానిని తంతరబాష్పవారిఁగ।

న్గోనలనాని మానికపుఁగోనలలో నెలమావి కానలో। నానన విల్తుఁడేపనలి నానవమేగినజాడ నేగుచున్॥ 77

టీక॥ అనఁగ రాజభేదియను। కోలాహలపర్వతరాజభంజను। డైనయావసురాజును, అవఁగరాని మనోరథంబులన్॥ అపఁగూడనియభిలాషములతోడ, మానిని వాల్గనిర్పి। గిరికాదేవిని హృదయమందుఁదాపుకొల్పి, ధృతిమాని। ధైర్యమువిడిచి, నిరంతర।ఎడతెగక, గ్రమ్ముచున్న, బాష్పవారిన్। కన్నీరును, న్గోనలవాని। నేత్రకోణములయందు సోఁకఁబట్టి, మానికపుఁగోనలలోను। మాణిక్యమయములైనచయములలోను, ఎలమావిడియడవిలోన్। లేతమామిడియడవిలోను, ఆననవిల్తుఁడేపన్। అమన్మథుఁడు వేధింపఁగా, నళినాననవోగినజాడ నేగుచున్! పద్మమువంటి ముఖముగలగిరికాదేవి పోయినత్రోవవెంట నేపోవుచు, ఈపద్యమునకు ముందరి పద్యముతో నన్వయము. ఇందులో మానినివాల్గనిర్పియని చెప్పినందున వసురాజునకు ద్వితీయావస్థయైన మనస్సంగమూరబ్ధమాయెనని తెలియవలెను.

సీ॥ కాఁబోలు నివి బాలకమనీయపదలీలలిచటఁ బల్లవజాలము నీడుదింశెఁ। గాఁబోలునిది బోటిగనుఁగొన్న వనవాటిఁ యిచటభృంగికోటి రుచులు నెఱసెఁ। గాఁబోలు నీవంక కలికి పల్కినపొంకమిచటఁ దేనియవంక తింక వొదవెఁ। గాఁబోలునీచాయ కాంతనవ్వినచాయ లిచటసూనని కాయములు మెఱసెఁ॥ తే॥ జూచి తెవయస్యయనుచు నశోకతిలక। కర్ణికారనమేరుసంఘాతలతల। నలరు నారామసరణిలో నరసియరసి। సరసిజాననఁగానక సంభ్రమించి॥ 78

టీక॥ ఇవి-ఈకనుపడునట్టివి- బాలకమనీయపదలీలలు- గిరికాదేవియొక్క-సుందరమైనపాదవిన్యాసములు- కాఁబోలున్ అయియుండవచ్చును ఎందువల్లననిన-ఇచ్చటఁబల్లవజాలము నుమడించెన్- ఇక్కడఁజిగురుటాకులగుంపు కొట్టింపైనది. అనఁగా గిరికాదేవి పాదములను జిగురుటాకులవంటివియైనందున జిగుళ్ళను మడించినవని భావము. ఇంతియగాక యీపద్యోక్తిలో నశోకతిలకకర్ణికారనమేరు సంఘాతలతలవలరునారామసరణిలోనని చెప్పుటచేతఁ గ్రమానుసారముగా నీచరణమందుఁబాదవిన్యాసరూపదోహదవిశేషము చేతనశోకము చిగిరించుటవలనఁ బల్లవసముదాయమును మడించెనని చెప్పినాఁడనియును భావము- ఇది-ఈకనుపడునట్టిది-బోఁటికనుఁగొన్నవనవాటి-గిరికాదేవిచూచినవనశ్రేణి-కాఁబోలున్- అయియుండవచ్చును-ఎందువల్లననిన- ఇచ్చటభృంగికోటిరుచులు నెఱసెన్-ఇక్కడనాఁడుతుమ్మెదగుంపులయొక్క-కాంతులువ్యాపించెను-అనఁగాగిరికాదేవి చూపులుతుమ్మెదలవంటివిగనుకవానియొక్క-వ్యాప్తితుమ్మెదలుగాఁగనుపడుచున్నవనిభావము, ఇదిగాకయీచరణమందువీక్షణరూపదోహదవిశేషముచేతఁదిలకవృక్షము పుష్పించినదని చెప్పినాఁడనియును భావము. ఈవంకన్-ఈపార్శ్వమందు- కలికి పల్కినపొంకము-గిరికాదేవిసల్లాపముజరిగించినసంగతి-కాఁబోలున్- అయియుండవచ్చును-ఎందువల్లననిన - ఇచటఁదేనియవంకతింకవొదవెన్-ఇక్కడఁబూదేనెకాలువతిగిరిపోక యొప్పుచున్నవి-అనఁగాగిరికాదేవిపలుకులు దేనియలవంటివిగనుక వానివలనఁబూదేనెకాలువలుమకరందసమృద్ధిని బొందినవనిభావము. ఇంతియగాకయీచరణమందుసల్లాపరూపదోహదవిశేషము చేతఁగొండగోఁగు చెట్టు పుష్పించి మకరందముగురియించినదని చెప్పినాఁడనియును భావము. ఈచాయన్- ఈప్రక్కను- కాంతనవ్వినచాయలు-గిరికాదేవినవ్వినజాడలు- కాఁబోలున్-అయియుండవచ్చును-ఎందువల్లననిన - ఇచటసూననికాయము మెఱసెన్-ఇక్కడఁబువ్వసముదాయముచూడనింపుగానున్నది, అనఁగాగిరికాదేవినవ్వులను బువ్వులవంటివిగనుక వానివలననిక్కడిపువ్వసముదాయము వికసించుచున్నదనిభావము. ఇంతియగాకయీచరణమందుహాసరూపదోహదవిశేషముచేతఁ బొన్నచెట్టు పుష్పించినదని చెప్పినాఁడనియును భావము, చూచి తెవయస్యయనుచున్-చూచినావా స్నేహితుఁడాయనిపలుకుచు- అశోకతిలకకర్ణికారనమేరు సంఘాతలతలనలరు-అశోకతిలకకర్ణికారనమేరుసమూహముయొక్క- శాఖలచేతనొప్పుచున్న- ఆరామసరణిలోన్-వనమార్గమందు-అరసియరసి-మాటిమాటికి వెదకి- సరసిజాననఁగానక-గిరికాదేవినిగనుపడుచుకొనలేక-సంభ్రమించి-తొందరపడినవాఁడై- ఈపద్యమునకు ముందరిపద్యముతోనన్వయము, ఈపద్యపు పెద్దపాదములు త్రిప్రాసముగలవిగను నను ప్రాసముగలవిగను జెప్పంబడియెను.

చ॥ కళికలు లేఁజిగుళ్ళు నవకంపుటనంటులు కప్పురంపుఁది। ప్పలు ననగుత్తులున్ లతలు పద్మములున్ మధుపాళిజాలముల్। వెలయ మనోజరాజభుజవీర్యమవార్యమొనర్చు కానలో। గలయఁజరించు భూపతికిఁ గన్నియరూపమె తోఁచు నెల్లెడన్॥ 79

టీక॥ కళికలు-పూమొగ్గలును-లేఁజిగుళ్ళు-లేతచిగురుటాకులును-నవకంపుటనంటులు-కోమలములైనయరటులును- కప్పురంపుఁదిప్పలు-కర్పూరపుదిన్నెలును-ననగుత్తులున్-పుష్పగుచ్ఛములును-లతలు తీగలును- పద్మములున్-కమలములును - మధుపాళి జాలములు-మదయుక్తములైనతుమ్మెదగుంపులును-వెలయన్-ఒప్పుచుండగా. మనోజరాజభుజవీర్యము-మన్మథుఁడనెడురాజుయొక్క-బాహుపరాక్రమమును-అవార్యమొనర్చు-నివారింపనలవిగానిదానిఁగాఁజేయుచున్న- కానలోన్- వనములోపల-కల

యఁజరించు। అంతటఁగలయఁదిరుగుచున్న, భూపతికిన్। వసురాజునకు, ఎల్లెడన్। ఏస్థలమందును, కన్నియరూపమెతోఁచున్। గిరికాదేవియొక్క-రూపమేకనుపడును, ఇక్కడవనమందలికోకిలపల్లవాద్యుపమానములచేతగిరికాదేవియొక్క-నఖపాదాద్యుపమేయములుస్ఫురించుచున్నవిగనుకఁగన్నియరూపమెతోఁచు నెల్లెడన్—అనిగ్రంథకర్త చెప్పినాఁడు.

సీ॥ కనుఁగొంటిలతకూననని డాయఁగాఁబున్నభినవతరలతావ్యాప్తిదెలుపుఁ। గంటిఁబద్మినినిగమకించుఁగాఁగన్న పరితాపకరిమఁదామరలఁజూచుఁ। జూచితిఁగొమ్మనంచు నటించుఁగాఁగన్నఁ జలయుశాఖోపశాఖానురక్తిదమఁ జూడఁగఁగంటినూతనరంభననియేగుఁగాఁగన్నఁగదళిఁ జెంగటభ్రమించు॥ తే॥ నవ్యోఢవనంగశరశరవ్యాంతరంగ। కలితభావతరంగముల్గప్పికొనఁగ। విభుఁడు చెలిప్రేమోలనాత్మీయవిభ్రమములు। దేటపడకుండ నేర్పుగ మాటుపఱచు॥ 80

టీక॥ కనుఁగొంటిలతకూననని డాయున్। లతకూనయనఁగాఁ గన్నెపడుచును- లేతతీగయును - లేతతీగెను జూచిగిరికాదేవి పొడగట్టినట్లుండఁగాఁజూచితిననిదగ్గిరకుఁబోవును, కాకున్నన్। గిరికాదేవికాకపోఁగా- సఖునికిఁదనవిభ్రాంతి దెలియకుండునట్లుగా, అభినవతరలతావ్యాప్తిఁదెలుపున్। అత్యంతనూతనమైనలతాప్రాప్తినిగనుపఱచును - అనఁగా యా లేతతీగను గ్రహించినవానివలెఁ దెలియఁజేయుననియర్థము - అభినవమైనతరళత్వముయొక్క-యనఁగాఁజాంచల్యముయొక్క ప్రాప్తిని దెలియఁజేయుననియర్థాంతరము, కంటిఁబద్మినినిగమకించున్। పద్మినియనఁగాఁబద్మినీజాతిస్త్రీయును బద్మలతయునుగనుకఁబద్మలతను జూచిపద్మినీజాతిస్త్రీయైనగిరికాదేవినిజూచితిననియుత్సహించును, కాకున్నన్। గిరికాదేవికాకపోఁగా, పరితాపకరిమఁదామరలఁజూచున్। వేదనాతిశయముచేతఁబద్మములఁజూచును- అనఁగాఁబద్మములకై చూచినవానివలెఁగనుపడునని యర్థము-పరితాపాతిశయముచేతఁదానుదిరిగిచూచునని యర్థాంతరము, చూచితిఁగొమ్మనంచు నటించున్। కొమ్మయనఁగాస్త్రీయును శాఖయునుగనుకఁబువ్వశాఖను జూచిగిరికాదేవినిజూచితిననినటనలుపును, కాకున్నన్। గిరికాదేవిగాకపోఁగా, శాఖా। కొమ్మలయొక్క-యు, ఉపశాఖా। చేరుకొమ్మలయొక్క-యు, అనురక్తిన్। అనురంజనముచేత, అలయున్। అలతనొందును- అనఁగాఁ గొమ్మలను బట్టివిడుచుటయందలియుల్లాసముచేతనలసినవానివలెఁగనుపడునని యర్థము - బహువిధజాతానురాగముచేతనలయునని యర్థాంతరము, తమిఁజూడఁగఁగంటినూతనరంభననియేగున్। నూతనరంభయనఁగారంభాసమానమైనస్త్రీయును నభినవకదళీకావృక్షమునుగనుకనభినవకదళీకావృక్షమును జూచియాసక్తిచేత గిరికాదేవినిజూచితిననిపోవును, కాకున్నన్। గిరికాదేవిగాకపోఁగా, కదళిచెంగట భ్రమించున్। కదళికాతరుసమీపమందుసంచరించును- అనఁగావినోదార్థకమై కదళీవృక్షసమీపమందుఁదిరుగుచున్నవానివలెఁగనుపడునని యర్థము- చలించి చెంగటభ్రమనొందునని యర్థాంతరము-అవ్యోఢన్। గిరికాదేవిగనుపడకయున్నయాసమయమందు, అనంగశర। మన్మథబాణములకు, శరవ్య। గురియైన, అంతరంగ। అనఁగారతియనెడి స్థాయిభావమందు, కలితక్రూమకొన్న, భావతరంగములు। సంచారిభావపరంపరలు, అనియయినయుభావములనఁగాసంచారిభావములనెడుతరంగములనిరూపకముచెప్పియీరూపకమునకనుగుణముగానంతరంగమనెడి సముద్రమనిరూపకాంతరముగానైనను జెప్పవచ్చును- ఏలాగనిన, శ్లో॥ మజ్జంతశ్చనిమజ్జంతఃకల్లోలాశ్చయథార్ణవే। తస్యోత్కర్షణంవితన్వంతియాంతితద్రూపితామపి॥ తథాస్థాయినినిర్మగ్నా ఉన్మగ్నావ్యభిచారిణః। పుష్యంతిస్థాయిసంస్థాశ్చతత్రయాంతిరసాత్మతామ్॥ అని స్థాయిభావమునకుసముద్రసామ్యమును సంచారిభావమునకుఁదరంగసామ్యమును జెప్పఁబడినదిగనుక నీపద్యమందుమూఁడుసంచారిభావములు చెప్పినాఁడు- అవియెవ్వియనిన, గిరికాదేవినిజూచితిననిడాయఁబోవుటయున్మాదమనెడిసంచారిభావము, శ్లో॥ ఉన్మాదస్తుల్యవృత్తిత్వం చేతనాచేతనేష్వపి॥ అని,లక్షణము. భ్రాంతిగోపనముసేయుట యవహిత్థయనెడి సంచారిభావము, శ్లో॥ హర్షాద్యాకారసంగుప్తిరవహిత్థేతికథ్యతే॥ అని, లక్షణము. తరళత్వాదిచతుష్టయముచాపల్యమనెడిసంచారిభావము, శ్లో॥ చాపలంత్వనవస్థానం రాగద్వేషాదిసంభవమ్॥ అని,లక్షణము. కప్పికొనఁగన్। ఆవరించుకొనఁగా, విభుఁడు। వసురాజు, చెలిప్రేమోలన్। నర్మసఖుని యెదుట, ఆత్మీయవిభ్రమములు। తనయొక్క-విభ్రాంతివికారములు, తేటపడకుండన్ తెలియఁబడకుండునట్లుగా, నేర్పుగ మాటుపఱచున్। ఉపాయముచేత మఱుగుపఱచును.

శా॥ ఆరామామణిమీఁది ప్రేమమున నిట్లారామసీమాసరో। వారంబుల్దిలకించి యందునతిదుర్వారంబులై మీఱు భృం। గారావంబుల చేననంగరణఘోరాంగారకంగురదంగాత్మృం। గారాగారముఁజేరి తాల్మి నిఱుపంగా రాక గారామునన్॥ 81

టీక॥ ఆరామామణిమీఁది ప్రేమమునన్। ఆగిరికాదేవిమీఁదియనురాగముచేత, ఇట్లు। పూర్వోక్తప్రకారముగా, ఆరామసీమా। ఉద్యానవనప్రదేశములయొక్క-యు, సరః। కొలఁకులయొక్క-యు, వారంబుల। సమూహములను, తిలకించి। విమర్శించిచూచి, అందున్। ఆయాస్థలములయందు, అతిదుర్వారంబులై। మిక్కిలియునివారింపబడనివై, మీఱు। అతిశయిం

చుచున్న- భృంగారావంబులచేత- తుమ్మెదలయొక్క-ఝుంకారధ్వనులచేత- అనంగరుజపొంగారక - మన్మథవ్యాధి ప్రబలమగుచుండఁగా, కురంగాక్షిశృంగారాగారముఁజేరి- గిరికాదేవియొక్క-శృంగారగృహముసందిరుగాఁబ్రవేశించి- తాల్మి నిలుపంగారాక- ధైర్యమునిలుపఁగూడక- గారాముసక -ప్రేమచేత- ఈపద్యమునకుముందరిపద్యముతోనన్వయము. ఈపద్యములోనసనంగరుజయనఁగా వ్యాధియనెడిసంచారీభావము॥ శ్లో॥ మనస్తాపాద్యభిభవోజ్వరాదిర్వ్యాధిరిష్యతే- అనిలక్షణము.

మ॥ అవనీనాథుఁడువలుకుఁజూచితెవయస్యాయీమణీధామమా। ధవళాక్షీమణియేఁగశూన్యగతియైతద్రూపచిత్రాహితో। త్సవమైతన్మృదుగానగుంభితరసార్ద్రమ్బైతదీయాంగరా । గవరామోదముపూనిమామకమనఃకంజాతమంబోలెడిక్॥ ౮౪

ఈపద్యములోమణిధామముమామకమనఃకంజాతమంబోలెడిక్ అనిచెప్పుటచేతమణిధామపరముగానువసురాజుమానసపరముగాను వర్ణద్వయమును విచారింపవలయును. ఏలాగుననగ, అవనీనాథుఁడువలుకక్- వసురాజీలాగనిపలుకుచున్నాఁడు-చూచితెవయస్యా- ఓయిస్నేహితుఁడాచూచినావా- ఈమణీధామము-ఈరత్నమయమందిరము, ధవళాక్షీమణియేగక్-ఆగిరికాదేవిపోగానే- శూన్యగతినై- పాడుపడినరీతిగలదై, తద్రూపచిత్రాహితోత్సవమై-తత్-ఆగిరికయొక్క,రూప-ఆకృతిగావ్రాయఁబడిన-చిత్ర- చిత్తరువుచేత,ఆహిత- పొందింపఁబడిన-ఉత్సవమై- కనులపండువుగలదైయనిమణిధామపరమైనయర్థము, తత్-ఆగిరికయొక్క, రూపచిత్ర-చిత్తరువుబొమ్మవలెనిశ్చలముగానిలిచియున్నరూపముచేత, ఆహితోత్సవమై కూర్పఁబడినవేడుకగలదయియని మానసపరమయినయర్థము. తన్మృదుగానగుంభితరసార్ద్రమ్బై- తత్- ఆగిరికయొక్క, మృదుగాన-నవ్యమైనసంగీతముచేత, గుంభిత-రచింపఁబడిన. రస,జలముచేత- అనఁగాసంగీతరసముచేతఁ గరఁగినరత్నకందళజలముచేతననుట, ఆర్ద్రమ్బై- తడుపఁబడినదైయని మణిధామపరమయినయర్థము. ఆగిరికయొక్క-మృదుగానముచేతఁ బూరింపఁబడినశృంగారరసముచేత స్తిమితమయినదని మానసపరమయినయర్థము. తదీయాంగరాగవరామోదముపూని-తదీయ-ఆగిరికాసంబంధమైన- అంగరాగ-మైపూఁతయైన-వర-కుంకుమపువ్వుయొక్క,నిఃవరంకాశ్మీరజంమతమ్॥ అని,వి. ఆమోదము పరిమళమును-పూని- వహించియనిగృహపరమయినయర్థము, తదీయ-ఆగిరికాసంబంధమయిన- అంగ-అవయవ విషయమయిన- రాగ-అనురాగజనితమయిన- ఆమోదము- సంతోషమును-పూని-వహించియనిమానసపరమయిన యర్థము,మామకమనఃకంజాతమంబోలెడిక్- నాయొక్క-హృదయకమలమునుబోలుచున్నది- చూచితెవయస్యాయని వెనుకకన్వయము, ఇక్కడమానసపరమయినయర్థమందు శూన్యగతియైనదనఁగాజింతయనెడుసంచారిభావమునకనుభావము, గిరికాస్వరూపసంస్లిష్టలముగానిలిపియుండుట చింతాఖ్యసంచారిభావము- గానము ద్దీపనవిభావము. రసమనఁగాఁబూర్ణమైనశృంగారరసము, అంగనాలంబనవిభావము, రాగమనఁబడునెడి స్థాయీభావము, ఆమోదమనఁగాశృంగారరసానుభావమయినప్రమోదము, వీనికిలక్షణములుఅనుపమకాంతి వైభవసమన్వితయనెడు పద్యముయొక్కవ్యాఖ్యయందుఁ దెలియజేయఁబడియున్నవి-మఱియువిశేషముగాఁబ్రతాపరుద్రీయాదులయందు జెప్పబడియున్నయవి.

సీ॥ శుచివృత్తినెన్నాళ్లుపచరించెనోతీర్థ సంవాసమిచటిహంసవ్రజంబు । సురసాలములనెన్నివరఫలంబులఁజెందినిలిచెనోయిచటిరాచిలుకచాలు । సుమనోనురక్తినెట్టిమహాసవంబుల నందెనోయిచటిమత్తాళిసమితి । యదననెంతతపంబుతుదిమీఱనోచెనోయిచటిగంధాంధబర్హిగణంబు॥ తేఁ॥లతివవెనువెంటదిరుగనబ్జాక్షిముద్దు । మోవిచవిఁగొనసతిమోవితావిగొసర । గన్యఘనకంకణనినాదగర్జనలరఁ! గాంచెననియుస్సురనుమహీకాంతుఁడపుడు॥ ౮౫

ఇచటహంసవ్రజంబు- ఇక్కడిమరాళసమూహము- శుచివృత్తినెన్నాళ్ళుపచరించెనోతీర్థసంవాసము- శుచియనఁగాఁబరిశుద్ధంబును- గ్రీష్మర్తువును. సి॥ శుచిశ్శుద్ధేనుపహతేశృంగారాషాఢయోస్సితే । గ్రీష్మేహుతవహేపిస్యాదుపధాశుద్ధమంత్రిణి॥ అని-వి. తీర్థమనఁగా బుణ్యక్షేత్రంబునుజలంబునుగనుక బరిశుద్ధవ్యాపారముతోడ బుణ్యక్షేత్రనివాస మెన్నాళ్ళుచేసెనోయనియర్థము, గ్రీష్మసమయప్రవర్తనముచేతగాసారజలసంవాసముసేయుచున్నదనిభావము, ఇచటిరాచిలుకచాలు- ఇక్కడిరాజకీరశ్రేణి- సురసాలములనెన్నివరఫలంబులఁజెందినిలిచెనో - సురసాలములనగాదేవతావృక్షములు- అనఁగాఁగల్పవృక్షములు- మంచిమైఁగసాలములు- అనగాదివ్యామామిడిచెట్లు- దేవతావృక్షములవలననెన్నివరరూపములైనలాభములుబొందెయుండెనోయనియర్థము. మంచితీయమామిడిచెట్లవలనశ్రేష్ఠమైనపండ్లనుగ్రహించియుంచున్నదనిభావము, ఇచటిమత్తాళిసమితి- ఇక్కడిమదయుక్తమైనతుమ్మెదలగుంపు- సుమనోనురక్తినెట్టిమహాసవమునందెనో- సుమనశ్శబ్దము దేవతలయందునుపుష్పములయందునువర్తించును- సవమనఁగాయజ్ఞమునుఆసవమనగామకరందమునుగనుక దేవతలయందలియనురాగముచేతనెట్టిమహాయజ్ఞమునాచరించెనోయనియర్థము. ని॥ యజ్ఞస్సవోధ్వరోయాగః॥ అని, అ. పుష్పానురక్తిచేత

మకరందాస్వాదనముసేయుచున్నదనిభావము, ఇచటిగంధాంధబర్హిగణంబులు- ఇక్కడిగర్వగ్రస్తమయూరసముదాయములు-అదనక- కాలమందు- ఎంతతపంబుతుదిమీఱనోచెనో - తపమనఁగాదపస్సునుగ్రీష్మర్తువును - ఎంతతపస్సుతుదిముట్టునట్టులుగాజేసెనోయనియర్థము. తపంబుతుదిక్ గ్రీష్మర్తువుయొక్క-చివరదైనవర్షర్తువునందు-మీఱనోచెనో- అతిశయముగానోచినదనిభావము. ఈలాగువజెప్పుటయెందుకనిన- అతివవెనువెంటదిరుగను - గిరికయొక్క-వెంటవెంటదిరుగుటకును- అబ్జాక్షిముద్దుమోవిచవిగొనక- గిరికయొక్క-మనోహరమయినయధరోష్ఠమురుచిజూచుటకును - సతిమోముతావిగొసరక గిరికయొక్క-ముఖవాసననుమాటిమాటికాస్వాదించుటకును- కన్యఘనకంకణనినాదగర్జనలరక్- గిరికయొక్క-యధికమయినకంకణధ్వనియనెడునుదుమువలననుతోషించుటకును- కాంచెనని-అవహారతవహించెనని- మహీకాంతుడు- వసురాజు- అప్పుడు-ఆసమయమందు-ఉస్సురనక-ఉస్సురనెడుననుకరుణముతోడనిట్టూర్పువుచ్చెను. ఇక్కడగిరికాదేవియొక్క-గమనాధరముఖామోదకంకణధ్వనులయందలిసజాతీయగమనారుణఫలకమలామోదగర్జాభ్రాంతిచేత దదనుసరణాదికమును జేయుచున్నహంసలు మొదలైనవానికి నభేదాధ్యవసాయముచేత లభింపఁబడినతపశ్శాలిత్వరూపస్తుతిచేతహంసాదులు ధన్యములైనవియనిస్తుతియనుదడను సరణాద్యభావమువలననేను ధన్యుడిగాకపోతిననెడు నిందయనుచోచుచున్నదిగనుక వ్యాజస్తుత్యలంకారము. శ్లో॥ ఉక్తిర్వ్యాజస్తుతిర్నిందాస్తుతిభ్యాంస్తుతినిందయోః॥ అనిలక్షణము.

ఉ॥ మించినవేడ్కతోనచటమీనవిలోచనమున్నువీణవా। యించినచోటుబోటులలయింపగమాటుననున్నచోటున। య్యంచితగాత్రియేఁగఁజెలులాగినచోటునుగాంచి రాగముల్। గాంచునమోహమయావృతులుగాంచుభజించుజలాచలత్వముల్॥ ౮౪

టీక॥ మించినవేడ్కతోక్-అతిశయించినవేడుకతోడ- అచటక్- ఆమణిమందిరమందు-మీనవిలోచన- గిరికాదేవి-మున్నువీణవాయించినచోటు-మున్నువీణవాయించినస్థలమును- బోటులలయింపగమాటుననున్నచోటుక్ - చెలికత్తెలుకోత్తిగములాడివేసటబొందింపగా దెరచాటునకుబోయియున్న స్థలమును- ఆయ్యంచితగాత్రియేగక్ - ఆగిరికాదేవిపోఁజూడఁగా-చెలులాగినచోటును-సఖులడ్డగించినస్థలమును-కాంచి-చూచినవాడై- రాగముల్గాంచుక్- శ్రీరాగాదిరాగములనుస్మరించెప్పుకొనుననియర్థము, అనురాగాతిశయమునుబొందుననియర్థాంతరము. ఇక్కడబహువచన మతిశయద్యోతనార్థమనితెలియవలయును, తమోమయావృతులుగాంచుక్- అనగాఁదిమిరప్రచురావరణములనుగాంచుననియర్థము. మోహరూపములైనయావరణములనుగాంచునని యర్థాంతరము. ఇక్కడదమస్సదృశమగుటవల్ల మోహమునకు దమోవ్యపదేశము,భజించుఁజలాచలత్వములు- మట్టిమల్లాడుటనూహించుననియర్థము. చాంచల్యమునుబొందుననియర్థాంతరము. ఇక్కడవీణావాదనాదిస్మృతినిచెప్పినాడుగనుక స్మృతియనెడు సంచారిభావము. చలాచలత్వమనఁగా జాపల్యమనెడిసంచారిభావము. అర్థద్వయమునకునభేదాధ్యవసాయము-రాగాదినిష్పత్తిస్థానమందుగానాదినిష్పత్తియుక్తమనితెలియవలయును॥

చ॥ జనపతియిట్లుపంచశరశాతశరాహతిఁజంచలింపగా। గనిహితమంత్రివల్కుమహీకాంతనిరంతరచింతనంతవిం। తనెగులుపూననేలలలనావలినాస్తుడవీవునిన్నుగ। న్గొనినలతాంగియీలువుమనోభవుడింతకుగొల్లలాడడే॥ ౮౫

టీక।జనపతి-వసురాజు-ఇట్లు- ఈప్రకారముగా- పంచశర-మన్మథునియొక్క, శాత-వాడిగలిగిన- శర-బాణములయొక్కఆహతిక్-దెబ్బతాకుడుచేత- చంచలింపగాక్- కంపింపగా-కని-చూచి- హితమంత్రివల్కుక్-ఇష్టసచివుఁడుపలికెను-ఏమనియనిన- మహీకాంత-భూమీశ్వరా- నిరంతరచింతక్-ఎడతెగనివిచారముచేత- ఇంతవింతనెగులుపూననేల-ఇటువంటియద్భుతవ్యాధనుబొందనేటికి- ఈవు-నీవు-లలనావలినాస్తుడవు- రమణీమన్మథుడవు- నిన్నుగన్గొనినలతాంగియీలువు- నిన్నుజూచినమగువయొక్క- ధైర్యమును- మనోభవుడింతకుగొల్లలాడఁడే - మన్మథుడు ముఖ్యముగాజూఱగొనఁడా - అనగానభిమానమెందకనిద్యాడనుట.

చ॥అతివగురుండుతావకపదానతుడంగనగన్నతల్లియా। ద్భుతభవదీయశౌర్యరసపోషితజీవనతొమ్మనెచ్చెలు। లతమునికథల్వోగడజాణలుబాలభవద్విలాసమో। హితహితకార్యసంగతికెనియ్యెడసందియమందనేటికిక్॥ ౮౬

టీక॥ అతివగురుండు- గిరికాదేవితండ్రియయినకోలాహలుడు - తావకపదానతుడు - నీయొక్క-పాదాక్రాంతుడనియర్థము- నీయొక్క-పాదాహతిబొందినవాడనియర్థాంతరము. అంగనగన్నతల్లి- గిరికాదేవినిగన్నతల్లియైనశుక్తిమతి- అద్భుత-ఆశ్చర్యకరమైన-భవదీయ-నీయొక్క,శౌర్యరస- శూరత్వముచేత-పోషిత- వృద్ధిబొందింపబడిన- జీవన- బ్రతుకుగలిగినదన్నయర్థము. జలములవలనఁ బ్రాబల్యము గనుక శౌర్యరసమనెడి రసముచేతఁ బోషింపఁబడిన రసముగలద

నిచ. తా౯-గాణిశయమును|గ్రహింపవలయును, కొమ్మనెచ్చెలులు| గిరికాదేవియొక్క-ప్రియసఖులు, సతతము|ఎల్లప్పుడును, నీకథల్వాగడజాణల|నీయొక్క-గుణకథనము సేయుటకు ప్రౌఢలు,బాల| గిరికాదేవి, భవద్విలాసమోహిత|నీయొక్క-విలాసములచేత మోహింపఁబడినదికాఁబట్టి,హితకార్యసంగతికిన్| అభీష్టకార్యసిద్ధియాటకు, «ఇద్యాడన్|ఈసమయమందు,సంది యుమందనేటికిన్| సంశయింపనేటికి, అనఁగా నెవరిసంగతివిచారించినను గేవలసాధీనమయియున్నదిగనుక గిరికాదేవినినీవు పరిగ్రహించుటకుసందేహమెంతమాత్రమును లేదనితాత్పర్యము.

క॥ బాలాపాణిగ్రహశుభ । వేళాసిర్ణీతికిపుడవిచ్ఛేయుము భూ।
పాలావతంసయనవిని । శైలారియుఁళీకద్ధైర్య చాతుర్యగుణన్॥ 87

టీక॥ బాలా|గిరికాదేవియొక్క-,పాణిగ్రహ| వివాహనిమిత్తమయిన,శుభవేళా| శుభముహూర్తముయొక్క-,నిర్ణీతికిన్|నిశ్చయమునకు, ఇప్పుడ|ఇప్పుడే, విచ్చేయుము| పట్టణమునకువిజయముసేయుము, భూపాలవతంస|రాజశిఖామణీ,అనన్|అనిపర్మసఖుఁడుపలుకఁగా,విని| విన్నవాఁడయి,శైలారి| కోలాహలపర్వతభంజకుఁడయినవసురాజు,అఖికద్ధైర్యచాతుర్యమునన్|లేఁ ధైర్యముయొక్క-, అనఁగాఁదెచ్చుకోలు ధైర్యముయొక్క-చతురత్వముచేత- ఈపద్యమునకుముందరిపద్యముతో నన్వయము. ని॥ అభీకంత్వప్రిమేన్యతే॥అని, యమరము.

మ॥ అగకూటాగ్రముడిగ్గి సంభ్రమసమగ్రాధోరణాసీతగం । ధగజోత్తంసము నెక్కి-చూడ్కి-కెలమిందత్కు-oభహస్త స్ఫు తుల్యగజాచారుకుచోరువైఖరులు చెల్వంబుట్టు ఘర్మంబు నే । ర్పొగడత్క-ర్ణవిశీర్ణ చామరమరుత్పోతంబులందీర్చుచున్॥ 88

టీక॥ అగ|కోలాహలపర్వతముయొక్క-,కూట| శిఖరముయొక్క-,అగ్రము|అగ్రభాగమును, డిగ్గి దిగినవాఁడై,సంభ్రమ సమగ్ర|సంపూర్ణమైనత్వరతోఁగూడుకొన్న, అధోరణ|మావటీనిచేత,ని॥ ఆధోరణాహస్తిపకాః॥అని,అ.ఆసిత|లేఁబడిన, గంధగజోత్తంసమున్|గర్వజగజశ్రేష్ఠమును,ఎక్కి-| ఆరోహణముచేసి, చూడ్కి-కెలమిన్|నేత్రములకానందమగునట్టులుగా, తత్|ఆగజశ్రేష్ఠముయొక్క-,కుంభ| కుంభములయొక్క-యు,హస్త| తుండముయొక్క-యు,ద్యుతులు|శోభలు,నగజా|గిరికా దేవియొక్క-,చారు|సుందరములైన,కుచ| స్తనములయొక్క-యు,ఊరు| తొడలయొక్క-యు,వైఖరులు|రీతులను, తెల్పన్|తెలి యఁజేయఁగా,పుట్టు|ఉత్పవించుచున్నఘర్మంబు| సాత్త్వికభావజనితమయినచెమటను, ఇందునకు—క॥సమరతిసుర్గ్లానులచే| విమలశరీరములయందువిస్ఫుటమగున| స్వేదమనభిధానముస్వే| దముఁగాబలుకుదురుసమ్మదమునవభిజ్ఞుల్॥ అని,లక్షణము. నేర్పగన్|ఉపాయముగా,తత్| అగజశ్రేష్ఠముయొక్క-,కర్ణ| చెవులనెడు,విశీర్ణచామర| అక్షీణచామరముయొక్క-,మరుత్పోతంబులన్|పవనాంకురములచేత, అనగాబుల్లవాయువులచేత,తీర్చుచున్| పోఁజేసికొనుచును, ఈపద్యమునకుముందరి పద్యముతో నన్వయము. ఈపద్యములో శరీరమందుఁబుట్టిన స్వేదమును నేర్పగా గజకర్ణచామరవాయువుచేతఁబోఁగొట్టు కొన్నాఁడుగాని వ్యజనాదులచేత బ్రకటముచేసినవాఁడు గాఁడుగనుక ఘర్మాకారగోపనరూపమయిన యవహిత్థయనెడి సంచారిభావము చెప్పఁబడినది.

మ॥ అవనీభర్తవినూతనాతనుపతాకాలోకసంప్రేక్షణీ । యవిలాసంబుగజాధిరాజ
గమనోదారంబుఁగాశ్మీరప । త్రవిచిత్రంబుదటిద్విభాసిరుచియాతద్వాహినీజాత
వైభవమున్ లోవెలిఁగాంచుచుంజనియెసంపద్పేటికిన్ వీటికిన్॥ ... ... * 89

టీక॥, అవనీభర్త|వసురాజు,వినూతన|అభినవమైన,అతనుపతాకా| మన్మథాంకముతోనమినములవంటి,ఆలోక|చూపుల యొక్క-,సంప్రేక్షణీయ|చూడఁదగిన,విలాసంబు| విలాసముగలిగినట్టిదియును,అనిగిరికావైభవపరమైనయర్థము. వినూతనమి క్కి-వినూతనమయిన,అతను|అస్తోకములయిన, పతాకా|ధ్వజములయొక్క-,ఆలోక| కాంతులయొక్క-, సంప్రేక్షణీయవిలా సంబు|చూడదగినవిలాసముగలిగినట్టిదియును, అనిసేనావైభవపరమైనయర్థము. ని॥ పతాకావైజయంత్యాంచసౌభాగ్యేం కేప్యజేపిచ॥అని,వి.ఆలోకొదర్శనద్యుతీ॥అని,అ. గజాధిరాజ| గజశ్రేష్ఠముయొక్క-, గమన| నడకవంటినడకచేత, ఉదారం బున్| అతిశయమైనదియునుయర్థము, మత్తగజేంద్రగతులచేతనతిశయమైనదియునుఅనియర్థాంతరము. కాశ్మీరపత్రవిచిత్రం బు|పత్రశబ్దముమకరికాపత్రములయందును అశ్వములయందునువర్తించుచున్నది.ని॥ పత్రంస్యాద్వాహనేపర్ణేపక్షే చశరపక్షి ణో॥.అని, వి, కుంకుమపత్రరచనలచేతవిచిత్రమైనదియును అనియర్థము. కాశ్మీరదేశతురంగములచేవిచిత్రమైనదియునుఅని యర్థాంతరము,తటిత్|మెఱుపుతీగవలె-విభాసి-ప్రకాశించుచున్న- రుచి-లావణ్యముగలదియునుఅనియర్థము, తటిద్విభా-మె ఱుపుతీగెయొక్క-కాంతివంటికాంతిగల, అసి-కత్తులయొక్క-,రుచి-ధాగధగ్యముగలదియునుఅనియర్థాంతరము.ఔన్న- అను

నట్టి,తద్వాహినీజాతవైభవమున్| శుక్తిమతీనదీసంభవమైనయాగిరికాదేవియొక్క-వైభవమునని యర్థము, సేనాసమూహ వైభవమునని యర్థాంతరము,లోవెలిఁజూచుచున్| లోపలను వెలపలనుఁజూచుచును, అనగా గిరికావైభవమునుహృదయమం దును సేనావైభవమును బాహ్యమందునుఁజూచుచు, సంపత్పేటికిన్|సంపదలకుఁబెద్దమందసమువంటిదైన,వీటికిన్|పట్టణమున కు,చనియెన్|పోయెను.

తే॥ నగరిపుసమానుఁడీరీతినగరికరిగి । సింధురముడిగ్గి గాంధారసింధుకుకుర।
కాశముఖ్యులననిపి ప్రకాశవృతది ! శాంతమగునాత్మకేళినిశాంతమొందె॥ 90

టీక॥ నగరిపుసమానుఁడు|ఇంద్రసమానుఁడైనవసురాజు, ఇక్క-డనగరిపుశబ్దముసాభిప్రాయము. ఈరీతినగరికరిగి|ఈచె ప్పఁబడినప్రకారముగాఁబట్టణమునకుఁబోయి,సింధురముడిగ్గి| ఏనుఁగునుదిగి, గాంధారసింధుకుకురకాశముఖ్యులననిపి|గాం ధారసింధుకుకురకాశఅనెడుదేశాధిపతులను సెలవిచ్చిపంపించి. ప్రకాశవృతదిశాంతమగు| మణికాంతులచేతనావరింపఁబ డినదిగంతములుగలదైన,ఆత్మకేళినిశాంతమొందె| తనయొక్క-క్రీడామందిరమునుబొందినవాఁడై.

చ॥ అతివలుద్రిప్పవారతులయట్లమనంబుభ్రమింపఁగుంభిని| పతిజలకంబు వేళయనిభామలు దెల్పఁగఁబత్తెరంబువె।
ట్టితిమనితోయ్యలుల్పడిబడిన్ నగరేగ దొస్థితోయథో| చితవిధులాచరించిపువుసెజ్జకునోయ్యనమేను దార్చుచున్॥ 91

టీక॥ అతివలుదిప్పవారతులయట్లమనంబుభ్రమియింపన్ । స్త్రీజనములిచ్చుచున్ననీరాజనము లేతీరుగాఁదిరుగునోయాతీ రుగామనస్సుతిరుగుచుండఁగాకుంభినీపతి|వసురాజు, జలకంబు వేళయనిభామలు దెల్పఁగన్| స్నానసమయమనికొంద ఱుస్త్రీలువిన్నపముసేయఁగాను, పత్తెరంబువెట్టితిమనితొయ్యలుల్పడిబడిన్నడతేరన్|భోజనపాత్రము సిద్ధపఱిచినామనికొం దఱుస్త్రీలువెంబడివెంబడిగావచ్చిమనవిచేయఁగాను,అనాస్థతో| దేనియందునునాసక్తిలేక, యథోచితవిధులాచరించిఅప్ప టికిఁదగినకృత్యములునిర్వర్తించి, అనఁగానాకమాత్రముగామజ్జనభోజనాదులుజరిగించినవాఁడై,పువుసెజ్జకునొయ్యనమేను దార్చుచున్|పుష్పశయ్యకుఁదిన్నఁగాశరీరముహత్తించుచును, అనఁగాఁబూఁబాన్పుమీఁదనొరగుచును, ఈపద్యమునకుముం దరిపద్యముతో నన్వయము, ఇందులో నవాస్థతోనన్నచోటనాలస్యమనెడిసంచారిభావము. ఇందుకులక్షణము,శ్లో॥ మంథోద్య మత్వమాలస్యంకర్తవ్యేషుప్రకీర్త్యతే॥అని, ఇంతపర్యంతము వసురాజునకుఁజింతాసంగమును జెప్పినాఁడు.

సీ॥ గిరికన్యమేననేకీభవించినఁగాని తియ్యవిల్తునినిరోధింపరాదు। సింధుజనెదనుంచిసిరులమించినఁగానిమిహిరాంశుఁ గనుసన్నమెలపరాదు । శుభవాణియభిముఖస్ఫురణఁజూపినఁగానిపరదుటంచలఁగ్రిందుపఱుపరాదు। పద్మినిఁగ రముఖప్రౌఢిఁదేల్చినఁగాని రేలమున్మరమువారింపరాదు॥ తే॥ నేర్పునటుంచునృపతియానెలఁతదలఁచి। తలఁచి సగమగుసాత్త్వికోదయదశాను| భావములఁజెందునున్మదప్రసవబాణ|బాణమగ్నుఁడగాంచుఁదాపమువహించు॥ 92

టీక॥ నేర్పునన్|ఉపాయముచేత, గిరికన్యమేననేకీభవించినఁగాని| గిరికాదేవియొక్క-శరీరమందొక్క-టిగామిళితమైనఁ గానియనియర్థము, ఇక్క-డషష్ఠీతత్పురుషసమాసము. పార్వతీదేవితనశరీరమందేకీభవించినఁగాని, అనఁగాహరుఁడైనగా నియనియర్థాంతరము. ఇక్క-డగిరికన్యయనునదికర్తృపదము, తియ్యవిల్తునినిరోధింపరాదు । మన్మథోద్రేకనివారణముసేయ నలవిగాదనిరాజపరమైనయర్థము , మన్మథసంహారముసేయఁబొసఁగదని శివపరమైనయర్థము. సింధుజనెదనుంచిసిరులమిం చినగాని| నదీసంభవమైనగిరికాదేవిని ఱొమ్మునఁజేర్చుకొనివైభవములచేతనతిశయించినఁగానియని యర్థము, క్షీరా బ్ధిసంభవమైనలక్ష్మినివక్షుస్థలమందునిలిపినగాని, అనగావిష్ణుడైనఁగానియనియర్థాంతరము , మిహిరాంశుగనుసన్నమెల పరాదు| చంద్రునివశవర్తిగాఁజేసికొననలవిగాదనిరాజపరము, చంద్రునినేత్రరూపముగాబ్రవర్తింపజేయగూడదనివిష్ణుపర ము,చంద్రసూర్యులువిష్ణుదేవునికినేత్రములౌటప్రకటము. శుభవాణియభిముఖస్ఫురణఁజూపినఁగాని|శుభవాక్కులుగలగిరికాదే విముఖమిచ్చిహర్షించుటనుగనుపఱిచినఁగానియనియర్థము, శుభాస్పదురాలైనవాణీదేవిముఖమందునిలిచినఁగాని,అనఁగాబ్ర హ్మనైనఁగానియనియర్థాంతరము. పరదుటంచలఁగ్రిందుపఱుపరాదు । ధూర్తమరాళములయొక్క-యుద్రేకమణఁపనలవిగా దనిరాజపరము, హంసలనువాహనములుగాజేసికొనిక్రిందుపఱుపగూడదనిబ్రహ్మపరము. పద్మినిఁగరముఖప్రౌఢిఁదేల్చినగాని- పద్మినీజాతిస్త్రీయైనగిరికాదేవినిగరనఖరనైపుణ్యముచేతనుల్లసింపజేసినగాని , అనగా స్తనజఘనాదులయందు నఖక్షతము లుజేసినఁగానియనియర్థము, పద్మలతనుగిరణప్రసారణముచేతనుల్లసింపఁజేసినఁగాని- అనగాసూర్యుఁడైనఁగానియనియ ర్థాంతరము, రేలమున్మరమువారింపరాదు| రాత్రులసముద్రేకమణఁపనివారింపనలవిగాదనిరాజపరము, రాత్రులనునిరసిం పగూడదనిసూర్యపరము.అటంచున్|ఈలాగునిపలుకుచును,నృపతి|వసురాజు, ఆనెలఁతదలఁచితలఁచి| ఆగిరికాదేవినిపలుమాఱు

దలఁచుకొని- సగమగుక్- కృతకృత్యమును బొందునని రాజపరమయినయర్థము. అథకానారీశ్వరత్వమును వహించినాఁడని శివపరమయినయర్థము, సాత్త్వికోదయదశాను భావము లఁజెందుక్- కంపస్వేదాదిసాత్త్వికోదయభావములను మన్మథావస్థఁ బడింటనిబొందునని రాజపరము. సత్త్వగుణోదయదశాప్రభావములను గాని- లేక సగుణోదయమును- దశానుభావములఁ గాదశావతారములను గాని పొందువనివిష్ణుపరము. ఉన్మదప్రసవబాణబాణమగ్నతఁ గాంచుక్- ఘనదోర్ఘషఁ జైనవన్మథునియొక్క బాణములయందు మునిఁగిపోవుటఁ గాంచునని రాజపరము. ఉన్మదప్రసవమనఁగాఁ బద్మము. అదిబాణముగాఁ గలవాఁడుగనుక ఉన్మదప్రసవబాణుఁడు మన్మథుఁడు అతనిబాణము పద్మప్రసవము. అనఁగాఁ బద్మము. దానియందు నిరంతరనివాసము సేయునని బ్రహ్మపరముగాఁ జెప్పవలయును- తాపమువహించుక్- చింతాదికమువలనఁ బుట్టిన వేదనను వహించునని రాజపరము. ఆతపతాపమును వహించునని సూర్యపరము. ఇందులో వసురాజునకు మొదటినాల్గు చరణములయందును సంకల్పావస్థయును గీతిమొదటిచరణమందుఁ గృశత్వావస్థయును జెప్పఁబడినవి. మ॥ అనిశధ్యాతనదీసుతావయవృక్దైయస్మోటయన్యోటశ్శో। భనముక్తావళులన్నవన్నదినవాబ్జంబన్నగోరంతనం। టునునొక్కింతముఖానురాగమును బూనుంగానియేసొమ్ముఁగా। కొనఁడేకాను కలిచ్చినంగొనఁడుగోరుక్కిండిదైవారఁగాక్॥ 93॥ అనిశ-ఎల్లప్పుడును-ధ్యాత-ధ్యానము సేయఁబడుచున్న- నదీసుతావయవ్యక్దైనదీసుతయైన గిరికాదేవియొక్క-సకలావయవములుగలవాఁడై అస్మోటి-ఆవసురాజు-అయ్యోటి- ఆశుక్తిమతీసంబంధమైన, శోభనముక్తావళులన్నక్- మనోహరములైనమౌక్తిక సమూహములని చెప్పినను- అన్నదినవాబ్జంబన్నక్- ఆశుక్తిమతీనదీసంబంధమయినపద్మమని చెప్పినను- గోరంతనంటును-ఇసుమంత స్నేహమును-ఒక్కింతముఖానురాగమును- ఇంచుకంతముఖప్రసాదమును- పూనంగాని- వహించువేకాని- అనఁగా ధ్యానముసేయఁబడుచున్న గిరికాదేవియొక్క యవయవములయందలి నఖవదనసాదృశ్యముచేత గిరికామాతయైనశుక్తిమతియందుఁ బుట్టినమౌక్తికాబ్జములన ధ్యానాంగీకారమయినప్పటికిని జేయనుగాని అనియర్థము. అక్కడగిరికానఖవదనసాదృశ్యమును గిరికామాతృసంబంధమునుమౌక్తికాబ్జాంగీకరణమందు హేతువులని తెలియవలయును. గోరంతయన్నపదములోను ముఖానురాగమన్నపదములోను జెప్పఁబడినగోరు ముఖములనెడిపదములుమౌక్తికాబ్జోపమేయభూతనదీసుతావయవస్ఫూర్తిని జేయుచున్నవని గ్రహింపవలయును. ఏసొమ్ముఁగైకొనఁడు- పైనఁజెప్పఁబడినమౌక్తికములుగాక మఱియేభూషణమును గ్రహింపఁడు- ఏకానుకలిచ్చినంగొనఁడు- పైనఁజెప్పబడినయబ్జముగాక నేకానుకలిచ్చినం బుచ్చుకొనఁడు - ఎందువల్లననిన - కోరుక్కిండిదైవారఁగాక్- గిరిగావిషయమయినయభిలాషము పూర్ణీభవించుమండఁగా - అనిసంబంధము. ఇందులో అనిశధ్యాతనదీసుతావయవృక్దైయని చెప్పినాఁడుగనుక చింతయనెడిసంచారిభావము. ఏసొమ్ముగైగొనకపోవుటయును- నేకానుకలిచ్చినంబుచ్చుకొనకపోవుటయును అరతియనెడునవస్థయని తెలియవలయును. ఇందుకు॥ శ్లో॥ అప్యత్రాప్రీతిరరతిః- అనిలక్షణము. తే॥ కన్యాలావణ్యరససుధాగాహనమున। విభునినయనమంబులస్వప్నవృత్తిఁ జెంద। మనసుతనురోజహేమాద్రిమనికిమరగి। మహితసురతానుభూతిశైమలయుచుండు॥ 94॥ కన్య గిరికాదేవియొక్క, లావణ్యరససుధాగాహనమునక్। కాంతియనెడునమృతమందలిస్నానముచేత- విభునినయనములు- వసురాజుయొక్క-నేత్రములు- అస్వప్నవృత్తిఁ జెందక్- దేవత్వమును బొందఁగాననియర్థము, నిద్రలేకుండుటను బొందగానని భావము. మనసు-మానసము- తత్-ఆగిరికాదేవియొక్క, ఉరోజ- కుచభారమనెడు- హేమాద్రి-కాంచనాచలమందలి- అనఁగా మేరుపర్వతమందలి-మనికిక్- ఉనికిని-మరగి- అభ్యాసముచేసికొని-మహిత-ఒప్పుచున్న- సురతా-దేవత్వముయొక్క, అనుభూతక్దై, అనుభవమునకుగాను- మలయుచుండుక్ - యత్నముసేయుచుండునని యర్థము. సంభోగానుభవమునకైయుద్రేకించునని యథార్థాంతరము, ఇక్కడ వసురాజునకు జతుర్థావస్థయైన జాగరవమును జెప్పినాఁడు.

సీ॥ శ్రమమునొందింపఁడో జగదద్భుతాఖండ కాండప్రయోగలాఘవము దెలిపి। సాత్త్వికగుణసారసామగ్రిసవరింపఁ డో సుమనోధర్మ మొనరఁదాల్చి। సంకల్పసిద్ధియొసంగఁడో తగు వేళసమితప్రతాపసాహాయ్య మొంది। నవ్యసాహిత్యచిం తవహింపజేయఁడో నవరసభావవైభవము జూపి॥ తే॥ యతనుఁడతనికి సహృదయుఁడై యుమేయ। శక్తి నేమేమి గావింపఁజాలఁడయ్యె। బతియునితరప్రసంగసంభావనమువఁ। దవులకతదేకపరవశుఁ డవుటయరుదె॥ 94

టీక॥ జగదద్భుత-జగదాశ్చర్యకరమును-అఖండ-అప్రతిహతమునైన, కాండప్రయోగ-బాణప్రయోగమందలి, లాఘవమునక్- కుశలత్వమును- తెలిపి- తెలియనుపదేశించి- శ్రమమునొందింపఁడో- పరిశ్రమమును బొందించినాఁడు కాఁడా - అనఁగా నభ్యాసము నభ్యసింపఁజేసినాఁడు కాఁడాయని యర్థము. జగదాశ్చర్యకరములైన యఖండబాణములనఁగా బుష్పబాణములు- వానియొక్క ప్రయోగనైపుణ్యమును గనుపఱిచి- అనఁగాఁ బ్రయోగించి వ్యథఁ బొందించినాఁడని భావము, సుమనోధర్మ మొనరఁదాల్చి- సిద్ధ

ర్మమునొప్పిదమగునట్టులుగా వహించి- సాత్త్వికగుణసారసామగ్రిక్- శమదమాదిగుణములయొక్క యోగ్యమైనసంపూర్ణత్వము-నవరింపఁడో- చక్కఁబఱచినాఁడు కాఁడాయని యర్థము, పుష్పకోదండము ధరించి సాత్త్వికభావసామగ్రిని సవరించినాఁడని భావము, అమిత-మితములేని-ప్రతాప- పరాక్రమముయొక్క, సాహాయ్యమొంది-సహాయతను బొందినవాఁడై- తగువేళక్- యుక్తకాలమందు- సంకల్పసిద్ధియొసంగఁడో- మనోరథసిద్ధి గలుగఁ జేసినాఁడు కాఁడాయని యర్థము, అమితప్రతాపుఁడనఁగా వసంతుఁడని చెప్పవలయును- వసంతసాహాయ్యమును బొంది విరహకాలమందు సంకల్పాఖ్యావస్థాభావస్థను బుట్టించినాఁడని భావము. నవరసభావవైభవముచూపి- శృంగారాదినవరసములయొక్కయు వానిభావములయొక్కయు వైభవమును దెలియఁజెప్పి, నవ్యసాహిత్యచింత వహింపజేయఁడో - నూతనమైనసాహిత్యవిద్యాచింతను వహింపఁజేసినాఁడు కాఁడాయని యర్థము, నవరస అనురాగమనెడిస్థాయిభావముయొక్కయు- భావ-నిర్వేదగ్లానిశంకాదిసంచారిభావములయొక్కయు- వైభవమును జూపి- అనఁగా వైభవమునుదయింపఁజేసి - నవ్యసాహిత్యచింతయనఁగా నూతనసంభోగచింతను వహింపఁజేసినాఁడని భావము. ఎవఁడనిన- అతనుఁడు-మన్మథుఁడు- అతనికిక్- ఆవసురాజునకు. సహృదయుఁడై - అనఁగా మిత్రుఁడైయని యర్థము, హృదయసంగతుఁడైయని భావము. అమేయశక్తిక్- ఎన్నశక్యముగాని సామర్థ్యముచేత- ఏమేమిగావింపఁజాలఁడయ్యెక్- ఏమిసేయనేరకపోయినాఁడు- అనఁగా నన్నికార్యములు చేయఁజాలినవాఁడైనాఁడనుట. కాబట్టి- పతియును- వసురాజును, ఇతరప్రసంగసంభావనమునవవులక- మన్మథేతరప్రసంగాదరమునందుదగులుకొనక - తదేకపరవశుఁడవుట మన్మథైకపరాధీనుఁడగుట, అరుదె-ఆశ్చర్యమా- అనఁగా నాశ్చర్యముగాదనుట.

క॥ సుమనోమార్గణవశుఁడై। క్షమయెల్లనుదగ్గతంబుగాఁ బించినయూ।
రమణునిసాంగయశోజా। లములీలం బాండిమంబలరెనెమ్మేనక్॥

టీక॥ సుమనః- మంచిమనస్సుగల, మార్గణ- యాచకులకు- వశుఁడై- స్వాధీనుఁడై- క్షమయెల్లను- భూభాగమంతయును- తద్గతంబుగా వించిన-వారలకు సమర్పించిన- భూరమణుని- వసురాజుయొక్కయని యర్థము, సుమనోమార్గణుఁడనఁగాఁ బుష్పములు బాణములుగాఁ గలమన్మథుఁడు. అతనికి- వశుఁడై-ఓర్పుగుణమంతయును నతనిపాలు చేసినవాఁడనిభావము, ని॥ మార్గణోయాచకేశరే॥ అని, వి. క్షితిక్షాంత్యోః క్షమాప్రోక్తా॥ అని,వి. సాంగయశోజాలముఁలక్ - సాకారమైనకీర్తిసమూహమాయెనన్నట్టులుగా- నెమ్మేనక్- శరీరమందు- పాండిమంబలరెక్- ధావళ్యమొప్పుచుండెను, ఇక్కడ సాత్త్వికభావమైనవైవర్ణ్యమును జెప్పినాఁడు.

సీ॥ పెనుగట్టుగోటమీటినమేటికిఁబ్రజెంత యరుదయ్యెఁ గన్యాకుచాద్రిగరిమ। గగనఘంటాపథక్రమణశీలునకెంత గనమయ్యెలతాంగికౌనుచదలు। బలువెల్లికిలయెల్లనిలిపినఘనునెంత సుడివెట్టెసతిదృగంశుస్రవంతి। యనుదిన వ్యయితనవ్యసువర్ణరాశినెంతాసగొల్పెవధూవిభాసువర్ణ॥ తే॥ మనుఘువిస్మితహృదయుఁడై కనికరించి। యవనిపతికాంతరంగికుఁడగుననంగుఁ। డనుపమోజ్జ్వలగాత్రినయ్యచలరాజ। పుత్రిఁదదధీనమానసాంబుజనొనర్చె॥ 96

టీక॥ పెనుగట్టుగోటమీటినమేటికిక్। మహత్తైనకోలాహలపర్వతమును పదనఖముచేత నెగమీటినపురుషశ్రేష్ఠునికి, కన్యాకుచాద్రిగరిమ। గిరికాదేవిచనుగొండలయొక్క గౌరవము, ఇక్కడ। ఈసమయమందు, ఎంతయరుదయ్యె। ఎంతఆశ్చర్యమాయెను, అనఁగా గిరికాస్తనపర్వతములు గోటమీటశక్యముగానివాయెననుట, గగన। ఆకాశమనెడు, ఘంటాపథ। రాజమార్గమందలి, క్రమణ। సంచారమే, శీలునకు। స్వభావముగాఁగలవానికి, అనఁగా దివ్యవిమానారూఢుఁడై యాకాశమార్గమందు సంచరించువానికనుట, లతాంగికౌనుచదలు। గిరికాదేవియొక్క మధ్యప్రదేశాకాశము, ఎంతగగనమయ్యె। ఎంతదుర్లభమాయెను, బలువెల్లికిక్। బలిష్ఠమైనశుక్తిమతీనదియొక్క వెల్లివరదకు, ఇలయెల్లనిలిపినఘనుని। భూమియంతయు చెడకుండనిలిపినమహాత్మునికి, సతి। గిరికాదేవియొక్క, దృగంశు-చూపులయొక్క-కాంతియనెడు-స్రవంతి- నది ఎంతసుడివెట్టె ఎంతసుళ్ళువెట్టెను-అనుదిన-ప్రతిదినమును-వ్యయిత-వ్యయముచేయఁబడిన- నవ్య- నూతనమైన- సువర్ణరాశిక్- బంగారుపురాసులుగలవానికి- వధూ- గిరికాదేవియొక్క- విభా-కాంతియనెడు- సువర్ణము బంగారము- ఎంతాసగొల్పె ఎంతఆశపెట్టెను- అనుచు- ఈలాగనిపలుకుచును-విస్మితహృదయుఁడై- ఆశ్చర్యాపిష్టమానసుఁడై-కనికరించి-దయఁదలంచినవాఁడై- అవనిపతికి-వసురాజునకు- అంతరంగికుఁడగు-మనస్సుగలిసినవాఁడైయని యర్థము, అంతరంగమందు బుట్టినవాఁడనిభావము. అనంగుఁడు- మన్మథుఁడు-అనుపమోజ్జ్వలగాత్రిని। ఉపమానరహితమై ప్రకాశమానమైనదేహముగలిగిన, అయ్యచలరాజపుత్రి। కోలాహలపర్వతరాజపుత్రియయినయాగిరికాదేవిని, తదధీనమానసాంబుజనొనర్చెక్। వసురాజునకధీనమైనమనస్సుగలదానిగాఁ జేసెను, అనఁగా వసురాజునం

దుగిరికాదేవికిద్వితీయావస్థయయినచిత్తసంగమమునుబుట్టించెననియర్థము.

మ॥ లలనారత్నమునాయ్యానాయ్యముననేలస్నేలప్రాయించిని। శ్చలవృత్తిక్ వరవర్ణపూర్ణఫలకాసంగంబునొందించి మి! సుక్కలుచేమాయుదర్థచింతవలతోనూల్కొల్పినెయ్యంపుటో। జ్జలంపైపైనెనయింపసాగెబటుశాస్త్రశ్రేణికాభ్యాస ముకా॥ 99

లలనారత్నముకా- స్త్రీరత్నమైనగిరికాదేవిని-ఓయ్యనాయ్యకా- తిన్నతిన్నగా-మెల్లనప్రేలస్నేలప్రాయించియలాగుచెంతప్రుట్టించిపొదాంగుష్ఠనఖముయొక్కయగ్రముచేత భూతలముమీదప్రాయించియనియర్థము- కొనప్రేలిచేతనేలప్రాంతలు ప్రాయించెననియర్థాంతరము. నిశ్చలవృత్తికా- నిష్ప్రకంపవృత్తిచేతననియర్థము, స్థిరవృత్తిచేతననియర్థాంతరము. వర్ణశబ్దమునకురూపము...మనుసువర్తించుచున్నది. ని॥ వర్ణోద్విజాదౌశుక్లాదౌస్తుతౌరూపయశోక్షరే॥ అని,వి.వర-ఏడుగడైనవసురాజుయొక్క,వర్ణ-రూపముచేత- పూర్ణ-నిండింపబడిన-ఫలకా- చిత్తరువుపలకయొక్క, సంగంబునొందించి-సాంగత్యమునుబొందించి యనియర్థము, వర-గొప్పదైన-వర్ణ-అక్షరములచేత- పూర్ణ-నిండింపబడిన-ఫలకా-పలకలయొక్క, సంగంబునొందించి- సాంగత్యమునుబొందించి అనగాబలకలుపట్టించియనియర్థాంతరము-మిసుక్కలు- పలుకులు-వేమాఱు-పల్లాఱును-తదర్థచింతనలతోడ-రాజప్రాప్త్యర్థమైనచింతనలతోడ-నూల్కొల్పి- సందర్భపఱచియనియర్థము- మిసుక్కలనగాజదువులుగనుకు,- చదువులుపలుమాఱునుదదర్థచింతనలతోనూల్కొల్పియనగా నాశాభ్యాసము యొక్కపల్లవలతో సందర్భపఱచియనియర్థాంతరము, నెయ్యంపుటొజ్జలు- ప్రేమయోపాధ్యాయులైనమన్మథుడనియర్థము- ప్రేమగలయుపాధ్యాయులనియర్థాంతరము- పటుసమర్థమైన- శాస్త్రశ్రేణికా-శాస్త్రమనగానికిగ్రడనిదేశము, అనగానాజ్ఞ,ని॥ నిదేశగ్రంథయోశ్శాస్త్రమ్॥ అని.అ. స్వకీయమైనయాజ్ఞాపరంపరయొక్క,అభ్యాసముకా- పరిచయమునని యర్థము, వ్యాకరణాదిశాస్త్రాభ్యాసమనియర్థాంతరము, పైపైనెనయింపసాగెకా- అంతకంతకుబొందింపసాగెను- ఇందులోనిశ్చలవృత్తియనగా స్తంభమనెడిసాత్వికభావము, ఇదియు.క॥ తలకొనినరాగభక్త్యాదులకతమునజేష్టలెల్లదొరగిశిలాదారులజేసినయట్లుండినకవితస్తంభాఖ్యసాత్వికంబైవెలయుకా॥ అనిలక్షణము.

శా॥ ఆతన్వంగియనంగఝూంకరణమన్యామ్యుక్తచూతాస్త్రని। ర్ఘాతంబోర్వకదమ్మలందుదటిచిగిరైపాకసంజాత కని। జాతప్రాతనుపాటుచేడదనవియేకసాగెమున్యన్నగా। జ్ఞాతిశ్చేదనలేనకిమ్మనెడివాచారూఢిసత్యంబుకా॥ 98

టీక॥ ఆతన్వంగి-ఆగిరికాదేవి-అనంగ-మన్మథునియొక్క, ఝూంకరణవత్- ఝూంఅనెడిధ్వనితోగూడిన- జ్యా-నారివలనఆసగాదుమ్మెదనారివల్లనుంచి- ముక్త-విడువబడిన- చూతాస్త్ర- చూతపుష్పాస్త్రముయొక్క,నిర్ఘాతంబు-ప్రహారమును- అనగాదెబ్బతాకుడును,ఓర్వక- సహింపలేక-తమ్ములంచుకా- తమ్ములనగాదోడబుట్టినవారనుబద్ధములును, తోడబుట్టిన నారవి-తటని-నవపల్లియయినను క్రిమతియొక్క, గర్భ-గర్భమునల్ల,ఏక- ముఖ్యమగునట్లుగా,సంజాత-పుట్టిన- కంజాతప్రాతము-పద్మ-సముదాయముయొక్క, పాటు- దెండకా- చాటునకుబోగా-అవి- అపద్మములు- ఏచకాసాగెకా-వేధింపసాగెను, మున్నున్నట్లుగాకా-ముందుముందుగాఅనివెనుకకన్వయము-ఏలాగనిన- జ్ఞాతిశ్చేదనలేనకిమ్మనెడివాచారూఢిసత్యంబుగకా- జ్ఞాతి యయినవపక్షమందు- అనగాదాయాదియున్నపక్షమందు నష్టిశోనేమప్రయోజనము అనునట్టిఅనగానష్టిజేసెడుకార్యము జ్ఞాతివలననేనుచున్నదనిభావము. వాచారూఢి-వాక్యనిరూఢి-సత్యంబుగకా- యథార్థమగునట్లుగా- గిరికాదేవినిబద్ధములు వేధింపసాగెననిసంబంధము. ఇక్కడగన్యకువివాహముగుటకుబూర్వముజ్ఞాతిత్వముగడదనిశాస్త్రసిద్ధముగనుక తు క్తిమతియందుగిరికాదేవితోగూడబుట్టినహేతువువలననంప్రాప్తమైన జ్ఞాతిత్వేవమునుచేతబద్మములుగిరికాదేవినివేధింపసాగెననియర్థము.

చ॥ ఎవ్వగజూడసాగెహరిణేక్షణపిన్ననాటనుండియుం। బరిచితిబూనిమంజుగతిమాధురియుకా మృదువాగ్విభూతియు। న్వరుసనెతెల్పితల్లికడవారుసుదంత్రిభజించువారునై। గరిమముగన్నసద్ద్విజశిఖామణులకా వసుఖచిత్తమై॥

టీక॥ హరిణేక్షణ-గిరికాదేవి- పిన్ననాటనుండియుకా-చిన్నప్పటినుంచి- పరిచితిబూని-మచ్చికపడి,మంజు- మనోహరమయిన- గతిమాధురియుకా-, నడకలయొక్కమరిపెమును, మృదువాగ్విభూతియుకా- మృదువాక్యసంపదను- వరుసనెతెల్పి- వెంబడివెంబడిగానేర్పియనిపూర్వసకపరమయినయర్థము, సత్య త్రివర్తనమునుచిన్ననివాక్యములునేర్పినవారని విప్రపరము నయర్థము, తల్లికడవారుసుదంత్రిభజించువారునై, గరిమముగన్నసద్ద్విజశిఖామణులకా- ద్విజలబ్దముపక్షులయందును విప్రులయందునువర్తించుచున్నది. తల్లియైనను క్తిమతీనదియొక్క యుభయతీరములయందును నివసించినవియును దంత్రిమైనకోలాహలపర్వతమునిసేవించినవియును నైగౌరవమునుబొందిన పక్షిశ్రేష్ఠములయినహంసకీరములనియర్థము. తల్లియందు కవారుసుదంత్రియొక్కపోష్యవర్గము లోనివారునునై పెద్దరికమువహించినవిప్రశ్రేష్ఠులనియర్థాంతరము. ని॥ దంతవిప్రాండ

జాద్విజాః॥ అని,అ. తమలబ్ధవిశ్రమ్మ్ముగాదమురాజునందభిలాషగలవారున్నగలవారైయనియర్థము.ధనలబ్ధవిశ్రమమైయయనియర్థాంతరము, ఎవ్వగజూడసాగెకా అస్వస్థాబుద్ధిచేతజూడసాగెను.ఉద్దీపనవిభావములైన హంసకీరములుబాధాకరాగనజనకములైయున్నవ్యాములాయెనుగనుక నెవ్వగజూడసాగెననుట.

తే॥ అకులాహార్యరంభవసయామలసపవనజాలములందూలగతిజాలదూబడోటగా।
గరిమనా వైతయవతేంద్రకన్యనైంగణుగాజేఘనవనుప్రార్థనమున॥ 100

టీక॥ అకులాహార్యసంభవ-కులపర్వతపుత్రియైనయా-గిరికాదేవి-అంసపవనజాలములకా - మందమారుతసముదాయముల చేత-తూలగతికా- మూర్ఛవలె- చాలదూలకోడగకా- మిక్కిలితూలిపోసాగెను- అదియుక్తమే- ఎట్లనిన-గరిమకా- శ్రేష్ఠత్వము చేత-తానెంతయుచలేంద్రకన్యమైనకా- అచలేంద్రకన్యయైనప్పటికిని - ఘనవసుప్రార్థనమునకా- ఘన-అధికమయిన- వసు-అధికమైనధనముయొక్క- ప్రార్థనమునకా- యాచనచేత-పలచనగుగాకా- చులకనయును బొందుచున్నదేకదాయనియర్థము, గరిమకా-గుర్వత్వముచేత- తానెంతయుచలేంద్రకన్యామైనకా-తానెంతపర్వతరాజనందనయైనప్పటికిని- ఘనవసుప్రార్థనమునకా- ఘనమైనవసురాజవిషయమయినయాచనచేత - పలచనగుగాకా- కృశత్వము నొందుచున్నదేకదాయనియర్థాంతరము. ఘనప్రార్థనమున్నాయుచలేంద్రకన్యకాపరాకాశ్యారము. ఇదియునుంగాక-పూర్వమందు కులాహార్యనందన కులసపవనజాలముల చేత జలనమయ్య క్రమనవిరోధముకనుపడుచున్నది యగుచుండగా ఆకులనైనయ హార్యనందనయనెనుకనుసాంతశబ్దశ్రయముచేతదస్ప్రరిహారమగుటవలనవిరోధాభాసాలంకారమును జెప్పదగినది.

చ॥ తెలితెలితెప్పమున్తియవుచిప్పలతొప్పగుబాష్పవారితో। ప్పిలిచనుగట్టుపైదొరంగు
పెంపునుతింపగనల్మోవవ్యోడ। స్వోయిచిమనోగతంబరసి వెల్వడితు క్తిమతీప్రవంతి
యాలయితిలవేణికాంచినవమహాత్రికిదెల్పగనేగుకైవడికా॥ 101

టీ॥ తెలి-గిరికాదేవియొక్క, తెలితెప్ప-తేటగలకనతెప్పలనెడు-ముత్తియపుచిప్పలకా-ముత్యపుచిప్పలచేత-ఒప్పగు-ఒప్పమన్న- బాష్పవారి-కన్నీరు- చిప్పిలి ఉబ్బరించి- చనుగట్టుపైదొరగుపెంపు- స్తనశైలముమీదప్రవహించునట్టియతిశయము, అవ్యోడకా-అసమయమందు- నుతింపగనవ్యోకా- కొనియాడదగియుండెను- ఏలాగనిన-తు క్తిమతీప్రవంతి- తు క్తిమతీనది- తెలదిమనోగతంబరసి వెల్వడి - కొమార్తెయైనగిరికాదేవియొక్క-యాంతర్యమును తెలిసికొనివెడలివచ్చి - అయలితిలవేణికాంచినవమహాత్రికిదెల్పగనేగుకైవడికా - ఆగిరికాదేవినిగన్న కోలాహలపర్వతునికిదెలియజెప్పెడికొఱకు పోవుచున్నదోయనన్నట్టులుగా-నుతింపగనవ్యోడనిసంబంధము. కనుతెప్పలనెడుముత్యపుచిప్పలచేతనొప్పుచున్నదాష్పవారిపూరమును ముత్యపుచిప్పలుగలతు క్తిమతీనదీజలపూరముగానుత్ప్రేక్షించినాడు,

చ॥ కొమిరెమనోవ్యథంబొగులగుచ్చికవుంగిటజేర్చితల్లితు। క్తిమతికదీయతాపశిఖికీలలనంకగబోలుగానిచో। ర
మణిసెయింబించిసాంకురపరంపరలకా ఘనసారవాలుకా। సమదయముకాసుజాతజలజాతదళంబులునుల్లసిల్లనే॥ 102

టీక॥ కొమిరె-కూతురైనగిరికాదేవి-మనోవ్యథకా బొగులకా- హృదయవేదనచేతబరితపింపగా- గ్రుచ్చికవుంగిటజేర్చి-గట్టిగాగౌగిలించుకొని- తల్లితు క్తిమతి- జననియైనను క్తిమతీనది- తదీయ-ఆగిరికాసంబంధమయిన- తాపవిరహవేదనమనెడు శిఖి అగ్నియొక్క, కీలలకా-జ్వాలలచేత- ఇంకగబోలుకా- ఇగిరిపోయియుండవచ్చును. కానిచోకా- అలాగునగాకపోయిన ట్లులయిన- రమణిసెయిమకా- గిరికాదేవిదేహమందు-బిసాంకురపరంపరలకా- లేతతామరతూడులయొక్కసమూహములును-ఘనసార-కర్పూరమనెడు, వాలుకాసమదయముకా ఇసుకతెరయును-సుజాత-లెస్సగాసంభవించిన-జలజాత-తామరలయొక్క,దళంబులుకా-రేకులును-అనగాలేతతామరకర్పూరదళములనుట. ఉల్లసిల్లవే- ఒప్పవుండునా-ఇక్కడగిరికాదేవికి శైత్యోపచారార్థముగాశరీరమందునిల్పినబిసాంకురకర్పూరపద్మదళములనుగిరికాలింగనమందుదద్విరహతాపానలజ్వాలలచేత శోషించినను క్తిమతీ సంబంధములయినబిసాంకురవాలుకాబద్మదళములనుగా నుత్ప్రేక్షించినాడు.ఈచెప్పుటచేతగిరికాదేవివిరహతాపాతిశయముప్రకటమగుచున్నది.

చ॥ ప్రసవశరాఖ్యయోగిబహుభంగులభావవిలిప్తిమదనపాని। తెపనగాధాతువేర్చిబలియించిరసంబునికాంతిమంతయు। న్వసువుగదేయమైమరచివాతికిగన్నజిభూషలెన్నదా। తసుఖుబుచేరిపట్టినసబట్టనుమాచియుజూడదెంతయుకా॥ 103

టీక॥ ప్రసవశరాఖ్యయోగి-మన్మథుడనెడురసవాదము చేయుయోగీశ్వరుడు-బహుభంగులభావనలిప్తి- అనేకవిధములుగానభావనలుచేయుటచేత బుట్టించిననివిస్మృతపరమైనయర్థము. పుష్పశరసములచేతభావనలుచేసియనియోగిపరమైనయర్థాంతరము,

మర్దనంబెనఁగఁగ ధాతుశేర్చి- పీడనమొప్పుచుండఁగానింద్రియమూర్ఛనమను బుట్టించియాయర్థము- సూరకమనుటకు యుండుటను సుఁడగానర్థ) కాన్నిగ్గిరికధాతువులోకనుఁ జేసియనియర్థాంతరమును॥ ధాతుర్ప్యేంద్రియేషుత। శబ్దమోనిహాఖ్యాశతస్తనేరు ర సాదిషు। యువజ్ఞిలా దోషే స్మాదౌ విశేషాత్ గైరికేస్త్రీ ప్వచ॥ అని, మే. బలియుంచిరసంబు అరుగాగమునుప్త్రీనము గానిపించి గాని యర్థము- పాదరసమును బద్ధముచేసియనియర్థాంతరము. ని॥ రసోగంధరసేజలే। శృ[illegible] రేవావిషేశీర్యేతిక్షా వాద్రవరాగ యోః। దేహధాతుప్రభేదే పారదస్వాదయోఃపుమాన్॥ అని [illegible] మే. [illegible] శాంతమంతయు వ్యసనమ్రఁగజేయుక్। గృహమందంతటను సు రాజుపొడగట్టినట్టులు చేయుచుఁగానియర్థము- గృహమంతయును బంగారమగునట్లుచేయుచుఁగాపరియర్థాంతరము. సైనార జి-నరీ స్థి యెఱుఁగనిదై యనియర్థము, మదన్ముచేతశరీరస్ఫురణలేనిదై యనియర్థాంతరము. నాతి- గిరికాదేవి, గళన్మణిహార వై ప్రదు- జారిపోవుచున్నరత్నాభరణములను సవరింపదనియర్థము. ఆప్తసఖులు చేరిపలికినను బలుకదు- ఇష్టసఖులు దగ్గిరఁజేరి మాట్లాడినను బల్కదనియర్థము. ఇష్టసఖులు పల్కరించి వివమారుత్తరమిచ్చియాదరింపదనియర్థాంతరము. చూడు యుజూడ దెంతయుక్-సన్నిహితః స్తుతులను గూడఁజూడదనియర్థము, కన్నుమిన్నుగానదనియర్థాంతరము. ఈపద్యమున బహుభంగు లభావనలవగా సంకల్పమనెడి యవస్థావిశేషము- మర్దనమనఁగానంతఃకరణద్రవీభవనము- ధాతువేర్పడుటయనఁగా ప్రళయ మనెడి సాత్త్వికభావము॥ శ్లో॥ ప్రళయస్సుఖదుఃఖాద్యైర్గాఢమింద్రియమూర్ఛనమ్ అని-లక్షణము. బలియుంచినరసమనఁగారతి యనెడిస్థాయిభావము. వసురాజును సర్వత్రచూచుటయున్మాదమనెడి సంచారిభావము. ని॥ ఉన్మాదశ్చిత్తవిభ్రమః। అని, అమై మరచుటయును గళద్భూషణమును సవరింపకపోవుటయును సఖులకుమారుత్తరమియ్యకపోవుటయును మోహమనెడి సంచారి భావము- వీనికిలక్షణములు- అనుపమకాంతియనెడి [illegible] పద్యవువ్యాఖ్యయందు వ్రాయబడినవి.

ఉ॥ క్రౌంచకయంబుధింబడినకొండలపత్రములూడ్చదయ్యెనూ। [illegible]ంచులకత్తి నానియుడుటంతయునెంతనికంతుచేతినూ। అందులకత్తిహత్తి[illegible]రాలికుచాద్రులమెంచెఁబత్రరే। ఖాంచితవైభవంబెడలనాతతబాష్పమహాపయోనిధిన్॥ [illegible]

టీక॥ నూఱంచులకత్తి- అనఁగా శతకోటియైనవజ్రాయుధము, క్రౌంచక-భయపడక- అంబుధింబడిన- సముద్రమందుఁబడి న, కొండల-పర్వతములయొక్క, పత్రములూడ్చదయ్యెన్- ఱెక్కలుగొట్టివైవదాయెను- దానియుడుటంతయు నెంతని- ఆశత కోటియొక్క పొగరెల్లయు నెంతలోనిదియని- కంతుచేతినూఱంచులకత్తి అనగా మన్మథునిచేతనుండెడు శతకోటయనియర్థ ము, శతపత్రమనిభావము, హత్తి తగిలినదై, పత్రరేఖాంచితవైభవంబెడలన్- ఱెక్కలయొక్క చక్కదనము వీడిపోవునట్టులు గానియర్థము, మకరికాపత్రరచనలయొక్క సొగసు చెడిపోవునట్టులుగానని భావము. జవరాలికుచాద్రులన్-గిరికాదేవియొ క్క చన్నులనెడు కొండలను, అతన-విస్తారమైన, బాష్ప-కన్నీరనెడు-మహాపయోనిధిన్- మహాసముద్రమందు-ముంచెన్- ముం చైవేసెను. అనఁగా బత్రములూడ్చకయే నాకాదిపర్వతములను సముద్రమాత్రమందుమునఁగునట్టులు చేసిన యింద్రునిచేతి నూఱంచులకత్తికంటె బత్రములు వీడిపోవునట్టుగా గిరికాకుచపర్వతములను బాష్పమహాసముద్రమందుముంచిన కంతుచేతి నూఱంచులకత్తియెక్కువదియనియర్థము, అతిశయోక్తిరూపకానుప్రాణితమైనవ్యతిరేకాలంకారము, ఇక్కడమూఁడవచ రణమందు జవరాలన్నచోటనుండు అలనెడుపదము మొదట రేఫాగమము వచ్చినదిగనుక విశ్రమము చెప్పినాడు. ఇందుకు,

గీ॥ అలనుపదంబుమొదలను రాగమంబు। వచ్చుసంధికినుభయంబువదికిజెల్లు। సతివజవరాలుబాలింతరాలుముద్దు। రా లుధగ్నిశ్మశానాలనగాతుసారి॥ అని, యప్పకవీయపు లక్షణము.

క॥ కంబ[illegible]యునావిలోకన।ఖంజ[illegible]యుగమెదవ్రాలగనివసువాలో।రంజిలుటదెలిసిశంబర।భంజనుడతినిశితవిశిఖపఙ్క్తినగ ళ్చెన్ [illegible]కంజనయనా, గిరికాదేవియొక్క, విలోకన-వీక్షణములనెడు, ఖంజనయుగము-కాటుకపిట్టలయొక్క జోడు,ని॥ ఖంజ రీటస్తుఖంజనః. అని, అ- ఎవసువ్రాలెన్- హృదయప్రదేశమందు వ్రాలఁగాననివిలోకనపరమైనయర్థము, సంభోగర్థమై వ్రాలఁ గాననిఖంజనపరమైనయర్థము. కని-చూచి- వసువాలో రంజిలుటఁదెలిసి- వసువనఁగా వసురాజునుధనంబునుగనుక వసురాజా గికన్యహృదయమందు ప్రకాశించుట దెలిసినవాఁడైచూసినమన్మథపరమైనయర్థము. ధనముకాటుకపిట్టలు సంభోగర్థమై వ్రా లినభూమిలోనుండుట దెలిసినవాఁడై యునికిరాతపరమైనయర్థము, శంబరభంజనుఁడు- శంబరశబ్దముశంబరాసురునియందు ను జేపయందునువర్తించుటవల్లదిగనుక శంబరాసురభంజనుఁడైనమన్మథుఁడనియర్థము, మృగభంజకుడైనకిరాతుఁడనియర్థాం తరము, శంబరో దైత్యమత్స్యైణశైలజలాంతరే॥ అని, ని. అతనిశితవిశిఖపఙ్క్తినగల్చెన్- మిక్కిలివాఁడిగలిగినబాణప ఙ్క్తిచేఁ భేదించెనని యుద్ధమాత్రమన్వయము. ఇక్కడఁగాటుకపిట్టలుసంభోగార్థమై వ్రాలినచోటఁ ధనముండునని చెప్ప నైనను, గద్య॥ ఖంజరీటమిథునమైథునసంచారోపజ్ఞాతసన్నిధి[illegible]ఁటుకతముతికిరాతఖర్వ్యమానస్థలకటతాళ్యశే [illegible]

యము॥ అని, పూర్వోక్తసిద్ధయోగము. తే॥ పూటపూటకశరతోరటిపోడముకతన। విన్ననైయున్నదీకన్నవేణిదూల। సన్న గిలియున్నతెన్నెడనునెయ్యకటి। యూర్మికలుకంకణాకృతినొనరెవపుడు॥ [illegible]

టీక॥ పూటపూటకశరతోరటిపోడముకతనన్- ప్రతిదినమందును సంవత్సరకోటియుద్భవించుచున్న హేతువువలన, అనఁగా నొకదినము కోటిసంవత్సరములుగా నుండుటవల్లననుట, శరత్తులకోటిపుట్టుటవల్ల- ఇక్కడగోటియనఁగా భాగమని తెలియ వలయును, విన్ననైయున్నదీకన్న-చిన్నబోయినదైయున్నగిరికాదేవి- వేణిదూలన్-జడతూలిపోఁగానని యుప్రత్యాహమంతీనిపోఁ గాననియర్థము, సన్నగిలియున్నగతిన్-కృశించియున్నరీతిమును, ఎన్నఁజనునె తలంపఁగూడునా- అనఁగా నెన్నశక్యముగా దనుట, అటు అద్యాయో అవును, అనసుయమందు, ఊర్మికలుకంకణాకృతినొనరెన్- ఉంగరములు కంకణములాయెననియు, తరంగములు జలబిందుప్రవాహములయ్యెననియునర్థము. ఇందులో గార్శ్యావస్థను జెప్పినాఁడు. ఇదిసమాసోక్త్యలంకారము.

సీ॥ మదినున్నమరుఁడువంపమహోగ్రగతివచ్చు కమ్మదెమ్మెరలనగదసెనూర్పు। లూర్పుగాడ్పులగాకకులికిపొండున్నపాలి ఖుండలిహైబూనెకుచసుగాద్రి। కుచసురాద్రిగరంగఘోరతాపార్చినాబడసెబుప్పొడిలోటికలవుజెమట। జెమటవెల్లు వకుఫేనములయ్యెనుగాకనవసినిరుగబొంగుహారమణులు॥ తే॥ హారమణివారతారాపసారమునుగ। ఘోరమూర్చాం ధకారవిస్తారమునుపెం। హారమై రేయిబగలునేర్పఱుపకునికి। మగువకనుదమ్ములుమోడ్పుమరువవయ్యె॥ [illegible] ❀

టీక॥ మదినున్నమరుఁడువంపన్- మనస్సునందున్నమన్మథుఁడు పంపగా- మహోగ్రగతివచ్చు। మహోగ్రమనుగావచ్చునట్టి, కమ్మదెమ్మెరలన్- మలయమారుతములలోయున్నట్టులుగా- కదసెనూర్పులు- నిట్టూర్పులుతటస్థములాయెను, ఊర్పుగాడ్పులరాక కులికి- ఆనిట్టూర్పులనెడువాయువులయొక్క యాగమనమునకు భయపడి - కుచసురాద్రి- స్తనమనెడుసురాద్రియనఁగా కాంచ నాచలము, పాండుప్రభాళి- తెల్లనితామరతూడనెడు, కుండలి- సేవాహిని- హైబూనెన్- తననుపరించెను- ఇక్కడఁబంగారుక ఠినముగ్ధించవలయును, ఘోర-భయంకరమైన, తాప-విరహతాపమనెడు అగ్నిన్ అగ్నిజ్వాలచేత, కుచసురాద్రి- స్తనమనె డు కాంచనాచలము, కరంగరాన్-కరిగినదోయనునట్టులుగా- పడసెబుప్పొడితోటివలవుజెమట-పుప్పొడితోటి- పుష్పపరాగస తాగముతోడ- వలపుఁజెమట।పరిమళయుక్తమైనశ్రమజలము, పడసెన్-స్రవించెను- జెమటవెల్లువకున్- అశ్రవుజలము నెం క్క-వెల్లివరదకు-పెనుకాకన్-మహత్తరమైనవిరహతాపముచేత- అవిసి-కుమిసి-నీరుగబొంగు-నీళ్ళగాబొంగుచున్న- హార మణులు-హారమౌక్తికములు- ఫేనములయ్యెన్-నురుగులగానేర్పడియెను- హారమణివార-హారమౌక్తికసమూహమనెడు, తా రా-నక్షత్రములయొక్క, అపసారమును-పోవుటయును-కఠోర-కఠినమైన, మూర్ఛా- పరవశత్వమనెడు, అంధకార-చీఁకటి యొక్క, విస్తారమును ఆధిక్యంబును-అపారమై-దరిమట్టనిదై, రేయిబగలునేర్పఱుపకునికిన్- రాత్రియగుటయు బగలగుట యునేర్పాటుగాకయున్నందున, మగువకనుదమ్ములు- గిరికాదేవియొక్క నేత్రములనెడు కమలములు - అనమోడ్పు మరువవ య్యెన్- అర్ధనిమీలనమును మానకయుండెను. అనగా గిరికాదేవికి వసురాజవిషయమైనవిరహాతిశయము చేతనిట్టూర్పులుదయిం చెను- స్తనములు తామరతూండ్లచేతగప్పబడియెను, శరీరమంతయు జెమటపట్టెను, తాపముచేత హారసంబంధములైన ముత్యా ములు పేటలిపోయెను, మూర్ఛ క్రమ్మిన్నులరగన్నులు వడియెనని యర్థము. ఈపద్యవుపాదములు ముక్తాపదగ్రస్తములు గాఁజెప్పంబడియెను.

సీ॥ వరగుణజాలసంవననసామగ్రితో బాణంబులాశలబాదుకొల్పి। చటులతాపానలజ్వాలికలేరపిజీవనమంతయుగలం చివసచరాళి। నిశ్వాసంబులు రేచినిగుడుగాతరనేత్ర శంబనంబులువాడుశరభగండ। కమలుదూలెడ విచిత్రకాయులీల లసోయుగములుపిడొక్క-సుభద్రగతులజడియు॥ తే॥ నాతతే స్తబ్ధరోమంబులలసిత్రాలు। ఘనసితాపాంగములుగా గగాంధస్పష్టిబలుపివేటాడదొడగెశంబరవిరోధి। కాంతయావనరేఖలోగల యమెలగి॥ ❀

టీక॥ ఈపద్యగీతియందు జెప్పబడిన శంబరవిరోధియనెడు విశేష్యపదమునకు మన్మథుఁడనియు గిరాతుఁడనియునుబ్రకృతా ప్రకృతశ్లేషగల్పించియంతటనర్థద్వయమునుగలుగజెప్పినాడు. ఏలాగనిన-వర-వసురాజువసురాజుయొక్క, గుణజాల- రూపయౌ వనాదిగుణసముదాయరూపమైన- సంవననసామగ్రితోన్- వశక్రియాసామగ్రితోడననిమన్మథపరమైనయర్థము, వర- దృఢత రమైన-గుణ-అల్లెత్రాళ్ళయొక్కయు, జాల-వలలయొక్కయు సంవనన-వశక్రియలయొక్కయు, సామగ్రితోన్- సాధనములతో డననికిరాతపరమైనయర్థము. ని॥ వశక్రియాసంవననమ్. అని, అ. బాణంబులాశలబాదుకొల్పి, బాణములనగా నిక్కడబంధనము లు, వానిని శలచేతనావాదించి- అనగా నాశాబంధనములుగలుగజేసియనియర్థము. ఉదిశాల్లోనానాదిక్కులమోటించి- యని యర్థాంతరము, చటుల-తీవ్రమైనతాపసంతాపరూపమైన, అనల జ్వాలికలు అగ్నిజ్వాలను, నెరవి-వ్యాపింపజేసియనియు

ర్థము. తీవ్రతాపము లైనయగ్నిజ్వాలలను నెరపియనియర్థాంతరము. జీవనమంతయు గలంచి-బ్రదుకంతయు నకలతఁబొందించి యనియర్థము. జీవనమనగా నుదకము-నుకసరోవరోదకములను దృష్ణవశుములు కలిగి అనితము గా జేసి యనియర్థాంతరము వనచరాళినిస్వనంబులు రేచి- వనచరములనగా శుకపికాదులును- వనచరులనగా నెఱుకువాండ్రును- శుకపికాదిపక్షిసమూహము యొక్క- కలకలధ్వనులు మీఱునట్లులుగా జేసియనియర్థము. ఎఱుకువాండ్రయొక్క- కూతలు బొబ్బలు నతిశయించునట్లు చేసి యనియర్థాంతరము, నిగుడు గాతరనేత్రశంబరంబులు ఉబ్బణించుచున్నచంచలనేత్రజలములును అనియర్థము. బయలుదేరుచున్నదీనదృష్టులైన యెఱ్ఱజింకలను అనియర్థాంతరము, వాడు-వదలిపోవుచున్న-శరభ-శరమనగా జెల్లువెన్నుగనుక- దాని యొక్క-కాంతివంటి కాంతిలో గూడుకొన్న-అనగా విరహపాండురమైన- గండకములు-కపోలములును అనియర్థము, అలయుచున్న శరభగండక నామమృగములని యర్థాంతరము. శరభమనగా నెనిమిది కాళ్ళుగలమృగంబును- గండకమనగా గండామృగంబును- తూలెడు చిత్రకాయ పీలలు-తూలిపోవుచున్న చిత్రములైన గాత్రవిలాసములును అనియర్థము. తూలియాడు చున్నవ్యాఘ్రపిల్లలును అనియర్థాంతరము. ని॥ ద్వీపివ్యాఘ్రశ్చిత్రకాయః అని, యమర శేషము. సోయగముపీడ్వ-సుభద్రగ తులు-సొంపు చెడినశుభయానములును అనియర్థము. మందత్వము విడిచినవనగజవిశేషముల యొక్క-సంచారములును అనియర్థాంతరము. ని॥ భద్రోమంద్రోమృగశ్చేతివిక్షేయాస్త్రివిధాగజాః॥ అని, యమరశేషము, బడియు-సమయుచున్న - ఆతత-విస్తారములైన- స్తబ్ధ- నిట్టపొడిచిన, రోమములును అనియర్థము. భయపడుచున్న యాతతముతైనవరాహములును అనియర్థాంతరము.ని॥ దంష్ట్రీ ఘోణీ స్తబ్ధరోమా॥ అని, అ.అలసి వ్రాలుఘనసితాపాంగములు- అలసతచేత వ్రాలుచున్నయధికధవళములైన క్రేగంటిచూపులును అనియర్థము, గమనపటుత్వము లేక వ్రాలుచున్నగొప్ప సెమళ్ళను అనియర్థాంతరము. సితాపాంగమనగా శుక్లాపాంగములను గ్రహింపవలయును- కాగ-అగునట్లుగా-కాండవృష్టిబలిమి బాణవర్షముగురిపించి- శంబరవిరోధి-మన్మథుడనియర్థము. కిరాతుడనియర్థాంతరము. కాంతయౌవనరేఖలో గలయమెలగి-గిరికాదేవియొక్క యౌవనస్థావములలో గలయదిరిగియనియర్థము. కాంతయా-రమ్యమైన-వనరేఖలో- అరణ్యశ్రేణిలో-కలయ మెలగి- కలయదిరిగియనియర్థాంతరము, వేటాడపోడగ- వేటాటవోచ్చెను. అనగా మన్మథుడు గిరికాదేవిని విరహపరితాపప్రాప్తినిబొందించెనని ఫలితార్థము. ఈపద్యములో నాలంబనోద్దీపనవిభావసాత్త్విక సంచారీభావములు గ్రంథవిస్తారభయమువలన వ్రాయలేదు. ఇక్కడ బ్రహ్మశ్లేషయని విచారింపదగినది.

చ॥ అలికులవేణి యిట్లు వలయాంకబిసాంబురపన్నగాళికిం । జలమరిచల్లగాలికిని జక్కరథాంగముతేజిదోలుపూ।
విలుతువయాళికిం జిగురువిందులనీలిగయాళికిన్ హాలా । హలగుళికాభదుర్మదఘనాళికి నాళికిలోఁగయాత్మలోన్॥ 109

టీక॥ అలికులవేణి-గిరికాదేవి- ఇట్లు ఈచెప్పబడినప్రకారముగా- వలయాంక-కుండలాకారమే చిహ్నముగాగల- బిసాంకుర-తామరతూడులనెడు-పన్నగాళికిన్-సర్పశ్రేణికిని-చలమరిచల్లగాలికిని- చలపాదియైనమలయమారుతమునకును- చక్కెరథాంగముతేజిదోలుపూవిలుతువయాళికిన్- చక్కెరథాంగముతేజియనగా బంచదారయే దాణాగాగలగజ్జము, అనగా జిలుకదానినతిపించునట్టిమన్మథునియొక్క, వయాళికిన్-అనగా వాహ్యాళికిని, వయాళియనెడుపదము వాహ్యాళిశబ్దమునకుదద్భవము, వాహ్యాళియనగా వినోదార్థమైనసపరివారబలవిహారము.ఇందుకు.గీ॥ ప్రమదనిష్యందతరనేత్రసద్మలగుచు। చౌదజనులవిలోకంపబ్రమదలీల।సముచితానల్పపరివారసహితుడగుచు। నవనినాథసుతుండు వాహ్యాళివెడలె॥అని. శృంగారనైషధమందును.ఉ॥ పాలనుసీసునేలుపటుపంగలమావులవేదవీథివా। హ్యాళియొనర్చునేయపికులాలకతాసితవర్ణయయ్యనే। బాలసువర్ణదేహమునబాసినునానుమోమువేల్పుప్రో।యాలుప్రవీణమామకమహాకృతినాథుగ్నతార్థునేయుతన్॥అని. రామాభ్యుదయమునందు నుప్రయోగింపబడియున్నది. చిగురుపిందులనీలిగయాళికిన్-చిగురువిందుభోజనముగాగలనల్లనిగయ్యాళికి-అనగా గోకిలకును- హాలహాలగుళికాభ- కాలకూటపుముద్దతో సమానమైన-దుర్మద-దుష్టమైనమదముగల- ఘన-గొప్పదైన- అళికిన్-తుమ్మెదకును- ఆళికిన్-చెలికత్తియకును- లోఁగి-జడిసినదై-ఆత్మలోన్- తనమనసులో- ఈపద్యమునకుముందరిపద్యముతో నన్వయము. దేశ్యమైననౌతే జియనెడుపదమునకు-దీర్ఘాణాంపూర్వస్వప్రాప్యత్॥ న- అను సూత్రముచేత హ్రస్వము ప్రాప్తించి - నచదేశ్యపదే॥న,అనెడుసూత్రముచేత హ్రస్వప్రాప్తి లేకున్నను- నైకవర్ణైనదేశ్యేపిహ్రాస్వోదేశ్యేతువాక్యచిత్ - అనెడునధర్వణవచనమువలన హ్రస్వమువచ్చినదని తెలియవలయును. గయ్యాళి-గయాళి- అని-ద్విత్వాద్విత్వరూపభేదముచేత రెండువిధములును గలదు.ఇందుకు బ్రమాణము.అద్విత్వంచభవేద్విత్వేదీర్ఘోహ్రస్వశ్చకేషుచిత్-అనియధర్వణవచనము. ఈపద్యముతో షట్స్థానోద్దీపనములను జెప్పినాము. ఉ॥ అమ్మకచెల్ల ధైర్యవిభవాతిశయంబునతండ్రి పెంపులే।శమ్మును గాననైతి జడజన్మమునన్ జననుంత్రిబోలితిన్।

గ్రమ్మని దాఘతాపహతిఁగ్రాగుచుజిక్కితిలోఁతుదక్కిని । కమ్మగఁదండ్రిచాయగలకన్యలుధన్యలుగావసుంధరన్॥

టీ॥ అమ్మకచెల్ల అనగా నేనేమి సేతుననుట- ఇది సంతాపవాక్యము, ధైర్యవిభవాతిశయంబునన్- నిశ్చలత్వాతిశయముచేత- తండ్రిపెంపులేశమ్మును గాననైతిన్- తండ్రియైనకోలాహలపర్వతుని యొక్క-యతిశయమును లేశమాత్రమైనను బొందజాలనైతిని- అనగా నెంతమాత్రమును దండ్రినిబోలనైతిననుట, జడజన్మమునన్ జననుంత్రిబోలితిన్ గ్రమ్మని దాఘతాపహతిఁగ్రాగుచుజిక్కి తిలోతుదక్కి, జడమనగా స్తబ్ధత్వంబును-జలంబును-ఇచట లడలకభేదము నిదాఘమనగా నుష్ణంబును- గ్రీష్మంబును- లోతనగా గాంభీర్యమును- నిమ్నత్వంబును- జడజన్మమునన్- జడమైనజన్మముచేత, జననుంత్రిబోలి-తల్లియైనను క్తిమతినిబోలి- గ్రమ్మమైనవ్యాపించుచున్న- నిదాఘతాపహతిన్ ఉష్ణమైనవిరహతాపముయొక్క-తాకుడుచేత- గ్రాగుచున్- తపించుచు- లోతుదక్కి-గాంభీర్యము చెడి- చిక్కితిన్- కృశించితిననియర్థము,తల్లినిబోలియున్నందున దల్లివదిగనుక జలజన్మమునసైనై- గ్రమ్మమున్న గ్రీష్మకాలాతపహతిచేత గ్రాగుచును-నిమ్నత్వముమానిసన్నగిలుటయును నదీధర్మములని గ్రహింపవలయును.ని॥ నిదాఘుూగ్రీష్మకాలేస్యాత్ ఉష్మాస్వేదాంబునోరపి॥ అని,వి-వసుంధరన్- భూమియందు-నికమ్మగన్- యథార్థముగా-తండ్రిచాయగలకన్యలు-తండ్రిపోలికగలకన్యలు-ధన్యలుగా-కృతార్థులుగదా, ని॥ ధన్యాపితృముఖీకన్యా ధన్యోమాతృముఖస్సుతః అనగా దండ్రినిబోలినకొమార్తెలుధన్యలనియును దల్లినిబోలిన కొమాళ్లు ధన్యులనియునున్నదిగనుక నేనుదండ్రినిబోలకతల్లినిబోలినందున నింతవ్యథపాలైతిననియర్థము. మ॥ సయిదోడైనసువృత్తపాండురమణీజాలంబుమున్నుమున్నుగా। భయకృత్పల్లవసూచికాస్థితతపశ్ప్రారూఢిబేర్పైనృపా। న్వయచూడామణిపేరురంబెనసెనేనట్లయ్యున్బ్రాపింపలే। నయితిందాదృశవైభవంబకటభాగ్యాయత్తముల్గాసిరుల్॥111

టీక॥ సయిదోడైన-తోడబుట్టిన-సువృత్త-మంచివరులముగలైనయనియర్థము,సద్వృత్తిగలయనియర్థాంతరము- పాండురమణీజాలంబు-శ్వేతమణిసమూహము అనగా ముత్తియములు-మున్నుమున్నుగాన్- ముందుముందుగా- భయకృత్-భయమును జేసెడు-పల్లవ- చిగురువంటి- సూచికా-సూదియందలియనియర్థము. సూదులవంటివన్న దర్భాంకురములయందని యర్థాంతరము స్థితిన్- ఉనికిచేతసాధ్యమైన-తపః-తపస్సుయొక్క, ప్రారూఢిన్-నిశ్చయభావముచేత-ఇక్కడ ముక్తాఫలములు సూదులచేత గ్రుచ్చబడుగనుక ముత్యములకుసూచికాగ్రస్థితిసంభవించుచున్నది, పేర్చె-హారమైయనియర్థము, ప్రసిద్ధికెక్కెయనియర్థాంతరము.నృపాన్వయ-రాజకులమునకు-చూడామణి-శిరోరత్నమైనవసురాజుయొక్క, ఉరంబు-వక్షస్థలమును-ఎనసెన్- పొందినదామెను-ఏను-నేను- అట్లయ్యున్- ఆముత్యములకుగలిగినసువృత్తాదిలక్షణములుగలదాననయ్యును- తాదృశ- అటువంటి- అనగా ముత్యములుగలుగజేసికొన్న- వైభవంబు-విభవాతిశయమును- ప్రాపింపలేనయితిన్ పొందలేకపోతిని-అకట అయ్యో- సిరులు-సంపదలు- భాగ్యాయత్తముల్గా-పుణ్యస్వాధీనములయినవిగదా- అనగా బూర్వజన్మసంబంధమయినసుకృతరూపభాగ్యముగుణముగా సంపత్తులు గలుగుచున్నవి.

ఉ॥ తల్లియుతండ్రియున్ బహువిధంబులగామితముల్లటింపగా । నుల్లముచల్లనైసిరులనొందుసుపర్వనరాహిరాట్పురీ।
హల్లకపాణులందొకతెనైజనియింపకనొడ్డనొందుచు పె। న్వెల్లికితాతికింబాడమివీరడినైతిదలంపులేటికిన్॥ 112

టీక॥ తల్లియుతండ్రియున్- తల్లిదండ్రులు,బహువిధంబులన్ అనేకవిధములచేత- కామితముల్లటింపగాన్-కోరికలనుసమకూర్చుచుండగా.ఉల్లముచల్లనై-మనస్సుచల్లబడిన. సిరులనొందు-సంపదలనుబొందుచున్న- సుపర్వ- దేవతలయొక్కయు- నర-మనుష్యులయొక్కయు- అహిరాట్-సర్పశ్రేష్ఠులయొక్కయు పురీ-పట్టణములయందలి-అనగా స్వర్గమర్త్యపాతాళలోకములయందలి- హల్లకపాణులందున్- స్త్రీలయందు-ఒకతెనైజనియింపక- ఒకదాననైపుట్టక- ఒడ్డనొందు పరులనువంచనసేయుచుండెడుఅనియర్థము,తిరములనురలదీయుచుండునదియనిభావము, పెన్వెల్లికిన్-పెద్దవెల్లిపరదపెట్టెడుననుకొన, రాతికిన్- పాషాణమయమైనకొండకును-పాడమియడ్నందిన-వీరడినైతిన్ - కొఱమాలినదాననైతిని- తలంపులేటికిన్- నాయొక్కతలంపులతో నేమినిమిత్తము, అనగా స్వర్గమర్త్యపాతాళములయందుసాధారణముగాజన్మించెడు స్త్రీలలో నొకదాననైజన్మించినట్టయినవసురాజవిషయమయిన నాకోర్కెనుదల్లిదండ్రులుఫలింపచేయుదురుగదా- ఆలాగునగాక యేటికిని గొండకునుజన్మించినందున నాకోర్కెసఫలముచేయువారుకనుపడరుగనుక నెందుకునుగొఱగానిజన్మముగలదాననైతినని తాత్పర్యము,

సీ॥ సోయగంబునవీణవాయింపమాయింపు జటిలుడచ్చటికి నేమిటికివచ్చె । వచ్చుగాకేమియవ్వసుమహీపాలుబాలా
మనోభవునిసేలాతలంచె । దలచుగాకేమిమిథ్యాజపప్రౌఢిసాప్రుధివీశునేలరప్పించిచూపె । జూపుగాకేమిమాయాపారికాంతఁదళ్ళితవసుభ్రాంతిఁజెందితినిచేల॥ తే॥ తల్లికొట్టిల్య మెన్నడుదయయెుదండ్రి । హృదయమెన్నటికిగరంగునివియోగ। వీరనిధిసెట్లుగడతున్ శృంగారవనికి। నరుగనన్నియుజక్కనౌనచటనమ్ము॥ 113

టీక॥ సోయగంబుతక్ - విలాసముచేత - వీణావాయించుచుండఁగా - మాయింపుజటిలుఁడు - కృత్రిమమును నీశ్వరుఁడు - అచ్చటికి నేమిటికి వచ్చెన్ - ఆ రమణీసుందిరమునకు నేల వచ్చెను, వచ్చుఁగాకేమి - వచ్చిన నేమాయెను, బాలామనోభవు నిక్ - రమణీమన్మథుడైన, అవ్వసుమహీపాలుక్ - ఆ వసురాజును - ఏలాతలంచెక్ - ఎందుకుఁదలఁచెను - తలఁచుగాకేమి - తలఁచిన నేమాయెను - మిథ్యాజపప్రౌఢిక్, అబద్ధపుజపసామర్థ్యముచేత ఆ పృథివీశుక్ - ఆ వసురాజును, ఏలగప్పించినాఁడిక్, ఎందు కురప్పించిక నుపతి చెను, మాయ్వుఁగా కేమి - చూపించిన నేమాయెను, మాయా పారికాంక్షి - కపటమునీశ్వరుని చేష్ట. ని॥ తపస్వీ తాపసః పారికాంక్షీ వాచంయమో మునిః॥ అని, అ. దర్శిత - చూపఁబడిన, వసు - బంగారమందలి - భ్రాంతిక్ - భ్రమను, చెందితిని జేల, ఈ రీతిగా నెందుకుఁజెందితిని యనియర్థము, వసురాజువందలి భ్రాంతి నెందుకుఁజెందితివనిభావము. తల్లి కౌటిల్యమెన్నఁడువలు గుక్, తల్లిన్యాయతుక్తి నతియొక్క - కుటిలబుద్ధి యెన్నఁటికి వశింపఁగలదు అనియర్థము, కుటిలప్రచారమనిభావము. అనగా నది గనుక వంక వంకలుగాఁ బ్రవహించుటయనుట, తండ్రిహృదయమెన్నఁటికిఁ గరంగుక్, తండ్రియైన కోలాహలుని యొక్క - నిర్దయహృదయమెన్నఁటికిఁ గరఁగుచున్నదియనియర్థము, పాషాణమయహృదయమనిభావము. ఈ వియోగసీగనిధి నెట్లు గడతుక్, ఈ విరహసముద్రము నేలాగు దాటుదును, శృంగారవనికి వరుఁగక్, శృంగారవనమునకుఁ బోయిన, అవటక్ అక్కడ, అన్నియు జక్క - నౌను - అన్నికార్యములును జక్క - పడును, అనుచుక్ - అని తలచినదై. ఈ పద్యమునకు ముందరి పద్యముతో నన్వయము.

క॥ శుకియకను మొరఁగి మధుకర । చికురనిజారామవాటిఁ జేరి ప్రసూనాం ।
బక ధాటీ శుక ఘోటీ । నిక రాటీకనము మనము నివ్వెఱపఱుపక్॥ 114

టీక॥ సకియకను మొరఁగి - చెలికత్తియను వంచనచేసి, అనఁగా దప్పించుకొని, మధుకరచికుర, తుమ్మెదలవంటి తలవెండ్రుకలు గలగిరికాదేవి, నిజారామవాటిఁ జేరి, తనయొక్క - యుద్యానవనప్రదేశమందుఁ బ్రవేశించి - ప్రసూనాంబక - పుష్పములు బాణములుగాఁగల మన్మథుని యొక్క - ధాటీ, దవ్వుదునందలి - శుకఘోటీనికర, చిలుకగుఱ్ఱపు గుంపులయొక్క, అటీకనము, ఆగమనము - అనఁగా రాక, టీకృత్తౌ, మనముని వ్వెఱపఱుపక్, మనస్సునాశ్చర్యమును బొందింపఁగా - నిందు వెఱి నివ్వెఱ - అని, సంధివచ్చినది ఈ పద్యమునకు ముందరి పద్యముతో నన్వయము. ధాటీలక్షణము. శ్లో॥ శత్రుసేనావమర్ద్యాయసద్యస్సుభటఘోటకైః। విజిగీషా ప్రవృత్తిర్యా సా ధాటీతి నిగద్యతే। అని చెప్పబడియున్నది.

సీ॥ పవమానమానవప్లవమానకైరవచ్యవమానరజము మైవెంటఁదిప్పుఁడు । గరసారసాగ్రతామరసాతిసాంద్రసీధురసాప్తిగన్నిగుఁడుడువగోరు । మదనానలప్రభాసదనామ్రమాకంకుకోమలచ్ఛదనార్చిపైజూపు జరపజూచు । మలయాసాతల నవకిసలయాగమలయాగనిలయానిలునకూర్పు చెలుపఁదలఁచు । తే॥ గుంజపుటగుంజదళిపుంజశింజితంబు । నొగ్గలంబైన చెవి యొగ్గి విరగడంగు । బంచశరభూతపరిభూతపంచభూత । గాలదదీయస్థలంబులఁ గలువుకరణి॥ 115

టీక॥ పవమానమ్మానవ - వాతపోతముచేత - అనఁగా మందమారుతముచేత ప్లవమాన - తూఁగియాడుచున్న, కైరవ - కలువలవల్లనొలుంచి - చ్యవమాన - జాఱుచున్న - రజము - పుప్పొడిని - మైవెంటదిప్పుఁడు, శరీరముచేతస్పృశింపవలయునని యభివ్యక్తపడును - ఇందులో మానవమనఁగా మాణవకము - వణలకభేదమాటవలన మానవమయినదని తెలియవలయును, శ్లో॥ రలయోర్లడయోస్తద్వచ్ఛషయోర్వసయోరపి । వబయోర్నణయోశ్చాంతే సవిసర్గావిసర్గయోః । సబిందుకాబిందుకయోస్స్యాదభేదేన కల్పనమ్ అంభోజరాజీ యము - కరసారస - కమలమువంటి హస్తముయొక్క, అగ్ర - చివరయందలి - తామరస - లీలాపద్మమందు, అతిసాంద్ర - మిక్కిలి దట్టము గానున్న, సీధురస మకరందము యొక్క, ఆప్తిక్ వ్యాప్తి చేత, కన్నీరుడుడువఁగోరుక్ - బాష్పజలములను గడుగఁగోరు - మదనానలప్రభా - మన్మథాగ్నిప్రభలకు - సదన - ఆలయమైన - ఆమ్ర - మామిడి యొక్క, కోమలచ్ఛదన - చిగురుటాకుల నేతనర్చి పైక్ జ్వాలికమీద - చూపుజరపజూచుక్ - వీక్షణమును బ్రసరింపజేయబూనును - మదనానలప్రభాసదనమని చెప్పటచేత నామ్రకోమలచ్ఛదనమందునగ్నిత్వము తెలియబడుచున్నది. లఘుమనగా సూర్యావాధికత్వరహితతాళసామ్యము. ని॥ తాళకాలక్రియామానే లయస్సామ్యమ్ అని, అ. సలయ - లయతోఁగూడుకొన్నట్టులుగా, ఆగాత - కొట్టబడుచున్న - లతాకిసలయ - శాఖాపల్లవములుగల, అగ - వృక్షములు గలిగిన, మలయాగనిలయ - మలయాచల మేనివాసముగాఁగల - అనిలునక్ - వాయువునకు అనఁగా మలయమారుతమునకు ఊర్పు జెఱపదలచుక్ - నిట్టూర్పును గనుపఱుపదలచును - కుంజపుట - పొదరిండ్లయందు - గుంజత్ - మ్రోయుచున్న, అళిపుంజ । తుమ్మెదగుంపుల యొక్క, శింజితంబు । ఝుంకారధ్వని, నొగ్గలంబైనక్ । మిక్కుటము గాఁగా, చెవియొగ్గి వినఁగడంగుక్ । చెవిదోరగిల బెట్టుకొని వినఁబూనును - ఎట్లన్న, పంచశర । మన్మథుడనెడు, భూత । పిశాచభూతముచేత, పరిభూత । పరాభవముఁ బొందిన, పంచభూతములక్ । నిజదేహస్థితపంచభూతాంశములను, తదీయస్థలంబులక్ । పంచభూతములయందు - కలుపుకరణి

జేక్ । కలుపురీతిగా అని సంబంధము. ఇక్కడ బుష్పపరాగము పృథివీతత్త్వము, మకరందరసము జలతత్త్వము, మదనానలప్రభాసదనామ్రకోమలచ్ఛదనార్చి తేజస్తత్త్వము, మలయానిలము వాయుతత్త్వము, శబ్దగుణకము ఆకాశమనియున్నదిగనుక మధుకరఝంకారధ్వని ఆకాశతత్త్వము । వీనియందుదన్నయందున్న పంచమహాభూతాంశములను గలుపుకరిణి సనియర్థము, ఇక్కడ మరణమనెడివ్యభిచారీభావము, మరణం మరసౌఖ్యము పయత్నః పరికీర్తితః అనియున్నది. క॥ ఈరీతిఁ బొదలమెద

లుచు । నారీతిలకంబు సనిచ్చి కయిచ్చం । గోరకనవసహకారక । కోరకము మూర్కొని వడిఁగుడగమకించెక్॥ 116

టీక॥ ఈరీతిక్ । పైన జెప్పబడిన ప్రకారము, పొదలమెదలుచుక్ పొదరిండ్లయందు దిరుగుచు, నారీతిలకంబు । గిరికాదేవి, సేనిచ్చిక । శరీరపు సమ్మకమును, ఇచ్ఛం గోరక । మనస్సునందభిలషింపక - అనగా దేహధారణమందాసక్తి లేకయనుట, నవ । నూతనమైన, సహకారక । తియ్యమామిడిచెట్టు యొక్క, కోరకము । మొగ్గను, మూర్కొని । ఆఘ్రాణించి, వడిని గుడగమకించెక్ । శీఘ్రముగా నంతమును బొందుటకుద్యోగించెను - ఈ పద్యమందును గంధకత్వమరణాఖ్యభావము చెప్పినాఁడు.

ఉ॥ అత్తఱిచిత్తజాక్ మణిగృహంబున గానక బోటికత్తియ । ల్తత్తరమంది హా గిరిసుతామణి యెచ్చటికేగితే యటంచుఁ గేళివనకుంజములారయవచ్చియచ్చటం । జిత్తజభల్లభగ్నయగు చెల్వఁగనుంగొని సంభ్రమంబునక్॥ 117

టీక॥ అత్తఱిక్ । ఆసమయమందు, చిత్తరక్ । గిరికాదేవిని, మణిగృహంబునఁ గానక । మణిమందిరమందుఁ గానక, బోటికత్తియలు । చెలికత్తియలు, తత్తరమంది । తొందరపడి, హా గిరిసుతామణి । అయ్యయో గిరికాదేవి, ఎచ్చటికేగితే । ఎక్కడికిఁ బోతివే, కటంబ్రగోత్తమునకిఁ - లివింతగానున్నది, అటంచుక్ । అని పలుకుచు, కేళివనకుంజములారయవచ్చి । ఉద్యానవనమందలి పొదరిండ్లయందు వెదకు నిమిత్తముగా వచ్చి, అచ్చటక్ । అక్కడక్కడ, చిత్తజభల్లభగ్నయగు । మన్మథబాణముచేత భంగపడిన, చెల్వఁగనుంగొని । గిరికాదేవిని జూచి, సంభ్రమంబునక్ । తొట్రుపాటుచేత, ఈ పద్యమునకు ముందరిపద్యముతో నన్వయము,

చ॥ కటకట మమ్ము నొక్కత్రుటికాలముఁ బాయని దాన వొంటిమై । నెటువలె వచ్చితమ్మ
చెలి యిచ్చటి క్రేకఁ బుడేనెవాఁకలీ । వెటువలె నీదితమ్మ తెగువెల్లను బుప్పొడి నీపదాంబు
జం । బెటువలెనోర్చెనమ్మ తరుణీ తగునమ్మకడిందిచైదముల్॥ 118

టీక॥ కటకట । అయ్యయ్యో, మమ్ము నొక్క త్రుటికాలముఁ బాయనిదానవు । నమ్ము నొక్క త్రుటిమాత్రకాలమైనను విడువనిదానవు, ఒంటిమైక్ । ఒంటిగా, ఎటువలె వచ్చితమ్మ । ఓగిరికాదేవి, ఏలాగు వచ్చితివమ్మ, చెలి । ఓగిరికాదేవి, ఇచ్చటి । ఇక్కడనున్న, క్రేకపుదేనెవాకలు । అశక్యమైన పూదేనె యేఱులను, ఈ వెటువలె నీదితమ్మ । నీ వేలాగున నీది దాటితివమ్మా, తెగువెల్లను బుప్పొడి । పూర్ణమంతయు బుష్పరాగమయము, నీపదాంబుజం బెటువలెనోర్చెనమ్మ । కమలమువంటి నీ పాదమేలాగున సహించెనమ్మ, తరుణీ । ఓ చిన్నదానా, తగునమ్మ కడిందిచైదములు । తగునటమ్మా ఇట్టి సాహసపు చేష్టలు అనగా గూడవు గదా యనుట.

ఉ॥ ఇచ్చహితాహితంబుగణియింపసి గోలవుగానగానక్ । వచ్చితి గాక యోపతిక
వరజమునొంటిఁ జరింపవచ్చునే । యిచ్చటియవ్యవస్థ వయమిచ్చటి మత్తమధువ్రతవ్ర
జం । బిచ్చటి పల్లవోత్కరములిచ్చటి పాంసుల పంకజావళుల్॥ 119

టీక॥ ఇచ్చక్ । మానసమందు, హితాహితంబు గణియింపసి । ఇష్టమును నిష్టమును నెంచుకొనలేని, గోలవుగానక్ । ముద్దరాలవు గనుక, కానకుక్ వచ్చితి గాక । వనమునకు వచ్చినావే కాక, అయో । అయ్యయ్యో, ఇచ్చటి యవ్యవస్థ వయము । ఈ వనమందలి కోకిలసమూహము అనియర్థము - ధూర్తసమూహమని యర్థాంతరము - అనగా దలిదంపతులకు వ్రేపనుజేసెదవారిచేత బోషింపబడినదని పికాయలనుట, ఇచ్చటి మత్తమధువ్రతవ్రజంబు । ఈ వనమందలి మకరందపానమత్తమధుకరసమూహమునని యర్థము, మత్తులైన మద్యపానపరాయణుల యొక్క - సమూహమని యర్థాంతరము, ఇచ్చటి పల్లవోత్కరములు । ఈ వనమందలి చిగురుటాకులగుంపులని యర్థము - విటసమూహములని యర్థాంతరము, ని॥ పల్లవో స్త్రీ కిసలయే షిద్గే । అని, ని. ఇచ్చటి పాంసులపంకజావళులు । ఈ వనమందలి పరాగభరితపద్మపఙ్క్తులనియర్థము, పాంసులు । జారులయొక్క యని ని॥ పాంసులః పుంశ్చలీ॥ అని, వి. పంకజ । పాపసంభవులయొక్క యని, ని॥ అస్త్రీ పంకం పుమాక్ పాప్మా । అని, అ. ఆవళులు । సమూహములనియర్థాంతరము, పథికవర్గముక్ । వియోగిజనసమూహమునని యర్థము - మార్గస్థులని యర్థాంతరము, ఒంటిఁ జరింపవచ్చునే । ఒంటిగా సంచరింపవచ్చునా, అనగా సంచరించి బ్రతుకనిమ్మవనుట.

సీ॥ ఫలభంగములు సేయుచిలుకకు సొంగమై క్రోధరసంబు మంకురిం నేయుండఁ । గాలభేదికి మహాకాలయమాతికా కేవంట
కోయుల కెలను దట్టగురియఁగ । మదమరాళికి నదఁదస్థిమయులకింపోదుముఖరాంగము నకళంబు నవిసరుబు । నలవగో

మలతాఫలార్చియాసవపూర్తిఁ బొడలించు నళికి మేనెల్లమనిన॥ తే॥ వట్టియిటు కేలవచ్చితి యధరబింబ మితలిరు గేలు నీభుజాస్ఫురద్ద్రుశాఖ లిక లను నీ పుష్పకోమలాంగములు పూని కట్టు దొరవట్టివగు పెల్లఁగంటి మబల॥ 120

టీక॥ ఫలభంగము సేయుచిలుకకుఁ—ఫలమనఁగా లాభంబును—రసాలాదిఫలంబును, ఆ. ఫలం జాతిఫలే సస్యే హేతూత్థే వ్యుష్టిలాభయోః॥ అని, మే. లాభవైకల్యములను జేయుచిలుకకని యర్థము— రసాలాదిఫలభంగంబులను జేయుచని భావము. సాంగమైక్రోధస్వరంబు మరల్చనేయు డకు— సంపూర్ణమైనకోపము మరల్చనేయుదు మనసిధర్థము. ఇక్కడలోకోక్తిననుసరించి క్రోధస్వరంబు మరల్చన నేయుచున్నాననిచెప్పినాడు— మనుకత్తాపుణి మనువిగీరణము చేసి సాంగక్రోధరసరూపము చేత నర్తనసించినాడు. క్రోధరసముచక ఫలభంగము మను భావమని నెపఁ గావలయును— కాలభేదికిఁ—ఇక్కడ గాలశబ్దము నృత్యభేదమైనదియు—మహాకాలమూర్తికి— మహాకాలుడనగా రుద్రుఁడు గనుక రుద్రమూర్తి నైనదియనగుచుంటకోయిలకుఁ— ప్రౌఢకోకిలమునకని యర్థము— వసంతకాలభేదియును మహాసీలమూర్తియగు నభిప్రాయము. ని॥ కాలోవ్యత్యాసుహాకాలేసను రేయము కృష్ణయోః అ, ని. ఎఱుపటగురియగుగంటుకుఁ గంటిరయుంటెడ్లైన వహ్నిజ్వాలలను వర్షించుచుండు మనసిర్థము. ఇక్కడఁగోకిలయొక్కన్నైత్రారుణకాంతిని గీరణము చేసి వహ్నిజ్వాలారూపము చేత నర్తనసించినాడు, మదమత్తాళికకు మదించినయాడు హంసకునసంభర్స్తినికపటయుక్తమైనయుండికి ఉడివోదు— మానదు ఇవియును గాక, ముఖరాగమును గళంబునవిసంబు—ముఖమంజనోద్రవయుక్తాపుణిమయును గంఠమందు బరువనాక్యరూపమైనవిషమును— ఇక్కడబరుషవాక్యమును విషరూపము చేత నర్తనసించినాడు— విసమునాఁదివిషశబ్దతద్భవము— అంగాముగవెట్టి బేసికొనివిష నుగ్రగక్కుచుండునట— హంసలకుఁ శ్రేష్ఠమైనయంభస్సుబయందలి అంగాజనులయందలి యనియును ముక్కులయందుననక్తిమయును గంఠమందు బిసఖండమును గలదని భావము. వబలకభేదమనియున్నదిగనుక బిసమును విసమని చెప్పినాడు— బిసమనఁగా దామరతూఁడు, ని. మృణాళం బిసమబ్జాదికదంబే అని, అ. అలరుగొమ్మలతాఫలార్చియాసవపూర్తి నెడలించునళికి— కొమ్మలనఁగా స్త్రీలును శాఖలును— తావులనఁగా నివాసములును బరిమళములును— ఆసవపూర్తియనఁగా ప్రాణపూర్తియును మకరందపూర్ణత్వమును—అలరుగొమ్మల— సంతోషించుచున్న స్త్రీలయొక్క, తావులార్చి—కొంపలగూల్చి— ఆసవపూర్తి నెడలించు—ప్రాణపూర్తి నివదలించుచున్న—అళికి—తుమ్మెదకు—మేనెల్ల నులినము— శరీరమంతయు నపవిత్రమని యర్థము. పుష్పశాఖలయొక్క పరిమళములను బోగొట్టి మకరందపూర్ణత్వమును దొలగజేయుచున్నదనియును భావము, అట్టి—అనఁగానట్టి శుకపికహంసికామధుపములుండునట్టి— ఇటకుఁ— ఈవనమునకు—ఈయధరబింబము—దొండపండువంటి యీమోవియును— ఈతలిరుగేలును— చిగురువంటి యీహస్తంబును, ఈభుజాస్ఫురద్ద్రుశాఖలును—స్ఫురద్ద్రుశాఖలవంటి యీభుజములును— ఈపుష్పకోమలాంగములు— పుష్పములవలెఁ గోమలములైనయీయవయవములును—పూని—ధరించి యసక్రమాలంకారము, ఏలవచ్చితి ఎందుకు వచ్చితివి— అబల—ముగ్ధనైన యోగిరికాదేవీ, గట్టుదొరపట్టివగు పెల్లఁగంటిమి— నీవు శైలరాజపుత్రివైన లక్షణమంతయు దెలిసికొంటిమి— అంగాగొంటకుడన్నించిన దానవుగనుక నింతగట్టిగుండెగలదానవైనావని భావము— తలిరుగేలు అన్నచోట, స్త్రవాదౌద్విత్వవిశిష్టాజాతిః॥ అనెడువామనవచనమువలన గేలుశబ్దమున్నదను ద్విత్వమే చెప్పవలయునని శంకింపగూడదు— ఎందువల్లననిన నిదినిత్యైకవచనాంతశబ్దము దీనికిం బ్రమాణము. బహుత్వంక్వచిదేకత్వాం బహుత్వం ప్రత్యయేక్వచిత్, అని యాథర్వణోక్తి॥

మ॥ గురువిద్వేషికి విప్రయోగిహరణక్రూరుండు మారుండు దాఁ। బరమాప్తుండు తదీయ
భృత్యాళుదలంపంగాంచనస్తేయుతత్పరగంధానిలము ల్మహామధుపముల్ధన్యాత్రిఁగాం
చెంబికస్వనముం బంచమశబ్దమిందుకు సుదృగ్జాలంబు రాఁగొల్లునే॥ 121

టీక॥ గురువిద్వేషికిఁ—గురుతల్పగుడైన చంద్రునకు, విప్రయోగి— విప్రుడైనయోగి యొక్క, అనఁగా బ్రాహ్మణజాతినైన మాని యొక్క, హరణ—సంహరణము చేత— క్రూరుండు—కఠినుడైన—మారుండు—మన్మథుడు— తాఁబరమాప్తుండు— తాను ముఖ్యస్నేహితుడు అని యర్థము. విప్రయోగమనఁగా విరహము గాననది గలవాడు విప్రయోగి— తదీయహరణమందు గ్రూరుడైనవాడని భావము, తదీయభృత్యాళుదలంపఁ— అవన్మథునికొలువుడు గాండ్రను విచారింపగా— కాంచనస్తేయ తత్పరగంధానిలములు— స్వర్ణస్తేయమందాసక్తిగలమలయమారుతములును—మహామధుపములు— అత్యంతసురాపానతత్పరములైన తుమ్మెదలును అని యర్థము— కాంచనమనఁగా సంపంగి యును గనుక మలయమారుతములు సంపంగిపువ్వులను రాల్చుచున్నవనియును దుమ్మెదలు తేనెలు గ్రోలుచున్నవనియును భావము, ని॥ మధుమద్యేపుష్పరసే క్షౌద్రే॥ అని, అ. పికస్వరముఁ— కోకిలస్వరమును, తన్మైత్రిఁ—ఆపంచమహాపాతకిసంయోగము చేత, పంచమశబ్దమా। అయిదవదియైనమహాపాతకశబ్దమును, కాంచెఁ—పొందెను అని యర్థము.

శ్లో॥ బ్రహ్మహాచ సురాపశ్చ స్తేయీచ గురుతల్పగః। మహాపాతకినస్త్వేతే తత్సంయోగీచ పంచమః॥ పికస్వరము చెప్పవలెనని టీకనిరుద్ధమనిభావము, పంచమస్వరశబ్దము గాంచెననియును భావము, ని॥ పికకూజితి పంచమః॥ అని, అ. ఇందుకు—అనఁగా నీపంచమహాపాతకులున్నచోటికి సుదృగ్జాలంబు రాఁ గొల్లునే—వివేకి రాజవము రాఁ దగదనుటకు, సుదృక్— కన్నులుగలస్త్రీలయొక్క, జాలంబు—సమూహము— రాఁ గొల్లునే— రావచ్చునా— అనఁగా స్త్రీజనసమూహము రాఁ దగ్గునా యనిభావము.

చ॥ అనిచెలువల్ల దూరి ధవళాంబుజరాజిన రాజినావటిం।
చినకుసుమాస్త్రరాశిగంటెడ్ల ఁజక్కనిచెందొవజోతినివ్వియ్య।
వ్వనితకుఁ జట్టురాబడినవై చినగంధపలాశవాటిపై।
యనియనయాళికెంటులకు నాతెలఁజేసి రనేకభంగులన్॥ 122

టీక॥ అని-యీలాగని-చెలువల్లదూరి-సఖులందరును నిందించి ధవళాంబుజ- తెల్లదామరపువ్వులనెడు-రాజిన- పఙ్క్తులయొక్క, రాజికి- సమూహమందు- అవతరించిన, వర్ధించిన, కుసుమాస్త్రరాశిపయిఁ- పువ్వులనెడుబాణములకు ఫలించిన, నిండుపువ్వుల చెందొవజోతినివ్వి-పక్కనైనయెఱ్ఱగలువపువ్వునెడుజ్యోతినుంచి-అవ్వనితకుఁ- అగిరికాదేవికి-చుట్టురాఁ-చుట్టుతిరిగివచ్చునట్లుగా- సగంధపలాశవాటికావాయువులు ఆళికెందెంటులకుఁ- ఆనన్నాబఱచనములకు ని॥ పలాశో వృక్షః అని, వి. అనేకభంగులఁ-బహువిధములుగా-అమత చేసిరి- ఆహారముగా నర్పిరి.

క॥ ఆవేళ మంజువాణియు। నావిలగతిఁ జేరి దుస్సహాఖ్యమింద పులిం।
దావళి కావళి కరువలి। యావళి తావళితహృదయయగుసతిఁ బలికెన్॥ 123

టీక॥ ఆవేళఁ-ఆసమయమందు-మంజువాణి- మంజువాణియనెడు ప్రియసఖి- అనావిలగతిఁ జేరి- నిష్కలుషగతిచేత సమీపమునకు బోయి-దుస్సహ-సహింపనలవి గాని-ఖుళింద-తుమ్మెదలనెడు-పులింద- బోయలయొక్క, ఆవళికి- సమూహమునకును పులిందులనఁగా నిషాదజాతి భేదము గలవారు. ని॥ భేదాఃకిరాతశబరపులిందామ్లేచ్ఛజాతయః॥ అని- అ. ఆవళికరువలి-ఆ చల్లగాలియొక్క, యావళికిఁ-బాధకును- ఆవళితహృదయయగు-వ్యాకులచిత్తురాలైన- సతిఁ-గిరికాదేవిని గూర్చి-పలికెఁ- ఒకవాక్యము పలికెను-ఒకవాక్యము పలికెను-ఏమనియనిన.

తే॥ కలికి యళికీరమండలి కళికి చూడ। వేలయీవేళబలుక వీవేలగోల। నీకటాక్షోర్మివాక్సుధానికరములన। జాలిఁబడి గాదె యివియీజాలిఁబడియె॥ 124

టీక॥ కలికియళికీరమండలికిఁ- సుందరమైనతుమ్మెదలకును చిలుకలకును ఆశ్చర్యము, చూడవేల-ఎందుకుఁ జూడవు- ఈవేళఁ బలుకవీవేల-నీవెందుకు నీసమయమందు బలుకకున్నావు- గోల- ముగ్ధవైనగిరికాదేవి-నీకటాక్షోర్మివాక్సుధానికరములకుఁ- నీయొక్క కటాక్షవీక్షణపరంపరచేతను వాగమృతస్తోమమునను- జాలిఁబడిగాదె- భంగపడియేకదా- ఇవి అనఁగా నీ తుమ్మెదలును నీచిలుకలును అని క్రమాలంకారము- ఈజాలిఁబడియెఁ- ఈదుఃఖము పొందుచుండెను.

సీ॥ సకలాగమాంతవాసనలు గాంచి విముక్తకాంచనంబగు మాధుకరకులంబు। వర్ణత్వమున దృఢావాప్తి సంయమమైశారిబేరొప్పు శుకసంతతులును। కన్నపెంచినవారిఁ గలయక మాధవార్పితసూక్తిమను వనప్రియవయంబు।
పద్మాసనాభ్యాసపారవశ్యమున బ్రహ్మస్మృతిఁ బొగడు నైన హంసతతులు॥ తే॥ పుష్పఫలపత్రజలమాత్రములశరీర। యాత్రగడుపుచుసన్మార్గమధిగమించి। యొసగునివియొల్లనీకేల యొగ్గినర్చు। వనితయావంతయావంత వలవదమ్మ॥ 125

టీక॥ సకల-సమస్తమైన-ఆగమాంత-వేదాంతములయొక్క, వాసనలు గాంచి జ్ఞానములను బొంది, విముక్త- విడిచిపెట్టబడిన, కాంచనంబగు-సువర్ణముగలదైన-మాధుకరకులంబు-భిక్షుకకులంబును-అనియర్థము. సకలాగమాంతవాసనలు గాంచి-సమస్తములైనయుగమాంతములనఁగాలతాంతములు-అనఁగా బుష్పములు వానియొక్క పరిమళములను బొంది- విముక్తకాంచనంబగు- కాంచనమనఁగా సంపంగిపువ్వు, విడిచిపెట్టబడిన సంపంగిపువ్వుగలదైన, మాధుకరకులంబు- భృంగసమూహమనిభావము, వర్ణిత్వమునఁ-బ్రహ్మచారిత్వము చేత, ని॥ వర్ణిస్యాల్లేఖకేచిత్రకారేపి బ్రహ్మచారిణి॥ అని-వి. దృఢావాప్తి-దృఢమగుసత్తులుగా, సంయమములై- జడగూడినవారై- శారిబేరొప్పు-రామరామయని పలుకుచుండెడు- శుకసంతతులును- చిలుకగుంపులని భావము. ఈయర్థమందు, ''పరిగస్త్రాః ర్దాహరితాఽరుణా వేషాం ప్రజ్ఞాతివర్ణినః,, అని-మతులు ద్విజప్రశ్నము ముఖము. శ్లో॥ భూమనిందాప్రశంసాసు నిత్యయోగే తిశాయనే। సంబంధేస్తివివక్షాయాం భవంతి మతుబాదయః॥ అనివచనము. కన్నపెంచిన వారిఁగలయక। కన్నవారిని పెంచినవారిని- అనఁగా తల్లిదండ్రులు మొదలైనవారితోఁ గలసియుండక, మాధవార్పితసూ—

క్తినను- వాసుదేవునియందు సమర్పింపఁబడినసద్వ్యాపారములచేత జీవించుచున్న - వనప్రియవయంబు- వనవాసప్రియాసమూహములును- అనఁగా వానప్రస్థులనుఅనియర్థము, కన్నెకోయిలలను బెంచినకాకులుగలయట్టి- మాధవభక్తిశసూక్తినఁగా వసంతర్తువునందువిశేషయోగములుపఁబడిన మధురవాక్కులచేతమనుచున్నకోకిలసమూహమనిభావము. ని॥ మాధవస్తువసంతేస్యాత్ వైశాఖే(మధుద్విషి॥ అ.వి. వనప్రియఃపరభృతఃకోకిలఃపికఇత్యపి॥ అ. పద్మాసనాభ్యాసపారవశ్యమునకా- యోగవిహితమైనపద్మాసనముయొక్క యభ్యాసపరవశత్వముచేత, బ్రహ్మలీనగతులైన- బ్రహ్మాధీనములైన విచిత్రవృత్తులుగలిగిన- హంసతతులు- యోగులనుఅనియర్థము- పద్మములయందు కూర్చుండెడువభ్యాసమువలని పరవశత్వముచేత బ్రహ్మాధీనమైనగమనములుగలవైన- అనఁగా బ్రహ్మకువాహనములైనరాయంచలనిభావము, ద్రుప్పఫలపత్రజలమాత్రములకా- తృప్ప్యఁజిపండ్లు చిగురుటాకులు ఉదకము. ఇంతమాత్రపుస్వల్పాహారముచేత- ఆకొందగ్రసూలంకారముల- శరీరయాత్రగడుపుచుకా- శరీరసత్రాణమనుజరిగించుచు సన్మార్గసధిగమించి- సద్వ[illegible]కాంచగనియర్థము. ఆకాశమునవలంబించియనిభావము, ఎసఁగు- ఒప్పుచుండునట్టి, ఇవియెల్లకా ఈ చెప్పఁబడినవియన్నియును- నీకేలయెగ్గొనర్చుకా- నీకెందుకుగిట్టమిసేయుచు- కాఁబట్టి- వనిత- ఓగిరికాదేవి, అవనా- అనిచారము, ఆవంత ఆవగింజ తరమైనను- అలుపదము- అక్కఱలేదమ్మా- అనఁగా మన్మథభృత్యులగు తుమ్మెదలుచిలుకలు కోకిలలు హంసలనీ చెప్పఁబడిన సన్మార్గావలంబకులనుట.

ఉ॥ సారసశైరవంబులకు(జంద్రదినేంద్రవిరోధముంచకుం । చారములేనిమందగతిభావముఁజెందు రకాఫణిగ్రహా।
క్రూరదృఘాతమంగజునకుంగడతేరనిభీమవిత్తునాం । గారకవైరమింతతలఁకంబనిలేదుమనోజుధాటికిక్॥

టీక॥ సారసశైరవంబులకుకా- పద్మములకుకుఁగలువలకును- చంద్రదినేంద్రవిరోధము- చంద్రసూర్యులయొక్క ప్రాతికూల్యము, అనఁగా పద్మములకుఁ[illegible]కును- గలువలకు సూర్యుఁడును- వైరులనియర్థము. పద్మములు రాత్రియందు ముకుళించుచున్నవని కలువలు దివాభాగమందు ముకుళించుచున్నవనియును భావము. అంచకుకా- హంసకు- పారములేనిమందగతివారము- ఎన్నటికిని గడవఁబట్టనిశనిగ్రహగతియొక్క భారము. అనఁగా హంసకు శనిచాలఁడనియర్థము. ఎప్పటికిని మందయానముయొక్క యుపేక్షను గలదనిభావము, తెమ్మెరకుకా- మలయమారుతమునకు, ఫణిగ్రహక్రూరవిఘాతము- రాహుగ్రహముయొక్క కత్తిసమైనవిరోధము, అనఁగా మలయమారుతమునకు రాహువు చాలఁడనియర్థము. వాయువు సర్పములచేత భక్షింపఁబడుచున్నదనిభావము, అంగజునకుకా- మన్మథునకు కడతేరని- అంతముచిక్కని భీమవిత్తుని ఉగ్రదృష్టి కలిగిన- అంగారకవైరము- అంగారకవిరోధము, అనఁగా మన్మథునకంగారకుండు చాలఁడనియర్థము. భీమశబ్దముచే రుద్రునియందునువర్తించుచున్నదిగనుక హరనేత్రానలభస్మీకృతుఁడనిభావము. కాఁబట్టి- వనిత ఓగిరికాదేవి- మనోజుధాటికికా- మన్మథునియొక్క దాడికి. తలకంబనిలేదు- భయపడనక్కఱలేదు. అనఁగా గ్రహచారబలము చాలకయున్నమన్మథుండవల్లనుసతనిపరివారమువల్లను నీకు భయము లేదనితా.

ఉ॥ నమ్మికమీఱ నెత్తువదనమ్మికనెమ్మదికొక్కనమ్మితో । నిమ్మనమేమనీవయకునిమ్మనికమ్మనివింటిజోదుపా।
దమ్ములమెట్టకెంపువిరిదమ్ములచేర్చిభజింతుమమ్మరో । రమ్మనిబోఁటికోమలికరమ్మనివార్యగతిందెమల్పఁగకా॥

టీక॥ నమ్మికమీఱకా- నమ్మకమతిశయమగునట్లుగా- ఎత్తువదనమ్ము- వంచినముఖమెత్తుము, ఇఁకకా- ఇఁకమీఁద- నెమ్మదికొక్కా- మనస్సుకుఁగలవాంఛితమును, అనఁగా వసురాజపరిగ్రహమును- నెమికొనుము - మ్రొక్కుతోడఁగలుగఁజేయుమనియు నని మనీవయకునిమ్మని - మేనుస్వీకృపకస్థాపమనియును - అనఁగా నిక్కుపకఁబాత్రులమనియును, కమ్మనివింటిజోదుపాదమ్ము [illegible]మన్మథునిపాదములు- మెట్టకెంపువిరిదమ్ములచేర్చి- మెట్టకెందామరపుష్పవులర్పించి- భజింతుము- సేవించుచున్నాము, అమ్మరో మ్మని ఓచెల్లిరావేయని- బోఁటి- చెలిక త్తియైనమంజువాణి- కోమలి- గిరికాదేవియొక్క, కరమ్ము- హస్తమును- అనివార్యగతికా- విడిపించుకొనఁగూడనట్టులుగా- తెమల్పఁగకా- పట్టితీయఁగా- ఈపద్యమునకు ముందరిపద్యముతో నన్వయము. విరిదమ్ములన్నచోటఁ గర్మధారయసమాసముగనుక వగణావృత్తీయవిణామమును జెప్పినాఁడు- ఎత్తువదనమ్ము అనుచో- ప్రార్థనార్థేము రే కత్వేకృత్యతేమఖ్యామాథకకః। విభాషాతంపదస్త్యేకేనప్రాణేనుకవాచన॥ అనిముదర్ణకమునకు వికల్పత్వము జెప్పఁబడినంగాననిక్కడ ఎత్తుమని ముష్టూణముగలుగఁ బ్రయోగింపఁడయ్యె.

క॥ సోలుచు చెలికెదురాడక।దూలుచుగ్రాద్దంపయొసగుతో య్యాలిమేనక్।క్రాలుచుజింతాజలనిధి।దేలుచుఁగైసేయసఖులఁజెనయుచుఁగంటకా॥ టీక॥ సోలుచుకా- సోఁటుపాటలాడుచును- చెలికెదురాడక- చెలికత్తియకు నడ్డమాటచెప్పక, తూలుచుకా- మోహితూలిపడుచును- కైదండయొసఁగుతోయ్యాలిమేనకా క్రాలుచుకా- చేయూఁతయిచ్చుచున్న చెలికత్తెయొక్క దేహమునకు ఒరగుచును- చింతాజలనిధి దేలుచుకా- విచారమనెడుసముద్రమందు దేలియాడుచును- కైసేయసఖులకా- అలంకరింపవ

చ్చునట్టి చెలికత్తెలను- కంటకా- కనుసన్నచేత- తెగడుచుకా, అదలించుచును- ఈపద్యమునకు ముందరిపద్యముతో నన్వయము. ఇందులో సోలుటయును దోయ్యాలిమేనవ్రాలుటయును గ్లానియనెడిసంచారిభావమునకనుభావము. గ్లానిర్బలస్యాపచయో వైవర్ణ్యాదతికారణమ్. అనిలక్షణము. చెలికెదురాడకపోవుటమున్గానిదానుభావము. తూలుటయున్నాదానుభావము. శ్లో॥ విచారవిచారమాచారఉన్మాదఇతిలక్షణమ్, కంటదెగడుటయు మన్గానుభావము. శ్లో॥ అథస్యస్వాపరాధేషు మనసః ప్రజ్వలనంమతమ్ అనిలక్షణం.

సీ॥ నిబిడదుస్సహదీర్ఘనిశ్వాసపవనంబుకలుచుతేటులబరాబరులుసేయ । నజ్జ్వలావయవతాపజ్వాలికలవేఁడిచివురుజొంపములకునైనవఘళింప। లలితాననేందుమండలపాండురచ్ఛాయవనరుహావళిదళావళియడంప। శ్రమజలాభివ్యక్తసహజసాంకవమధామోదంబుచిలుకలమూలకోత్త॥ తే॥ వెసఁగుభసలములనుగిసలములనునీర । జాతములను గిరజాతములను। విగ్రహింపనీనిదిరహంబుతోడుగా। వెలఁదివెడలెవిపినవీధులకును॥

టీక॥ నిబిడదట్టమును- దుస్సహ- సహింపనలవిగానిదియు- దీర్ఘ- పొడవునైన- నిశ్వాసపవనంబు- నిట్టూర్పువాయువు- సఞ్చుతేటులకా- పసగత్తిపైకివచ్చుచుండగవుతుమ్మెదలను- బరాబరులుసేయకా- పార్శ్వములకుఁదోలఁగఁదోయుగాను, ఉజ్జ్వల- ప్రజ్వరిల్లుచున్న- అవయవతాపజ్వాలికలవేఁడి అవయవములయందలివిరహతాపాగ్నిజ్వాలలయొక్క వేఁడిమి, చివురుజొంపములకునైనవఘళింపకా- చిగురుటాకులగుత్తులమీఁదవ్యాపింపఁగాను- లలిత- ఒప్పుచున్న- ఆనన- ముఖమనెడు- ఇందుమండల- చంద్రమండలముయొక్క, పాండురచ్ఛాయ విరహపాండిమయనెడుచంద్రిక- వనరుహావళి- పద్మసమూహముయొక్క, దళావళిగాడంపకా- అడావడిసడంపఁగాను- శ్రమజల- చెమటనీరువలన- అభివ్యక్త ప్రకటమైన- సహజ- స్వభావసిద్ధమైన- సాంకవధామోదంబు- సాంకవమనఁగా జవ్వాదిగనుక జవ్వాదివాసన- చిలుకలమూలకోత్తకా- చిలుకలనుభరాభవమొందింపఁగాను- ఇక్కడ జవ్వాదికిల్లికిఁజిలుకలుభయపడుచున్నవనియాశయము, స్త్రీశరీరమందు సాంకవామోదముఁగలదనుట ప్రసిద్ధము. ఇందుకు ప్రయోగము, సీసపాదము- బి- బోష్ఠియకనీవుబెదరింపకుకుంబసాంకవామోదయాసన్నతాంగి। అనియున్నది, ఎసఁగుభసలములనుగిసలములనునీరజాతములను గిరజాతములను విగ్రహింపనీని- భసలములనఁగా తుమ్మెదలు. ని॥ బంభరశ్చమిళిందశ్చహిందోళభసలౌసమౌ॥ అని, యాదవనిఘంటువు- కిసలములనఁగా జిగురుటాకులు, ని॥ కిసాలయంకిసలయంకిసాలంకిసలంకిసమ్। అని, క్విరూపకోశము. ఇందుకు ప్రయోగము, సీసపాదము॥ జీర్ణపర్ణద్రుమస్కంధహిమాణివిఘాతాయాకిసలపంచమాసపికము॥ అని, ప్రయోగింపబడియున్నది. ఎసఁగు- విజృంభించుచున్న, భసలములను- తుమ్మెదలను- కిసలములను- చిగురుటాకులను- నీరజాతములను- పద్మములను- కీరజాతములను- శుకసమూహములను- విగ్రహింపనీని విరోధముసేయనియ్యని - విరహంబుతోడుగాకా- విరోధమేసహాయముగాననిక్రమాలంకారము, వెలఁదివెడలెవిపినవీధులకును- గిరికాదేవివనవాటికలకుఁబయలువెడలెన, ఇందులో భసలములనుగిసలములను- నీరజాతములను గిరజాతములను, విగ్రహింపనిఅని భసలాదులయందనాదరభావద్యోతనముచేయు నెకలవిహితమైనగిత్యము మూదిళమైనదనిస్వారస్యము గ్రహింపవలయును. ఇందుకు, శ్లో॥ కుత్రచిత్ప్రాక్తధావాంద్రుసరు క్తిస్నదోషకృత్। తత్రస్యాద్గిశ్వమాద్యస్య సమతాప్రాప్త్యదిఘాయోః॥ అని, యథర్వణవచనము. శ్రమజలమన్నచో టుత్రమమనఁగా సంచారిభావము. శ్లో॥ శ్రిపుఃఖేదోధ్వగత్యాదే జాతస్వేదాతిభూమిక్రృత్ ॥ ఇతరభావములన్నియు బుద్ధిమంతులచేత నూహ్యములు.

క॥ లలనామణుదనిప్రుడుపవన।తలనానాసూనసంపదలుకలకంఠీ।కలనాదకుఁదెలిపిరిత।త్కలనాదంభమునప్రౌఢ్దుఁగదుప్రదమనుదుకా॥ టీక॥ లలనామణులు- చెలికత్తెలు- అప్పుడు ఆసమయమందు- ఉపవనతల- ఉద్యానప్రదేశమందలి, నానా- సమస్తమైన- అనూన- తక్కువగాని- సంపదలు- వైభవములు- కలకంఠీ అదటికోయిలయొక్క, కలనాద అవ్యక్తమధురధ్వనివంటి- కలనాదకుకా. అవ్యక్తమధురమైనకంఠనాదముగలగిరికాదేవికి, తెలిపిరి- తెలుపఁబూనిరి- ఎందుకోయనఁగా- తత్కలనాదంభమునకా ఆతెలుపుటయనెడుమిషచేత- ప్రౌఢ్దుఁగదుప్రదమనుచుకా- ప్రౌఢ్దుఃఖ్యదమనివిచారించినవారై తెలిపిరనిసంబంధము. ఈపద్యము ద్విప్రాసముగలదిగా జెప్పఁబడియెను.

సీ॥ కనకగంధములెలు గనివానిష్టా క్తిశాయామీ నకుసకరణపటిమ। పికస్వగాలభమాగకోకిలదువాక్రొధము తింపంచాస్త్రువకాలఘనవృత్తి। యుఁఁటుట్టుగడ్డకహీనదర్పంప్రతిరియుగముకోటిరాల్లఘాభివృద్ధి। జడజాతమునకుశాశ్వతబాధసామగ్రికోనావశేకిభావోపకనుము॥ తే॥ నెరవుఁదిరుపమును భవసిద్ధ్యనమ్ము । ధానమునఁటొల్యుఖవదీమశాలాసతా।నస్నిహితసద్గునారామసరణిఁముదెల।తాంగిగనుఁగొనుమిచటిశోభాతిశయము॥

టీ॥ కనకగంధములెలు గనివానిష్టా క్తి- కనకపఁగాసువర్ణంబునుజంపకంబున, గంధమనఁగా లేశంబును సౌరభంబు

ను. ని॥ గంధోగంధక ఆమోదే లేశే సంబంధగర్వయోః॥ అని, వి. సుభగా లేశముశే ఉంగనివానికిష్టవస్తుప్రాప్తియును అనియర్థము. చంపకసౌరభములను గుర్తించగనితుమ్మెదలకు మకరందరసప్రాప్తియని భావము. కాయహీనునకును గరణపటిమ। కరణశబ్దము గాత్రమందును సాధనమందును వర్తించుచున్నది. ని॥ కరణం సాధకతమే క్షేత్ర గాత్రేంద్రియేష్వపి॥ అని, అ. అశరీరికి గాత్రపటిమయును అనియర్థము. మన్మథునకుం బువ్వుపల్లవరూపశరాసనసాధనపటిమయని భావము. పికము గాలవుమూగకేకను వాక్ప్రౌఢిబహుకాలమునుండి మాటలు లేక యున్నమూగవానికి నతిశయమైన వాక్ప్రౌఢి నయు అనియర్థము, పదినెలలపర్యంతమును బలుకుట లేనికోయిలకుంగలస్వరమని భావము. అతిచంచలాత్మునకలఘువృత్తి అత్యంతచపలస్వభావముగలవానికి స్థముర్థ్యవృత్తియును అనియర్థము. వాయువునకు వేగరహితవృత్తి, అంగామందవృత్తియని భావము. ఇలన్ భూమియందు, వుట్టుగ్రడ్డలకు జాత్యంధులకు హితదర్శనప్రీతి హితజనదర్శనమువల్లనైన సంతోషమును అనియర్థము, ఇలం బుట్టుగ్రుడ్లనంగా భూమియందు మొదట గుడ్డుగాం బుట్టునవిగనుక పక్షులని చెప్పవలయును. శుకపికాదిపక్షులకు ఫలపల్లవాద్యభీష్టవస్తులాభజనితప్రీతియని భావము, ఆగమకోటికిం బల్లవాభివృద్ధి పల్లవమనంగాం బాదవిలాసము, అనగా సంచారమనుట. ని॥ లవో లేశే విలాసే చ॥ అని, వి. ఆగమకోటియనగా గమనశక్తిలేని కుంటివాండ్రయొక్క సమూహములును వృక్షలతాదులయొక్క సమూహమునను, కుంటివాండ్రకు సంచారసమృద్ధియును అనియర్థము. వృక్షలతాదులకు గిసలయాభివృద్ధియని భావము. జడజాతమునకు శాశ్వతబోధసామగ్రి జడజాతమనంగాం జులయొక్క సమూహమును జలజాతంబును అంగా బద్మంబును, డలలకభేదముగాన జలముజడములని రెండు రూపములుగలవు. అజ్ఞజనసమూహమునకు సంతతజ్ఞానసామగ్రియునని యర్థము. పద్మమునకు సమ్యగుత్పన్నవికాససంపూర్ణత్వమని భావము, ని॥ బుధస్సదార్థయోశ్శశ్వత్॥ అని, అ. కోపనావళికి భావోపశమము కోపశీలురైనవారికింజిత్తశాంతియనియర్థము. కోపనలనంగాం గోపముగలస్త్రీలుగనుక వారికిం గోపశాంతియని భావము. ని॥ కోపనాస్తైవ భామినీ॥ అని, అ. నెఱపు ఘటనసేయుచున్న, నిరుపమ సమానరహితుండైన, మాధవ విష్ణుమూర్తియొక్క, నిత్యసన్నిధానమునన్ ఎడ తెగనిసాన్నిధ్యముచేత, పొల్చు ఒప్పుచున్నయనియర్థము, వసంతునియొక్క నిత్యసాన్నిధ్యముచేత నొప్పుచున్నయని భావము. ని॥ మాధవస్తు వసన్తే స్యాద్వైశాఖే గరుడధ్వజే॥ అని, వి. భవదీయతాత నీతండ్రియైన కోలాహలునియొక్క, పాదసనిన హిత చరణసన్నిహితులైన, సద్గుణారామ సద్గుణారాములయొక్క, సరణియిదె మార్గమిదేసుమీ యనియర్థము. కోలాహలాద్రియొక్క ప్రత్యంతపర్వతసన్నిహితమును సద్గుణసంపన్నమైన యారామసరణియు నిదేసుమీ యని భావము. లతాంగి ఓగిరికా దేవీ ఇచటిశోభాతిశయము ఇక్కడనుండెడు వైలక్షణ్యాతిశయమును కనుగొనుము చూడుము.

చ॥ పరిమిళితప్రవాళనవపట్టపటధ్వజచూతనూతన। స్మరరథరాజముల్ భ్రమరజాలగుణాంచితపాంసుచక్రముల్।

గరిలమహాబలంబు దరలింపలతావనితాళియుర్వులే। మరువపుబంతులట్లు శుకమండలియాడెడిం గంటెపై పయిన్॥ 132

టీక॥ పరిమిళిత కూడుకొంబడిన ప్రవాళ అరుణపల్లవములనెడు, నవపట్టపటధ్వజ నూతనమైన పట్టువస్త్రపు టెక్కెములుగల, చూత మామిడిచెట్లనెడు నూతన క్రొత్తదైన, స్మరరథరాజముల్ మన్మథదేవతయొక్క రథశ్రేష్ఠములు, భ్రమరజాల తుమ్మెదబారులనెడు గుణ మోకుత్రాళ్ళచేత అంచిత ఒప్పుచున్న పాంసుచక్రములు సుళ్ళుసుళ్ళుగా దిరుగుచుండెడు పువ్వుపరాగపటలములనెడు రథచక్రములు, కెరలన్ ధోరుసట్టులుగా, మహాబలంబు దరలింపన్ మహాబలంబు వాయువనెడు జాతరకువచ్చినప్రజ తరలింపన్ తరలించుచుండగాను, లతావనితాళి యుర్వు తీగలనడు స్త్రీసమూహముమీద యుర్వుచున్న లేమలు వవ్వు బంతులట్ల లేతమరువము చేత గట్టంబడినబంతులోయన్నట్టులుగా, పైపయిన్ మీందమీంద, శుకమండలియాడెడిం గంటె చిలుకలగుంపు దిరుగుచున్నది చూచితివా, ఇక్కడం జూతవృక్షవర్ణనమందు రథోత్సవత్వమారోపించినాడు.

చ॥ మరునకుం జైత్రమంత్రి వనమండలరాజ్యఫలైకకాంచనోత్కరముకరంబొసగుటయుం దావులబచ్చులు చేరితచ్ఛదా।

పరణముచాయవిప్పి పరువంబుగ నెన్నికకెక్కె కేయుదున్। దొరయగనీవుగంటె చెలి ధూర్తవతంసమలీమసాళులన్॥ 133

టీక॥ మరునకున్ మన్మథుండనెడు రాజునకు చైత్రమంత్రి వసంతుండనెడు మంత్రి వనమండలరాజ్యఫలైకకాంచనోత్కరము వనమండలమనెడు రాజ్యమనియయినను వనమనెడు మండలరాజ్యమనియయినం జెప్పవచ్చును, వనమండలరాజ్య వనమండలరాజ్యముయొక్క, ఫలైక ఫలములలో ముఖ్యఫలమైన, ని॥ ఏకే ముఖ్యాన్యకేవలాః అని, అ. కాంచనోత్కరము సంపంగిమొగ్గగుంపనెడు సువర్ణస్తోమమును కరంబొసంగుటయున్ అప్పనముగా, భాగధేయః కరో బలిః॥ అని, అ. తావులబచ్చులు చేరి తావులనంగా వాసనలను స్థానములును బచ్చులనంగా వైశ్యులును సరాబులును తావులబచ్చులనంగా వాసనలనెడు వెలిసినవాయయువుల నావాస్థానముల నెడు సరాబులును, చేరి వచ్చినవారై, తత్ అసంపగులయొక్క, ఛదావరణము

పత్త్రావరణమనెడు వస్త్రావరణము పాయవిప్పి తొలగదీసి అనంగా మొగ్గలువిప్పియనుట. పరువంబుగ నెన్నికకెక్కెంగేయదున్ జిగ్గుగా వాయువులను పట్టుంబట్టుకముగ ఫుగునట్టు సతికెక్కంజేయుచున్న నియును బచ్చులపట్టుతూకముగునట్టు లుండాతక్కసెట్టు మనియును అర్థము. ధూర్తమనగాను మ్మత్తపువ్వు. ని॥ ఉన్మత్తః కితవో ధూర్తో ధత్తూరః కనకాహ్వయః॥ అ, అథూర్తవతంస ఉన్మత్తపుష్పముయొక్క యగ్రము లయందుండునట్టి, మలీమస నీలవర్ణముగైన, అళులన్ తుమ్మెదలవసిందుర్థము ధూర్త కేసరులైన మలినజనులను అనంగా దుర్జనాయత్తాంతరము, దొరయగనివు చేసివిద్యుపలి గాపు నోటు ఓగిరికా ఆవి కంటె చూచితివా బచ్చునెను పదముపటంపరియాగము॥ తె॥ వసుధం బెల్లింపదరమె మెమ్మెవ్వారికైన। మెచ్చువాండొరవల రాచబచ్చువాండు, అని యున్నది.

చ॥ రతిపతిధర్మకర్తబుతు రాజబలాపలిశోధించినేడుగను। గృతులమథించిత్రక్కికొనిన మానధనంబుల ముద్రవెట్టుచోం।

బ్రతినవదీపికాశిఖంగరంగెడు లక్కయుంబోలెవంజుల। స్థితమయి తేటతెగ్గలవుడేనియ గ్రాయుటంగంటె వేచెలీ॥ 134

టీక॥ రతిపతిధర్మకర్త మన్మథునియొక్క ధర్మస్థాపకుండైన ఋతురాజు వసంతుడు అనియర్థము, వసంతుండు మన్మథునికి విల్లునైనపువ్వులకుం గర్తయని భావము. లేక మన్మథధర్మమైన రాగమును బోషించువాండని యొండుయును భావము, ఈ యర్థమందు రతిపతియనెడు మన్మథనామము అనురాగపర్యాయమై రతికిబతియని యర్థాంతరక్రోడీకారముచేత సుపయుక్తమగుచున్నది. ని॥ రతిస్స్యాద్రతి ప్రియాయాంచ రాగేపి సురతేపి చ॥ అని, వి. అబలావళి నాంచియేగుదుర్మతులమథించి స్త్రీజనములను విరహవ్యథపాలు చేసి వెడలంబాసిపోవుచున్న బాంధులను మర్దించి, తక్కొనినమానధనంబులన్ పుచ్చుకొన్న మానమనెడు ధనములను, అనంగా వారి ప్రణయకోపములనెడు ధనములను, ముద్రవెట్టుచోన్ మల్లెలుగట్టిసి కాముద్రచేసెడు సమయమందు, అబలాశబ్దము దౌర్బల్యాభిప్రాయగర్భమనియును దుర్జతిశబ్దము దౌర్జన్యాభిప్రాయగర్భమనియును గ్రహింపవలయును. ప్రతినవదీపికాశిఖ గరంగెడులక్కయుంబోలెన్ ప్రతిదీపపుకెడిమీందను గరగినదియు, కరంగినదైయుంచుకంటె జారుచున్నదియునగు లక్కయో యన్నట్లు వంజులమనంగా నశోకము. రక్తాశోకమనుట, ని॥ వంజులోశోకే॥ అని, అ. వంజుళస్థితమయి అశోకపుష్పాగ్రమందునిలిచి తేటి తుమ్మెద వెగ్గలవుడేనియ గ్రాయుటన్ వెక్కసమైన తేనె వెడలంగక్కుటను, చెలి ఓగిరికా కంటె వే చూచితివా, ఇక్కడ దీపశిఖకు నిరక్తాశోకపుష్పాగ్రమునకును లక్కకును దుమ్మెదలకును కరంగి జారుచున్న లక్కరసమునకును తుమ్మెద వెడలంగక్కుచున్న తేనెయకును నుపమానోపమేయభావమని విచారింపవలయును.

ఉ॥ తుమ్మెదదిమ్మరీడు పవమానుండు చుపిశంగమపద్మినీనిశాం। కమ్మదితాంబరాగపటగప్పి మధువ్రతిం జేరంబోవుచున్।

నమ్మికకంగజప్రహరణమ్ములము లైదుంజూడపమ్మట। బ్లగ్గామ్మలంజెందువారలు తెగుల్విరియాటలు నేరకుందు రే॥ 135

టీక॥ తుమ్మెదదిమ్మరీండు దిమ్మరీడనంగా నిక్కలిసంచరించువాండసియర్థము, ఇక్కడ దుమ్మెదయనెడు అనేకస్త్రీవిహారముగలవాండు పచుంతోంచుపిశంగిమ మైనంగనుపించునట్టి పసపువర్ణము, పద్మినీనిశాంకమ్ము పద్మినియనంగా బద్మలతియును స్త్రీవిశేషంబును నిశాంకమనంగా రాత్రిప్రాప్తమైనచిహ్నమనియుభయత్ర చెప్పవలయును. పద్మలతాపమందుండు దుమ్మెదలు రాత్రి పద్మములయందుంజిక్కుపడుచున్నవిగనుక నిశాప్రాప్తమైన పద్మపరాగాంకమని విచారింపవలయును. స్త్రీపరమైనయర్థమందుంబరపురుషునికి రాత్రి సంభోగముగలుగుచున్నదిగనుక నిశాప్రాప్తమనచిహ్నమని విచారింపవలయును. ఇక్కడ నిశాశబ్దము హరిద్రావాచకంబును గనుక నిశాంకమనంగా హరిద్రా సదృశాంకమును అని యుభయత్ర చెప్పవలయును. రాత్రిపేళ్ళనిన్ని యుంబసపు నకుం జెల్లును అది ఆపద్మినీనిశాంకమును తాన్ తాను పరాగపటిం గప్పి తెల్లనిపుప్పొడియనెడు వస్త్రము చేతం గప్పి, మధువ్రతిం జేరంబోవుచున్ మధువ్రతియనంగా నాండుతుమ్మెదగనుక మధువ్రతియనెడు నాయికనుగలయంబోవుచును, నమ్మికమున్ ఆనాయికకు నమ్మికపుట్టెదుకొంటకు అంగజప్రహరణములము లైదుచున్ మన్మథునియొక్క యాయుధములను ముట్టి బాససేయుచున్నదియనియర్థము, మన్మథాయుధములు పుష్పములుగనుకం బుష్పములనంటుచున్నదని భావము, చూడవమ్మ విశేషింపవమ్మ అయినను నిదివింతగాదు ఏమనియనిన బల్గామ్మలంజెందువారలు అనేకస్త్రీలను బొందువారని విటపరమైనయర్థము, అనేకతరుశాఖలను బొందువారని భృంగపరమైనయర్థము, తెగుల్విరియాటలు నేరకుందురే తెగులును విరియాటలును అనపదవిభాగము, తెగులన్నదియుభయత్ర సాధారణపదము విరియాటలన్నది శ్లిష్టపదము. విరియాటలనంగా స్వేచ్ఛావిహారములని విటపరమైనయర్థము, పుష్పక్రీడయని భృంగపరమైనయర్థము. అనంగా బహుస్త్రీలతోం బొందునట్టి విటులు తెగులాటములు స్వేచ్ఛావిహారములును నేరకుందురా యనియును అనేకతరుశాఖలను బొందెడు భృంగములు తెగులాటమును బుష్పక్రీడలును నేరకుందురా యనియును నర్థము.

మ॥ అనిలకుమారకుంచము మరుదధ్వనిరోధిపలాశిమండలీ। ఘనవనరాశిగోచిచము కామునిపస్మినిదికిఁ బ్రసక్తిగా। వనక రముద్రఁ జూపి వెలయుం దివిచదబుజరాగ పాళిఁ గ్రొ। న్ననుదుఁ బ్రవాళ తేజమునఁ గూరి చెలంగెం బలాశవీథులన్॥ 136

టీక॥ అనిలకుమారకుంచము-పిన్నవాయువనియర్థము. హనుమంతుఁడనియర్థాంతరము, మరుదధ్వనిరోధి-ఖేచరమార్గము నడ్డగించిన- పలాశిమండలి- వృక్షమండలము చేత- ఘన- అధికమగుచున్న- వనరాశిలోన్- ఉద్యానవనసమూహములోనని యర్థము, మరుదధ్వనిరోధి-దేవతామార్గనిరోధకమయిన-పలాశిమండలి- రాక్షసమండలమని-ఘనవనరాశిలోన్- అధికమయిన సముద్రములోనని యర్థాంతరము. ఘుదమికానుఖపద్మినిదికిఁ బ్రసక్తిగాన్ - ప్రథమికానుప్రైన అనఁగా ఘోరాయియం దుఁబుట్టిన పద్మినియనఁగా మెట్టదామరతీగ దిక్కు-కొనివాఁడఁగాననియర్థము - భూపుత్రియనుబద్మినీజాతియనయనసీతాదేవిదిక్కు-పట్టివ్యథపడఁగాననియర్థాంతరము, ఇవకరముద్రఁ జూపి వెలయుంది - సూర్యకిరణప్రసారమునుగనుపట్టి వికసింపఁజేసియనియర్థము - పెనిమిటియైన శ్రీరామునిచేతియుంగరమునుగనుపట్టి చిసంతసింపఁజేసియనియర్థాంతరము, తదంబుజరాగపాళిఁ గ్రొన్ననుదున్ - తదీయకమలరాగపఙ్క్తి-నిగ్రహించుచుననియర్థము. ఇక్కడ రాగపదముచేత తాగాగ్రయమయినపరాగమని చెప్పవలయును- సీతాదేవియొక్క-పద్మరాగమణిపాళినిగ్రహించుచుననియర్థాంతరము- ఇక్కడఁ బాలియనఁగా జిహ్వయను అనఁగా నాసవాలనుట - ప్రవాళతేజమునఁ గూరి చెలంగెం బలాశవీథులన్- వృక్షవాటికలను- ప్రవాళతేజమునఁ గూరి చెలంగెం బె-చిగురుటాకులయొక్క-కాంతితోఁడఁ గూర్చి నవీక్షించితివాయనియర్థము- పలాశవీథులన్- రాక్షసవీథులను-ప్రవాళతేజమువఁ గూరి చెనసఁగాఁ బ్రకృష్టమయినవాలగతవహ్నితోఁ గూర్చిఁ జూచితివాయనియర్థాంతరము. లళయోరభేదః-అనియున్నది గాన వాలమువాళము అని రెండురూపములుగలవు.

శా॥ అంచల్లీలహరించెఁ గొంచక యయుక్తాఘక్షమాభోగముల్। పంచాస్త్రుండనియాతు లెత్తఁగ నిస్పృహైగాంచనస్నానమా। డించెన్ మాధవుఁడీసదాగతినిగం టేకన్నె పున్నాగమె। కిం చెంగోకిలకాహళుల్మ్రోయ నేగించెన్ వనీవీథులన్॥ 137

టీక॥ పంచాస్త్రుండు-మన్మథుండు-అయుక్తులనఁగా దనతోఁ గలయనివారు-అనఁగా శత్రువులనుట- అయుక్తాఘ-శత్రుసమూహముయొక్క, క్షమాభోగములు-భూమిధనములను-కొంచక- సంకోచింపక అంచల్లీలన్- ఒప్పిదమగునట్టులుగా- హరించెన్- పుచ్చుకొనెను- అయుక్తులనఁగా విరహివిరహిణీజనులు- వారిక్షమయనఁగా సహనము దానియొక్క-యాభోగములనఁగాఁ బరిపూర్ణతలు-వానిహరించినాఁడని భావము. అనియాతులెత్తఁగని-ఈలాగని పత్రికలెత్తఁగాఁ జూచి అని యర్థము. పర్ణములు లేచునట్టులుగా వీచుటయని భావము. మాధవుఁడు- విష్ణుదేవుఁడు- ఈసదాగతిని- ఈశుభాగమనమ్ము గలవానిని, కాంచనస్నానమాడించెన్- కనకస్నానమాడించెననియర్థము. ఇక్కడ సదాగతియనఁగా-సత్-యోగ్యమయిన- ఆగతి-ఆగమనము గలవాఁడు సదాగతి- అనఁగా బుత్రవిజయవార్తాహారిగనుక సదాగతియనుట. మాధవుఁడనగా వసంతుఁడును సదాగతియనగా వాయువును గాంచనమనఁగా జంపకంబునుగనుక వసంతుఁడు మలయవాయువును జంపకపుష్పవ్యాప్తముగావించెనని భావము-కం టేక న్నెపున్నాగమెక్కించెన్, కన్నె-ఓగిరికాదేవీ పున్నాగమెక్కించెన్-పురుషగజము నెక్కించెను, కంటే, చూచితివాయనియర్థము, కన్నెపున్నాగమెక్కించెన్-లేతపొన్న[illegible]క్కించెను చూచితివాయనిభావము. కన్నెపున్నాగమన్నదియిక్కడ సమాసపదము-కోకిలకాహళుల్మ్రోయ నేగించెన్వనీవీథులన్- కోకిలధ్వనులనెడుతురాయిమ్రోయఁగా వనవీథులనెడువీథులయందు నూరేగించెను-చూచితివాయని సంబంధము.

తే॥ కాననగుహమౌనినై పెద్దకాలముండి। వాక్య
సంసిద్ధి మాధవువలనఁ గన్న। మత్తకోకిలకవివాక్సమాజ మెల్లఁ। బంచమశ్రుతివింటివే చంచలాక్షి॥ 138

టీక॥ కానన్- అరణ్యమందు- కడుమౌనినై పెద్దకాలముండి- మిక్కిలిమౌనవ్రతముచేతఁ జిరకాలముండియనియర్థము-పదినెలలమట్టుకుఁ బలుకుటలేకయుండియనిభావము. వాక్యసంసిద్ధి మాధవువలనఁ గన్న- వాక్యపరిపాకమును విష్ణుదేవునివలనఁ బొందినయనియర్థము. పలుకుటవసంతునివలనఁ బొందఁబడినదనిభావము. మత్తకోకిలకవి- మదించినకోయిలయనెడుకవియొక్క, వాక్సమాజమెల్లన్-వచస్సమూహమంతయు- పంచమశ్రుతి, పంచమవేదమయిన భారతమనియర్థము, పంచమస్వరమనిభావము, వింటివే చంచలాక్షి, ఓగిరికాదేవీ వింటివాయనియర్థము. పంచమస్వరము మగోయిలపలుకుచున్నదనిశాస్త్రము-పంచమశ్రుతియనఁగా స్వరారంభకావయవమయిన శబ్దవిశేషము. శ్లో॥ ప్రథమశ్రవణాచ్ఛబ్దశ్శ్రూయతే హ్రస్వమాత్రకః। సా శ్రుతిస్సంపరిజ్ఞేయా స్వరావయవలక్షణా॥ అని సంగీతశాస్త్రమునఁ జెప్పఁబడియున్నది.

మ॥ నునుగ్రంపు లుటనంటి విప్పుబూరయన్గొ కెక్కి మార్ద్వీకపుం। వసథిం బుష్పాదిదీవికన్ మధుకరవ్యాపారులే తేరఁగాఁ। దసకద్వారపటంబులందుఁ గొని వేడ్కన్ గోరకవ్యూహమౌ। హానముక్తావళిదాఁ ద్రెస్సి తరగన్ గాఢంబుల్ డాకవీక్షించితే॥ 139

టీక॥ నునుగ్రంపులుటనంటి విప్పుబూరయన్గొకెక్కి, కోకనఁగాడో వెగడుకనున్నదికద్వారసరటివిప్పుబూరయనునవోన్నైనదిక్కు, మార్ద్వీకపుఁ జవథిన్- మకరందరసమునెడుగొప్పసముద్రమందు- పుష్పాదిదీవికన్- పుష్పాదితిప్పయనెడిద్వీపమునను, మధుకరవ్యాపారులే తేరన్-తుమ్మెదలనెడు బేరగాండ్రు రాఁగా-తద్దసకద్వారపటంబులందుఁ గొని-వారలయొక్క-కద్వారము లనెడివస్త్రములనుదీసికొని- ఈతరగన్ గాఢ- ఈకంగడివాయువు-వెక్కన్, వెనుకచేత- కోరకవ్యూహమౌ- మొగ్గలయొక్క-సమూహమనెడు- హానముక్తావళీ- మనోహరములైనముత్తెపుసరులను-తాక్షస-పొందించెను- అనఁగా వస్త్రములనుదీసికొనివానికిబదులుగా ముత్యాలిచ్చెననుట- అట్టాక్షి-ఓగిరికాదేవీ-వీక్షించితే-చూచితివా.

మ॥ అలినీలాలకకంటె పరిలక్భవదీయాలాపలీలాస్థితిం। పలరంగోరివిపక్వదాడిమతరువ్యాలంబిశాఖాఫల।
వ్యాళాళాజ్ఞ్ఝుఖలై తపంబుసవరింపన్ సాగెనేల బ్బైడిం। దలక్రిందై వనమూనవాగ్గ్రహణ మేధాశక్తి వింటాశికిన్॥ 140

టీక॥ అలినీలాలక-ఓగిరికాదేవీ,కంటె-చూచితివా-భవదీయ- నీసంబంధమైన, ఆలాపలీలాస్థితిన్- వాగ్విలాసప్రాప్తిచేత, ఇంపలరంగోరి,ఇపొందవలెనని కోరి,అనఁగా నీయొక్క-వాగ్విలాసము తనకులభింపవలయునని కోరినదైయనుట, విపక్వమిగులఁ బండి పగిలిన, దాడిమతరువ్యాలంబిశాఖాఫల, దాడిమచెట్టుయొక్క-వ్రేలుచుగొమ్మయందలి ఫలమనునట్టి, జ్వలన, అగ్నికి, అవాఙ్ముఖమై,అధోముఖమై,తపంబుసవరింపన్ సాగెన్, తపస్సు చేయసాగెను, అయినను, బింబాశికిన్, దొండపండు తినుదానికి, తలక్రిందై వను-తలక్రిందుగాఁ దపస్సుచేసినప్పటికిని, అనూన, సంపూర్ణమయిన,వాగ్గ్రహణ,వాక్యగ్రహణమందలి, మేధాశక్తి బుద్ధిబలము,ఏలబ్బెన్,ఎందుకులభించును. అనఁగా లభింపదనుట. శ్లో॥ సద్యోబుద్ధిహరం బింబం సద్యోబుద్ధికరీ వచా- అని చెప్పఁబడియున్నదిగనుక, దొండపండుతిన్నవారు బుద్ధిహీనులగుదురనుట ప్రసిద్ధము.

మ॥ అసితాబ్జేక్షణ చూడు కేతకి శివత్యాగాపవాదంబు దీర్పసముద్ధూళితధూళికాభసితయై బద్ధాళిరుద్రాక్షయై। యసి
పత్రాసికఁ బూని నిల్చుటయనయ్యష్టాత్మత్రైలోక్యజీ। వసముజ్జీవకమైన మూర్తి దరియన్ వచ్చె సదాక్షిణ్యతన్॥ 141

టీక॥ అసితాబ్జేక్షణ,నల్లగలువలవంటి నేత్రములుగలయోగిరికాదేవి,చూడు,వీక్షింపుము, కేతకి, మొగలిపువ్వు, శివత్యాగాపవాదంబుదీర్పన్, సాంబమూర్తిచేతఁ బరిహరింపఁబడుటవల్ల సంభవించిననిందను బోఁగొట్టుకొనెడుకొఱకు, సముద్ధూళిత, లెస్సగాఁ బూయఁబడిన,ధూళికాభసితయై,ధవళపరాగమనెడిభస్మముగలదై,బద్ధ,కట్టఁబడిన,అళీ తుమ్మెదబారులనెడు రుద్రాక్షయై,రుద్రాక్షమాలికలుగలదై,అసిపత్రాసికఁ బూని, అసిపత్రమనగా మొగలియాకుగనుక నదియనెడుఖడ్గలతను బూనుకొని,నిల్చుటయన్-నిలువఁగా,అనఁగాఁ బ్రవాళము చేసికొనుటకు సిద్ధపడఁగాననిభావము. అయ్యష్టాత్మ- అష్టమూర్తియైనయా సదాశివునియొక్క, త్రైలోక్య,మూఁడులోకములయందలి,జీవ,జంతువులకు,సముజ్జీవక,ఉజ్జీవనకరమైన,మూర్తి- అనఁగా నష్టమూర్తులలో నొకమూర్తియైన వాయువు, సదాక్షిణ్యతన్, మోమోటముతోడనని యర్థము, దక్షిణుఁడనఁగా దక్షిణపుదిక్కు-సంబంధించువాఁడు, వానిభావము దాక్షిణ్యము, దాక్షిణ్యసహితుఁడు సదాక్షిణ్యుఁడు, వానిభావము సదాక్షిణ్యత,గనుక సదాక్షిణ్యతతోడనని భావము, దరియన్వచ్చెన్,సమీపమగునట్టులుగా వచ్చెను, ప్రత్యక్షమాయెనని భావము.

తే॥ కన్నె మరునకుఁ బూదూపులెన్ని లేవు। కన్నెగేదంగి విరికేనగావుగాక।
సూనబాణాభియాతికే దీనిగాలి। సోఁకినను గాదు తలయేఁటు సోఁకునెవుడు॥ 142

టీక॥ కన్నె,ఓగిరికా,మరునకున్,మన్మథునకు,పూదూపులెన్ని లేవు,పుష్పబాణము లెన్నిలేవు,అనఁగా నేకములున్నవనుట, అవియన్నియు,కన్నెగేదఁగివిరికేనగావుగాక, లేతగేదంగిపువ్వువంటి సమానముగావుగాక, అనఁగా బుష్పబాణములనేకములున్నను లేతగేదంగిపుష్పతోసరిగావనుట,అదేమనిన, సూనబాణాభియాతికిన్, మన్మథవిరోధియైనహరునికి, దీనిగాలి సోఁకినను గాదు,దీనిగాలి పొరిసప్పటికినిగొలకాదు,అనఁగా గాలియును విరోధించుచున్నదనుట, తలయేఁటు సోఁకు నెవుడు, దీనిగాని సోఁకనేని నెప్పుడును దలనొప్పికనుపించుననియర్థము, శిరోగతయైయలముకొనుననిభావము.

చ॥ కనఁబడమానఁ బాడఁబలుకవ్వాఁ గమెత్తుకొనన్నదింపఁదే। యనలమునెల్లనూర్పవగనంటనుజాలవుగాక కాకచే। ఘనపదపుష్పవల్లి వెతలకంబునశోకముప్రేంకణంబుగోఁ। గునుకనకంబు కేసరముగ్రోవియుమౌలి మోసనివాదియున్॥ 143

టీక॥ ఘనిసుచ-ఓగిరికాదేవి, కాకచేన్-విరహతాపముచేత-కనన్, చూచుచుండుటను, పదమూనన్, కాలుమోపుటను, పాడన్-గానము సేయుచుండుట, పలుకన్-సంభాషించుచుండుటను- మొగమెత్తుకొనన్- ముఖరాగముఁగను గలుగుటను, మదింపఁగజేయన్, ఘనసీధువునిండుదఱుగు-అంతన్, గాగిలించుకొనుటను, ఊల్లసూర్పన్- ఊల్లసమునుభయావుపుసూర్పుటయును, నగన్- సఫలమునన-అంటన్-కరస్పర్శము సేయుటయును, చాలవుగాక-ఉపకరణము వచ్చునుగాని- తిలకంబున్, బొట్టునుజెట్టును, అశోక

ము|| అశోకవృక్షంబును త్రొక్కెంబు మంకెనలీ గెయును-గోరంటను కొండగోగును గొట్టును కవకంబు చంపకమును- కేసరము-పొగడచెట్టును- క్రోవియుక్-కోవిదారమును-పావిలిసిం ధువారమును-పొన్నయును-మావియుక్-తియ్యమామిడి యును-పువ్వవి-పుష్పములను సమర్పింపవా- అనఁగా నీవృక్షవిశేషములపై జెప్పఁబడిన విశ్లేషణాదిక దోహదవిశేషములనుజరిగించిన తిలకమును మొదలైన వృక్షములు పుష్పించునని యర్థము, దీనంగ్రమాలంకారము చెప్పఁబడినది.

సీ|| కలికి నీ చే ట్టుగల దిమాకందంబు నతినీవు గనుఁగొనునది సరసతిలక। మబల నీ మెడఁజేరునది తావి గ్రోవి తొయ్యలి నీవు పదముం చునది యశోక। మతివ నీయురవొందునదిగదా పొగడ బిత్తరి నీవు నగునది దానమేరు। వ(?)లా గేదుదు రాగముగన్న వి ప్రియాళు వగజ నీ పెదరించునది సువర్ణ॥ తే|| మింతి నీ చేఁగృతాశ్వాసమింద్రిసునస। మళికచ భవ న్మృదూ క్తికర్ణాభర ణతమాఁ। గాంచు నది కర్ణికారంబు గాఁగఁగాన। నెరవు సేయక చెలి వీనివిరులు గోనుము॥ 141 *

టీక॥ కలికి ఓగిరికా-నీ చేపట్టుగలది మాకందంబు-నీయొక్క-కరస్పర్శముగలది రసాలవృక్షమని యర్థము, నీయొక్క-హస్తావలంబమైనవస్తు వేమాకు నందమైనదని యర్థాంతరము. లేక మా-యనఁగా లక్ష్మి గనుక లక్ష్మీస్థానమని యైనను జెప్పవచ్చును. ని॥ ఇందిరాలోకమాతామారమా మంగళదేవతా॥ అని-అ. సతి ఓగిరికా-నీవు గనునది సరసతిలకము- నీవు చూచునది తిలకవృక్షమని యర్థము. నీ చేతఁ జూడఁబడు వస్తు వే సరసశ్రేష్ఠమని యర్థాంతరము, అబల-ఓగిరికా-నీ మెడఁ జేరునది తావి గ్రోవి-నీ తొన్నుఁ జేరునట్టి పరిమళయుక్తమైన కోవిదారవృక్షమని యర్థము. నీ వక్షస్స్థలమందుఁ జేరి యాదరింపఁదగుచున్న వస్తు వే పరిమళములకు స్థానమని యర్థాంతరము, తొయ్యలి-ఓగిరికా- నీవు పదము నుంచునది యశోకము- నీవు పాదము తాకింపఁగలది యశోకవృక్షమని యర్థము, నీచేత నడుగు మోపఁబడినవస్తు వే శోకరహితమైనదని యర్థాంతరము. అతివ-ఓగిరికా- నీయురవొందునదిదగు పొగడ-నీ యొక్క-సురాగండూషమును బొందునది యహాలమైన పొగడచెట్టని యర్థము, ఇక్కడ-ఇరా శబ్దము సురయందు వర్తించుచున్న ది॥ గండూషమాప్రసన్నైరా కాదంబర్యః పరిస్రుతా॥ అని,అ. ఇతరత్ర చ ద్వితీయా తస్యాః ప్రథమా చ జడ పదానాం స్యాత్॥ అనెడు శబ్దానుశాసనసూత్రముచేత ఇరాశబ్దము జడవాచకము గనుక ద్వితీయకుఁ బ్రథమ వచ్చినది- ప్రథమకుం బుంబరమగుటచే తపొందునసెడి పదము మొదటి పకారమున వకారదేశము వచ్చినది. ఇరవనఁగా నెలవు నీయొక్క-నెలవును బొందుచున్నవస్తు వే పొగడఁదగినదని యర్థాంతరము, తగఁ బొగడయును నది క్రియాజన్యవిశేషణసమాసమున కారము క్రియాపదావయవము గనుక నిక్కడ లుగ్విషయము గాదయ్యెను- కఁ బటిపరమందున్న పకారమునకు బకారము వచ్చినది-మించు గ్రొమ్మించు ఇత్యాది పదముల యందుఁబలె నిగ్రహింపవలయును-బిత్తరి ఓగిరికా-నీవు నగునది దానమేరువు- నమేరువనఁగా బొన్న-నీవు దరహాసము సేయఁదగినది పొన్నచెట్టని యర్థము. నీ చేత మందహాసమును గూర్పఁబడు వస్తువు తానే మేరువు అని యర్థాంతరము. అమలాంగి ఓగిరికా-నీదు రాగముగన్నది ప్రియాళువు- నీయొక్క-గానమును గన్నది ప్రేంకణమని యర్థము, నీయను రాగమును బొందినది హృదయంగమమని యర్థాంతరము. ఇక్కడ-ప్రియాళు-అనెడు ధాతువు వలన హృదయమును గూర్చి గమించునది గనుకఁ బ్రియాళువనివిచారింపవలయును, అగజ-ఓగిరికా-నీ వెదరించునది సువర్ణము-నీవు ముఖరాగమును నించునది చంపకమని యర్థము. నీచేత నెదిరింపఁబడిన వస్తువే బంగారమని యర్థాంతరము. ఇంతి-ఓగిరికా-నీ చేఁగృతాశ్వాసము-నీ చేతఁ జేయఁబడిన ముఖవాయువుగలది, ఇంద్రిసునసము వావిలి చెట్టులని యర్థము, నీచేత జేయఁబడిన యూరడింపుగలవస్తు విం ద్రప్రియమని యర్థాంతరము. అళికచ- ఓగిరికా- భవన్మృదూక్తి నీయొక్క-మృదువైన సల్లాపము చేత- కర్ణాభరణముగాంచునది - కర్ణావతంసములైన పుష్పములను గాంచునది, కర్ణికారంబు- కొండగోగుచెట్లని యర్థము,ని॥ అథద్రుమోత్పలః కర్ణికారః పరివ్యాధః॥ అని, అ. నీభాషణమను కర్ణభూషణము గాంచిన వస్తువే కర్ణికారాయుక్తమని యర్థాంతరము. అనఁగా అలంకృతములైన వర్ణములుగలదనుట, కర్ణికా కర్ణభూషణమిదియ క్రీతికర్ణికా కారః॥ అని, సమాసము బహుగతా, ని॥ కర్ణికా కర్ణభూషణే॥ అని,అ. కాంచుట యనఁగా ప్రసూతియగుట వెను పొందుటయును- కానక్-కాబట్టి- కానను-ఈవనమును-ఎరవుసేయక- భేదముగా విచారింపక-చెలి-ఓగిరికా-వీనివిరులు గోనుము- ఈవృక్షములయొక్క-పుష్పములను సంగ్రహించుము, అనఁగా కరస్పర్శాది దోహదక్రియలు జరిగించి రసాలాదివృక్షములపుష్పములను గ్రహించుమని భావము.

క|| అనిపనితలు జవ్వనిక । వ్వనవిభవము దెల్పి కమ్మవలపులు గొనుగా।
డ్వనయమికిఁ జెనచిన । యనువున జడలడరగును మహారణోత్సుకలై॥ 147

టీక॥ అని-ఈలాగని- వనితలు- స్త్రీలు- జవ్వనికిక్- గిరికాదేవికి- అవ్వనవిభవము దెల్పి-ఆయుద్యానవనవైభవమును దెలియఁజెప్పి, కమ్మకలపులుగొనుగాడ్పు-మనోహరమైన పరిమళములను హరించునట్టి మలయమారుతము- ఎనయమికిక్- సోకక

యుండుకొఱకు, ఘనులవెనచిననయనువున। పాతాశనముత్రైశసర్పములను వశము చేసుకొన్నారోయన్నట్లుగా, జడలదర। వేణీబంధములు ప్రకాశించగా, కుసుమహరణోత్సుకలై పువ్వులుగోయుటయందు ద్యుక్తలై, ముందరికరిగిరి.

ఘాయుగతిరగడ.— బాలబాలరసాలమిదిపికపాళిపాళిటియమరసాలము- గేలిగేలిదెగ్రుచ్చగదు రాగిల్లు గిల్లుముతత్ప్రవాళము-కొమ్మకొమ్మదల్చినపైగై కొనకకొనక దిమేలనిక్కెడు- రమ్ము రమ్ము వమోపగురువక రాజి రాజిలునంటి పొంకెడు-నాతి నాతిచిరప్రసూతనినంటినంటికదల్ప నేటికి- నీతినీతిలకంబువలపులు విచ్చునించుక చూచుటొటికి- నోమియోముత మధ్య నీపదముంచుముంచు నశోకవాసన - లేమలేమరువములు నీకవలీలలీలలవీకలోజన- రామరామనకొనరగూర్చు సరాలు రాలుతునవలువైరము - భామభామననీయమగునీపాటపాటవముప్రబియాళము- నింతునింతులకంటబుప్పొడినెరసు నెరసుబుపల్క-నింతయు - కాంతకాంతముఖాను రాగముకనకకనకము పూయదెంతయు- క్రొవ్విక్రొవ్విరి సుగ్గమదుబరిగోలగోయి దేలదాటితి - నవ్వనవ్వవనాటబొన్నలునను చువనాచునెరుంగజాటితి - ముదితముదితమనోజ్ఞమై తెలిమొల్ల మొల్లము మెచ్చెమాటికి- మదిరమదిరహిబూనివకుళముమన్న మన్ననమధుపకోటికి- చెలువచెలువపుదావియూరుపు సింధుసింధురమింపుమీరఁగ- వలదువలదుమధుమధుప్రవితవాసవాసంతికలుదూరఁగ- వనితవనితకులతలయులరులవాడివాడితికొప్పుగ్రేగున - మనముమనమునగోరి చెలులకుమాటమాటలువచ్చుగోగున - వెలయవెలయనిచూపదవ్వుకురువేరువేరుగబల్కదగుదువె - యలసియలసిరి కంఠముడరెపు వాతనాడభుజంగివగుదువె- వాసివాసి తెమ్మతొ రావిరవాదివాదిడవత్తురింతులు - గాసిగాసిరముంచెవలవకకప్పకప్పక మేలరంతులు- లతికలతికమనీయకరకిసలయములయమునవాడెనిత్తరి- నతనునతనుయశోభరంబననలరునలరులుచూడబిత్తరి- తావితావిదిగంధవహకందళముదళముగవీచునెప్పుడు - కావకావళిజాజుగిపుడవిఘనముఘనములు మించునప్పుడు - మూలమూలలమల్లెలెంతటిమోహమోహరిణాక్షిడాచితి- యేలయేలకిపొదలువెదకెదవింతవింతలెయెందు[illegible]చితి- గోరగోరటనించితివోకలిగొట్టుగొట్టుగగోయబోసగవు- నారినారికడంబుబాలెలునాకునాకులవృత్తినొసగవు - కలయకలయకలంకకేతకికళికకళికచపరచెబిల్లుమె- యళికియళికివడంకెనిదుభయానయాననపిల్లుగోల్లు ... ... * 146

టీక॥ అదెయిదెవింతనీడయని అదిగోయిదిగో క్రొత్తనీడగనుపించుచున్నదని- ఆరెకులు-తలారులు-అనఁగాగస్తుదిరిగెడువాండ్లు. ఊరకసంభ్రమింపఁగా- ఏమోతొందరపడఁగానును- చెదరి-గుంపు చెడి-కపోతముల్- పావురాలు-తొణఁగి చేరక-నివాసస్థానమైనచూరుపట్టెకు రాక-తారకవీధి బారఁగా-ఆకాశమందుసంచరించగానును- నిదురదొఱంగి- నిద్రనువిడిచిపెట్టి- కేకిరవణీనివహంబు ఆడునెమళ్లయొక్క-సమూహము,విధూతపక్షమై-చలింపఁజేయఁబడిన ఱెక్కలుగలదై-రొదలొదవింపఁగా-రొదలుసేయఁగానునొకశిరోగృహపాళిక ఒకానొకచంద్రశాలాప్రదేశమందు-ప్రాలియున్నెడన్-ప్రవేశించియున్నసమయమందు.

ఉ॥ సాలనుయంత్రపీఠమువిశాలకవాటికఘట్టనంబుద్ర। జ్జ్వలనమయిందవామృతసమేతపతాకకజిహ్వచంద్రికా।
జాలముభూతిభూతనవచంద్రశిలాంబువులశ్రుధారగా।ప్రోల్లుప్రశాంతఘోషమయిపూర్ణసమాధిదెలంగనయ్యెడన్॥

టీ॥ సాలము-ప్రాకారమే।ప్రాకారోవరణస్సాలః యనియర్థము।యంత్రపీఠము-యంత్రమయమైనఆసీనపీఠమును-విశాలవాటికఘట్టనంబు-విశాలమైనతలుపులయొక్క మూతయే-దృక్-జ్జ్వలనము॥కనుమూఁతయును- ఐందవ-చంద్రునివలనబుట్టిన-అమృత-జలముతోడ-యనఁగాహిమజలముతోసనుట.సమేత-కూడుకొన్న-పతాకిక- కేతనమే- ఐందవ-సహస్రారకమలమందలిచంద్రమండలమువలనస్రవించిన-అమృత-అమృతముతోడ-సమేత-కూడుకొన్న-జిహ్వ జిహ్వయనియనియర్థము, ఐందవామృతసమేత-పదముపతాకికయు జిహ్వకునువిశేషణము, చంద్రికాజాలము-చంద్రికాసమూహమే-భూతిపూత-భస్మలేపనమును-నవచంద్రశిలాంబువులు-నూతనమైనచంద్రకాంతశిలలవలనస్రవించుచున్నజలముంతే,అశ్రుధారగా- ఆనందబాష్పధారగానును,ప్రోలు-పట్టణము. ప్రశాంత-వినఁబడిన-ఘోషమైన-శబ్దగుంగలదై- పూర్ణసమాధి-సంపూర్ణమైనలంబికాయోగసమాధిచేత-అయ్యె

డన్-ఆనిశీథకాలమందు-చెలంగె-యొప్పుచుండెను-సమాధిలక్షణము. శబ్దాదీనాంచతన్మాత్రాయాంవర్గ-శాంజాదిషుస్థితా॥ తాపదేవకృతంధ్యానంస్యాత్సమాధిరతఃపరం॥ జలసైంధవయోస్సామ్యం యథాభవతియోగతః। తథాత్మమనసోరైక్యంసమాధిహరిభవ్యతే ఇత్యాది॥

సీ॥ పతిగళార్పితభుజాలతికలై రతికేళిఁనలపార్వముంగిళ్ల మెలఁగువారు।నలగియేగుచుప్రియులెల్లిపినిజభుజంగిభావమేర్పడఁగెరలువారు।వరులొండుకడకేగపురుషభూమికిఁ బూని తెరువాగిభంగింపదివురువారు। రాకుమారులయిండ్లకేకతంబునతండ్రులవెంటబుడిబుడిబోవువారు। మదనమంత్రరహస్యములుసదనవలభి। నిభృతపారావతములకునేర్పువారు।నయినవెలయాండ్రచేనప్పురాధిరాజ। వేశవాటికచూడ్కికివేడ్కయొసఁగె॥ ౭౯॥

టీ॥ పతి-విటులయొక్క,గళ కంఠములయందు- అర్పిత- జేర్పఁబడిన- భుజాలతికలై - తీగెలవంటిబాహువులుకలవారయి-రతికేళిఁ-సురతక్రీడలయందలి-అలపార్వ-అలయికదీర్పుకొనుకొఱకు-ముంగిళ్ల మెలఁగువారు-ఇంటిముంగిళ్లయందుసంచరించుచుండువారుకొందఱును- అలిగియేగుచు-అలుకవహించిలేచిపోవుచు-ప్రియుల్నిలిపిన-ప్రియవిటులుపోకుండనడ్డగించుకోగాను నిజభుజ.గీభావమేర్పడ-భుజంగియనగాసర్పాంగనయనువిటకత్తెయును-తమయొక్క-సర్పాంగనాచేష్టప్రకటమౌనట్లుగాననియర్థము. తమయొక్క-విటకత్తెతనమేర్పడునట్లుగాననిభా. భుజంగోవిటసర్పయోః యనియర్థము. భావస్సత్తాస్వభావభిప్రాయచేష్టాత్మజన్మసు యనియర్థము, కెరలువారు- చిరాకుపడువారుకొందఱును-వరులొండుకడకేగ- తమయొక్కననుపుకాండ్లు-అనఁగాలంజకాండ్లు-మఱియొకస్థలమునకుపోఁగాను-అనఁగాఅన్యకాంతాసంభోగమునకుపోఁగాను- పురుషభూమికబూని-తమపురుషవేషమునుధరియించి- భూమికారచనాయాంస్యాన్మూర్త్యంతరపరిగ్రహే యనియర్థము. తెరువాగి-దారిగాచి-భంగింపదివురువారు-భంగపరచవలెననియుద్యుక్తులయ్యెడువారుకొందఱును- రాకుమారులయిండ్లకు-రాజకుమారులయిండ్లకు-ఏకతంబున-రహస్యముగాను- తండ్రులవెంట ఆరాజకుమారునకిష్టులయినవారితోగూడ, బుడిబుడిబోవువారు- తేప్పతెప్పునబోవ్యెడువారుకొందరును-మదనమంత్రరహస్యముల్-మన్మథమంత్రములయొక్క-రహస్యార్థములను- సదనవలభి-ఇండ్లచూరుపట్టెలయందు- నిభృత-చలించకుండునట్టి- పారావతములకు పావురాలకు- నేర్పువారు-ఉపదేశముసేయువారుకొందఱును-నైన-అయినట్టి- వెలయాండ్రచే-వేశ్యాంగనలచేత- అప్పురాధిరాజవేశవాటిక-ఆపట్టణశ్రేష్ఠమందలివేశ్యాజనసమాశ్రయము-అనఁగాభోగమువీధి- చూడ్కికివేడ్క యొసఁగె- చూపులకువేడుకపుట్టించెను, వేశ్యశబ్దమునకు- వేశోవేశ్యాజనసమాశ్రయః అనియమరము.

సీ॥ కమనీయకౌముదీకాంతివారివియోగగాఢపాండిమపొత్తుగలయబోలు।వలివెల్లిగావెల్లువలువారిమదనవహ్నిజ్వాలికలవేడినిగురబోలు। ప్రతిహట్టరత్నదీపములువారిదృగంశయమునోర్మిమాలికనడఁగబోలు। యామికానకభటీభయంబువారిమనోజభూవరాజ్ఞాసిద్ధిబోలయబోలు। పండువెన్నెలయనక నాపయిపిధూపలాంబువనకయత్రోవరత్నాకురాప్పు। అనకవామీదనారెసులనకచనిరి। తగుణులొకకొందరవియెల్లవరసికొనుచు॥

టీ॥ కమనీయ ఒప్పుచున్న-కౌముదీకాంతి-చంద్రికయొక్క-ధవళకాంతి.వారివియోగగాఢపాండిమపొత్తుగలయబోలు, వారి-ఆస్త్రీలయొక్క,వియోగ-విరహమువలనబుట్టిన-గాఢపాండిమ-సాంద్రమైనధవళిమతోడపొత్తుగలయబోలు- జతగూడబోలును-వలివెల్లిగా వెల్లువలు-వలివెల్లవగాచంద్రుడుయనిసంబంధమైనఱాళ్ళు,వలివెల్లురాలు-అనఁగాచంద్రకాంతశిలలు-వాటియొక్క వెల్లువలనగా వెన్నెలచేతకరగిస్రవించినజలప్రవాహములు-అట్టిచంద్రకాంతశిలాజలప్రవాహములు- వారి-ఆస్త్రీలయొక్క,మదనవహ్నిజ్వాలికలవేడిన్- మన్మథాగ్నిజ్వాలలయొక్క-వేండ్రముచేత,ఇగురబోలు-ఇగిరిపోయియుండవలెను-పతహట్టరత్నదీపములు-హట్టమనగానంగడివీధి, ప్రతియంగడివీధులయందునుండెడురత్నమయదీపములు, వారి- ఆస్త్రీలయొక్క,దృగంశు-దృష్టికాంతులనెడి,యమునోర్మిమాలికన్-యమునాజలతరంగపఙ్క్తిచేత,అడఁగబోలు-అణగిపోయియుండవలెను,యామికాభటీభయంబు- తలారులయొక్క ఆర్భాటమువలనిభయము, వారిఆస్త్రీలయొక్క,మనోజభూవరాజ్ఞాసిద్ధి-మన్మథమహారాజుయొక్క-ఆజ్ఞాసిద్ధినాచేత,పొలయబోలు-నాశనమైయుండవలెను,కనుకనె, పండువెన్నెలయనక-ముదురువెన్నెలగదాయనివిచారించక,ఆపయిన్-అటుమీఁదట,సిధూపలాంబువనక చంద్రకాంతశిలాజలపూరమనివిచారించక,అత్రోవరత్నాంకురార్పులనక ఆమార్గమునందురత్నదీపజ్వాలికలున్నవనివిచారించక,ఆమీఁదనారెకులనక అటుమీఁదటతలారులున్నారనివిచారించక తరుణులొకకొందఱు-కొమరుప్రాయస్సుగలస్త్రీలుకొందఱు- అవియెల్లనరసికొనుచు- వాటినన్నిటినిచూచుచును- చనిరి-పోయినవారైరి-అనఁగాకొందఱుజారస్త్రీలుప్రియసాంకేతికములనుగూర్చిపోవునెడల- పండువెన్నెలయును- చంద్రకాంతశిలాజలపూర

మును, రత్నదీపకాంతులును- తలాతలములయొక్క-అర్భాటములును విరోధములయినప్పటికిని- కామాతురత్వము చేతవాటినెంతమాత్రమును విచారించక పోయిరని తాత్పర్యము.

చ॥ హరిహయసౌధసన్నిభములన్నియునన్నియునద్భుతాకృతుల్। హరితమణిప్రకల్పితములన్నియునన్నియుచిత్రకేతువుల్।
హరిపథమార్గలంఘనములన్నియునన్నియు హేమవప్రముల్। పురిభవనంబులింతునృపపుంగవుమంగళధామమెద్దియో॥

టీ॥ పురిభవనంబులు- పట్టణమందలి గృహములు, అనియు-సకలములును, హరిహయసౌధసన్నిభములు-యింద్రుని మేడతో సమానములైయున్నవి, అన్నియునద్భుతాకృతులు- ఆశ్చర్యకరమైనరూపములు గలిగియున్నవి, అన్నియు-హరితమణిప్రకల్పితములు-హరితమణులనగా పచ్చలు పచ్చలచేత నిర్మింపబడియున్నవి, అన్నియుచిత్రకేతువులు- విచిత్రములైనధ్వజములు గలిగియున్నవి, అన్నియు హరిపథమనగా విష్ణుపదము, అనగా ఆకాశము, హరిపథమార్గలంఘనలు-ఆకాశమార్గముయొక్క-అతిక్రమణము గలిగియున్నవి, అన్నియు హేమవప్రములు- సువర్ణప్రాకారములు గలిగియున్నవి కాబట్టి, యింతు-యీగృహములలో, నృపపుంగవుమంగళధామమెద్దియో వసురాజశ్రేష్ఠునియొక్క-శుభాస్పదమైన గృహమేదోకదా, యుందరిపద్యముతో నన్వయము.

మ॥ అనిచింతింపుచు నొక్క-ధామమునకుఁ జయిత్రాంగనాప్పటహధ్వనితోఁ జారణకన్యకల్పటులవాగ్వైచిత్రితోఁ పన్నగాం।
గనలుద్యన్మణిదీపమాలికలతో గంధర్వకాంతల్సుకం। ఠనినాదాతిశయంబుతోఁ బ్రహరిచుట్టంగంటిచిత్రంబుగాఁ॥

టీక॥ అనిచింతింపుచు-పూర్వోక్తప్రకారముగా విచారించుచును, ఒక్క-ధామమునకుఁ-ఒకానొక గృహమునకు, యక్షాంగనల్పుష్కరధ్వనితో-పుష్కరమనగా వాద్యభాండముఖము, పుష్కరంకరిహస్తాగ్రే వాద్యభాండముఖే జలే॥ అని అమరము, యక్షస్త్రీలు పుష్కరమనెడు వాద్యభాండముతోడనున్న, చారణకన్యకలు చారణస్త్రీలు, చటులవాగ్వైచిత్రితో- యుతరమైన వాక్యచమత్కృతితోడనున్న, పన్నగాంగనలు-నాగకన్యలు, ఉద్యన్మణిదీపమాలికలతో- ప్రకాశించుచున్న రత్నదీపశ్రేణులతోనున్న, గంధర్వకాంతలు-గంధర్వస్త్రీలు, సుకంఠనినాదాతిశయంబుతో- యోగ్యమైన కంఠధ్వనివిశేషముతోనున్న, అనగా పాటతోడనున్న, ప్రహరిచుట్టన్- అంగములు దిరుగుచుండగా, చిత్రంబుగాన్- ఆశ్చర్యమౌనట్టుగాను, కంటిన్-చూచితిని, యిక్కడయక్షచారణపన్నగగంధర్వకాంతలకుతత్తదుచితవ్యాపారమును జెప్పినాడు,

మ॥ నరలోకంబటసిద్ధసాధ్యఫణిగంధర్వాంగనాసేవనా। పరిపాకంబటయెంతవింతయనుచుఁ బల్మారువీక్షించితే।
సురరాట్దత్తవిమానచిత్రమహిమల్పూహించుచు నూహించియా। ధరణీనాథకులావతంసభవనద్వారంబు సేరంజనన్॥

టీ॥ నరలోకంబట-లోకము విచారించగా మనుష్యలోకమట, సిద్ధసాధ్యఫణిగంధర్వాంగనాసేవనాపరిపాకంబట-పరిచర్యవిచారింపగా సిద్ధసాధ్యపన్నగగంధర్వస్త్రీలయొక్క పరిచర్యాసిద్ధియట, యెంతవింతయనుచున్- యెంతఆశ్చర్యమిదియని తలంచుచును, అనగా మనుష్యలోకములో దేవతాస్త్రీలు సేవసేయుటమిక్కిలి అద్భుతముగదాయని తలంచుచునుట, పల్మారువీక్షించి-మాటిమాటికి చూచి, ఏనేను, సురరాట్- దేవేంద్రునిచేత, దత్త- వసురాజుకొరకివ్వబడిన, విమాన-దివ్యవిమానముయొక్క-, చిత్ర-అద్భుతకరములయిన, మహిమల్పూహించుచు- ప్రభావములు సుమీయని, వూహించి-భావనచేసి, ఆధరణీనాథకులావతంసభవనద్వారంబు సేరంజనన్- రాజకులశ్రేష్ఠుడయినయీవసురాజుయొక్క-గృహద్వారమును సమీపించిపోగాను,

క॥ దానాగతరసికాళిస। దానాహతగీతి జెవులనంటగనిదురల్।
పూనసిబహిరంతరవీ। తానేకపరాజియచటనచ్చెరువొసగన్।౮౪॥

టీక॥ దాన-మదజనాస్వాదనముకొఱకు, ఆగత-వచ్చిన, రసిక- సరసములయిన-అళి- తుమ్మెదలయొక్క-, సదానాహత-యెప్పుడు నెడతెగనట్టి, గీతి- ఝుంకారధ్వనియనియర్థము, దాన- అర్థప్రదానముకొఱకు, ఆగత-వచ్చిన, రసికాళీ-జనసమూహముయొక్క-, సదానాహత-సంతతముగొట్టుపడకయున్న, గీతి-గానస్వరమనియర్థాంతరము, చెవులనంటగ-కర్ణములయందుసోకగాను, నిదురల్పూనవి-నిద్రజెందకయున్నట్టి, బహిరంతరవితానేకపరాళి- బాహ్యాభ్యంతరములయందలి మత్తమాతంగశ్రేణియనియర్థము, జాగరూకులయియున్న బహిరంతరవీరశ్రేష్ఠసమూహమనియర్థాంతరము, అచటన్-ఆపట్టణమందు, అచ్చెరువొసగన్- ఆశ్చర్యమును బుట్టించెను,

సీ॥ పటుహీరములె చాలు బాలసున్నమొనర్ప శక్రాశ్మములె చాలు జాదుబూయ। శశికాంతములె చాలు జనసేకమొనరింపకలికిపచ్చలె చాలు నలికివైవ। విద్రుమంబులె చాలు వింతజాజుఘటింపముక్తామణులెచాలు ముగ్గులిడగ। వైడూర్యములెచాలు వన్నెల తెరలుంప తేటకెంపులు చాలు దివియలెత్త। జకచకితపుష్యరాగమాలికలె చాలు। గగనచిత్రవితానసంగతియొసంగ। నిమ్మహాస్థానికసదో జెన్నృపుహజార। మామహామంటపముదాటియు చలజనుచు॥ ౮౫

టీ॥ ఇమ్మహాస్థానికి-యీసభామంటపమునకు- బాలసున్నమొనర్ప- మెరుగుసున్నముసేయుటకు- పటుహీరములు-సమర్థమైన వజ్రమణులె చాలును-అనగా తెల్లపబడిన వజ్రముమెరుగుసున్నముచేసినట్టుగా కనుపడుచున్నదనుట- సర్వత్రయిట్లాగున నే గ్రహించవలెను-శక్రాశ్మములెచాలు జాదుపూయ-చాదనగా నల్లరంగుచే సెడువర్ణద్రవ్యము అదిపూయుటకు, శక్రాశ్మములెచాలు-ఇంద్రనీలమణులెచాలును, జలసేకమొనరింప నీళ్లుచల్లుటకు శశికాంతములె చాలు, చంద్రకాంతమణులెచాలును, అలికివైవ-అలుకుటకు- కలికిపచ్చలెచాలు- సుందరమైనమరకతమణులేచాలును, వింతజాజుఘటింప-వింతగానుండెడు జాజుపట్టెలుతీర్చుటకు, విద్రుమంబులేచాలు- పగడములేచాలును- ముగ్గులిడగ-ముగ్గులు పెట్టుటకు- ముక్తామణులేచాలు- ముత్తెములేచాలును, వన్నెలతెరలుంప- వన్నెలవన్నెల తెరలు అనగా పరదాలుంచుటకు, వైడూర్యములేచాలు- వైడూర్యమణులేచాలును-దివియలెత్త దీపములుంచుటకు- తేటకెంపులేచాలు- తేటగలపద్మరాగమణులేచాలును- గగనచిత్రవితానసంగతియొసంగ-పూర్ధ్వభాగమందు విచిత్రమైన మేలుకట్టుకట్టడమునకు చకచకితపుష్యరాగమాలికలెచాలు-చకచకాయమానములైన పుష్యరాగమణిపఙ్క్తులేచాలును-అన-అనునట్టుగా-నృపుహజారము- రాజుయొక్క-కొలువుకూటము- తోచెను కనుపడినను- ఆమహామంటపముదాటి, మహత్తరమైనయీసభామంటపమునతిక్రమించి, ఆవలజనుచు- అవతలబోవుచును, ముందరికన్వయము. ఇందులో నవరత్నములకును తత్తద్వర్ణోచితక్రియలను జెప్పినాడు.

చ॥ తళుకుపసింపి యోవరులదంతపుచావడులచ్చపుగృహం। బులుగుడినీరుమేడలును భోజనశాలలు గెంపుటోడని।
ళ్లుగరిడీలు శీతలధరాతలముల్పువనేశ్వరంబులు। జ్వలజలయంత్రధామములు సజ్జులుదాటిధరావతీర్ణుడై॥౮౬॥

టీ॥ తళుకుపసింపియోవరులు- మెరుపుగల బంగారపు కేళీగృహవిశేషములును-దంతపుచావడులు- దంతపుచావడులును-అచ్చపుగృహంబులు-దేవపూజామందిరములును- కుడినీరుమేడలును-పానీయశాలలును- భోజనశాలలు- భోజనపుచావళ్ళును-కెంపుటోడునిళ్లు గరిడీలు- కెంపులుచేతచేయబడిన గూనపెంకులుగప్పిన సాముగరిడీలును-శీతలశిలాతలములు-చంద్రకాంతశిలా కుట్టిమములును- అనగా కట్టునేలలును- భువనేశ్వరంబులు-చుట్టుబవంతులును- వుజ్వలజలయంత్రధామములు- ప్రకాశమానమైన జలయంత్రఖానాలుండెడు గృహములును-సజ్జలు-గృహవిశేషములును-దాటి-అతిక్రమించి- ధరావతీర్ణుడై భూమిమీదికిదిగినవాడనై- ముందరిపద్యముతో నన్వయము. ఇందులో సజ్జయనెడుపదమునకు॥ క॥ నిలయపరంబగుచోభా। సిలుసత్వముశయ్యమెడలసెజ్జయనదగున్। జలజదళాక్షునకమరుం। జిలువలమన్నినిమేని సెజ్జయనంగన్॥

సీ॥ ఒకవంకనిర్మలోదకశంకసంకుచత్పరిధానయిరిత్తబారదలతు। నొకచోటవిఘటితోరుకవాటగృహవాటమని మిన్నకరిగి దూరిచనదలంతు। నొకయిక్క-నిదివితర్దికనిక్క-మనిపదాగ్రమునిక్క-రహినిక్క-గాదలంతు। నొకచాయ చిత్రభిత్తికగాయనుచుసోయగముబాయకడాయగాదలంతు। నిట్లు గృహరాజకేళితానేకరత్న। వివిధరుచివైభవంబులు వెగడుపరప। నిదియకాబోలు నృపకేళిసదనమనుచు। నచటమాయాబలతిరోహితాంగినగుచు॥ ౮౭॥

టీ॥ ఒకవంక-వొకవైపున, నిర్మలోదకశంక-స్వచ్ఛమైనయుదకమనెడు సందేహముచేత-సంకుచత్పరిధాననై కుచింపబడుచున్నవస్త్రముగలదాననై, రిత్తబారదలతు-యేమియులేని దేవడిగానడవజూతును-వొకచోట-మఱియొక స్థలమునందు, విఘటిత- తెరవబడిన-వురుకవాట- గొప్పతలుపులుగల-గృహవాటమని- గృహపఙ్క్తియనుకొని- మిన్నకరిగి దూరిచనదలంతు-వూరికదూరిపోజూతును-వొకయిక్కన్-మరియొకస్థలమందు, ఇదివితర్దికనిక్క-మని- యిదినిజముగా అరుగే కానిమరియొకటికాదని-వితర్దికాశబ్దమునకు స్యాద్వితర్దిస్తు వేదికా- అనిఅ॥ పదాగ్రమునిక్క-, పాదములచివరలెత్తబడునట్టుగా, రహినెక్క-గాదలంతు-వుల్లాసముచేతనెక్క-జూడజూతును- నొకచాయ-మరివొకవైపున-చిత్రభిత్తికగాయనుచు-చిత్తరువువ్రాసినగోడగదాయనుకొంచును, సోయగమున-విలాసముచేత-బాయక డాయగాదలంతు-తొలగిపోక సమీపించిపోజూతును-ఇట్లు- యీప్రకారముగా, గృహరాజ-మందిరశ్రేష్ఠమందు-కీలిత-కూర్చబడిన-అనేకరత్న-బహువిధములైనరత్నములయొక్క-, వివిధరుచివైభవంబులు-నానాప్రకారములైనకాంతిసంపదలు- వెగడుపరపన్-విభ్రాంతిబొందించుచుండగా, ఇదియకాబోలు నృపకేళిసదనమనుచు- రాజుయొక్క-క్రీడాగృహమిదేకాబోలునని యూహించుకొని, అచట-ఆగృహమందు- మాయాబలతిరోహితాంగినగుచు-మాయాప్రభావముచేత పరులకు దృగ్గోచరముగాని దేహముగలదాననై, అనగా అదృశ్యాకారముగలదాననైయనుట- ముందరిపద్యముతో నన్వయము.

చ॥ అనుపమరత్నసౌధకమలాలయవాటికనొత్తగిల్లిచూ। జనుమొనదోపనొంటివళిజక్కవతోనరవిందముల్పొగి।
డ్చినయెలదమ్మితీవియలతీవిగనుంగవమూసియున్నయం। గనలననంగదేవతలగాంచితిరాజసుముఖముల్గన్॥౮౮॥

టీక॥ అనుపమ-సమానరహితమైన-రత్నసౌధ- రత్నమయమైనమేడయందు-కమలాలయవాటికా-సరోవరప్రదేశమందు వాఁ త్తగిలి-పరుండి-స్వైజమునఁ దోఁపఁగా - మీఁదఁ బ్రకటనుఁ జిలుచాగ్రియుఁ గనుపడగాను- వ్రాంటివలె జక్కవతోను - చక్రవాకి నెడబాసియొంటిగానున్నచక్రవాకముతోడను- అరవిందనవ ల్మ్లాగిచ్చిన- పద్మములను ముకుళింపఁజేసిన - ఎలదమ్మిఁదీవియలతీవి నూతనపద్మలతలవలెను- కనుంగవమూసియున్న- కన్నులు మూసుకొనియున్న- అనంగదేవతల- మదనదేవతలవలెనుండెదు-అంగనల- కొందరు స్త్రీలను- కాంచితి రాజసమీపభూముల - వసురాజసమీపప్రదేశములయందు చూచితినని యర్థము, చంద్రసమీపప్రదేశములయందని యర్థాంతరము. అనఁగా వసురాజు కేళీసౌధమునందు- ఆయనసమీపస్థలములను కొందఱు స్త్రీలు లోకవైఖరిచొప్పున నిలిచి స్వైరికిగను పడునట్లుగా నొత్తగిలిపరుండి కన్నులు మూసుకొని నిద్రించఁగా వారేలాగునఁ గనుపడిరని చంద్రోపాంతస్థకమలాకరమందు స్త్రీనియోగముచేత నొంటిగానున్న చక్రవాకముతో గూడుకొనునట్లుగానున్న ముకుళింపఁబడిన పద్మములుగల యట్లుగానున్న పద్మలతలలోనున్నట్లుగానుండిరని తాత్పర్యము.

సీ॥ ఒకతె చన్నుఁగవమీఁది యుదిరికిన్నెరగాలి బలుకకనింతచలించి బయలు మీటు । నొకతె యూరువుగాలిన రులిపూఁసురటి దేనితోఁ బిందగను విచ్చి బయలు విసరు । నొకతె చంద్రాశ్మవేదికముఖద్యుతి చల్లబడుచు నుల్కచేయాకు బయలు సాచు । నొకతె కనుపక్క లాచికి చెంట్లఁ గంచడింపఁగ మిట్టిపడి కేలు బయలు పట్టు । నిదురంతమవియైనను డిగంపుచదురులిట్లు । వాసనాబలమున బూని వసజముఖులు । నటిగనిత్రిత్తి దేశంబు గడచి చనఁగ । నువిదఁ దిద్దుపతి యొద్దనుండి వచ్చి॥ ౯౩॥

టీక॥ ఒకతె-ఒకస్త్రీ- చన్నుఁగవమీఁది- స్తనములమీఁదనున్న- ఉదరికిన్నెర-శుద్ధసువర్ణమైన వీణావిశేషము-గాలి-వాయువశముచేత-పలుకక- తనంతట తాను మ్రోగగాను- ఇంతచలించి- ఇంచుక చలనమును బొంది- బయలు మీటు- ఒట్టిబయలును వేళ్లతో మీటును-ఒకతె మఱియొక స్త్రీ ఊరువుగాలి నుగులి-నిశ్వాసమారుతముచేత వర్గ్లబడి- పూఁసురటి దేనియందు- పుష్పములచే కట్టఁబడిన విసనకఱ్ఱను జారి తేనెను స్రవించిదగాను- కనువిచ్చి- మెలుకువఁదగిలి గట్లఁదెఱచి- బయలు విసరు-వట్టిబయలును విసరును ఒకతె- వఱియొక స్త్రీ, చంద్రాశ్మవేదిక- తానునిలుచున్న చంద్రకాంతశిలారచితమైన అరుగు- ముఖద్యుతి చల్లబడఁగ- ముఖచంద్రకాంతిచేత చల్లబడఁగాను- ఇది కూడ చంద్రుడని చెప్పకపోతే చంద్రకాంతసన్నిధానముసంభవించనేరదని తెలియవలెను- ఉల్క- పుటికపడి నోయుచు బయలు సాచు- చేతనున్నఆకుమడుపును వట్టిబయలుకందించును- ఒకతె వఱియొక స్త్రీ- కప్పురశలాచికా-కర్పూరసహితమైన సుసేవిశేషమును- అనఁగా నొకవిధమైనవైత్తైను- తెట్లను సంజడిపఁగ- తమ్మెనలకదలించగాను- మిట్టిపడి-అదరిపడి- కేలు బయలుపట్టు- హస్తమును వట్టిబయలుకు చాపి పట్టును నిదురతమియైనను-నిద్రాపరవశత్వముచేతనైనను చికిగంపుచదురులు - పిల్లనసుములయొక్క మెళుకువలిట్లు- ఈచెప్పఁబడిన ప్రకారము, వాసనాబలమున బూని పూర్వసంచితయొక్క దార్ఢ్యకాముడనెను పూనుచున్న- వసజముఖులు-పరిచారికాస్త్రీలను- కంటి- చూచితిని-కని-చూచి- తత్ప్రదేశంబు గడచి చనఁగ- అస్థలముతొలఁగిపోఁగా- పువిద దిద్దుపతి-యుద్దాన స్త్రీలు-పతియొద్దనుండి వచ్చి-రాజసన్నిధినుంచి వచ్చినవార్తె- ముందరికన్వయము.

శా॥ ఏమి హెంమలతాయటంచు బసిమే మసాధవీఁ ముంచుని । భామామన్మథుచందవెట్లను నచెప్పంజాలభూపాలుఁడా। రామక్రోణికి జన్మనాటఁగోలె నిద్రాసౌఖ్యములోచునా । డేమోయంచువిచింపవింటిపమలో నేకాంతలీలాగతిన్॥

టీక॥ ఏమి హేమలతాయటంచు ఓసి హేమలతా యేమేఅనియు- పసియే మసాధవీముంచుకా- ఈభామామన్మథుచందనెట్లనుచు- స్త్రీజనమన్మథుడైనయీ కాంత దర్శనమేలాగంటిదేఅనియును. చెప్పంజాలనే- నేఁజెప్పలేను - భూపాలుఁడా రామక్రోణికి జన్మనాటఁగోలె రాజాక్కడైనభూమికిఁ బతియైనది మొదలుకొని, నిద్రాసౌఖ్యముల్మానినాఁడే మోయంచు- నిద్రాసంబంధమైనసుఖభావములను మానినాఁడు. యువగానిద్రజెందకయున్నాఁడు దేందుకల్లనోకానిఅనియును. తమలోనేకాంతసల్లాపములలో నెమకురిహాస్యప్రకారమునుగాను- పచింప- ఆముద్దరాండ్రు సంభాషించగాను- వింటి - నేను వింటిని- ఇందు లోకస్తుతిస్వభావమును ప్రత్యక్షస్వభావమును అనివిచారించవలెను.

క॥ అమాటకొంత చెవులకు । నామెతిగా ప్రియము విస్మయము నాదుమనో।
భూమిని వలికొ త్తనృపమణి। ధామాభ్యంతరముసొచ్చితడయక నచటన్॥ ౯౪॥

టీక॥ అమాట-అనఁగా రాజువనభూమికి పతియైవచ్చినది మొదలుకొని నిద్రాసుఖమును మానినాఁడన్నమాట, కొంతచెవులకు నామెతగా- కొంతకొంత చెవులకు వినఁబోనట్లుగాను, ప్రియము- యిష్టమును- విస్మయము - ఆశ్చర్యమును-నాదుమంనోభూమి వలుకొత్తగా- నామనస్సును హత్తగాను- నృపమణిధామాభ్యంతరము సొచ్చి - రాజుయొక్క రత్నమందిరములో ప్రవేశించి-తడయక యచటన్- ఆలస్యము చేయక ఆస్థలమందు- ముందరికన్వయము,

చ॥ మొలకమెఱుంగు కెంపుమొనముక్కులనిక్కు గిరీటిపచ్చరా । చిలుకలకోళ్ళతో జికిలి చంద్రికవన్నియపట్టు పెట్టెతో । దొలకుపసిండి వ్రాతతెరతో నెరతావుల మేలుకట్టుతో। జలువలు చిందుముత్తియపుఁ జప్పరమంచము మీఁదను హెచ్చిన్నతిన్॥

టీక॥ మొలకమెఱుంగు కెంపుమొనముక్కులనిక్కు, పద్మరాగరత్నములచేతఁ గల్పింపఁబడినముక్కులుగలిగినిక్కుచున్న- కిరీటిపచ్చరాచిలుకలకోళ్ళతో - మరకతమణినిర్మితములైన చిలుకలకోళ్ళతోడనున్న - చికిలిచంద్రికవన్నియపట్టుపెట్టెతో- తళుకుగలసిందూరవర్ణపుపట్టునవారుతోడనున్న. తొలకుపసిండి వ్రాతతెరతో - తులకించుచున్నబంగారపువ్రాతపనిగలతెరతోడనున్న- నెఱతావుల మేలుకట్టుతో- నిండార్తైనసువాసనలుగల చందువతోడనున్న - అంగాపితానముతోడనున్న- చలువలు చిందుముత్తియపుజప్పరమంచముపై - చలువలుగుప్పించుచున్నముత్యాలుగూర్చినదోమతెరమంచముమీఁదను- మహోన్నతిన్- అధికౌన్నత్యముచేత- ముందరిపద్యముతో నన్వయము,

సీ॥ సేసకొప్పున జారుచెంగల్వ మొగడలు జాగరారుణకటాక్షములనెనయ । నిద్దంపుకప్పురంపు నిడుదయొంటులు చాయఁ గప్పొందినకుఁగైవండ యొసఁగ। నెత్తమ్మిమాలిజన్నిదము శయ్యావివర్తన లూనహారసూత్రముల జెనఁగ । బలుచని వలిపెదుప్పులు వతావి యుచికొబూసినగందంపుఁబూఁతబోల । నొప్పుపుప్పొడిపరపుపై నొత్తగిల్లి । మోముదమ్మితలాడపై మోపియడుగు। జివురుచిగురాకుబటువునఁ జేర్చి చిత్ర। ఫలకమీక్షించు నాసార్వభౌముఁగంటి॥ ౯౫॥

టీక॥ సేసకొప్పునజారు-చెంపకొప్పునల్లనుంచి జారుచున్న- చెంగల్వమొగడలు- వెట్టగలువమొగ్గలు-జాగర-నిద్రవేగించుటచేత-అరుణ-మెఱ్ఱవడిన-కటాక్షములను- ప్రేకగన్నులతోడను-ఎనయ-మిళితమౌచుండగానున్న,నిద్దంపు- తేటగలిగిన, కప్పురంపు-కర్పూరముతోఁ జేయఁబడిన-నిడుదయొంటులు- పొడవైనపాలకాయయొంట్లు- అనఁగాకుండలములు- వాటియొక్క, చాయ-కాంతి-గండపాండిమకుఁగైదండయొసఁగ- నెక్కులయందలివిరహజనితధవళిమకుఁ జేయూతయియ్యఁగానున్న- నెత్తమ్మిమాలజన్నిదము-మృణాళితంతునిర్మితమైనయజ్ఞోపవీతము, శయ్యావివర్తనసంభ్రమమైన పొర్లాడుటచేత, లూన- తెగిన- హారముత్యాలహారములయొక్క,సూత్రముల-దారములతోడ- పెనఁగ- పెనచుకొనఁగానున్న- పలుచనివలిపెదుప్పులు వ-త్రెక్కైనసన్నపుదుప్పటి- తావియుచికొబూసినగందపుఁబూఁతబోల - పరిమళము మాత్రమే నిలుచునట్లు పలుచఁగా బూసిన శ్రీగంధముపూఁతతో సమానమైకనుపించగానున్న- ఒప్పుపుప్పొడిపరపుపై నొత్తగిల్లి- యొప్పుచుండెడు పుష్పరాగముచేతఁ రచింపఁబడిన శయ్యమీఁద నొత్తగిలిపరుండి- మోముదమ్మితలాడపై మోపి-కమలసదృశమైనముఖముతలగడమీఁద నానించి- అడుగుజివురు- పాదపల్లవము, చిగురాకుబటువునఁ జేర్చి-చిగురుటాకులతోఁ జేసినబటువువిళ్ళమీఁదను- అనఁగా గుండ్రనిచిన్నదిండుమీఁద మోపి- చిత్రఫలమీక్షించు- చిత్తరువువ్రాసినపలకను జూచుచున్న, ఆసార్వభౌముఁగంటి-సర్వభూమిపాలకుఁడైనవసురాజును జూచితిని.

చ॥ కనుఁగొని యానృపాలకశిఖామణి డెందముజైలకన్యకా । మనసనుమహాసురాగరసగమ్మముకాకప్రియాంతరస్పృహా। ఘనరసపోషరూషితమొకొండను గాకనిగంధసైంధ। జనభవనప్రదీపికల చాటునసల్లన బొందియుండగాన్॥ ౯౬॥

టీ॥ కనుఁగొని-చూచినదాననై- ఆనృపాలకశిఖామణి డెందము- ఆరాజశ్రేష్ఠునియొక్క హృదయము. శైలకన్యకాగిరికావిషయమైన-మనసమహాసురాగ- అనుసంధానయుక్తమైన అధికప్రేమయానెడు- రస-ప్రవాహమందు- మగ్నమో-మునిగియున్నదో- అనఁగాగిరికానురాగాధీనమైయున్నదో- కాక- అట్లుకాక- ప్రియాంతర-మఱియొక-ప్రియురాలివిషయమైన-స్పృహా ఆసక్తియనెడు, ఘనరసపోష-జలసమృద్ధిచేత- రూషితమో- వ్యాపింపఁబడినదో- అనఁగా ముంచివేయఁబడినదో- కంధము గాకని-చూతాముకాకయని- గంధతైలసంపంగినూనెతోఁ గూడిన- భాజన-పాత్రలయందలి- భవనప్రదీపికల- గృహదీపములయొక్క, చాటున-మఱుగునను- అల్లనఁబొంచియుండఁగాన్- తిన్నగా డాఁగియుండగాను- ముందరికన్వయము.

చ॥ ఉసురనుగన్నుమోడ్చుఁదలయూఁచుఁబలందుఁగుందెముచ్చుఁ బ । ద్దసలుగనుంగొనుం బొరలు లేచువడంకుఁ జలింపకుండుహా। ప్రసవసుగంధియంచుఁ బుష్పపాన్పున వ్రాలు నృపాలపుంగవుం। డసమశరప్రవీరనిశితాశుగదుర్దినధూయమానుడై॥

టీ॥ నృపాలపుంగవుండు-నరపాలశ్రేష్ఠుడైనవసురాజు, అసమశర- మన్మథునియొక్క ప్రవీర-వీరశ్రేష్ఠునియొక్క, నిశిత-వాడిగలిగిన-ఆశుగ-బాణములచేత-దుర్దినసుదినమువేత- ధూయమానుడై-కంపింపఁబడుచున్నవాడై- ఉసురను వుస్సురనట్లూర్పువుచ్చును- కన్నుమోడ్చు-కన్నులు మూసుకొనును-తలయూఁచు శిరఃకంపముసేయును-తలంచు తలచుకొనును, నగున్ నవ్వను- తెమర్చు-చెమటతోఁ గూడుకొనును- నద్దెసలుగను గొనన్- నాలుగుదిక్కులును కలయజూచును-పొరలు-పొర్లు కాడును-లేచు-లేచును-వడంకు-కంపించును-చలింపకుండును- కదలకయుండును- హాప్రసవసుగంధియంచు- హాపుష్పగంధియని- పువుపాన్పునవ్రాలు- పుష్పశయ్యమీఁదఁ బడును - ఇందులో నృసురుని పొరలుట చింతయనెడు సంచారిభావమునకును

భావములు, పొసఁగుటచేత రాగభావములు, తాపముచే తాపభావములు, తలయూఁచుటస్వభావముచేత సంచారిభావములనఁగ అనుభావములు. వలచుట స్వభావము, సంచారిభావమునఁగుటయును. దెసలు గనుంగొనుటయును తేఁకుటయును. పూప్రసవసుగంధియుంచుబువు హాసముఁ బ్రాఁకుటయును వస్త్రాదముల సంచారిభావములనఁగ అనుభావములు, చెమర్చుటయును, వడంకుటయును, చలింపకుండుటయును, స్వేదకంపనస్తంభములనియనుభావములు.

క॥ భాగవతభావనాసం। భావితభావంబులిట్లు వల్లడిగొనఁగో।
త్రానల్లభుఁడట్లు జూచి। త్రాపేశితవనితగనిమహామోహమునన్॥ ౧౦౧

టీక॥ భాగవత- చిత్తగరసములై, భావనా- సంస్కారముచేత, సంభావిత- స్వీకరింపబడిన, భావంబులు- సాత్త్వికవ్యభిచారిభావములు, ఇట్లు- పూర్వమందు చెప్పబడినప్రకారముగాను- వల్లడిగొన- చుట్టుముట్టగాను, గోత్రావల్లభుఁడు- వసురాజు, చిత్రాపేశితవనితఁగని- చిత్రపటములో చేర్చబడియున్న స్త్రీని జూచి, మహామోహమునన్- అధికమైనమోహముచేత, ఇట్లనుచున్నవాఁడై పలుకుచుండెను. (క్రింది పద్యమున కన్వయము)

ఉ॥ ఏమిటికిట్లు తేమవలసేమఁకుఁ బల్కవి దేటికే ధరా। టీమణి నేఁటితాకటికి డెందము పూనితి వేల తాంగియ॥
రమ్యాదుస్సార జూదకప యోధరపాళి దృఢాంకపాళియా। వేమ్మదు వాణి నీకు నొకవిఘ్నము జేయఁగ దేతలోదరీ॥ ౧౦౨

టీక॥ ఏమిటికిట్లు తేమవలసేమఁకుఁ- కలువరేకులవంటికన్నులుగలదానా యెందుకిట్లుసిగ్గుపడెదవే. వధూటీమణి- స్త్రీలలో పరశ్రేష్ఠురాలవైనదానా, పల్కవిదేటికే- మాటాడవిదియెందుకే, లతాంగి- తీఁగెవంటిదేహముగలదానా- ఏల- ఎందుకొఱకు, అకటా- యింతకఠినమైన, డెందము- హృదయమును, పూనితివే- వహించితివే- అయ్యో అక్కటా, మునసార- మనస్సుదీరునట్లుగా, ఆ పయోధరపాళి- నీయొక్క కుచపాళియొక్క, దృఢాంకపాళి- గాఢాలింగనము, అంకపాళియనగా ఆలింగనమునకు పేరు, అంకపాళిః పరిష్వంగస్సంశ్లేషః ఉపగూహనం- అని అమరశేషము, ఈవేల- యిప్పుడే, మృదువాణి- మృదువైనవాక్యములుగలదానా- నీకు నొకవిఘ్నము జేయఁగ దే- నీకొకతప్పితమైనను జేయలేదుగదే, తలోదరీ, ఇంకేఁడవేమిటియనుచు నపనమునందలి ముఖ్యపదములు మునుపే చెప్పబడినవి, ఇందు కుచాశ్లేషములోపవర్ణాగమమని అర్థము.

చ॥ అలిగిలకు మోముద్రిప్పగలిసం చెలరా జెలిబిబ్బురీతిరా। చిలుకకు బంధ్లగోయఁ క్రియజిత్రగృహంబుననుండిపోవుచున్।
సొలపుననీవు నన్నలిచూడఁదిరిశుద్ధిగ నేలితంచునే। నలరితిగాని భావజునికగ్గము సేయుఁ దెలుంగగోమలీ॥ ౧౦౩

టీక॥ అలిగిలకు మోముద్రిప్పగలి- ముఖపద్మవాసనకుముసురుకొనెడు తుమ్మెదలగాను ముఖము మళ్ళించినట్టును, అంచలరాజెలిబిబ్బురీతి- పార్శ్వమందుకూడవచ్చెడు నిమిత్తము చెలికత్తియను వెనుకదిరిగి పిలిచినట్టును, రాచిలుకకు బంధ్లగోయఁ క్రియ- రాజకీరమునకు పండ్లగోయునిమిత్తము వెనుకకు మళ్ళిచూచినట్టును, చిత్రగృహంబుననుండిపోవుచున్- రత్నచిత్రితమైన గృహములోనుండిపోవుచును, సొలపుననివు నన్నలిచూడ- దీనభావముచేత నీవు నన్ను వెనుకదిరిగిచూడగాను, త్రిశుద్ధిగ నేలితంచు నేనలరితిగాని- త్రికరణశుద్ధి అనగా మనోవాక్కాయశుద్ధిగా నన్ను చేకొంటివని నేను సంతోషించితినిగాని యనియర్థము, త్రివారదర్శనమని భావము, కోమలీ ఓతరుణి, భావజునికగ్గము సేయుఁ దెలుంగ- మన్మథునికప్పగించుటకు తెలుఁగనైతిని,

ఆ॥ గురుసిగుణముఁ రోజగిరులు గాంచిన గాంచు। గాక నీమనంబు గాంచ నేల।
తల్లికుటిలవృత్తి తగుగాక కుంతలముల। కింతినీదుచెయ్యు లేనయ నేల॥ ౧౦౪

టీక॥ ఇంతి- ఓమగువా, గురునిగుణము- నీతంద్రియైనకోలాహలగిరియొక్క కాఠిన్యగుణమును, ఉరోజగిరులు గాంచిన గాంచుగాక- నీకుచగిరులుపొందితే పొందును గాక, అనగా గిరిగుణము గిరులకుపయుక్తమనుట, ఇక్కడ గురుత్వవాచకమైనగురుశబ్దమును బుద్ధిపూర్వకముగనుకగురుడైన కోలాహలునికాఠిన్యపుగుణముగురువులైనకుచములకుపయుక్తమనియును చెప్పవచ్చును, నీమనంబు గాంచ నేల- నీమనస్సు అట్టికాఠిన్యగుణము నేలపొందవలెను, తల్లికుటిలవృత్తి, నీకుతల్లియైన కుటిలగామినియైన శుక్తిమతియొక్క కుటిలచలనము, తగుగాక కుంతలముల- నీతలవెంట్రుకలకుదగుగాక, అనగా కుటిలగామినియొక్క కుటిలత్వము కుటిలమైనకురులకుపయుక్తమనుట, నీదు చెయ్యు లేనయ నేల- నీయొక్క చేష్టలు అట్టికుటిలత్వము నేందుకుపొందవలెను.

సీ॥ కలికిచెన్నెఱులింద్రశిలలయంద ముచూపుచూపు కొన్నవవిల్లు తూపుచిలుకు। చిలుకుతేనియలజొబ్బిలు మోవిసురమణి
రమణీయవజ్రాళిరదనపాళి। పాలిండ్లు పసిడిగుబ్బలులయి చెన్నారు వారు శాతకృపాణి యందమెరుగు। మెరుగుచక్ర
మును మించుమించుల జఘనము. ఘనమూరురుచి కరికరముకన్న। కన్నులవు సేయుఁ గచ్ఛపాకారగరిమ। గరిమరాళికయాన

నీచరణమహిమ। మహిమనోభవమణిపుత్రిమాడ్కి నీకు। నీకుటిలకర్కశతమాను నేలకలికి॥ ౧౦౫॥

టీక॥ కలికి చెన్నెఱులు- సుందరమైనసోగవెంట్రుకలు- ఇంద్రశిలలయందము జూపు- ఇంద్రనీలచ్ఛాయలనుజూపును, చూపు- కనుచూపు- క్రొన్ననవిల్లుతూపుచిలుకు- మన్మథబాణముయొక్క, అలుగు అనగా ములికియనుట- చిలుకు తేనియలజొబ్బిలు మోవి- చిందుచున్న తేనియలచేత జొబ్బిల్లుచున్న మెట్టపెదవి, సురమణి- చింతామణి- రదనపాళి- దంతపఙ్క్తి - రమణీయవజ్రాళి- చక్కనివజ్రమణిశ్రేణి- పాలిండ్లు- స్తనములు- పసిడిగుబ్బలులై చెన్నారును- బంగారుకొండలవంటివై యొప్పును- అసూనుగారు- శాతకృపాణి యందమెరుగు- తీక్ష్ణమైనఖడ్గముయొక్క సౌందర్యమునుగుర్తెఱుగును, అనగా ఆరీతిగానేయుండుననుట జఘనము- కటిపురోభాగము- మెరుగుచక్రము- మెఱుపుగలరథచక్రమును, మించుల- కాంతులచేత- మించు- అతిక్రమించును, ఊరురుచి- తొడలయొక్క శోభ, కరికరముకన్న- గజతుండమునకంటె ఘనము- శ్రేష్ఠము- కరి- యేనుగుయొక్క యా- మరాళిక- హంసాంగనయొక్కయు, యాన- నడకలవంటినడకలుగలదానా- నీచరణమహిమ- నీయొక్క చరణోపరిభాగసౌందర్యము, కచ్ఛపాకారగరిమ- కూర్మాకృతియొక్క అతిశయమును- కన్నులవు సేయు అగడు సేయును- ఎట్లనిన- మహిన్- భూమియందు, మనోభవమణిపుత్రిమాడ్కి, మన్మథునియొక్క రత్నప్రతిమవలె- నీకు- నీకును- ఈకుటిలకర్కశతమాను నేలకలికి, ఈయసాధ్యమైనకఠినత్వము- అనగా నిర్దయత్వమెందుకు మానునో సుందరీయనియర్థము. ఈపద్యమందు కలికియనెడుపద్యమును ఆద్యంతములయందు జెప్పినాడు. కలికియొప్పిదంబు కాంతయెయ్యోవని నిఘంటువు.

చ॥ అనివిభుఁడింతిబల్కవిని యప్రతిమానసుధాపయోధిజీ। వనముల దేలినట్లు బహువాసరపుణ్యఫలంబు కన్నులం। గ
నుఁగొనిజాలినట్లు త్రిజగంబులు నొక్కటయేలినట్లుప। ద్మనయనలార సంతసము దాల్చితి మామకమానసంబునన్॥ ౧౦౬

టీ॥ అని- ఈప్రకారముగా, విభుఁడు- వసురాజు, ఇంతిబల్క, గిరికాదేవినిగూర్చి పల్కగాను, విని- విన్నదానవై, అప్రతిమాన- అసమానమైన, సుధాపయోధి- అమృతసాగరముయొక్క, జీవనముల- జలములయందు- తేలినట్లు- ఓలలాడినట్లు గానున్న- బహువాసరపుణ్యఫలంబు - అనేకదినములు చేసినసుకృతఫలము, కన్నులంగనుఁగొనిజాలినట్లు- కండ్లజూచినట్లు గానున్న- త్రిజగంబులనొక్కటయేలినట్లు- మూడులోకములు నొక్కసారిగా నేయేలినట్లుగానున్న- పద్మనయనలార- ఓ చెలులారా, మామకమానసంబునన్- నామనస్సునందు- సంతసము దాల్చితి- సంతోషమును వహించితిని.

ఉ॥ వెండియు దూఱుచుం డెబ్బృథివీపతి యానరలోకపుష్పకో। దండునిబల్కరించివని తామణి యొసిఁగయు దెల్పి యాత్మకుం।
బంధువొనర్తు వంచు నృపమంచసమంచితయంత్రపుత్రికా। మండలిలోన నొక్కమణిమండితపుత్రికనై రయంబునన్॥

టీ॥ వెండియు- మఱియును, దూఱుచుం డెబ్బృథివీపతి - వసురాజు గిరికాదేవినుద్దేశించి నిష్ఠురవాక్యములుపలుకుచుండెను, ఆనరలోకపుష్పకోదండునిబల్కరించి- నేను ఆనరలోకమన్మథుడైనవసురాజును మాట్లాడించి- వనితామణి యొసిఁగయు దెల్పి- మనగిరికాదేవియున్నయునికిని ఆయనకు విశదపరచి - ఆత్మకుం బంధువొనర్తు నంచు- ఆయాత్మకు నుత్సవము సేయుదుగాకయని- నృపమంచసమంచిత- రాజుయొక్క మంచముదాపున నొప్పుచున్న, యంత్రపుత్రికా- కీలుబొమ్మలయొక్క, మండలిలోనన్- గుంపులోపలను- నొక్కమణిమండితపుత్రికనై- నేను రత్నమయమైనయొక బొమ్మనై- రయంబునన్- శీఘ్రముగాను- మందరికన్వయము. చ॥ పకపకనవ్వియో వసునృపాలక బాలిక దూఱె దేల సా। రెకుబరతంత్రులింతులు వరింతురెకాంతులదమ్మ దామక। న్యకలకు నేరమాయది యనన్యగతిన్ సుదతిన్ మనోజబా। ధికి నెరజేసి లోఁగనికరింపనివారివి కాక నేరముల్॥ ౧౦౮॥

టీ॥ పకపకనవ్వి- పకపకనవ్వినదానవై, ఓవసునృపాలక- ఓవసురాజా- బాలిక దూఱెదేల సారెకు- ఆచిన్నపడుచు నెందుకు నిందించుచున్నావు- పలుమారును పరతంత్రులింతులు, స్త్రీలెప్పటికిని పరాధీనలు, వరింతురె కాంతుల దమ్ముదామ- కాబట్టి తమకు తామే పెనిమిటులను వరింతురా, అనగా వరింపరుగదా యనుట, కన్యకలకు నేరమాయది- అట్లు వరించకపోవుట పడుచులకు నేరమా, అనగా నేరముకాదనుట- ఇంక నేమనిన- అనన్యగతిన్- మరియొక దేలుకొనదగినవారు లేకయున్నట్టి, సుదతిన్- స్త్రీని, మనోజబాధికి నెరజేసి- మన్మథబాధకు పాల్పడజేసి, లోఁగనికరింపనివారివి గాక నేరముల్- మనస్సులో జాలిపడకుండెడువారిచేతప్పితములుగాక, కన్యకలు పురుషులను తామెవరించకపోవుట నేరముగాదని సంబంధము.

శా॥ మాయాశీలురు చంచలాత్ములనుకంపాశూన్యులాత్మైకకా। ర్యాయత్తుల్సమయానుకూలహృదయవ్యాపారగోపా
యనో। పాయజ్ఞుల్మగవారలాపయి మహీపాలుర్మహావైభవ। శ్రీయోగాంధులు సెప్ప నేల మగవారిన్ నమ్మ గావచ్చునే॥

టీ॥ మాయాశీలురు- కృత్రిమస్వభావులును, చంచలాత్ములు, నిలుకడలేనిమనస్సుగలవారును- అనుకంపాశూన్యులు, దయారహితులును, ఆత్మైకకార్యాయత్తుల్, స్వకార్యపరులును, సమయానుకూల- అప్పటిసమయమునకుదగునట్టుగా, హృద

యవ్యాపార-మనోవ్యాపారము యొక్క-గోపాయన-రక్షణమందలి-ఉపాయజ్ఞాల్-నేర్పుగుఱ్ఱేఱిగినవారును,మగవారలు-పురుషులు-అనగా పురుషసామాన్యులే యిట్టివారనుట- ఆపయుల్ అందుమీదట- మహీపాలుర్-భూపాలకులు- మహావైభవయోగాంధులు-అధికవైభవసమృద్ధియొక్క-సాంగత్యము చేతకన్నుగాననివారు కాబట్టి-చెప్ప నేల-వారి మాట చెప్ప నేపనిలేదు. మగవారి నమ్మగావచ్చునే-మగవారి నిన్నమ్మవచ్చునా- అనగా నెన్నివిధముల చేతనున్నపురుషుల్నను నమ్మ నెకూడదనుట. మాయాశీలురు- మహీపాలురు-అనెడు పదములు లాంతములుగను కప్రథమాబహువచనముపిద- రు-అనెడుశబ్దము వచ్చినది. ఇందుకులుజసోలశసోలాంతాల్లాంతాత్తు కరౌతయోః క్రమేణస్తః అనిశబ్దానుశాసనసూత్రము. మహీపాలుర న్నచోటకుత్రచిద్దేభగస్యాద్యుత్తోలోపశ్చప్రయోగతః అనెడునవ్యవ్యాణవచనమువల్ల రేఫముమీది ఉకారమునకు లోపమువచ్చినది.

ఉ॥ అంటినసంగవంగజనిభాంగుడభంగురవిస్మయార్ణవం| బంటినచూడ్కి తోవినిప్రియాహృదయానుశయాగ్నిసూచనం|
గంటికితాఖిలాంగుడయికంతువనాటవిపాటఝాటసం| లుంటితమైనడెందము ఝులుక్కనిపెకుల్తలంపులూరగాన్॥

టీ॥ అంటిన్-ఈప్రకారము నేనంటిని- అనంగన్-అనగానే అంగజనిభాంగుడు-మన్మథాకృతివంటిఆకృతిగలవసురాజు-అభంగురవిస్మయార్ణవంబంటినచూడ్కితోవిని- ఆవిచ్ఛిన్నమైనఆశ్చర్యసముద్రము చేత నావరింపబడినచూపుతోవిన్నవాడై-ప్రియా-ప్రియురాలైనగిరికయొక్క,హృదయానుశయాగ్ని-హృదయతాపానలముయొక్క,సూచనన్-సూచనచేత- కంటకిత-గగుర్పొడిచిన-అఖిలాంగుడై-సకలావయవములుగలవాడై,కంతు-మన్మథుడనెడు-వనాట-కిరాతునియొక్క,విపాటఝాట-విదారణార్థమైనశస్త్రవిశేషముచేత- ఝాటశబ్దమునకు ఝాటోనికుంజేకాంతాలేప్రవణాదీనాంచమారనే-అనిమేదిని-సంలుంటితమైన-లెస్సగా ఛేదింపబడిన-డెందము-హృదయము-ఝులుక్కని-ఝల్లుమని- పెకుల్తలంపులూరగన్-అనేకభావములుదయించగానున్న-ముందరికన్వయము,

ఉ॥ చారణకన్యయో ఖచరసారసగంధియొ గాక కిన్నరాం| భోరుహపాణియో చిలువపొల్తుకయో మఱి శైలకన్యకా|
ధీరవయస్యమైనవనదేవతయో యొకమంజువాణియే| తేరగబోలు బాలగతి దెల్పగనిచ్చటికద్భుతంబుగాన్॥౧౧౧॥

టీక॥ చారణకన్యయో-చారణస్త్రీయో-ఖచరసారసగంధియో- దేవతాస్త్రీయో-కాక-లేక-కిన్నరాంభోరుహపాణియో-కిన్నరస్త్రీయో-చిలువపొల్తుకయో-నాగకన్యకయో-మఱి-ఇదియునుంగాక- శైలకన్యకాధీరవయస్యమైనవనదేవతయో- కోలాహలశైలకన్యక నైనగిరికాదేవియొక్క ప్రౌఢసఖినైనవనదేవతయో, ఒకమంజువాణి-మనోహరములైనవాక్యములుగలయొకానొకస్త్రీ- బాలగతిదెల్పకన్- గిరికయొక్క-రీతిని దెలియజేసెడికొఱకు-ఇచ్చటికి- ఈస్థలమునకు-అద్భుతంబుగాన్-ఆశ్చర్యమౌనట్టుగాను-ఏతేరగబోలు-వచ్చియుండవలెను.

మ॥ అనియూహించి నదీతనూజ తలపాహా మామక ప్రేమబం| ధనిమగ్నంబని పల్కవింటినికనా తాపానలంబారెబా ప్రా|
క్తనపుణ్యంబు ఫలించె బంచశరశస్త్ర శ్రేణి నింజీరికిం| గొనబో మెనికనొక్కటా ప్రియతమా ఘోరార్తికింగుందెదన్॥

టీ॥ అనియూహించి-పైనచెప్పబడినప్రకారముగా యూహించి-నదీతనూజతలవు-గిరికాదేవియొక్క-మనస్సంకల్పము ఆహా-ఆశ్చర్యము-మామక-నాసంబంధమైన-ప్రేమ-మఅనురాగమనెడు-బంధ-బంధనమందు- నిమగ్నంబని-మునిగియున్నదని-అనగా-ఆపెకోరికె నాయందు రాగమందలియ్యైమైయున్నదని- పల్కవింటి-వచింపగావిన్నవాడనైతిని-ఇకనా తాపానలంబారె-ఇకమీద నాయొక్క-విరహతాపాగ్నిచల్లారెను- ప్రాక్తనపుణ్యంబుఫలించె-పూర్వసుకృతముఫలించెను-ఏను-నేను-పంచశరశస్త్రశ్రేణి నింజీరికింగొనబో-మన్మథాయుధపఙ్క్తి నిగణ్యము సేయనులే-ఇకనొక్కటి-ఇకమీదనొక్కటిగలదు- అదియేమనిన-ఆప్రియతమా ఘోరార్తికింగుందెదన్-ప్రియతమురాలైనయాగిరికయొక్క ఘోరమైనవ్యథను గురించి విచారపడుచున్నాను.

శా॥ నాడెందంబుననుండికిందెనొకటా నన్నాత్మలోనుంచితా| వాడంబారెనొ నేనె తానగుటనావర్ధిష్ణుసంతాపచిం|
తాడోలాకలనంబు చానెన సెనోతథ్యంబు నావంకకై| తాడస్సెన్నవలాయటంచునొఱగెందల్పప్రఘూర్ణంబునన్॥

టీ॥ నాడెందంబుననుండికిందెనో-విరహాగ్నితప్తమైననాహృదయమందునిలిచికమిలిపోయెనో-కటా- అయ్యో-నన్నాత్మలోనుంచితావాడంబారెనో-లేకతపించుచున్ననను తనహృదయమందునిల్పుకొనివాడిపోవుచున్నదేమో- లేక-నేనే- తానగుట-నేనే తానైయున్నందున-అనగా తన్నుధ్యానము చేసి తనయొక్క తాదాత్మ్యమును బొందియున్నదౌటచేతననుట.నా,నాయొక్క,వర్ధిష్ణు-వృద్ధిబొందుచున్న- సంతాప-పరితాపముగల-చింతా-విచారమనెడు-డోలాకలనంబు-ఉయ్యెలయందలి అందోళనమును- తానెన సెనో-తానుపొందెనో- తథ్యంబు నావంకకై-తాడస్సెన్నవలాయటంచు-మీదజెప్పినమూడువిధములచేతనిశ్చయముగానిమిత్తమైగిరికాదేవితానుశ్రమపడెనుగదాయనిపలుకుచును, తల్పప్రఘూర్ణంబునన్-శయ్యాంగణమందు- ఒఱగెన్- ప్రా

లెను. చ॥ఒఱగినజూచి యాన్నపకులోత్తముచిత్తనికూన్మశాత్మని| వ్వెఱపడి తాపవారకము విస్మయనీయమునింతినెయ్యపుం|
గుఱుతును నైవమత్కరవినూతనహారముచేరబోయియా| నెఱహారకంఠపీఠమున నిల్పితినిల్పప్రఫుల్లనేత్రుడై॥

టీ॥ ఒఱగినజూచి ఆరీతిగాశయ్యమీదవ్రాలగాజూచి - అన్నపకులోత్తముచిత్తముకూర్మికి ఆగా రాజవంశశ్రేష్ఠునియొక్క-మనః ప్రేమకు-ఆత్మనివ్వెఱపడి-చిత్తమందాశ్చర్యపడి-తాపవారకము-తాపమునుపోగొట్టునట్టివదియును-విస్మయనీయమును ఆశ్చర్య పడదగినదియును-ఇంతినెయ్యపుంగుఱుతును- గిరికాదేవియొక్క-ప్రీతిపూర్వకమైనఆనవాలును-ఐన-అయినట్టి - మత్కరవినూతనహారము-నాచేతనున్నవీనముక్తాహారమును-చేరబోయి దగ్గరగాబోయి ఆనెఱదొరక,ంఠపీఠమున నిల్పితి-ఆమహారాజుయొక్క-కంఠపీఠికయందుంచితిని-నిల్పి ఆలాగుననుంచగానే-ప్రఫుల్లనేత్రుడై-వికసింపబడిననేత్రములుగలవాడై.

ఉ॥ ఉబ్బులభిన్నిభుండు మణిహారముదప్పకచూచియారయెం| తబ్బురమీయమూల్యమణిహారము రాగకమద్దియొక్కొ యే|
గుబ్బెతహారమొక్కొ యిదికూరిమి నే చెలి దెచ్చెనొక్కొ హా| నిబ్బరమైన తాపము జనింపదువో యిది మేనుసోకగాన్॥

టీ॥ అబ్బులభిన్నిభుండు-ఇంద్రసమానుడైనయారాజు- మణిహారము దప్పకజూచి-ముత్యాలహారము చలించక చూచి-ఔర-భళా-ఎంతబ్బురము-ఎంతయాశ్చర్యము-ఈయమూల్యమణిహారము-విలువలేనియీముత్యాలహారము- రాగత సద్దియొక్క-వచ్చుటకు కారణమేమో-ఏగుబ్బెతహారమొక్కొ,ఏజవరాలియొక్క-హారమో ఇదికూరిమి నే చెలి దెచ్చెనొక్కొ,యీహారము ప్రేమచేత నేస్త్రీతీసుకొనివచ్చెనో-హా ఇదిసుఖమందను కరణము.ఇది మేనసోకగాన్-ఈహారము శరీరము తగలగాను-నిబ్బరమైన తాపము జనింపదువో-నిశ్చలమైన తాపముపుటకయున్నదిలే.

శా॥ఈహారంబొకమాటుపిమ్మటికి నేనెచ్చోటనొకన్నయ| ట్లూహంబమ్యోదినీయమూల్యమణిహారోత్తంసము జిత్రక|
న్యాహారంబును దారవైఖరినొండైతోచెనీహారమా| నీహారాద్రిజకన్యహారమగుసందేహంబులేదెంతయున్॥

టీ॥ ఈహారంబు-యీముత్యాలహారము,ఒకమాటు-ఒకసారి-పిమ్మటికి-వెనుకటికి- నేనెచ్చోటనొకన్నయట్లూహంబమ్యోదిన్-నేనిక్కడనో జూచినట్టుగాతోచబడుచున్నది. ఈయమూల్యమణిహారోత్తంసమున్-విలువలేనియీముత్యాలహారంబును-చిత్రకన్యాహారంబును-చిత్తరువుపలకయందలిచిత్రితగిరికయొక్కముత్యాలహారంబును-ఉదారవైఖరినొకండైతోచెను అతిశయరీతిచేతనొక్కటిగాగనుపడెను-కాబట్టి-యీహారము- యీముత్యాలహారము-ఆనీహారాద్రిజకన్యహారమగు-హిమాచలనందనుడైనకోలాహలునికొమార్తెయొక్క-హారమేఅవును-సందేహంబులేదెంతయున్- ఇందుకెంతమాత్రమును సంశయము లేదు.ఊహాశబ్దమునకు-సంభావనంయవిత్తంస్యాదిత్యూహోన్యస్యసిద్ధయే-అనిచంద్రాలోకమువందుప్రయోగము.ఒకండనునది ఆమహత్తైనహారమునకు విశేషణంబైవనుడుజ్జువచ్చినది.ఇందుకు-క్వచిదమహతోపిడుడౌప్స్యాత్ అనిసూత్రము.యీసూత్రమందలి అపిశబ్దమువల్లఏకాదిశబ్దములకును డుజ్జువచ్చునని యర్థము.ఇదిగాక-ఏకాదేరమహతాండాచవున్నా- అనెడుసూత్రముచేతకర్ణాకముపరమయ్యుండిననుడుత్వము రాలేదని గ్రహించవలెను.

మాలిని॥ అనివిభుడెదనుంచున్ హారమందందగాంచుం| గనుగవగదియించుం గంఠపీఠిన్ఘటించుం|
దనువఖిలముచేర్చుంతద్ఘణస్వేరధారా| ఘనసయనజలంబుల్ గాఢతన్మైత్రిబూవున్॥

టీ॥ అని-యిట్లని-విభుడు-వసురాజు- హారము-ముత్యాలహారమును ఎదనుంచున్ ఱొమ్ముమీదనిలుపును- అందందగాంచున్-మాటిమాటికినిచూచును- కనుగవగదియించున్-నేత్రయుగళమందుజేర్చును-కంఠపీఠిన్ఘటించున్ కంఠపీఠికయందుగూర్చును-అనగా మెడను వేసుకొనును- తనువఖిలము జేర్చున్-శరీరమంతటను హత్తించును- తద్ఘణ అతిఘనమండైన- స్వేదధారా-శ్రమజలధారలచేత-ఘన-అధికమౌచున్న-నయనజలంబుల్-బాష్పజలములను,గాఢతన్మైత్రి-దృఢమైనయాగిరికాదేవియందలి స్నేహభావమును-చూపున్ కనుపరచును.

క॥ ఈగతినారాజునికం| కాగతనక్షత్రదామమభినవకరసం|
యోగమునగారవింపుచు| రాగోపనిబద్ధబంధురంబుగబల్కెన్॥

టీక॥ ఈగతిన్ ప్రకారముగా,ఆరాజు- ఆవసురాజు అనియర్థము, చంద్రుడనియర్థాంతరము.ఉపకంఠాగతనక్షత్రదామము-కంఠప్రాప్తమైననక్షత్రమాలికయనెడు ముక్తామురమునియర్థము,సైవనక్షత్రమాలాస్యాత్సప్తవింశతిమౌక్తికా-అని అమరము,ఉపకంఠసమీపమునుగూర్చి,ఆగతవచ్చిన,నక్షత్రదామము,అశ్విన్యాదినక్షత్రసమూహమనియర్థాంతరము-అభినవకరసంయోగమునగారవింపుచు-నూతనహస్తస్పర్శముచేతమన్నించుచునియర్థము,కిరణస్పర్శముచేతమన్నించుచునని యర్థాంతరము, ఇంతపర్యంతమును ప్రకృతాప్రకృతశ్లేషాలంకారము,రాగస్వరవిశేషముచేతనున్న అనురాగముచేతను

న్ను, ఇక్కడఅర్థద్వయంబును ప్రకృతపరముగా నేమాడనలెను, ఉపనిబద్ధకట్టబడినదై, బంధురంబుగ- మనోహరమైనచందమునట్లుగాను, పలికెన్-వచించెను, అనగా స్వరభేదమునఅనురాగమునుగనుపడునట్లు గావచించెననుటయేమనియనిన.

మ॥ కమనీయద్యుతిధామమా విమలముక్తాదామమా నేమమా। కమలామోదకుదత్సఖీసమితికింగల్యాణమా తత్స్మరా।
ళమయూరీశుకశాబశారికలకెల్లన్ భద్రమా తెల్పుమా। ప్రమదారత్నము పేరుగా నెదనినుంబాటించి ప్రార్థించెదన్॥

టీక॥ కమనీయ-మనోహరమైన, ద్యుతి-కాంతికి, ధామమా-స్థానమయినదానా, ఇక్కడ ధామశబ్దము ద్యుతివాచకము నుగనుకపునరుక్తపదాభాసాలంకారము॥ విమల-స్వచ్ఛమైన, ముక్తాదామమా- మౌక్తికహారమా, కమలామోదకు-పద్మగంధియయినగిరికాదేవికి, నేమమా-కుశలమా, తత్సఖీసమితికింగల్యాణమా-ఆగిరికయొక్క-సఖీసమూహమునకుశుభమా, తత్-ఆగిరికయొక్క-, మరాళ- పెంపుడుహంసలకు, మయూరి-ఆడునెమళ్ళకును, శుకశాబ-చిలుకపిల్లలకును, శారికల-గోరవంకలకును, ఎల్లన్-అన్నిటికిని-భద్రమా-సుఖమా, తెల్పుము-తెలియజెప్పుము, ఏమనిన, ఆప్రమదారత్నము పేరుగా నెదనినుంబాటించి, ప్రార్థించెదన్- స్త్రీరత్నమైనయాగిరికాదేవిమారుగా వక్షస్థలమందునిన్నుమన్నించి వేడుకొనుచున్నానుఅనియర్థము॥ ఆగిరికాదేవియొక్క-ముత్యాలపేరుగానిన్నువక్షస్థలమందుమన్నించుచున్నాననిభావము.

మ॥ నినుభాగ్యాతురపజ్క్తిగాదలతునో నిర్వేలమూర్ఛాపనో। దనదివ్యామృతధారగామనమునందర్కింతునో కాకమ।
ద్ఘనపుణ్యద్రుమకోరకావళియకాగన్గొందునో ప్రేమనే। మనివర్ణింతు ప్రియాపయోధరవిహారాహారవంశోత్తమా॥

టీక॥ ప్రియా-ప్రియురాలయినగిరికయొక్క-, పయోధర-కుచములమీదను, విహార-విహరించునట్టి, హారవంశోత్తమా- ముక్తాహారకులశ్రేష్ఠమా, నిను-నిన్ను, భాగ్యాతురపజ్క్తిగాదలతునో-నాయొక్క-భాగ్యవర్ణశ్రేణినిగా విచారింతునా, నిర్వేల-అమితమైన, మూర్ఛా-నన్నుపొందినమూర్ఛయొక్క-, అపనోదన- పోగొట్టుటయందలి, దివ్యామృతధారగా- యోగ్యమైనయమృతధారయవునట్టుగా, మనమునందర్కింతునో- మనస్సునందూహింతునా, కాక-అట్లుకాక, మత్-నాయొక్క-, ఘన-అధికమైన, పుణ్య-సుకృతమనెడు, ద్రుమ-వృక్షముయొక్క-, కోరకావళియకా-పూమొగ్గలయొక్క-పజ్క్తిగానే, కన్గొందునో-చూతునా, ప్రేమనేమనివర్ణింతు-నాకునీయందుండెడుప్రేమచేత ఏమనికొనియాడుదును, అనగా కొనియాడజాలననుట, హారవంశోత్తమా అనెడుసంబోధనమందును- తద్విశేషణమైనప్రియాపయోధరవిహారా అనెడుసంబోధనమందునుసువర్ణకము చెప్పనందుకుఅధర్వణవచనము॥ అంగభృంగాదిశబ్దేభ్యో స్వ్యాదిరామంత్రణేతువా॥ అనిఅమరము॥

చ॥ వనజముఖీకుచోపరినివాససుఖోన్నతినునిక్కమానినా। మనికితమూర్ఛవచ్చితివిమౌక్తికహారమనీగుణంబుతే।
మనివినుతింతునట్టిదకదాయవదాతసువృత్తమూర్తులెం। దునునిజసౌఖ్యభంగముగనుంగొనరార్తులబ్రోచువేళలన్॥

టీక॥ వనజముఖి-గిరికాదేవియొక్క-, కుచోపరి-స్తనములయొక్క-వుపరిభాగమందలి, నివాససుఖోన్నతిన్-నివాసమువలనసుఖాతిశయముచేత, వునిక్కి-వుండుటకు-మాని-విడిచిపెట్టి- నామనికితమూర్ఛవచ్చితివి-నాయొక్క-మనోవ్యథనుపోగొట్టవచ్చినదానవైతివి, మౌక్తికహారము ముక్తామణిహారమా, నీగుణంబులేమనివినుతింతును- నీయొక్క-సద్గుణములనేమనికొనియాడుదును, అనగాకొనియాడజాలననియర్థము, ముత్యాలయొక్క, ఆణి-సుపాణీ, సుతారములనెడుమూడుగుణములననిభావము, ఇందుకు॥ క॥ అలలేనిచుక్క-తెలుగున। మొరయమెతారంబుమేలిమిగవ్రుటవత్తైమె। మెలుగొందునాణిఘనమై। నెరసిరివటువసుపాణినిర్మలకాంతిన్॥ అనిరత్నశాస్త్రము, అట్టిదకదా-అదియుక్తమేకదా, ఏమనిన, అవదాత-పరిశుద్ధమైన, సువృత్త-సద్వర్తనముగలిగిన, మూర్తులు-స్వరూపముగలసుజనులనియర్థము, ముత్యములు-శుభ్రంబులునువర్తులంబైనమూర్తిగలవనిభావము-అవదాతస్సితేపితేవిశుద్ధేప్రవరేపిచ అనివి॥ ఎందును- ఎక్కడను, అర్తులబ్రోచువేళన్- వ్యథపడుచున్నవారినిరక్షించుసమయములయందు, నిజసౌఖ్యభంగముగనుంగొనరు-తమయొక్క-సౌఖ్యముచెడిపోవుటనువిచారించరు॥

చ॥ చెలులుమొఱంగినాడుమణిచిత్రగృహంబునమోమువాంఛితో। య్యాలిభవదేకదర్శితమదాకృతిచూచెగదావినీలకుంతలహృదయంబునీకువిదితంబుగదాంయిక దాచనేటికిన్। వెలదిమనంబుదెల్పగదవేమణిహారమనిన్నువేడెదన్॥

టీక॥ చెలులుమొఱంగి-చెలికత్తియలనువంచనచేసి, నాడు-అనగా నేనక్కడికివచ్చియున్నప్పుడు, మణిచిత్రగృహంబున-రత్నచిత్రితమైనగృహమందు, మోమువాంఛిసిగ్గుచేతముఖమువంచుకొని, తొయ్యాలి-గిరికాదేవి, భవదేకదర్శితమదాకృతి-నీచేతముఖ్యముగానట్టుగాగనుపరచబడిన, అనగానీయందుప్రతిఫలించిననాయొక్క-రూపమును, చూచెగదా-చూచెనుగదా, వినీలకుంతలహృదయంబునీకువిదితంబుగదా - ఆగిరికయొక్క-మనస్సునీకిచెలియబడియున్నదిగదాయనియర్థము, ఆపెవక్షస్థలమునీకుతెలియబడియున్నదిగదాయనిభావము॥ హృదయంమానసోరసోఃఅనివి॥ ఇకదాచనేటికిన్-ఇకమీదదాచిపెట్టవలసినదేమి,

వెలదిమనంబుదెల్పగదవే- గిరికాదేవియొక్క-మనస్సునయేలాగునవున్నదో తెలియజెప్పగదవే, మణిహారము- ముక్తామణిహారమా, నిన్నువేడెదన్-నిన్నుప్రార్థించుచున్నాను, అనివెనుకకన్వయము॥

ఉ॥ గ్రావసుతాకుచాగపరిరంభనిగుంభసుఖోపలంభసం। భావితభావిమత్కరవిమర్దనకోడకుమీఁదశుద్ధము।
క్తావళిబాళికానవసమాగమయోగ్యమహోపలాలన। శ్రీవెలయింతుగానినినుఁజిక్కులబెట్టనుమీరయంబునన్॥

టీక॥ గ్రావసుతా-పర్వతపుత్రియైనగిరికాదేవియొక్క-, గ్రావమనగాపర్వతమన్నందుకు॥ అద్రిగోత్రగిరిగ్రావాచలశైలశిలోచ్చయాఃఅనిఅ॥ కుచాగ్ర-చనుమొనలయొక్క-, పరిరంభనిగుంభ- ఆలింగనసంఘటనమువల్లనైనసుఖోపలంభ- ఆనందానుభవముచేత-సంభావిత పూజితమైనదానా. ఇక్కడగ్రావసుతయన్నమనమునకులకొండకాత్రియనుస్ఫురింపుచున్నది॥ భావిమత్కరవిమర్దనకోడకుమీఁ- ముందుగలుగబొయ్యెడునాయొక్క-నా స్తిపీడనమునకుభయపడబోకుమీ- విశుద్ధముక్తావళీ- పరిశుద్ధముయినముక్తామణిమాలికాయనియర్థము, శుభ్రవర్ణముగలదనిభావము. బాలికా-గిరికాదేవియొక్క-, నవసమాగమ-ప్రథమసంగమమునందు, యోగ్య-వుచితమైన-మహోపలాలన శ్రీవెలయింతుగాని- మహత్తరమైనబుజ్జగింపు సంపదచేతనట్లసింపజేయుదునేకాక- నినుఁజిక్కులబెట్టజుమీరయంబునన్- త్వరితముగానిన్నుమనికితములబెట్టనుసుమాయనియర్థము- చిక్కుపరచననిభావము॥

శా॥ శుక్తిక్రోడకుటీగుహావసతివై సూచ్యగ్రసంస్థాయివై। ముక్తాహారముతైభజించితిగదామద్ధాకుచద్వంద్వసం।
సక్తిందాదృశభూతితావకకృపాసంసిద్ధిలేకబ్బునే। ముక్తాహారతనున్నయంతనెతలంపున్నింపునాకింపుగాన్॥

టీ॥ శుక్తిక్రోడకుటీగుహావసతివయి- శుక్తిముత్తెపుచిప్పయొక్క-, క్రోడ-మధ్యప్రదేశమనెడు కుటీగుహా- కుటీరమువంటిగుహయందలి-వసతివయి- వునికిగలదానవై- సూచ్యగ్రసంస్థాయివయి- సూదిమొనమీఁదనిలిచినదానవై, ముక్తాహారనువై- వర్జింపబడినఆహారముగలదానవై యనియర్థము, అనగానీచెప్పబడినగుహావసతియునుసూచ్యగ్రసంస్థాయిత్వమునునిరాహారత్వమునును తపశ్శాలులయొక్క-ధర్మములుగనుక అట్టితాపసధర్మములుగలదానవయి తపస్సుచేసినదానవయినను, ముత్తియములుముత్తెపుచిప్పయందుంచున్నదియును- సూదిమొనచేతరంధ్రముచేయబడుచున్నదియునుగనుక వాటిచేతకూర్చబడినహారమనిభావము. ముద్ధా- నవోఢయయినగిరికయొక్క-, కుచద్వంద్వ- స్తనద్వయముయొక్క-, సంసక్తిన్- సంపర్కమును-భజించితివిగదా-పొందితివిగదా, ముక్తాహారతనున్నయంతనేగుహావాసనమును- సూచ్యగ్రనివాసమునుచేయలేకనేనునిరాహారత్వమాత్రమునుచేసనున్నందువల్లనే, తాదృశభూతి- అనగానీచేతసంపాదింపబడినగిరికాకుచసంపర్కరూపమైనవయిభవము, తావకకృపాసంసిద్ధిచేకబ్బునే-గుహావాసమునుసూచ్యగ్రనివాసమునునిరాహారత్వమునుగలిగిననీకృపాపరిపాకములేకనే ప్రాప్తమౌనా-కాబట్టి-తలంపున్నింపునాకింపుగాన్-నాకిష్టమౌనట్లుగాకోరికలొనగూర్చుము-అనగాగిరికాకుచసంపర్కమునుగలుగజేయుమనియర్థము, నిరాహారత్వమునుముక్తావళిత్వముగా అభ్యసించితివయిండుముక్తావళిత్వమాత్రమునుజాలిచీవలెనే నానుముక్తావళిగనుక నాకునుసంపర్కయోగ్యతయున్నందువలనత్వాప్రిపిగానగూర్చుమనిప్రకాశాంతరము॥

ఉ॥ చిన్నటనాటనుండియునుజెల్వకుగూర్చినదానవౌటనే। డెన్నికకెక్కదద్వ్యథనకనీవునుగుందితిగాననద్గుణా।
భ్యున్నతరత్నమాలికయయోనినుమచ్ఛ్రమశీకరార్ద్రయోషిన్నవగంధసారములచేదనివారదగజేయుదునెన్నడో॥

టీ॥ చిన్నటనాటనుండియును చిన్నప్పటినుంచియు, చెల్వకుగూర్చినదానవౌట- గిరికాదేవికాప్తమైనదానవయినందుననియర్థము, గిరికాదేవికొఱకునుసఖులచేతకూర్చబడినదానవనిభావము, సఖులనధ్యాహరించవలెను॥ ఇక్కడఅభ్యస్యాక్రియాచిద్భవేచ్చాన్యా॥ కర్మాజేకర్తృత్వం ప్రథమాచవవణకశ్చతద్వత్స్యాత్॥ అనెడుశబ్దానుశాసనసూత్రమనుయొక్క-అర్థమునువిచారించవలెను, నేడెన్నికకెక్క, నేడుప్రసిద్ధికెక్కునట్టుగా-తద్వ్యథనునీవునగుందితి- ఆగిరికాదేవియొక్క-విరహవ్యథకువునుడస్సినదానవయితివియనియర్థము, గణనకెక్కినదనియునుగిరికాదేహతాపముచేతకందినదనియునుభావము. కాన- కాబట్టి-సద్గుణాభ్యున్నతరత్నమాలిక-సక్ష్మపాలనరూపసద్గుణముచేతనతిశయించినమణిహారమాయనియర్థము, సూత్రమునందునొకదానిమీదనొకటిగాకూర్చబడియున్నతస్థితినొందినరత్నములయొక్క-మాలికయనిభావము. అయో-అట్టి నినున్-మత్-నాయొక్క-, శ్రమ-రతిశ్రమవల్లబుట్టిన-శీకర-జలకణస్రవణముచేత, అనగా చిరుచెమటచేత-ఆర్ద్ర తడపబడిన-యోషిత్-గిరికాదేవియొక్క-, నవ-నూతనమైన-గంధసారములచేత-చందనములచేత- తెలివొందగజేయుదునెన్నడో వుల్లసింపజేయుటయెన్నటికొకదానియనియర్థము-కందుపోగొట్టుటయనిభావము. గంధసారప్రభృతివస్తుమూర్ఛసమేతజలమునుఅయుముకందుపోవుటప్రకటమేకదా॥

మ॥ అరాజేంద్రుడురత్నపుత్రిగళియూహారాధిరాజంబుదె। చ్చియయో త్రప్రతిమోపకారసుకృతశ్రీగణ్యదాక్షిణ్యతా,

లినీకుంభ్రతిమూఢ దేశమిక నేలేపలుకవేసన్నిధిన్ । వనితావల్లభజీవితంబులుసఖీవాక్యస్థితంబుల్లదే॥ ౧౩౧॥

టీ॥ అని-యీలాగని-రాజేంద్రుడు- రాజశ్రేష్ఠుడు-రత్నపుత్రికని- రత్నమయమైన ప్రతిమను జూచి-యీహారాధిరాజంబు దెచ్చిన-యీహారశ్రేష్ఠమును తీసుకొనివచ్చిన ఓ అప్రతిమోపకారసుకృతశ్రీకన్యాదాక్షిణ్యశాలిని-అప్రతిమ-సమానరహితమైన-ఉపకార-ఉపకృతిరూపమైన-సుకృతశ్రీ-పుణ్యసమృద్ధిచేత-కన్యా-కొనియాడదగిన- దాక్షిణ్యానరకార్యనిర్వహణశక్తిచేత, శాలిని-ఒప్పుచున్నదానా యనియర్థము. అప్రతిమా- ప్రతిమగానిదానియొక్క, ఉపకారసుకృతశ్రీకన్యాదాక్షిణ్యశాలియని యర్థాంతరము. నీకున్-యీలాటినీకు- ప్రతిమా దేశమిక నేలే-ప్రతిమయనెడు వ్యాజమికమీద నెందుకు- పలుకవేసన్నిధిన్-సముఖమందుమాట్లాటవే-వనితావల్లభజీవితంబులు నాయికానాయకులయొక్క బ్రతుకులు- సఖీవాక్యస్థితంబుల్లదే - దూతివాక్యములయందున్నవేకదే.

సీ॥ అనవిని రఘునందనుని సన్నిధి బ్రభూత చైతన్యమై నిల్చుచట్టుపొలతి। కరణి రత్నపుబొమ్మగతిమాని ధృతిపూని క్షితిజానికి జోహారు చేసినిలిచి। పలికితి నో మహాభాగ తావకమహామహితోక్తి దప్పనే మంజువాణి। నచలకన్యకబోటినగునగన్నియ యయున్కి దెలుపవచ్చితిగదా తెరవనిట్లు। పంచశరశాతశరహేతివాలు చేసి। తిరిగిచూడవుదగునయ్య దొరలకెందు। నురవు గలిగిననదలమయితురయ్య। వెలదిదూరినదూఱులు వినకదయ్య॥ ౧౩౨॥

టీ॥ అనవిని- ఈలాగనిపలుకగావిని-రఘునందనుని సన్నిధి-రఘురాముని సన్నిధానమందు-ప్రభూత- పుట్టిన-చైతన్యమై-చేతనభావముగలదై-నిల్చు-నిలువబడిన-చుట్టుపొలతి కరణి-పాషాణరూపమైనయహల్యవలెనే- రత్నపుబొమ్మగతిమాని-మణిపుత్రికనైయుండుటమాని-ధృతిపూని-ధైర్యమవలంబించి- క్షితిజానికి జోహారు జేసినిలిచి- భూకాంతునకు దండము సమర్పించినిలువబడి-పలికితిని, సంభాషించితిని- ఏమనియనిన-ఓ మహాభాగ- మహాభాగ్యవంతుడవైనవాడా-తావకమహామహితోక్తి దప్పనే-నీయొక్క ఘనమైన సత్యవాక్యమునబద్ధనా నా-కాబట్టి మంజువాణీనచలకన్యకబోటినగుదు మంజువాణియనెడు పేరుగలదానను నన్ను గిరికాదేవి చెలికత్తెయునున్న అప్పుడును ఇక్కడ చారణకన్యయోయనెడి ౧౧౭- వ పద్యమందలి మతిశైలకన్యకాధీరపయస్యనైననన దేవతయోయనెడి వాక్యమునున్ను మంజువాణియనెడి పదమునున్ను అనుసరించి చెప్పినాడు కన్నియయునికి దెలుపవచ్చితిగదా-గిరికాదేవియున్నయునికి దెలియజేయవచ్చినానుసరేకదా- తెరవను-ఆచిన్నదానిని-ఇట్లు- ఈప్రకారముగా-పంచశర-మన్మథునియొక్క, శాత-వాడిగలిగిన-శర-బాణములయొక్క, హేతి-అగ్నిజ్వాలయొక్క, పాలుచేసి-వశముచేసి-అనగా మన్మథబాణాగ్నిజ్వాలలకొప్పగించి-తిరిగిచూడవుతగునయ్య-ఆటకైతిరిగిచూడకయున్నావు యిదినీకుతగునటయ్య-దొరలకెందు మఱవుగలిగిన-ప్రభువులకు మఱిచేసియందు మఱవుగలిగినప్పటికి అనదలమఱతురయ్య-అనన్యగతికులైనదీనులను ఉపేక్షింపోదురటయ్య- వెలది దూరినదూఱులు వినగదయ్య-మాగిరికాదేవినిన్ను గురించి నిందించినమాటలు కొన్నిగలవు వాటిని వినగదయ్య.

ఉ॥ తావకశైలభేదనకథాబిరుదాంకములేమి పేర్కొనం । దావిని వెచ్చనూర్చి వనితామణి నిత్యకఠోరములక్కులల్।
గావులందు నీ వానిపదఘట్టనగీటడగించినట్టిగో । త్రావరుడింక నేమిటగరంగునయోయని నించు బాష్పముల్॥

టీ॥ తావక-నీయొక్క, శైలభేదనకథా-కోలాహలపర్వతభంజనచరిత్రతో గూడిన-బిరుదాంకములు-బిరుదావళులు-ఏమి పేర్కొనన్-మేమువచించగాను-తావిని- తానువిన్నదై- వెచ్చనూర్చి- వేడినిట్టూర్పులు పుచ్చి- వనితామణి-గిరికాదేవి-నిత్యకఠోరముల్లులగ్రావములంద్రు-యెప్పటికి నిక ఠినములు కులపర్వతములని చెప్పుదురు- వానిపదఘట్టనగీటడగించినట్టి-అట్టికులపర్వతములను పాదఘట్టనముచేత గర్వభంగముచేసినట్టి- గోత్రావరుడు-భూకాంతుడు-అనగా వసురాజు-ఇంకనేమిటగరంగును-ఇకమీకదేనిచేతకరగుచున్నాడు-అనగా మెత్తబడుచున్నాడు. అయోయని-అక్కటాయని-నించు బాష్పముల్-కన్నీరునించును.

మ॥ జనలోకస్పృహనీయ భవ్యసుషమాసౌభాగ్యముల్ భాగ్యవ। జ్జనభోగానుగుణత్వమున్ దదితరాశానిత్యదైన్యవ్యథా ।
జనకత్వంబును గల్లజూచి యొథరా జంభారికంభోజజుం । డొసరించెన్ వసునామమంచు నవలా యూహించు మోహంబునన్॥

టీ॥ జనలోక-జనసమూహమునకు- స్పృహణీయ-ఆశింపదగిన-భవ్య-యోగ్యమైన-సుషమా సౌభాగ్యముల్-ఉత్కృష్టకాంతిసుభగత్వమును, (సుషమా పరమాశోభా-అని అమరము.) భాగ్యవజ్జనభోగానుగుణత్వముల్-భాగ్యవంతులకు భోగానుగుణత్వమును, తదితరాశానిత్యదైన్యవ్యథాజనకత్వంబును-అభాగ్యులకు ఆశాదైన్యక్లేశసంపాదనత్వమును-కల్లజూచియొ- ఉండుటచేకాబోలును-ధరాజంభారికి-భూదేవేంద్రునికి- అంభోజజుండు- బ్రహ్మదేవుడు-వసునామము-వసువనెడు నామధేయమును, ఒసరించెన్-చేసెను-అంచు- అని-నవలా యూహించు మోహంబునన్- గిరికాదేవి వ్యామోహముచేతనూహించును-వసువనగా కాంచనము. పైనచెప్పబడిన కాంచనసంబంధిగుణములు రాజునందునుగలిగినందున రాజును కాంచనార్థకమైన వసునామముగలవానిగా బ్రహ్మదేవుడుచేసెనని తాత్పర్యము.

సీ॥ అనుగుదమ్ములబాసి కనుసన్నల మెలంగు నిందిర తృణముగా నెంచుననిన। కూర్మాసనాభ్యాసకర్మఠమై భజించు ధరిత్రిజులుకగా జూచుననిన। మధురాధరస్పందవిధివంశవదమైన భాషనొండొకమారు పలుకడనిన। నాత్మపాణిస్పర్శనాయత్తమగు కీర్తి నెనసి దిక్కులకడ నునుచుననిన। జగతిగోరనోము నోచిన జలజముఖుల। కూరిమి గణించియతడేల గారవించు। వరుని బహువల్లభావనోహరుని గోరు। ముదిత ముదిత యేయని చాల మోము వాంచు॥ ౧౩౩

టీక॥ అనుగుదమ్ములబాసి-ప్రియానుజుల నెడబాసి-కనుసన్నల మెలంగు ఆజ్ఞావశురాలై ప్రవర్తించుచున్న- ఇందిర-లక్ష్మీకాంతను-తృణముగా నెంచుననిన-లాఘవయుక్తముగా జూచునని చెప్పగాను అని అర్థము. ప్రేమాస్పదములైన తామరలను రాత్రియందెడబాయుచున్నదనియును దృష్టిప్రసారములపైనుదయించుచున్నదనియును అర్థులకిచ్చునెడ తృణప్రాయముగా జూడబడుచున్నదనియును భావము. కూర్మాసనాభ్యాసకర్మఠమై కూర్మాసనమనెడు ఆసనవిశేషమందలి అభ్యాసమువలన కర్మశూరురాలైకర్మశూరసుకర్మఠః-అని యర్థము. భజించు- సేవించునట్టి ధరిత్రి-భూకాంతను-చులుకగా జూచుననిన- అగౌరవముగా జూచునని చెప్పగాను అని యర్థము. ఆదికూర్మము మీదనిలచియున్నదనియును- తన్ను పొందినదనియును- దృఢనిగ్రహము చేసి భారములేకుండునట్లు చేయబడుచున్నదనియును భావము. మధురాధరస్పందవిధివంశవదమైన-పెదవికదలించినమాత్రము చేతవశ్యురాలైన-భాషను-వాణీకాంతను గూర్చి-ఒండొకమారుపల్కడనిన- రెండవసారిమాటాడడని చెప్పగాను అనియర్థము. స్వకీయమధురాధరస్పందవిధానమువలన స్వాధీనురాలనియును గంభీరుడుగనుక పలుమారుపలుకడనియును భావము. ఇక్కడవిధియనగా బ్రహ్మదేవుడనుభాషయనగా సరస్వతీదేవియనుగనుక, అప్రకృతములును-సహపఠితములునైన సరస్వతీబ్రహ్మవాచకపదములజెప్పుటచేత రత్నావళ్యలంకారము. (క్రమికాప్రకృతార్థానాం న్యాసం రత్నావళీం విదుః అనిలక్షణము.) ఆత్మపాణిస్పర్శనాయత్తమగు కీర్తి-నిజపాణిగ్రహణాధీనమైన కీర్తికాంతను- ఎనసి దిక్కులకడనునుచుననిన- కలసి చేరువనుంచియాదరించక దూరముగా జేసినాడని చెప్పగాను అనియర్థము. తనయొక్క బాహుపరాక్రమాధీనమైయున్నదనియును దిగంతములయందు వ్యాపింపజేయబడుచున్నదనియును భావము. ఇక్కడ కీర్తికిని స్త్రీలింగమహిమచేత ప్రతిసమానమైన నాయికకును అభేదాధ్యవసాయము. జగతి-భూమియందు-కోరనోమునోచిన-తక్కువనోములునోచిన జలజముఖుల-తనవంటి స్త్రీలయొక్క, కూరిమిగణించి-ప్రేమను విచారించి-అతడేల గారవించు-యీరాజెందుకు మన్నించును-వరుని బహువల్లభావనోహరుని గోరు- అనేకమందిప్రియురాండ్రకు వల్లభుడైన పురుషుని వాంఛసేయునట్టి ముదిత-స్త్రీ-ముదితయే-సంతోషచిత్తురాలేనా-అని-యని-బాల-గిరికాదేవి, మోము వాంచు-చింతచేతముఖము వంచుకొనును- అనగా కేవలభాగ్యశాలినులును ప్రియురాండ్రునైన శ్రీభూవాణీకీర్తికాంతలనే యాదరించని వాడు భాగ్యహీనురాలనైన నన్ను మన్నించునాయనియును అట్టిబహుస్త్రీవల్లభుడైనవానిని గోరినందున సంతోషపరిపూర్తియానాయనియును తాత్పర్యము.

చ॥ అనుటయు బిన్ననవ్వొలయ బ్రణయంబున సారెసారెకున్। వినుచుదదుక్తికౌశలము వేమరు నాత్మదలంచి మెచ్చుచున్।
జనపతి యాదరాతిశయసాంద్రముగా నుచితోత్తరంబుగా। ఘనరసభావబోధకముగా బలికెన్ గిలికించితంబుగాన్॥ ౧౩౪॥

టీ. అనుటయు-నీలాగనిపలుకగాను-పిన్ననవ్వొలయన్-మందహాసము వ్యాపించునట్లుగా-ప్రణయంబున సారెసారెకు స్వినుచు-ప్రేమచేత మాటిమాటికి నాలకించుచును-తదుక్తికౌశలము-ఆవాక్యనిపుణత్వమును- వేమరు నాత్మదలంచి మెచ్చుచున్-పలుమాఱును మనస్సునందు తలచుకొని మెచ్చుచును-జనపతి-వసురాజు- ఆదరాతిశయసాంద్రముగాను-మన్ననయొక్క యతిశయముచేత నిబిడమానట్లుగానున్ను- ఉచితోత్తరంబుగా- నేనాడినమాటలకుచితమైన ప్రత్యుత్తరమౌనట్లుగానున్ను ఘనరసభావబోధకముగా-ఘన-యధికమైన-రస-అనురాగముతో గూడినభావ-తాత్పర్యమునకు- బోధకముగా- తెలియజేయునట్టిదియౌనట్లుగానున్ను-యనగా తనయొక్క అనురాగమును తెలయజేయునట్లుగానున్ను-కిలికించితంబుగాన్- క్రోధాశ్రుహర్షభీత్యాదేస్సంకరః కిలికించితం-అనియున్నదిగనుక. కోపమును-కన్నీరును-సంతోషమును-భయమును- మొదలైనవాటియొక్క సంకరము కిలికించితమనబడును. యట్టికిలికించితయుక్తమౌనట్లుగానున్ను-పలికెన్-వచించెను. ఏమనియనిన.

శా॥ ఏమేమీ జగతిం గఠోరములు శైలేంద్రంబులో గాతదీ । యామేయస్మయభేదియంతకుగఠోరాకారుడౌ నేకదా।
యామేటిం ధృతివాపి చూపుల నెయాటాడించువారెంతవా । రోమి నేతుణదానెరుంగ దెతదాగూఢప్రభావోన్నతుల్॥

టీ॥ ఏమేమీ-యేమి యేమో అంటివి- జగతిన్-భూమియందు-కఠోరములు-కాఠిన్యములుగలవి-శైలేంద్రంబులో గా-పర్వతములౌనుగదా-తదీయ-ఆపర్వతసంబంధమైన-అమేయ-అపరిమితమైన-స్మయ-గర్వమును- భేది-పోగొట్టినవాడు- అంతకుగఠోరాకారుడౌ నేకదా- ఆపర్వతములకంటెకఠినాత్ముడే కదా- ఆమేటిన్ ధృతివాపి-అట్టికఠినునిస్థైర్యము వదిలించి- చూపులనె

యయుండుటవారు-చూచుటలచేత నేత్రయుగ్మికలుగలిగియుండువారు. ఏ తెవారో, ఏతటివారో, గిరిక కాలోచనస్తుత్యమహలోపల, అహూర్ధ- శారీరిన్నోత్కృష్టస్థానమేదో దానియొక్క, ప్రభావోన్నతుల్ మహిమాతిశయములు, నీకేతణ ఆగిరికాదేవి, తానేయెంగదె-తానుగుర్తెఱుగదా, అనగా శారీరినోత్కృష్టస్థానముగనుక గిరికాదేవియూరూధులాలని తెలియవలెను.

మ॥ అసలబెట్టి యేచువసువంచువచింపగ నేలనంతలో। ద్భాసినిజాభిజాత్యమున దద్వసువృక్ వెలగొన్న మోహనం।
వాసపదంబు దార మణివారకశుక్తి నరంజనిం చెలు। క్ష్మీసమదగ్రమైజగమశేషమునివ్వెరగందచేయగాక్॥౧౩౬

టీక॥ అసలబెట్టి యేచువసువంచువచింపగనేలనసువనగా కాంచనమును వసురాజును, కాంచనము ఆశగొలిపిశ్రమ పెట్టుచున్నదని యేమిటికనవలెను అనియర్థము, వసురాజనిభావము, సంతతవెల్లిస్పష్టును, వృష్ట్యాసి-మికిలి ప్రకాశించుచున్న, నిజస్వకీయమైన, అభిజాత్యమున-కులీనత్వము చేతననియర్థము, సౌందర్యము చేతనని భావము. (అభిజాతః సి తేన్యాయ్యేకులీనప్రాప్తరూపయోః అనివిశ్వము.) తద్వసువృద్వెలగొన్న మోహనం వాసపదంబు- ఆ కాంచనమును కొని వేసిన మోహననివాసస్థానమైన, ఉదారమణిశ్రేష్ఠరత్నము, అనగా ముక్తామణి యనియర్థము. (ఉదారో దాతృమహతోః అనివిశ్వము.) ఆవసురాజును కొని వేసిన మోహనివాసస్థానమైన గిరిక యనిభావము. ఇక్కడ గిరికాదేవినిన్ని గరణము చేశినదిగా నర్థ్యవసించినాడు, వారకశుక్తి రత్నజనించి-వాలాయముగాను క్తిమతియందుద్భవించి, లక్ష్మీసముదగ్రమై కాంతిచేత పరిపూర్ణమైయనియర్థము, సంపదచేతను గానిలావణ్యము చేతను గాని పరిపూర్ణమై యనిభావము, జగమశేషము నివ్వెరగందజేయగాక్- సమస్తప్రపంచమును విభ్రాంతినిపొందునట్లు చేయగాను, అసబెట్టి యేచువసువంచువచింపగ నేలయనిసంబంధము. అనగా కాంచనము ఆశగొల్పి వేధించుచున్నదని అనేల యెప్పటికిని ప్రసిద్ధమాయున్న జాతిశ్రేష్ఠతచేత ఆ కాంచనమును కూడుకొని వేసిన మోహననివాసస్థానమైన శ్రేష్ఠతరముక్తారత్నమును క్తిమతియందు జన్మించి కాంతిచేత ప్రతిశయించినదై సమస్తప్రపంచమును విభ్రాంతి బొందించుచుండగానని యర్థము. ఆశగొల్పి వసురాజు వధించుచున్నాడనవలసినదేమి యెడతెగనియు కుల్యప్రసౌందర్యము చేత ఆవసురాజును కూడుకొని వేసిన మోహననివాసస్థానమైన గిరికాదేవి శుక్తిమతీనదియందు జన్మించి సంపదచేత గాని లావణ్యము చేత గాని అతిశయించినదై జగత్తునెల్ల భ్రమింపజేయుగాన భావము.

శా॥ శ్రీవాణీధరణీముఖాంగనలమైజిత్తంబులేకునిగ్గకే। మీ వేమారున దూరనిత్యగుణలక్ష్మీక్ సంతతావక్రన।
త్తావిర్భావనఖండరూపనిధికన్యం గోచువాడేలసం। భావించుక్ సరిపెంపు వాగ్విలసనప్రౌఢిక్ మహీభోగమున్॥

టీక॥ శ్రీవాణీధరణీముఖాంగనలమై-లక్ష్మీసరస్వతీభూమి మొదలుగాగలస్త్రీలమీదను, చిత్తంబులేకునిగ్గకే-మనస్సులేక పోవుటనుగురించి, యేమీ వేమారును దూర- పలుమారునునిందించవలసినదెందుకు, నిత్యగుణలక్ష్మీక్- అచంచలమైనగుణములుగల లక్ష్మియనియర్థము, అచంచలగుణసమృద్ధిగలదనిభావము, సంతత నెల్లప్పుడును, అవక్రవృత్త-ఆకుటిలవృత్తిచోడ, ఆవిర్భావను ఆవిర్భవించినసరస్వతియును, అఖండరూపనిధి- పూర్ణసౌందర్యమునకు స్థానమైనభూమియును, ఆ ముసట్టి కన్యంగోరువాడు-కన్యనుగోరువాడనియర్థము, లక్ష్మీదేవియైనను చంచలగుణము గలదనుట సిరులునిలుకడలేనివనిభావము. సరస్వతియైనను తనను ఆవక్రవృత్తావిర్భావము లేనిదనుట. వక్రవృత్తావిర్భావముగలదనిభావము. అనగా గురువులువక్రాకారములును లఘువులు అవక్రాకారములును అవునట్లు గా వ్రాయబడుచున్నవిగనుక గురులఘుయుక్తవృత్తరూపావిర్భావముగలదని తెలియవలెను. భూమియైనను ఖండరూపనిధియనుటవలన ఖండస్వరూపముగలదనిభావము-సరిపెంపు లక్ష్మియొక్క అతిశయత్వమును వాగ్విలసనప్రౌఢిక్-సరస్వతియొక్క విలాసప్రౌఢియునున్ను, మహీభోగముక్-భూమియొక్క-సుఖమునున్న, నేలసంభావించుక్- యెందుకుమన్నించును, అనగా మన్నించననుట. అనగా గుణశాలియైనగిరికాదేవిని గోరుచున్న తాను శ్రీవాణీధరణీకాంతలయొక్క-పెంపును ప్రౌఢిమాయును భోగంబును సంభావించుననియర్థము. సంపదలయొక్క అభివృద్ధియును, విద్యాప్రౌఢిమయును, మహాసౌఖ్యమును, తనకు కలుగుచింపకున్నదనిభావము. ఇక్కడ సభేదాధ్యవసాయము. ఇందులో అకటయనునపస్తాభేదమును జెప్పినాడు. అన్యత్రాప్రీతిరతిః అనిలక్షణము.

క॥ నావిసిచతురాస్యుడవగు। దేవచనప్రౌఢిపికు దెరవయికవియో।
గావృత్తికోర్వదే చెదవో వెసబో చెదవో తెలుపుము ల్లంబనినక్॥౧౩౮

టీక॥ నావిని-వసురాజుయీలాగనిపలుకగావిని, చతురాస్యుడవు- అనగా బ్రహ్మవనియర్థము, చతురవాక్యములుగలవాడవనియర్థాంతరము. అనుదేవచనప్రౌఢిని-వాక్ప్రౌఢిమనీకొకయాశ్చర్యాము, తెరవయికవియోగావృత్తికోర్వదు-గిరికాదేవియికమీదవిరహముయొక్క-పునఃప్రాప్తికిసహించజాలదు. వేచెదవో వెసబో చెదవో- ఈలాగున నేవ్యథపెట్టుచున్నావో లేక యింతటరక్షించుచున్నావో, తెలుపుము ల్లంబనినక్-నిమానసమును దెలియజేయుమని నేను పలుకగా.

ఉ॥ నామదిలోనబాయనియనాతరసారతరానురాగచిం। తామయధామయంత్రపరిణాహము హాహము మోహమున్॥
ధీమణిశివచూచితిగదే తగదే జగదేకధన్వ యా। కామునియానసందియము గానను బొంకకఘంబుగైకొనక్॥౧౩౯॥

టీ॥ నామదిలోనబాయని-నామనస్సునందె డెడబాయని- అనారత-నిత్యమైన-సారతర- బలిష్ఠమైన, అనురాగ-ప్రేమతోగూడిన, చింతామయ-చింతరూపమైనధామయంత్ర-ఉక్తిట్రాటియొక్క, పరిణాహము విశాలతమును, (పరిణాహో విశాలతా అనిఅమరము) దాహము, తాపమును- మోహముక్- అపేక్షయును-పుర, ధీమణిస్త్రీరత్నమునై యోమంజువాణి- నీవచూచితిగదే-నీవెకంటివిగదే- కాబట్టి-జగదేకధన్వ-జగత్తులోపలమేటివిలుకాడైన అకామునియాన అనన్యధునితోడు- అందుచేదుపదముఆకబ్బమునకుతద్భవము. సందియముగానను బొంక-సంశయమున్నట్లు గానన్నుగురించి వివరించి- అఘంబుగైకొనక్- పాపమునట్టుకొనటకు-తగదే-నీకుఅర్హముగాదే- అనగాదురవస్థనుజూచియును నాయందుసందేహమున్నట్లుగా బొంక-పాపముగట్టుకొనుటనీకుచితముగాదేయనుట.

ఆ॥ నాతివినుమ నగేంద్రనందనగుణజనా। ధీవగానమనసు గానకుంట।
నెనగునందియముననిన్నాశ్వకోషం। జంధిగడువదెప్పగలిగనేడు॥౧౪౦॥

టీ॥ నాతివిను ఓమంజువాణీవినుము, నగేంద్రనందన కోలాహలపర్వతరాజపుత్రికైనగిరిక-గురుజవాధీవగాన-తల్లిదండ్రులయొక్క అధీనరాలుగనుకను, మనసుగానకుంటక్- ఆగిరికయొక్క-మానసము దెలియకపోవుటవల్లనున్ను- ఎనగు సందియమునక్-అతిశయించుచున్న సందేహమం చేత-ఇన్నాళ్లుశోకజలధిగడుపు- ఇన్నిదినములపర్యంతమునునుయీదుఃఖసముద్రమునీదుచుండగా- తెప్పగలిగనేడు-నేటికినీవనెడుతెప్పసంప్రాప్తమాయెను.

ఉ॥ మన్ననబోటినేటిమనుమాపుమహేంద్రభుజిష్యవచ్చి తా। నన్నియుదెల్పెనింద్రుడునదాశయమాత్మనెరింగిభక్తిసం।
పన్నతబాణిపీడనశుభంబొనగూర్పటకైనగోత్రమున్। గన్నియవేడవచ్చునటకౌతుకసాంద్రమునీంద్రగోటితోక్॥౧౪౧॥

టీక॥ నేటిమునుమాపు-నేటిసాయంకాలమందు, మన్ననబోటి-బహుమానపాత్రురాలైన, మహేంద్రభుజిష్యవచ్చి-మహేంద్రునియొక్క-పరిచారికవచ్చి, తానన్నియుదెల్పెను- తనంతటతానే అన్నివర్తమానములును జెప్పెను, ఏమనిన, ఇంద్రుడును దాశయమాత్మనెరింగి- ఇంద్రుడునాయభిప్రాయము మనస్సునందు దెలుసుకొని, భక్తిసంపన్నతక్- భక్తిసమృద్ధిచేత, పాణిపీడనశుభంబొనగూర్పటకై- పాణిగ్రహణరూపమైనశుభకార్యమును సంఘటనపరచుకొఱకు గాను, కౌతుకసాంద్రమునీంద్రకోటితోక్- సంతోషసమగ్రమైనమునిసమూహముతోగూడ, నగోత్తమునకన్నియవేడవచ్చునట కోలాహలపర్వతశ్రేష్ఠునికన్యనడిగెదమనియుత్తమయున్నాటట, ముందరిపద్యముతో నన్వయము.

క॥ అవల్లనితియ్యనిశుభ। వాచావిభవంబువిన్నవాడనైసుమీ।
వాచాలమదనగుణనా। రాచాన్పటికోర్చివాడప్రాణంబులతోక్॥౧౪౨

టీక॥ అవల్లనితియ్యనిశుభవాచావిభవంబు- శీతలమైనట్టియు మధురమైనట్టియు శుభకరమైనట్టి, ఆ యింద్రపరిచారికపలికినవాగ్వైభవమును. విన్నవాడనైసుమీ- ఆలికించినవాడనైనందువల్లసుమా, వాచాల-మోఁగియుచున్న. మదనగుణ-మన్మథునివింటినారియొక్కయు, నారాచ- బాణపాతముయొక్కయు, అప్పటికి ఆర్భాటమునకు, ప్రాణంబులతోక్-ప్రాణములతోడను, ఓర్చివాడ సహించియున్నాడను,

ఉ॥ ఈశుభవార్తమీచెలియకిప్పుడపోయి యెఱుంగజెప్పి కా। మాశుగపీడితంబులగుప్రాణములూరడిలంగజేయుమో।
పేశలవాణియంచునను బేర్కొనియీమహితాంగుళీయము। ర్వీశుడొసంగివీడ్కొలిపె నేనును వచ్చితినీక్షణంబునక్॥

టీక॥ ఈశుభవార్త శుభకరమైనయీవృత్తాంతము, మీ చెలియకుమగిరికాదేవికి, ఇప్పుడపోయియెఱుంగజెప్పి-ఇప్పుడే వెళ్లి తెలియజెప్పి, కామాశుగపీడితంబులగు- మన్మథబాణములచేత బాధింపబడుచున్న, ప్రాణములు-ఆగిరికయొక్క-ప్రాణములు, ఊరడిలంగజేయుము, పూరటబొందునట్లుగా జేయుము, ఓపేశలవాణి యంచునను బేర్కొని-ఓమంజువాణి యనినన్ను పేరు పిలచి, ఈమహితాంగుళీయమును- ప్రశస్తమైనయీముద్రిక, ఉర్వీశుడొసంగి-వసురాజుయిచ్చి, వీడ్కొలిపెను-పంపించెను, ఏనును వచ్చితినీక్షణంబునక్-ఉక్షణముండే నేనును వచ్చితిని.

చ॥ అనియఖిలంబుదెల్పి రమణాంగుళిముద్రికమంజువాణియి। చ్చినసవలావిలాసమున జేకొనిసైకతశ్యపయోదపద్ధతిం।
దనరగ జేయునేత్రనలినంబులనొత్తుఘటించుచునున్నత। స్తనయుగళీరథాంగములదద్రివిభేజము నేకతంబునక్॥౧౪౪

టీక॥ అనియఖిలంబుదెల్పి-ఈలాగనియావద్వృత్తాంతమును జెప్పి, రమణాంగుళీముద్రిక-ప్రియుడైనవసురాజుయొక్క-

శిఖాయుంగరమును, మంజువాణి యిచ్చిన - మంజువాణి యిచ్చినగాను - నవలా - గిరికాదేవి - , విలాసముననే కొని - శృంగారచేష్టచేత గైకొని. తత్ - రవితేజము - సూర్యప్రభలవంటి ప్రభలుగలయా ముద్రికను - ఏకతంబువలన్ - ఒంటరిపాటున - కైశ్య - కేశ్యబృందమనెడు, (తస్య ప్రందే కైశికం కేశ్యం - అని అమరము.) పయోదపద్ధతిన్ - మేఘమార్గమందు - అనగా నాకాశమునందు. తనరగ జేయు - ఒప్పునట్టుగా జేయును - అనగా మేఘమువంటి కొప్పునందు జేర్చుకొనుననుట. నేత్ర నలినంబులనొత్తు - కమలములవంటి కన్నులనొత్తుకొనును - ఘటించుచున్న స్తనయుగళి రథాంగముల - చక్రవాకములవంటి యున్న తన కుచయుగళమందు హత్తించుకొనును, ముద్రికను రవితేజమని చెప్పినాడు గనుక కైశ్యపయోదపద్ధతియందును - నేత్రకమలములయందును - స్తనచక్రవాకములయందును చేర్చుకొన్నదని చెప్పుట అనుకూల్యమని విచారించవలెను. రవితేజమని చెప్పినందున నే ముందర వర్ణించగల సూర్యోదయము సూచింపబడుచున్నది గనుక ముద్రాలంకారము (సూచ్యార్థసూచనం ముద్రా ప్రకృతార్థపరైః పదైః - అని లక్షణము.) ముద్రికాశబ్దవిశేషణమైన రవితేజము నెడు పదమునకు ఉభయవిధమహతీనాం। అనెడు సూత్రముచేత నపుంసకలింగత్వము సమ్మతమని తెలియవలెను.

ఉ॥ మున్నొకనాఁడు నాత్మజకు ముద్రికపై బతిపేరు చూడదో । చెన్నృపుఁ జూచినట్లనును సిగ్గు తదూర్మిక వ్రేలఁ బూనభా।
గ్యోన్నతిదత్కరగ్రహమహోత్సవమప్పుడె కాంచినట్లు నిం। పొన్నవకాంతి విభ్రమవిశేషససంభ్రమవైభవోన్నతుల్॥

టీ॥ మున్నొకట - ముందుగాను - అన్నగాత్మజకు - ఆగిరికాదేవికి - ముద్రికపై బతిపేరు సూడ - ముద్రికమీదనున్న వసురాజుయొక్క - నామధేయమును జూడగానే - నృపు జూచినట్ల - ఆవసురాజును జూచినట్టుగా - నును సిగ్గు - మృదువైన లజ్జ - తోచెన్ - ఉదయించెను - తదూర్మిక వ్రేలబూన - ఆయుంగరము తనవ్రేల బెట్టుకొనగాను - భాగ్యోన్నతి - భాగ్యాతిశయముచేత, తత్కరగ్రహమహోత్సవమప్పుడె కాంచినట్లు ఆవసురాజుయొక్క - పాణిగ్రహణమహోత్సవమును అప్పుడే పొందినట్టుగా నవకాంతి - నవీనలావణ్యమును, విభ్రమవిశేష - విలాసవిశేషములును - ససంభ్రమవైభవ - ఆదరసమృద్ధితో గూడిన - ఉన్నతుల్ ఔన్నత్యములును, మించెన్ - అతిశయించెను, (సంభ్రమస్సాధ్వసేపిస్యాత్ స్యాద్వే గాదరయోరపి - అని విశ్వము.)

సీ॥ ఒకనాఁడు చూచె బాలిక నిలాపతి యంచు బతియించుదనకుఁ బప్పార్థివేంద్రుఁ।నతివ గోరగ మించె నంగజానలమంచు చలమంచు
చాయవాఁడబల నేచ। నర్వీశుకడకే గెనొకబోటి కొమ్మంచు గొమ్మంచు నతఁడును గురుతొసంగి। చెలియతో దెలిపెఁ దొయ్యాలి
మీఁదితమి యుంచు దమియెంచు మట్టునంత నెబలారి। వచ్చునటవిందునకు నిందువనితవడుగ। నను చుననుచు వయస్యలాద్యంత
మున్నె। యుంగ జెప్పి వవిని మహాభంగ గరిమ। బొంగె జనయిత్రి మిన్నందె భూమిధరము॥ ౧౪౭॥

టీ॥ ఒకనాడు చూచె బాలిక నిలాపతి యంచు - వసురాజొకనాడు గిరికాదేవిని చూచెనని యును - పతియించుదనకు నప్పార్థివేంద్రుడనతివ గోరగ మించెనంగజానలమంచు - తనకు పెనిమిటి యగు నా వసురాజును గిరికాదేవి యిచ్ఛయించగా మన్మథాగ్నియతిశయించెనని యును - అలమంచు చాయవాడబల నేచ నుర్వీశుకడకే గెనొకబోటి కొమ్మంచు - మంచుచాయవాడనగా చంద్రుడు - ఆచంద్రుడు గిరికాదేవిని వేధించగాను వసురాజు సన్నిధానమునకొక బోటికొమ్మ యనగా చెలికత్తె పోయెనని యును. కొమ్మంచు నతడును గురుతొసంగి చెలియతో దెలిపె తొయ్యాలి మీఁదితమియుంచు - పుచ్చుకొమ్మని ఆవసురాజున్ను తనయున్గరమానవాలిచ్చి ఆచెలికత్తెతో గిరికాదేవిమీద తననుండే యనుభిలాషయును దెలియ జెప్పెననియును - తమియించు మట్టునంత నే - రాత్రితుదమట్టగానే - అనగా తెల్లవారగానే - బలారి వచ్చునట విందునకు నిందువనిత నడుగ ననుచు - ఇంద్రుడు విందునకు అనగా అపుడైన వసురాజు నడుగ గిరికాదేవి నడిగెడు నిమిత్తమై యిక్కడికి వచ్చునట యనియును - ఘనుచు వయస్యలు - ననుచు అనగా నెవరు, నెవరుగల గిరిగా సఖులును - ఆద్యంతము ను నెయుంగ జెప్పినవిని - మొదటినుంచి చివరవరకు జరిగిన వృత్తాంతమును దెలియజెప్పగా విని, మహాభంగ గరిమ బొంగె జనయిత్రి - జననియైన గిరికాదేవి తల్లియైన శుక్తిమతి - మహా - ఉత్సవముయొక్క, అభంగ - అవిచ్ఛిన్నమైన - గరిమ అతిశయముచేత - పొంగె, ఉప్పొంగెనని యర్థము, మహాశ్శబ్దము ఇక్కడను త్సవపరంబును అకారాంతంబును - అని విచారించవలెను - మహాతైసతరంగాతిశయముచేత పొంగెనని యర్థాంతరము. మిన్నందె భూమిధరము కోలాహలపర్వతము మిన్నుముట్టెనని యర్థము, గగనపర్యంతౌన్నత్యము గలిగి యుండెనని యర్థాంతరము.

చ॥ అప్పుడరవిందగంధిహృదయాంబుజఖేదమడంపవచ్చితో। రవు రుచిరోనెలంగు వసురాజుకరోర్మిక గాంచి భీతమై।
జపుల విలోచనంబాడవజాలక తారభటాలితో నిశా। ధిపుని బలంబు లేగినగతిన్ రహిఁ బీడెను వాండు చంద్రికల్॥ ౧౪౮॥

టీక॥ అప్పుడు - ఆసమయమందు - అరవిందగంధి - గిరికాదేవియొక్క, హృదయాంబుజ ఖేదమడంపవచ్చి అంబుజమువంటి హృదయముయొక్క - ఖిన్నత్వమును నివారింపవచ్చి - వసురాజుకరోర్మిక - అనగా వసురాజు చేతియుంగరము యని యర్థము, వసువులనగా రశ్ములు - వాటికి రాజుగనుక వసురాజ సూర్యుడును, ఆయన కిరణోర్మికనని యర్థాంతరము. ఈయర్థమందు వూర్మికయాన

గారేఖయని చెప్పవలెను. తరంగము రేఖాకృతియగుట ప్రకటమే కదా. ఇది ప్రకృతశ్లేషము. కాంచి భీతమై చపలవిలోచనంబాడువ జాలక - అనగా గిరికాకేతనివారణార్థమై వచ్చిన రాజుచేతియుంగరమును సూర్యకిరణమును జూచి భయముచేత గిరికాదేవినాక్రమింపజాలక సూర్యోదయము కాగానే వివాహప్రసంగము నాటబ్బనగుచున్నది గనుక సూర్యోదయము గిరికాదేవికానందమగుటచేత సూర్యకిరణప్రసరణమును గిరికాఖేదనివారణముకొఱకువచ్చుటగా వర్ణించినాడు. తారభటాలితో - నక్షత్రసదృశులైన భటులయొక్క - సమూహముతోడనని యర్థము. భటులవంటి నక్షత్రములతోడనని యర్థాంతరము. నిశాధిపుని బలంబు లేగినగతిన్ - చంద్రుడనెడు రాజుయొక్క సైన్యములు తీసిపోయిన వోయన్నట్టుగా - రహిఁ బీడెను పాండుచంద్రికల్ - తెల్లవెన్నెలలు కాంతిహీనములాయెను. ఉత్ప్రేక్షాలంకారము.

మ॥ ఒకనాఁడింద్రుని యంత వేల్పు మదీయోక్తిన్ విడంబించి తా । నొకకాలం బెరిగించ వచ్చి మునిశాపోద్వృత్తి పాలయ్యె మా।
మకశబ్దం బిదియుప్పమేటి మునిసంభావ్య త్రికాలీవిబోధకమై రీతి త్రిభంగిగా మొరసెఁ జెంతం దామ్రచూడౌఘముల్॥

టీ॥ ఒకనాడు ఒకానొక దినమందు - ఇంద్రునియంత వేల్పు - దేవుడైన యింద్రునివంటివాడు - మదీయోక్తిన్ విడంబించి - మాయొక్క శబ్దము ననుకరించి - తానొకకాలం బెరిగించవచ్చి - తానువోకానొకమైన ప్రాతఃకాలమును దెలియజేయవచ్చి - మునిశాపోద్వృత్తి పాలయ్యె - గౌతమునియొక్క - శాపాతిశయస్వాధీనుడాయెను. మామకశబ్దంబిదియుప్పమె - మాయొక్క - శబ్దమిది స్వల్పమా అనగా మహాఘనమైనదనుట. ఏమనిన మునిత్రయ వ్యాకరణశాస్త్రప్రవర్తకులైన - పాణిని కాత్యాయనుడు - పతంజలియనెడు మునిత్రయముచేత - సంభావ్య - ఆదరింపదగిన త్రికాలీ - త్రికాలత్రయమునకు విబోధకము - తెలివిడిపరచునట్టిది - అన్ రీతిన్ అన్నట్లుగానని యర్థము. త్రికాలియనగా హ్రస్వదీర్ఘప్లుతకాలములనుట - చెంతన్ - సమీపమందు - తామ్రచూడౌఘముల్ - కుక్కుటసమూహములు, (కృకవాకుస్తామ్రచూడః కుక్కుటశ్చరణాయుధః - అని అమరము.) త్రిభంగిగా మొరసె - ప్రకారత్రయవిశిష్టముగా ధ్వనిచేసెను, అనగా నింద్రునకొక్కటే కాలము. ఒకమునిచేతనైనను సంభావితమైనదికాదు. తమకు మూడుకాలములును మునిత్రయముచేత సంభావితములైనవన్నట్టుగా కుక్కుటములు మూడు ప్రకారములుగలుగునట్లు మొరసెనని యర్థము - మునిత్రయమును కుక్కుటధ్వనియందున్నట్టి - ఉ - ఊ - ఊ౩ - అనెడి హ్రస్వదీర్ఘప్లుతకాలముననుకరించి అకారాదిస్వరములకు హ్రస్వదీర్ఘప్లుతములను జెప్పినారుగనుక కుక్కుటశబ్దమందు కాలత్రయమును మునిత్రయసంభావ్యమని తెలియవలెను.

క॥ ఆసరినొకకాతరనే । త్రాతిలకముకలికిబలికె ప్రాభాతికశో।
భాతిశయపత్కుశేశయ । నూతనమధుమధురతామనోహరఫణితిన్॥ ౧౫౦॥

టీ॥ ఆసరిన్ - ఆసమయమందు - వొకకాతరనేత్రాతిలకము - స్త్రీలలో శ్రేష్ఠురాలైనయొక చెలికత్తియ - ప్రాభాతిక - ప్రాతఃకాలసంభవమైన - శోభాతిశయ - కాంత్యతిశయము గలిగిన - కుశేశయ - శతపత్రములయందలి - నూతన - నవీనమైన - మధు మకరందముయొక్క, మధురతా - మాధుర్యమువంటి మాధుర్యముచేత - మనోహర - వొప్పిదమైన - ఫణితిన్ - వాగ్వైఖరిచేత, కలికి బలికె - గిరికాదేవినిగూర్చి యొకవాక్యము పలికెను.

మ॥ అమృతాంశుండు నిశాసతిం గలసి శీర్యచ్చంద్రికాగంధశ్రీ। ఘనుఁ డోపుష్కరశయ్యఁ బాసి చనవేళాదూతి తత్కాలసం।
భ్రమసంశీర్ణతరోడుహారమణివారం బేరి తానొక్కచో గుమిగాఁ బోసెనొ నా మినుకుఁ గ్రొన్నె వేగుఁజుక్కం గనుఁగొంటె సఖీ॥

టీ॥ అమృతాంశుండు చంద్రుడనెడు నాయకుడు - ఇక్కడ నేకదేశవివర్తిరూపకము. నిశాసతిం గలసి - రాత్రియనెడు నాయికనుగూడి - శీర్యచ్చంద్రికాగంధశిల్పములతో విశీర్ణమగుచున్న వెన్నెలయనెడు గంధపూతతోడను, శిల్పమనగా రచన. పుష్కరశయ్యఁ బాసిచన ఆకాశమనెడు పానుపు విడిచిపోగా, పుష్కరమనగా నాకాశము. (పుష్కరం పంకజేవ్యోమ్ని పయఃకరికరాగ్రయోః - అని విశ్వము.) వేళాదూతి - ఉషఃకాలమనెడు దూతిక, తత్కాల - సద్యస్కాలమైనదు రతికాలమందలి, సంభ్రమ - సంవేగముచేత, సంశీర్ణతర - మిక్కిలి విశీర్ణములైన ఉడు - నక్షత్రములనెడు, హారమణివారం బేరి - హారమౌక్తికముల నేర్పరచి, తానొక్కచో గుమిగాఁ బోసెనో - తానొకచోట రాశిగా బోసినదో యన్నట్లుగాను - మినుకుఁ గ్రొన్నె - తళుక్కుమని మెరయునట్టి, వేగుఁజుక్కం గంటే - వేగుచుక్కను చూచితివా, చెలి - ఓ గిరికాదేవి యని యర్థము.

మ॥ తొలకుం దూరముపునంటు లేమగువ పొందుం బూర్వపక్షంబున। న్నవు తారాధిపు మద్విభూతి నదిగాకబ్జాదిశోభావరికే।
యవినాభావము నాకు గాకయని చంద్రాపాయవేళం బ్రవీ। పవి పొంపు ద్యుతిపేర జంద్రికశిఖం బ్రాపించెనిత్తెంచితే॥ ౧౫౧॥

టీ॥ తొలకు దూరమునంటు - కలువతీగకు దూరపుస్నేహమని యర్థము. చంద్రునకును కుముదములకును ద్విలక్షయోజనవ్యవధానమని భావము. నంటనెడు పదమునకారాదిస్వరాదియని భ్రమించవలదు. లేమగువ పొందుం బూర్వపక్షంబు నిశాకాంతసంగ

యము పొలుపడ లేనిదని యర్థము, శుక్లపక్షము నందే యోగమని భావము॥ అశ్విన్యాదిరేవత్యంతము లశ్వ్యాదిసూత్రము చేతస ప్తవింశతిసంఖ్య ప్రథమవచ్చినది. వన్నెవత్తా రారుచిమస్విసూనానిరుచియనగా అధికతేజమును గలిగియున్న, అశ్విన్యాదితారలయందలి ఆధిక్యత నాయొక్క సంపదవలనవ్యర్థమైపోవునని యర్థము, వెన్నెలవలన చుక్కలు కాంతిరహితములగుచున్నవని భావము, అదిగాక - అవియును గాక, అబ్జారితో - చంద్రునితోడ, నారికేళ ఫలనిభావము, నాకుంగాక. అవినాభావమనగా నెడతెగనికూటమి. కుముదలతకు రాత్రికిని తారలకును గమనాగమనములు సంభవించవుగనుక నుతనకు సంభవించుచున్నవిగనుకను కుముదలతాదులకవినాభావము లేదనియు నుతనకు గలదనియును తాత్పర్యము. అని ఈలాగని చంద్రాపాయవేళన్ చంద్రుడపాయము నొందిన సమయమందు, చంద్రిక - వెన్నెలయనెడు నాయిక, ప్రదీపవిపాండుద్యుతిపేర - దీపములయొక్క ధవళకాంతియనెడు మిషచేత, శిఖిం బ్రాపించె అగ్నిప్రవేశమాయెను, అనగా సహగమనము చేసెను, ఈ శ్రీంచితే చూచితివా యని యర్థము -

శా॥ తారాసస్యము పండినన్ గగనకేదారంబునం జంద్రికా। నీరం బారగ గోసి తద్రుచిఫలానీకంబు ప్రాతర్మహా।
సీరిగ్రామణి తూరుపెత్తెనదిగో చేదూర్పునం దెల్పుశో। ద్దూరన్యస్తపలాలరాశిక్రియ నింద్రుండే గనెన్సాన్కనై।

టీక॥ తారాసస్యము పండినన్ - నక్షత్రములనెడు వరిపైరు పండుబారగాను, గగనకేదారంబునన్ - ఆకాశమనెడు పరిమడియందు చంద్రికానీరంబారగ - వెన్నెలయనెడు నీరు యెండిపోవగా, కోసి - కోతగోసి, తద్రుచిఫలానీకంబు - ఆనక్షత్రకాంతిపుంజమనెడు ధాన్యరాశిని - ప్రాతర్మహాసీరిగ్రామణి - ప్రాతః ప్రాతఃకాలమనెడు, సీరము నాగా నాగలి, అది గలవాడు సీరి అనగా కాపు, మహాసీరిగ్రామణి యనగా పెద్దకాపు, తూరుపెత్తెనదిగో చేదూర్పునం దెల్పు తూరుపు దిక్కునందు తూర్పారబట్టెనో అన్నట్లు గా తూర్పుదిక్కున తెలుపుగనుపించెను, అనగా తూర్పు తెల్లవారెననుట. తత్ తూర్పాయ అధాన్యరాశిదూర్పుపదూరముగా దీసిన, పలాలరాశిక్రియ - పొట్టురాశియోయన్నట్లు, పలాలోఽస్త్రీ సనిష్పలః అని అమరము. నిన్సాన్కనై కాంతిహీనుడై, ఇంద్రుండు - చంద్రుండు, ఏగా పడమటిదిక్కునకుబోయెను.

మ॥ సిరిసత్త్రామణి యింటికిన్ మగుడి గాజేంతన్ ద్విజారావమాధురి పుణ్యాహము దెల్పుచున్ గుఱితరుల్లో ద్రోణదప్పల్లవో।
దరనీహారజలంబు చిల్కగ సదయుక్తంబౌ టిమైనుండ సంచురథాంగంబు ద్విజాతిగా నగవడైయెచుం దశైనస్పష్టుగన్॥౧౫౨

టీ॥ సిరి - లక్ష్మీదేవి, సత్త్రామణియింటి స్నగుడి రాన్ - విడిచిపెట్టినకమలగృహమునకు తిరిగి రాగా నని యర్థము, ప్రాతఃకాలమందు కమలములు శోభాయుక్తము లౌచు న్నవని భావము. చెంతన్ - సమీపమందు, ద్విజారావమాధురి పుణ్యాహము దెల్పుచున్ - ద్విజశబ్దము బ్రాహ్మణులయందును పక్షులయందును వర్తించుచున్నదిగనుక బ్రాహ్మణమంత్రఘోషమాధుర్యముచేత పుణ్యాహవాచనము చేయుచుండగా నని యర్థము. పక్షికలకలస్వనమాధుర్యము చేత - మనోజ్ఞమైనదినము నుదెల్పుచుననిభా. ఇక్కడ పుణ్యాహమనగా మనోజ్ఞము పుణ్యంమనోజ్ఞే - హితం తథా సుకృతధర్మయోః అనివి. అహముగా దినమును, గురుతరుల్ - పెద్దలైనవారని యర్థము. గొప్పవృక్షములనభా. తరుల్లో ద్రోణద్పల్లవోదర - పుణ్యాహవాచనముకాగా నేయని యర్థము. పక్షులకలకలధ్వనులు సేయనెగా యనిభావము. నటింపల్లవ - హస్తవశము వలన నటించుచున్న చిగురుటాకుల చేత - ఉదరనీహారజలంబు చిల్కగ - కలశోదకమంకలి పుణ్యాహవాచనసంబంధమైన పన్నీరు చిలకరించ గానని యర్థము, వాయువశము చేతనటించుచున్న వృక్షపల్లవముల చేతనుదరగతమైన మంచునీరునుజిలుకరింపగానని భా. రథాంగంబు - చక్రవాకము, ద్విజాతిగానన్ - ద్విజాతియనగా బ్రాహ్మణుడు, బ్రాహ్మణజాతిగను కి. అయుక్తంబౌటిమైనుండసంచు రేవొంటిగా నెదురుపడియుండుటయును చితినాని, అప్పట్టునన్ - ఆలక్ష్మీగృహప్రవేశకాలమందు, గవ్నాయె మూపమైకన్ జోడైనుపడెనని యర్థము చక్రవాకము పక్షిగనుక జన్మద్వయము గలదనియును ప్రాతఃకాలమున నాడుపక్షితో గూడెననియును భా. యనగా ప్రాతఃకాలమందు సరోవరకమలములు వికాసము నొందెననియును సరోవరతీరములయందు నిగోపృశ్యములైనున్న పక్షిసమూహముకలకలధ్వనులు జేసెననియు వసంతతాపజలంబు చిమ్మియా వృక్షపల్లవములవల్ల నుంచిమంచుబిందువు కమలము మీద బడి సరిం చేననియును జక్రవాకములు రాత్రియెల్ల నెడబాసి యుండి యిప్పుడు తిరుగా జోడుగూడెననియును తా॥ చ॥ ఎలమిమనోజలబ్ధుడై యుంచిన జక్కవదీము పెంటిపే। రెలుగున బిల్చిచూడ్కి గదియించి యెదుర్కొని

మేనుమేను నిశ్చలగుణసంగతిం బెనచి చక్రము దామర తెంకి జేర్పద। తక్కలకలశంకబోలె విహంగంబులు పీడె కులాయకూటముల్॥

టీ॥ ఎలమిన్ - ఉత్సాహము చేత, మనోజలబ్ధుడు - మన్మథుడనెడు కిరాతుడు, వినయుంచిన పొందించిన, జక్కవదీము పెంటి - దీమనగా నొకజాతి పక్షులను మోహపెట్టెడుకొఱకు దజ్జాతిస్త్రీపక్షినున్నియుందులోనూరులొడ్డియుంచెడు బోను పెట్టెకు జేరుగను కజక్రవాకియనెడు దీము పెంటి - పేరెలుగున బిల్చి - పెద్దయెలుగు జేత బిలిచి - చూడ్కి గదియించి - ఆలాగున బిలువబడి వచ్చినట్టి ప్రియుని ఉన్మత్తుండుగా జేసికిపి - ఎదుర్కొని - అభిముఖమై నిలిచి - ఈమూడుచోట్లను ప్రకృతా ప్రకృత సాధారణమని విచారింపవల

యును - మేనుమేను నిశ్చలగుణసంగతిం బెనచి - శరీరములు రెండును నిశ్చలత్వసంగతియనెడు నిశ్చలసూత్రసంగతి జేత బెనవైచి - చక్రము - చక్రవాకమును - తామర తెంకి జేర్పన్ - తామరయనెడు నివాసస్థానమును జేర్పగా నని యర్థము. ఈ యర్థమందు జక్రమనెడు పదమునందలి ద్వితీయకు బ్రథమ వచ్చినదిగనుక దామరయనెడు పదమునందలి మొదటి తకారము నకు దకారాదేశము నకు వచ్చినది - దామరయనగా నురుగట్టిన త్రాడు గనుక దామర తెంకి జేర్పగా నేయని యర్థాంతరము॥ తక్కలకలశంకబోలెన్ - అయ్యరిలోబడినపక్షి యొక్క కలకలమనెడు సందేహము జేతవలెను, విహంగంబులు - పక్షులు - కులాయకూటములు నివాసస్థానములైన గూళ్ళను, వీడెన్ - విడిచి పెట్టెను - కులాయో నీడమస్త్రియాం అని అ॥ అనగా ప్రాతఃకాలము కాగానే రాత్రి చక్రవాకము - నెడబాసియున్న చక్రవాకి మెలుగిచ్చి పిలిచి రాగా నే చూచి యెదురుకొని తన శరీరము దాని శరీరముతో బెనచికొని నివాసస్థానమైన తామరకు బ్రవేశించె ననియును సమస్త పక్షిజాతములును నాహారార్థము గూళ్ళు విడిచి పోయెననియును నర్థము, తెంకియను పదమిచట దకారాదియే కానిటకారాది కాదు ఇందుకు బ్రయోగము॥ ఉ॥ తెంకులు వేదనమ్ము రఘుపతీశర గొంగ్రతి వజ్రపంజరా । అని వజ్రపంజర శతకమునందు॥

ఉ॥ పంచశిలీముఖుం డుతుదబాణమునన్ జగమెల్ల గెల్చియ। భ్యంచితపుష్పవృష్టి మరుదావళినింపగ నిప్పకల్గెము!
ద్రించిన జాడదెల్పెసు పతీమధుపంబు పరిచ్ఛదచ్ఛటా । కంచుకిముత్పలంబు తుదకచ్చవజిక్కి యచంచలాకృతిన్॥

టీ॥ పంచశిలీముఖుండు - అయిదుబాణములుగలమన్మథుడు - తుదబాణమునన్ - అనగా అరవిందమశోకంచ చూతంచ నవమల్లికా - నీలోత్పలంచ పంచైతే పంచబాణస్య సాయకాః॥ అనియున్నదిగనుక దుదబాణమనగా నీలోత్పలము - ఇంతియ కాక మన్మథుడరవిందము మొదలైన మీది నాలుగు బాణములను బ్రయోగించినమీదట బ్రయోగించెడు బాణము గనుక దుదబాణమన్నాడని తెలియవలెను ఇందుకు బద్యము॥ క॥ కూడుడిగించునశోకము। వాడించును మన్ననిరివివర్ణత జేయుం। జూడగ బాతము తబ్బుల్। చోతించుం గమ్మి చంపజాచుంగలువల్॥ అని చెప్పబడియున్నదిగనుక సర్వజ్ఞుడయిన యమరకోశకారుడును నీయభిప్రాయము చేత నీలోత్పలమును దుదను జెప్పినాడు. కాబట్టి యట్టి నీలోత్పలబాణము చేత జగమెల్ల గెల్చి అనగా రాత్రియందు జేతనుద్రేకంబును రాత్రియందే నల్లగలువలకు వికాసంబును గనుక నల్లగలువల జేతనే ప్రపంచమునంత జయించి అభ్యంచితపుష్పవృష్టి మరుదావళి నింపగన్ - సురుచ్చబ్దము దేవతలయందును వాయువులందును వర్తించును. మరుతౌ పవనామరౌ - అని అ॥ మిక్కిలియొప్పుచున్న పుష్పవర్షమును దేవతాశ్రేణి గురిపింపగానని యర్థము, వాయువులు పువ్వులు రాగల్పగానని భావము॥ ఇప్పుడు - ఈసమయమందు - మధుపంబు - తుమ్మెద - ఉపరిచ్ఛదచ్ఛటా - పైనున్న పత్రస్తోమము జేత - కంచుకిత - ఆచ్ఛాదింపబడిన - ఉత్పలంబు - నల్లగలువయొక్క, తుదకచ్చవజిక్కి, చివరతేకులకప్పులో జిక్కబడి, అనగా గొంతదేహము పయికిగనుపించునట్టులుగా జివరనుజిక్కి - కొన్నదై, అచంచలాకృతిన్ - చలింపని దేహమునుతోడ, అట్లు ముద్రించిన జాడదెల్పెన్ - నీలోత్పలబాణపుటలుగు మీదసికా చేసినరీతిని తెలియజేసెనని యర్థము. ఇక్కడ పైనున్న పత్రస్తోమము చేత నాచ్ఛాదితమైనదనియుత్ప్రేక్షాపరమైనయర్థము. ఉపరిభాగమందువస్త్రచ్ఛటాచ్ఛాదితమని బాణ నయర్థము, ఛదశబ్దము వస్త్రపరమయినందుకు॥ ఇభేచ్ఛరాజి వచ్చదః॥ అని కాళిదాసప్రయోగము.

ఉ॥ తమ్మిపతంగపత్నితమిదాల్చిన పాండురకోరకాండకముల్ । గ్రమ్మినిమీలితచ్ఛదపరంపర జేప్రసవాప్తివేళ రా।
నిమ్ముగ వానినొయ్యనవిరియించినహేతుగుణాప్తిపాంథవర్గమ్ములనేచుతేటిపిలుకల్వెడలెన్ సహజాసితచ్ఛవిన్॥

టీ॥ తమ్మి - పద్మలతయనెడు, పతంగపత్ని - పతంగశబ్దము పక్షియందును సూర్యునియందును వర్తించుచున్నదిగనుక బక్షికాంతయని అర్థము॥ సూర్యపత్నియని భావము॥ తమి దాల్చిన - రాత్రియందు బెట్టిన - రజనీతమీ - అని అ॥ పాండురకోరకాండములు, తెల్లని ముగ్గలనెడు గ్రుడ్లు మీలితచ్ఛదపరంపర జేన్ - ముకుళితపత్రపరంపరయనెడు - నాకుంచిత - పక్షిపరంపర చేత, గ్రమ్మి, పొదిగి ప్రసవాప్తివేళ రాన్ - వికసించి పుష్పములయ్యెడు సమయమనెడు ప్రసవకాలము రాగానే, అనగా గ్రుడ్లు పవియించునట్టి కాలము రాగానే॥ స్యాదుత్పాతే ఫలే పుష్పే ప్రసవో గర్భమోచనే - అని వి॥ ఇమ్ముగన్ - యుక్తముగా, వానినొయ్య విరియించినన్ - ఆమొగ్గలను వికసింపజేయగానని పద్మలతాపరమైనయర్థము. గ్రుడ్లను ముక్కుతో బొడిచి యనియుంపగానని పక్షిపరమైనయర్థము. ఉభయత్రయభేదాధ్యవసాయము. హేతుగుణాప్తి హేతువైన రాత్రియొక్క గుణప్రాప్తి చేత, పాంథవర్గముల నేచు - విరహిజనసమూహములను వ్యథపెట్టునట్టి, తేటిపిలుకలు - తుమ్మెదలనెడుపిల్లలు, సహజాసితచ్ఛవిన్ - స్వభావసిద్ధమయిన నీలకాంతితోడ, వెడలెన్ - బయలుదేరెను, రూపకాలంకారము. ఇక్కడ రాతికారణము నురాత్రియందు బెట్టినకోరకాండములవలన బుట్టిన తేటిపిలుకలకార్యములునవుచున్నవిగనుక, కారణగుణాహికార్యగుణావారంభతే॥ అనెడు న్యాయము జేతగారణమగు రాత్రియొక్క గుణములయిన పాంథవర్గబాధకత్వమును నసితచ్ఛవియును గార్యములైన తేటిపిలుకలయందుగనుపడియెనని యెరుంగుదివ

చ॥ సమయమహాక్షణబోధగుణశాలి మహోదయభూమిభృద్వతం। సమునకు ప్రాగ్వధూటి యెజక్రహితుండన శేషదేవ

తాం। శమునగు సూనునిన్ స్తవించి సాంధ్యమహోమమయ హోమమవహ్నిన్ దీప్తముగనొనర్చె దారచరుభక్తశతాహుతిపూర్వకంబుగాన్॥ టీ॥ సమయుషర్బుధ్ - ప్రాతఃకాలమనెడు ఋషీశ్వరుడు - ఆయన యెట్టివాడనిన - బోధగుణశాలి - మేలుకొనుటయనెడు పరిజ్ఞానము చేత నొప్పుచున్నవాడు, ఆ యుసమదమహో యుభూమిభృద్వంతనముచున్ - మహత్త్వయుదయగిరీంద్రమనెడు మహాభ్యుదయముగల రాజశ్రేష్ఠునకు, (ఉదయాస్తుపృథూన్పూర్వపర్వతేవ సముచ్ఛ్రితా - అని - మే.) (భూభృద్భూమిధరే నృపే అని - అ) ప్రాగ్వధూటియెడన్ - పూర్వదిశ యనెడు సధర్మపత్నియందు - చక్రహితుండున్ - చక్రవాకహితుడును - అశేషదేవతాంశమునగు - సమస్తదేవతాత్మకుడునైన - సూనునిన్ సూర్యుడనెడు - చక్రహితుండును - రాష్ట్రహితుండును అశేషదేవతాంశమునగు - అష్టదిక్పాలకాంశమునైన - సూనునిన్ - కుమారుని - తలత - సంకల్పించి - ఇకరుడనభేదాధ్యవసాయము. సూనుశబ్దమునకు (సూనఃపుత్రేనుజే రవౌ - అని - వి.) సూర్యుడు సమస్తదేవతాత్మకుడన్నందుకు - నాదిత్యహృదయమందు (ఏష బ్రహ్మా చ విష్ణుశ్చ శివస్స్కందః ప్రజాపతిః। మహేన్ద్రో ధనదః కాలో యమస్సోమో హ్యపాంపతిః। అని చెప్పబడియున్నది.) రాజకుమారుడష్టదిక్పాలకాంశమన్నందుకు (అష్టాభిర్లోకపాలానాం మాత్రాభిర్నిర్మితో నృపః। అని చెప్పబడియున్నది. సాంధ్యము హోమమయహోమమవహ్ని - ప్రాతస్సంధ్యారాగమనెడు హోమాగ్నిని - తారచరుభక్తశతాహుతిపూర్వకంబుగాన్ - తార - నక్షత్రములనెడు - చరుభక్తశతాహుతిపూర్వకంబుగాన్ హోమయోగ్యపక్వాన్నభాగశతాహుతిపూర్వకముగాను దీప్తముగనొనర్చెన్ ప్రకాశమానమగునట్లుగా జేసెను భక్తమనగా జేసెను - భక్తమనగా అన్నము, (భిస్సాస్త్రీ భక్తమంధోన్నమ్ - అని - అ.) అనగా మేలుకొనుటయనెడు పరిజ్ఞానము చేతనొప్పుచున్న ప్రాతఃకాలమనెడు ఋషీశ్వరుడు. మహత్త్వయుదయాచలేంద్రమనెడు మహాభ్యుదయముగల రాజశ్రేష్ఠునకు ప్రాగ్దిశయనెడు ధర్మపత్నియందు జక్రవాకహితుడును - సమస్తదేవతాత్మకుడునునైన సూర్యుడనెడు రాష్ట్రహితుడును - అష్టదిక్పాలకాంశమునునైన కుమారుడు గలుగునట్లుగా సంకల్పించి సంధ్యారాగమనెడు హోమాగ్నిని - నక్షత్రములనెడు హోమయోగ్యపక్వాన్నభాగశతాహుతిపూర్వకముగా ప్రకాశమానమగునట్లు చేసెను, అనగా చక్రకామేష్టి హోమమును జేసెనని తాత్పర్యము.

మ॥ కుముదాధారవిహారములన్ - మలకన్నో జాలకంభోజగేహము ముయాయం దెలుపింతు వే
గననివా మా లోకమున్నాటియా । సమయోపేంద్రుడు దక్షిణాక్షి దెలచెన్ సంతజారా
గానుబంధముతో నా విధుడే గబొద్దువాడి చెన్ బంధూకబంధుచ్ఛవిన్॥ ౧౩౬॥

టీ॥ కుముదాధారవిహారములు - కుశబ్దము భూమియందు వర్తించుచున్నదిగనుక సర్వసిద్ధమైన భూదేవియొక్క - ప్రీతికాధారములైనవిహారములనియర్థము. (గోత్రా కుః పృథివీ పృథ్వీ అని - అ.) కుముదములకనగా కలువలకాధారములైనవిహారములని భావము. కమల - లక్ష్మీదేవికిన్ నోజాలక - చూడజాలక - అనగా జూచియోర్వలేకయనుట. అంభోజగేహము మూయన్ - తామర యింటివాకిలి మూయుగా నోయనర్థము, రాత్రియందు దామరలుముకుళించుచున్నవని భావము. ఆ సమయోపేంద్రుడు - ప్రాతఃకాలమనెడు శ్రీమహావిష్ణువు, నా మా లోకమున్నాటి ఎడమకన్నుమూసి - సంజాత - పుట్టిన - రాగానుబంధముతోన్ - యెడతెగనియనురాగముతోడ, దక్షిణాక్షి దెలచెన్ - కుడికన్నుదెలచినవాడాయెనో - నాన్ - అన్నట్టుగా, విధుడే గెన్ - చంద్రుడసంగతుడాయెను, బంధూకబంధుచ్ఛవిన్ - బంధూకమనగా మంకెనపువ్వుగనుక దానితో సమానమైననీలకాంతితోడ, ప్రొద్దుపొడిచెన్ - సూర్యుడుదయించెను - అనగా ననురాగయుక్తమైన కుడికన్ను దెలచెనోయన్నట్టుగా మంకెనపువ్వుతో సమానమైనయరుణకాంతితో సూర్యుడుదయించెనని తెలియవలయును. దృష్టికీ సీవనురాగయుక్తత్వము ప్రతాపరుద్రీయమందు జెప్పబడినది, కారణాన్నాపనేత్రద్వంద్వనిరాగతరంగితాలగ్నాకల్హారమాలేవవధ్వాస్తుంగకుచద్వయే॥ అని తెలియవలెను.

శా॥ చామీకరచారుగాత్రి నినుగోత్రోత్తంసమున్ వేడినే। డా చేదీక్షితిపాలశేఖరునితో హత్తింపగా వచ్చు త
త్ప్రాచీభర్తను బట్టు పట్టుగొడుగైభానుండు దోపం ప్రభా। వీచుల్ గద్దరత్నగుచ్ఛములు దీపింబాల్పె బ్రాంతంబునన్॥

టీక॥ ఓ చామీకరచారుగాత్రి - చామీకరమనగా బంగారము, (చామీకరం జాతరూపం మహారజతకాంచనే అని అర్థము.) బంగారువలెచాలమంచి అనగా బంగారపుకణికవంటి దేహముగల యోగిరికాదేవి, నినుగోత్రోత్తంసమున్వేడి - నినువసురాజకోలాహలుని యాచించి, నేడు - ఈదినమందు, ఆ చేదీక్షితిపాలశేఖరునితో హత్తింపగావచ్చు - చేదిదేశాధీశ్వరశ్రేష్ఠుడైన యా వసురాజుతో గూర్పుటకై వచ్చుచున్న. తత్ప్రాచీభర్తన్ - పూర్వదిశానాథుడైన యాయింద్రునకు, ఇదిసాభిప్రాయ విశేషణము. పట్టు - పట్టిన - పట్టుగొడుగై - ఎఱ్ఱపట్టుగొడుగోయన్నట్టుగానున్నవాడై, భానుండుదోపన్ సూర్యుడుగనపింపగా - ప్రభావీచులు - తరంగపాయములైనయరుణకాంతులు - ప్రాంతంబునన్ - సమీపమునందు - గద్దరత్నగుచ్ఛములు దీపించి బొల్పెన్ - ఆ సూర్యుడనెడు గొడుగునంటియున్న కెంపుమణులగుత్తులవలె నే ప్రకాశించెను.

క॥ అవిపిన్నవించుటయుగొ ప్రోన్నవపానుపుడిగ్గి ప్రసన్నవలినాననదా।
నఘుదినాననకృత్యాను। లోనరించి గురున్ భజించియు దేన్ బ్రీతిన్॥ ౧౬౧

టీక॥ అవిపిన్నవించుటయున్ - యీలాగని చెలికత్తె విజ్ఞాపనము సేయగా, ప్రోన్నవపానుపుడిగి - పుష్పశయ్యదిగి దిగి, ప్రసన్నవలినానన - వికాసయుక్తమైన పద్మమువంటి ముఖముగల గిరికాదేవి, తాన్ తాను, అనఘదినాననకృత్యములొనరించి అనఘదోషరహితమైన, దినాననమనగా నహస్సుఖము. అనగా ప్రాతఃకాలముగనుక ప్రాతఃకాలకృత్యములు జరిగించి - అనగా ముఖప్రక్షాళనాదికార్యములు నిర్వర్తించి - గురున్ భజించి - తండ్రియైన కోలాహలుని సేవించి, ఉండెన్ ప్రీతిన్ - సంతోషముతోనుండెను.

మ॥ అపరీభూతజయంతకంతుసుకుమారాకారరాకారజ। న్యధికోత్రేజితరాజబింబరుచిధారాధారరాధారమ
ణ్యాదినాథాంఘ్రిసరోరుహద్వితయసేవాచారవాచారమా। మధురాశేషవిశేషభూషితసుధీమందారమందారతా॥

టీక॥ అపరీభూత - తిరస్కృతులైన, జయంత ఇంద్రునికుమారుడైన జయంతుడును, కంతు - మన్మథుడునుగల, సుకుమారాకారుములైన, ఆకారరూపములుగలవాడా. రాకారజనీ - పూర్ణిమరాత్రిచేత, అధికోత్రేజిత - అత్యంతమగునట్టులుగా ప్రకాశింపజేయబడిన, రాజబింబ - చంద్రబింబముయొక్క, రుచిధారా - కాంతిప్రవాహములవంటి లావణ్యధారలకు, ఆధార - ఆస్పదమైనవాడా అనగా జంద్రబింబమందలి లావణ్యమువంటి లావణ్యముగలవాడనుట. రాధారమణీ - రాధికాదేవియొక్క, అధినాథ - ప్రాణనాథుడైన శ్రీకృష్ణస్వామియొక్క, అంఘ్రిసరోరుహద్వితయసేవా - పాదారవిందద్వయసేవయే - ఆచార - ఆచరణముగాగలవాడా, వాచారమా - వచోలక్ష్మియొక్క - మధుర - మనోహరములైన అశేషవిశేషసమస్తవిశేషములచేత, భూషిత - అలంకృతులైన, సుధీ - విద్వాంసులకు, మందార - మందారమనెడు దేవతావృక్షమైనవాడా. అనగా వారియొక్క వాంఛితార్థములనిచ్చెడువాడవనుట. మందారతా - మంద - అల్పములయందు, అరతా - ఆసక్తిలేనివాడా, అనియాశ్వాసాంతమందు కృతిపతిసంబోధనము. ఈ పద్యమంత్యప్రాసాదిచిత్రవర్ణస్థితియుక్తముగ జెప్పంబడినది.

క॥ అబ్రాశిధీరధీరచి। తబ్రాహ్మీధవవివేకతరుణచరణభా।
గిద్రామరశరణసకలక। కుబ్రామాభరణకరణగుణసంభరణా॥

టీ॥ అబ్రాశి - జలరాశివలె అనగా సముద్రునివలె ధీర - లోనికనివాడా అనగా గంభీరుడవైనవాడా యనుట. ధీర స్వకీయమైన బుద్ధిచేత - రచిత - విరచితమైన - బ్రాహ్మీధవ - బ్రహ్మయొక్క, వివేక - యుక్తాయుక్తపరిజ్ఞానముగలవాడా - అనగా వివేకమునందు బ్రహ్మసమానుడాయనుట. తరుణచరణభాక్ - కోమలములైన పాదములనుబొందిన అనగా బాదబ్రణతుడైన - ఇబ్రామ - ఇబరామనెడు రాజునకు - శరణ - రక్షకుడవైనవాడా - సకల - సమస్తమైన - కకుబ్రామా - దిక్కాంతలకు - ఆభరణకరణ - అలంకారకరణములైన గుణ - గుణములను - సంభరణ - భరించినవాడా అనిసంబోధనము. కకుప్శబ్దము - దిగ్వాచకము - దిశస్తుకకుభః కాష్ఠాః అనియమరము.

మాలినీవృత్తము॥ పరిచితకరహాటీ ప్రాప్తకర్పూరవీటీ। విరుతకటకలాటీ విశ్రుతస్వర్ణశాటీ।
స్థిరవిజయకిరీటీ తిమ్మమాగర్భమేటీ। వరమణినిభ దాటీ వల్గుధారాటఘోటీ॥ ౧౪౧॥

టీ॥ పరిచిత - పరిచితురాలైన - కరహాటీ - కరహాటదేశస్త్రీచేత - ప్రాప్త - పొందబడిన - కర్పూరవీటీ కర్పూరతాంబూలము గలవాడా - విరుతకటక - ఝుంఝుంకారముగలకంకణములుగలిగిన - లాటీ లాటదేశస్త్రీచేత - విశ్రుత - తెలియబడిన - స్వర్ణశాటీ తదీయోత్తరీయసువర్ణశాటిగలవాడా - స్థిరవిజయకిరీటి స్థిరమైనవిజయముందర్జునుడవైనవాడా - తిమ్మమాగర్భమేటీవరమణినిభ - తిమ్మాంబయొక్క గర్భమనెడు షుక్తికి మాణిక్యమువంటివాడా - ధాటీవల్గుధారాటఘోటీ ధాటీ - దాటవెళ్లుటయందు - వల్గు - మనోహరములైనదియు - ధారా - అశ్వగతిపంచకముచేత - అట - సంచరించినదియునగు - ఘోటీ - గుఱ్ఱములు గలవాడా - లేక - ధారాట - ధారాదేశసంభవములైన - ఘోటీ - ఆడుగుఱ్ఱములు గలవాడా - అనగా మాదువానుగుఱ్ఱములుగలవాడాయనుట - ధారాశబ్దము దేశవాచకమైనందుకు నాముక్తమాల్యదయందు ప్రయోగము. బాహ్లీకపారసీకశకధారాట్టఘోటానామన్ అని చెప్పబడియున్నది. యీవృత్తవష్టాత్యప్రాసయుక్తముగా జెప్పంబడియెను. యీమాలినీవృత్తమునకు ననమయయగణములుండవయు. తొమ్మిదవయక్షరము యతిస్థానము. ఇది పదిహేనవ ఛందంబగు నతిశక్వరియందలిది.

గద్య. ఇది శ్రీమద్రామచంద్ర చరణారవింద వందన పవన నందన ప్రసాద సమాసాదిత సంస్కృతాంధ్ర భాషా సామ్రాజ్య సర్వంకష చతుర్విధ కవితా నిర్వాహక సాహిత్య రసపోషణ రామరాజ భూషణ ప్రణీతంబైన వసుచరిత్రంబను మహాప్రబంధంబునందు జతుర్థాశ్వాసము సంపూర్ణము.

శ్రీరస్తు.

వసుచరిత్ర - సవ్యాఖ్యానము. పంచమాశ్వాసము.

శ్రీ. సదృశ వేంకటాంబా। భాసురలాక్షాంఘ్రిశంఖపద్మశుభాంక। ప్రాసాదకేళిరసిక। ధీసన్నుతగుణనికాయ తిరుమలరాయా॥

టీక॥ శ్రీసదృశ - లక్ష్మీసమానురాలైన, వేంకటాంబా - వెంగళమ్మయొక్క, భాసుర - ప్రకాశమానమైన, లాక్షా - లత్తుకచే నరంజింపబడిన, అంఘ్రి - పాదములయందలి, శంఖపద్మ - శంఖములను పద్మములను సూచనసేయుచున్న, శుభాంక - శుభచిహ్నములుగల, అనగా నట్టివిశంకపద్మరంగవల్లికలచేత, అనగా ముగ్గులచేతనలంకరింపబడిన దానివలెనున్న ప్రాసాద - మేడయందలి, కేళీ - క్రీడయందు, రసిక - రసికుడయినవాడా, ఇక్కడ వస్తువుచేతనలంకారధ్వని, సుధీ విద్వాంసులచేత, సన్నుత - స్తోత్రముచేయబడిన, గుణనికాయ సుగుణసమూహముగలవాడా, తిరుమలరాయ - అని యీయాశ్వాసాదియందు కృతిపతియొక్క సంబోధనము, ఈపద్యమును ప్రాసముగలుగఁ జెప్పంబడియె॥

తే-గీ॥ యవధరింపుము శౌనకాద్యఖిలసన్మునీంద్రులకు రోమహర్షణి యిట్టులనియె।
నాత్మకన్యోపలాలనాయత్తహృదయుఁడై రామాహార్యసుతుఁడున్నయవసరమున॥ ౨॥

టీక॥ యవధరింపుము - చిత్తగింపుము, శౌనకాద్యఖిలసన్మునీంద్రులకున్ శౌనకుఁడు మొదలైన సమస్తమునిశ్రేష్ఠులకును, రోమహర్షణి - రోమహర్షణపుత్రుఁడైన సూతుఁడు - ఇట్టులనియెన్ - ఈలాగనిపలికెను, హిమాహార్యసుతుఁడు - హిమవత్పర్వతకుమారుఁడైన కోలాహలుఁడు, ఆత్మకన్యా - తనకూతురైన గిరికాదేవియొక్క, ఉపలాలన - గారవించుటయందు, ఆయత్త - ఆయత్తమైన, హృదయుఁడై, చిత్తముగలవాఁడై, ఉన్నయవసరమునన్ - ఉన్నసమయమందు - ఈపద్యమునకు ముందరిపద్యముతో నన్వయము.

సీ॥ తొలుదొల్త పారిజాతలతాంతమాలికాపవనంబు ఘుమ్మనఁబరిమళించె। నావెనక నాకాండికాభ్రగర్జార్భటి బుభుదుం
దుభుల్ఘుల్లుఘుల్లుమనియె। నాపిమ్మట వియచ్చరీపాణివల్లకీగుంభస్వరంబులు ఘుమ్మనియె। నాపిదప నఖండమయిదం
డమైవాకట దివ్యతేజము ధగద్ధగ వెలింగె। జదరనొక్కకొంతసేపునకది విమానపఙ్క్తియనియు నేరుదిక్పాలురనియు ము
నులనియు లేఖభామినులనియు నవనిగలజనులకద్భుతంబుగాననయ్యె॥ ౩

టీక॥ తొలుదొల్త - ముందుముందుగా, పారిజాతలతాంతమాలికాపవనంబు - పారిజాతపుష్పమాలికలయొక్క సంబంధముగలవాయువు, ఘుమ్మనఁబరిమళించెన్ ఘుమ్మనివాసనగొలిపెను, ఆవెనకన్ - ఆతరువాతను, ఆకాండిక - అకాలసంభవమైన - అభ్ర - మేఘముయొక్క, గర్జార్భటి డుముల యార్భటమువంటి యార్భటములచేత, బుభుదుందుభులు - దేవదుందుభులు, ఘుల్లుఘుల్లుమనియెన్ - ఘుల్లుఘుల్లుమని మ్రోసెను, ఆపిమ్మట - ఆవెనుకను, వియచ్చరీ - దేవతాస్త్రీలయొక్క, పాణిహస్తములయందలి, వల్లకీ - వీణలవల్ల, గుంభకల్పితములైన, స్వరంబులు - షడ్జపంచమాదిస్వరములు, ఘుమ్మనియెన్ - ఘుమ్మనివినబడియెను, ఆపిదపన్ - ఆపిమ్మట అఖండమై, అవిచ్ఛిన్నమై, దండమైన్ - బలమైనట్టుగాను, వాకట దివ్యతేజము - ఒకానొక దివ్యతేజస్సు ధగద్ధగ వెలింగె - ధగధగయని ప్రకాశించెను, చదలన్ ఒకకొంతసేపునకు ఆకాశమందు గొంతసేపటికిని, ఇదివిమానపఙ్క్తి - యనియును - ఇదివిమానశ్రేణియనియును, రుదిక్పాలురనియు - వీరుదిక్పాలకులనియును, మునులనియు - వీరుమునులనియును, లేఖభామినులనియును - వీరు దేవతాస్త్రీలనియును, అవనిగలజనులకు - భూలోకమందుండెడిజనులకు, అద్భుతంబుగా గానవయ్యె ఆశ్చర్యమౌనట్టుగా గానవచ్చెను.

క॥ హరిముఖహరిదీశానులు। హరిహయసామజవిమానహరిహరిణాక్షీ।
హరిముఖముఖులును దోపగ। హరిహరియంబరముచిత్రితమై విలసిల్లెన్॥ ౪

టీక॥ హరిముఖ - ఇంద్రుఁడు మొదలైన, హరిదీశానులు - దిక్పతులును, హరిహయ - దేవేంద్రునియొక్క, సామజమును, అనగా నైరావతగజమును, విమాన - విమానమును, హరి - గుఱ్ఱమును, అనగా నుచ్చైశ్శ్రవమును, హరిణాక్షీ అప్సరసలును, హరిముఖ అశ్వముఖులైన గంధర్వులును ముఖులును - మొదలుగాగలవారందఱును, తోపగ - కనుపడగాను, హరిహరి - అనగా ఆశ్చర్యపూర్వకమైన హరిస్మరణ, అంబరము - ఆకాశము చిత్రమై విలసిల్లెన్ - చిత్రరూపువ్రాయబడిన దానివలెనున్నదై ప్రకాశించెను. హరిశబ్దమునకు హరిర్వాతార్కచంద్రేంద్రయమోపేంద్రమరీచిషు। సింహాశ్వకపిభేకాహిశుకలోకాంతరేషుచ అనినిర్వము.

మ॥ ప్రబలాకారముతో గిరీశశిరముం బ్రాపింపపెన్నాగ్రనాగబెడంగవ్యాజనాపవాదమిదియుక్తంబౌనె నాకుంచుదా।
నబలాకారము బూనిసయ్యనగిరీశావాప్తికిం వచ్చెన। వ్విబుధేంద్రాపదపద్మపాదపదవీవిన్యస్తభృంగాక్షియై॥ ౫

టీక॥ ప్రబలాకారముతో - ప్రబలమైనరూపముతోడను, గిరీశశిరము బ్రాపింపన్ - కైలాసాధీశ్వరుఁడైన శివునియొక్క తలపైకెక్కినందున పెన్నాగ్రనాగబెడంగు వ్యాజనాపవాదము, 'పెద్దతొగలున్నగాధూర్తస్త్రీ'యనునట్లుగా జనసిందఅతిశయించెను,

ఇది ఈజనసింద - యుక్తంబౌనె నాకుంచు - నాకుతగునాయని - తాను అబలాకారముబూని - ప్రబలముగానియల్పాకారమును హించి - చయ్యన - శీఘ్రముగాను - గిరీశావాప్తికిన్వచ్చెను - గిరీశుఁడుండుటకువచ్చెననియర్థము, స్త్రీరూపముదాల్చి పర్వతుఁడైనకోలాహలునిచేరవచ్చెననిభావము. ఎవ్వరనిన అవ్విబుధేంద్రాపగ - ఆదేవనదియైనగంగానాకాశగంగ యేలాగువచ్చెననిన - పద్మపదపదవీవిన్యస్తభృంగాక్షియై - పద్మసదృశమైనపాదపద్ధతియందుంచబడినభృంగసమాననేత్రములుగలదై యనిస్త్రీపరమైనది.

సీ॥ తవిలియర్ధవులాయితమునజోడని జూపునోజఁ జేజేరాచతేజిడిగియె। దులకించు మొనవ్రేలదలవంచుకొన్ననన్నెయమీఱ వే
ల్పుగన్నియలుడిగిరి। కరఘూతపతబద్ధఘటకొమ్ముగొనజిమ్ముతమిదోసెడొగ్గి చౌదంతిడిగియె। రేచకాభ్యాసను సూచనా
స్మితచాతురిజేసి బాసవాల్గూరలుడిగిరి। గిరిగురుశ్చేదిముఖవియచ్చరుతయుచిత। గమనకథనకటాక్షరేఖాగుణములు।
వెంబడి వదివ్యరథకదంబంబుడిగియె। వసుధ నస్త్రీ పురులు యెల్లవారుఁ జూడ॥ ౬॥

టీక॥ తవిలి - అంటి - అర్ధవులాయితమున - మండలగతివిశేషమందు - జోడనజూపునోజ భూరిశోకగతిగనుపఱచినట్టుగాను, అనగా కావాదిరిగినట్టుగాను - జేజేరాచతేజిడిగియె ఇంద్రునిగుఱ్ఱము - అనగా నుచ్చైశ్శ్రవము క్రిందికిదిగెను - తులకించుమొనవ్రేలదలవంచుకొన్నవన్నెయమీఱ - వొప్పుచున్నకాలిబొటనవ్రేలియందు తలవంచిచూచుచున్న సరీతి అతిశయించునట్లుగా, వేల్పుగన్నియలుడిగిరి - అప్సరసలుదిగిరి - మొనవ్రేలికై తలవంచుకొనుట స్త్రీలకు స్వాభావికమైనచేష్టావిశేషము. కర - తుండముచేత - ఘూత - కదల్చబడినదై, పతత్ - పడుచుండెడు, అబ్దఘట - మేఘమాలికను - కొమ్ముగొనజిమ్ము దంతాగ్రముచేతజిమ్మివేసెడి - తమిన్, కోరికచేత దోసెడొగ్గి క్రిందికి మోకాళించుకొని చౌదంతిడిగియె - చతుర్దంతదంతావళము అనగా నైరావతము డిగియెను, దిగెను - రేచకాభ్యాస - రేచకమనగా ప్రాణవాయువునధోముఖముగ సేయుట, దానియందలి అభ్యాసమును - సూచక - తెలియఁజేయునట్టిదైన - అస్మిత - స్వకీయమైన - చాతురిజేసి - చాతుర్యమువల్ల, బాసవాల్గూరలుడిగిరి - వాక్కు లేకత్తులుగాగల ... దిగిరి ... గిరిగురుశ్చేదిముఖవియచ్చరుల - పర్వతపక్షచ్ఛేదియైన యింద్రుఁడు మొదలైనవారియొక్క, ఉచిత తగిన - గమన - నడకను, కథన - చెప్పుటను - కటాక్షరేఖాగుణములు, క్రేగంటిచూపులయొక్క పఙ్క్తులనెడు - గుణముల - త్రాళ్ళయొక్క, వెంబడిన - వెంటనే - దివ్యరథకదంబంబుడిగియె - దివ్యవిమానసమూహముదిగియెను - ఏలాగనిన - వసుధన్ - భూమియందు - ఉద్గ్రీవులై - ఎత్తబడినకంఠములుగలవారయి, యెల్లవారుఁజూడ - సమస్తమైనవారును జూచుచుండగాను - పయినజెప్పబడినవారందఱు క్రిందికిదిగిరనిసంబంధము॥

మ॥ సకలామర్త్యభటాళికిన్ భటులనాఁ జౌదంతికిందంతితే। జికిఁదేజిన్ మణిబింబదంభమున
దాల్చెంగాని పైవచ్చువ। జ్రికి గట్టిమియనంగడవ్యోవసుధాత్రీభృన్నఖాగ్రంబువే।
తకు బిట్టోర్చినగట్టుదావెరచునేదంభోళిభృత్కేళికిన్॥ ౭॥

టీ॥ సకలామర్త్యభటాళికిన్ భటుల సమస్తదేవభృత్యసమూహమునకును ఆలాటిభృత్యులనున్న - ఆచౌదంతికిం - ఆచౌదంతికిదంతి అనగా నేనుగునకు ఆలాటియేనుగును ... తేజికిఁదేజిన్ - వుచ్చైశ్శ్రవమునెడుగుఱ్ఱమునకు ఆలాటిగుఱ్ఱమును ... మణిబింబదంభము ... యందలి ... ప్రతిఫలించినప్రతిబింబములనెడుమిషచేతను - దాల్చెంగాక - ప్రతిబింబతోవసుపహించెనేకాని - అ ... ఘటించినాఁడేకాని, పైవచ్చువజ్రికి, తనపైకివచ్చుచున్న వజ్రాయుధముగలయింద్రునికి, గట్టిమియనంగడవ్యో కోలాహలపర్వతుండంతమాత్రమును భయపడడాయెను, ఏమనిన - వసుధాత్రీభృన్నఖాగ్రంబు వేతకు బిట్టోర్చినగట్టు వసురాజుయొక్క పాదనఖాగ్రముచేతి దెబ్బకుమిక్కిలిసహించినకోలాహలపర్వతుడు, తావెఱచునే దంభోళిభృత్కేళికిన్ - వజ్రాయుధమునుధరించిన యింద్రునియొక్క ఆటలకు తాను వెఱచునా, అనగా వెఱవడనుట, ఈచెప్పుటచేత వజ్రాయుధమునకంటె వసురాజునఖాగ్రమునకు అతిశయకాఠిన్యము స్ఫురింపుచున్నదనివిచారించవలెను॥

చ॥ అమరసమాగమావిలమృగౌఘవిలంఘనదీర్ణధాతుచూ। ర్ణముబహువర్ణరత్నశిఖరద్యుతితోనపుడభ్రమార్గము।
గముదెననగేంద్రుడింద్రశుభకార్యసమాగతికిచ్చమెచ్చితే। త్సముచితచాపపంచముపధాయకుఁడై యెదురేగినట్లుగాన్॥ ౮॥

టీక॥ నగేంద్రుఁడు - యీపద్యమందలి యింద్రశబ్దము యింద్రునితో సమానకత్వమును దెలుపుచున్నది, పర్వతశ్రేష్ఠుఁడైనకోలాహలుఁడు, ఇంద్రశుభకార్యసమాగతికి - ఇంద్రునియొక్క శుభకార్యమును గురించివచ్చుటకు, ఇచ్చమెచ్చి - అన్నెయందుమెచ్చుకొని, తత్ - ఆయింద్రునికి, సముచిత - తగిన - చాప - మణిచాపమునేమ, చంచత్ - ప్రకాశించునట్టి, ఉపధాయకుఁడై కానుకపట్టినవాఁడై యెదురేగినట్లన్ - యెదురుగాబోయినాఁడో అన్నట్లుగానే, అమర - దేవతలయొక్క, సమాగమ - రాకనుగురించి, ఆవిల - కలతనొందిన, మృగౌఘ - మృగసమూహమునుయొక్క, విలంఘన - దాటుపరుగులచేత, దీర్ణ భేదింపబడిన, అనగా నలిగిన, ధాతు - గైరికాదిధాతువులయొక్క, చూర్ణము పరాగము, బహువర్ణరత్నశిఖరద్యుతితోన్ - అనేకవర్ణములుగలరత్నములచేత ప్రకాశించునట్టిన

ములయొక్క-కాంతిశోడ, అప్పుడు-ఆసమయమందు, అభ్రిమార్గము౦గమించి- గగనమార్గమునకు బ్రాపించెను, అభ్రిమార్గమనగా మేఘమార్గమైనఆకాశమని మైనజెప్పవచ్చును. (అభ్రింభస్స్వర్గనలాహాకేషు. అనివిశ్వము.) ఇక్కడగిరికాసుతుమద్ణపటలమునకును కోలాహలునికిని బహువర్ణరత్నశిఖరద్యుతికిని మణిచాపమునకును ఉపమానోపమేయసభా.

సీ॥ సరసపర్జన్యసంజ్ఞాధురంధరుడు రానారెకాంతారఘోరానలార్చి। శతకోటిదీప్తిదీపితకరుడరుదేరదరలెగుహాంతరధ్వాంతరాజి। సకలజగన్నియామకుడు వెంకటునీవ్వదలెజంతుజాతివయఃనవిహృతి। సతతసర్వర్తుసేవితుడు చెంతకుజేరజనియెగేకిపికాదిసమయముద్ర। యమరపతిజంగమస్థావరాభివాద! నీయుచరణాంబుజంబు సన్నిధియొనర్ప। ధరణీధరరాజమునగల్గుతరులతాపరంపరలు మించెబహుఫలప్రసవవృష్టి"

టీ॥ సరసపర్జన్యసంజ్ఞాధురంధరుడు రాక- పర్జన్యుడనగా నింద్రుడును, మేఘుడును. (పర్జన్యో మేఘశబ్దే ధ్వనదంబుధశక్రయోః అని-వి.) సరస-రసికుడైన, పర్జన్యసంజ్ఞాధురంధరుడు రాక- పర్జన్యనామమువహించిన యింద్రుడు రాగానే యనియర్థము, జలజనహితుడైన మేఘుడు రాగానే యనియర్థాంతరము. కాంతార-వనసంబంధమైన, ఘోరానల-భయంకరాగ్నియొక్క, అర్చి-జ్వాలిక, అనగా నావలనజ్వాలిక. ఆరెచల్లారెను, శతకోటి- వజ్రాయుధముయొక్క. దీప్తి-కాంతిచేత, దీపిత-ప్రకాశింపబడుచున్న-కరుడు-హస్తముగలయింద్రుడు-అరుదేర-రాగానేయనియర్థము. శతకోటి-అసంఖ్యాములైనట్టియు - దీప్తిదీపిత- కాంతిచేప్రకాశమానములౌచున్నట్టి- కరుడు - కిరణములుగలసూర్యుడు రాగానేయనియర్థాంతరము. తరలెగుహాంతరధ్వాంతరాజి గుహలయందలితిమిరసమూహముచెదిరిపోయెను. సకలజగన్నియామకుడు వెంకటునీవ్వ- త్రిభువననియంతయైన యింద్రుడుసమీపమునందుని [illegible] అర్థాంతరము. వదలెజంతుజాతిజైవవిహృతి- [illegible] అనగా [illegible] జాలిపైనవిహృతిక- అనగా జన్మనైనవిహారము [illegible]. సతత-నిరంతరమును-సర్వర్తు సమస్తమైనఋతువులచేత-సేవితుడు-సేవింపబడినయింద్రుడు. చెంతకుజేర- చేరువకు రాగానే- చనియెగేకిపికాదిసమయముద్ర - నెమళ్ళుకోకిలలు మొదలైనవాటియొక్క వాక్ప్రయోగముద్ర [illegible] - అనగా వర్షర్తువందు కేకారవము సేయుటయు వసంతర్తువందు బహుకారములు సేయుటకోకిలములకును నియతముగనుక అని [illegible] అవియును ధ్వనులు చేసెననితాత్పర్యము. జంగమస్థావరాభివాదనీయచరణాంబుజంబు - [illegible] ఇంద్రుడు- సన్నిధి [illegible] అనగా సమీపస్థుడు కాగాను ధరణీధరరాజమునగల్గు- కోలాహలపర్వతశ్రేష్ఠమునందుగలిగి [illegible] యుతీగెలయొక్క-యుసమూహములు- బహుఫలప్రసవవృష్టి- అపరిమితఫలపుష్ప [illegible] చేత- [illegible] అని [illegible].

మ॥ పలయామ్రబలప్రపాత [illegible] ముల్పాద్యంబుగా దిర్యగా। యతమందారతరుప్రసూనఘటనంబర్ఘ్యాభిధానంబుగా। [illegible] పూజాసమా। గతిగానింద్రున కన్నగేంద్రుడునతుల్గావించెనత్యాదృతిక॥

టీ॥ [illegible]

తే. గీ॥ వెడిమి [illegible] యుండ వేడివేల్ప। మన్నగా వేడివేల్పులమునులకెంగి।
గంగనలరించె క్రమమెసగంగ క్రతుభు। గంగలనందరమ్మ దూక్తినాదరించి॥ ౧౧

టీ॥ [illegible] కోలాహలుడు- క్రమమెసగంగ-వరుసపటిమొప్పగా- వేడి- వేల్పులు- అగ్నిదేవుడు మొదలుగా-వేల్పుల-దేవతలను- వేడి- వేడుకొని- మునలకెరగి- మునీశ్వరులకు [illegible] గంగనలరించి- [illegible] ప్రాణసంపదలు [illegible] సూక్తిచాదరించి-ప్రియవాక్యములచేతమన్నించినవాడై- ముందరిపద్యముతో నన్వయము.

ఉ॥ నాకులదైవతంబులలనాకులభూషణమీలతాంగిమీ। నాకులనూధరేంద్రుల యనాకులనిర్మలభాగ్యరాశిమై।
నాకులమద్దుకూతురు పినాకులకోడలటంచు దెప్పినా। నాకులపాలికల్పకడనాకులమొక్కగబంచెగన్నియుక్॥

టీక॥ ఈలతాంగి। ఈచిన్నది, నాకులదైవతంబు- నాయొక్కవంశమునకు దేవతయైనట్టిదియు, లలనాకులభూషణము- స్త్రీసమూహములో భూషణమైనట్టిదియును, మేనాకులభూధరేంద్రుల-మాతల్లిదండ్రులైన మేనకాదేవియొక్క-యుకులపర్వతశ్రేష్ఠుడైన హిమవంతునియొక్కయు, అనాకులనిర్మలభాగ్యరాశి- అవ్యాకులమైనపరిపూర్ణమైనట్టి భాగ్యమునకు నిధియైనట్టిదియును, మైనాకుని ముద్దుకూతురు- మా అన్నగారైన మైనాకపర్వతులయొక్కగారాబుకూతురైనట్టిదియును- ఇక్కడ పూజ్యార్థమందు బహువచనమని తెలియవలెను. ఇందుకు-స్వాత్మన్యజ్ఞత్వవివక్షయాం మహతాం బహుతామతా- అనెఅభర్వాణవచనము, పినాకులకోడలు- పినాకమనెడుధనుస్సుగలహరునకు మేనగోడలైనట్టిదియును - ఇక్కడను బహువచనము పూర్వప్రకారంబ. హరునకు మేనగోడలెలాగనగ కోలాహలుడును- పార్వతియును- తోడబుట్టినవారు గనుక కోలాహలునికూతురు పార్వతికి మేనగోడలైనందున ఆమె పెనిమిటియైన హరునకును మేనగోడలని తెలియవలెను. అటంచు దెప్పి- అని తెలియజెప్పి- నానాకులపాలికల్పక-సమస్తమైనస్త్రీలకొనియాడగాను- కన్నియక్- కూతురైనగిరికాదేవిని- నాకులదేవతలను గూర్చి మొక్కగబంచెను- నమస్కారము [illegible] అనగా దేవతలకందరికిని మొక్కించెననుట, కులపాలికాశబ్దమునకు, (కులస్త్రీ కులపాలికా. అ: అమరము.)

క॥ గురునను మతిగురుకుచభృతి। సరినవనతిగాంచినిలుచు శైలజగనగా।
సురలయనిమేషభావము। హరిబహులోచనతయుం గృతార్థతగాంచెక్॥ ౧౩॥

టీ॥ గురునను మతి, తండ్రియైనకోలాహలునియాజ్ఞచేతను- గురుకుచభృతి- గొప్పలైనకుచములయొక్క-భారముచేతను-సరిక్-సమానముగానే అవనతిగాంచినిలుచు- నమ్రత్వమునుబొందినిలుచున్న శైలజ- గిరికాదేవిని కనగా- చూడబూడగాను-సురలయనిమేషభావము- దేవతలయొక్క రెప్పపాటులేమియును-హరిబహులోచనతయుక్- ఇంద్రునియొక్క సహస్రాక్షత్వమును- కృతార్థతజెందెక్-సార్థకత్వమునుపొందెను. అనగాగిరికాదేవిచక్కదనముజూచునెడల దేవతలందరును రెప్పవాల్చకచూచిరనియును దేవేంద్రుండు వేయికన్నులచేత జూచెననియును భావము.

సీ॥ తలమెత్తవయ్యోగేవలజడస్థితిరంభ జలుకుచూపులజూడసాగెహరిణి। కుందుకుందునజెందికొందప్రజ్వెశశిరేఖప। లపలనైవెల్లవారెతార। యుచితకార్యవివేకముకిగెనుదాననమానెనమద్ధభాషపజుఘోష। మరునకపూనె। మైయుర్వశురూర్ధికెయ్యేలన్నియుదక్కజిత్రరేఖ। తాపతినెసానువతిసాంద్రతాపమునగ। రంగహేమాభిధానసిజకాంతలతాంగు। లిట్లుదనుజూచిసిగ్గుపాటనయవినయ।వినతమైయున్ననగరాజతనయజేరి॥ ౧౪

టీ॥ రంభ అనగా-నొకఅప్సరసయును,అరటిచెట్టును, రంభయనెడుఅప్సరస- కేవలజడస్థితిక్-కేవలముదభావముచేత, తలమెత్తవయ్యె- వంచినతలమెత్తదాయెనని యర్థము, అరటిచెట్టు కేవలజడస్థితిచేత [illegible] యుండెనని యర్థాంతరము. [illegible]

దక్క- చిత్రరేఖ- చిత్రరేఖయనగా- నొకయప్సరసయును, చిత్తరువును, చిత్రరేఖయనెడు యప్సరసచేష్టబుమానెననియర్థము. చిత్తరువునిశ్చలత్వమువహించెననియర్థాంతరము. సానుకిమెసానువతి- సానుమతియనగా- నొకయప్సరసయును- సానువులు అని సాగొండచరులుగలదియును, సానుమతియనెడు అప్సరసరాయిడిపడెననియర్థ. సానువులుగలదిపాషాణమయమాయెనని యర్థాంతరము. సాంద్రతాపమునగరంగ హేమాభిధాన- హేమాభిధానయనగా- హేమయను పేరుగలయప్సరసయును, బంగారమును, హేమయనెడుఅప్సరసగానదితాపము చేతసిగ్గైపోయెననిఅర్థము. బంగారముగాధాగ్నిసన్తాపము చేతకరగెననర్థాంతరము, ర్జరలతాంగులిట్లు- దేవతాస్త్రీప్రకారముగా, తనుజూచిసిగ్గుపాటెనయు- తన్నుజూచితమయందలిసౌందర్యహీనతచేతసిగ్గుపడుచుండగాను, వినముపినలైయుండె- అణుకువచేతతలవంచుకొనియున్న, నగరాజతనయజేరి- గిరికాదేవిసమీపమునకుబోయి, ముందరికన్యయును.

ఉ॥ మన్ననీశమౌళిమణిమండనమైసువివృత్తిజల్లగా। మన్ననదీలలామగరిమన్నబోడిసిగాగలించియో। యన్నవపట్టిసింగనినయున్నవసుంధరసింధుజాతిలో। వన్నియకెక్కెనీవుగలువారనియుత్తోన్నతిగాంచెదంద్రదీయుక్॥

టీ॥ మన్ననక్ - ఆదరముచేత, ఈశమౌళిమణిమండనమై, ఈశుడనగా- పెనిమిటియును, శివుడును, పెనిమిటికిశిరశ్లాఘ్యమైయనిఅర్థము, శివశిరోభాగమునకుమైపుదండవలెనున్నదనిభావము. సువివృత్తిజల్లగానున్న పరిశుద్ధవృత్తిచేసుఖియుచున్నదనిఅర్థము, పావనవృత్తిగలదనియును శైత్యప్రకృతియనియును సుధా. నదీలలామ- నదులలోశిభూషణమైనయాకాశగంగ, గరిమక్- గౌరవముచేత, ననబోడినిగాగలించి- గిరికాదేవినికౌగిలించుకొని, ఓయన్నవపట్టి- ఓచిన్నబిడ్డా, పిక్ గనియయున్న నిన్నుగన్నట్టియుగువ, వసుంధరక్- భూమియందు, సింధుజాతిలో- నదీజాతిలోను, వన్నియకెక్కె- ప్రసిద్ధికెక్కెను, నీవుగలుక- నీవుగలుగగాను, తండ్రియుక్- నీతండ్రినైనకోలాహలుడును, నియతోన్నతిగాంచె- ప్రమాణమైనయౌన్నత్యమునుగాంచెనుఅర్థము, పర్వతముగనుకనున్నతమైనదనిభావము. ఈపద్యములోనాలవచరణమందుకలుననెడిపదమందలి అంత్యాగకారమునకు- క్వచిద్గకారోపి- అనెడుశబ్దానుశాసనసూత్రతచేతవకారాదేశమువచ్చినదిగనుక- మొదటనున్నవకారమునకువిరమనకు- క్వచిద్గకారోపి- అనెడుశబ్దానుశాసనసూత్రతచేతవకారాదేశమువచ్చినదిగనుక- మొదటనున్నవకారమునకువిశ్రమముచెప్పినాడు. ఇందుకుశాంతిపర్వమునందు- వినుమునరేంద్రదవిప్రులవుక్ జమదగ్నిసుతుండుశాపమిచ్చెననుచిత్యాదిప్రయోగములుగలవు.

మ॥ చరణాగ్రానమిశాచలేశ్వరునిగాసన్మార్గసంచారిగా। స్థిరకల్యాణసమాఖ్యుగాహరికృపక్ శీఘ్రంబచేపట్టియో। గిరికన్యామణిరలేకనీవతడునేకీభావముంజెందుమా। గిరికన్యామణికన్నధన్యవయియన్నీనాను మోదంబునక్॥

టీ॥ చరణాగ్ర- పాదములయొక్క- అగ్రభాగమందు, ఆనమిత- నమ్రములైనమస్కరించుచున్న, అచలేశ్వరునిగా- భూమీశ్వరులుగలవానినిగానునుఅనియర్థము, పాదాగ్రనిహతిచేతలెస్సగావంగినపర్వతాధీశ్వరుడైన కోలాహలుడు గలవానినిగానని యర్థాంతరము. సన్మార్గసంచారిగా- సజ్జనమార్గప్రవర్తకునిగాననియర్థము. విమానముతోగగనమార్గసంచారముగలవానిగాననియర్థాంతరము. స్థిర- శాశ్వతమైన, కల్యాణ- శుభమును, సమాఖ్యా- కీర్తియునుగలవానిగాననియర్థము. యశఃకీర్తిస్సమాఖ్యాత- అని, కల్యాణమనగాసువర్ణమును సమాఖ్యయనగానామమునుగనుక కల్యాణసమాఖ్యయైనవసువనుపేరుగలవానినిగాననియర్థాంతరము. హరికృపక్ శీఘ్రంబచేపట్టి- భగవదనుగ్రహముచేతత్వరగానేచేపట్టియనియర్థము, ఇంద్రునియొక్కదయచేతశీఘ్రముగానేచేపట్టియనియర్థాంతరము. ఓగిరికన్యా- పర్వతపుత్రికైనయోగిరికాదేవి, అరలేక- భేదములేకయని యర్థము, అర్థశరీరత్వములేకయనియర్థాంతరము. నీవతడునేకీభావముంజెందుమా- నీవునునీపెనిమిటియునఒకేమాటనుండుడుగాకయనియర్థము, యేలాగనగా- గిరికన్యామణికన్నధన్యవై- హిమవత్పర్వతపుత్రియైనపార్వతికంటెకృతార్థురాలవై, అక్షీణానుమోదంబునక్- సంపూర్ణమైనసంతోషముచేత, నీవతడునేకీభావమునొందుదురుగాకయనిసంబంధము॥

క॥ అనియానిమిషనదీపతిసిక పతిసతియతప్పుడయుడనుచునినయమునబుడి।
పునరవనతిసశపించురే। ద్రునకనిధరేంద్రుడట్లుమగృతాంజలియైయె॥

టీ॥ అనియిట్లాగని, అనిమిషనదీపతికిన- దేవతానదియనగా నాకాశగంగపలుకగాను, పిని- సిగ్గుపడినవాడై, వినయతత్పరుడగుచు, యయుయు క్షమైనమనస్సుగలవాడౌచును, వినయమునసత్రాభావముచేత, పునఃపునరవనతిసశపి మాటిమాటికినమస్కరించి, సురేంద్రునకు- దేవేంద్రునికి, అవనిధరేంద్రుడు- పర్వతశ్రేష్ఠుడయినకోలాహలుడు, కృతాంజలియై- దోసిలిపట్టినవాడై, ఇట్లను- వక్ష్యమాణప్రకారముగాబలికెను.

మ॥ ఘనముల్వాహనముల్వదాన్యమణియాకల్పంబుకల్పకముల్। వనముత్వేలుపుగిడ్డిదొడ్డిపసిదేవాసీకుబాదార్ఘ్యమి।
తునొరత్నాంజలియిత్తునోయులనుబెత్తులిత్యవస్తులి। త్తునొయీవేమిటమెత్తువేమిదగనిత్తుక్ భక్తబృందప్రియా॥

టీక॥ భక్తబృందప్రియా- భక్తసమూహమునకిష్టుడవైనమహాత్ముడా- ఘనముల్వాహనముల్- సమస్తమైనజంతువులకును జలప్రదానముచేసెడు- మేఘములు- నీయొక్కవాహనములు- వదాన్యమణి- సకలవస్తువులనునిచ్చు చింతామణి- ఆకల్పంబు- నీయాభరణము- కల్పాగముల్వనముల్- అభీష్టఫలదాయకములైనకల్పవృక్షములునీయుద్యానవనములు- వేలుపుగిడ్డిదొడ్డిపసి- కామధేనువునీదొడ్డిలోనిపసరము- దేవా- స్వామీ- నీకు- అనగాసర్వవస్తుప్రదాతవైనమేఘాదులుగలనీకు- పాదార్ఘ్యమిత్తునో- పాద్యమనియిత్తునా- రత్నాంజలియిత్తునో- రత్నములయొక్కదోసిలియనియిత్తునా- అంరుబెత్తుల్- పూదండలును, దివ్యవస్తులు- దివ్యములైన- అనగాదేవతాసంబంధములైనశ్రేష్ఠవస్తువులను- ఇత్తునో- ఇత్తునా- అనిక్రమాలంకారము. ఈవేమిట మెత్తువు- నీవుదేనిచేతమెచ్చుకొందువు- ఏమిదగనిత్తుక్- ఏవస్తువునీకుదగునట్లుగానిత్తును- అనగానేదియునీకుదగినట్లుగానియ్యజాలననుట.

సీ॥ మహనీయయోగసన్నహసాధకుండనైయనఘాపగాంబుగాహనముగనుట। వసురాడఖర్వతీవ్రతరాంఘ్రిసహుడనైగాఢసంతాపాగ్నిగాగుచుంట। బహుదూరగతభూరిపక్షుగౌరవుడనైపరమనిశ్చలవృత్తిబాదుకొనుట। యనవాప్తగురుబాంధవనిబంధనుండనైగిరికాననరసైకపరతమనుట। యిదిమదీయాపదానంబుకృపనపార। తదతపోరచనంబుగాజలచినన్ను। గావవచ్చితౌయహహవెంగలికిదోడు। వేల్పులనుమాటనిజముగావిబుధవర్య॥ ౯౫

టీక॥ మహనీయ- అతిశయమైన- యోగ- సంభోగముయొక్క, సన్నహ- ప్రయత్నమంను- సాధకుండనై- సాధించినవాడనై- అనఘ- నిష్కల్మషమైన- ఆపగాంబుగాహనముగనుట- శుక్తిమతీనదీజలప్రవేశముగనుట- అనగాశుక్తిమతీప్రాప్తిగనుటయనియర్థము, అతిశయమైనయష్టాంగయోగప్రయత్నసాధకుడనైపుణ్యనదీస్నానముసేయుటయనియర్థాంతరము. వసురాడఖర్వతీవ్రతరాంఘ్రిసహుడనై- వసురాట్టనగా- వసురాజును- సూర్యుడును, అంఘ్రిశబ్దముపాదమందును రశ్మియందును వర్తించుచున్నది- వసురాట్- వసురాజుయొక్క, అఖర్వ అధికమైన- తీవ్రతర- మిక్కిలితీక్ష్ణమైన- అంఘ్రి- పాదాహతిని- సహుడనై- సహించినవాడనై, గాఢసంతాపాగ్నిగ్రాగుచుంట- దృఢమైనపరితాపమనెడుఅగ్నిచేత వేగుచుండుటయనియర్థము. సూర్యునియొక్కయధికతీక్ష్ణకిరణములనుసహించినవాడనై- నాలుగుదిక్కులనున్నగాఢసంతాపమైనయగ్నిచేతవేగుచుండుటయనిఅర్థాంతరము. బహుదూరగత- ఎక్కడనోపోయిన- భూరి అపరిమితమైన- పక్ష, గౌరవుడనై- రెక్కలయొక్కగౌరవముగలవాడనై- పరమనిశ్చలవృత్తిబాదుకొనుట- కేవలముకదలనేరనివిధముచేతస్థిరముగానిలిచియుండుటయనిఅర్థము. బహుదూరమైపోయిన కాంచనవిషయమైన గౌరవముగలవాడనై ఉత్కృష్టమైననిశ్చలమనోవ్యాపారముచేత స్థిరభూతుడనైయుండుటయనియర్థాంతరము. భూమిశ్రప్రాజ్యసువర్ణయోః, అనిచి। అనవాప్త- పొందబడని- గురుబాంధవ- గురువులునుబంధువులునయినపర్వతములయొక్క, నిబంధనుండనై- కూడికలుగలవాడనై, గిరికాననరసైకపరతమనుట- కొమారైయైనగిరికయొక్కముఖావలోకనానురాగపర్వతముచేతబ్రతుకుటయనియర్థము. గురువులయొక్కయుబంధువులయొక్కయు సాంగత్యములువిడనాడినవాడనైపర్వతారణ్యములయందును జలములయందును మాత్రాసక్తితోడమనుటయనియర్థాంతరము. ఇది- ఇటువంటి, మదీయాపదానంబు- నాయొక్కచేయబడినకర్మమును, అపదానంకర్మవృత్తం అనిఅ। కృపక్- దయచేత, అపారతర- తపోరచనంబుగాదలచి, అనంతమైనతపశ్చరణముగావిచారించి- నన్నుగావవచ్చితో- నన్నురక్షించవచ్చితివాయేమి, ఏలాగువనిన- అహహ- ఆశ్చర్యము, వెంగలికిదోడువేల్పులనుమాటనిజముగా- వెఱ్ఱివానికిసహాయము వేల్పులేయనెడులోకోక్తి నిజమానట్లుగానన్నుగావవచ్చితివాయనిసంబంధము. విబుధవర్య- దేవతాశ్రేష్ఠుడాయనిసంబోధనము. ఇందులోనర్థాంతరములుతపోరచనపరములనిగ్రహించవతెను.

ఉ॥ ఇచ్చటచేదిరాజనఖహేతిహతిక్ గతిదూలియున్నయి। పిచ్చుకగుంటుమీదకృపపెంపునమాసురలోకవాహిని।
దెచ్చితిగానగారిజగతింగృతినయితిభవత్ప్రసన్నతక్। హెచ్చుమదీయగౌరవమహీనమహీధరజాతిలోపలక్॥ ౯౦

టీక॥ ఇచ్చట- ఈస్థలమందు, చేదిరాజ- చేదిదేశాధీశ్వరుడైనవసురాజుయొక్క, నఖ- పాదనఖమనెడు, హేతి- ఖడ్గముయొక్క, హతిక్- దెబ్బచేత, గతిదూలి- గతిచెడి, అనియును- గమనములేకఅనియునుయర్థము, ఉన్నయున్నట్టి, ఈపిచ్చుకగుంటుమీద- పిచ్చుకవలెకుంటివాడైనవీనిమీదను, అనగాదనమీదను- కృపపెంపునక్- దయాసమృద్ధిచేత, అమరలోకవాహినిందెచ్చితిగాదే- దేవలోకమందుప్రవహించునట్టిగంగనుదెచ్చితివిగదా, ఇక్కడికిపిచ్చుగుంటమీద భాగీరథియనెడులోకోక్తిననుసంధించవలెను. నగారి- పర్వతవిరోధివైనయింద్రుడా, జగతింగృతినైతి- గంగవచ్చుటచేతలోకమందుకృతార్థుడనైతిని, ఇదియునుంగాక. భవత్ప్రసన్నతక్- నీయొక్కఅనుగ్రహముచేత, అహీనమహీధరజాతిలోపలక్- యధికమైనపర్వతకుల

ములోను, మదీయగౌరవము-నాయొక్క-అతిశయమును పృథుత్వమును- హెచ్చ-మించినవాఁడౌను.

మ॥ అవనీంద్రుండనులాయిరీతినచలేంద్రా యేలనిట్లాడెదనీ । జనకుం డధ్వరభాగభోక్తయని మేషశ్రేణిలోఁ బెద్దన
త్తనయుండ్రామణివైననీకునవరుదే ధాత్రీధరేంద్రాభివం ద్యనితాంతోన్నతికీర్తిగౌరవము సేనాకు శుక్తిముక్తామణీ॥

టీ॥ అవనీంద్రుండనను- కోలాహలుఁడీరీతిగాఁబలుకఁగాను దేవేంద్రుండనినదె కా, ఏ నని యనిరి కా, అచలేంద్రా- పర్వతాధీశ్వర, నాతిరిక్తా-అన్యాయవతౌను, ఏలిట్లాడ, యిలాగననేల, నీజనకుండు, నీతండ్రియైనహిమవంతుఁడు అధ్వరభాగభోక్త, యజ్ఞభాగమునుభవించువాఁడు, ఇదియునుం గాక. అని మేషశ్రేణిలోఁ బెద్ద-దేవసమూహములోఁ గొప్పవాఁడు, తత్తనయుండ్రామణివైననీకును- ఆహిమవంతునియొక్క-కుమారశ్రేష్ఠుఁడవైననీకును, ధాత్రీధరేంద్ర. పర్వతశ్రేష్ఠులచేత, అభివంద్య, కొనియాడఁదగిన, నితాంతోన్నతి- మిక్కిలి హెచ్చైన-కీర్తి- యశస్సును- గౌరవము- యతిశయమునుయని యర్థము, ఉన్నదనుట నెఱకీర్తియును పృథుత్వమును [illegible] యథాంతరము ఇక్క-డకీర్తిగౌరవము, మన్నన్పృష్ట జాతిరప్రాణినాంయనివృంటజేత ఏకవద్భావము వచ్చినది మేనా-మేనకాదేవియనెడ, శుక్తి- ముత్తెపుచిప్పకు, ముక్తామణీ ముత్తెమవయునకోలాహలుఁడా, అరుదే, ఆశ్చర్యమా, యనగానీకునీకీర్తిగౌరవములు-స్వభావసిద్ధములే కాని ఆశ్చర్యకరములోవి కావనుట॥

శా॥ చేదిక్ష్మావరపాదకంజకృతఖంజీభావముం జెందునీ। ఖేదంబాపఁగఁగల్గెనీతనయలక్ష్మిం గన్నదుగ్ధాబ్ధి నా। నాఁడా
క్షాయణిఁ గన్న పెన్నగము నా సహధినాధార్పణాహ్లాదంబందగరాదె మాకనియోగాయత్తచిత్తుండవై॥

టీ॥ చేదిక్ష్మావర-చేదిదేశాధిపతియయినవసురాజుయొక్క, పాదకంజ- పదకంజములచేత-కృత-చేయఁబడిన- ఖంజీభావముకా-కుంటితనమును-చెందు పొందిన అనగాఁకుంటివాఁడయిన- నీ-నీయొక్క, ఖేదంబాపఁగ- దుఃఖమును పోగొట్టుటకొఱకు-గల్గెనీతనయా- ఈకొమార్తెనీకుఁగలిగినది కాబట్టి లక్ష్మిఁ గన్నదుగ్ధాబ్ధినాకా- లక్ష్మీదేవినిఁ గన్నక్షీరసముద్రునివలెను, ఆదాక్షాయణిఁగన్న పెన్నగమునాకా- ఆపార్వతినిఁగన్నహిమవత్పర్వతునివలెను, అహాధినాధార్పణాహ్లాదంబందగరాదె మాకనియోగాయత్తచిత్తుండవై-తగినవరునికిచ్చుటవలనసంతోషమునుపొందరాదా నాయొక్క యనుజ్ఞనంగీకరించినవాఁడవయి-అనగా నాయనుమతిప్రకారముగా తగినవరునికిమ్మనుట॥

క॥ అగతనయయగతనయుని। నిగనిగనిమెఱుంగుఁజెగడు నీకన్నియకా।
మగనిదగువనిగుణగరి। మగనిన్వెసఁ బెంతువినుము మత్ప్రాణసఖుకా॥

టీ॥ అగత-అనాహతమైన-నయ- నీతిమార్గముగలిగిన- అగతనయ- పర్వతపుత్రుఁడవైనకోలాహలుఁడా- నిగనిగనిగని మెఱుంగుఁజెగడు-నిగనిగమెఱయు మెఱుపుతీగెను తిరస్కరించుచున్న నీకన్నియకా-, నీకూతురికి తగునని-తగినవాఁడై-గుణగరిమగకా-గుణగౌరవమునకుఁగనియయిన-మగని- పెనిమిటిని మత్ప్రాణసఖుకా- నాకుప్రాణస్నేహితుఁడవయినవానిని-వినివింతు-తెలియఁజెప్పుచున్నాను-వినుము- ఆలకింపుము.

మ॥ చరణాగ్రానమితాచలేంద్రుఁడు సదాసన్మార్గసంచారి సుస్థిరకల్యాణసమాఖ్యుఁడౌ వసుధనాధీశుం డవోగోత్రశే।
ఖరగంగావచనంబపార్థమగునే కల్యాణినీకన్నె నన్నరనాథాగ్రణి రాణి జేసికనుమా నానావిధైశ్వర్యముల్॥ ౨౮॥

టీ॥ చరణాగ్ర-పాదాగ్రమందు- అనమిత-నమ్రతనమస్కరించుచున్న- అచలేంద్రుఁడు- భూమీశ్వరులుగలవాఁడును- పాదాగ్రనివాసులచేత-లెస్సగావంగిన పర్వతశ్రేష్ఠులుగలవాఁడును-సదాసన్మార్గసంచారి- ఎల్లప్పుడును సజ్జనమార్గప్రవర్తనము గలవాఁడును, విహాయసమనెడిగగనమార్గసంచారముగలవాఁడును-సుస్థిర- శాశ్వతమైన, కల్యాణ-శుభమును- సమాఖ్యా-కీర్తియును గలవాఁడును, [illegible] సమాఖ్య- నామముగనుక కల్యాణసమాఖ్యుఁడైనవసుసంజ్ఞ గలవాఁడును, అవసుధరాధీశుండవో, ఆవసురాజేసుమా, గోత్రశేఖర, కులభూషణుఁడా యనియర్థము, పర్వతశ్రేష్ఠుఁడా యనిభావము, గంగావచనంబపార్థమగునే, గంగయొక్క మాటఅన్యథా అవునా, యేమనిన-పైనజెప్పబడినవిశేషణత్రయముగలవరుని జేపట్టువనిఆమెఆశీర్వచనముజేసినదిగనుక ఆవిశేషణములుగలవాఁడువసురాజే అయినాఁడు కాబట్టి కల్యాణిని శుభస్వరూపురాలైనయీకన్నెను- యీచిన్నదానిని, అన్నరనాథాగ్రణిరాణిజేసి- ఆరాజశ్రేష్ఠునియొక్క-భార్యనుగాఁజేసి, కనుమా- నానావిధైశ్వర్యములు- సకలవైభవములను పొందుమా, గంగగిరికాదేవి ఆశీర్వచనము సేయుట యీయాశ్వాసమునందు చరణాగ్రానమితాచలేశ్వరునిగా [illegible] పద్యమందుచూడదగినది॥

శా॥ లోకత్రయ్యభినందనీయవిమలాలోకుండు సశ్లోకుఁడా। లోకాలోకధరాధురీణుఁడతఁడల్లుండవ్వెడికా నీతపః।
పాకం బెట్టిదొ కాని పాదనిహితంబై కొన్నఁ డుఘ్రిరా। శీకద్వంద్వవతుండగా నెరపఁగల్గెన్ కన్నియన్ బల్మియున్॥

టీ॥ లోకత్రయీ-మూఁడులోకములవారిచేతను- అభినందనీయ-మిక్కిలిస్తోత్రముచేయఁదగిన-విమల-స్వచ్ఛమైన- ఆలోకుండు-ప్రకాశముగలవాఁడు- అనగా ప్రతాపముగలవాఁడనుట, సశ్లోకుఁడు- యోగ్యమైనకీర్తిగలవాఁడు-ఆలోకాలోకధరాధురీణుఁడు-లోకాలోకపర్వతపర్యంతమైనభూమియొక్క-భారమునువహించినవాఁడు- అతఁడు-అట్టివసురాజు అల్లుండవ్వెడికా- నీకల్లుఁడౌచున్నాఁడు-నీతపఃపాక మెట్టిదో కాని- నీవుచేసినతపస్సుయొక్క పరిపాకమెట్టిదో కాని- పాదనిహితంబుగొన్నవాఁడు దగనాహతిజేత నాక్రమించినవాఁడు-అ[illegible]వాళీకద్వంద్వవతుండగాని రెండుకాళ్ళను వంగిన[illegible]- కన్నియయుకా-ఐశ్వర్యమును-బల్మియుకా-సామర్థ్యమును- నెరపఁగల్గెకా-ప్రకటముసేయఁగల్గెను॥

ఉ॥ నావలచుట్టిహర్షకలనావలమానమనోంబుజంబుతో । నావలవైరిబల్కె నవలాగ్రణిమామకశోకవార్ధికిన్।
నావలతాంగినట్టిదిగనావలయేశ్వరుకేలఁగూర్చెదే। నావలవంతదీర్చెదయనంతకృపారసవాసవా॥ ౨౯॥

టీ॥ నా-అనిమునీంద్రుఁడు పలుకఁగాను- అచలాగ్రణి- కోలాహలుఁడు- పలుచుట్టి-ప్రదక్షిణముచేసి- హర్షకలనా-సంతోషాతిశయముచేత, వలమాన-ఆవరింపఁబడుచున్న- మనోంబుజంబుతోకా- మనస్సుతోడను- ఆనావలవైరిబలుక, బలాసురవైరియయినయింద్రుఁడు గూర్చి పలికెను- వలపు[illegible]చోటవలక భేదము. మామకశోకవార్ధికిన్నావ-నాయొక్క పరాభవజనితమైన దుఃఖసముద్రమునకు ఓడయయిన- లతాంగికా-తీగెవంటిదేహముగలనాకొమార్తెను- అబ్ధి-సముద్రములే-రశనా[illegible]లనూలుగాఁగలభూమియొక్క, వలయ ఆభరణమునకు- యీశ్వరు ప్రభువయినవసురాజుయొక్క, కేలఁగూర్చెదే-హస్తమందు గూర్చుచున్నావా- యనగా వసురాజు పాణిగ్రహణము సేయించుచున్నావా- నావలవంతదీర్చెదే ఇంతటితో నాచింతదీర్చుచున్నావా-అనంత అపరిమితమైన-కృపారస- కరుణారసమునకు వాస-నివాసస్థానమైన-వాసవా-ఇంద్రుఁడ యనిసంబోధనము॥

తే. గీ॥ అవనినొకవేల్పుప్రత్యక్షమైనసిరులు । దొరలునండ్రెందరేవేల్పుదొరలుగొలువ।
నీవప్రత్యక్షమై కృపసేయఁగా ఫ। లింపవె తలంపులెల్లనిలింపరమణ॥ ౩౦॥

టీ॥ అవనికా-భూమియందు, ఒకవేల్పుప్రత్యక్షమైన ఒకానొకదైవము ప్రత్యక్షమైనమాత్రముచేతనే- సిరులుదొరలునండ్రు-సంపదలుపొందుదురని చెప్పుదురు- ఎందరేవేల్పుదొరలుగొలువ- యనేకులయిన దేవతాధిపతులు సేవించగాను-నీవప్రత్యక్షమైకృపసేయఁగా-నీయంతటనీవే సాక్షాత్కరించి దయారసముపూర్ణముగా నట్లు జేయఁగా సుఫలింపవె తలంపులెల్లకోరికలుయీడేఱవా[illegible] వత్తునుఫలింపవా-యనగా ఫలించుచున్నవేయనుట-నిలింపరమణ, దేవాధిపా యనిసంబోధనము॥

చ॥ సతినవరించుభవ్యగుణశాలివసుండట వేడవచ్చువా। డతులితదేవరాజ్యభరదక్షధురంధరుఁడైనయాశతక్రతు
డట సత్కృపామహిమకన్యనొసంగెడిపట్టుసర్వదేవతా। హితమటయింతకన్నశుభమెయ్యది తొయ్యలిగన్నవారికిన్॥

టీ॥ సతినవరించుభవ్యగుణశాలివసుండట కన్యనడుగనంపించినశుభగుణశాలివసురాజట, సతతకృపాపరమహిమ[illegible]- యోగ్యమైన[illegible]చేత, వేడవచ్చువాఁడు, యడుగవచ్చినవాఁడు దేవరాజ్యభరదక్షధురంధరుఁడైన దేవతారాజ్యభరణమందు ముఖ్యసమర్థుఁడైన, ఆశతక్రతుఁడట శతాశ్వమేధియయినయాయింద్రుఁడట, కన్నియనిచ్చుట-కన్యనువసురాజునకిచ్చుట, సర్వదేవతాహితమట-సమస్తదేవతలకునిష్టమైనదట, తొయ్యలిగన్నవారికిన్-యీచిన్నదానిఁగన్నవారికి, ఇంతకన్నశుభమెయ్యది- ఇంతకంటె వేరెశుభమేదిగలదు, యనగానిదేశుభముగానియింతకంటె మఱియొకటిలేదనుట.

ఉ॥ ఇమ్మనివేడవేరొకఁడనే భవదీయజనుండగానెనా। సొమ్మననెద్దినీయదియొసుమ్మఖిలమ్మును దేవయీయెదూ।
దమ్మననుశక్తిపతిగా గణించితదీయబంధుజా। తమ్మును దావులంబిలిచి తావకమిత్రునకిమ్ము కన్నియన్॥

టీ॥ ఇమ్మనివేడ-కన్యనిమ్మనియడుగుటకు వేరొకఁడనే- నేనన్యుఁడనా, భవదీయజనుండగానే- నీవాఁడనుగానా- నాసొమ్మననెద్ది- నాసొమ్మనఁగా నేమియున్నది- నీయదియొసుమ్మఖిలమ్మును-సమస్తమును నీదేసుమా, దేవ-స్వామీ, యీయెదూ[illegible] అనుశక్తిపతిగా గణించి-యీసమీపమందేయున్నశక్తిమతియిందుకొరకు వచ్చునట్లుదయజేసి, తదీయబంధుజాతమ్ము- ఆశక్తిమతియొక్క-బంధుసమూహమును, అనగానదీసమూహమును. మఱి తావులకా-నాయొక్క-బంధువులను, యనగాపర్వతసమూహమును పిలిచి, ఆహ్వానము జేసి. కన్నియకా-చిన్నదాన్ని, తావకమిత్రునకిమ్ము- నీస్నేహితుఁడయినవసురాజునకుసమర్పించుము, యనగావసునకిచ్చి వివాహము సేయుమనుట.

చ॥ అనుటయు నాతపార్శ్వగతనైతగునాలతకూనదానతా। ననయనుకేలికేళినలిసంబుమొనల్నఖరాంచలంబులం।
దునుముచునుండె వజ్రధరుఁడోరశనప్రతిమానమీనలాం। ఛనశిఖుంబులింకనఖసాధ్యముగలదుగణించుమౌవడిన్॥

టీక॥ అనుటయుకా- కోలాహలుఁడింద్రునితో నీలాగనిపలుకఁగాను, దాతపార్శ్వగతమైనతగు- తండ్రిసరసనున్న[illegible]

ష్పచుండి,అలలేకూన-ఆగిరికాదేవి, తాఙ్-తాను,నతాననయియువంచబడినముఖముగలదై, కేలి-హస్తమందున్న, కేళినలినంబు మొనల్‌లీలాపద్మముయొక్క-చివరిలను, నఖరాంచనంబులందును ముచుసుండె- గోటిగొనలచేఁద్రుంచుచుండెను,ఎటువలెననిన, వజ్రధర-ఇంద్రుని యొక్క,దోర-భుజమందలి,ఆశన-వజ్రాయుధముతోడ, ప్రతిమాన-సమానమైన,మునలా-ఘనవిశిఖంబులు-మన్మథబాణములైనపద్మములు, ఇంక- ఇకమీదను,నఖసాధ్యములందుగణించుకైవడిఙ్- గోటితో జిమ్మివెయ్యదగినవనియెంచినటు గానే,తును ముచుండెనని సంబంధము.

చ॥ అంతకమున్న సర్వకలుషాంతకముఙ్ నగవయిరివాక్యమున్! జెంతకువచ్చు నెచ్చెలులచేవిని పుణ్యమహాతరంగిణీ!
కాంతలు దానుశుక్తిమతి కౌశికుగొల్వఁగవచ్చె దేవతా,సంతతియాత్మ నాత్మశుభ సంతతికల్మికిసంతసిల్లఁగాఙ్॥

టీ॥ అంతకమున్న-అంతకుముందుగానే, సర్వకలుషాంతకముఙ్-సమస్తకల్మషాపహారమైన,నగవైరివైరివాక్యముఙ్-దేవేంద్రునియొక్క-వాక్యము,అనగా వసురాజునిమిత్తమయి గిరికను అడిగినమాట, చెంతకువచ్చు నెచ్చెలులచేవిని-తనసమీపమునకువచ్చినచెలికత్తెలవలనవిని, పుణ్యమహాతరంగిణీ కాంతలును దాను, పుణ్యప్రదమైనమహానదీకాంతలును దానును,శుక్తిమతి-శుక్తిమతిమహానది, దేవతాసంతతి-దేవసమూహము,ఆత్మఙ్-మనస్సునందు,ఆత్మశుభసంతతికల్మికిఙ్-తనయొక్క-శుభసంతానకలిమికి,సంతసిల్లఁగాఙ్-సంతోషింపగా, కౌశికుగొల్వఁగవచ్చెఙ్- దేవేంద్రుని సేవింపవచ్చినదాయెను.మహేంద్రగుగ్గులూలూకవ్యాళగ్రాహిషు కౌశికః॥అని అమరము.

సీ॥ అమృతమూర్తి వహించుహరజటాసంభవ సుమనోమణులబ్రోచు సోమకన్య! ధరనుద్ధరించుభూధారరాజతనూజతమ
మెల్లవారించుతపనపుత్రి । కాలవైషమ్యముగడపురుద్రాంఘ్రిజ చలువలువెదజల్లు మలయహిత । యభవసాధనరత్న
మగుపినాకోత్పన్నయార్యాప్తి వెసఁగుశీతాద్రిజాత। మఱియుదక్కినపుణ్యనిమ్నగలు మరుదధీశభవ్యనిదేశాపదేశము
ననిజాప్తశుక్తిమతీతనయావివాహ। మహమునకువచ్చి రాత్మీయమహిమ మెరసి॥ 33॥

టీక॥ అమృతమూర్తి వహించిహరజటాసంభవ- అమృతమనగా మోక్షము,స్వరూపము వహించునాకాశగంగయనఅనియర్థము- హరుడమృతస్వరూపుడుగనుక నతనిజడలవలనబుట్టినగంగయునమృతస్వరూపమును వహించినదనుట,అమృతమూర్తియనగా జంద్రుడుగనుక హరుడుచంద్రునివహించినాడుగనుక హరజటాసంభవమైనగంగయును జంద్రునివహించినదని ప్రకారాంతము. అమృతమనగానుదకముగనుక నుదకస్వరూపము వహించినదని భావము. ఇక్కడ గంగయమృతమూర్తిని వహించినదనగా గంగోదకములు సుధాధవళములనియును, సుధామధురములనియును,నుపమయును దెలియబడుచున్నది.సుమనోమణులబ్రోచుసోమకన్య- దేవతాశ్రేష్ఠులనుబ్రోచెడు నర్మదానదియును అని యర్థము. సోముడు దేవతాశ్రేష్ఠులనుబ్రోచెడువాడుగనుక నతనివలనబుట్టిననర్మదయును దేవతాశ్రేష్ఠులనుబ్రోచుచున్నదనుట.మంచిమనస్సుగలవారిని రక్షించుచున్నదని భావ. ధరనుద్ధరించుభూధారరాజతనూజ భూమినుద్ధరించెడు భూధారరాజతనూజయనెడు నదియని అర్థము. ఆదివరాహము భూమినుద్ధరించినదిగనుక దత్ప్రభవమైన నదియును భూమినుద్ధరించుచున్నదనుట భూమిజనులనుద్ధరించుచున్నదని భావము.తమమెల్లవారించు తపనపుత్రి- అంధకారనివారణము సేయుయమునానదియని అర్థము. సూర్యుడంధకారనివారకుడుగనుక దత్పుత్రియైనను నంధకారనివారణము సేయుచున్నదనుట.అజ్ఞాననివారణము సేయుచున్నదని భావము. కాలవైషమ్యముగడపురుద్రాంఘ్రిజ-కాలవిపర్యాసమును గడపుచున్న రుద్రాంఘ్రిజయనెడు నదియును యని యర్థము.రుద్రుడు కాలత్రయాబాధ్యుడుగనుక దతదంఘ్రిజయును గాలత్రయాబాధ్యయనుట. యమదండము లేకుండునట్లుగా జేయుచున్నదని భావము. చలువలువెదజల్లుమలయదుహిత-శైత్యములను వెదజల్లునట్టి తామ్రపర్ణి నదియునని యర్థము. మలయపర్వతముచందనాలయమై చలువలువెదజల్లుచున్నదిగనుక దత్పుత్రియును జలువలువెదచల్లుచున్నదనుట అతిశీతలోదకముగలదని భా. అభవసాధనరత్నముగుపినాకోత్పన్న అభవునికి సాధనశ్రేష్ఠమైన పినాకినీనదియును అని-అ. పినాకము భవునకునుత్తమసాధముగనుక దదుత్పన్నయును నభవునకునుత్తమసాధనమనుట. అభమనగా జన్మరాహిత్యముగనుక దత్సాధనములలో శ్రేష్ఠమగుచున్నదని భావము. ఆర్యాప్తివెసఁగుశీతాద్రిజాత- గౌరీప్రాప్తిచేతనొప్పుచున్నశీతాద్రిజాతయనెడునదియును యని అర్థము. శీతాద్రిగౌరీప్రాప్తిచేతనొప్పుచున్నదిగనుక దత్సంభవయును గౌరీప్రాప్తిచేతనొప్పుచున్నదనుట.ఆర్యజనప్రాప్తిచేతనొప్పుచున్నదని భావము.ఇంతవఱకును. కారణగుణాహి కార్యగుణానారభంతే అనెడు న్యాయమునను సంధి-చెప్పినాడు.మఱియుఙ్- వెండియు,తక్కినపుణ్యనిమ్నగలుఙ్- శేషించినపుణ్యనదులును,మరుదధీశ-దేవతాధిపతియైనయింద్రునియొక్క, భవ్య-ముఖ్యమైన, నిదేశ-రమ్మనుమనియాజ్ఞాపించుటయనెడు,అపదేశమునఙ్-వ్యాజముచేత,నిజాప్త-తమకాప్తురాలైన, శుక్తిమతీనదియొక్క- తనయా-కూతురైనగిరికాదేవియొక్క,వివాహమహమున

కుఙ్-వివాహోత్సవమునకు,ఆత్మీయమహిమమెఱసి-స్వకీయప్రభావముచేతప్రకాశించి-అనగా నామరూపత్వముచేతస్త్రీరూపధారణముసేసియనుట-వచ్చిరి-యేతెంచిరి.

శా॥ ఉత్సాహంబుననిట్లనేకతటినీవ్యూహంబులేతేరగా। వత్సాళిస్వైనుకొన్నగోగణములేవఙ్ వచ్చెదోడ్తోమహీ। భృస్సందోహ మభంగశృంగములునాపీనస్నుతాంచన్నితంబోత్సేధంబువృషోపసర్పణవిధాయోగ్యక్రమంబుందగఙ్॥

టీ॥ ఉత్సాహంబునఙ్-ఉల్లాసముచేత, ఇట్లు-ఈప్రకారముగా,అనేకతటినీవ్యూహంబులు- నదీసమూహములు- ఏతేరగాఙ్-రాగా.వత్సాళిస్వైనుకొన్న-లేతదూడలను వెంబడించివచ్చిన-గోగణములేవఙ్-ఆవులగుంపువలె-తోడ్తోఙ్-వానివెంటమహీభృత్సందోహము-పర్వతసమూహము, వచ్చెఙ్ ఏతెంచెను-ఏతీరుగాననిన- శృంగములనగా-శిఖరములును-గొమ్ములును- (శృంగంప్రభుత్వేశిఖరేచిహ్నేక్రీజలయంత్రకే।విషాణోత్కర్షయోః అని.)అభంగ-వైకల్యములేని-శృంగములు-శిఖరములు-అనిపర్వతపరమైనఅర్థము.వైకల్యరహితములైన కొమ్ములని అని-గోగణపరమైనఅర్థము. ఆపీన అంతటస్థూలములైన,(స్నుప్రస్థలోన్నమదస్త్రియామ్ అని అ.)స్నుశబ్దము కొండలయందువర్తించునుగనుక-స్నుతా-చరియుగలుగుటచేత-అంచత్-ఒప్పుచున్ననితంబ-కటిప్రదేశముయొక్క,ఉత్సేధంబు- ఔన్నత్యమును-అనిపర్వతపరమైనయర్థము. ఆపీనమనగా బొదుగు.(ఊధస్తుక్లీబమాపీనం- అని-అ.) స్నుతమనగా స్రవించునట్టిది. (స్యన్నరీణంస్రుతంస్నుతం-అని-అ.) ఆపీనస్నుత-స్రవించునట్టిపొదుగులయొక్కయు-అంచన్నితంబ- వొప్పుచున్నపిరుదులయొక్కయు, ఉత్సేధంబు ఔన్నత్యమని గోగణపరమైనఅర్థము. వృషోపసర్పణవిధాయోగ్యక్రమంబుఙ్- వృషశబ్దమునకారాంతమై యింద్రునియందు వర్తించునుగనుక నింద్రానుసరణమందలియోగ్యమైనరీతియునుయనిపర్వతపరమైనఅర్థము.వృషభానుసరణయోగ్యక్రమమని గోగణపరమైనఅర్థము.తగఙ్-తగియుండగా, వచ్చెనని సంబంధము. ఈపద్యములో వత్సాళిస్వైనుకొన్నగోగణములేవఙ్ యని చెప్పుటయెందుకనిన నదులన్నియు పర్వతములవలనబుట్టినవిగనుక లేతదూడలుముందరనడువగా నావులువెనుకదగిలినడిచినట్లు లునదులుముందుపోగా పర్వతములువాని వెంటనేపోయెనని తాత్పర్యము.గోగణమునకును పర్వతసమూహమునకును నుపమానోపమేయసిభావముగల్పించి అర్థద్వయముగలుగ జెప్పినాడు

సీ॥ అజ్ఞాతగోత్రయునాదిశక్తిసుగోత్రభవయయ్యెనితనిగర్భమునబుట్టి। యాదిభిక్షుండుదుర్గాధ్యక్షుడయ్యెనీతని
పాదతీర్థమాదలధరించి। మితతేజుడగుజగన్మిత్రుడుత్కటవసుస్థితినొందెనీతనిదిక్కుజేరి । కులమువారభిరా
మగోరత్నములుగాంచిరితనిశేషంబునకిచ్చగించి॥ తే॥ తనకొకమఘాంశమొసగుననియ్యానిమిషులకు।ననవరతయాగభాగభోజనములొసగి।యితడుపదైకగురుడననెసగుననుచు। నాకులునుతింపవచ్చెమేనాకుటుంబి॥ 34॥

టీ॥ ఈపద్యములో హిమవత్పర్వతమును వర్ణించినాడు-ఏలాగనిన అజ్ఞాతగోత్ర-గోత్రమనగానికెక్కడగులమనియర్థము. తెలియబడనికులముగలదైన-అనాదిశక్తి- ఆదియేర్పడనిశక్తి,ఇతనిగర్భమునబుట్టి-ఇతనికిపుత్రికగబుట్టి, సుగోత్రభవయయ్యెఙ్-సత్కులప్రసూతురాలాయెనని అర్థము. కులములేదనియును హిమవత్పర్వతమునకు పార్వతిగాబుట్టినదనియును భావము. ఆదిభిక్షుండు-జన్మమెత్తినదిమొదలుభిక్షుకుడైనవాడు, ఈతనిపాదతీర్థమాదలధరించి- ఇతనిపాదోదకమును శిరస్సునధరించి-దుర్గాధ్యక్షుడయ్యెఙ్-దుర్గాధిపతియయ్యెనని అర్థము. ఆదిభిక్షుడనెడు నామముగల శివుడు హిమవంతునియొక్క-పాదములయందు అనగా ప్రత్యంతపర్వతములయందు ప్రవహించుచున్న గంగను శిరస్సున ధరించినాడనియు దుర్గాదేవికి పెనిమిటియైనాడనియును భా.(పాదాఃప్రత్యంతపర్వతాః అని అ.)మితతేజుడగు జగన్మిత్రుడు-అల్పతేజుడైనలోకోపకారకుడు-ఈతనిదిక్కుజేరి- ఇతనిప్రాపుసచేరి-ఉత్కటవసుస్థితినొందెఙ్-అపరిమితధనస్థితినిబొందెనని అర్థము. జగద్బంధుడైనసూర్యుడు దక్షిణాయనమందు మితతేజుడగుచున్నాడనియును, నుత్తరాయణమందు ఉత్కటతేజుడగుచున్నాడనియును భా. దేవభేదేనలేరశ్మౌ వసూరత్నేధనే వసు అని వి.హిమవంతుడుత్తరదిక్కునందుండెడువాడుగనుక నీతనిదిక్కుజేరియని చెప్పినాడు.కులమువారు-కులమువారందఱును-ఇతనిశేషంబునకిచ్ఛగించి- ఇతనిభుక్తశేషమనుభవించుటకు సమ్మతించి, అభిరామగోరత్నములుగాంచిరి- మనోహరకిరణప్రకాశముగలరత్నములను గాంచిరని అర్థము. ఇక్కడ గోశబ్దము కిరణవాచకము. సమస్తపర్వతములును వత్సాకృతియైన హిమవంతుని యెంగిలికిచ్ఛగించియభిరామములైన గోరూపభూసంబంధరత్నములను బొందినవని భావము.ఇక్కడ గోశబ్దము భూవాచకము.(స్వర్గేషుపశువాగ్వజ్రదిఙ్నేత్రఘృణిభూజలే। లక్ష్యదృష్ట్యా స్త్రియాంపుంసి గౌః అని అ.)పూర్వకాలమందు సమస్తమైనపర్వతములును భూమిని గోవునుగాను,హిమవంతుని లేగనుగాను జేసి-రత్నములను నోషధులను బితికినవని పురాణప్రసిద్ధము.తనకొకమఘాంశమొసగు-తనకునొక్క-యజ్ఞభాగమిచ్చిన, అనిమిషులకుఙ్-దేవతలకు, అనవరతయాగభాగభోజనములొసగి- సంతతమును యజ్ఞభాగభోజనములు పెట్టియనియర్థము. యజ్ఞాంగములైనసోమలతౌలకుత్పత్తిస్థానమనియు నిజోపరిప్రదేశకృతయాగభా

గభోజనములొనగూర్చెనని యనుథా. ఇతడపగతైకగురుండననెనగుక్- అపగతమైనఋణముగలవారలపర్ణులు. అనగా ఋణము లేనివారు. ఇతడు ఋణము లేనివారికి ముఖ్యగురుఁ డనగాన నృణశ్రేష్ఠుడనునట్టులుగానొప్పను అని- అ. ఋణము లేనివాడు పరమసంతుష్టుడని మహాభారతమందలి- యారణ్యపర్వమందు జెప్పియున్నది. పంచమేఽహని షష్ఠే వా శాకం పచతి స్వే గృహే। అనృణో హ్యప్రవాసీ చ స వారిచర మోదతే అనియక్ష ప్రశ్నలలో- కో మోదతే యన్నప్రశ్నకు ధర్మరాజు చెప్పిన యుత్తరము. గౌరీజనకుడని భావము. అనుచుక్- అనిపలుకుచు- నాకులు నుతింపక్- దేవతలు పొగడగా- మేనాకుటుంబి- మేనకాదేవికి భర్తయైన హిమవంతుడు- వచ్చెక్- ఏగుదెంచెను.

తే. గీ॥ ఆడకుమెట్టదొరకుహస్తావలంబ। మగుచుమేనకవచ్చె భవ్యగుణమంజి।
మనమరాళిమానసమునమనమరాళి। మనమరాలివివాహసంభ్రమముజూడ॥ ౩౫

టీ॥ ఆవడకుమెట్టదొరకుక్ - ఆహిమవత్పర్వతరాజునకు, హస్తావలంబమగుచుక్ - చేయూతయగుచు- మేనకవచ్చెక్- మేనకాదేవివచ్చెను- ఎందుకనిన - భవ్యగుణమంజిమక్- సుగుణములయొక్క- మంజులత్వముచేత- అమరాళిమానసమునక్- దేవతాసమూహముయొక్క- మానసమనెడుమానససరోవరమందు- మనక్- మనుటకు- మరాళి - హంసాంగనయైన- మనమరాలి- కుమారునికూతురైనగిరికయొక్క, వివాహసంభ్రమముజూడక్- కల్యాణోత్సవముజూచుకొఱకు- వచ్చెననిసం.

సీ॥ పిడుగుకైదువుపెట్టుతడకట్టుగాబయోధిమహాషధిరసంబుచమరెననగ। గడలికరళ్ళరాయిడిగీడ్పడితటాంత
వనరాజిమైనంటవ్రాలెననగ। మున్నీటిపెన్నీటిముదురుచిల్వలజడికిబచ్చలజోడుదొడిగెనననగ। దనకుంద
నవుచాయపెనునీటికుప్పకప్పెననినపసబసరెక్కెననగ। సంతతజలాంతరాళసంస్థానమహిమ। బ్రాచిపట్టిన
మేనితోబయలుమెఱసి। వచ్చెవలిగట్టుతోలిపట్టివాసవాధి। వాహితనజానుజభవాపివాహమునకు॥ ౩౬

టీ॥ పిడుగుకైదువుపెట్టు- వజ్రాయుధపుదెబ్బకు- తడకట్టుగాక్- స్తంభమగునట్టులుగా- పయోధి- సముద్రుడు- మహాషధిరసంబుచమరెననగక్- సిద్ధమూలికలయొక్క- రసముపూసెనోయన్నట్టులుగాను- కడలికరళ్ళరాయిడిగీడ్పడి- సముద్రతరంగఘట్టనముచేతమరలబడి- తటాంతవనరాజి- తీరమందలివనసమూహము- మైనంటవ్రాలెననగక్- దేహమంటునట్టులుగావ్యాపించెనోయన్నట్టులుగాను- మున్నీటి- సముద్రముయొక్క- పెన్నీటిముదురుచిల్వల- పెద్దనీరుతాచుపాములయొక్క, ఆలజడికిక్- విషవేధకు- అనగావిషమెక్కకుండునట్టులుగా - పచ్చలజోడుదొడిగెననగక్ - గరుడపచ్చలచేతనిర్మింపబడినకవచముదొడిగినాడోయన్నట్టులుగాను- గరుడపచ్చలువిషహరములనిప్రసిద్ధము. తనకుందనవుచాయ- కుందనపుబంగారమువంటి తనదేహకాంతి- పెనునీటికుప్ప- మహాజలరాశియొక్క, కప్పెసిన- నీలిచుగలదగా- పసబసరెక్కెననగక్- మెఱుపుగలపసరుచాయమేర్పడిమెనోయన్నట్టులుగాను- సంతత- నిరంతరమును- జలాంతరాళ- ఉదకముయొక్కయంతఃప్రదేశమే- సంస్థాన- నివాసముగాగలిగిన- మహిమక్- ప్రభావముచేత- ప్రాచిపట్టిన- పచ్చప్రాకుడుపట్టిన- మేనితోక్- శరీరముతోడ- బయలుమెఱసి- సముద్రపుకుక్షివల్లనండిబయలుదేరి- వలిగట్టుతోలిపట్టి- హిమవంతుని ప్రథమపుత్రుడైనమైనాకుడు- వాసవ- ఇంద్రునిచేత- అధివాహిత- పూనుకొనబడిన- నిజానుభవావివాహమునకుక్- తనతమ్ముడైనకూతురైనగిరికాదేవిపెండ్లికి- వచ్చెక్- అరుగుదెంచెను.

చ॥ ఇహవురుదేవసంభరణులిర్వురుబ్జకరోన్నమత్కరాం। తరమహనీయులిర్వురుననంతగుణాఢ్యులుగావునం
బరి। స్వరసమతాసమగ్రతరసఖ్యమునంగవగూడి మేరుమం। ధరిధరణీధరాన్వయులుసులువచ్చిరితత్క్షణంబునక్॥ ౩౭।

టీ॥ ఈపద్యమునమందరపర్వతమేరుపర్వతములకు రెంటికిసినర్థద్వయముగలుగ జెప్పినాడుగనుక నభేదాధ్యవసాయమని తెలియవలయును. ఎట్లనగా- ఇహపురుదేవసంభరణులు- ఇద్దఱును దేవసంభరణులనగా దేవతలకుగృహమైభరించినవాడని మేరుపర్వతపరమైన- అ. దేవతలచేత సముద్రమథనార్థమైభరింపబడినవాడని మందరపర్వతపరమైన- ఇర్వురుక్- ఇద్దఱును, అబ్జకరోన్నమత్కరాంతరమహనీయులు- అబ్జశబ్దముచంద్రునియందును- శంఖమందును- ప్రవర్తించుచున్నదిగనుక- అబ్జకర- చంద్రధరుడైనహరునియొక్క, ఉన్నమత్కరాంతం- ఎత్తబడుచున్నహస్తమందు- మహనీయుడు- చాపమైయొప్పినవాడని మేరుపర్వతపరమైనఅర్థము. అబ్జకర- పాంచజన్యధరుడైనశ్రీమహావిష్ణువుయొక్క, ఉన్నమత్కరాంతరములచేతదరువబడినవాడని మందరపరమైనఅర్థము. అబ్జోనభ్యంతరే చంద్రే సిన్ధుశైలశంఖపద్మయోః- అని. వి. ఇర్వురుననంతగుణాఢ్యులు- ఇద్దఱునునననంతగుణాఢ్యులన- శేషరూపశింజినీగుణయుక్తుడని మేరుపరమైనఅర్థము- దీర్ఘమైన- వాసుకిరూపమైనరజ్జుత్రాటితోగూడినవాడనియుమందరపరమైనఅర్థము, కావునక్- అందువలన- పరస్పర- ఒకరితోనొకరికైన- సమతా- సమానధర్మములనలని- సమగ్రత- సంపూర్ణమైన సఖ్యమునక్- మైత్రిచేత- కవగూడి జతగూడినవారై- మేరుమందరధరణీధరాన్వయులు, మేరుమంద

రపర్వతకులశ్రేష్ఠులు, వచ్చిరితత్క్షణంబునక్- ఆక్షణమందయరుదెంచిరి.

ఉ॥ రోహణశైలరాజమునురుద్గిరితోడనెవచ్చెనిట్లివై। వాహికకార్యకర్తమఘవంతుడనంతసువర్ణరత్నసం।
దోహమురాశివోసివిబుధుల్మనుజుల్భుజగుల్నుతింపగా। నాహిమవత్కుమారతనయామణికుంకువదెచ్చెనోయనక్॥

టీ॥ రోహణశైలరాజము- రోహణాచలశ్రేష్ఠము, మరుద్గిరితోడనెవచ్చిరిట్లెక్- మేరుపర్వతముతోగూడవచ్చినిటెచెను- ఎటులనిన- వైవాహికకార్యకర్త- పెండ్లికార్యముచక్కపఱుచునట్టి- మఘవంతుడు- ఇంద్రుడు- అనంతసువర్ణరత్నసందోహమురాశివోసి- అపరిమితమైనబంగారుయొక్కయు- మణులయొక్కయు సమూహముకుప్పగాబోసి- విబుధులు- దేవతలును- మనుజులు- మానవులును- భుజగులు- పన్నగులును- నుతింపగాక్- కొనియాడగా- ఆహిమవత్కుమారతనయామణికిక్, హిమవత్పర్వతపుత్రుడైనయాకోలాహలునియొక్క- పుత్రికారత్నమునకు- అనగాగిరికాదేవికి- కుంకువదెచ్చెనోయనక్- కుంకువయనగాబడుచుగలవారికిచ్చునట్టి యొలిగనుక నట్టియొలిదెచ్చినాడోయనునట్టులుగా- సువర్ణరత్నమయమైనరోహణాచలశ్రేష్ఠమువచ్చెనని తేనినసంబంధము.

మ॥ మఱియుక్ వచ్చిరిధాత్రిగల్లునగసామ్రాజ్యైకధౌరేయులం। దఱుదద్భూరిభరాప్తిగ్రుంగునవనిందామ్యప్పణాజిబ।
ల్మొఱసంధించుచునుండెగానివసుకల్యాణంబువీక్షింపరా। వెఱశాక్ శేషుఁడు శేషవృత్తికగునేవిస్రంభసంచారముల్॥ ౩౮

టీక॥ మఱియుక్- వెండియును, ధాత్రిగల్లు- భూమియందుగలిగిన, నగసామ్రాజ్యైకధౌరేయులందఱుక్- పర్వతసామ్రాజ్యమునకుముఖ్యధురంధరులైనవారందఱును- అనగాపర్వతాధీశ్వరులందఱును- వచ్చిరి. ఏతెంచిరి- తత్- ఆపర్వతశ్రేష్ఠులయొక్క, భూరి- అధికమైన, భర- భారముయొక్క, ఆప్తిక్- ప్రాప్తిచేత, క్రుంగు- దిగబడుచున్న, అవనిక్- భూమిని, శేషుడు- శేషాహి- తామ్యత్- సుడివడుచున్న- ఫణారాజిక్- పడగగుంపునందు- పల్మొఱసంధించుచుక్- మాటిమాటకిసిగుదుగుపడుచుచు ఉండెగాని ఉండెనేగాని- వసుకల్యాణంబువీక్షింపరావెఱశౌక్ - వసురాజువివాహముచూచునిమిత్తమువచ్చుటకుజడిసెను- కల్యాణమన్నచోటకాంచనార్థకమైన శబ్దద్వయమునుబుచ్చుకొన్నాడుగనుక జమత్కారముగ్రహింపవలయును. శేషవృత్తికిక్- దాసవృత్తిగలవానికనిఅర్థము. శేషశబ్దవృత్తిగలవానికనిభావము. వృత్తియనగానభిధానవృత్తివిస్రంభసంచారములు- ప్రణయసంచారములు- అనగావేడుకకొరకైనవిహారములు- అగునే- అవునా- అనగాయుక్తపడవనుట.

ఉ॥ వచ్చినసింధుకాంతలనవారితసత్కృతుడాభివృద్ధిచే। హెచ్చగజేసిగోత్రశిఖరీంద్రులనున్నతిగారవించివై।
యచ్చరలోకభర్తయుహిమాలయసూతికినాస్పదంబుగా। నచ్చటనొక్కనూతనమహానగరంబు వదిందలంచినక్॥

టీ॥ వచ్చినసింధుకాంతలక్ - వివాహార్థమైవచ్చినదీకాంతలను- అవారితసత్కృతుడాభివృద్ధిచేహెచ్చగజేసి- అనివారితమైనసత్కృతాసాభివృద్ధిచేతనతిశయింపజేసి- గోత్రశిఖరీంద్రులక్- కులపర్వతశ్రేష్ఠులను- ఉన్నతిగారవించి- ఔన్నత్యముచేతబెద్దకనుచేసి- అభివృద్ధియున్నచోట- ఉన్నతియున్నచోటను- స్వారస్యస్పష్టము. ఏమనిన- ఏధర్మముగలవారియందునాధర్మముపాదించినవాడాయెననుట, వైయచ్చరలోకభర్తయుక్- స్వర్గలోకాధిపతియైనయింద్రుడును - హిమాలయసూతికినాస్పదంబుగాక్- కోలాహలపర్వతునకాధారమగునట్లుగా- అచ్చటనొక్కనూతనమహానగరంబువదిందలచినక్. ఆస్థలమందొకనవీనమైనమహాపట్టణమునుమనస్సునదలచగా, ఈపద్యమునకు ముందరిపద్యముతో నన్వయము.

సీ॥ నిమ్నప్రపాతాంతనిర్ఝరసంఘతోగనుపట్టెగోటయైకటకపరిధి। మణిచిత్రకిరణతోరణమాలికలతోబ్రకాశించె
గృహములై గహ్వరములు। శుచికరోపలభంగసోపానసరణితోజెలగెసౌధాళియైశిఖరపాళి। ఘనసారవను
సాంద్రగంధసారములతో నలరెనంగడులైతటాజిరములు। కలమధురకోకిలాలాపకలనతోడ। జెన్నలరెగన్నె
తైకొన్నిన్నలతలు। సమధికస్కంధశాఖాభుజములతోడ। దవరెదరులప్రగణ్యులైతనుపుతెల్ల॥ ౪౦॥

టీ॥ నిమ్న- లోతైన- ప్రపాతాంత, ప్రపాతమనగాబర్వతశిఖరముక్రిందనుండెడునున్నతప్రదేశము. ప్రపాతస్తుతటో భృగుః- అని- అ. అట్టిప్రపాతముఅచివరలనుబ్రవహించునట్టి- నిర్ఝర- సెలయేరులనెడు- ప్రవాహోనిర్ఝరోఝరః- అని- అ. పరిఘతోక్- అగడ్తతోడను- కటకపరిధి- కటకమనగాసానువు- కటకంవలయేసానౌ అని- వి. పరిధియనగావలయము. పరివేషస్తుపరిధిః అని అమరము. వలయాకారసానువుఅనగావలయాకారముగానున్నసిలువ్రుబండలచాలు- కోటయై- ప్రాకారమై- కనుపట్టెక్- చూడబడియెను- మణి- రత్నములయొక్క, చిత్ర- నానావిధములైన కిరణ- కాంతులనెడు- తోరణమాలికలతోక్- తోరణసమూహములతోడను- గహ్వరములు- గుహలు- గృహములై- మందిరములై- ప్రకాశించెక్- విలసిల్లెను- శుచికర- ధవళకిరణుడైనచంద్రునియొక్క, ఉపల- శిలల యొక్క- అనగాచంద్రకాంతశిలలయొక్క- భంగ- శకలములనెడు- సోపానసరణితోక్- సొటా

ల్పుంతోడ,శిఖరిపాళి-శృంగసజ్జికి, సౌధాళియె-హర్మ్యశ్రేణియైు, తెలరేక-ఒప్పెను, ఘనసార-కర్పూరపరటులనెడుకర్పూరముతోడను,వసుసార- రత్నశ్రేష్ఠమునెడు యోగ్యాకరమణులతోడను, ఇక్కడ వసుశబ్దము రత్నపరము.గంధసార-చందనవృక్షములనెడుచందనముతోడను, తటాజిరములు- ఆజిరమనగా నంగణముగనుక, తటాంగణములు.అంగడులై-ఆపణములై,అలరేక-ఒప్పెను, కలమధుర- అవ్యక్తమధురములైన, కోకిలాలాప-కోయిలపలుకులనెడు, కలసతోడక-అవ్యక్తమధురములైనగోయిలపలుకులవంటిబలుకులతోడ, కొమ్మవిన్నాణములు- కొమ్మలేవీగెలు,కన్నులై- కన్నెపసుచుట్టై,చెన్నలరేక-బాగుమీఱెను,సమధిక-పుష్పశోభములై, స్కంధప్రకాండములనెడు భుజశిరస్సులుగల, శాఖ కొమ్మలనెడు,భుజములతోడ-బాహువులతోడను,ఆఖువులెల్ల- వృక్షములన్నియు,తరుణాగ్రగణ్యులై- తరుణపురుషజనశ్రేష్ఠులై, తనరె-ఒప్పుచుండెను,ఇక్కడనింద్రియనిగ్రహముచేతసిజ్జాదులకుపరిపూర్ణరూపము సిద్ధించుటవల్ల ఆరోపశంక సేయగూడదు.

ఉ॥ ధాతుపరాగరక్తిమయు దంతవిభక్తియు జామరప్రకా। శాతిశయంబు సంకులమదాంకసముగ్రదళీకదంబసం।
భూతియు గర్భరాకృతియు బుష్కరభూతియు బూనిభద్రతా। ఖ్యాతివహించిమించె బృథుగండములచ్చటసద్భుతంబుగాక॥

టీక॥ ఈపద్యమందు కోలాహలపర్వతస్థితగండశిలలు పట్టణోచితభద్రగజఖ్యాతినివహించినవని చెప్పి వాడుగనుక గండశిలార్థములన్నియు భద్రగజధర్మములుగా జెప్పబడుచున్నవి, ఏలాగనిన- ధాతుపరాగరక్తిమయు- గైరికధాతుపరాగరక్తిమయును, గైరికరేఖాశృంగారరంజనంబును. దంతవిభక్తియు దంతశబ్దము సానువులందు వర్తించుచున్నది. దంతస్సానుని కధ్యతే అనివి. సానువిభాగమును- గజదంతవిభాగమును, చామరప్రకాశాతిశయంబు- చమరీమృగసమూహముయొక్క ప్రకాశాతిశయమును,వింజామరలయొక్క ప్రకాశాతిశయమును, సంకులమదాంకసముగ్ర- సంకులమనగా జవ్వాదిపిల్లులు,వాటియొక్క మదచిహ్నములనియర్థము. సంకులమన్నచోట, అసంబద్ధాభ వేద్వాక్యం స్త్రీయాం- అనెడు అథర్వణవచనముచేతపుంస్త్వము చెప్పినవాడుగాను సంకులమదాంకమన్నది, షష్ఠీభవేద్ద్వితీయాతుల్యాసభ్యోరుషస. స్థితావామృన్-అనెడు సూత్రముచేతషష్ఠిస్థానమందు, సంకుల- అద్వితీయవచ్చినది. సంకులమైనగజమదచిహ్నమునునని అర్థాంతరము. కదళీకదంబసంభూతియు- కదళీవృక్షములయొక్కయును, కదంబవృక్షములయొక్కయు సంభవమును, పతాకాసమూహసంభవము.కదళీవైజయంత్యావరంభాయాం సారిణాంతరే। కదంబను- హాలుస్సిద్ధార్థే పేనికురంబగేఅనివిశ్వము. గర్భరాకృతియు-తమయొక్క నీలవర్ణమును,గజనీలవర్ణమును. పుష్కరమనగా జలమును. గజతుండాగ్రమును. పుష్కరంకరిహస్తాగ్రేవాద్యభాండముఖేజలే-అని అమరము. భూతియనగా సమృద్ధియును, మాతంగశృంగారమును. భూతిర్మాతంగశృంగారేజాతౌభస్మనిసంపత్-అనివి,పుష్కరభూతియు- జలసమృద్ధిని, తుండాదండశృంగారమును,బూని ధరించి, పృథుగండములు- మహత్తరములైనగండశిలలు,అచ్చట-ఆస్థలమందు, అద్భుతంబుగాక- ఆశ్చర్యమానట్టుగాను- భద్రతాఖ్యాతివహించిమించె- భద్రశబ్దము భద్రగజమందును, శుభమందువర్తించుచున్నదిగనుక, భద్రగజత్వఖ్యాతివహించిఅనగాభద్రగజములైమించెననియర్థము. గండములనగా గండదోషములు గనుక గండదోషములు శుభములయ్యెనని అద్భుతార్థము.

ఉ॥ జాతికినెల్ల రాజపరిచర్యయు గాలికి నెక్కుడన్నవిఖ్యాతియు రాగురంగములుగట్టిననేమితపంబొనర్చెనో।
యాతతశృంగభారరహితాస్మమహాముఖకాంతతాప్తినా। రాతనగా రెసన్నియు దురంగములైతదభీష్టసంపదక॥

టీక॥ జాతికినెల్ల-తమయొక్క కురంగసామాన్యమునకంతటికిని, రాజపరిచర్యయు-నృపసేవయునుఅనియర్థము,చంద్రసంగతియనిభావము. గాలికినెక్కుడన్నవిఖ్యాతియు- గమనవేగముచేతవాయువునకంటెనధికమనెడు ప్రఖ్యాతియునుఅనియర్థము, వాయుదేవునకువాహనమనిభావము.రాక- ఈరెండునువచ్చుకొఱకు, కురంగములు-లేళ్ళు,గట్టిననేమితపంబొనర్చెనో కో. కోలాహలపర్వతమందుయెట్టితపస్సుచేసెనో, తదభీష్టసంపదక- వాటికోరికప్రకారముగాను, ఆతత- వ్యాపమున్నశృంగభారరహిత-కొమ్ములులేనట్టి,ఆస్మమహాముఖ- స్వకీయమహాముఖములయొక్క, కాంతతాప్తిక-సౌందర్యప్రాప్తిచేత, పౌరాతన రాదుసన్నియుదురంగములై- అన్నియుతురంగములై యొప్పెభళాయనియర్థము. శృంగమనగా ఉకారముగనుక,ఆతతశృంగభారరహిత- ఉపకారరహితమైన,ఆస్మమహాముఖ- తమకురంగశబ్దముఖవర్ణమైన, కాంత-కకారముయొక్క, అంతమనగాలోపముగల, తాప్తిక- తకారప్రాప్తిచేత, తురంగములైతనరారెననియర్థము. అనగాఉకారరహితమైనకురంగశబ్దాదికకారము కేవల కకారమని గ్రహించవలెను. కేవల కకారస్థానమందు తకారమువచ్చి కకారముమీదిఉకారముతోగూడుకొని తువర్ణమైనదనియాశయము. అనగా కురంగాకారము తుతురంగాకారమైకురంగశబ్దము తురంగశబ్దమైఆకృతిచేతను నామముచేతను కురంగములు తురంగములయ్యెననుట.

చ॥ హరిపరతంత్రవృత్తియు మహామణిచాపశరానుబంధబం। ధురతయు రాజహంసకవినోదనముంబవిఘోషఘర్ఘర।
స్వరమును జిత్రవిగ్రహవిశంకటభావముబూనిశైలరా। ట్పురివరదంబులై శరదనూన్నత సెంజపలాంశుసంపదక॥

టీక॥ ఈపద్యమందు కోలాహలపర్వతమండలి మేఘములు పట్టణోచితరథములయ్యెనని చెప్పినాడుగనుక మేఘధర్మములన్నియు రథధర్మములుగా జెప్పబడుచున్నవి- ఏలాగనిన- హరిపరతంత్రవృత్తియు- హరిశబ్దము ఇంద్రునియందును, అశ్వమందును వర్తించుచున్నదిగనుక, ఇంద్రపరాధీనవృత్తిని-అశ్వపరాధీనవృత్తిని- మహామణిచాపశరానుబంధబంధురతయు- మణిచాపమనగా నింద్రధనుస్సును- రత్నమయచాపంబును- శరమనగా జలంబును, బాణంబునుగనుక, ఇంద్రచాపజలసాంగత్యసౌందర్యమును- రత్నమయచాపబాణసాంగత్యసౌందర్యమును- రాజహంస- రాయంచలనెడు- కవి-జలపక్షులయొక్క, నోదనముక-తిరస్కారమును- లేక. రాజ-చంద్రునియొక్కయు, హంస-సూర్యునియొక్క, కవి శుక్రునియొక్కయు, నోదనముక- ఆచ్ఛాదనమును- రాజహంసక- రాజశ్రేష్ఠులయొక్క, వినోదమునక- క్రీడను- పవిఘోషఘర్ఘరస్వరమును- ఘర్ఘురస్వరముఁవంటియనగా నేమి ధ్వనివంటివజ్రనిర్ఘోషమును అనగా గర్జితమును, వజ్రనిర్ఘోషసదృశమైనేమిధ్వనిని- చిత్రవిగ్రహవిశంకటభావము- కామరూపశరీరమహత్వమును, అద్భుతాకారమహత్త్వమును, విశంకటంపృథు బృహద్విశాలంపృథులంమహత్. అనిఅమరము. బూని-వహించి-శైలరాట్పురిక- కోలాహలరాజపట్టణమందు, అరదంబులై-రథములై, శరదముల్-మేఘములు-చపలా- మెరుపుతీగెలయొక్క,అంశుసంపదక- కిరణసంపత్తిచేతనని మేఘపరమయినయర్థము. చంచలములైన కాంతిసంపదచేతనని రథపరమయినయర్థము. నెరసెక-వ్యాపించెను.

చ॥ గిరివరఘోరకందరలఁగేవలవన్యగశైకవృత్తిచే। దరలకయున్నసత్తపముతప్పనియట్టికేసరుల్నృకే।సరులయిపూర్ణపౌరుషవిశాలతమించెమహానృకేసరిం।బరుసకుమారొ్మొగంబిడమిభక్తుఁబ్రోవసటల్ఘటింపమిక॥

టీక॥ గిరివర-కోలాహలపర్వతసంబంధములైన- ఘోర-భయంకరములైన- కందరల-గుహలయందు- దరీతుకందరో హాస్త్రీ- అనిఅమరము. కేవల-ముఖ్యమైనట్టుగా, వన్య-వనమందలి- అగ- వృక్షములవల్ల- జ-పుట్టినఫలాదికములేవిగలవో వాటియందైన- ఏకవృత్తిచే- అదేవృత్తిచేత- అనగా కేవల వృక్షఫలాద్యాహారనియతవ్యాపారముచేతనుఅనియర్థము. యడవిలోనుగులే ముఖ్యాహారముగానుండుచున్నవనిభావము. తరలకయున్నసత్తపము- చలింపకయున్నసత్తపము. అనగా తపశ్చర్యతప్పనె వ్యర్థమౌనా, కాదుగనుకనే. కేసరుల్- సింహములు- అప్పురిక- ఆపట్టణమందు-నృకేసరులై- పురుషశ్రేష్ఠులై, పూర్ణపౌరుషవిశాలత- సంపూర్ణపరాక్రమాతిశయమ్మచేతననియర్థము. పూర్ణపురుషాకృతిచేతననిభావము. (పౌరుషంపురుషస్యోక్తభావేకర్మణితేజసి- అనివిశ్వము.) మహానృకేసరిక - మహావిష్ణుసింహుని - మించె- అతిక్రమించెను, ఏలవల్లననిన- పరుసకుమారొమొగంబిడమి- శత్రువునకువిముఖుఁడై సంపహించకపోవుటచేతను- భక్తుఁబ్రోవ సటల్ఘటింపమిక- సటలనగా సత్యములు. భక్తజనరక్షణమునకు సత్యమునఘటింపకపోవుటచేతను మహావిష్ణుసింహునిమించెననిసంబంధము. మహావిష్ణుసింహుడైతే పరుసకుమారొమొగంబెట్టినవాడును, భక్తుని బ్రోచుట కసత్యముఘటించినవాడును అని దోషారోపము. మొగంబిడుటయనగా సింహవక్త్రము వహించినవాడనియును, సటఘటించుటయనగా మెడమీద వెంట్రుకలు గలవాడనియును భావము. కేసరులు నృకేసరులయి మహానృకేసరిని జయించిరన్నందున కేసరులు తపోవిశిష్టమైన నృకేసరిజన్మమునుబొంది ఆజన్మమందు తమకంటెనధికుడైన మహానృకేసరినిజయించిన సర్వోత్కృష్టదశను జెందిరనని సారస్యమును సూచించుచున్నది. సటయన్నపదమసత్యవాచకమన్నందుకు॥ క॥ వలపులుసటదాప్రబలనహా। అనిసారంగధరచరిత్రమునందు ప్రయోగము.

సీ॥ విపులవప్రంబులువిప్రవరావాసవాటములు-కల్యాణకూటములును। భూరివారవగణములుభూరికంచుకిఖడ్గహరిరాజతతులుయాధాధిపులు। శ్యామాసమాజముల్యామోదవిటప్రకాండసాల్సాలతండములు।
నిజకరస్థానముల్నిరుపమాననాదవినోదములు శోణినాదములును। గలుగుగాకేమినగములగలుగుటహహ। కలయనవిమొల్లనిజనామగరిమవలలకచటనుచితారగతిబూనుటరిది గాక। యవగహాదిక్యసబ్బటనంబ యెయ్యవనము॥

టీక॥ విపులవప్రంబులు- విస్తారమైనసానువులును-విప్రవరావాసవాటముల్- పక్షిశ్రేష్ఠనివాసస్థానములును- కల్యాణకూటములును,కాంచనశృంగములును, (కూటోస్త్రీశిఖరశృంగం- అనిఅమరము.) భూరివారవగణముల్- వరాహసమూహములును, భూరికంచుకి- అనేకసర్పములయొక్కయు, ఖడ్గ, ఖడ్గమృగములయొక్కయు, హరి- సింహములయొక్కయు, రాజ- యక్షులయొక్కయు, తతులు- సమూహములును, రాజాధౌర్నృపేచంద్రే యక్షక్షత్రియశక్రయోః - అనివిశ్వము.

యూథాధిపతులు - మృగయూథాధిపతులును, శ్యామాసమాజముల్ - ప్రేంకణపుఠీగగుంపులును, సామోద- పరిమళయుక్తములైన, విటప-తరువిస్తారములుగల, ప్రకాండముల్ - వృక్షస్కంధములును, సరసులతండములు - కొలకులయొక్క-సమూహములును, నిర్జరస్థానముల్ - దేవతాస్థానములును, నిరుపమగణికావినోదముల్ - సమానరహితములైనఅడవిమొల్లలయొక్క-వినోదములును, (గణికాయూథికాంబష్ఠా, అనిఅమరము.) వంశీనినాదములును- బొంగువెదుళ్లయొక్క-నాదములును, కలుగుగాకేమి- కోలాహలాద్రియందుండగానేమాయెను, నగములుకలుగుటరుదే - పర్వతముయందుండుట ఆశ్చర్యమా, యనగాకాదు. ఇకనేమనిన, కలయనివియెల్ల- ఈచెప్పబడినవప్రాదులన్నియును, నిజనామగరిమవదలక-స్వకీయనామధేయగౌరవమునువిడిచిపెట్టక, అచటను ఆస్థలమందు. ఉచితార్థగతినిబూనుట- పట్టణోచితరీతినివహించుట, అనగావిప్రులవప్రంబులు-విస్తారములైనకోటలును, (సానుప్రాకారయోర్వప్రః అనివిశ్వము.) విప్రవరావాసవాటముల్ - బ్రాహ్మణశ్రేష్ఠులయొక్క-నివాసశ్రేణులును, కల్యాణకూటములును శోభనగృహములును. (వాసకూటోద్వయోశ్శాలా- అనిఅమరము.) భూదారవర్గముల్-భూపతిసమూహములను, భూరికంచుకిఖడ్గిహరిరాజతతులు- భూరి- అనేకులైన, కంచుకి- కవచధారులయొక్క-యు, ఖడ్గి-ఖడ్గధరులయొక్క-యు, హరి-అశ్వములయొక్క-యు, రాజ-క్షత్రియులయొక్క-యు, తతులు- సమూహములను, యూథాధిపతులు- సేనానాయకులును, శ్యామాసమాజములు- యౌవనమధ్యస్థలమైనస్త్రీలయొక్క-సముదాయములును- సామోదవిటపప్రకాండములు- సంతోషయుక్తులైన విటశేఖరసమూహములును- (విటపోనస్త్రియాం స్తంబశాఖావిస్తారపల్లవే। విథాధీపేనా- అనిమేదిని.) సరసులతండములును- రసికజనులయొక్క-సమూహములును-నిర్జరస్థానములు. యువజననివాసస్థానములును, నిరుపమగణికావినోదములు - అసమానలైనవేశ్యాంగనలయొక్క-వినోదములును- వంశీనినాదములును- పిల్లనగోవులయొక్క-నాదములును- అవుట- అరిదిగాక- ఆశ్చర్యముగాక-అనగ- అనుపట్టుగా- హరికృపక్- ఇంద్రానుగ్రహముచేత- వనము- కోలాహలపర్వతారణ్యము, పట్టణంబయ్యెక్- ఒకపట్టణమాయెను.

మ॥ ఘనఘోషార్భటియుక్సమీరణముఖాఘూతాహితానాహత । స్వననానాసుషిరావళీఘుమఘుమవ్యాపారమంగిన్నతీ ।నినదంబుంగలకంఠికారవసుధానిష్యూతియుక్ఝర్ఝరా । ఘనినాదంబునునందుగ్రందుకొనుచుక్గప్పెంగకుప్పాళికిక్॥

టీక॥ ఘనఘోషార్భటి- మేఘగర్జయనుఅనిఅర్థము, తాళాదికాంస్యవాద్యఘోషమనియర్థాంతరము. (కాంస్యంతాళాదికంఘనం-అనిఅమరము.) సమీరణ-వాయువుచేత- ముఖాఘాత- ముఖప్రదేశమందలితాకుడుచేత, ఆహిత- కూర్చబడినదియు- అనాహత- అప్రతిహతమైనదియునైన, స్వన-నాదముగల- నానాసుషిరావళి- నానావిధబిలసమూహమందలి- ఘుమఘుమవ్యాపారముక్ ఘుమఘుమకారమంనుయనిఅర్థము- సమీరణసమ్యక్ ఈరణసమీరణం- అనగా లెస్సగాబలుకుచున్నదైన- ముఖ-ముఖముచేత- ఆఘాత- పూరించుటచేత ఆహితానాహత- ఆహితమును - అనాహతమునైన- స్వననాదముగల- నానా- నానావిధములైన- సుషిరావళి- వంశాదివాద్యములయొక్క- ఘుమఘుమవ్యాపారమనియర్థాంతరము. (వంశాదికంతుసుషిరం- అనియమరము.) కిన్నరీనినదంబుక్ కిన్నరపక్షికాంతానినాదమును అనియర్థము. కిన్నరవాద్యవిశేషనినాదమనియర్థాంతరము. కలకంఠికా- ఆడుకోవెలలయొక్క, ఆరవసుధానిష్యూతియుక్ - నాదామృతస్రవణమునని యర్థము, అవ్యక్త- మధురమయినకంఠనాదములు- స్త్రీలయొక్క-మధురారావమనియర్థాంతరము- ఝర్ఝరాఘనినాదంబును- విశీర్ణనదీప్రవాహనినదమును అనియర్థము, వాద్యవిశేషకృతనినదమని యర్థాంతరము. అనగా జాగంటలనాదమనుట- వాద్యప్రభేదాడమరుమడ్డుడిండిమఝర్ఝరాః । విలంబితంద్రుతంమధ్యంతత్త్వమోఘఘనంక్రమాత్॥ అనిఅమరం॥ అందుగ్రందుకొనుచుక్- ఆకోలాహలాచలపట్టణమందుసంకులధ్వనియవుచును, కకుప్పాళికిక్- దిక్సమూహమును, కప్పెక్- ఆచ్ఛాదించెను. అనగాదిక్కు-లన్నిటినిగ్రస్మెననుట. దిశస్తుకకుభఃకాష్ఠా అ॥ అనమరము॥

మ॥ అగురుక్షోదపటీరభేదఘనసారామోదసంభేదము। ల్మృగనాభిద్రవచర్చికల్వికచమల్లీమాలికల్కొరరా।
జగదుద్భ్రాజివిరాజితోరణములంచద్చామరంబుల్ధగ। ద్ధగితామాల్యమణీవితానకములుండద్బాబింబోల్చెందగక్॥

టీ॥ అగురుక్షోద- అగురువృక్షచూర్ణముయొక్క-యు- పటీరభేద- చందనభేదముయొక్క-యు- ఘనసార- కర్పూరపరటులయొక్క-యు, ఆమోదసంభేదములు- పరిమళమేళనములనియర్థము, అగురుచందనకర్పూరమేళనమనియర్థాంతరము మృగనాభిద్రవచర్చికలు-మృగములయొక్క, నాభిరక్తస్రపూతలనియర్థము, కస్తూరికాకర్దమచర్చలనియర్థాంతరము, వికచమల్లీమాలికలు- వికాసయుక్తములయినమల్లెతీగెలయొక్క-చాల్పులనియర్థము. వికసించినమల్లెపూలదండలనియర్థాంతరము. కీరరాజ- రాజకీరజాతివిరాజితోరణములు-విరాజితోరణములవలెనుండెడురాజకిరణములయొక్క- తెక్క-చాల్పులనియర్థము.

కీరరాజరుద్రాజిసదృశవిరాజతోరణములనియర్థాంతరము. అంచచ్చామరంబుల్- ఒప్పుచున్న చమరీమృగసమూహములనియర్థము. వింజామరలనియర్థాంతరము. ధగద్ధగితామాల్యమణీవితానకములుక్- ధగధగమెఱయు విలువలేనిమణిస్తోమములనియర్థము. రత్నములుమేలుకట్టులనియర్థాంతరము. అస్త్రీవితానముల్లోచః- అనిఅమరము, తద్బాబింబోల్చెందగక్- ఆస్థలమందుయుక్తమౌనట్లుగాప్రకాశించెను.

సీ॥ పద్మినీనవపాత్రపాలికానీతగంధరజంబు లొకవంకదావులీన । వరవర్ణినీవర్గపరికల్పితాంగరాగవిశేషమొకచాయగడలుకొనగ । రంభోరుకాండోత్కరపురోముఖన్యస్త ఫలజాతమొకదెసబరిఢవిల్ల । బూగీసుకంధరాపుంఖితక్రముకతాంబూలీదళములొక్క-పొంతనెసగ। ఖుత్రకాంతాభిలక్షితారాత్రికములు । శ్రుతిహితద్విజకామినీసుస్వరములు।మృగవిశాలేక్షణాదత్తమృగమదములు।బలసీయందుశుభార్థవైభవముదెలుప॥ ౪౯॥

టీ॥ పద్మినీ పద్మలతచేత-నవపాత్రపాలికా - పాలికాకారనూతనపత్రసమూహముచేత, ఆనీత- స్వీకరింపబడినవైన.గంధరజంబులు, పరిమళయుక్తములైనపుష్పములనియర్థము. పద్మినీ-పద్మినీజాతిస్త్రీలచేత- నవపాత్రపాలికా-నూతనపాత్రశ్రేణిచేత- ఆనీత- తేబడిన-గంధరజంబులు- గంధవాళ్ళనియర్థాంతరము, వొకవంకదావులీన, వొకవైపునవాసనలుగుప్పగానును-వరవర్ణినీవర్గ-ప్రేంకణపుఠీగలయొక్క-సమూహముచేత, పరికల్పిత- కల్పింపబడిన- అంగ- స్వకీయాకారముయొక్క-రాగవిశేషము,సత్కచ్ఛాయావిశేషమనియర్థము. ప్రేంకణపుఠీగరెట్టగానుండును- వరవర్ణినీవర్గ- స్త్రీసమూహముచేత-పరికల్పిత-చేయబడిన- అంగరాగవిశేషము - మైపూతయనియర్థాంతరము. స్త్రీరత్నేచఫలిన్యాంచ దృశ్యతేవరవర్ణినీ-అనివిశ్వ॥ వొకచాయగడలుకొనగ- వొకవైపునప్రకాశించగానును- రంభా-యరటిచెట్టచేత-ఉరు- గొప్పలయిన-కాండ-స్కంధములయొక్క, ఉత్కర- సమూహముయొక్క- పురోముఖ అగ్రభాగమందు- న్యస్త-ఉంచబడిన-యనగాగెలవెయ్యబడిన-ఫలజాతము ఫలసమూహమనియర్థము, రంభోరు- స్త్రీలయొక్క,కాండ-సమూహముయొక్క,ఉత్కర- ఉన్నతకరములయొక్క-పురోముఖ అగ్రభాగమందు- న్యస్త-ఉంచబడిన- ఫలజాతము-నానావిధఫలసమూహమనియర్థాంతరము, వొకదెసబరిఢవిల్ల- వొకవైపుననొప్పుచుండగానును-పూగి పోకచెట్లచేత- సుకంధరా- యోగ్యమైనకంఠప్రదేశమందు-పుంఖిత-నిండింపబడిన- క్రముక-పోకలును-తాంబూలీదళములు-తమలపాకుతీగెలునుఅనియర్థము, అనగాపోకచెట్లునుతమలపాకుతీగెలునుమెలగియున్నవనుట. పూగీసుకంధరా-పోకపోదెలవంటికంఠములుగలస్త్రీలచేత- పుంఖిత- కూర్పబడిన-క్రముకతాంబూలీదళములు- పోకలునతమలపాకులునని యర్థాంతరము. ఒక్క-పొంతనెసగ - వొకవైపునతిశయించగాను, మిత్రకాంత సూర్యకాంతములచేత, అభిలక్షిత-కనుపరచబడిన-ఆరాత్రికములు - రాత్ర్యభావములనియర్థము, అనగాసూర్యకాంతమణిదీప్తులచేతను రాత్రులుగూడ పగళ్ళవలెనేయుండుచున్నవనిభావము. ఇక్కడ రాత్రియేరాత్రికమని స్వార్థమందలికప్రత్యయమునివిచారించవలెను. మిత్రజనులయొక్క- కాంతలచేతనివాళింపబడిన మంగళారతులని యర్థాంతరము. శ్రుతిహిత-శ్రవణానందకరములయిన - ద్విజకామినీ-పక్షికాంతలయొక్క, సుస్వరములు- యోగ్యమైనకంఠనాదములనియర్థము. శ్రుతిహితద్విజ- వేదాధ్యయనపరులైనబ్రాహ్మణోత్తములయొక్క, కామినీ- స్త్రీలయొక్క, సుస్వరములు-యోగ్యమైనపెండ్లిపాటలయొక్క- స్వరములనియర్థాంతరము. మృగవిశాలేక్షణా- కస్తూరీమృగకాంతలచేత- దత్త-ఇవ్వబడిన-మృగమదములు- కస్తూరికలనియర్థము. మృగములయొక్క-వలెనేవిశాలములయిన నేత్రములుగలస్త్రీలచేత నివ్వబడిన మృగమదములనియర్థాంతరము. బలసీ-యీచెప్పబడినవన్నియుబలిష్ఠములై- అందు ఆకోలాహలపర్వతపట్టణమందు - శుభార్థవైభవముదెలు- శుభనిమిత్తకమయినవిభవమునుతేటపఱచగాను, ముందరికన్వయము. ❋

చ॥ కనుగొనికన్నెనెచ్చెలులుకాననదేవతలాయహార్యశా। సనవసువాసవప్రబలసఖ్యము హాత్మమనోరథద్రుమా।
తనఫలపాకరేఖయనుముదంబునమెన్నుచుబుణ్యవాహినీ । వనితలుదారుసామయికవైభవముల్సమకూర్పునంతటక్॥ ౫౦

టీక॥కనుగొని-చూచి, కన్నెనెచ్చెలులు- గిరికాదేవియొక్క-ప్రియసఖులయిన, కాననదేవతలు-వనదేవతలు, ఆయహార్యశాసనవసువాసవప్రబలసఖ్యమును- పర్వతభంజనులైయేకకార్యధుర్యులయిన- వసు- భూమీంద్రవహేంద్రులయొక్క-ప్రబలమైనస్నేహమును, ఆస్మనమనోరథద్రుమనూతనఫలపాకరేఖయని - తమకోరికలనెడువృక్షములయొక్క-ఫలపరిణతియనుఅనగాఫలించుటయనుఎన్నుచు, కొనియాడుచును, ఇక్కడనెచ్చెలులువనదేవతలుగనుక వారికివృక్షఫలంబులసంబంధముస్ఫురించుచున్నది, పుణ్యవాహినీవనితలు వారు-పుణ్యనదీకాంతులునుతమరును, సామయికవయిభవముల్సమకూర్పునంతట్- సమయోచితములయినవయిభవములనుసిద్ధపరుచుచున్నసమయమునను, ముందరికన్వయము.

క॥ ఈరేయొకశుభలగ్నం । బీరేవివరించివరునకింతికిఁగుశలం।
బీరేయనవాచస్పతి । యీరేడుజగంబులేను నేలికబలికెన్॥ ౫౧

టీక॥ ఈరేయి- ఈరాత్రి, ఒకశుభలగ్నంబు- ఒకమంచిముహూర్తమును, ఈరేవివరించి- మీరేవిచారించి, వరునింతికి, వధూవరులకు, కుశలంబిరేయన- క్షేమమిచ్చురేయనిపలుకగాను, వాచస్పతి- బృహస్పతి, ఈరేడుజగంబులేలునేలికబలికెన్- చతుర్దశభువనపరిపాలకుఁడైనయింద్రునిగూర్చియొకవాక్యముపలికెను.

శా॥ సూర్యాదిగ్రహతారకాతదధిపస్తోమంబులోనిట్టిస । త్కార్యంబీవుభరింపశోభనముహూర్తధ్యానపుణ్యాపగా।
హార్యస్వాములు పెండ్లిపెద్దలయిరానస్మత్కృతాచార్యకం। బార్యప్రస్తుతమైవధూవరులకత్యైశ్వర్యమీజాలదే॥ ౫౨

టీక॥ సూర్యాదిగ్రహ- సూర్యుడుమొదలైననవగ్రహములతోను, తారకా- అశ్విన్యాదినక్షత్రములతోడను, దధిపస్తోమంబుతో - ఆనక్షత్రములధికదేవతలైనయశ్వ్యాదిదేవతలు మొదలైనవారితోను, ఇట్టిసత్కార్యంబీవుభరింప - ఇట్టిసత్కార్యమునీవుపూనుకోగాను, శోభనముహూర్తధ్యానపుణ్యాపగాహార్యస్వాములును - ముహూర్తకాలమందుమహాసంకల్పములో జెప్పబడుచున్నగంగాదిపుణ్యనదులును, మేరుప్రముఖపర్వతములును. పెండ్లిపెద్దలయిరాన్- పెండ్లికితీర్పరులైనవారైవచ్చియుండగాను, అస్మత్కృతాచార్యకంబు- నాచేతజేయబడినఆచార్యత్వము, ఆర్యప్రస్తుతమై- పూజ్యులచేతస్తోత్రముజేయబడినదై, వధూవరులకత్యైశ్వర్యమీజాలదే - వధూవరులకత్యంతవైభవమునియ్యజాలదా, యనగానివ్వగలుగుననుట. నక్షత్రాధిపతులనిర్ణయము. కాలామృతగ్రంథమునందు ౩-వశ్లోకమందు జెప్పబడియున్నది.

చ॥ అళిఘటమీనకేసరిశరాసనగోమకరంబులంగచం। బులగునేత్రమధ్యములబూర్ణికటిజంఘికలన్ జయించిని।
స్తులదనజాంగనాధికయశోనిధియైనయపత్రపృత్తికిం । గలికికిసిద్ధ్యుడన్మిధునకల్పనయోగ్యమటంచుబల్కెనన్॥ ౫౩

టీక॥ అళిఘటమీనకేసరిశరాసనగోమకరంబులన్- అళియనగా వృశ్చికమును, తుమ్మెదయును. ,,అళిర్వృశ్చికభృంగయోః,,అనివిశ్వము- గోవనగావృషభమును, భూమియును. వృశ్చిక కుంభ మీన సింహ ధను ర్వృషభ మకర రాసులననియర్థము.కచంబులన్- తలవెండ్రుకలచేతను, కుచ- కుచములచేతను, నేత్ర- నేత్రములచేతను, మధ్య- నడుముచేతను, పూర్ణికటిజంఘులన్- కనుబొమలకె తసితంభో పరిభాగము చేతపిక్కలచేతను, జయించి- తిరస్కరించియనుక్రమాలంకారము. ఇక్కడనుచములచేత నళిసిజయించినదనగా తుమ్మెదనుజయించినదనియును కటిచేత గోవ్రనుజయించినదనగా భూమినిజయించినదనియునుభావము. ఘటాదిపదములకర్థద్వయమునుస్పష్టము.నిస్తులకన్ - యనగాతులారాశినతిక్రమించుటజేతననియర్థము. సమానరహితత్వముజేతననిభావము. అజాంగనాధికయశోనిధియైన- అజయనగామేషరాశియును, అంగనయనగా కన్యారాశియు, ఆయుష్మంతుడిరాధికయశోనిధియైనదనిభావము. అపత్రపృత్తికిన్ - కర్కటరాశివలెవక్రవృత్తిలేనిదానికనియర్థము. చక్కనినడకగలదనిభావము. కలికికిని- ఇట్టిగిరికాదేవికి, మిథునకల్పనయోగ్యమటంచుబల్కెన్- మిథునలగ్ననిర్ణయమునకుయుక్తమనపలుకగానుయనియర్థము. మిథునమనగా స్త్రీపురుషులయుగ్మరూపముగనుక మిథుననామకలగ్నకల్పనయోగ్యమనియునియర్థము.

శా॥ ఆచార్యోదితలగ్నమంగళమహార్యస్వామికిజెప్పియా । ప్రాచీపాలుడుచేదిభర్తకెరిగింపన్వచ్చెజంచత్కృతా।
కాచాంచల్యముకార్యసిద్ధియుసరిగానంబుకల్యాణచ । ర్యాచారంబునుతూర్యఘోషమువరాహ్వానంబుసూచింపగన్॥ ౫౪

టీక॥ ఆచార్య- బృహస్పతిచేత, ఉదిత- చెప్పబడిన, లగ్నమంగళము- మహూర్తరూపమైనశుభమును, ఆహార్యస్వామికిజెప్పి- పర్వతాధిపతియైనకోలాహలునికితెలియజేసి, ఆప్రాచీపాలుడు- పూర్వదిక్కునుపాలించునట్టియింద్రుడు, చేదిభర్తకు- వసురాజునకు, చంచత్కృతాకాచాంచల్యము కార్యసిద్ధియు - ప్రకాశించుచున్నధ్వజపటకార్యసిద్ధియాటను, సురీగానంబుకల్యాణచర్యాచారంబును- దేవతాస్త్రీలయొక్కసంగీతము, వివాహమంగళాచారమును. తూర్యఘోషమువరాహ్వానంబు- చతుర్విధవాద్యధ్వని, అనగాకాంస్యతాళమృదంగవేణువీణానాదము వరునిపిలుచుటను. సూచింపగన్- సూచనసేయునట్లుగా, ఎరుగింపన్- తెలియజేయుటకు, అనగావివాహకార్యసిద్ధినితెలియజేయుటకు, వచ్చెన్- వచ్చినవాడాయెను, అనగానింద్రుడువసురాజునకు వివాహకార్యము సిద్ధపరచివచ్చిన లక్షణములుధ్వజపట చాంచల్యాదులచేత సూచనసేయుచును తద్వృత్తాంతము వసురాజునకు తెలియజేసెడుకొఱకు వసురాజువద్దికి దేవేంద్రుడువచ్చెనని తాత్పర్యము.

ఉ॥ నిండుమనంబునందనమనీషితమెల్లఘటింపవచ్చునా। ఖండలురాకచారణముఖంబుననున్నయెరింగిచేదిభూ।
మండలభర్తగాంచెనతిమాత్రముదంబదియెందుజిత్రమే । కొండలుపిండిసేయుశతకోటియుతుండుహితుండుగల్గినన్॥ ౫౫

టీక॥ నిండుమనంబునన్- సంపూర్ణభావముచేత- తనమనీషితమెల్లఘటింపవచ్చు - తనవాంఛితమంతయునసఫలముగవచ్చున అఖండలురాక- దేవేంద్రునియొక్కవచ్చుటను, చారణముఖంబున- చారణులముఖవచనమువల్ల- మున్నయెరింగి- ఇంద్రుడురాకముందుగానే తెలుసుకొని- చేదిభూమండలభర్త - చేదిరాజ్యాధిపతియైనవసురాజు- అతిమాత్రముదంబు- అతిశయమైనసంతోషమును- కాంచె- పొందెను - అదియెందుజిత్రమే - ఆరాగునసంతోషించుటలోకములో నాశ్చర్యమా, అనగా కాదనుట. ఏమనిన- గొండలుపిండిసేయు, పర్వతములను నుగ్గునుగ్గుజేసెడు- శతకోటియుతుండు- వజ్రాయుధహస్తుడు, హితుండుగల్గినన్- ఆప్తుడుగాగాననియర్థము. ఇదివెనుకకన్వయము. అసాధ్యసాధకుడైన శతకోటిపదార్థముగలవాడు హితుడుగా గాననియును స్ఫురించుచున్నది.

తే॥ రత్నకూటవిహారగౌరవమెకాని । యెందుకుస్పృష్టియెఱుగని యింద్రుపదము।
లపుడునిజమౌళిరత్నకూటాగ్రసరణి।గూర్చెనుచితంబుగావసుక్షోణిభర్త॥ ౫౬

టీక॥ రత్నకూట- రత్నసమూహముమీది- విహార- సంచారమందలి- గౌరవమెకాని- ఘనతయేగాని-యెందు-యెప్పుడును- కుస్పృష్టియెఱుగని- కుత్సితజనస్పర్శమెఱుగని- ఇంద్రుపదములు- దేవేంద్రునిపాదములనిఅర్థము. ఇంద్రునిపాదములు, రత్నకూటమనగా మేరుపర్వతముగనుక దానియందు సంచరించునట్టిదనియును, కుస్పృష్టియనగా భూస్పర్శముగనుక అదియెఱుగనివనియునుభావము. అపుడు-ఆసమయమందు- వసుక్షోణిభర్త-వసురాజు-ఉచితంబుగా- అర్హమైనట్లుగా- నిజమౌళిరత్నకూటాగ్రసరణిగూర్చె- తనకిరీటమందలిరత్నసమూహముయొక్క-అగ్రభాగమందుసందర్భముచేసెను. అనగా రత్నకూట విరహముగల యింద్రునిపదములకు రత్నకూటవిహారమే యొనగూర్చినాడనియర్థము. అనగానింద్రునిపాదములు తనకిరీటముమీదసోకునట్లుగానింద్రునకువసురాజు నమస్కరించెనని తాత్పర్యము.

క॥ అడుగులకెరగినజెండిలి । కొడుకవుగమ్మనుచునలమికొనివజ్రిముదం।
బడరనొడలెల్లగన్నులు । గడలుకొనంజూచియవనికాంతునిబలికెన్॥ ౫౭

టీక॥ అడుగులకెరగిన - పాదములకునమస్కరించగాను - పెండిలికొడుకవుగమ్మనుచును - పెండ్లికొడుకవుగమ్మని- అలమికొని - కౌగలించికొని- వజ్రి- దేవేంద్రుడు- ముదంబడర - సంతోషమతిశయించగా- ఒడలెల్లగన్నులుగడలుకొనంచూచి - తనగాత్రమంతయును నేత్రమయమైనట్లుగా నతిప్రీతిచేతచూచియనిఅర్థము. గాత్రకలితసహస్రనేత్రుడనిభావము. అవనికాంతునిబలికెన్-వసురాజునుగూర్చియొకవాక్యముపలికెను.

ఉ॥ నిన్నటిమావుమాపురమణీరమణీయసభావిభాగభా। గున్నతరత్నపీఠి
గొలువుండిసురాంగనలాడగిన్నరుల్।కిన్నరమీటిపాడదిలకింపుచునియ్యో
డకేలరాడకో।మన్నిరవద్యమిత్రుడనిమక్కువమీరనినుందలంచితిన్॥ ౫౮

టీక॥ నిన్నటిమావు- నిన్నటిమాపటివేళ- మా- మాయొక్క, పురమణీ- పట్టణశ్రేష్ఠమైనస్వర్గమందలి- రమణీయ- సుందరమైన- సభా- ఏకదేశమును- భాక్- పొందియున్న- ఉన్నత-పొడవైన- రత్నపీఠి- చింతామణిరత్నమయసింహాసనమందు, గొలువుండి - కొలువుదీర్చికూర్చుండి - సురాంగనలాడ - రంభాద్యప్సరసలునృత్యముసేయగాను - కిన్నరుల్కిన్నరమీటిపాడ కిన్నరులనెడుదేవయోనులు వీణావిశేషములుమీటుచుగానముసేయగాను, తిలకింపుచు - విమర్శించిచూచుచును, ఇయ్యెడకేలరాడకో మన్నిరవద్యమిత్రుడని - నాయొక్కసర్వోత్కృష్టుడైనస్నేహితుడు ఇక్కడికెందుచేత రాడాయెనోయని, మక్కువమీరనినుదలంచితిన్-ప్రేమయతిశయించగానిన్నుదలచితిని.

క॥ తలచిభవదీయమానస । తలంచినెఱింగినె తతలకెనోకోనా!
చెలిపేనామనిశోకిం । కలువలచెలికనుచునిదురకంటికిరామిన్॥ ౫౯

టీక॥ తలచి- తలచుకొని, భవదీయమానసతలంచియెరింగి- నీమనఃప్రదేశమందలివిచారమునుదివ్యజ్ఞానసంపత్తిచేత తెలుసుకొని, నా చెలి-నాస్నేహితుడు పేరామనిచెలికిన్-వసంతునికిసఖుడైనమన్మథునికి-కలువలచెలికి-చంద్రునకును, ఎంతతలకెనోకో-ఎంతభయపడెనోకదా- అనుచు-అనివిచారించుచును నిదురకంటికిరామిన్- కంటికినిద్రరాసపోవుటచేతనుఅనియర్థము. దేవతలు అస్వప్నులనిభావము. ముందరిపద్యముతోనన్వయము.

ఉ॥ అంబకపంచకంబు గలయంబచరింపుచు నంబకత్రయా । డంబరిశౌలిచేగడు విడంబితుడైన యనంగుడాసహా।
స్రాంబకబాంధవుంజెనకె యూరడబెట్టెడి వాడెయ్యెండుజి । త్రంబునదావకాంగభవతాపనివారణతత్పరుండవై॥

టీక॥ అంబకపంచకంబు-బాణపంచకము- కలయఁబచరింపుచు- కలయున్నట్టుగాఁ బ్రయోగము సేయుచును- అంబకత్రయాడంబరశాలిచే-బాణత్రయముగలవానిచేత- కడువిడంబితుఁడైన- మిక్కిలితిరస్కృతుఁడైన, అనంగుఁడు- అంగరహితుఁడైన మన్మథుఁడు, ఆసహస్రాక్షబాంధవుం జెనకియోరడిఁబెట్టెడివాఁడయ్యెంచు- సహస్రబాణములుగలవానియొక్క స్నేహితుఁడైనదగిరి బాధపెట్టెడువాఁడాయెనా-అనితలంచుచుననుయుక్తార్థము. అంబకశబ్దము నేత్రమందునువర్తించుచున్నదిగనుక హరుఁడు, త్రిలోచనుఁడు- దేవేంద్రుఁడు-సహస్రలోచనుఁడు- అనిభావము. చిత్తంబున-మనస్సునందు- తావకాంగభవతాపనివారణతత్పరుండవైన నీయొక్క-మన్మథతాపమును నివారించుటయందవలిఆసక్తిగలవాఁడవై- ముందరికన్వయము. ఇందులో అనంగపదము అంగరహితుఁడుగనుక దుర్బలుఁడని సాభిప్రాయము.

ఉ॥ ప్రొద్దునవచ్చి శీతనగపుత్రుని గన్నియ వేఁడు గట్టు । పెద్దలఁ బుణ్యవాహినుల బెండ్లికి రానియ
మించి నీకునఁ । మ్ముద్దులకన్నె నిచ్చువగ ముఖ్యునకొక్క పురీలలామకం । బుద్దవిడిఁ గ్సృజిం
చి సుముహూర్తమునే డెయనక్రయంబునక్ ॥ ౬౧

టీక॥ ప్రొద్దునవచ్చి-నేటియుదయకాలమునవచ్చి, శీతనగపుత్రుని గన్నియ వేఁడి- హిమవత్పర్వతపుత్రుఁడైన కోలాహలునిచిన్నదానినడిగి- గట్టురా పెద్దల-పర్వతశ్రేష్ఠులైన మేరుమందరాదులనునుఁ పుణ్యవాహినుల-పుణ్యనదులను- పెండ్లికి రానియమించి-వివాహోత్సవమునకు వచ్చునట్లుగా నాజ్ఞాపించి-నీకును ముద్దులకన్నె నిచ్చువగ ముఖ్యునకు- నీకొరకు కన్యనిచ్చునట్టి కోలాహలునికి- ఒక్కపురీలలామకంబుద్దవిడిఁ గ్సృజించి- ఒకపట్టణశ్రేష్ఠమును శీఘ్రముగా నిర్మించి - సుముహూర్తమునే డెయనక్- మంచిముహూర్తము నేఁడే అని బృహస్పతిగారు చెప్ప గాను-రయంబునక్- శీఘ్రగతిచేత- ముందరికన్వయము.

శా॥ గంధర్వానకదుందుభిధ్వనులతో గంగాదిసాధ్వీరమా । బంధుశ్రీపరిణీతిగానములతో భూ
వ్యద్విజాశీర్వచ । స్సంధానంబులతో నగేంద్రతనయా సాంద్రానురాగద్విప । స్కంధా
రూఢునినిన్నఁ బెండ్లికొడుకుం గావింపఁ గావచ్చితిక్ ॥ ౬౨

టీ॥ గంధర్వ-గంధర్వులచేతవాయించబడునట్టి- ఆనక-నిస్సాణములయొక్కయు-దుందుభి-భేరులయొక్కయు-ధ్వనులతో-నాదములతోను-దురిదుమధ్వనులతోననిపాఠాంతరము. అప్పుడుదుందుమయిఁ ఆనకధ్వనిగనుకరణమాయున్నది. గంగాది. మందాకినిమొదలైన- సాధ్వీ-పుణ్యాంగనయొక్క, రమాబంధుశ్రీపరిణీతిగానములతో- లక్ష్మీనారాయణులయొక్క పెండ్లిపాటలతోనున్న- భవ్యద్విజాశీర్వచస్సంధానంబులతో-యోగ్యులైన బ్రాహ్మణులయొక్కయాశీర్వాదసంఘటనములతోను- నగేంద్రతనయా-గిరికాదేవియందలి- సాంద్రాను రాగ-దట్టమైనయనురాగము నెడు, ద్విపస్కంధారూఢునినిన్న- ఏనుగునెక్కిననిన్న- పెండ్లికొడుకునువిహితమైనస్వశురగృహగమనకాలకర్తవ్యమైన గజారోహణమునుసూచించినాఁడనిస్వాగస్యముగ్రహింపవలెను. ముద్రాలంకారము. పెండ్లికొడుకుం గావింపగావచ్చితిక్-పెండ్లికొడుకును జేసెదునిమిత్తము వచ్చినాను.

చ॥ అనిన మహేంద్రునానతి ముఖానతి గాంచు మహామహేంద్రుఁడే । మ్మనమానసంబుగా నెరిగి మంత్రిపురోహితదండనాథశా ।
సనధరులాయుగంబు శుభసంభ్రమసన్నహనానులాపము । ల్తానపగ సమ్మహానగరముంగయి సేయుగ బంచిరెంతయుఁ ॥

టీ॥ అనిన మహేంద్రునానతి-ఈలాగనిపలికిన దేవేంద్రునియనుమతివల్ల- ఇక్కడ ఆనతియనెడు పదమునకు ఆజ్ఞ ప్రసిద్ధమునకు సర్వభయము, ముఖానతిగాంచుమహామహేంద్రుఁడు-ముఖానతియనగా సిగ్గుచేత ముఖము వంచుట. తత్కాలమును పొందునట్టిమహాపురందరుఁడైనవసురాజుయొక్క, ఇక్కడ ఆనతివలన ఆనతిగాంచెననియును మహేంద్రుఁడు వసురాజు ప్రతిమహేంద్రుఁడనియునుచ వాక్యార్థమును గ్రహించవలెను. నెంతమనమువంబుగా నెరిగి-మనస్సు సరసమాను గ్రహించి-మంత్రిపురోహితదండనాథశాసనధరులు-మంత్రులును-పురోహితులును-సేనానాయకులును-ఆజ్ఞాధారకులును. ఆయుగంబు-తత్క్షణమే-శుభ-శుభకార్యప్రయుక్తమైన- సంభ్రమ అత్యాదరముతోఁగూడుకొన్న, సన్నహన-ప్రయత్నమందలి-అనులాపముల్- సంభాషణములు- అనఁగా మాటిమాటికిని చెప్పబడెడు వాక్యములు- మనసగ- ప్రకటముగానట్టుగా - అమ్మహానగరముంగయి సేయుగ బంచిరెంతయుఁ- ఆయధిష్ఠానపురమును సమీపపట్టణమును శృంగారించుకొరకు పురజనులకందరికిని ఆజ్ఞాపించిరి.

సీ॥ సన్నిధిమహపుష్పహాసఘ్యలకొలందిచంద్రసూర్యాకల్పశతముతోడ । నాటవరిహరిచందనవనగంబులె స్నెనిసధికా
వహనరంభాళితోడ । సవరించిరింద్రరత్నవితానములు పెక్కువజ్రకూటప్రభావలులతోడ । నిలిపిరిచిత్రరేఖ
లలాములసమయిసలహేమ ద్వారప్రతతితోడ । గట్టిరిగణితపుండరీకవ్రజంబు । నంగనాదశనచ్ఛతమంచసంత
తులతోడ । వాసవపురస్థితానేకవస్తుమహిమ । జూచి వాసవపురివారు చోద్యమంద ॥ ౬౪

టీక॥ చంద్రసూర్య-చంద్రసూర్యులనెడు- అకల్పశతముతోడ అసంఖ్యాలంకారములతోడను- బహుసంఖ్యాకొలంది- అసంఖ్యములుగాను- మేరువుల్-మేరుపర్వతములను-సన్నిధి- అమర్చిరనియర్థము. చంద్రసూర్యరూపదివ్యాభరణములను మేరువులను పన్నిరనిభావము. అధికాయమాన- అధికమానట్టుగా నాచరించుచున్న. అనగా. సంఖ్యయైన రంభాళితోడ-రంభానామకమైన అప్సరస్త్రీసమూహముతోడను. ఎన్నెనిఁ ఆసంఖ్యములైన-హరిచందనవనగంబులు-హరిచందనసంజ్ఞగల దేవతావృక్షములను- నాటిరి- పాదుకొలిపిరనియర్థము. అధిగాయమాన- కాయమానమనగా పందిలి- పందిళ్లనుదించిన - రంభాళితోడ-కదళీవృక్షములతోఁగూడను-హరిచందనవనగంబులవగా పీతచందనవృక్షములను నాటిరనిభావము. ౹౹హరిచందనమాఖ్యాతం గోశీర్షేసురపాదపే,, అనివిశ్వము. వజ్రకూటప్రభావలులతోడ- వజ్రాయుధసమూహములయొక్క కాంతిపరంపరలతోడను- ఇంద్రరత్నవితానములు పెక్కు-ఇంద్రనీలసమూహములను తరుచుగా, సవరించిరి కుదురుకొలిపిరనియర్థము. వజ్రములనీలసమూహములతోఁ గూర్చిన వితానములు. అనగా మేలుకట్లు తరుచుగా గట్టిరనిభావము. ౹౹వజ్రో స్త్రీహీరకే పవౌ,, అనివిశ్వము. అతుల-సమానరహితమైన- హేమహార్యప్రతతితోడ-హేమమయములగు అప్సరస్త్రీసమూహముతోడ- మిక్కిలి అధికమైనట్టుగా చిత్రరేఖలు- చిత్రరేఖానామకాప్సరస్త్రీలయొక్క పంక్తిని నిలిపిరనియర్థము. కాంచనప్రాసాదములను సౌధములను నిలిపిరనిభావము. అగణిత-అపరిమితమైన-కుముదసంతతులతోడ. కుముదనామకదిగ్గజసమూహములతోను-తెల్లకలువలచేత తద్దిస్థలమందు అగణితపుండరీకవ్రజంబు- అసంఖ్యపుండరీకనామకదిగ్గజసమూహమును కట్టిరి. అనగా తెల్లకలువలను-పుండరీకములనగా తెల్లదామరలనుగనుక తెల్లకలువలను తెల్లదామరలను తోరణములుగా కట్టిరనిభావము. ఏలాగనిన, వాసవపురస్థితానేకవస్తుమహిమఁజూచి-వసురాజుసంబంధమైనపట్టణమునందున్న వస్తువులయొక్క మహత్వమును జూచి-వాసవపురివారుచోద్యమంద స్వర్గపురసంబంధులైనవారు అనగా దేవతలు ఆశ్చర్యమును బొందునట్లుగా అనిభావము. అనగా అధిష్ఠానపురమును-స్వర్గపురమును- వాసవపురములే అయినప్పటికిని మొదటిదైన వసువులయొక్క అనేకత్వముచేత నధిష్ఠానపురము స్వర్గనివాసులకాశ్చర్యకరమాయెననుట ఈభావార్థములయందు జెప్పబడిన ప్రకారముగా నధిష్ఠానపురమును శృంగారించిరనిఫలితార్థము.

చ॥ పరిణతదివ్యగంధఫలభారనమత్కదళీపరంపరా । పరివృతకాయమానముల బర్వఫ
లావళిఁజూచి శైపయిం । బరిగొనివచ్చు రాజశుకపఙ్క్తులఁబోల్పవనొప్పెనప్పుడా ।
ప్పురవిపణిప్రఘాణముల భూరిహరిన్మణితోరణావళుల్ ॥ ౬౫

టీక॥ పరిణత- కాలపక్వమైన, దివ్యగంధ- యోగ్యపరిమళముగలిగిన-ఫల- పండ్లయొక్క, భార-బరువుచేత, నమత్-వంగుచున్న, కదళీపరంపరా-అరటిచెట్లయొక్క-చాల్పులచేత, పరివృత-ఆవరింపబడిన, కాయమానముల-పందిళ్లయందు, పర్వ- వ్రేలుచున్న, ఫలావళిఁజూచి-పండ్లగొలలనుజూచి, శైపయింబరిగొనివచ్చు- మీదమీదచాల్పుగట్టివచ్చుచున్న, రాజశుకపఙ్క్తులచొప్పున- రాజచిలుకలయొక్క-చాల్పులానేమిఅన్నట్టుగా, అప్పుడు-ఆశృంగారించినసమయమందు, అప్పురవిపణిప్రఘాణములఅపట్టణపుఅంగడులయొక్క-బహిర్ద్వారగృహములయందు, భూరిహరిన్మణితోరణావళుల్- అనేకములైన మరకతమణితోరణములు, వొప్పె- వొప్పుచుండెను, అనగా ఆయధిష్ఠానపురమందలి అంగడులముందరి చోపాలయందు పందిళ్లు వేసి పండ్లగెలలతోనున్న అరటిచెట్లనిలిపి వాటిమీద మరకతమణితోరణములుగట్టగా నవియేలాగునుండెననిన, ఆయరటిపండ్లనిమిత్తముగా చాల్పుగట్టుకొనివచ్చినిలిచినరాచిలుకజాల్పులో అన్నట్టుగా నుండెనని తాత్పర్యము. ప్రఘాణశబ్దమునకు, ప్రఘాణప్రఘణాళిందా బహిర్ద్వారప్రకోష్ఠకే, అని అమరము.

చ॥ పసిడికురుంజలక్ మెలగు బంగరుబొమ్మలఁజూచు దేవతా । ప్రసవసుగంధులక్ ధ్వజపరంపరవిచ్చి వివాహవీటికా ।
విసరముసంగ నెత్తి వసుపీరవుఁ రేందిరఁ బాహులో యునక్ । లసదహివల్లికావృతఫలక్రముకంబులు నాటిరెల్లెడక్ ॥ ౬౬

టీక॥ పసిడికురుంజలక్-బంగారుబురుజులమీద సంచరించుచున్న- బంగరుబొమ్మలఁజూచుచు బంగారువసికుబొమ్మలను వింతగాజూచుచున్న- దేవతాప్రసవసుగంధులక్- దేవతాస్త్రీలను- ధ్వజపరంపరవిచ్చి-కేతనపటాంచలములచేత పిలిచి-వివాహవీటికావిసరముసంగక్-పెండ్లితాంబూలములిచ్చుటకొరకును-ఎత్తుమువికెత్తిన- వసుపీరవు రేందిర - వసురాజుపురలక్ష్మియొక్క, బాహులోయునక్ భుజములయందున్నట్టుగాను- లసత్-ఒప్పుచున్న అహివల్లికా-నాగవల్లీలతలచేత- అనగా తమలపాకుతీగెలచేత తాంబూలవల్లి. ౹౹తాంబూలీనాగవల్ల్యాపి,, అని అమరము. ఆవృత-ఆవరింపబడిన-ఫల-ఫలసహితములైన-క్రముకంబులు-పోకచెట్లను యెల్లెడక్- అంతటనున్న- నాటిరి-పాదుకొలిపిరి.

చ॥ హిమసలిలాభిషిక్తయును హేమపటావృతయుం బటీరకుం। కుమరసనిక్తయుం గుసుమగుంఫితయుం నవధూపధూమసం। భ్రమపరిజృంభమాణశిఖిబర్హశిరోజయు నై యెసంగెఁ గా। గమణపురాధిదేవత హిరణ్మయదర్పణదీప్యమానయై ౬౭

టీక॥ ఈపద్యములో పురాధిదేవతయని చెప్పినాఁడుగనుక స్త్రీలింగస్వారస్యము చేతస్ఫురింపఁబడు నన్నాయికాపరముగాను రెండవయర్థము చెప్పఁబడుచున్నది. ఎట్లనిన, హిమసలిలాభిషిక్తయును అనఁగా శీతోదకములచేతఁదడపఁబడినదనిపట్టణపరమైనయర్థము. పన్నీటిచేతస్నానము జేయించఁబడినదని నాయికాపరమైనఅర్థము. హేమపటావృతయుక్- అనఁగా కనకవస్త్రములచేత నావరింపఁబడినదనియర్థము. కనకపీతాంబరము గట్టుకొన్నదనియర్థాంతరము. పటీరకుంకుమరసనిక్తయుక్-శ్రీచందనకుంకుమరసములచేతఁ బూయఁబడినదియును, కుసుమగుంఫితయుక్-పుష్పములచేతఁ గూర్చఁబడినదియును అని యుభయత్రసృష్టము. నవ-నూతనమైన, ధూపధూమ- కృష్ణాగరుధూపధూమము చేతఁ గల్పితమైనట్టి మేఘమండలి, సంభ్రమ- ఆదరము చేత, పరిజృంభమాణ-విస్తీర్ణము లౌచున్న, శిఖిబర్హశిరోజయు- శిరోజములవలెనుండెడు నెమలిపింఛములు గలదనియర్థము. నవధూపధూమార్థమైనఆదరముచేత విస్తీర్ణములైనట్టియు, శిఖిబర్హసదృశములైనట్టియు, శిరోజములు గలదనియర్థాంతరము. ఐన-ఐనదై, భూరమణపురాధిదేవత- వసురాజుయొక్క పట్టణాధిదేవత, హిరణ్మయదర్పణదీప్యమానయై గోడలయందు కూర్చఁబడిన సువర్ణమయదర్పణములచేత ప్రకాశమానమైనదైయని అర్థము. అవలోకనార్థమై తేఁబడినకాంచనదర్పణమందు ప్రతిబింబించినరూపము చేత ప్రకాశించినదైయనియర్థాంతరము. యెసంగె- ఒప్పినదాయెను, అనఁగా వసురాజుయొక్క పట్టణము చల్లనినీటిచేత నంతటఁ దడపఁబడినదియును, సువర్ణమయములైనధ్వజపట్టణములచేత నావరింపఁబడినదియును, శ్రీచందనకుంకుమరసములచేతఁ బూయఁబడినదియు, పుష్పమాలికలచేత నలంకరింపఁబడినదియు, కృష్ణాగరుధూపధూమములు గలుగుచుండఁగా వాటియందలి మేఘభ్రాంతివలన నటించునట్టి నెమళ్ల చేత విప్పఁబడినపింఛములు గలదియు, గోడలయందు కూర్చఁబడిన సువర్ణమయదర్పణములు గలదియునై ప్రకాశించెనని తాత్పర్యము.

ఉ॥ కాంచనపత్త్రికావళులఁ గౌతుకసూచకవాచికంబు వ్రా। యించి సమస్తదేశవసుధేశులకంచిన వారమౌళి స। ధించి సువర్ణపట్టభృతి నేడుగదామనకంచు దెచ్చిరి। భ్యాంచితపత్త్రయోగ్యనవహాటకపుష్పఫలోపహారముల్॥ ౬౮

టీక॥ కాంచనపత్త్రికావళుల-బంగారపు ఆకులయందు, కౌతుకసూచక-వివాహసూచనమైన, వాచికంబు సందేశవార్తను, ‹‹సందేశవాగ్వాచికంస్యాత్›› అని యమరము. వ్రాయించి- లేఖనము చేయించి, సమస్తదేశవసుధేశులకంచిన-సమస్తదేశములరాజులకుఁ బంపఁగాను, వారు మౌళిసంధించి- ఆరాజులు తలమీఁద బెట్టుకొని, సువర్ణపట్టభృతి నేడుగదామనకం- సువర్ణపట్టభృతి యనఁగా కాంచనపట్టికాభరణంబును, శోభనవర్ణయుక్తపట్టికాభరణంబును, అనఁగా రాజచిహ్నమైన కాంచనపట్టికాభరణంబును, భాగ్యసూచికి పర్ణయుక్తపట్టికాభరణంబును, మనకు నేడుగదా యని, అభ్యంచిత-పత్త్ర-వాహనరూపమైనట్టియు, యోగ్యనవహాటకపుష్పఫల-యోగ్యమైనహాటకరూపమైనట్టియు, నూతనములైన పుష్పఫలరూపములైనట్టియు సత్క్రియాలంకారము. ఉపహారముల్-కానుకలు, తెచ్చిరి-తీసుకొనివచ్చిరి, అభ్యంచితమైన, పత్ర-సువర్ణమయపత్రలేఖను, యోగ్య-అర్హమౌనట్టుగా, నవ-నూతనమైన, హాటక- సువర్ణమయములైన, పుష్పఫలపుష్పరూపములైన, ఉపహారముల్-కానుకలు, తెచ్చిరనినైనను యర్థము.

సీ॥ వైణికవల్లకీశ్రేణినిమ్నోన్నతుడుగాయకగాంధర్వగమకరేఖ। గాంధర్వగమరేఖబదాహరముచేసె వాంశికవంశికావైభవంబు। వాంశికవంశికావైభవంబెగనూదెదాళికాధరకంతాళగరిమ। కరతాళగరిమంబుకంచుమించుగనోర్తైనానద్ధపటుతూర్యవ్రజంబు। చటులతూర్యవ్రజమునంటజరచెబరిణయాగతదిగంతనృపనాగాశ్వరథప। దాతికోలాహలంబు రోదసినఖండ। మగుచునాదాత్మకబ్రహ్మమతిశయిల్ల॥ ౬౯॥

టీక॥ వైణిక-వీణవాయించువారియొక్క, వల్లకీశ్రేణిని వీణాసమూహమును, గాయకగాంధర్వగమకరేఖ-గమకను నగా ‹‹స్వరస్యకంపోగమకస్స్వనపంచవిధస్మృతః›› అనియున్నదిగనుక సంగీతమందలి కంపముపేరు. గాయక- సంగీతపాఠకులైనవారియొక్క, గాంధర్వగమకరేఖ- సంగీతవిషయమైనస్వరకంపము. అనఁగాకంఠనాదమందలి కదలిక, ఇమ్ములమీటుచు చిరభంగినిఖువాదనముచేసెనని యర్థము. ఇక్కడమీటఁదగినదానిమీటినదని అనురూప్యము. గాయకులగానగమకము వీణానాదములను మించెను. అనఁగా సరిచేసెనని భావము. గాంధర్వగమకరేఖక్- అట్టి గాంధర్వగమకమును, వాంశిక-పిల్లన

గ్రోవులువాయించువారియొక్క, వంశికావైభవంబు- వేణుగానము- పరాహతముచేసె. ఆహతో నాహతస్వరలక్షణము.

శ్లో॥ ఆహతోనాహతశ్చేతి ద్విధానాదోనిగద్యతే। సోయంప్రకాశతేఖండ స్తస్మాత్ఖండోభిధీయతే। తత్రచానాహతంనాదం మునయస్సముపాసతే। గురూపదిష్టమార్గేణ ముక్తిదంనతురంజకం। ఆహతఃకేవలంలోకరంజకోభవబంధకః శ్రుత్యాదిద్వారతః॥ అని సంగీతశాస్త్రమందు చెప్పఁబడినది. పర-ఉత్కృష్టమైన-ఆహతము చేసెననఁగా ఖండన జ్ఞానకేవలలోకరంజకమైనదానిగాఁ జేసెనని యర్థము. ఇక్కడ ఆహతస్వరమైనదాని ఆహతస్వరముగాఁ జేసినదని అనురూప్యము. అట్టి గాయక గాంధర్వగమకమును వాంశికులయొక్క వేణుగానము పహతముజేసెనని భావము. వాంశికవంశికావైభవంబు అట్టి వాంశికులయొక్క వేణుగానమును, తాళికాధర- తాళగాండ్రయొక్క, కర-హస్తములయందలి, తాళగరిమ- కాంస్యతాళగౌరవము- యొగనూదె- విశ్వాపమానతముచేత పూరించెనని యర్థము, ఇక్కడ పూఁదఁగినదానినూదినదని అనురూప్యము. ఆవేణుగానమును కాంస్యతాళనాదమెగనూఁదెననఁగా నిలచికనుపడకుండఁ జేసెనని భావము. కరతాళగరిమంబు- అట్టి తాళగౌరవమును, అనద్ధ, మృదంగాదికములయొక్క, జటులతూర్యవ్రజంబు- వడిగలవాద్యధ్వనిసమూహము, కంచుమించుగనోర్తై- కాంస్యముమించుగ నోర్తైనని యర్థము. ఇక్కడ కాంస్యమైనదానికాంస్యము మించుగనోర్తైనదని అనురూప్యము. ఆతాళినాదమును-మృదంగాది వాద్యరవము చెదరఁగొట్టెనని భావము. చటులతూర్యవ్రజమును- అట్టి వడిగలమృదంగాదివాద్యధ్వనిసమూహమును- పరిణయాగత- పెండ్లికివచ్చిన, దిగంతనృపతి- దిగంతములయందలి రాజులయొక్క, నాగాశ్వరథపదాతి ఏనుగులు- గుఱ్ఱములు, రథములు- కాలిబంట్లు- అనునీ చతురంగబలములయొక్క, కోలాహలంబు- కలకలధ్వని, అంటజరచె- లేస్సగా వాయించెనని యర్థము. ఇక్కడ వాయించఁదగినదాన్ని వాయించినదని అనురూప్యము. అమృదంగాదివాద్యధ్వనులను చతురంగబలకోలాహలము అంగారింగొట్టెనని భావము. ఏరీతిగానైన, రోదసి యనఁగా భూమ్యంతరిక్షములు. ‹‹ద్యావాపృథివ్యౌరోదస్యౌ›› అని అమరము. భూమ్యంతరిక్షములయందు, అఖండమగుచు- సంపూర్ణమైనదై- నాదాత్మకబ్రహ్మము- శబ్దాత్మకబ్రహ్మము- అతిశయిల్ల- అధికమౌనట్టుగాను- చతురంగబల- కోలాహలధ్వని అంటజరచెనని సంబంధము. ఈపద్యము మొదటి నాలుగుచరణములయందు వీణయును, గీతంబును, వేణువును- తాళంబును- మృదంగాదికంబును- గూడ పంచవిధవాద్యములను జెప్పినాఁడు. మొత్తముగీతయందు చతుర్విధబలమును జెప్పినాఁడు. ఈజెప్పఁబడిన భావార్థములందు పూర్వవస్తువులకంటె నుత్తరోత్తరవస్తువులయందు ఆధిక్యము సిద్ధించియుండవలెను.

క॥ హరియనుమతి సప్తవ్రతి। హరిమధ్యలు దెచ్చిరరిదిహరివాణముల। హరితశతపర్వికాఫల। హరిచందనవీటికాశుభాక్షతవితతిన్॥ ౭౦

టీక॥ హరియనుమతిన్- ఇంద్రునియనుజ్ఞచేత- సప్తవ్రతిహరిమధ్యలు- సప్తమహర్షులయొక్క భార్యలు- అరిదిహరివాణములన్- గొప్పపళ్లెరములచేత- హరిత- పసరుచాయగల- శతపర్వికా- గరికయును. ‹‹దూర్వాతుశతపర్వికా›› అని అమరము. ఫల- ఫలములును, హరిచందన- పీతవర్ణచందనమును- వీటికా- పోకలాకులును- శుభాక్షతవితతిన్- శుభప్రయుక్తమైనపచ్చని అక్షతలును- తెచ్చిరి- పట్టుకొనివచ్చిరి.

చ॥ అకుటిలసౌమ్యమానసిలయస్ఫురణంబు ననాతిమాత్రతా। రకపరివర్తనంబు శుభరాగమిళత్పదపల్లవాంకము। ద్రికయు నుపెరిపుమీర నిజదృష్టులఁబోలిన సింధుకన్యకా। ప్రకటవివాహగీతికలు పాడిరి పుణ్యపురంధ్రికామణుల్॥ ౭౧॥

టీక॥ అకుటిల- నిర్వక్రమైన- సౌమ్య- రమ్యమైన- మాన- ప్రమాణముగల- ని- నిషాదస్వరముయొక్కయు- లయ- లయలయొక్కయు, స్ఫురణంబును- స్ఫూర్తియును- అనిగీతికాపరమైనయర్థము. నిషాదస్వరమునకు॥ శ్లో॥ శ్రుతిభ్యస్స్యుస్స్వరాష్షడ్జర్షభగాంధారమధ్యమాః। పంచమోధైవతశ్చాథ నిషాదఇతిసప్తతే। తేషాంసంజ్ఞాసరిగమపధనిత్యపరామతా॥ యనియును లయకు॥ శ్లో॥ తాళాంతరాళవర్తీయః కాలోసౌలయనాలయః, యనియు లక్షణములు. అకుటిలమును, సౌమ్యమును, మానని లయమునైనస్ఫురణమని దృష్టిపరమైనయర్థాంతరము. నాతిమాత్ర- యతిశయముగాని- ఉచ్చైస్స్వరసంచారమునుయని యర్థము. యతిశయముగానికనీనికలయొక్క పరివర్తనమని యర్థాంతరము. తారకశబ్దమిక్కడ నీనికాపరము. శుభరాగ- రాగవిశేషములతోడను- మిళిత్- కూడుకొన్న- పదపల్లవాంకముద్రికయును- పదపల్లవులయొక్కయు- కీలమును యనియర్థము. శుభ- శుభకరమైన- రాగ- రక్తిమతోడ- మిళిత్- కూడిన- పదపల్లవాంకముద్రికయును- చరణకిసలయములందలి- అంకముద్రికయు యని యర్థాంతరము. యనఁగా పాదవిన్యాసస్పృష్టులనుట. పెంపుమీర- యంతకంతకు మిక్కుటముగాగాను, నిజదృష్టులఁబోలిన- తమచూపులనుబోలిన- సింధుకన్యకా- సముద్రునికొమార్తైన లక్ష్మీదేవియొక్క, ప్రకటన- ప్రసిద్ధములయిన- వివాహగీతికలు- పెండ్లిసంబంధమైనపాటలు- పుణ్యపురంధ్రికామణుల్- పుణ్యాంగనారత్నములు- పాడిరి- యనఁగా లక్ష్మీకల్యాణములు పాడిరనుట. సింధుకన్యకాశబ్దము సాభిప్రాయము.

పృథివీవృత్తము॥ సుపర్వగణికామణి స్ఫురణతో సుధారమ్యపా। త్రపాలికలతో శుభార్థమగు వేలుపు
న్మ్రానితో। నృపాలగృహసీమ జొచ్చె హరిరాణి రామాసుధా। సుపాత్రతరుమాత్రవ
త్సురపదర్పమల్పంబుగాన్॥ ౬౨

టీక॥ సుపర్వగణికామణిస్ఫురణతో- అప్సరస్త్రీరత్నములయొక్క స్ఫూర్తితోడననియర్థము. సుధారమ్యపాత్రపాలికలతో- అమృతపరిపూర్ణ కలశములతోడననియర్థము, సుధయనగా సున్నంబునుగనుక సున్నము. పూసినక్రొత్తకుండలతోనని భావము. శుభార్థమగు వేలుపుమ్రానితో- శుభనిమిత్తకమగునట్టి పారిజాతవృక్షముతోననియర్థము, కులదేవతయగువృక్షవిశేషముతోనని భావము. హరిరాణి-లక్ష్మీదేవియనియర్థము, హరిరాణియని భావము. అనగా అరివేణియనుట. రామాసుధాసుపాత్రతరుమాత్రవత్సురపదర్పమల్పంబుగాన్- అప్సరస్త్రీలును, అమృతకుంభములును, పారిజాతవృక్షమును మాత్రము గలయింద్రునిగర్వము తక్కువయౌనట్లుగాను, నృపాలగృహసీమ జొచ్చె- వసురాజు గృహమందు ప్రవేశించెను, వసురాజు గృహమందు హరిరాణి గాకడ యెక్కువ చెప్పినందున నింద్రునిదర్పము తగ్గెననుట. సముద్రమథనకాలమందు లక్ష్మీదేవియింద్రునివరించక శ్రీమహావిష్ణువును వరించుట ప్రకటము.

ఉ॥ ముజ్జగమేలువేల్పు తలమోసలనుండి వివాహయత్నుఁడై। సజ్జమొనర్పనాతనిప్ర
సాదమెఱిఁగి సురాంగనాజనం। బజ్జగతీమహేంద్రు శిరసంటన లుంగిడ బుజ్జవం
బుగన్। వజ్జనమూర్పకల్పకుసుమంబులు గూర్పఁ గడంగి రయ్యెడన్॥ ౬౩

టీక॥ ముజ్జగమేలువేల్పు- మూడులోకములేలుచున్న దేవుడు అనగా మహేంద్రుడు - తలమోసలనుండి, తలవాకిటనిల్చి- వివాహయత్నుఁడై సజ్జమొనర్పన్- పెండ్లిప్రయత్నమంతయు సిద్ధపరుచుచుండగా - ఆతనిప్రసాదమెఱింగి- ఆయింద్రునియొక్క అనుగ్రహాతిశయమును గుర్తెరిగినదై - సురాంగనాజనంబు- దేవతాస్త్రీసమూహము, అజ్జగతీమహేంద్రు- భూమియందుమహేంద్రుడైనయావసురాజుయొక్క, శిరసంట తలయంటుటకును- నలుంగిడ- నలుగుపెట్టుటకును - బుజ్జవంబున న్మజ్జనమూర్పన్- లాలనము చేతస్నానము చేయించుటకు, కల్పకుసుమంబులు గూర్పన్ - కల్పవృక్షములయొక్క పుష్పములలంకరించుటకును- కడంగిరయ్యెడన్- ఆసమయమందు పూనుకొన్నవారైరి- జగతీమహేంద్రుడనెడు పదములోనున్న మహేంద్రపదము రాజునకు నప్సరస్త్రీసేవార్హతను దెలుపుచున్నది.

సీ॥ ఈరాజు గరిమొప్ప జేరి సేవలు సేయ దరి తారసిలెగదే తారయనుచు। రాజమాత్రుఁడెసఁగదేం ద్రస్వామియితని
మైనంటుమొనంటు మేనకయనుచు। నీసర్వమంగళావాసుని శిరసంట శశిరేఖ నీవపోజాలవనుచు। కమనీయ
గతిఁ దిలోత్తమ నేర్చుగాక నెవ్వనియంట నెవ్వారు నేర్తురనుచు। బరిమవసుసంవహనలీల బూని కల్లి। రత్నమం
జరి నీవ నేర్పరివటంచు। సతిదుటుంజాటుచతురోక్తులాడుకొనుచు। గదిసిరప్పాలసముఁ దుఫాష్పల సులలనాస॥

టీక॥ ఈపద్యములో నప్సరసలు తమలోతాము చతురవాక్యములాడుకొంచును వసురాజునకు సేవసేయ నారంభించిరని చెప్పెను. ఏలాగనిన- తార- అనగా నొకయప్సరసయును నక్షత్రంబునుగనుక, తారయనెడు పేరుగలయోయమ్మ- ఈరాజు- ఈవసురాజును- కరమొప్పజేరి-ఇక్కిఁడియొప్పిదమౌనట్లుగా సమీపించి, సేవలు సేయ- పరిచర్యలు సేయుటకు- తరి-తారసిలెగదే- సమయము- తటస్థమాయెనుగదే- అనుచు అని పలుకుచును అనియర్థము. తార- ఓనక్షత్రమా- ఈరాజు- ఈచంద్రుని కరమొప్పజేరి - కర మనగా కిరణంబుగనుక కిరణప్రసారముచేత నొప్పునట్లుగా జని, అనియింద్రార్థము కరమున్నప్పుడు తృతీయ చెప్పి అన్వయించవలెను. సేవలు సేయుటకు తారసిలెగదేయని యర్థాంతరము. మేనక- అనగా నొకయప్సరసయును హిమవంతుని భార్యయైన మేనకాదేవియునుగనుక, మేనకయను పేరుగలయోయమ్మ- ధరేంద్రస్వామి- భూమీంద్రశ్రేష్ఠుడయిన యీవసురాజు- రాజమాత్రుడై - సామాన్యరాజులవంటివాడా- అనగా రాజాధిరాజుగదాయనుట. ఇతనిమై- ఈయనశరీరమును. నంటుమైన్- గారాబము చేత అంటు- చమురంటుము, అటంచుగాని- పలుకుచుయనిఅర్థము. ఓమేనకాదేవీ! ధరేంద్రస్వామి-హిమవత్పర్వతరాజశ్రేష్ఠుడై హిమవంతుడు- ఇతనిమై - ఇతనిశరీరమును, నంటుముయనుట- ప్రేమచేతనంటుకొనుముఅనియర్థాంతరము. శశిరేఖ అనగా నొక యప్సరసయును చంద్రరేఖయును గనుక, శశిరేఖయను పేరుగలయోయమ్మగువా! ఈసర్వమంగళావాసుశిరసంట - సకలశుభాస్పదుడైనయీవసురాజుయొక్కతలయంటుటకు- నీవపోజాలవనుచు- నీవేసుమా చతురత్వము గలదానవు యనిపలుకుచును యనియర్థము. ఓచంద్రరేఖా! ఈసర్వమంగళావాసుం - సర్వమంగళయనగా పార్వతి. ఆమెకు వాసమైనట్టి పరమేశ్వరుని యొక్క, శిరసంటు-

శిరస్సునంటియుండుటకు నీవే తగినదానవని యర్థాంతరము. కమనీయగతిన్ - ఒప్పిదమౌనట్లుగా- నూనియంటుట- నూనెయంటుటకు- తిలోత్తమ నేర్చుగాక- తిలోత్తమయనగా నొకయప్సరసయును ఉత్తమతిలలుగలదియునుగనుక, తిలోత్తమయను పేరుగల యప్సరసే నేర్చుగాక- ఎవ్వరు నేర్తురనుచు - మరియెవ్వరు నేర్తురనిపలుకుచును అనియర్థము. ఉత్తమతిలలుగలదే నేర్చుగాక మరెవ్వరు నేర్తురనియర్థాంతరము. రత్నమంజరి- అనగా నొకయప్సరసయును మణిగుచ్ఛమునుగనుక, రత్నమంజరియనుపేరుగలయోయమ్మగువా! పరమ- అంగీకారమౌనట్లుగా- వసుసంవహనలీలబరిఁకల్లి - వసురాజుయొక్కశరీరమర్దనక్రియచేత విలసిల్లుటకు- నీవ నేర్పరివటంచు - నీవే నేర్పుగలదానవని పలుకుచునుయని అర్థము. ఓమణిగుచ్ఛమా! ఉత్కృష్టకాంచనవహనముచేత విలసిల్లుటకు నీవే తగినదానవని అర్థాంతరము. వసుశబ్దమునకు- ధనమను సువర్ణము, ఆలాగుననూ, అతిచతురల అన్యోన్యసమర్థము. లైన- చాటు- ఆదరపూర్వకమైన- చతురోక్తులాడుకొనుచు - చాతుర్యవాక్యములాడుకొనుచును, కదిసి- సమీపించి- తమ్మా- ఆవసురాజునొనటవారిరు, శుభాసత్తులనుసు - శుభప్రదయుక్తములనెలకటిన యుంచగాను - ముందరిచర్యలను. ఈపద్యమందప్సరస్త్రీనామములు తారాదిపదములు నక్షత్రాద్యర్థాంతరవాచకములనుగనుక నర్థాంతరములను ఆక్షేపార్థప్రధానము చేసి అనురూపవ్యాపారము చేయుచున్నదని చెప్పవలెనుగనుక నతిశయోక్తిమూలకమైన సమాసాలంకారమని గ్రహింపవలెను.

చ॥ తెలిరికల్-బూతి నెఱతావిమించికనవాంగమూలికల్। మెఱుగులుగక్కనూ
ఁపులమోమిదేటుచూపులహారముల్। కుచములు దొక్కనంగరుచులుగ్రొంజె
మటంబదనెక్కసేపుఁ। దెరవయొర్రు నేదిజగతీపతికిన్ శిరసంటె వేడుకన్॥ ౬౪

టీక॥ తెలిరికల్, నరులనగా కమ్మపూవమండలలు అపసగపాలుపైకి నిక్కగాను, పూతనెఱతావియెక్క, మైపూతయొక్క సింహాసనమునుమాత్రమే శేషించగాను, అనగాగంధపుపూత రాలిపోగాననిభావము. అపాంగమాలికల్- క్రేకంటిచూపులు- మెఱుగులుగక్క, కాంతులువెదచల్లగాను- ఊర్పువు మేలిమి- నిశ్వాసమారుతములయొక్క, వాసనాసౌష్ఠవముచేతను, తేటులుచూపుక, తుమ్మెదలు పారవశ్యమును బొందగాను- హారములు-నుచలు దొక్క, ముక్తాహారములు తుంపిపసలాడగాను, ముంగురులు గ్రొంజెమటంబదనెక్క, నొసటిపై ముంగురులు క్రొత్తచెమటచేత నంటడగాను, వేడుకందెరవయొకరుత్త- అప్సరసయొకతె- దేవిజగతీపతికిన్- చేదిభూపతయైన వసురాజునకు- వేడుకన్- వేడుకచేత- శిరసంటె- తలంటెను.

సీ॥ భ్రమరకంబులచిక్కు వాపనేయుననింకఁ భ్రమరకంబులచిక్కు వాయుననుచు। బృహుబడువుబుజమొంచ కేశసబ్బు
లతుశ్రప్రకాశ గాలంబబంచు। గరిగెబోవంతిలకంబననుస్నేహకలనగరగువరతిలకమనుచు। గపుముంపకేక
టకంబులన మోఁగియుగటకముల్సభయత్నగరిమననుచు। చెలిపలుకు గేరడింపుచు జికిలిగోళ్ళ। సొగసు సోకులగళలు
నించుచు మెఱుంగు। ముంగురులు గూడదువ్వుచు ముడికిదాల్చి। వజ్జనపువేళ తడవేలమహీపయునుమ॥ ౬౫

టీక॥ భ్రమరకంబులచిక్కువాపవేయుసన్- భ్రమరకములనగా ముంగురులును తుమ్మెదలును, ముంగురులచిక్కు విడదీయవేయని చెలికత్తెపలుకగాను- ఇంక భ్రమరకంబులచిక్కువాయుననుచు - ఇంకమీదముంగురులుచిక్కు వీడిపోవుచున్నదిలేయని పలుకుచును అనియర్థము. తుమ్మెదలవలనివిరోధము ఇకమీద విడిపోవుచున్నదనియర్థాంతరము. పృథుగోస్తనైలకుచంబులు-నిమ్మపండ్లు లకు, ఛోరకుచోటపహుఁ, అనిఅపరము. ఉద్వర్తించ కేయన - నట్టియొత్తకేయనిఅనగాను, పృథుఁలకుచప్రకాశకాలంబటంచు - పృథువులైనకుచములయొక్కప్రకాశకాలమేయిదియనిపలుకుచునియర్థము. అభ్యాంజనకాలమందు తలకు నిమ్మపండ్లరసము పెట్టుటగలదు. ప్రథులములైన కుచములయొక్క ప్రకాశకాలమేయిదియని యర్థాంతరము. కరగబోవతిలకంబన- పరమనగాకుంకుమవరం కాశ్మీరజమతం అనిఅర్థము. వరుడనగాపురుషుడును,యనగాపెండ్లికొమారుడును, వరతిలకంబు-కుంకుమతిలకము, కరగబో-కరిగిబోయినిదిసుమీ, అటన్- అనిపలుకగాను, సుస్నేహకలన- స్నేహమనగా తైలంబును విశ్వాసంబును, మంచి తైలస్పర్శచేత, కరుగుచరతిలకమును కుంకుమతిలకమకరగుచున్నదియనిపలుకుచునుయనిఅర్థము. విశ్వాసముచేతవరశ్రేష్ఠుడు కరుగుచున్నాడని అర్థాంతరము. కడుమొరయింపకే కటకంబులన- కటకములనగా గాజులును పాదవలయములును, గాజులుమిక్కిలిచప్పుడుగానియ్యకేయని చెప్పగాను, ప్రమోదయుకటకముల్సభయత్నగరిమననుచు- శుభయత్నగరిమయనగా పెండ్లిపనులయొక్క బాహుళ్యమును, సంభోగమును. పెండ్లిపనులయొక్క బాహుళ్యముచేత, కటకముల్-గాజులు, ప్రమోదయు - ప్రమోదయుక్తమైనవని పలుకుచుయని అర్థము.

సంభోగసుఖమునకే సాధకములైనవని యభిప్రాయము యని అర్థాంతరము. కేళీపుష్కరిణీ తీరమున- ఈలాగని చెలికత్తెయాతినయా టపరిహాసపుస్నానము సేయుచును, చికిలిగోళ్లసోగసుసోకుల - వాడిగలగోళ్లయొక్క- యొప్పుగల పుచేణుకులచేత, కళలు రించుచు - కామోద్రేకము ఘూర్ణిల్లఁ బవింపఁజేయుచును, మన్మథకేళులూరఁజేయుచున అనియర్థము. మోహ గుముంగురులుగూడదు ష్వచు- కురువులనుముంగురులు గూడదాకనట్లుగాకలయుచుష్వచును, ముడికిదార్చి- నెలవెంట్రుకలుముడివేసి, మజ్జనవువేళ- స్నానసమయమును, తడవేళ ఆలస్యమెందుకు, సింహాపవసురాజు, అనుచు అపపలుకగాను.

తే॥ సింహగామియౌవసురాజు చెంతనొక్క-। తోయధరవేణిపాదముల్ దుడిచిమెట్లు।
వెట్టనొకకన్యహస్తమర్పించవచ్చి। సలిలభవనంబునఁబ్రజోత్సవముమెఱయ॥ ౭౭

టీక॥ సింహగామియౌవసురాజుచెంతక్ - సింహపరాక్రమముచేతనతిశయించుచున్న వసురాజుచెంతననియర్థము. సింహరాశినతిక్రమించుచున్నసూర్యునిచెంతనని యర్థాంతరము. ఒక్క-తోయధరవేణి - మేఘమువంటిజడగలయొక స్త్రీయనియర్థము. వేణివంటి మేఘమనిఅర్థాంతరము. పాదముల్దుడిచిమెట్లువెట్టక్ - యడుగులుదుడిచిపాదుకలుంచగానే యనిఅర్థము. కిరణప్రసారము గానుండజేసి- నిలుకడపరచగానే యనిఅర్థాంతరము. ఒకకన్యహస్తమర్పించ- ఒకముగువకైదండయొసగగానని అర్థము. కన్యారాశిహస్తనక్షత్రమందుప్రవేశము సేయింపగానని అర్థాంతరము. హస్తచిత్తార్థంకన్యయని తెలియవలెను. ప్రజోత్సవము మెఱయ- ప్రజలయొక్క-సంతోషము ప్రకాశించునట్లుగా, సలిలభవనంబునకు మజ్జనగృహమునకని అర్థము. సలిలోత్పత్తికని అర్థాంతరము. వచ్చె - వచ్చెనవాడాయెను. భవనమనగా గృహంబున ఉత్పత్తియనుఅర్థ విచారించవలెను. అనగా సింహపరాక్రమముచేత నతిశయించుచున్న వసురాజుసన్నిధి నొకయప్సరస ఆయనయడుగుదుడిచి పాదములుపెట్టగానే మరియొకయప్సరస కైదండయివ్వగా మజ్జనగృహమునకు ప్రజాసంతోషము ప్రకాశింపగావచ్చెనని అర్థము. సింహరాశినతిక్రమించుచున్న సూర్యునిసమీపమందు నొకనీలమేఘము కిరణప్రసారణముగానుండజేసి నిలుకడసేయగానే కన్యారాశి హస్తనక్షత్రమందు ప్రవేశముసేయింపగాను ప్రజాను మోదము ప్రకాశించునట్లుగా సలిలోత్పత్తికివచ్చెనని యర్థాంతరము.

చ॥ పతియభిషేకవేళకరభావితకుంభకురంగభృన్మణి। ప్రతిమలునిర్ఝరీసుముఖభావముగ
న్గొనినీరువంచి య। య్యతివలుసిగ్గునంగనలియాస్యమువంచినసూరకుండెన। ప్రతి
మరసజ్ఞరత్నపరిపాకముఁటిట్టిదిగా వెధారుణిక్॥ ౭౮

టీక॥ పతియభిషేకవేళక్- వసురాజుయొక్క-స్నానసమయమునందు, కరవిభావిత- కరస్థితములైన, కుంభ కలశములగు, కురంగభృన్మణిప్రతిమలు - చంద్రకాంతరత్నప్రతిమలు, అనగా హస్తగతచంద్రకాంతకలశములైనచంద్రకాంతప్రతిమలనుట. నిర్ఝరీ- అప్సరసయొక్క-, సుముఖభావము- సుముఖత్వమును, కన్గొని- చూచి, నీరువంచి- కలశములవల్లనుంచినీరుగ్రుమ్మరించినయనిఅర్థము. ఇక్కడప్రతిమాహస్తములయందలి కుంభములు కించిదధరములుగానుండుచున్నవని తెలియవలెను. నిర్ఝరీముఖములుచూచి చంద్రభ్రాంతిచేతస్రవించిననిభావము. అయ్యతివలుసిగ్గునంగవలియాస్యమువంచిరిక్ - ఆయప్సరసలుతమకు ప్రయత్నసాధ్యమైన ప్రయోజనము ప్రయత్నముగా ప్రతిమలుసేసినందున సిగ్గుపడకోపగించి ముఖమువంచగానే, అనగా వైముఖ్యమునుపొందగానే, యూరకుండెను- నీరుగ్రుమ్మరించుటమాని యూరకుండెననిఅర్థము. చంద్రభ్రాంతిజనకముసైన ముఖములయొక్క- వంచుటచేత స్రవించకపోయెననిభావము. ధారుణిక్- భూమియందు, అప్రతిమ-అసమానమైన, రసజ్ఞరత్న- రసికజనశ్రేష్ఠులయొక్క-, పరిపాకములు- స్వభావములు- ఇట్టివిగావె ఈలాటివేకావాయనిఅర్థము.రసజ్ఞరత్నములనగా చంద్రకాంతములు. అప్రచురములైన ప్రతిమలుయనగా జలప్రచురములైనప్రతిమలు. వేటివల్లనోయవిఅప్రతిమములుఅవేరసజ్ఞరత్నములు.వాటియొక్క-పరిపాకములీలాటివే కావాయని అర్థాంతరము.

మ॥ ఘనచాంపేయకవాసనావివశ భృంగశ్రేణిజేపట్టిచ। ల్లనిపూదేనియచల్లి తేర్చె మ
ధువేళాలక్ష్మియోనాగనో। గనెమ్మెల్సంపగినూనెసిగ్గుడలంగాబైపయింక్ దువ్వి
నేర్పునగంధామలకంబువెట్టెనొకయంభోజాక్షిభూజానికిక్॥ ౭౯

టీక॥ ఘన- అధికమైన, చాంపేయక- సంపంగియొక్క-, వాసనా, పరిమళముచేత, వివశ-మూర్ఛజెందిన,భృంగశ్రేణి-తుమ్మెదచాలును, చేపట్టి-చేతపట్టుకొని, చల్లనిపూదేనియచల్లి- శీతలమైనమకరందముచిలుకరించి, తేర్చు- సేదదేర్చునట్టి, మధువేళాలక్ష్మియోనాగ - వసంతలక్ష్మియోయన్నట్టుగానే, సోగనెమ్మెల్సంపగినూనెసిగ్గుసడలంగాబైపయిందువ్వి-

సోగపైనతలవెంట్రుకలు సంపంగినూనెయొక్క-జిడ్డువదలునట్టుగామీదమీదదువ్వి- నేర్పున-మెలకువచేత- ఒకయంభోజాక్షి- ఒకయప్సరస-భూజానికిక్-వసురాజునకు-గంధామలకమువెట్టెను-పరిమళయుక్తమైన ఉసిరికపిండియటకలిపి శిరస్సుపైబెట్టెను, అనగాచమురువదలునట్టుపులుముటకైగంధపుటకలిపెట్టెననుట.

చ॥ కరములనుజ్జ్వలాభినవగైరికకుంభములంటగూర్చిపు। ష్కరములుకంకణప్రకరసంభ్రమమొప్పగవంచిరాజకుం
జరునకుకుంభినీభరణసమ్మదశాలికిబద్మినీపరం। పరపరమానురాగమునమజ్జనమార్చెబయోగృహంబునక్॥ ౮౦॥

టీక॥ కరములక్-హస్తములయందు ఉజ్జ్వల-ప్రకాశమానములైన- అభినవ-మిక్కిలినూతనములైన గైరిక- కుంభములు-కనకకలశములను. అంటగూర్చి- దృఢముగాసంధించుయనిఅర్థము.కరములను- తుండములను-ఉజ్జ్వలాభినవగైరిక- ప్రకాశమానములును నూతనములును నైనజాజురేఖలుగల-కుంభములంటగూర్చి- కుంభస్థలములయందుసంఘటించియనిఅర్థాంతరము. „గైరికంకణకేధాతౌ„ అనివిశ్వము. పుష్కరములు-ఉదకములను- కంకణప్రకరసంభ్రమమొప్పగ- హస్తకంకణములయొక్క-ఝుంఝుధ్వనులొప్పగా- వంచి- గ్రుమ్మరించియనిఅర్థము. పుష్కరములు-తుండాగ్రములు- కంకణప్రకరసంభ్రమమొప్పగవంచి-జలబిందుసందోహములయొక్క-చిందుటయొప్పగాగ్రిందికివంచియనిఅర్థాంతరము. పద్మినీపరంపర- పద్మినీజాతిస్త్రీపరంపరయనిఅర్థము. పద్మములనగాబింతుజాలకములు అనగానెఱ్ఱనిపొడలు. యవిగలదిపద్మినియనగా స్త్రీగజముగనుక స్త్రీపరంపరయనిఅర్థాంతరము. "పద్మకంబిందుజాలకం„ అనిఅమరము. పరమానురాగమున- అతిశయప్రేమచేత- పయోగృహంబునక్-మజ్జనశాలయందనిఅర్థము.సరోవరమందనియర్థాంతరము. కుంభినీభరణసమ్మదశాలికి- భూభరణమందలిసంతోషముచేతనొప్పచున్న- రాజకుంజరునకు- రాజశ్రేష్ఠునకనిఅర్థము. కుంభినియనగాఆడయేనుగుగనుక, కరిణీభరణశాలియైనపురుషగజశ్రేష్ఠమునకనియర్థాంతరము. మజ్జనమార్చె-స్నానముసేయించెను.

చ॥ పడతియొకర్తుచెందిరికపావడపైతడియొత్తివైవను। గ్గడితపుజీలునేత్రమొకకా
మినిగట్టనొసంగసంజకెం। పెడలిచినిండువెన్నెల వహించిపయోనిధిమండలంబు
వెల్వడునుడురాజునానలకళానిధియంబుగృహంబువెల్వడక్॥ ౮౧॥

టీక॥ పడతియొకతుక-ఒకయప్సరస్త్రీ, చెందిరికపావడ, చందురుకావిపావడచేత- పైతడియొత్తివైవ-సరీరముపైనుండెడుతడిదుడిచివెయ్యగాను, సుగ్గడితపుజీలునేత్రమొకకామినిగట్టనొసంగ - చిక్కనిసన్నపుతెల్లవస్త్రమునొకయప్సరసకట్టనివ్వగాను - సంజకెంపెడలిచి- ఉదయసంధ్యారుణిమనువదిలి, నిండువెన్నెలవహించిపయోనిధిమండలంబువెల్వడు- పూర్వసముద్రమండలమువల్లనుంచిబైలుదేరినట్టి- ఉడురాజునాక్-చంద్రుడోయన్నట్టుగానే, అలకళానిధి- లావణ్యనిధియైనయావసురాజు, అంబుగృహంబువెల్వడక్ - మజ్జనశాలబైలువెళ్ళగానేయనిఅర్థము. కళానిధియనగా చంద్రుడనియును, అంబుగృహమనగా సముద్రమనియును, చమత్కారముగ్రహించవలయును, ఇందులోచంద్రకావిపావడకు ఉదయసంధ్యారుణిమకును,దట్టమైన సన్నపుతెల్లవస్త్రమునకును- నిండువెన్నెలకును, మజ్జనశాలలోనుండి బైలుదేరిన వసురాజునకును, పయోనిధిమండలముబైలుదేరినచంద్రునకును, ఉపమేయోపమానభావమని తెలియవలెను.

తే- గీ॥ నవనవార్తమండలోన్నమితకద్రు। విద్రుమంబులద్రిప్పసాముద్రభద్ర।
విమలతరవీచికలచంద మమరనమర। రమణులెత్తిరి మంగళారాత్రికములు॥ ౮౨॥

టీక॥ నవనవ- మిక్కిలినూతనములైన, ఆవర్త- సుళ్ళయొక్క-, మండల-సమూహమందు - ఉన్నమిత, పైకిలేచిన-కద్రు- పిశంగవర్ణములయిన- యనగాఎఱుపుమించిన పసుపుచాయగల, „కడారఃకపిలఃపింగపిశంగౌకద్రుపింగళే„ అనిఅమరము. విద్రుమంబుల- పగడపుతీగెలనూ-ద్రిప్ప- తిరుగునట్లుగాజేయుచున్న-సాముద్ర- సముద్రసంబంధమయిన, భద్ర- శ్రవ్యమయిన-నమలతర-మిక్కిలిస్వచ్ఛములయిన-వీచికల-తరంగములయొక్క-, చందమమరక్- రీతిగనుపడునట్టుగా, అమరరమణులు- దేవతాస్త్రీలు,యెత్తిరి- మంగళారాత్రికములు మంగళారతులిచ్చిరి- ఇందులో ఆవర్తమండలమునకును, ఆరతిపళ్ళెములకును,విద్రుమములకును, దీపకళికలకును, తరంగములకును, దేవతాస్త్రీలకును, ఉపమానోపమేయ భావమని తెలియవలెను.

శా॥ అంభోజేక్షణువక్షమోయనశుభాకాలంకృతంబుక్ జతు। స్తంభశ్రీకరవైభవాన్వితముభద్రశ్రీకృతామోదముక్।
కుంభస్నాతసనై జయంతికముసైశోభిల్లుపైవాహికా। రంభస్థాపితవేదికెందెవసురాడ్రత్నంబుభవ్యోన్నతిక్॥

టీక॥ అంభోజేక్షణువక్షమోయన-శ్రీమహావిష్ణువుయొక్క-వక్షస్స్థలమోయన్నట్టుగాను,శుభాంకాలంకృతంబుక్, శు

భచిహ్నములచేతనలంకరింపబడినదియును,అని వేదికాపరమైనయర్థము. శుభాంక మనగా శ్రీవత్సలాంఛనముచాని చేతనలంక రింపబడినదని విష్ణువక్షస్థలపరమైనయర్థాంతరము. చతుస్తంభ-నాలుగుస్తంభములయొక్క,శ్రీకరవైభవ-శోభాకరమైనవిభ వముతోడ,ఆస్వితము-కూడుకొన్నదియును అని అర్థము,చతుః-నాలుగైన-స్తంభశ్రీ స్తంభశోభవంటిశోభగలిగినకరహస్తము లయొక్క-వైభవముతోఁగూడుకొన్నదనియర్థాంతరము. భద్రశ్రీ- చందనముచేత, భద్రశ్రీశ్చందనోస్త్రియాం అని. కృత-చేయ బడిన,ఆమోదవత్-పరిమళముగలదియును అనియర్థము.భద్ర- శుభాస్పదమగునట్టి,శ్రీలక్ష్మీదేవికి, కృత-చేయబడిన,ఆమోదము సంతోషముగలదనియర్థాంతరము.సుభగ-ప్రకాశించుచున్న,నూతన- నవీనమైన, వైజయంతికము- పతాకముగలదియునని యర్థ ప్రకాశమానమైనవైజయంతీమాలికగలదనియర్థాంతరము.వి అయినదై,శోభిల్లు-ప్రకాశించుచున్న, వైవాహికారంభ స్థాపిత వేది-వివాహ కర్మారంభమందుప్రతిష్ఠింపబడిన, వసురాజచంద్రుఁడు-వసురాజశ్రేష్ఠుడనియర్థము. వసుశబ్దమురత్నపరం బునుగనుక,వసురాట్-రత్నశ్రేష్ఠమైన,రత్నంబు- మణి, యనఁగా కౌస్తుభమణియని యర్థాంతరము. కాంచె-పొందెను.

సీ॥ ఆగిరిజాసక్తునౌదలదడియఁ జేసినా కశరద్రమ్యరాజోజ్జ్వలాస్య। యారాజహంసుపయి నడరించెద్దుదుజలార్ద్రానిలం
బౌకమానసాభిరామ। యామోహనాగ్రణికలగులందిచ్చినోఁకలతానిభాన్యంతకోమలాంగి। యాజగజ్జీవనునలరిం
చౌవరగంధపరిలేపమావనోర్థ-సౌభివరిశ। ఘటితఘనకంకణసుభాంకగరిమదాల్చు। నాయకన్యాలావణ్యరత్నాకరున
కు। బహువిధమూల్యమణికలాపములనిచ్చె। నిర్మలస్వాతివిఖ్యాతినిధియొకతె॥ ౮౪॥

టీ॥ శరత్ శరత్కాలమందు,రమ్య-ఒప్పుచున్న,రాజ చంద్రునివలెనే,ఉజ్జ్వల-ప్రకాశమానమగుచున్న ఆస్య-ముఖముగల యొకర్త్రీ ఆగిరిజాసక్తు పార్వతియందాసక్తుడైనయాహరునియొక్క,ఔదల-తడి శిరోగంగను,అదెక్-కాంతిచేతనడగించె ననియర్థము,గిరిజాదేవియందాసక్తుడైనయాపసురాజుయొక్కతంగడియాచ్చెనిభావము. నాకమానసాభిరామ- మానసస రోవరమువలెచక్కనిదైయొక స్త్రీ,ఆరాజహంసుపయిక్-ఆరాజహంసముమీఁద,మృదుమందమైన,జలార్ద్ర శీతలమైన-అనిలం బు-వాయువును,అడరించె-వ్యాపింపజేసెనని యర్థము, ఆరాజశ్రేష్ఠునిమీదవిసఁ కఱ్ఱచేతవిసరెనని భావము.ఒకర్తు,నాకతైనైన లతా-తీగతోడ-నిభ-సమానమైన-అన్యాంతకోమలాంగి అతిమృదులదేహముగల స్త్రీ, ఆమోహనాగ్రణికి.ఆమన్మథునకు అలరు లందిచ్చె-పుష్పములనిచ్చెనియర్థము, సుందరపురుషులలోనగ్రణియైనరాజునకుపుష్పములందిచ్చెనని భావము. నాకర్త-సురభిచరి తె-సురభి-వసంతునియొక్క,చరిత-చరిత్రవంటిచరిత్రగలదనియర్థము. ప్రఖ్యాతమైనచరిత్రగలదనిభావము. అట్టియొక స్త్రీ ఆజ గజ్జీవనుని జగత్ప్రాణమైనయావాయువును, వరగంధపరిలేపనము.శ్రేష్ఠమైనసౌరభరోగముచేత అలరించెను,సంతోషింపజే సెనియర్థము,జగత్ప్రియుడైనయారాజునకుశ్రీగంధానులేపనముచేసి సంతోషింపజేసెనని భావము.వరశబ్దమిక్కడకాశ్మీర పరము. ఘటిత-సంఘటింపబడిన-ఘన మేఘముయొక్క, కంకణ జలకణగణరూపమైన- శుభాంకగరిమదాల్చు- శుభ చిహ్నగౌ రవమునువహించిన-ఆఅకన్యా-అప్రమేయుడైన లావణ్యరత్నాకరునకు అనగా సముద్రునకు- ఇక్కడఱు మేలావణ్యమనివి చారించవలెను-నిర్మల-స్వచ్ఛమైన- స్వాతి-స్వాతీనక్షత్రమువంటి- విఖ్యాతి-కీర్తికి-నిధి స్థానమైన- యొకయప్సరసయనిఅర్థము. స్వకీయమయిన- అతివిఖ్యాతికిసిధియనిభావము. బహువిధఆణిసుపాణిఅనునివిమొదలుగాగలయనేకవిధములయిన-అమూల్య- విలువలేని-మణి-ముక్తామణులయొక్క,కలాపంబులనిచె-సమూహములనిచ్చెనని యర్థము. ఘటిత-సంఘటింపబడిన-ఘన-ఘన తరమయిన- కంకణ-వివాహసూత్రమనెడు-శుభాంకగరిమదాల్చు- శుభచిహ్నగౌరవమునువహించనగల ఆయకన్యాలావణ్యర త్నాకరునకు- అప్రమేయమయినలావణ్యమునకుసముద్రుడైన ఆరాజునకు - బహువిధమూల్యమణికలాపంబులనిచె- అనేకవిధ ములయినఆమూల్యరత్నాభరణములనిచ్చినదనిభావము. తాల్పరేడిపదములతోమానాదిమునుబవిష్యత్కాలము నన్వర్గహించవలెను. ఈపద్యలోమూడవచరణమందు నాకర్తఅనెడిపదములోని కకారమందుహ్రస్వమైన నాకారంబును గలదు. ఇందుకులక్షణలక్ష్యములు,అప్పకవీయములో వర్ణపరిచ్ఛేదమందు జెప్పబడియున్నది. ❋

చ॥ ఘనఘనసారచూర్ణతిలకంబువహించిసిధీశదత్తనూ। తనముకుటంబుదాల్చెనసుధాపతివక్రవతంసఖండశ్రీ।
ద్రుమసిదిగద్రోడిమకుయశిరోమణిభావవిభాసమానుడౌ। యనుపమభానుఖానుదనయావలబూనుమహేశ్వరుండికన్॥

టీ॥ వసుధాపతి-వసురాజు,ఘనశ్రేష్ఠమైన ఘనసారచూర్ణ-కర్పూరవిరచితమైన,తిలకంబు- నిలవరి నామమును,వహిం చి-ధరించి సిధీశచేసిన కేత-వస్త్రమిచ్చిబడిన,నూతనమకుటంబు-నవీనమైనకిరీటమును, ధాల్చె-వహించెను,ఎటువలెననిన వక్రవతంసఖండచంద్రుని దిగద్రోచి- వక్రాకారుడయిన అవతంస్థాన ద్రుమునిచి, అక్షయనాశముశేసి, శిరోమణిభావ మహాదానమిచ్చి చేత, విభాసమాన విశ్వ విప్రకాశమై ఉండుచున్నట్టిదియు,ఇట్టి మహిమచేత వ్యోమకేశుడగనుక వ్యోమ

మణివ్యవహారముగలసూర్యుడు ఆయనకు శిరోమణియాయెనన్నాడని తెలియవలెను. చంద్రుడయితేమిగనుక అతడు శిరోమణి కాడనుట. ఆఅనుపమభాను-సమానరహితములైనకిరణములుగలిగిన-భానుసూర్యుని- తనయాదలబూను-తనశిరస్సునందుధ రించునట్టి-మహేశుకైవడిక్.హరునివలనేయనిసంబంధము.మహేశపదమురాజపరంబుగనుక-స్వార్థస్యమునుగ్రహించవలెనుకు బేరుడునిధీశుడుగనుకవతనికి తన్నకిరీటమకుటప్రదాతృత్వమును జెప్పినాడు మిత్రప్రతాపాత్మదానవ్యసంబంధమువిచారించవలెను

మ॥ వసురాజన్యకిరీటవీధివనగస్వర్లోకవాస్తవ్యభ। ర్యాపతీకల్పితకల్పదామఘటితత్రైతంత్రైరుంబాసికం।
బెసగంగాంచనశైలగోపురమహాశృంగంబుమైదృష్టి। చుమరద్వాపతీత్రిరూపవిపులస్రోతోవిశేషంబన్॥ ౮౬॥

టీక॥ వసురాజన్యకిరీటవీధిక్-వసురాజుయొక్క-కిరీటపాళియందు అఘసిద్ధోపమైన- స్వర్లోకవాస్తవ్య ఇంద్రుని యొక్క,భర్యాపతి-ప్రియురాలగునట్టి శచీదేవిచేత-కల్పిత కట్టబడిన-కల్పదామ-కల్పవృక్షకుసుమమాలికచేత- ఘటిత నై-కూర్చ బడినదై- మూత్రైతంబానికము ముక్తాపయమయినదానికము, ఎసగక్ ఒప్పెను.ఎటువలెననిన- కాంచనశైల- మేరుపర్వత మందలి-గోపురగోపురమనెడు పేరుగల. మహాశృంగంబుపైక్-మహత్తరమైనశిఖరముమీదనున్న- ఉర్వ్ఛరిందు-పుట్టిన-సుర ద్వీపవతీ-దేవతానదియొక్క, అనగా గంగయొక్క,త్రిరూపమూడువిధములయిన- విపుల-విస్తారమైన-స్రోతోవిశేషంబనక్- ప్రవాహవిశేష మోయన్నట్టుగానే-ఎసగెక్-అనిసంబంధము. ఈబాగనిచెప్పటచేతవసురాజు కాంచనశైలమువలెనున్నా డనియు,కిరీటమురత్నమయమయిన రోహణశృంగమువలెనున్నదనియు ముత్యపుదానికమూడుమార్గములుగాప్రవహించి నగంగాప్రవాహమువలెనున్నదనియు ఉత్ప్రేక్ష.

ఉ॥ ద్రోణిబలారికి బలిపుఁబాపదత్తకుండైనగోప్పక। ట్టాణిసుపాణిరొయుటులరారెనగాత్మజలక్షణంబుల।
ర్వాణికిశక్రరాణికివాణికిఁగానటంచుచూడగున। శ్రోణివిధంబుదెప్పినసురుఁబులవీనులుసేరెనో యనక్॥ ౮౭

టీక॥ ద్రోణిబలారిక్-భూలోకదేవేంద్రుడైనవసురాజునకు బలిపుఁబావపదత్తములయిన-ఇంద్రునిచేనిచ్చబడినవైన- గొప్పకట్టాణిసుపాణిరొయుటులు-గొప్పలైనకట్టాణిసుపాణియనెడుభేదములుగలముత్యాలుకూర్చినచెవులయొంట్లు- అవగా అం టుపోగులు-అలరారెను-ఒప్పుచుండెను- ఏల-గుననిన-నగాత్మజలక్షణంబు-గిరికాదేవియొక్క-వైఖరి- శర్వాణికి- పార్వతి కిని-శక్రరాణికిని-శచీదేవికిని-వాణికి-సరస్వతికిని- కానటంచు ఉత్కృష్టముగాచూచినవారముగాదని- ఆఘనశ్రోణివిధంబు చె ప్ప-గొప్పపిరుదులుగలయాగిరికయొక్క-లక్షణముచెప్పెదుకొఱకు,గురుశుక్రులు-బృహస్పతిశుక్రులు-వీనులుసేరిరోయ నక్-చెవులుదగ్గిరకువచ్చినారోయనునట్లుగా- కట్టాణిసుపాణియొంటులలరారెనని సంబంధము. బలశూదనుడు ద్రోణిబలారికి చ్చినట్టిచోట బలారిక్-ద్రోణిబలారికిచ్చెనని స్వార్థస్యమునుగ్రహించవలెను.

మ॥ వెలిదీవిక్ దెలిబావిలోనిసృతముక్వొత్తావిదివ్యాంబుద। బులపీఠంసుధాబ్ధిలోబొడమబల్పూఁస్నొటిపక్ సుధా।
గుళికానిర్మలహారమన్యాదిగ్గాగామ్నాయురారోగ్యము ల్గలుగున్నీకనియబ్ధినాథుడొకముక్తాహారమర్పించెక్॥ ౮౮॥

టీ॥ వెలిదీవిక్-శ్వేతద్వీపమందు-తెలిబావిలోని-అమృతపుబావియందలి-అమృతమును స్వేతావి-అమృతమునశీఘ్రముగా పానముచేసి-దివ్యాంబుదంబులు ఉపపీఠంప-దేవసంబంధములయినమేఘములువర్షించగాను-సుధాబ్ధిలోబొడమను. క్షీరసముద్ర ములోబుట్టిన-బల్పూసల్తుటిపక్ బిఱ్ఱవులయినముక్తామణులుకూర్చబడ్డను- సుధాగుళికానిర్మలహారమన్యాయు అమృత గుళికలచేతరచింపబడినమాలిన్యరహితమైనహారమైనది- ఇది దీనిని-కయికొమ్ము-పరిగ్రహించుము, ఆయురారోగ్యముల్గలు గున్నీకు-నీకుచిరకాలాయుష్యంబునురోగరహితత్వంబునుగలుగుచున్నదని యర్థము. అబ్ధినాథుడు- సముద్రములకధినాథు డయినవరుణుడు,వొకముక్తాహారమర్పించెక్ వొకముత్యాలహారమిచ్చగాను, ముందరిపద్యముతోనన్వయము.

ఉ॥ మానవనాథుడయ్యమృతమౌక్తికహారముపేరురంబునంబూనెనగాత్మజాభజనభూరిసుఖాచిపలాభహర్షసం।
ధానవుకృత్యకౌమవముమన్మథిసాటినపంచసాయకా। మానలతాంతకోరకసమున్నతమన్విలబర్వినోయనక్॥ ౮౯॥

టీక॥మానవనాథుడు-వసురాజు,అయ్యమృతమౌక్తికహారము.అమృతమయమైన ఆముత్యాలహారమును,పేరురంబునం బూనె-విశాలవక్షస్థలమందుధరించెను,ఇక్కడహారముపేరురంబూనెనని చెప్పినందుకగనుక పునరుక్తపదాభాసాలంకారముతెల్లము.యత్రార్థప్రముఖేకంచిద్భాసతేపునరుక్తవత్।పునరుక్తపదాభాసస్సలంకారసతాంమతః అని. నగాత్మజా-గిరికాదేవి యొక్క,భజన-పొందికయొక్క,భూరిసుఖ-అధికసౌఖ్యమునయొక్క,అవిరలాభ-శీఘ్రప్రాప్తిగల్గినదైన,హర్షణసంధాన-సంతోష సంఘటనమనెడు,విశల్యకౌషధమనక్-విశల్యకరణిచేత,అనగా నానావిధబాణములబాయుటకైవాడబడు. ట్రిపహారసుఖముచేత ఆకర్షణసంధానశబ్దము.ఔషధిపరంబుననగునుకరరత్నాకర్యాంగకారము, క్రమిణాప్రవృత్తాఘాణానాం న్యాయసంరత్నాకరేణ

ధుణి, అనిలక్షణము.నదినాటిన-హృదయమునందునాటుకొని, పంచసాయక-మన్మథసంబంధమైన, అనూన అధికమైన, లతాంతశోరక- పుష్పకళికారూపబాణములయొక్క, సముత్కరముక్ సమూహము, వెలిబర్వెనోయన్- బయలువెళ్ళెనోయన్నట్టుగానే, పేరురంబూనెననిసంబంధము. ఈపద్యమునకేపాఠాంతరమీక్రింద టీకవ్రాయబడుచున్నది.

ఉ॥ మానవనాథుమయ్యమృతమౌక్తికహారముపేరురంబునబూనెనగాత్మజాపృథుసముున్నతవృత్తకుచోపగూహన।
శ్రీనిరవద్యవయిభవముచెంతకుదెచ్చినభాగ్యవర్ణసంతానముదద్భుజాంతరమునంబకటంబయితోచెనోయనన్॥

టీక॥ మానవనాథుడు-వసురాజు, అమృతమౌక్తికహారము- అమృతమణిమైనయాముత్తెపుదండ, పేరురంబునంబూనె- విశాలమయినవక్షస్థలమందుధరించెను, ఎటువలెననిన.నగాత్మజా- గిరికాదేవియొక్క, పృథు-గొప్పలయిన-సమున్నత- మిక్కిలిపున్నతములయిన, వృత్త-వర్తులములయిన, కుచ- స్తనములయొక్క, ఉపగూహనశ్రీ-ఆలింగనసంపత్తియొక్క, నిరవద్య ఉత్కృష్టమైన, వైభవము- విభవమును, చెంతకుదెచ్చిన- సమీపమునకుదెచ్చిన, భాగ్యవర్ణసంతానము-భాగ్యాక్షరపజ్క్తి, తద్భుజాంతరమునంబ్రకటంబయితోచెనోయనన్, ఆవసురాజుయొక్క-బాహుమధ్యమునందు స్ఫుటమయికనుపించెనోయన్నట్టుగానే పేరురంబునంబూనెననిసంబంధము.

చ॥ గరుడసమర్పితాభినవగారుడరత్నమయాంగదంబుభూ।వరభుజపీఠిబొల్చెనగవర్యసుతావరణాభ్యసూయచే।
దరలనిభూతధాత్రియనదత్సతిబల్మియునూరడించువై।ఖరినడరెందదీయభుజకాండపరిస్ఫురణంబులప్పుడన్॥౯౧॥

టీ॥గరుడ-గరుత్మంతునిచేత, సమర్పిత-ఇవ్వబడిన, అభినవ-నూతనమైన, గారుడరత్నమయ-గరుడపచ్చలుచెక్కిన, అంగదంబు బాహుపురి, భూవరభుజపీఠిబొల్చె-వసురాజుయొక్క-బాహుపీఠమందుప్రకాశించెను, ఏలాగుననిన.నగవర్యసుతా-గిరికాదేవియొక్క, వరణ-పాణిగ్రహణవిషయమైన, అభ్యసూయచే-అసహిష్ణుత్వముచేత, తరలని-కదలకనిలచియున్న, భూతధాత్రియన-భూకాంతయోయనునట్లుగానని వెనుకకన్వయము, భూదేవిశ్యామలవర్ణమనిమహాకవిప్రసిద్ధము. ఇందుకుమనుచరిత్రములో ప్రథమపద్యమందు॥శా॥శ్రీవక్షోజకురంగనాభమెదమైపెన్పొంచవిశ్వంభరాదేవిందత్కమలాసమీపమునబ్రీతిన్నిల్పినాడోయనం॥గానని చెప్పినాడు.హరిద్వర్ణము శ్యామలవర్ణమందంతర్భూతముగనుకగరుడరత్నమయాంగమునుభూదేవిగానుత్ప్రేక్షించినాడు. ఈలాటివర్ణములనేకములు గలవు। సీ॥ఉరుభుజశాఖలజుట్టుతేటులబోలెకేలబచ్చలకడియాలుదనరె।అనునిత్యాదులు.అప్పుడన్-ఆసమయమందు, తత్సతిబల్మియునూరడించువైఖరిన్- ఆభూకాంతనుమాటిమాటికినూరడించుచున్నట్టుగాను, తదీయ-ఆవసురాజుయొక్క, భుజకాండ- దక్షిణబాహుదండముయొక్క, పరిస్ఫురణంబులు- అదరుటలు, అనగాచలనములు. అడరెన్-ఒప్పెను, ఇక్కడపురుషునకుదక్షిణభుజమదరుటశుభకరమనిశాస్త్రప్రసిద్ధము. శ్లో॥దక్షిణాక్షిపరిస్పందాదక్షిణస్యభుజస్యచమనసశ్చప్రసాదేనసానుకూలానిలేనచఏవంనిమిత్తైస్సిద్ధ్యత్యవిజయంభూపతిప్రజేత్ అనిమానసోల్లాసమందుజెప్పబడినది.

శా॥సుత్రామప్రియమిత్రపాణియుగళిన్ శోభిల్లెజిత్రప్రభాపాత్రస్ఫారవిదూరజాభరణముల్పర్జన్యలాద్ధత్తముల్।
క్షేత్రశ్రీకరసూత్రసన్నహనలక్ష్మీదన్నృపాగామిస।త్క్షేత్రశ్రీకరసూత్రసన్నహనలక్ష్మీవైఖరుల్దెల్పుచున్॥౯౨॥

టీక॥ సుత్రామ-దేవేంద్రునకు, ప్రియమిత్ర-ఇష్టసఖుడైనవసురాజుయొక్క, పాణియుగళిన్-హస్తద్వయమందు పర్జన్యరాద్ధత్తముల్-మేఘశ్రేష్ఠునిచేతనివ్వబడిన, చిత్రప్రభా- విచిత్రకరములైనకాంతులకు, పాత్ర-భాజనములైన, స్ఫార-అధికములైన, విదూరజ-వైదూర్యమణిమయములైన, అనగా వైదూర్యమణిఖచితములైన.అభరణముల్-హస్తకంకణములు, ఇక్కడమేఘధ్వనువలన వైదూర్యరత్నములుపుట్టుచున్నవిగనుకపర్జన్యరాజువిదూరజాభరణములిచ్చినాడనిచెప్పినాడు ఇందుకు "శ్లో॥తయాదుహిత్రాసుతరాంచకాలేస్ఫురత్ప్రభామండలయాసవిత్రీ। విదూరభూమిర్నవమేఘశబ్దాదుద్భిన్నయారత్నశలాకయేవ॥ అనికుమారసంభవమందుప్రయోగము. క్షేత్ర-ఆవైదూర్యరత్నములయందలి, శ్రీకర. శోభాకరములైన, సూత్ర- నూలుదిరుగుటలయొక్క, సన్నహనలక్ష్మిన్- ప్రయత్నసమృద్ధిచేత. తన్నృప- ఆవసురాజుయొక్క, ఆగామి-ముందురాగలయట్టిసత్క్షేత్ర-ఉత్తమకళత్రమైనగిరికాదేవికి, "క్షేత్రంశరీరేకేదారేసిద్ధస్థానకళత్రయోః, అనివిశ్వము.శ్రీకర- సౌభాగ్యకరమైన, సూత్రమంగళసూత్రముయొక్క, సన్నహనబంధనముచేతనైన - ఈశబ్దమునహబంధనేయనెమధాతువవల్లనిష్పన్నమైనది. లక్ష్మీవైఖరుల్-శ్రీయొవైఖరులను, తెల్పుచున్- సూచనసేయుచును, శోభిల్లెప్రకాశించెను' వైదూర్యరత్నమందుసూత్రములుదిగుచున్నవి.

ఇందుకులక్షణము॥ గీ॥పగలుగొందిగానబడెడబిడాలంబు।కన్నుబోలివెలుగుగలిగియాలు।దిరుగునట్టిమీదితెరమారువైదూర్య।రత్నమునకుదీప్రయత్నమునకు॥ అనియథర్వణము.

మ॥ అలకారాజకుమారుడద్భుతముగానర్పించుచుక్కెంపుగెం। పులపెండేరముచేదిరాజచరణాంభోజంబునంబొల్చెనీ।

బలవద్దీప్తిప్రదీప్తమయ్యెనిదెనాపార్శ్వద్వయంబంచునా।వలయుగ్రావమువందనప్రవణమైవర్తిల్లుదచంచుబునన్॥౯౩॥

టీక॥ అలకారాజకుమారుడు-కుబేరపుత్రుడైనవలకూబరుడు, అద్భుతముగానర్పించు- ఆశ్చర్యమౌనట్టుగాసమర్పించిన, చుక్కెంపుకెంపులపెండేరము-చొక్కమైనఅనగానతిశయకాంతిసంపన్నములైనకెంపులుచెక్కినగండపెండేరము-చేదిరాజచరణాంభోజంబునంబొల్చె- వసురాజుపాదమందుప్రకాశించెను-ఏలాగనిన-నీబలవద్దీప్తి నీయొక్క-బలిష్ఠమైనయరుణకాంతిచే-ఇదే-ఇదిగో-నాపార్శ్వద్వయంబు-నాయొక్క-వెనుకముందరివైపులు.ప్రదీప్తమయ్యె మిక్కిలిప్రకాశించెను-అంచును- అనిపలుకుచున్-ఆవలయుగ్రావము-ఆయొక్క-చక్రవాళపర్వతము-వందనప్రవణమై-నమస్కారమందలిఆసక్తిగలదై-వర్తిల్లుచందంబునన్-ప్రవర్తించుచున్నదోయన్నట్టుగానే-ప్రకాశించెననిసంబంధము.

మ॥ తెలుగుల్పూతపసిండిరాతమిసిమింజిత్రాతిచిత్రంబులై।నోలయుక్ రత్నపుకుచ్చులంచులబడిన్ మించుల్దువాళించుక్రొ।
మ్మెలుగుంజెంద్రికకావిపట్టుసురభూమీజార్పితంబిచ్చెనా। తలుచుంగన్నులవేల్పుపట్టివసుగోత్రామండలస్వామికిన్॥

టీక॥ తెలుగుల్పూతపసిండిరాతమిసిమిన్- తెలుగులుమొలామాబంగారపురాతపనియొక్క-కాంతివిశేషముచేత- చిత్రాచిత్రంబులైనోలయుక్-అద్భుతములైనవాటికంటెమిగులనద్భుతములైప్రకాశించగాను, రత్నపుకుచ్చులు-ముత్యాలకుచ్చులు-అంచులబడిన్ అంచులయందును- మించుల్దువాళించు-కాంతులనువెదచల్లుచున్న- క్రొమ్మెలుగుంజెంద్రికకావిపట్టు- క్రొత్తమెరుగుగలచంద్రకావిపట్టుతాప్తాను, సురభూమీజార్పితంబు- కల్పవృక్షముచేతనర్పింపబడినదానిని- ఆతలుచుంగన్నులవేల్పుపట్టి-ఆయొక్క వేయిగన్నులుగలయింద్రునికుమారుడైనజయంతుడు. వసుగోత్రామండలస్వామికిన్-భూమండలాధీశ్వరుడైనవసురాజునకు-ఇచ్చె-సమర్పించెను.

ఉ॥ వ్రీళవివర్తితాస్యయయివేలుపుటింతియొకర్తుచేదిభూ। పాలమహేంద్రుకట్టెదుటబట్టెమణీమయదర్పణంబుతో।
భాలలితాభిరూప్యమునబాగ్ధియిమాముకురంబుమేలొనా। మేలిమిచెక్కుటద్దమిదిమేలొకనుంగొనుమన్విధంబునన్॥

టీక॥ వ్రీళన్-సిగ్గుచేతను-వివర్తితాస్యయయి- అడ్డముగామళ్ళింపబడినముఖముగలదయి-వేలుపుటింతియొకర్తు అప్సరస్త్రీయొకతె-చేదిభూపాలమహేంద్రుకట్టెదుట-వసురాజునెట్టయెదుటను- పట్టెమణీమయదర్పణంబు- రత్నవికారమైనయద్దమునుపట్టినదాయెను-ఏమనియనిన-శోభా-కాంతిచేత-లలిత-ఒప్పుచున్న-అభిరూప్యమున-చక్కదనముచేత- పార్థివ-ఓయిరాజా-యీముకురంబుమేలో-యీయద్దమేబాగో-నామేలిమిచెక్కుటద్దమిదిమేలో-నాయొక్క-మేలిమిబంగారమువంటిచెక్కుటద్దమేబాగో-కనుంగొనుమన్విధంబునన్-చూడుమనియన్నట్టుగానే-అద్దమునెదుటబట్టెనని సంబంధము.

చ॥ వసువసుధాసుధాంశునకువారిదవాహనుడాక్షణంబునం।దసదృశచిహ్నమొక్కటిమహామహనీయమహోచితంబుగా।నొసగదలంచిదివ్యసరిదుద్భవరత్నమృణాళినీబిస।ప్రసవసరంబుమంగళసుకరంబుగరంబుననెత్తియిట్లనన్॥౯౬॥

టీక॥ వసువసుధాసుధాంశునకు భూలోకచంద్రుడైనవసురాజునకు, వారిదవాహనుడు- మేఘవాహనుడైనయింద్రుడు, ఆక్షణంబునందు-తత్క్షణమందు-అసదృశచిహ్నమొక్కటి-సమానరహితమైనయొకలాంఛనమును-మహత్ అధికమయిన-మహనీయ-శ్రేష్ఠమైన-మహః-ఉత్సవమునకు-ఉచితంబుగాను-తగియుండునట్లుగాను-ఒసగదలంచి- ఇవ్వదలచినవాడై- మంగళకరంబు-శుభకరమయిన-దివ్యసరిత్ ఆకాశగంగయందు, ఉద్భవ-సంభవించిన-రత్నమృణాళినీ-రత్నమయమయినతామరతీగెయందలి-బిసప్రసవ-పద్మములచేతరచింపబడిన, "బిసప్రసూనరాజీవపుష్కరాంభోరుహాణిచ,, అనిఅమరము.సరంబు-మాలిక- కరంబుననెత్తి తనహస్తముచేతనెత్తి, ఇట్లనన్-వక్ష్యమాణప్రకారముగానొకవాక్యముపలికెను.

ఉ॥ కమ్మపసిండిగట్టుపయిగ్రమ్ముచువేలుపుటేటిపార్శ్వదే। శమ్ములనిమ్మునైపొదలుచాగవుమ్రాకులమానికంపుబూ।
దుమ్ములురాలగానయినతోరపుపేరసటంజనించెనీ। తమ్ములుచిత్రదీప్తిమహితమ్ములొసంగుసభీప్సితమ్ములన్॥౯౭॥

టీ॥ కమ్మపసిండిగట్టుపయి-మనోజ్ఞమయినకాంచనాచలముమీదను-అనగామేరుపర్వతముమీదను-క్రమ్మెడు-వ్యాపించుచున్న-వేలుపుటేటి-దివ్యనదియొక్క, అనగానాకాశగంగయొక్క, పార్శ్వదేశమ్ముల- రెండువైపులును-ఇమ్ములైపొదలు- గుబురులైయొప్పుచున్న-చాగవుమ్రాకుల- చాగమనెడుపదము త్యాగశబ్దతద్భవముగనుక త్యాగశీలములైనవృక్షములయొక్క, అనగా కల్పవృక్షములయొక్క, మానికంపుపూదమ్ములు రాలగానయిన- మాణిక్యమయిపుష్పరాగములు ఆగంగలో రాలినందున నేర్పడిన, తోరపుపేరసటన్ విస్తారమయినపెద్దబురదయందు-జనించెనీతమ్ములు-ఈకమలములుజన్మించెను-ఇవియెట్టివియనిన-చిత్రదీప్తిమహితమ్ములు-విచిత్రకాంతిచేతనొప్పుచున్నవి-ఇవి. అభీప్సితమ్ములన్-వాంఛితార్థములను- ఒసంగును-ఇచ్చును-ఇక్కడచిత్రదీప్తిమహితత్వమందును, అభీప్సితప్రధానమందును- మీదజెప్పబడినతమ్ములయొక్క-విశేషణములు హేతువులనిగ్రహించవలెను.

ఉ॥ అవ్యయనవ్యవాసనవలోకప్పునుపీడకవాడకుండునీ। దివ్యసరోజదామకముదీధితిమాత్రదినేశమిత్రతా।
భవ్యముదీనికన్న నెడబాయుప్రదోషములన్నచోఁబ్రదో। షవ్యసనంబుపయికొనఁగజాలునెదీనిజగత్త్రియంబునన్॥ ౯౮॥

టీక॥ అవ్యయ-నాశనములేని,నవ్య నూతనములౌచున్నవాసనలు, పరిమళములు, వొకప్పుడువీడక వాడకనాకసమయమం దునువదలక,వాడకుండు-వాడిపోకుండునట్టి-యీదివ్యసరోజదామకము- దివ్యమైనయీకమలమాలిక,దీధితిమాత్రదినేశమిత్రతాభవ్యము,దీధితిశబ్దముకాంతియందునువర్తించుచును, దీధితిమాత్ర- కాంతిమాత్రముచేత, దినేశసూర్యునియొక్క,మిత్రతా స్నేహమునకు,భవ్యము-యోగ్యమైనది,అనగాలోకములోకమలములవలెకాంతినపేక్షించిసూర్యునకు- మిత్రములుగావనియు ననమానకాంతిచేతమిత్రములయినవనియును తెలియవలెను. దీనికన్ననెడబాయుప్రదోషములన్నచో-దీనిబాడగానేప్రదోష కాలములెడబాయుననిచెప్పుచుండగా,ప్రదోషవ్యసనంబుపయికొనగజాలునేదీనిజగత్త్రయంబునన్-వ్యసనమగాక్లేశము, ప్రదోషకాలమందునుదయించెడుస్త్రీవిపోతక్లేశము దీనింబయికొనజాలునా మూడులోకములయందునుఅనియర్థము. ప్రదోష కాలకృతమైనదృష్టినిరోధత్వముదీనిపైకొనజాలునాయనియును ప్రదోషకాలమందలి కుత్సితభావము దీనిపైకొనజాలునాయని యును ప్రకారాంతరములు. ప్రదోషమనగా పాతకముగనుక నీపద్మమాలికనుజూడగానే పాతకములెడబాయునని చెప్పచుండగా పాతకజనితక్లేశముదీనిబయికొనజాలునాయనియును చెప్పవచ్చును. ఈనాలుగర్థములలో మొదటిరెండునుకొనినయొకటియు పద్మమాలకనుధరించినవారికే చెప్పవలెను. మూడవయర్థముపద్మమాలికకుచెప్పవలెను. ప్రదోషశబ్దమునకు,ప్రదోషః కాలభేదేస్యాత్ప్రదోషోదోషఇష్యతే॥ అనివి. వ్యసనశబ్దమునకు, వ్యసనత్వశుభేకర్మాపానస్త్రీమృగయాదిషు॥ అనివి.

క॥ ఈశరజాతములకునెన। యేశరజాతములగానమివిబవరములో।
నాశరజాతమువరపెపు। నాశరజాతములనెడచునభినవమహిమన్॥ ౯౯॥

టీ॥ ఉశరజాతములకునెనయేశరజాతములగానము- యీపద్మములకుసమానముయేపద్మములను జూడము,ఏమనిన- యివి-ఈపద్మములుబవరములోన్ యుద్ధములలోను, ఆశరజాతమువరపెపు- రాక్షససమూహముప్రయోగించునట్టి, ఆశరజాతములనడచునభినవమహిమన్ ఆబాణసమూహములను ప్రతిహతముసేయును,నూతనప్రభావముచేతననియర్థము, ఆశరులనగారాక్షసులు.ఇందుపుప్రయోగము.కందార్థము॥ దాశరథీకీశరధియాశరనిర్వపణ వేంకటాచలరమణా॥ అనిఅర్థము.

శా॥ సోకన్వచ్ఛశిలీముఖంబులనడంచున్ రాజహంసాళిన త్తాకంబెట్టుననంతరత్నరుచివిన్నాడుండపశ్శ్రీలకున్।
నేకాంతైబెవెలయున్ ఘనోదయమునన్యప్పారుసిప్పద్మను। శ్రీకంజితచరిత్రపాత్రములుగానేధాత్రినూహింపగాన్॥ ౧౦౦॥

టీక॥ సోకన్వచ్ఛశిలీముఖంబులనడంచున్-శిలీముఖశబ్దముతుమ్మెదయందును బాణమందునువర్తించును- అళిపాణౌశిలీముఖౌ అనిఅ. వట్టనచ్చెడుతుమ్మెదలనివారించుననియర్థము, నాటవచ్చెడుబాణములను ప్రతిహతముసేయుననిభావము. గారాజహంసాళిన్ తాకంబెట్టు-రాయంచలను రాకుండ నడ్డగించుననియర్థము. రాజశ్రేష్ఠులనిరాకరించుననిభావము. అనంతరత్నరుచివిన్నాడున్ అనంతరత్నమునగా సూర్యుడుయతనియందలిప్రీతినిరసించుననియర్థము. అపరిమితములయిన పద్మరాగమణులయొక్క కాంతినితిరస్కరించుననిభావము. తపశ్శ్రీలకున్వేశికంబై వెలయున్-తపస్సనగాగ్రీష్మర్తువు,గ్రీష్మర్తువందలియాతపశ్రీలకసాధ్యమయిప్రకాశించుననియర్థము. తపస్సంపదలకుదుర్లభములనిభావము. ఘనోదయమునన్యప్పారుపేఘాగమమందు-అనగావర్షర్తువందువికసించుననియర్థము. అధికాభ్యుదయముచేత నుల్లసిల్లుననిభావము. ఇప్పద్మముల్-ఏతాదృశగుణవిశిష్టములయినయీపద్మములు-ధాత్రిన్-భూమియందు- నూహింపగన్-విచారింపగా- వీరన్-ప్రభావముచేత-చిత్రచరిత్రపాత్రములుగావే-యద్భుతచరిత్రకుతగినవిగావా- యనగామీదనర్థముగా జెప్పబడిన బృంగనివారకత్వాదిపద్మేతరధర్మములుగలిగినవాటచేతనీపద్మములుచిత్రచరిత్రములేయనుట.

ఉ॥ కమ్మనివింటిజోదునెరకైదువులయిమినటారితమ్మలీ। తమ్ములనెట్లువోలుసతతమ్ములతాంగులమానసయుక్తచి। త్తమ్ములగూడబాడనవితమ్ములసన్నహితామనోజంబుజా। తమ్ములుగూడిమోసహతమ్ములుగానిమించుమించులన్॥ ౧౦౧॥

టీ॥ కమ్మనివింటిజోదు-మన్మథునియొక్క - నెరకైదువులైనఉత్తమాయుధములయిన, మిటారితమ్ములు శ్రీదవముగల పద్మములు, ఈతమ్మలనెట్లువోలు యీపద్మములనేలాగునబోలగలవు, అనగాబోలవలెననుట. ఎందువల్లననిన,అవి అమన్మథాయుధములయినపద్మములు,సతతమ్ము-నిరంతరము నుంఖతాంగులు- స్త్రీలయొక్క, మానసయుక్తచిత్తమ్ములగూడబారు-అలుకతోగూడినచిత్తములను వెంబడించును,ఇవి- ఈమాలికయందలిపద్మములయితే, తమ్ములు,తమ్ముననే,నల్ వొప్పుమనమ్ము,సన్నహితాంగీజనుల స్త్రీలయొక్క, మనోంబుజాతమ్ములు, మనసులను కూడి-కలుసుకొని, మోహసహితమ్ములుగా

మోహయుక్తములౌనట్టుగాను-మించులన్- కాంతులచేత- మించు-అతిశయించెను. అనగా మన్మథాయుధములైనపద్మములు స్త్రీలచిత్తములననుసరించునట్టివియును ఈపద్మములుస్త్రీలచిత్తములచేతతామేఅనుసరింపబడునట్టివియునగనుక అపద్మములీపద్మములకుసరిగావనియర్థము.

ఉ॥ తమ్ములకెల్లబెద్దయగుతామరసోదరనాభికాసరో। జమ్మనివిశ్వమున్స్వాధీవశమ్మునగానిసృజింపజాలదీ।
తమ్ములమెత్తుచిత్రచరితమ్ముజగత్త్రియపారవస్తుజా। తమ్ముసృజింపనేర్చునిరతమ్ముదలంచినయంతలోపలన్॥ ౧౦౨॥

టీక॥ తమ్ములకెల్లబెద్దయగు-కమలములకన్నిటికిని మొదటిదైన- తామరసోదరనాభికాసరోజమ్మది- విష్ణుదేవునినాభికమలమంఅది. విశ్వమున్స్వాధీవశమ్మునగానిసృజింపజాలదు- ప్రపంచమునుదైవవశముచేతగాని నిర్మించజాలదనిఅర్థము. బ్రహ్మమూలముచేతననిభావము. ఈతమ్ములమెత్తు ఎత్తవగానౌన్నత్యంబును-వృష్పమాలికయును-ఈకమలమాలిక- చిత్రచరితమ్ము అద్భుతచరిత్రముగలది.ఎందువల్లననిన-నిరతమ్ము-నిరంతరమును-తలంచినయంతలోపలన్-తలచుకొన్నమాత్రముననే- జగత్త్రియపారవస్తుజాతమ్ముసృజింపనేర్చు-మూడులోకములయందుండెడుశ్రేష్ఠవస్తుసమూహమునుకల్పించనేర్చును-తమ్ములకెల్లబెద్దయన్నచోటననుజులకగ్రజుడనియును-తమ్ములమెత్తన్నచోటనునుజులయానౌన్నత్యమనియును-చమత్కారమునుగ్రహించవలెను. ఈచెప్పటవలనతమ్ముకండఅతికిపెద్దయయ్యును.దైవవశముచేతనేకానిస్వశక్తిచేతప్రపంచసృష్టిసేయజాలదనివిష్ణునాభికమలమునకంటెతమ్ములయౌన్నత్యముచేతనేజగత్త్రయసారవస్తుజాతముస్సృజింపబడుటగలిగినయీపద్మమాలికయధికమైనదనుట.

ఉ॥ వాసవమాలికాంకమునవర్తిలునీనిరవద్యవాసనా। వాసవరాసవాభినుతవారిజదామముధాత్రిజెందియున్।
వాసవమాలిగాంకమునవర్తిలుదావకమైవసుక్షమా। వాసవజాలనెత్తయునవారికినెందునుబేరుదప్పనే॥ ౧౦౩॥

టీ॥ వాసవమాలికాంకమునవర్తిలు-వాసవమాలికయనెడునామముచేతప్రవర్తిలుచున్న- నిరవద్యఉత్కృష్టమైన వాసనా-పరిమళమునకు-వాసస్థానమైనవరాసవ-శ్రేష్ఠమైనమకరందముచేత-అభినుత-కొనియాడబడుచున్న- వారిజదామము-పద్మమాలిక-ధాత్రిజెందియున్-భూలోకమునుబొందియు వసుక్షమావాసవ-భూలోకదేవేంద్రుడవైనవసురాజా-తావకమైన సంబంధమైనదై-వాసవమాలికాంకమునవర్తిలు-వాసవమాలికానామముచేతనేవర్తిల్లును,ఇక్కడస్వర్గమందువాసవునిమాలికగనుకవాసవమాలికయనియును భూమియందువసుసంబంధియైనమాలికగనుకవాసవమాలికయనియును తెలియవలెను-లేక-వసురాజునుక్షమావాసవుడనిచెప్పవచ్చునువసురాజునువాసవుడేగనుకవాసవునియొక్కమాలికయనియును చెప్పవచ్చును. చాలనెత్తయినవారికినెందునుబేరుదప్పునే యెంతగానున్నతమునువృక్షవండయును.పేరనగానామమునుపోవమునగనుక-మిక్కిలియౌన్నత్యముగలిగినవారికెక్కడైనను ప్రసిద్ధిదప్పదాయనియర్థము. వృక్షదండకుపేరనిచెప్పదప్పదాయనియర్థాంతరము.

ఉ॥ ఉగ్రగులకీసుపర్ణరుచియుక్తముడాయగడిందిధాత్రిపై। నరులకుబోలదీకమలనాయకతేజముదేరిచూడనీ।
పరమమహేంద్రమాలికసుపర్వులకైనభరింపభారమో। గిరిహారనీవెనేననిసఖిత్వముమీరగనీకొసంగితిన్॥ ౧౦౪॥

టీ॥ ఉగ్రగులకు-పాతాళవాసులైనపన్నగులకు-ఈసుపర్ణరుచియుక్తముడాయగడింది-సుపర్ణుడనగాగరుత్మంతుడుగనుక గరుత్మంతునియొక్క ప్రతాపముతోగూడుకొన్నయీపద్మమాలికనుసమీపించిపోవుటకేకతిరము అనియర్థము. సుపర్ణములనగాశోభనపత్రములు-వానియొక్క-కాంతితోగూడుకొన్నదనిభావము. ధాత్రిపైనరులకు-భూమిమీదనున్నమనుష్యులకు ఈకమలనాయకతేజముతేరిచూడ-కమలనాయకుడనగాసూర్యుడు.సూర్యప్రకాశముగలయీపద్మమాలికనుదృష్టినిలిపిచూచుటకే-బోలదు-శక్యముగాదనియర్థము. కమలనాయకములనగాకమలశ్రేష్ఠములు. వాటియొక్క-తేజముగలదనిభావము. ఈపరమమహేంద్రమాలిక-ఉత్కృష్టమైనయీయింద్రమాలిక-సుపర్వులకైనభరింపభారము-దేవతలకైనప్పటికినిభరింపనలవిగాదు. అనగాస్వర్గమర్త్యపాతాళవాసులైనవారికప్పటికినిధరింపనలవిగాదనుట. అయినప్పటికిని, ఓగిరిహార- పర్వతభంజకుండైనయోవసురాజా-నీవేనేనని - అనగానీవునుపర్వతభంజకుడవే, నేనునపర్వతభంజకుడనేగనుక నీవేనేనుగానివేఱుగాదని- సఖిత్వముమీరగ-మిత్రభావమతిశయించునట్టుగా-నీకొసంగితిన్- నీకిచ్చితిని.

శా॥ భూనాథోత్తమయస్మదీయవరసంభూతామరత్వంబులో। దీనిం గొమ్మనివాసవుండొసగజేదిస్వామినెమ్మనస।
మ్మ్లానస్వచ్ఛసరోజమాల్యమదిబాలంబాల్చెని త్రైశిక్యదీ త్యాసిక్తైతుహిమహాసహాసస్థితియనిసౌభాగ్యముంజెల్వుడన్॥

టీ॥ భూనాథోత్తమ-రాజాగ్రణీ- అస్మదీయవర-నాయొక్క-వరమువల్ల- సంభూత-సంభవించిన- అమరత్వంబులో-దేవత్వముతోడను- దీనింగొమ్మని-దీనిగ్రహించుమని- వాసవుండొసగ- ఇంద్రుడివ్వగాను- చేదిస్వామినెమ్మన-వసురాజు సేమముతోదు అమ్లానస్వచ్ఛసరోజమాల్యమది అమ్లాన- ఎప్పటికినివాడిపోని-స్వచ్ఛనిర్మలమైన- సరోజమాల్యమది-ఆపద్మమాలికా-వా

లంబాలైన-మిక్కిలి ప్రకాశించెను. ఏలాగనిననిన, ఇంద్ర- ఇంద్రునితోడ, ఐక్యదీక్షానేత్రము అభేదదీక్షననిరీక్షణయపరిచుచు న్న, మహాసహస్రలోచనములయొక్క, సౌభాగ్యముం జెల్వుచుక్ చంద్రదనమానుదేవియజేయుచు న్నప్రకాశించెనని సంబంధము. అనగా కమలములు నేత్రములవంటివిగనుక వసురాజు కమలమాలికనుధరించినవాడైసహస్ర లోచనుడైనయింద్రునివలెనుండెననుట.

క॥ అవేళదివిజమురజవి। రావముహరిరచితగిరిపురప్రాంగణవీ।
థీవితతంబైగిరిజా। వైవాహికకలనమునకువడిదరువిడి రెఁక్॥౧౦౮

టీక॥ ఆవేళఆసమయమందు, దివిజమురజవిరావము- దేవతాసంబంధమైనమర్దళధ్వని, హరి- యింద్రునిచేత, రచిత-నిర్మింపబడిన, గిరిపుర కోలాహలపర్వతపట్టణముయొక్క, ప్రాంగణవీధి- ముంగిటియందు, వితతంబై-విస్తరించినదై, గిరిజావైవాహికకలనమునకు-గిరికాదేవియొక్క-వివాహసంబంధమైనవ్యాపారమునకు, వడిదరువిడియెఁక్-త్వరగాతరువుపెట్టెను, అనగాతొందరపుట్టించెను. అనగాకోలాహలపర్వతనగరమందు వసురాజునద్ది దేవతామురజధ్వనులువినబడగానే గిరిగా వివాహసంబంధమైనవ్యాపారత్వముత్వరగాజరిగించవలెనని అక్కడివారందఱుతొందరపడిరనిభావము,

ఉ॥ ఆమెడసంభ్రమించెసగనాప్తసఖీకులముత్సవాకులంబై యటకన్యజేరిశిరసంటుము మజ్జనమార్పుడర్థిఁగైసేయుఁడు లేశముందడవుసేయకుండుఁడు ముహూర్తమెంతయుం। డాయగవచ్చెనంచు వినుడా నృపతూర్యములంచుఁబల్కఁగాక్॥

టీక॥ ఆమెన- అనగావసురాజునొద్దవాయించిన దేవతామురజధ్వనులువినబడగానే, సంభ్రమించెసగ-సంతోషముతోఁగూడిపతొందరయతిశయించగాను, ఆప్తసఖీకులము- గిరికాదేవియొక్క-యిష్టసఖీజనసమూహము, ఉత్సవాకులంబై- వేడుకచేతతొట్రుబడుచున్నదై, అటకన్యజేరి-గిరికాదేవినిజేరబోయి, శిరసంటుము-తలయంటండి, మజ్జనమార్పుడు-స్నానముచేయించండి, అర్థిఁగైసేయుడుచక్కఁగానలంకరించండి, లేశముందడవుసేయకుడంచు - ఎంతమాత్రమూఆలస్యముచేయకండిఁయనియును, ముహూర్తమెంతయుండాయగవచ్చెనంచు- పెండ్లిలగ్నముమిక్కిలిదగ్గరవచ్చెననియును, వినుడానృపతూర్యములంచు-వసురాజుతర్లివచ్చెడుభేరీమృదంగాదివాద్యధ్వనులుఅదిగోవినండిఅనియును, పల్కఁగాక్-నొకరితోనొకరుసంభాషించుకొనగాను, ముందరికన్వయము.

చ॥ హరికరుణాకటాక్షమహిమాగతదివ్యవివాహమందిరో। దరకురువిందవేదిమెడదార్చిననిర్మలవజ్రపీఠిపై।
ధరసుతనుంచినెన్నుదుటదామ్రతరాక్షతముల్ఘటించిపై। ట్టిరినలుగుల్సకుంకుమపటీరరజంబునబుణ్యభామినుల్॥౧౦౯

టీక॥ హరి-దేవేంద్రునియొక్క, కరుణాకటాక్షమహిమాగత- దయాసహితమైనకటాక్షప్రభావముచేతసంప్రాప్తమైన, దివ్యవివాహమందిరోదర-యోగ్యమైనపెండ్లిచవికలోనున్న, కురువిందవేదిమెడ-కెంపులచేతగట్టబడినఅరుగునందు, తార్చిన-ఉంచిన, నిర్మలవజ్రపీఠిపై స్వచ్ఛమైనవజ్రపుపీటమీద, ధరసుతనుంచి-గిరికాదేవినిగూర్చుండబెట్టి, నెన్నుదుటదామ్రతరాక్షతముల్ఘటించి-నొసటనెఱ్ఱనిఅక్షతలుపెట్టి- పుణ్యభామినుల్-ముత్తైదువలు, సకుంకుమపటీరరజంబున-కుంకుమపువ్వుగలిపినశ్రీచందనచూర్ణముచేత పెట్టిరినలుగుల్-నలుగుబుట్టిరి.

సీ॥ కంకణగోమేధికచ్ఛాయహస్తాదోలుదోల్తతేటనూనియనిగ్గునీటునెరప। దరళవత్రోజముక్తాధారబడిజాళువాబిం దెలజాలుపరగ। కమనీయనిశ్వాసకందళంబెడనెడసురటివయిరివగాలిసొగసుదెలుప। వరనఖాంగుళికిరణముల్పయిపయిచెంగల్వతేకులచేరుచెరప। మున్నుగానాత్మశృంగారములేలతాంగి। మంగళస్నానవిభవసాను।గిగూర్ప। గమ్మనబిసాళివలపులుగుబ్బురించు। కన్యజవ్వాదిదలయంటెఁగలికియొకతె॥౧౧౦

టీక॥ కంకణగోమేధికచ్ఛాయహస్తకంకణములయందలిగోమేధికరత్నకాంతి, దోలుదోల్త- ముందుముందుగాను, తేటనూనియనిగ్గునీటునెరప- తేటకలనూనెయొక్క-మెఱుపునుచక్కఁపరచగాను, అనగానూనెనుగలుగజేయగాననుట. ఇక్కడగోమేధికరత్నములుగోమూత్రచ్ఛాయగలవిగనుక నూనెతోపోలికచేసినాడు. ఇందుకు, క॥ గోమేధికమణినిర్మల। గోమూత్రచ్ఛాయజాలగోమశైగోముశైమేనం। బ్రేమధరించివిజయో। ద్దామంబుగనలవిధుండుదత్ప్రీతుడగుక్॥ అనిరత్నశాస్త్రము. తరళ-కదాచిప్పలనముగల, వత్రోజముక్తాధార- చన్నులమీదిముత్యాలహారములయొక్క-ధారారూపమైనకాంతివిశేషము. బడిబడి-వెంబడివెంబడిగాను, జాళువాబిందెలజాలుపరప- బంగారుబిందెలవల్లనైలుదేరునట్టి నీళ్ళజాలునుకల్పించగాను, కమనీయ-మనోహరమైన, నిశ్వాసకందళంబు- నిట్టూర్పువలనిమొలకవాయువు, ఎడనెడ- అంతటంతట, సురటివయిరివగాలి సొగసుదెలుప- వట్టువగానుండెడువిసనకఱ్ఱిగాలియొక్క-సొగసునుగనుపరచగాను, తరుణ-కోమలములయిన, అరుణ-ఎఱ్ఱ

నయినఅంగుళి వ్రేళ్ళయొక్క,కిరణముల్-కాంతులు-పైపై-మీదమీదను- చెంగల్వతేకులచేరుచెరువ- చెంగల్వరేకులదండను జేర్చగాను-మున్నుగాను- ముందరగాను-ఆత్మశృంగారములే- తనయొక్క-సొగసులే- లతాంగిమంగళస్నానవిభవసామగ్రిగాన్ప- గిరికాదేవియొక్క-వివాహప్రయుక్తమయిన మంగళస్నానమునకుదగినవైభవసామగ్రినిఘటిల్లినపఱచుచుండగాను గండశిసాళివలపులుగ్రమ్మరించుగంముమునుసట్టు గాడిట్టమయినవాసనలువెదచల్లుచున్నను- కమ్మజవ్వాది- మనోహరమయినజవ్వాదిచేత-కలికియొకతెవొకసుందరియయినచెలికత్తె,తలయంటె గిరికాదేవిశిరసంటెను.

ఉ॥ మంజులచంద్రకాంతమణిమజ్జనశాలవిశాలహేమపీఠిం జపలేక్షణార్పితపటీరజలోక్షితకేశపాశయై।
కంజనిభాస్యనాల్చెవరిగానసుధానిధిమధ్యవీచికాపుంజితఫేనయుక్తకమలాకృతిదోఁచెసరోరుహగేహయోయనక్॥౧౧౧

టీక॥ మంజుల-మనోహరమయిన-చంద్రకాంతమణి చంద్రకాంతమణిమయమైన- మజ్జనశాల-స్నానగృహమందలి- విశాలహేమపీఠిక్-విశాలమైనబంగారుపీటమీదను-చపలేక్షణా- స్త్రీలచేత అర్పిత ఉంచబడుచున్న- పటీరజల-చందనోదకముచేత-ఉక్షిత- తడుపబడిన- కేశపాశయై తలవెండ్రుకలుగలదై- కంజనిభాస్య పద్మమువంటిముఖముగలగిరికాదేవి- పొల్చె ప్రకాశించెను. ఏలాగుననినిన- అతిగౌర మిక్కిలితెల్లనయిన- సుధానిధి-క్షీరసముద్రమందలి- మధ్యవీచికా నడిమిపెద్దతరగచేత- పుంజిత-నిండింపబడిన- ఫేన-నురుగుతోడయుక్తనై కూడుకొన్నదయి-పుట్టు- ఉద్భవించుచున్న- సరోరుహగేహయోయనక్-పద్మమేగృహముగాగలలక్ష్మీదేవియోయన్నట్టుగానే, పొల్చెనని సంబంధము. ఇందులో చంద్రకాంతమణిమయమజ్జనశాలకును క్షీరసముద్రమునకును హేమపీఠమునకును-ఆసనపద్మమునకును-చందనోదకమర్పించుచున్నస్త్రీకిని-మధ్యవీచికకును-చందనోదకమునకును, ఫేనమునకును-గిరికాదేవికిని ఉపమానోపమేయభావము.

చ॥ ప్రమదాభ్యున్నతిఁజెక్కుదోయిచెమరింపంబూర్ణశృంగారత। స్సుమనోదంతులుశాతకుంభకలశీశుద్ధాంబువుల్పోయఁగా। కమలాభ్యంచితపాణినాల్చెసురరాట్కారుణ్యలబ్ధానివా। ర్యమహైశ్వర్యకళాద్రిధుర్యగృహసాత్మ్యోల్లాసనందంబునక్॥౧౧౨

టీ॥ ప్రమదాభ్యున్నతి- ఆనందాతిశయముచేతననిస్త్రీపరమైనయర్థము- మదాతిశయముచేతననిదేవతాగజపరమైనయర్థము. చెక్కుదోయిచెమరింపక్-చెక్కులుచెమర్చగాననియర్థము- గండస్థలములుమదజలార్ద్రములుగాననియర్థాంతరము. పూర్ణశృంగారతక్-సంపూర్ణమయినసింగారముతోననియర్థము-సిందూరరేఖాశృంగారముతోననియర్థాంతరము. ఇక్కడశృంగారమనగాగజమండనమునకుపేరు. సుమనోదంతులు-సుమనములనగాపుష్పములు- యనగామొల్లలువాటివంటిదంతములుగలస్త్రీలనియర్థము. దేవతాగజములనియర్థాంతరము. శాతకుంభ-సువర్ణమయములైన-కలశీకుంభములచేత- శుద్ధాంబువుల్పోయగా-నిర్మలోదకములుపైనిబోయుచుండగా-కమలాభ్యంచితపాణి-కమలములవలనమిక్కిలిఒప్పుచున్నహస్తములుగలగిరికాదేవి-కమలాభ్యంచితపాణి కమలములచేతనొప్పుచున్నహస్తములుగలదైన-సురరాట్- దేవేంద్రునియొక్క, కారుణ్య-దయాసుగ్రహముచేత- లబ్ధ-పొందబడిన-యనివార్య-యడ్డులేనిమహైశ్వర్య-మహావైభవముతోఁగూడిన- కళాద్రి-కోలాహలపర్వతముతో-ధుర్యగృహ-కోలాహలనిశ్చయమందలి-సాత్మ్యోల్లాసనందంబునక్-ప్రత్యక్షలక్ష్మియోయన్నట్లుగాను-పొల్చె-ప్రకాశించెను. ఇక్కడ-శ్లో॥ లక్ష్మీస్వైర్గిగజైస్స్నాపితాహేమకుంభై॥ అనుశ్లోకపాదార్థమునను సంధించవలెను॥

చ॥ మొలకలఁశైలరాడ్దుహితమేనికిమజ్జనమార్చెరుద్దరిక్స్నానపౌరవంటిదువ్వలువలనసిద్ధవధూగుబ్బుటన్నాఁబచుంగళి।
